యుద్ధకాలమునందు బ్రిటీషు సామ్రాజ్యమునట్ల సామ్రాజ్యాంతర్భాగములకు గలిగిన సామ్రాజ్యాభిమానము క్రమముగ సన్నగిలుచున్నది. స్వాతంత్ర్యముగల కనడా, ఆఫ్రికా, ఆస్ట్రేలియా మొదలగు సామ్రాజ్య భాగములు సంపూర్ణస్వాతంత్ర్యమును స్థాపించుచున్నవి. కనడ రాజ్యము ప్రత్యేకముగ రాయబారిని నియమించుట కధికారమును బడసినది. గతసంవత్సరమునందు ఒటావాయందు కనడాప్రభుత్వము బ్రిటీషుప్రభుత్వ ప్రమేయము లేకుండ స్వయముగ రాయబారిని నియమించినది. గత సంవత్సరమునందు కనడారాజ్యము అరువదవ సంవత్సరోత్సవమును జరిపినపుడు గ్రేటుబ్రిటను చూపిన గౌరవము బ్రిటీషు ప్రభుత్వమునకు కనడాపట్లగలగౌరవమును విశదముచేయుచున్నది. ఆఫ్రికాసంయుక్తరాష్ట్రములు స్వాతంత్ర్యమును స్థాపించుటకు చేయుచున్న ప్రయత్నములు సర్వత్ర తెలిసియున్నవి. గతసంవత్సరమునందు జాతీయ పతాకమును నిర్ణయించుటకు జరిగిన యాందోళనము దక్షిణాఫ్రికా ప్రజల సంపూర్ణస్వాతంత్ర్యాపేక్షను వ్యక్తము చేయుచున్నది. బ్రిటీషుసామ్రాజ్యముయుద్ధమునందునిమగ్నమై యున్నపుడు కనడా, ఆస్ట్రేలియా, ఆఫ్రికా మొదలగు అధినివేశరాజ్యములు తటస్థముగ నుండుట కధికారము గలదని చేయుచున్న వాదము అధినివేశ రాజ్యములకును, బ్రిటీషుప్రభుత్వమునకునుగలసంబంధము శిథిలమగుచున్న విధమును విశదము చేయుచున్నది. గ్రేటుబ్రిటను నందు వ్యాపారపరిశ్రమలు మందగించుటయును, అధినివేశరాజ్యములు స్వాతంత్ర్యమును గోరుటయును బ్రిటీషు ప్రభుత్వ దృష్టిని పరాధీనదేశములందు లగ్నము చేయుచున్నది. కన్సర్వేటివు ప్రభుత్వము బ్రిటీషు సామ్రాజ్యాంతర్గతములైన పరాధీనదేశములను దృఢమైన దాస్యపాశములతో బంధించుటకు విశ్వప్రయత్నము చేయుచున్నది. ఈజిప్టు, కెనియా, హిందూదేశము, సింహళము మొదలగు దేశములందు కన్సర్వేటివు ప్రభుత్వ మవలంబించుచున్న నిర్బంధ తంత్రమును, సంస్కరణ తంత్రమును బ్రిటీషు ప్రభుత్వ రాజ్యనీతిని చేయినోళ్లను చాటుచున్నవి. ఒక చేతితో నిర్బంధవిధానమును, రెండవచేతితో సంస్కరణ విధానమును ప్రసాదించుట బ్రిటీషురాజ్యనీతి యని చిరకాలానుభవము విశదము చేసినది. ఈజిప్టు రాజ్యమునకు ప్రసాదించిన సంధినియమములు సామ్రాజ్య దురభిమానమునకు సహజమైన దురాలోచనను విశదము చేయుచున్నవి. బ్రిటీషు సైన్యములు ఈజిప్టు దేశమును ఆక్రమించుకొనియుండుటయును, ఈజిప్టుసైన్యమునకు బ్రిటీషు సైనికులు శిక్షకులుగ నుండుటయును, ఈజిప్టుప్రభుత్వమునకు విదేశప్రభుత్వములతో సంబంధము లేకుండుటయును స్వాతంత్ర్య ప్రదానముగను ప్రాజ్ఞులు పరిగణింప జాలరు. ఈజిప్టుప్రజలును, ప్రభుత్వమును బ్రిటీషుసంధి నియమములను ఏకగ్రీవముగనిరాకరించి స్వధర్మమును నిర్వహించిరి. స్వాతంత్ర్యముగల తుర్కీ, పారశీకము, ఆఫగనిస్థానము మొదలగు మహమ్మదీయరాజ్యములస్థితి బ్రిటీషుప్రభుత్వమునకు జ్ఞానోపదేశమును గలుగజేయవలసి యున్నది. ఈజిప్టునందు బ్రిటీషు రాజ్యాధికారము క్రమముగశిథిలమగు

చున్నది. బ్రిటీషు ప్రభుత్వమునకు సహ్యమైనను, కాకపోయినను, ఈజిప్టునకు అనతికాలముననే స్వాతంత్ర్యము సంప్రాప్తము గానున్నది. మహమ్మదీయ ప్రపంచమునకంతకును తురుష్కుల స్వాతంత్ర్య ప్రవర్తనము లక్ష్యము స్వాతంత్ర్యప్రాప్తికి పురిగొల్పుచున్నది. కన్నులార మహమ్మదీయ స్వాతంత్ర్య ప్రయత్నములను గాంచుచుండియు నిర్లక్ష్యముచేయుట మూర్ఖత్వముగాని వివేకము గాదు. ఆఫ్గనిస్థానముప్రభువునకు యూరపుదేశ మొసంగిన మహాస్వాగతము ప్రాచ్యపాశ్చాత్య రాజ్యములకు ధర్మనిర్వహణవిధానమును విస్పష్టము చేయుచున్నది.

ఆఫ్గనిస్థానము

ఆఫ్గనిస్థానము మహమ్మదీయ స్వతంత్రరాజ్యములందు చిన్న రాజ్యము. వైశాల్యము 2,45,000 చదరపు మైళ్లు. జనసంఖ్య 63,80,000. దేశము పర్వతమయమై సార రహితముగ నున్నది. బ్రిటీషు ప్రభుత్వమును యూరపురాజ్యములును స్వప్రయోజనపరాయణములై స్వాతంత్ర్యముగల ఆఫ్గనిస్థానమున కరియప్పణములను జేయుచున్నవిగను స్వాతంత్ర్యము ప్రభుత్వముపట్ల ఆ ప్రభుత్వములకు గల భయభ్రాంతులను విశదము చేయుచున్నది. ఆఫ్గనిస్థానమునకును, రుష్యాకును 1921, 1926 సంవత్సరములందు జరిగిన సంధినిబంధనలు బ్రిటీషుప్రభుత్వము కట్టుకొనిన గింతెలను సడలించినవి. మహమ్మదీయరాజ్యములకు రుష్యా చూపిన యనుతాపము ఆఫ్గనిస్థానమునకు, బలమును విశ్వాసమును గలుగజేసినది. రహస్యపు గోడంబడికలలోని విషయములు గోప్యములైనను బహిరంగ సంధియందలి నియమములును బ్రిటీషుతంత్రమును నిష్ఫలము చేసినవి. ఆఫ్గనిస్థానము సంగ్రామసమయములందు తటస్థముగనుండుట కంగీకరించినది. రుష్యా, ఆఫ్గనిస్థానము లన్యోన్య సంపూర్ణస్వాతంత్ర్యము నంగీకరించినవి. ఉభయరాజ్యములును శత్రుపక్షమునకు సహాయమును ప్రతిషేధించినవి. ఉభయరాజ్యములును పరస్పర శత్రుత్వ కారణములను ప్రతిషేధించినవి. బ్రిటీషుప్రభుత్వము నూరేండ్లనుండియు నవలంబించుచున్న భేదదండన తంత్రములు నిష్ఫలములైనవి. రుష్యా అంగీకరించిన సంపూర్ణ స్వాతంత్ర్యమును బ్రిటీషు, జర్మని ప్రభుత్వము లంగీకరించినవి. కాబూలు నందిప్పుడు రుష్యా, బ్రిటను, జర్మని, టర్కి మొదలగు దేశముల రాయబారులు గలరు. ఆఫ్గను రాయబారులును నితరరాజ్యములందు గలరు. ఆఫ్గనుస్థానప్రభువు కేవలము గౌరవములతో సంతృప్తినొందక తన రాజ్యమును సకలవిధములను బలిష్ఠము చేయుచున్నాడు.

యంత్రాలయములయందు మరఫిరంగులు, తుపాకులు, గుండ్లు తయారగుచున్నవి. వాయువిమాననిర్మాణములు జరుగుచున్నవి. యంత్రాలయములు స్థాపితములగుచున్నవి. స్త్రీలు జనానానువిడిచి స్వేచ్ఛా సంచారమును జేయుచున్నారు. అమీరు అమానుల్లాఖానుగారికి వివిధరాజ్యములును నొసంగిన స్వాగతములవలన ఆసియా రాజ్యాంగములందాఫ్గనుస్థానమునకు గల ప్రముఖతవిశదమగుచున్నది. హిందూదేశమునకు ముఖద్వారముగనున్న ఆఫ్గనిస్థానము ఆదికాలము శత్రువులలక్ష్యము నాకర్షించినది. ఆఫ్గనుయుద్ధములు కోట్లరూప్యముల వ్యయమునకు మూలములైనవి. నేటికిని హిందూదేశ సంరక్షణమునకు బ్రిటీషుప్రభుత్వము నాఫ్గనుసమస్యయే బాధించుచున్నది. అమానుల్లాగారి సంచారము పాశ్చాత్యులకన్నులను విప్పినది. కరాచీనుండి లండనువరకునుగల రాజ్యము లొసంగిన స్వాగతములును అమీరుగారి ప్రత్యుత్తరములును, స్వాతంత్ర్యస్థితికిని పారతంత్ర్యస్థితికిని గల భేదమును విశదము చేయుచున్నవి. అమీరుగారును, వారిభార్యయును పాశ్చాత్యులకు ప్రాచ్యులపట్ల ముఖ్యముగ మహమ్మదీయులపట్ల గల దురభిప్రాయములను తొలగించియుండవచ్చును. లండను టైమ్సుపత్రిక అమీరు 'నవయుగ పీటరు మహాశయు' డని యభినందించినది. ఇట్టి యభినందములు రాజ్యతంత్రములుగాని హృదయపరివర్తనమునకు నిదర్శనములు గావని యాంగ్లేయులు భరతవర్షమునందును, ఈజిప్టునందును నితరప్రదేశములందును నవలంబించుచున్న నిరంకుశ నిర్బంధవిధానములును, సంస్కరణ విధానములును విశదము చేయుచున్నవి.

భారతరాజ్యాంగములపట్ల బ్రిటీషు ప్రభుత్వ మవలంబించిన కుతంత్రములు కన్సర్వేటివు ప్రభుత్వ మవలంబించుచు దుర్ణయమును విశదముచేయుచున్నది.

భారతవిజ్ఞానమును, బల సంపదలును చిరకాలాగతంబులు. దేశవైశాల్య ప్రజాబాహుళ్యము గౌరవభాజనంబులు. ప్రజలు ధర్మపరాయణులు. బ్రిటీషు ద్వీపవాసులును, యూరపురాజ్యవాసులును పశుప్రాయులుగ నుండెడికాలమునందు భరతఖండ మహింసాధర్మ పరాయణులైన జినబుద్ధదేవులను లోకమునకు ప్రసాదించిన సత్కీర్తిని బడసినది. 2400 వందల యేండ్లకుపూర్వము విజయస్తంభములను పరిత్యజించి ధర్మశిలాస్తంభములను దేశమునందంతటను స్థాపించిన అశోకధర్మమూర్తిని భరతమాత ప్రపంచమునకు ప్రసాదించినది. మద్యమాంసాశనములను, సంగ్రామములను పరిత్యజించువిషయమై యూరపురాజ్యములు 2400 తరువాత నింకను వాదోపవాదములందు మునిగి తేలుచున్నవి. భారతహృదయప్రవాహమునందు భౌతికబలము శుష్కించినను ధర్మబలము వీర్యవంతమై కూలంకషముగను ప్రవహించుచున్నది. మహాసంగ్రామములు సంక్షోభమును గలుగజేసినవి. రాజ్యములంతరించినవి. రాజవంశములు నామరూపములు లేక నశించినవి. ధర్మప్రవృత్తి మాత్రము చైతన్యము గలిగి భారతహృదయస్పందనమును జేయుచున్నది. భారతహృదయమునందు స్తంభితమైన ధర్మచైతన్యాంకురములనుగాంధిమహాత్ముడసహాయోద్యమ రూపమున భారత దాస్యవిమోచనమునకును, లోక కల్యాణమునకును బహిర్గతము చేసి భారతహృదయమునందాత్మ విశ్వాసమును గలుగజేసెను. భారత దేశ సంపద్బలములవలనను బలిసిన బ్రిటీషు ప్రభుత్వము ఋణవిమోచనము జేసికొనుటకైనను భారతస్వాతంత్ర్యమును స్థాపించుట ధర్మము, వివేకము. శుష్కించి క్షీణించిన భరతవర్షము భారతీయ ప్రయోజనములకును, బ్రిటీషుప్రయోజనములకును నిరుపయోగమని బ్రిటీషు రాజ్యాధికారులు సకాలమునందె గ్రహించుటకు భగవదనుగ్రహము గలుగు గాత!

భారతరాజ్యాంగ సంస్కరణములు

భారతరాజ్యాంగములను విమర్శించుటకును, నిర్ణయించుటకును బ్రిటీషు పార్లమెంటు కమిటీకిమాత్ర మధికారము గలదు. స్వరాజ్యమును గోరెడి భారతీయుల కేవిధమైన హక్కును, కమిటీతో గలిసి పనిచేయుట కవకాశములు లేవు. బర్కెను హెడుప్రభువు, భారతప్రభుత్వమును హైందవనాయకుల ప్రార్థనమును నిరాకరించిరి. చిరకాలము క్రితము రహస్యముగ జేసిన యోచనలను సఫలము చేయుటకు మాత్రమే సైమను విచారణసంఘమేర్పడిన విధమును బ్రిటిషు భారతప్రభుత్వాధికారు లవలంబించుచున్న మాయోపాయములువిశదము చేయుచున్నవి. బాల్డ్విను గారు, బర్కెను హెడుప్రభువు, రామ్సె మాక్డోనాల్డు గారు మొదలగు బ్రిటీషురాజనీతిజ్ఞులు సైమనుకమిషనును భారతీయులు శిరసావహింపవలయునని భయపెట్టుచున్నారు. సైమనుకమిషను నియామకమునందు బర్కెను హెడుప్రభువు భారతీయులకుజూపిన యవమానము భారతీయులకు పరమాసహ్యమును గలుగజేసినది. వివిధపక్షములవారిని మతములవారిని తెల్లకమిషను చేరదీసి భారతీయులకు వారి నిస్సహాయస్థితిని, సంయోగావసరమును విశదముచేసినది. దేశమంతయును భారతజాతీయమహాసభ నిర్ణయించిన బహిష్కారసిద్ధాంతము నవలంబించి భారతజాతీయ సంకల్పమును విస్పష్టము చేసినది.

భారతజాతీయ మహాసభ

చెన్నపురియందు గతసంవత్సరమునందు గూడిన 42-వ జాతీయమహాసభ సకలవిధములను గణనీయముగనున్నది. సుప్రసిద్ధ మహమ్మదీయనాయకులు డాక్టరు అన్సారిగా రధ్యక్షత వహించిరి. వేలకొలది ప్రతినిధులు ప్రేక్షకులు కాంగ్రెసు యాత్రనుజేసి ధన్యులైరి. కాంగ్రెసు మహామంటపము వేలకొలది ప్రేక్షకులతో నిండినది. గంభీరోపన్యాసములతో ప్రతిధ్వనిల్లినది. బ్రిటీషు అధికారులు చూపిన నిరసనభావము భారతీయులను రోషావేశపూరితులను జేసినది. విషయనిర్ధారణసంఘసమావేశమునందును, మహాసభయందును మితవాదమున కవకాశము

పోయినది. వృద్ధులైన శ్రీమతి బెజంటమ్మగారును, పండిత మదనమోహన మాలవ్యాగారును మితవాదమును విసర్జించి సంపూర్ణస్వాతంత్ర్య సిద్ధాంతవాదము నామోదించుట ప్రజాహృదయమునందు గలిగిన కోపావేశమును వేరుగ వర్ణించుట యనవసరము. భారతజాతీయమహాసభయం దామోదింపబడిన తీర్మానములందు సైమను బహిష్కారతీర్మానము, బ్రిటీషువస్త్రబహిష్కారతీర్మానము, సంపూర్ణస్వాతంత్ర్య ప్రస్తావము హిందూమహమ్మదీయ సన్నియోగము ప్రముఖములు. ఈతీర్మానములు ప్రయోగయోగ్యములు కావనియును, బాధ్యతలేనివారిచేత నామోదింపబడిన వనియును ప్రతిపక్షులు లాక్షేపింపవచ్చును. బ్రిటీషుప్రభుత్వ నిరంకుశవిధానమునందు స్వల్పకార్యములను సయితము నెఱవేర్చుటకుభారతీయులకు శక్త్యవకాశములు లేవు. ప్రభుత్వమునకు ప్రతిబంధకములను కల్పించుటకు గల శక్త్యవకాశము లపారములు. ప్రజాభిప్రాయమును తెలుపుటయే జాతీయమహాసభకు సాధ్యము, కర్తవ్యము. ఆకర్తవ్యమును చెన్నపురియందు గూడిన భారత జాతీయమహాసభ నిర్భయముగ నిర్వహించినది. ఫలము దైవాధీనమునం దున్నది.

జాతీయమహాసభ ఆమోదించిన తీర్మానములు పిచ్చివారల కలవరము లని యాక్షేపించినను విచారపడ నవసరము లేదు. జాతీయ స్వాతంత్ర్య సంరంభములందు పిచ్చివారల కలవరములే కార్యరూపమును దాల్చుచుండును. డాక్టరు అన్సారీగారి ఆధిపత్యము క్రిందను 42 వ భారతజాతీయమహాసభ జయప్రదముగ ముగిసినది. అన్సారీగారు మహమ్మదీయనాయకులైనను భారతజాతీయ వీరులు. వారి యధ్యక్షతక్రిందను హిందూమహమ్మదీయ సంయోగమునకు సంబంధించిన ప్రస్తావ మామోదింపబడుటయును,హిందూమహమ్మదీయ హృదయములందు జాతీయాభిమానము ప్రవర్ధమానంబగుటయును శుభసూచకముగ నున్నది. కాంగ్రెసు మంటపమునందు గూడిన జనసమూహములు, చేసిన గంభీరోపన్యాసములు, ఆమోదింపబడిన తీర్మానములు భారత హృదయము నావరించిన సంపూర్ణస్వాతంత్ర్యాభిలాషను విశదము చేయుచున్నవి. ప్రజానాయకులు తీర్మానముల కనురూపముగను కార్యాచరణమునకు బూనుకొని మాతృప్రేమను సార్థకము చేయుదురు గాత!

కాంగ్రెసు నగరమునందు గూడిన యితర సభలు, ప్రదర్శనములు భారతజాతీయ వికాసమునకు సాధనములను విశదము చేయుచున్నవి. గాంధిమహాత్ముడు ప్రారంభించిన ఖద్దరు ప్రదర్శనము ఖద్దరు ప్రభావమును ప్రత్యక్షము చేసినది. నిరుపేదలకు ఖద్దరు జీవనాధారమును గల్పించగల విధమును రాటములు, మగ్గములు, అద్దకపు పనులు, చేతిపనులు విశదము చేసినవి. ఆంధ్రఖద్దరు దుకాణము బ్రిటీషుప్రభుత్వము నిర్మూలము చేసిన పురాతనమైన ఖద్దరుపరిశ్రమను సంస్మరింపజేసినది. ప్రదర్శింపబడిన సన్నని బట్టలు డక్కా-మజ్లినులను సంస్మరింపజేసినవి.ప్రదర్శింపబడిన బట్టలు ఖద్దరు నిర్మాణమునకును, వ్యాపనమునకును గల యపారమైన యవకాశములను తెల్లము చేసినవి. ప్రజాహృదయము నావరించిన పరావలంబన స్వభావము కార్యాచరణమునకు ప్రతిబంధకముగ నున్నది. వ్యవసాయశాఖయందును, అటవీ శాఖయందును, నితర స్వదేశశాఖలయందును ప్రదర్శింపబడిన వస్తువులు భారత దేశవికాసమునకు సర్వత్ర ప్రత్యక్షముగ నున్న సంపదలను మనోగతము చేసినవి.

ఇతర సభలు, ప్రదర్శనములు

అధికారులకు ప్రదర్శనమునందు గల యాదరణము వారి స్వప్రయోజన పరాయణత్వమును విశదము చేయుచున్నది. యంత్రా ద్యుపకరణములకు గల్పించిన ప్రాముఖ్యమును ఖద్దరునకును, చేతిపనులకును గల్పింపకుండుట యనుచితము. ప్రదర్శనములు ప్రజాసామాన్యమునందు స్వదేశాభిమానమును, ఆత్మపరిజ్ఞానమును గలుగజేయుటకు వినియోగపడవలయును గాని విదేశవస్తువిక్రయమునకును, ఆత్మ నాశనమునకును వినియోగపడ జనదు. మద్రాసు ప్రదర్శనాధికారులు విదేశ వస్తువులకు గల్పించిన ప్రముఖత ప్రదర్శన ప్రయోజన

మును పాడుచేసినది. ఈయనర్థములకు భారతీయుల పారతంత్ర్యస్థితియే మూలకారణ మని శ్వేతాధికారుల విపరీతాచరణములు విశదము చేయుచున్నవి.

కాంగ్రెసునగరమునందు సమావేశమైన యితర సభలును భారతజాతీయప్రబోధమును విశదము చేయుచున్నవి. గాయకమహాసభ వేల్ప్రజల నాకర్షించినది. హిందూమహాసభ స్వదేశభాషాభిమానమును విశదముచేసినది. విద్యార్థిమహాసభ, మహిళా మహాసభ, సేవాదళసభ సర్వతోముఖమైన ప్రబోధమును ప్రత్యక్షము చేసినవి. ప్రజలయందును, నాయకులయందును భావప్రకటనమున కనురూపమైన కార్యవిధానము లేనపుడు మనోరథములు రిక్తము లగుచున్నవి. చెన్నపురి సభా ప్రస్తావముల విషయమై గాంధిమహాత్ముడు చేసిన ఖండనమునకు భారతీయుల క్రియాదౌర్బల్యమె మూలముగ నున్నది. పూజాపురస్కారములు లేని సంకల్పము ఫలసిద్ధికి సాధనము గాజాలదు. బ్రిటీషువస్త్ర బహిష్కారమును చేయజాలని భారతీయులకు బ్రిటీషువస్తుబహిష్కారమును, సంపూర్ణ స్వాతంత్ర్యస్థాపనమును జేయుటకు సామర్థ్యము గలుగజాలదు. భారతీయుల సంకల్పములు ప్రస్తుతము సారహీనములుగ గనుపడినను కాలక్రమమున బలీయములై అనివార్యములు గాగలవు. స్వార్థపరులును, నిరంకుశాధికారులును నీసత్యమును గ్రహించి ప్రవర్తించుట వివేకము.

సైమనుసప్తకమునకు గంతలు కట్టి యధికారులూరేగింపులును, విందులును జేసినను ప్రజల సంకల్పమును దేశమునందంతటను జరిగిన హరతాళ బహిష్కారములు ప్రకటించినవి. ఫిబ్రవరి మూడవ తేదవాడు దేశమునందు ఎగిరిన నల్లజండాలును, మారుమ్రోగిన సైమనుబహిష్కారఘోషలును అధికారవర్గమున కావేశమును గలుగజేసినను ప్రజాశక్తిని వెల్లడిచేసినవి. భారతసామ్రాజ్యశాసనసభ బహిష్కారప్రస్తావము నంగీకరించినది; సైమను గ్రాంటును నిరాకరించినది. మద్రాసు, మధ్యరాష్ట్రములు, సంయుక్తరాష్ట్రములు రాష్ట్రీయ శాసనసభలయందు సైమను

సైమనుకమీషను

బహిష్కారము నామోదించినవి. హరతాళములు ప్రజావిజయమును విశదముచేసినను అధికారుల మిత్రభేదతంత్రము పారతంత్ర్య ప్రభావమును విదశముచేసినది. అధికారులు సహకారప్రహసనములను ప్రదర్శింపగలిగిరి. అనామకులు, స్వార్థపరులు ప్రహసనములందు పాత్రధారులై బీభత్సరసమును ప్రదర్శించి జాతీయప్రయోజనములను విధ్వంసము చేసిరి. చెన్నపురియందు హరతాళ సందర్భమునందధికారవర్గమును వారి యనుచరులును నవలంబించిన నిర్బంధములును, దుష్కార్యములును పారతంత్ర్య రాక్షసికి గల మాయోపాయములను ప్రత్యక్షము చేసినవి. తుపాకులు, మరఫిరంగులు, దండనశాసనములు, దౌర్జన్యములు, బీభత్సనాటకమును రసాభాసము చేసినవి. నిరంకుశప్రభుత్వబలము, ప్రజలదుర్బలము నిశ్చేష్టతను గలుగజేసినవి. నాయకులు 144 శాసనప్రయోగమును ప్రతిఘటించుటకు నిరాకరించిరి. కాంగ్రెసు సమయమునందును, తదనంతరమును త్వరితముగ గమనము చేసిన జాతీయ జీవనప్రవాహము మందగమనమును పట్టినది. స్వదేశీయుల స్వార్థపరత్వము, నిరంకుశాధికారుల భేదదండనోపాయములు స్వరాజ్యసంపాదనమునకు ప్రతిబంధకములుగ నున్నవి. అధికారవర్గ మీ ఆయుధముల నుపయోగించగల విధమును సైమనుసప్తకమున కేర్పాటుచేసిన స్వాగతములు విశదము చేసినవి. అధికారులు వారి యధికారమును దుర్వినియోగము చేసి సైమనుస్వాగతముల నేర్పాటుచేసిన విధము బహిరంగరహస్యము. మహమ్మదీయులను నిమ్నజాతి వారలను, స్వార్థపరాయణులను లేవదీసి ఆడించిన స్వాగత నాటకములు కోతులనాటకములవలె నున్నవి. అధికార దండ మాడినటులు జంతుక్రీడారంగమునందు (Circus) జంతువులరీతిని భారతీయులాడుట వారి దౌర్భాగ్యస్థితిని దెలుపుచున్నది. నాయకులును, దేశసేవాపరాయణులును జూపిన దృఢసంకల్పము భావిభాగ్యోదయమున కాశాంకురములు ప్రసరింపజేయుచున్నది. సామ్రాజ్య శాసనసభయందు లాలాలజపతిరాయి, మదనమోహన మాల




డబ్ల్యూ. సి. బెనర్జీ, బొంబాయి–౧౮౮౫.



బదరుద్దీన్ త్యాబ్జీ, ౧౮౮౭–మదరాసు.



జార్జియూల్, ౧౮౮౮–అలహాబాదు.



దాదాభాయి నౌరోజీ, ౧౮౮౬–కలకత్తా.



సర్ విలియం వెడ్డర్ బరన్, ౧౮౮౯–బొంబాయి.



సర్ పి. యం. మెహతా, ౧౮౯౦–కలకత్తా.



పి. ఆనందాచార్యులు, ౧౮౯౧–నాగపూరు.

(శ్రీ రత్నా అండు కంపెని, చెన్నపురి)



ఆల్‌ఫ్రెడ్ వెబ్, ౧౮౯౪-మదరాసు.



మ. రహిమతుల్లా సయాని, ౧౮౯౬-కలకత్తా.



సర్ సి. శంకరన్ నాయర్, ౧౮౯౭-అమరావతి.



సురేంద్రనాథ బెనర్జి, ౧౮౯౫-పూనా.



ఆనందమోహనబోసు, ౧౮౯౮-మదరాసు.



ఆర్. సి. దత్తు, ౧౮౯౯-లక్నో.



యన్. జి. చందావర్కరు, ౧౯౦౦-లాహోరు.

డబ్ల్యు. సి. బెనర్జి, ౧౮౯౨-అలహాబాదు. దాదాభాయి నౌరోజి, ౧౮౯౩-లాహోరు.

(శ్రీ రత్నా అంకు కంపెని, చెన్నపురి)

బలహీనులపాలిటి వరప్రసాదము !! విద్యార్థుల పాలిటి కల్పతరువు !!!

ఆయుర్వేదమును పునరుద్ధరించి చేసి, అపరధన్వంతరియని ప్రఖ్యాతిగాంచిన

వైద్యతర్క పండిత డి. గోపాలార్యులగారి

వెల సీసా 1 కి. రు 3-4-0

జీవామృతము

రిజిస్టర్డు

(శ్రేష్ఠమైన బలవర్ధకౌషధము)

కొన్ని యోగ్యతాపత్రములు

1. ఆర్. డి. స్మిత్తునుగారు, తిరుచునాపల్లి:—మీజీవామృతము నాలో నూతనశక్తి నావిర్భవింపజేసినది.

2. ది ఆనరబెల్, దివాన్ బహదూర్, ఏ. రాజరత్న మొదలియారుగారు, సి.ఐ.యి. ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషను, మదరాసు:—మీజీవామృతము చక్కని బలవర్ధకౌషధము. ఇతర ఔషధముల వలె నిది మలబద్ధకము చేయదు.

3. టి. పి. మాసిలామణిగారు, దేశాభిమాని పత్రికాసంపాదకులు, జాఫ్నా:—శరీరమంతయు క్షయించి క్షీణించినవారికి జీవామృతమే శరణ్యము. నేను దానివలన ఎంతో ఆరోగ్యము పొందితిని.

4. మంచళ్ల వేంకట పున్నయ్య శర్మగారు బి. ఎ., బహుళాంధ్ర గ్రంథకర్తలు, మద్రాసు:— మీ జీవామృతము పరమహంసక్రియవలె పనిచేసి మహోపకార మొనర్చినది.

5. వై. ల. నరసింహంగారు బి. ఏ., ప్లీడరు, గుడివాడ:—మీజీవామృతము విద్యార్థులకు పరమోపకారి.

6. కె. యస్. పద్మనాభయ్యగారు, బి.ఏ, ఎల్. టి, తొండమండలం హైస్కూలు ప్రధానోపాధ్యాయులు, మదరాసు:—మీజీవామృతము యథార్థముగ జీవామృతమే. దానికి దేసాటి.

7. కె. శి. మూర్తిఅయ్యరుగారు, బి. ఏ., బి. ఎల్., కర్నూలు:—మీజీవామృతము యొక్క మహిమ వ్రాయ నలవికానిది. ఇది విద్యార్థులకు ప్రాణమిత్రము.

8. ఉకూరు కృష్ణశాస్త్రిగారు, నేటివుడాక్టరు, కదిరి:—జీవామృతమునకు మీరిడినపేరు సార్థక నామధేయ మైనది.

9. లోతుగెడ్డ క్రిష్ణంనాయుడుగారు, కొత్తూరు:—మీజీవామృతము బలహీనులపాలిటి వరప్రసాదము.

10. డి. కోటి వీరయ్యగారు, కనగాల:—మీజీవామృతము నరములకు చాలా బలముకలిగించి, రక్తవృద్ధి, వీర్యవృద్ధి యొనర్చినది.

ఆయుర్వేదాశ్రమము, (రిజిస్టరుడు)

151 గోవిందప్పనాయునివీధి, పోస్టుబాక్సు 287, మదరాసు,

తంతివిలాసము:— "పండిట్" మదరాసు.



డి. ఇ. వాచా, ౧౯౦౧-కలకత్తా.



సురేంద్రనాథ బెనర్జీ, ౧౯౦౨-అహమదాబాదు.



లాల్ మోహనఘోషు, ౧౯౦౩-మదరాసు.



జి. కే. గోఖలె, ౧౯౦౫-కాశీ.



సర్ హెన్రి కాటను, ౧౯౦౪-బొంబాయి.



దాదాభాయి నౌరోజీ, ౧౯౦౬-కలకత్తా.



రాసబిహారి ఘోషు, ౧౯౦౭-సూరతు.

రాసబిహారీఘోషు, ౧౯౦౮-మదరాసు.

(శ్రీ రత్నా అండు కంపెనీ, చెన్నపురి)



సర్ విలియం వెడ్డర్బర్న్, ౧౯౧౦-అలహాబాదు.



బిషన్ నారాయణధర్, ౧౯౧౧-కలకత్తా



ఆర్. యన్. మధోల్కరు, ౧౯౧౨-బంకీపురు.



మదనమోహనమాలవీయ, ౧౯౦౯-లాహూరు.



నవాబ్ సయ్యదు మ. బహదూర్, ౧౯౧౩-కరాచి.



భూపేంద్రనాథవసు, ౧౯౧౪-మదరాసు.



సర్ యస్. పి. సింహా, ౧౯౧౫-బొంబాయి.

(శ్రీ రత్నా అండు కంపెని, చెన్నపురి)

న్య, శ్రీనివాసయ్యంగారు, జయకరు, జిన్నా, మోతీలాలు నెహ్రూగార్లు మొదలగు దేశభక్తులు నిర్భయముగ ప్రయోగించిన దివ్య ప్రయోగములు నిరంకుశాధికారమును భేదించుటకు వినియోగపడవలసియున్నవి. సామ్రాజ్యాభిమానాంధకారమును తామస తంత్రమునలె సాత్త్వికనిరోధము భేదించుటకు ప్రపంచము మహాదుఃఖవేదన ననుభవించుట దైవయోగముగ నున్నది. బ్రిటీషు కటాక్షలబ్ధములైన భారత రాజ్యాంగ సంస్కరణములు ఇప్పటి సంధినియమముల రీతిని సారవిహీనము లని గత కాలానుభవమునలె భావికాలానుభవమును విశదము చేయగలదు.

శాసనసభలు, రాజ్యాంగసంస్కరణములు

శాసనసభలు రాజ్యాంగసంస్కరణముల బూటకమును ప్రత్యక్షము చేసినవి. శాసనసభ ప్రవేశ మసహాయోద్యమమును నిర్వీర్యము చేసి సి. ఆర్. దేశబంధు చిత్తరంజనదాసుగారి నిర్యాణము స్వరాజ్యపక్షమును సమాప్తిపాలు చేసినది. కాంగ్రెసుపక్షము, స్వరాజ్యపక్షము యథోచిత సహాకారపక్షము కలిసి కలియక దేశమును సంక్షోభమయము చేసినవి. కాంగ్రెసు సభ్యులు శాసనసభలయందు చేయగలది లేదు. దేశమునందు నిర్మాణకార్య విధానమును నడుపుట కవకాశము లేదు. శాసనసభలయందు గాంధీ రాజీనామాలను చేయుటకైనను కాంగ్రెసునిర్ణయించిన బహిష్కారతీర్మాన మాటంకముగ నేర్పడినది. అన్నిపక్షములవారు కలిసిచేసిన తీర్మానములను ప్రభుత్వము నిరాకరించుచు పరిహసించుచున్నది. తగ్గించిన మొత్తములను ప్రభుత్వము ధ్రువపరచుచున్నది. అన్ని పక్షములవారికిని నొకపాఠమునే ప్రభుత్వాధికారులు నేర్పుచున్నారు. ఆ పాఠము నిరంకుశాధికారపాఠము; బ్రిటీషు సామ్రాజ్యాధికార పాఠము; తెల్లదొరల పాఠము; శాశ్వత దాస్య పాఠము. ఈపాఠములను నేర్పి బ్రిటీషుప్రభుత్వము భారతీయులను మహాదీనులనుచేసినది. ఎంగిలిముక్కలకై పోట్లాడుట ఆత్మవినాశనమునకు సాధనముగాని ఆత్మోద్ధరణమునకు సాధనము గాదు. ఉద్యోగాధికారాపేక్షను పెట్టి విభజించి నాశనముచేయుట బ్రిటీషురాజ్యతంత్రము. రెండు వందలయేండ్ల యనుభవానంతరమున నైనను భారతీయులకు జ్ఞానోదయము గలుగకుండుట దైవశాపముగ నున్నది. అంతర్విభేదములను పోగొట్టి జాతీయైక్యమును సమకూర్చుటకు ఢిల్లీయందు గూడిన జాతీయైక్యసభ ప్రయోజనకరముగ నున్నది.

జాతీయైక్యసభ

ఉత్తరమున హిందూ మహమ్మదీయ భేదములు, దక్షిణమున బ్రాహ్మణ బ్రాహ్మణేతర భేదములు భారత జాతీయబలమును శిథిలముచేయుచు నిరంకుశాధికార బలమును పోషించుచున్నవి. హిందువులు, మహమ్మదీయులు, బ్రాహ్మణేతరులు, నిమ్నజాతులు ప్రత్యేకముగ హక్కులను గోరుచున్నారు. హిందూ మహాసభ, ముస్లిముసమితి బ్రాహ్మణేతరసభ భరతవర్ష ప్రయోజనములను వెనుకబెట్టి, ప్రత్యేక సాంఘిక ప్రయోజనములను, స్వప్రయోజనములను నాశించుచు, నిరంకుశాధికారుల దయను వేడుచు, నాత్మగౌరవమును, దేశప్రయోజనములను నాశనము చేయుచున్నవి. ప్రత్యేక నియోజకవర్గముల నేర్పరచుటయు, ఉద్యోగ ప్రాతినిధ్యాదులకు పరిమాణవర్గము లేర్పరచుటయు జాతీయ సంయోగమునకుగాని, జాతీయబలమునకుగాని సాధనములుగాక జాతీయ వియోగమునకును, జాతీయ దౌర్బల్యమునకును సాధనంబులగుచున్నవి. అధికార సంపద్గౌరవముల ననుభవించుచున్న బలవంతులును, అధికారసంపద్గౌరవములను గోరెడి దుర్బలులును సమానముగ దైన్యస్థితికిని, కలహములకును గారకులు. బలవంతులు బలహీనులను వంచించి సుఖవంతులగుచున్నారు. బలహీనులు బలవంతులను దిగద్రోసి సుఖవంతు లగుచున్నారు. రెక్కలను కత్తిరించి పంజరములందు బంధించిన పక్షులు ముష్టిగింజలకై గిజగిజలాడుచు పొడుచుకొని పడిపోవును గాని యెగురజాలవు. యాచకులు ఒకరిని మించి యొకరు ముందునకు త్రోసికొనిపోవుచు పడుచు పడిపోవుదురు గాని ముష్టినైనను పొందజాలరు.

బలవంతులును బలహీనులునునగు పుత్రులు స్వార్థపరులై కలహించునపుడు తల్లి దుఃఖమునుపాలై క్షీణించుచున్నది. క్షీణించుచున్న తల్లి దుఃఖము బిడ్డలకు సంక్రమించుచు దుస్సంతానము గలుగుచున్నది. ఈ దుష్టచక్రమునందు గలుగుచున్న వేగాతిశయము వినాశవేగమునకు సాధనం బైనది. మరణయాతన ననుభవించుచున్న తల్లి పిల్లల దుఃఖయాతనను జూచి విలపించునుగాని దుఃఖ నివారణ మును జేయజాలదు.

భారతమాత యనుభవించు చున్న దుఃఖవేదన పండితులందును, పామరులందును, నాయకులందును, అను చరులందును, హిందువులందును, మహమ్మదీయులందును, బ్రాహ్మణులందును, నిమ్నజాతులందును, పురుషులందును, స్త్రీలయందును, వృద్ధులందును, పిల్లలందును, సర్వత్ర ప్రత్యక్ష మగుచున్నది. ప్రజాసత్త్వము సకలాంగములందును క్షీణిం చినది. బుద్ధిచెడినది. ఇంద్రియములు క్షీణించినవి. శరీరము శుష్కించినది. ఆత్మ నివురుగప్పిన నిప్పువలె నిస్తేజ మైనది. భారతభూమి నిస్తేజమైన విధమును చరిత్రేతిహాసములు తెలుపుచున్నవి; డాక్టరు బెజంటమ్మ, గాంధి మహాత్ముడు మొదలగు దేశభక్తులు వ్యక్తము చేయుచున్నారు.

అవతారమూర్తులను కన్నతల్లి యిపుడు గొడ్డు వోయినది. శ్రీమతములను, షడ్దర్శనములను స్థాపించిన తత్త్వజ్ఞుల సంతానములు బుద్ధిహీనులు! మహావీరుల సంతానములు నిర్వీర్యులు! కర్మదక్షుల సంతానములు సోమరులు! ధర్మపరాయణుల సంతానము లబ్ధయోజ కులు! సకలమును విధ్వస్తముగ నున్నది. పరావలం బనము భారతజాతీయ జీవనప్రవాహమును శుష్కింపజేసినది. చైతన్యమయములైన కారణ శరీ రసూక్ష్మదేహములు స్తంభించినవి. జడమయమైన స్థూల దేహముమాత్రము మిగిలియున్నది. కారణదేహకాంతు లెప్పుడైనను కంటబడి ఆత్మ సంస్మరణము గలుగునపుడు నిర్బంధమాయాప్రతి బంధకములు వెలువడుచున్నవి. కారణ కాంతులంతర్హితములగుచున్నవి. సత్యాగ్రహ సంపన్నుడైన గాంధి మహాత్ముడు పిచ్చి వాడు. దేశభక్తిపరాయణులైన దాసు, నెహ్రూ, లాలా, మాలవ్యాగారులు రాజద్రోహులు. దేశసేవాపరాయణు లైన ప్రజ లబ్ధయోజకులు; స్వార్థపరులు. ఈ సమ్మోహా వస్థయందు భారతమాతకు తరణోపాయము దుర్లభముగ నున్నది. మోక్షమునకు త్యాగము సాధనముగాని భోగ ము సాధనము గాదు. పండిత మోతీలాలు నెహ్రూగారు భారతస్వాతంత్ర్యసిద్ధికి నాయకు లాత్మ సమర్పణమును జేయుటకు సిద్ధముగా నున్న విధమును శాసన సభయందు సువ్యక్తము చేసిరి. భారతజాతీయ సంయోగము త్యాగా ధారమున నిర్మితము గావలసి యున్నది. అన్ని పక్ష ములవారును స్వీయపక్షముల లాభములకు పెనగులాడు నపుడు వియోగముసంభవము గాని సంయోగము సంభవ ముగాదు. త్యాగమును జేయుటకు గాంధిమహాత్ముడు జాతీయపతాకమునందు చిత్రించిన విధమున అధిక సం ఖ్యాకులైన హిందువులు సంసిద్ధులు గావలయును. హిందు వులందున జ్ఞానధన సంపన్నులైన ద్విజులు—బ్రాహ్మణ క్షత్రియవైశ్యులు సంపూర్ణ త్యాగమును జేసి భారత జాతీయసత్త్వము నుద్ధరింపవలసిన యవసరము గలి గినది. జాతీయచైతన్యమును త్యాగము సముద్ధరింప వల యునుగాని స్వరాజ్యాంగ నిర్మాణ ముద్ధరింపలేదు. చైత న్యములేని స్వరాజ్యాంగ నిర్మాణములు మృతాకారములు గనుండగలవు. అమృతప్రదాయకమైన త్యాగశక్తియె లోకము నుద్ధరింపగలదు.

చెన్నరాష్ట్రము

చెన్నరాష్ట్రము భరతవర్షమునందు విచిత్రస్థాన మునలంకరించుచున్నది. ఆర్యద్రావిడసంస్కారముల సం యోగసంఘర్షణము లీవిచిత్రస్థితికి మూలాంకురములుగ నున్నవి. ఆర్యవిజ్ఞానమువలెను ద్రవిడ విజ్ఞానమును దక్షిణాపథవికాసమునకు వినియోగపడినది. బ్రాహ్మణులవలె ఆది ద్రావిడులును ప్రజావికాసమునకు దోడ్పడినవిధము ఆళ్వారులు, నంద నారులు విశదము చేయుచున్నారు. దైవభక్తులందువలెను దేశభక్తులందును తారతమ్యములు నెంచుట యసంగ తము. ప్రాచీనకాలమునందువలె వర్తమాన కాలము

నందును ఆర్యద్రావిడ సంస్కారములు దక్షిణదేశాభ్యుదయమునకు వినియోగపడుచున్నవి. చిరకాల సంవర్ధితంబై సంయోగబలమును బడసిన సంస్కారమును నిర్మూలముచేయుట యసాధ్యము; సాధ్యమైనను నిరర్థకము. దక్షిణాపథము నందును ప్రచండాకారమును దాల్చుచున్న బ్రాహ్మణ బ్రాహ్మణేతరసమస్యను నిర్ణయించుటకును త్యాగము సాధనముగాని భేదము సాధనము గాదు. బ్రాహ్మణబ్రాహ్మణేతర విభేదములు స్వప్రయోజనపరాముస దక్షిణదేశమునందు గలుగజేయుచున్న సంక్షోభము ధర్మహానికి గారణంబుగ నున్నది. కాంగ్రెసుసంఘములందును, శాసనసభలయందును, రాజకీయ పక్షములందును బ్రాహ్మణబ్రాహ్మణేతర విభేదములు పరస్పరవిశ్వాసమును బోగొట్టుచున్నవి. ఒండొరులను నమ్ముటకు వీలు గనుపడకున్నది. శాసనసభా రంగమునం బ్రహసనము వికృతాకృతిని దాల్చి ధర్మహానికి సాధనంబుగ నున్నది.

మద్రాసు శాసనసభ

మద్రాసు శాసనసభాస్థితి ఘోరముగ నున్నది. సైమను బహిష్కారమును నామోదించిన శాసనసభ కార్యాచరణమునందు వెనుకంజ వేసినది. బహిష్కారమును బోధించిన ప్రజా నాయకులు 144 వ సెక్షను ప్రయోగింపబడినపుడు శాసనమును తిరస్కరించుటకు సంశయాత్మను విశదము చేసిరి. హరితాళదినము నందు తుంటరు లల్లరులను జేసి పోలీసు దౌర్జన్యముల కవకాశములను గలుగజేసిరి. ప్రభుత్వము సైనికులను, రక్షకభటులను, ఫిరంగులను, తుపాకులను ప్రదర్శించి ప్రజా హృదయము నందు భయభ్రాంతులను గలుగజేసినది. ప్రభుత్వాధికారు లీబీభత్సమును ప్రదర్శించుటకు మూడులక్షల రూప్యములను వ్యయముచేసిరి. ఆవ్యయమును శాసనసభ యామోదించినది. సైమను బహిష్కరణము నామోదించిన రంగనాథము, ఆరోగ్యస్వామి మొదల్యారుగార్లుమంత్రి పదవులను నిర్బంధముగను చాలించుకొనిరి. బహిష్కరణము నామోదించిన ముత్తయ్య మొదలిగారు, సేతురత్నయ్యగారు మంత్రులుగ నేర్పడిరి. శాసనసభాభిప్రాయమునకు వ్యతిరేకముగ ప్రవర్తించిన సుబ్బరాయనుగారు మంత్రిగ నున్నారు. ప్రభుత్వాభిప్రాయములకు వ్యతిరేకులైన ముత్తయ్యమొదలి సేతురత్నయ్య గార్లు మంత్రులుగ నున్నారు. ఈమంత్రివర్గమునందు శాసనసభకుగాని, గవర్నరునకుగాని, స్వీయపక్షమునకుగాని, పరస్పరము గాని విశ్వాస ముండుట కవకాశములు లేవు. కేవల మధికారలాభముమాత్రము మంత్రులను నిలువబెట్టినది. ఆ యధికారలాభమె జస్టిసుపక్ష రక్షణమును బడయుచున్నది. సైమను బహిష్కారమును పోషించిన జస్టిసు పక్షము మంత్రివర్గమును సైతము పోషించుట విచిత్రముగ నున్నది. దేశైక్యము ధర్మైక్యము లేక స్వార్థైక్యము ప్రబలునపుడు తాత్కాలికముగ పక్షలాభము గలిగినను దేశప్రయోజనములు భగ్నము లగుచున్నవి. రామారాయణంగారు, సుబ్బరాయనుగారి మంత్రివర్గమున కభయము నొసంగుట జస్టిసుపక్షమునకును, బ్రాహ్మణేతర పక్షమునకును తాత్కాలికముగ లాభించినను దేశమునకును, ధర్మమునకును హానికరములుగ నుండగలవు. సంకల్పాచరణములకు సామ్యత్వము గలుగనపుడు విఫలము సాధ్యముగాని సత్ఫలము సాధ్యముగాదు. సైమను బహిష్కారమున కారంభమునందు సమ్మతించిన రాజా రామారాయణంగారు సైమనుకమిషను నామోదించెడి మంత్రివర్గము నెట్లు సమర్థింపగలరో దుర్గ్రాహ్యముగ నున్నది. పక్షములును, నాయకులును గోరునది స్వప్రయోజనములుగాని దేశప్రయోజనములు కావు. లామెంబరు బ్రాహ్మణేతరులైనను, మంత్రులందరును బ్రాహ్మణేతరులైనను, బ్రాహ్మణేతరసంఘము సంపూర్ణవికాసమును బడయజాలదు. రాజా రామారాయణంగారు రాజ్యాంగ పరిజ్ఞానమును స్వరాజ్య సంపాదనమునకు వినియోగించుట ప్రయోజనకరముగాని ఉద్యోగములను సంపాదించుటకు వినియోగించుట ప్రయోజనకరము గాదు. సుబ్బరాయను మంత్రివర్గము నిలిచియున్నను, జస్టిసుపక్షము బలమును పొందనను, ఈయధర్మసంయోగ మధర్మఫలమును సమకూర్చునుగాని ధర్మఫలమును సమకూర్ప జాలదు. కాం

కాంగ్రెసుప్రతిజ్ఞను భంగముచేసిన ముత్తయ్య మొదలియారు, సేతురత్నయ్యగార్లును, శాసనసభాభిప్రాయమును ప్రతిఘటించిన సుబ్బరాయనుగారును, స్వీయాభిప్రాయమును పరోక్షముగ భంగముచేసిన జస్టిసుపక్షనాయకులును సందిగ్ధసమయమునందు భారతమాతకు మహోపకారమును జేసిరి. సైమనుగారు బహిష్కారము శిథిలమగుచున్నదనియును, సహకారము పెరుగుచున్నదనియును బ్రిటీషు దేశమునకు సందేశములను బంపుచున్నారు. గోషెనుప్రభువుగారి దురాచరణము సకలవిధములను ధర్మవిరుద్ధముగ నున్నది. నిరంకుశప్రభుత్వ మవలంబింపగల చతురోపాయములను గోషెనుప్రభు వవలంబించిన దుస్తంత్రము విశదము చేయుచున్నది.

శ్రీయుత వెంకటరామశాస్త్రిగారిని [illegible]రుగ నియమించి వారి శాఖలను సంప్రతింపకనే తీసివేయుట ధర్మవిరుద్ధముగ నున్నది. స్వపక్షవిశ్వాసమును, శాసనసభా విశ్వాసమును గలిగియుండని సుబ్బరాయనుగారిని, ప్రతిజ్ఞాభంగము చేసిన కాంగ్రెసు సభ్యులను మంత్రులజేసి పోషించుచున్న రామారాయణింగారి చాతుర్యమును, గోషెనుప్రభువుగారి నైపుణ్యమును ప్రశంసనీయములుగ గనుపడుచున్నను కాలాంతరమున పరిణామానర్థములకు కారణములుగా గలవు. కాంగ్రెసుపక్షమును ధ్వంసము చేయుటకు బూనుకొనిన స్వదేశీయులు, విదేశీయులు కృతకృత్యులైనను అధర్మఫలము ఫలించగలదు. అసహాయోద్యమకార్యమును విసర్జించి శాసనసభలయందు చేరి కాంగ్రెసుపక్షబలమును నిర్వీర్యముచేసిన స్వరాజ్యపక్షమునకును నిర్గమనము సమీపించుచున్నది. శాసనసభారంగములు తంత్రములు కొటకట్టుకొను విధమున కార్యసిద్ధికి రంగములు గావని సత్యానుభవము విశదము చేయుచున్నది. దేశసేవాపరాయణులు నిర్మాణ కార్యదీక్షాపరాయణులై మంత్రిపదవులను, కార్యనిర్వాహక సభ్యత్వములను, స్థానికసంఘసభ్యత్వములను, శాసనసభా సభ్యత్వములను పరిత్యజించి, అధికారకలహముల కాకరంబైన చెన్నరాష్ట్రమునందు శాంతిని స్థాపించుట శ్రేయఃప్రాప్తికిని స్వరాజ్యసిద్ధికిని సాధనముగ నుండగలదు.

ఆంధ్రరాష్ట్రము

ఆంధ్రరాష్ట్రము బలాధికార సంపదలు లేక పరమదైన్యము ననుభవించుచున్నది. ఆంధ్ర స్వభావ స్వరూప విరహితమైన మద్రాసు రాజ్యస్థానము. రాజధానీ నగరమునందుగల యాంధ్రులు ప్రత్యభిజ్ఞానము లేక కాలయాపనమును జేయుచున్నారు. ప్రత్యభిజ్ఞానముగల యాంధ్రు లధికార ప్రాప్తికై పరితపించుచున్నారు. ఉద్యోగములందును, వ్యాపారవాణిజ్య పరిశ్రమలందును ఆంధ్రులకు వారి గుణగణంబులకనురూపమైన ప్రతిపత్తి గలుగకున్నది. [illegible] ఆంధ్రుల కొలంగూటకు జేసిన ప్రయత్నములు విఫలములైనవి. నీటిపారుదల విషయమునను, పరిశ్రమల విషయమునను ఆంధ్రదేశమునకు ప్రభుత్వాదరణము గలుగకున్నది. స్వల్పఫలదాయకమైన మల్లాపురము నిర్మాణమునందుగల యభిమానము విశేషఫలదాయకములైన కృష్ణాతుంగభద్రా నిర్మాణములమీద గలుగకున్నది. ఆంధ్రవిశ్వవిద్యాలయము మధోగతిపాలైనది. విశ్వవిద్యాలయ వికాసమునకు ప్రభుత్వము తన సహాయమును జేయజాలకున్నది. ఆంధ్రులు అన్యోన్యకలహములతో విశ్వవిద్యాలయ ప్రశస్తిని స్తంభింపజేసిరి. స్థలములు తగాదాలతో రెండేండ్లు గడచిపోయినవి. ఉపసంఘసభ్యులు ఏక కేంద్రవిశ్వవిద్యాలయమును సిఫారసు చేసిరి. విశ్వవిద్యాలయ పునరుద్ఘోషణమునందు విశ్వప్రయత్నములను చేసిన రాజమహేంద్రపురవాస్తవ్యుల కాశాభంగము గలిగినది. అనంతపురవాస మాంధ్రవిశ్వవిద్యాలయమునకు విఘ్నములను గలుగజేయుచున్నది. ఉత్తరాంధ్రులు లాంధ్రదేశమునకు దూరస్థమగుచున్నదని భయపడుచున్నారు. కర్ణాటకులాంధ్ర విశ్వవిద్యాలయమును కర్ణాటకప్రాంతములందు బలవంతముగ స్థాపించుచున్నారని మొరలిడుచున్నారు. దత్తమండలవాసులు- ముఖ్యముగ అనంతపుర వాస్తవ్యులు, అనంతపురవాసమును గట్టిగ కోరుచున్నారు. రాజ్యాంగములందు వలెను విద్యాంగములందును స్థలాభిమానము, స్వార్థాభిమానము విద్యాలక్ష్యమును నిర్మూలము చేయుచున్నది. ఆంధ్రవిశ్వవిద్యాలయ మాంధ్రదేశ మధ్యస్థమై

ఆంధ్రాభ్యుదయమునకు వినియోగపడవలసి యున్నది. ఆంధ్రవిద్యాభిమానులందరును నీ లక్ష్యమును గమనించి విశ్వవిద్యాలయమును సార్థకము చేయుటకు భగవంతుడు ననుగ్రహించుగాక! శ్రీయుత రామలింగారెడ్డి గారిని తిరిగి వైసుచాన్సలరుగను ఎన్నుకొని సినేటుసభ్యులు స్వధర్మ నిర్వహణమును చేసి కృతకృత్యులైరి. ఆంధ్రసమస్యలన్నియును ఆంధ్రరాష్ట్ర సమస్యపైనాధారపడియున్నవి. ప్రత్యేకాంధ్ర నిర్మాణమునకాంధ్రులు ప్రయత్నము చేసి ఆంధ్రోద్యమమును సఫలము చేయుట వర్తమాన సందర్భ సమయమునందు పరమావసరముగ నున్నది.

ఆంధ్రరాష్ట్రము

ఆంధ్రోద్యమమునకు కేంద్రమైన ఆంధ్రరాష్ట్రనిర్మాణ సమస్యను వివిధపక్షములవారును నంగీకరించుచున్నారు. భాషాప్రయుక్త రాష్ట్రవిభాగమును కాంగ్రెసు అంగీకరించినది. ఆ దేశమునుబట్టియును ఆంధ్రరాష్ట్రజాతీయోద్యమసంఘము వ్యక్తిత్వమును గలిగి పనిచేయుచున్నది. విజయవాడయందు మహాత్మ గాంధి మహాత్ముడారంభించిన ఖద్దరుద్యమము, బహిష్కార ప్రయత్నము స్వరాజ్యనాదమును దేశమునందంతటను మారుమ్రోగించినది. అసహాయోద్యమ ప్రస్థానమున ఆంధ్రనాయకులు పురోగమనము చేసి ఆంధ్ర ప్రతిష్ఠను ధరణీఖండమునందు సుస్థిరము చేసిరి. దేశ[illegible] నాయకులు మహాత్యాగము చేసి కారాగృహవాసమును స్వీకరించి మాతృదేశారాధనమును చేసి ప్రశంసావాదములను బడసిరి. చెన్నరాష్ట్రశాసనసభ ఆంధ్రరాష్ట్ర నిర్మాణ తీర్మానము నామోదించినది. వర్తమాన సంవత్సరమునందును రాష్ట్రతీర్మానమును తిరిగి యామోదించినది. డిల్లీ నగరమునందు రాజ్యాంగనిర్మాణములను యోచించుచున్న వివిధపక్షముల సభయును భాషాప్రయుక్త రాష్ట్రవిభాగమును, అందును ఆంధ్రరాష్ట్ర నిర్మాణమును నిర్ణయించినది. సైమనుకమిషను నిర్ణయించెడి రాజ్యాంగ సంస్కరణములు రాష్ట్రస్వాతంత్ర్యమును నిర్ణయించును ప్రబలమైన వదంతులుగలవు. ఆంధ్రరాష్ట్ర నిర్మాణమున కారంభమునందు ప్రతికూలమైన వాతావరణ మిపుడనుకూలముగ నున్నది. అసహాయోద్యమ సాధకులైన యాంధ్రులు నిస్సహాయస్థితి నుండుట సంతాపకరముగ నున్నది. అధికార ప్రాతికూల్యమును, ప్రజల యలసత్వమును నాంధ్రోద్యమ ప్రవాహము నరికట్టినవి. నాయకులకు, ప్రజలకు చెన్నపురియాశ్రయము నిత్యజీవనము నందు తప్పనిసరియైనది. స్థానిక సంస్థలందు నిర్మాణాత్మకములైన చెన్నపురిమట్టును తెగగొట్టుటకు చేసిన స్వయంప్రయత్నము లాంధ్రుల నిస్సహాయస్థితిని విశదము చేయుచున్నవి. [illegible] కాంగ్రెస యోగి ముఖ్యులకును మన స్వాములకును గల [illegible]లైన సంతాపానలము ప్రజ్వరిల్లుచున్నది. కొన్ని[illegible] నందును, సత్యాగ్రహములందును, సభలయందును, నిర్మాణములందును నీవిభేదములు మనస్వాములను గలుగజేయుచున్నవి. ప్రభుత్వము ప్రయోగించిన 144 వ శాసనము నుల్లంఘన సందర్భమున నీవిభేదములు బహిరంగములైనవి. ఆంధ్రోద్యమ వికాసమునకాంధ్రులకు ప్రత్యేక స్థితి యున్నది, ఆంధ్రరాష్ట్రనిర్మాణము ననవసరమని గత కాలానుభవము విశదము చేసినది. ఆంధ్రోద్యమ ప్రాప్తికి నాయకసమూహాత్రాణము ముఖ్యముగ నున్నది.

ఆంధ్రుల కర్తవ్యము

ఆంధ్రుల జాతీయజీవనము స్తంభించిన వర్తమాన సమయమునందు కర్తవ్యము దుర్గ్రాహ్యముగ నున్నది. అసహాయోద్యమ ప్రస్థానము దుస్థితిమైనది. శాసనసభా బహిష్కార మసంపూర్ణమునందు గలిగినది. స్వరాజ్యవాదులు శాసన సభల యందు వాదప్రతివాదములతో కాలయాపనము జేయుచున్నారు. కాంగ్రెసు ప్రచారకులు నిరాధారులై జీవనోపాయమును గల్పించుకొనుటకు కాలయాపనము జేయుచున్నారు. ఖద్దరుప్రచారము ద్రవ్యములేక స్తంభించుచున్నది. చరఖాసంఘమున కింకనుండిన బాకీలు పెట్టుటకు ఖద్దరు నిర్వాహకు లసమర్థత్వమును చూపుచున్నారు. సత్యాగ్రహాశ్రమములు నిర్వీర్యములుగ నున్నవి. ఆంధ్రహృదయము నైరాశ్యము సంపూర్ణముగ నావహించినది.

అసహాయోద్యమారంభమునందు మహాప్రతిష్ఠను బడసిన ఆంధ్రదేశము వర్తమానకాలమునందు తన ప్రతిష్ఠను గోల్పోయి స్తంభించినది. దేశము నంతఃకలహములతో నిండినది. నాయకులు, ప్రచారకులు పరస్పర విశ్వాసము లేక వాదప్రతివాదములతో గాలయాపనము జేయుచున్నారు. అనుచరులు లేని నాయకులు దేశమునందంతటను గలరు. కాంగ్రెసు సంఘములు నామమాత్రావశిష్టములుగ నున్నవి. కాంగ్రెసుసభ్యుల సంఖ్య అత్యల్పముగ నున్నది. కొన్ని మండలములందు మండలసంఘములు సైతము మృతప్రాయముగ నున్నవి. ప్రజల

లక్ష్యము కాంగ్రెసుసంఘములనుండి మరలి స్థానిక సంస్థలందు లగ్నమైనది. స్థానికసంస్థలు కక్షులకును, పక్షములకును నిలయములుగ నున్నవి. శాసనసభయందు కాంగ్రెసుప్రతినిధులు నిస్సహాయులైనను సంయోగము లేక ప్రవర్తించుచున్నారు. చరఖాసంఘశాఖయందను నాయకులకును, ప్రచారకులకును పరస్పర విశ్వాసగౌరవములు గలుగకున్నవి. చరఖాసంఘమునందు జేరి నూలుచందా నిచ్చెడి సభ్యుల సంఖ్య క్రమముగ తగ్గిపోవుచున్నది. ఆంధ్రుల దురదృష్టము వలన గాంధిమహాత్ముని యాంధ్రదేశ సంచార మెప్పటికప్పుడు వెనుక బడుచున్నది. ఖద్దరునందు కలితి గలదను సందేహము చరఖాసంఘమునకు గలిగినది. పట్టుశాలి సన్నబట్టలవిషయమై సందేహము గలిగినపుడు ఖద్దరుప్రచారమును నపఖ్యాతి పాలగుచున్నది. కాంగ్రెసు ప్రతినిధులును, నాయకులును శాసనసభలయందు చేయగలదియును, నిర్మాణకార్యవిధానమునందు చేయుచున్నదియును గనుపడదు. ఈసందిగ్ధస్థితియందు కాంగ్రెసు కార్యవిధానమున నవీన సాధనలను నిర్ణయించుట రాజ్యాంగాందోళనమున కవసరంబుగ నున్నది. ఆయవసరమైనను భగవదనుగ్రహమువలన రావలయును గాని ప్రజాప్రయత్నము వలన రాజాలదు. సైమనుకమిషను గలుగజేసిన సంచలనము కమిషను వెడలుటతో నాగిపోయినది.

ఆంధ్రప్రజా వికాసము

మానవప్రయత్నములకు ఫల మాత్మవికాసము. సాహిత్యము, కళలు, శాస్త్రములు, కర్మలు, రాజ్యాంగములు మానవుల యాత్మవికాసమునకు వినియోగపడుచున్నవి. పరతంత్ర దేశములందు విద్యావంతుల లక్ష్య మాత్మవికాసమునకు మూలమైన స్వరాజ్య సంపాదనమునందు సహజముగ లగ్నమగుచున్నది. ప్రజాసామాన్యమునకును, నాయకులకును వర్తమాన విషాదావస్థయందు శాసనోల్లంఘన ప్రస్థానముగాని, సత్యాగ్రహ ప్రస్థానముగాని సాధ్యము గాకున్నది. ప్రజల లక్ష్యమును బాహ్యసాధనములనుండి యాంతరంగిక సాధనములకును, పరాపేక్షనుండి స్వయంసహాయమునకును మరల్చుట స్వరాజ్యసంరంభమునకు సాధనంబుగ నుండగలదు.

ఆంతరంగిక సాధనములు

స్వరాజ్యసంపాదనమునకు సాయుధప్రతిఘటనము ప్రపంచమునకు పరిపాటియైన సాధనము. నిరాయుధులైన భారతీయులకు సాయుధప్రతిఘటన మసాధ్యముగ నున్నది. స్వల్పమైన ప్రతిఘటనము మహాసంక్షోభమునుగలుగజేయుచు నిర్బంధప్రయోగమునకు కారణం బగుచున్నది. ఫిబ్రవరి మాసమునందు చెన్నపురియందు ప్రదర్శింపబడిన సైనికులు, మరఫిరంగులు, రక్షకభటులు, గుండ్లప్రయోగములు భారతీయుల నిస్సహాయస్థితిని వెల్లడిచేయుచున్నవి. దుర్మార్గుల యల్లరులకు నిరపరాధులు బలియగుచున్నారు. నిర్బంధములు బయలుదేరుచున్నవి. ప్రజాద్రవ్యము పాడగుచున్నది. చిరకాలాభ్యాసములేని సాయుధప్రతిఘటనము దుస్సాధ్యముగ నున్నది. సాధ్యమైనను వర్తమానకాలమునందు విసర్జింపదగియున్నది. చీనాయందు జరుగుచున్న సాయుధాంతర్విగ్రహము మహాసంక్షోభమును గలుగజేయుచున్నది. దేశమంతయును రక్తసిక్తమై భయంకరముగ నున్నది. పరాధీనులై, నిరాయుధులై, సాధుజీవన మభ్యస్తమైన ప్రజలు సాయుధప్రతిఘటనమును జేయుట సులభసాధ్యము గాదు. సంగ్రామములు పశుబలమును ప్రదర్శనము చేయుటకు వినియోగపడుచున్నవి గాని మానవధర్మప్రదర్శనమునకు వినియోగపడుటలేదు. పరులను పీడించుట ఆత్మనాశనమునకు సాధనం బగుచున్నది.

కార్యసిద్ధికి సంకల్పము బీజము. సంకల్పసామర్థ్యము విజయమునకు మూలము. సంకల్పసిద్ధికి ధ్రువప్రహ్లాదాదులవలెసాత్త్వికనిరోధమునభ్యాసముచేయుటఆత్మవికాసమునకును, మానవకల్యాణమునకును ప్రయోజనకరములుగ నున్నవి. సాత్త్వికనిరోధము చిరకాలాభ్యాసము వలన సంప్రాప్తము గాగల విఘ్నమును ప్రహ్లాదుని వైష్ణవభక్తి, ధ్రువుని తపోనిష్ఠ విశదము చేయుచున్నవి. వైష్ణవభక్తి విష్ణుకటాక్షమును వలె దేశభక్తి దేశమాతను ప్రత్యక్షము చేయుచున్నది. దేశమాత నారాధించి మాతృప్రసాదమును బడయుట కనంతములైన సాధనములు గలవు. దేశభక్తులు స్వీయసంస్కారమున కనుకూలముగ దేశారాధనమును జేసి కృతార్థులగుటకుదృఢసంకల్పము, కార్యదీక్ష సాధనములుగ నున్నవి.

అనన్యమైన దేశసేవను, మానవసేవను చేయగల గాంధిమహాత్ముని బోలిన దేశభక్తు లపూర్వముగ నున్నా

రు. వారివారి సంస్కారములకును, స్థితిగతులకును దగినటులు సేవను జేయుటకు సకలజనులకును నవకాశములు గలవు. రాజా రామారాయణంగారు మంత్రిగనై సేవను జేయదగును. సాంబమూర్తిగారు నిరోధమును, శాసనోల్లంఘనమును, సాత్త్వికనిరోధమునుబూని సేవను జేయదగును. సీతారామశాస్త్రిగారు ఖద్దరు వ్యాపనమును జేసి సేవనుజేయదగును. కాంగ్రెసు ప్రచారకులు, ఖద్దరు ప్రచారకులు వారి శక్త్యనుసారము సేవను జేయదగును. దేశమంతయు నేకముఖమున నడుచుట వర్తమానపరిస్థితులందు సాధ్యముగాదు. స్వార్థములేని దేశసేవ నేమార్గమున, నెవరు చేసినను దేశమాతకు జేయుచున్నది. స్వార్థరహితులైన దేశసేవకులు పట్టణములందును, గ్రామములందును ప్రజాసేవను జేయుటకపారమైన యవకాశములు గలవు. అయావకాశములను సద్వినియోగము చేయుట కాత్మవిశ్వాసముగల స్వయంసేవకులు గావలసియున్నారు. భారతదేశమునకు విమోచనము స్వయంసహాయము వలన గలుగు గాని పరిపాలకుల మూలమున రాజుల దయ ప్రాజ్ఞులందరు నంగీకరించుచున్నారు.

పరావలంబనము కలవారలు పడిన ప్రజలకు స్వయం సహాయము సుభసాధ్యము గాదు. కష్టపడక యుంగిలికూడును దినుటకంగీకరించెడివా

స్వయం సహాయము

రును గలరు. ఆశ్రయించి ఏగుమాస్తా పనియో సంపాదించి మురియుట దేశమునందు పరిపాటియైనది. బ్రాహ్మణేతర సమస్య కేవల ముద్యోగముల సమస్య గాని దేశారాధన సమస్య గాదు. ఉద్యోగములకై పెనగులాడువారనేకన్నను ఉద్యోగాపేక్ష లేక సేవాదీక్షను వహింపగల స్వయం సేవకులు దేశక్షేమమునకు గావలయును. సహాయనిరాకరణోద్యమ మారంభమునందు వందలకొలది స్వయంసేవకులను దేశమునకు సమర్పించినది. ఉత్సాహము చల్లబడినతోడనే సేవకులును చల్లబడుట సంప్రాప్తమైనది. స్వరాజ్య సంరంభము చిరకాలము జరుగ నున్నదిగాని శీఘ్రకాలములోన ముగియునది గాదు. స్వరాజ్యము సంప్రాప్తమైనను, కాకపోయినను ప్రజాసేవకు స్వయంసేవకులు సాధకులుగ నున్నారు. ప్రజావికాసమునకు రాజ్యాంగము లోకసాధనము గాని సమగ్రసాధనముగాదు. నిరంకుశాధికారుల హస్తములందు రాజ్యాంగ సాధనము నిరర్థకముగ నున్నది. గోపాలకృష్ణ గోకలె, బెజంటమ్మ, గాంధిమహాత్ముడు సేవాశ్రమములను స్థాపించి సేవకులను సిద్ధము చేయుటకు ప్రయత్నములను జేసియుండిరి. ఆప్రయత్నములు విశాలమైన దేశమున కత్యల్పములుగ నున్నవి. ఆంధ్రదేశాభ్యుదయమునందు సర్వతోముఖమైన వికాసము గలుగుటకు స్వయంసేవకులు వేలకొలది గావలసియుందురు. ప్రజలయందు స్వయంసహాయదీక్ష వ్యాప్తము గావలసియున్నది. సేవాపరాయణులైన నాయకులు క్షుద్రమైన పదవులకు పెనగులాడుటను మాని సేవానిరతులై సకలరంగములందును పాల్గొనుటకు పూనుకొనియుందురుగాక. సేవాశ్రమములను స్థాపించి సేవాదక్షులను సిద్ధము చేయుటకు ప్రజానాయకులు పూనుకొనుటయును నవసరమై యున్నది.

సర్వతోముఖమైన ఆంధ్రప్రజా వికాసమునకు సాహిత్యము, శాస్త్రములు, కళలు వికాసమును పొందుటకు ప్రజలును, పండితులును పాటుపడ

సాహిత్యకళలు

వలసి యున్నారు. ప్రజాహృదయమునందు విజ్ఞానము లేక వికాసము సాధ్యము కాదు. వికాసము లేని ఆప్రయత్నములు సంకుచితములై, స్వార్థపరములై దేశప్రయోజనమునకు నిరర్థకము లగుచున్నవి. సాహిత్యకళా రంగములందు ప్రభుత్వాదరణము లేక ఆంధ్రవిద్యావంతుల ప్రయత్నములు నిరర్థకము లగుచున్నవి. గతసంవత్సరమునందు ఆంధ్రవాఙ్మయమునందు 800 గ్రంథములు ప్రచురింపబడినవి. ప్రచురింపబడిన గ్రంథములందు నవలలు, నాటకములు, మతగ్రంథములు ప్రధానములుగ నున్నవి. ఆంధ్రహృదయస్వభావమునకు సహజములైన భావగీతములను కవికుమారులు ప్రచురించిరి. భావగీతములును, కథలును, నవలలును ఆంధ్రుల భావవికాసమునకు నిదర్శనములుగ నున్నను పాండిత్యావసరమునువిశదము చేయుచున్నవి. ప్రచురింపబడిన గ్రంథములందు శాస్త్రగ్రంథములు, పరిశోధకగ్రంథములు స్వల్పములు. ఆంధ్రవాఙ్మయ చరిత్రయందు బ్ర. శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహంగారి షష్టిపూర్తి ఉత్సవము సంస్మరణీయముగనున్నది. లక్ష్మీనరసింహంగారి గ్రంథములు దేశమునకుజేసిన ఉపకార మాంధ్రుల హృదయమునకు తెలిసియున్నది. వారినవలలు, నాటకములు, ప్రహసనములుహాస్యరసపూరితములైఆంధ్రవాఙ్మయమునందు నవయుగ వికాసమునకుదోడ్పడినవి. దేశోద్ధారకులందుసాహిత్యవిశారదులు ప్రముఖులుగ నున్నారు. సాహిత్యనిర్మాతలైన లక్ష్మీ

నరసింహంగారి సాహిత్యసేవను, దేశసేవను, మానవ సేవను ప్రజలు గ్రహించి, వారి నుచితరీతిని సత్కరించి, ధన్యవాదములను బడయుదురుగాక! గతసంవత్సరమునందు గుంటూరు జిల్లాయందు నాగార్జున కొండ సామీప్యమున వెలువడిన స్థానములును, శిలా శాసనములును ఆంధ్రదేశచరిత్రమునందు నవీనాంశములను బహిర్గతము చేయుచున్నవి. శిలాశాసనములు ప్రాకృతభాషయందు గలవు. పురాతనమైన ఇక్ష్వాకు వంశమును దెలుపుచున్నవి. గోపిస్థానమునందలి శిలా నిర్మాణములను నతి స్థాననిర్మాణములవలె కర్మ కౌశలమును దెలుపుచున్నవి. చెన్నపురి ప్రభుత్వ మాంధ్రశాసనములను ప్రకటించుటయందు జూపుచున్న యాలస్యము విజ్ఞానవ్యాపకమునకు ప్రతిబంధకముగ నున్నది. ఈవిషయమై ఇంతవరకును జేసిన ప్రయత్నములు విఫలములైనవి. సూత్రములాంధ్రులైనను, ఆంధ్రేతరులైనను సమానమైన ఫలమే కలిగినది. ఇపుడీశాఖ కేంద్రశాఖ యగుటవలనను స్థితి మరింత అయోమయముగ నున్నది. శ్రీయుత మల్లంపల్లి సోమశేఖరశర్మగారును, నితర పరిశోధకులును శాసనపరిశోధనమందు జేయుచున్న పరిశ్రమ ప్రశంసనీయముగ నున్నది. ఆంధ్రదేశచరిత్రకును, వాఙ్మయచరిత్రకును సంబంధించిన శాసనాదులెన్నియో మూలబడియున్నవి. ఆంధ్రపరిశోధకులు ప్రభుత్వాపేక్షను వదలి కొన్ని శాసనాదులను పరిశోధించి రాజ్యాంగమునందు వలెను విజ్ఞానాంగమునందును స్వయంసహాయమునకు మార్గదర్శకు లగుదురు గాక!

విభవ సంవత్సరాది సంచిక భగవదనుగ్రహము వలన ఆంధ్రమహాజనుల సహాయప్రోత్సాహముల వలనను వెలువడినది. ఇది పందొమ్మిదవ సంచిక. సంవత్సరాదిసంచికలను సాకల్యముగను బరిశీలించినపు డాంధ్రప్రజాజీవితమునందు గలుగుచున్న వికాసము గోచరంబగుచున్నది. వంగదేశ విభజన సమయమునందు బహిర్గతమైన జాతీయప్రబోధముతో నాంధ్రపత్రికయును వెడలినది. గతించిన ఇరువదేండ్లయందును యథాశక్తిని దేశసేవను భాషాసేవను జేయుచున్నది. వెనుకటిసంచికలకువ్యాసములనువ్రాసితోడ్పడిన మహాజనులలో కొందరు స్వర్గవాసమును జేయుచున్నారు. దేశావృతమైన కాలభావపరివర్తనము సంచికల యందు ప్రతిఫలించుచు సంచికల ప్రయోజనమును విశదము చేయుచున్నది. విభవసంచికయందు గోచరంబయ్యెడి భావరూపపరివర్తనము ప్రజాహృదయములందు గలిగిన పరివర్తనమును ప్రతిబింబించుచున్నది. ఆరంభమునందు వింతగ దోచిన యత్న మిపుడు సర్వసాధారణముగ నున్నది. పేరుగల పత్రికలన్నియును సంవత్సరాది సంచికలను బ్రచురించుచు కాలస్వభావమును ప్రతిబింబించుచున్నవి.

విభవ సంచిక

విభవ సంవత్సరసంచికయందు కాంగ్రెసు విషయములు ప్రధానములు. చెన్నపురియందు గూడిన 42 వ కాంగ్రెసుకు సంబంధించిన అధ్యక్షోపన్యాసము, పటములు ప్రచురింపబడినవి. ప్రచురింపబడిన వ్యాసముల విభాగములు వివిధవాఙ్మయశాఖలయందును ఆంధ్రహృదయమునందు ప్రవర్ధమానంబగుచున్న యభిమానాభినివేశములను విశదము చేయుచున్నవి. సారస్వతమునందు కథలు పాఠకుల హృదయముల నాకర్షించుచున్నవి. సచిత్రములైన కథలు సంవత్సరాది సంచికకు నూతనాలంకారములుగ నున్నవి. నాటకవైద్యవ్యవసాయకళలభివృద్ధి యగు చున్న విధము నాయాశాఖలయందలి వ్యాసములు విశదము చేయుచున్నవి. పద్యములు భావపూరితములై ఆంధ్రహృదయోద్వేగమును విశదము చేయుచున్నవి. ప్రకటించిన చిత్రపటములాంధ్రదేశమునందు చిత్రకళావికాసము జరుగుచున్న విధమును విశదము చేయుచున్నవి. పదేండ్లయందు చిత్రకళ ఆంధ్రదేశమునందత్యద్భుతముగ వికసించినది. ఆంధ్రచిత్రకళ వ్యక్తిత్వమును గలిగి ప్రత్యేక వైఖరిని గలిగియున్నది. సంచికయందుగల ఆంధ్రచిత్రకారుల చిత్రములాంధ్రవైఖరిని విస్పష్టము చేయుచున్నవి. జంగమదేవర మొదలగు చిత్రములును భావగాంభీర్యమును దెలుపుచున్నవి. ముఖపటమునందు భారతసహాయనిరాకరణయోధులు స్వరాజ్యపతాకములను ధరించి మాతృదేశారాధనమును జేయుచున్నవిధము వ్యక్తముచేయబడినది. కాంగ్రెసు సభాధిపతుల పటములు గలవు. విభవ సంవత్సరాది సంచికను యథాశక్తిని మనోహరముగ ప్రచురించి యాంధ్రలోకమునకు సమర్పింపగలిగినందుల కాంధ్రలోకమునకును,పరమేశ్వరునకును వందనంబుల నర్పించుచున్నాము. భగవంతుడు విభవ సంవత్సరమునందు సకలలోకములకును శుభంబులను ప్రసాదించి కాపాడుగాత!

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః.



అంబికాచరణ మజుందారు, ౧౯౧౬-లక్నో.



సయ్యదు హసన్ ఇమాం, ౧౯౧౮-బొంబాయి(ప్రత్యే)



పండిత మోతిలాల్ నెహ్రూ, ౧౯౧౯-అమృతసరము.



అనీ బిసెంటు, ౧౯౧౭-కలకత్తా.



లాలా లజపతిరాయి, ౧౯౨౦-కలకత్తా (స్పెషల్.)



సి. విజయరాఘవాచారి, ౧౯౨౦-నాగపూరు.



హకీమ్ అజ్మల్ ఖాన్, ౧౯౨౧-అహమదాబాదు.

పండిత మదనమోహన మాలవీయ, ౧౯౧౮-డిల్లీ.

(శ్రీ రత్నా అండు కంపెని, చెన్నపురి)



సి. ఆర్. దాసు, ౧౯౨౨-గయ.



అబుల్ కలామ్ అజద్, ౧౯౨౩-ఢిల్లి (స్పెషల్).



మహమదాలీ, ౧౯౨౩-కాకినాడ.



మహాత్మాగాంధి, ౧౯౨౪-బెల్గాము.



సరోజినీదేవి, ౧౯౨౫-కాన్పూరు.



యస్. శ్రీనివాసఅయ్యంగారు, ౧౯౨౬-గౌహతి.



డా. యం. ఏ. అన్సారి, ౧౯౨౭-మదరాసు.

(శ్రీ రత్నా అండు కంపెని, చెన్నపురి)


విభవ ప్రశంస

శ్రీ. లక్ష్మీపతి శాస్త్రి గారు


విభవసంప్రాప్తి గలిగెడు విధము తెలుపఁ
బ్రాభవావేశనె మనలోనఁ బ్రభవ మయ్యె
జాతిసమ్మేళనాసక్తి, జన్మభూమి
దాస్యమోచనకాంక్ష, స్వాతంత్ర్యవాంఛ
విభవ మారంభ మయ్యెనో విబుధులార!
ప్రభవవేళను గలిగిన పట్టు విడక
జన్మహక్కైన స్వాతంత్ర్య సంపాదము
సేయుఁ డిమ్ముగ[illegible] పాలుగాక.

ఫలము

విభవసంపదను జెప్పెద వినుఁడు [illegible]
భరతఖండంబు సామ్రాజ్య భరిత మగును
సర్వజాతులవారికి సఖ్య మగును
[illegible]సామగ్రి భరతభూభాగ్య మగును
[illegible] దాన
[illegible] గూడి
[illegible] శక్తి గలుగు
భరతఖండము పూర్వపు భాగ్య మందు
దైవయత్నము సమకూడె దానితోడఁ
పురుషయత్నము గావలెఁ బూర్ణరీతి.
యత్నమొనరింప విభవ సంప్రాప్తి యగును
విభవవేళల విభవాప్తి వింత యగునె?



రాటము



సోమంచి సూర్యనారాయణ శర్మ గారు

రాటము త్రిప్పవె రమణీ రమణీ!
రమణీయ సుఘణితిన్—
కాటకములు నే దాటిపోదు నే
పాటిదాస్యశృతిని గోట మీటుదును
గాటపు బట్టిని కదరె దాలుతును
నాటుద నీటు దిక్చక్రమునకు నని
పాటలు నాటుచు ప్రాలుమాలకను-రాటము.

౧

నూలు నేయునే లోల లోచనా
లీలా లోలతను-
శీల మేది పాపాలసులు చేయు
కూళి చెద్దములు గోసకు నేగ గో
పాలకృష్ణు నవ రాని తారమే
లీలం విగ్రహము దానతిచ్చెనే
ఏలే గాంధీ హితము చెప్పెనే
నేలని తానే చరాని తిప్పెనే
వాలాయం బీవరున మప్పెనే-రాటము.

౨

నీలాలక నీకాల మెల్ల నిటు
దూలింపగ నేలా-గా
జాలు చేతులను గల్లుగల్లురన
వాలుజడ వెనుక వడకాడగ నీ
నేలియుంగరాల్ వెలుగుల నీనగ
నీలిచక్కలను నెఱి నెఱపుచు ము
క్కాలిపీటపై గదిక గూరుచుని
నేలివారములు మెలకువ సేయుచు-రాటము.

౩

సంగర భూముల నంగనలును వెను
కం గర మలరరో బంగరుతీవా-దు
స్సంగతి దొలంచ నతులు నవసరము
భంగము లేకను బతులకు దోడై
రంగారగ నీరజముఖులే యిం
దుం గడు జాణ లతుల్యాలు సొంపా
రంగ ముంగిట హారంగుతోడుత ని
జాంగద్యుతు లల జాలుకొనంగను-రాటము.

౪

పైటగుడ్డకే లోటుగ సిగ్గులు
పైట బెట్టుకొని చేటులు రావే!
కోటక కస్సి రూకల్వాలు గిట్టగ
మాటికి నీగుమ్మాలను బడి యా
పాటగిందే యమ్మా బిడ్డకె లే
నేటిది నా కని యేడ్చుచు జిన్నుల
పైట యొడిన పసిపాపల గట్టుక
కూటికే చెలులు కోటు లేవ్వ నీ
కేటి భోగముల నేటి రాగములు
ఏటి జీవన మదే భవనము? మో
మాటము లేదే మనసు కరంగదే
నీటుగోటులే నిసర్గంబులే
నేటికైన నీ నిడుర కిరగే
పాటకులకు సవస్థల గను మిక
మూట లేడవే పోషింపగ నీ!
మోటుదనం బని మోము దిప్పక
పాటి యెంచి యీ పాటికే దదా
రాటము నీర్పగ - రాజ్యము గూర్పగ-రాటము.

౫

సదనము కదురూ కవ్వ మున్న సం
పదలకు నదె తా వోముదితా!
విదత మాయె నీవేళ తదర్థము
పదింబదిగ నే బాడగ నేలా?
హృదయం బుండిన నెవ్వరైన నీ
వదినెలు నన్నలు బావ లక్కలును
వదలెదరే నీ పరిశ్రమ మెఱిగి
కదరే దాల్తురు కాంతుతోడుతను
వదరే వారితో వాద మేలనే
పదిల మిదే యని భావమునం గని-రాటము.

ప్రభవాబ్దనిరసనము

యు. వేంకటనరసు గారు

ప్రభవసమాఖ్య వత్సరుఁ డవాప్తశుభోదయుఁ డౌచు మాకు స
ద్విభవము లెన్నొ యిచ్చునని వేయి విధంబులఁ గోర్కు లూఱ నీ
ప్రభవమునాఁ డనూనముగఁ బండువుఁ జేసితి మున్న సౌమ్యతోఁ
బ్రభవ, నిజాంతరంగశతభావముఁ జూపితి వౌర! వెంటనే.

అఱువది యేండ్ల కొక్కతఱి యంట మహాత్ముని నిన్ భజింపనే
తరుణము సంభవించునని తారొకొను వేడుకఁ బిన్నపెద్ద లం
దఱమును మిన్ను ముట్టితిమి దండము దండము! గాని మాను నీ
కఱకుఁ దనంపు టేలుబడి కష్టములకున్ వల దోమహా ప్రభూ!

క్షితి నీపాదముఁ బెట్టి పెట్టకను యుప్పీ! గ్రామముల్ గాలె దు
ర్మతులెంతేఁ జెలరేఁగి సుద్ధతిని సన్మార్గంబుఁ బాడాయెఁ బై
మతవిద్వేషము హెచ్చె రోగములు ముమ్మాగల్ ప్రజా గష్టసం
హారికిం దార్చెను గోష్టాల్ల జనహత్యల్ మీరాడె నిర్భాగ్యుఁడా!

బంగారుతీనెయో రేసు-రంగార భుజించునట్టి ప్రముఖులు భోగుల్
రంగూను నూక గంజికిఁ గంగారై లంకలకును గదలిరి భృతికై.
ఎండిన చేన్కైక కృషికుఁ డేఁచి రసాతలమంటు బావిలో
నుండియు మోటఁదోలి కడు నోపికఁ జెమ్మటతోడి నీరమున్

రెండును మూఁడు పాదులకు రేపటి వేళనె దోర్చి మీఁద నా
యండ జలంబు లేమి యకటా! యురునిస్పృహ వెచ్చనూర్చుఁ డే.
వేకువ నిద్ర లేచి కలవేఱుపనుల్ గడఁ బెట్టి కుంభముల్
జేకొని దవ్వ పల్లియల చెంగట నూతుల నీరు తోఁడు నా
మూఁకలఁ జేరి వేఁడికొని మ్రొక్కులు వెట్టిన నిన్నియంబుఫుల్
దేఁకువఁ బోయమిం బాగిలి దేవుని దూఱరె మాలచేడియల్.

వర్షాభావముచే నిటు-కర్షకముఖులోరు లిచటఁగష్టమువడదు
ర్ధర్షభయంకరవృష్టిని-వర్షించితి ఘూర్జరంబు పాడఱఁ బ్రభవా!

సొలయం గ్రీష్మశకాబ్దముల్ శిఖరిచక్షుశ్శైవధిగ్లాసునం
ఖ్యలు సూర్యగ్రసితకచూన ప్తమిసుతోం గల్పంబుఁ గల్పించు నీ
తలఁపుం దొట్టి సముద్భవం బగుచు సంక్రాంత్మె తిలింగావనుల్
గలఁతం బెట్టి నిఁ కెన్నఁడేని మసనంగాఁకాని యుర్వుత్తిలోన్.

గాలివా యదియు నీవాలి భరింపరు నాగబాలకు మన్నె చూలి గాని
కనువలి వా యది నిరుపాతిదిగ్ర్వాయకరణసంక్రుష్ట దక్క-రాశి గాని
పయ్యేదా యది పూర్ణి కాంగమపాటన సముత్పన్నానిన్నా నాహటిమగాని
ఈదరా యది మున్ను నాద శేషునికోపి వారిఁ బూనిన నాటి జోరుగాని
కాక యుంటిన నెంరఁ గంగద్యుమన-ప్రాణకోటినిఁ దరుకోటి భవనకోటిఁ
బట్టి పల్లార్చునే? జగత్ప్రాణ కు-నదయుఁ వనుంపు నీయోలుబడినిఁ ప్రభవ!

బహుభారకుష్యముల్ పడి పసంగితు లైనవారి యాత్మలు శాంతి గూరుఁ గాక
ఘనవృష్టిములు గాలి మనుగపెల్ కూలిన వారి యాత్మలు శాంతి గూరుఁగాక
గృహములు పై బ్రీలు నిహమను వాసినయట్టి వారియాత్మలు శాంతి గూరుఁగాక
పొంగిన నేటి ముంపులఁ జిక్కి సమసినవారియాత్మలు శాంతి గూరుఁగాక
యుండ నిలుఁ బాడ మంచంబు నోడఁ బట్టఁ గూడు పొట్టకు లేక నల్లాడువారి
యుసురు నీ కంటి తారక లుబుకుదాఁక ప్రభవ! నీపేరు లోకానఁ బరఁగుఁ గాక.

ఆయెంబోయెను నిన్ను నిట్టులన నేమా నింకనైనం బరు
ప్రాయోద్యోగము మాని లోకులకు సంశల్లాఘ మారోగ్య మా
ప్యాయంబున్ గలిగించి దర్యశము వాయం జేసికొ మ్మాశ్వరే
చ్ఛాయు క్తిమ్యఁడ వైతివేని ప్రభవా, శాంతింపుఁ బీడల్ భువిన్!

———

౪౨-వ అఖిలభారత జాతీయమహాసభ-చెన్నపురి



డాక్టరు యమ్. ఏ. అన్సారీగారు

అధ్యక్షులు, ౪౨-వ అఖిలభారతజాతీయమహాసభ-చెన్నపురి



శ్రీయుత ముత్తురంగ మొదలియారుగారు
ఆహ్వానసంఘాధ్యక్షులు, ౪౨-వ అఖిలభారతజాతీయమహాసభ, చెన్నపురి


౪౨ వ భారతజాతీయ మహాసభ, చెన్నపురి—అధ్యక్షోపన్యాసము

డాక్టరు అన్సారీగారు, అధ్యక్షులు

సోదరప్రతినిధులారా! సోదరీమణులారా! సోదరులారా!



డాక్టరు అన్సారిగారు



భారతదేశమునకు స్వాతంత్ర్యమును బడయుటకు మన మొనరించుచున్న సంఘర్షణము నందత్యంతవిషమమగు నీ సమయమున జరుగుచున్న భారత జాతీయ మహాసభ కధ్యక్షుడు వహింపవలెనని నాయందు మీరు సంపూర్ణ విశ్వాసముంచి నన్ను కోరినందులకు నాకుకలిగిన గాఢతమమగు కృతజ్ఞతను నేను సరిగా వెల్లడింపజాలకున్నాను. సుమారు 25 ఏండ్లకుపూర్వము నేను కళాశాలలో విద్యార్థిగానున్న సమయమున చెన్నపురిలో నీమహాసభ జరిగినది. నేనపుడు అధికోత్సాహవంతుడను, ఆశాపూరితమనస్కుడను అయియుంటిని. జాతీయ మహాసభను దర్శించుట నాకదియే తొలిసారి. నేను మరల చెన్నపురిలో జరుగుచున్న యీమహాసభ యీపూర్వవిషయమును నాకుస్మరణకు తెచ్చినది. మరల నాచెన్నపురిలోనే భరతమాతపుత్రులలో విఖ్యాతులగువారు పలువురధిష్ఠించిన యీఅధ్యక్షపీఠమును అధిష్ఠించుభాగ్యము నాకు కలుగునని నేనపుడు కొంచెమైనను తలపోసియుండలేదు. మనరాజకీయోద్యమము నాటికంటె నేడత్యధికముగా నభివృద్ధినొందినది. దానికి వ్యాప్తియును, బలమునుగూడ నధికమైనవి. ప్రజలలో హెచ్చుమందికి రాజకీయములతో పరిచయము బాగుగా కలిగినది. స్వరాజ్యసంరంభము కడుతీవ్రమైనది. కాలక్రమమున మనము పరిష్కరింపవలసిన సమస్యలుగూడ క్లిష్టతరములయినవి. కావున అధ్యక్షపీఠము నధిరోహించువారి భారము మెండైనది. నాలోపములను మీరు సోదరభావముతో మన్నింతురనియు, నావిధులను నెరవేర్చుటలో మీ యుదారభావముతో తోడ్పడెదరనియు నాకు గట్టినమ్మక ముండుటవలననే నే నీఘనతరమగు బాధ్యతను వహించుటకు సాహసించితిని.

[illegible] బ్రిటిషు సామ్రాజ్యమును పెంపొందింప గోరువారును, మనదేశమునందలి ధనమును కొనిపోగోరు ధనికులును ఎల్లకాలమును మనదేశమును పాలితదేశముగానే యుంచుటయును, మనదేశమునందలి ధనమును హరించుటయును సముచితమే యని సమర్థించుకొనుటకు మనలనుగూర్చి అసత్యములను కల్పించి వివిధదేశములలో గట్టిప్రచార మొనరించుచుండినను, విదేశములలోనున్న మిత్రపక్షముల ప్రతినిధులు సోదరభావముతో నీమహాసభకు వచ్చుటచే ప్రపంచమునందు వివిధదేశములలో ప్రజలు సామ్రాజ్యవాదులవలనను, ధనికులవలనను మనదేశమువలెనే పీడింపబడుచున్నవారనియు, పాలితదేశములవారందరును అత్యధికముగా పరస్పరసహాయ మొనరించుచు నేకీభవించి పాలితులకందరికిని సమానముగ ప్రతిపక్షులగు సామ్రాజ్యవాదులను, ధనికులను ఎదుర్కొనుట అత్యావసరమనియు వారు గుర్తించిరని స్పష్టమగుచున్నది గాన నిది మన కాశాజనకముగానున్నది. వివిధదేశములందలి రాజకీయసమస్యలకన్యోన్యాధారాధేయసంబంధము కలదనియు, భారతదేశము రాజకీయముగను, ఆర్థికముగను పరాధీనముగా నుండుటవలన మానవప్రపంచము శాంతియుతముగా నభివృద్ధి నొందుటకును, ముఖ్యముగా గ్రేటుబ్రిటనులోనున్న మిత్రులకును చాలఅనర్థకము కలుగుచున్నదనియు నన్నిదేశములవారును క్రమముగా గ్రహింప గలుగుచుండుటగూడ శుభావహమే యగును. ఇట్లు విదేశములనుండి వచ్చినమిత్రులకు మహాసభవారి పక్షమున మనఃపూర్వకముగ స్నేహార్ద్రహృదయుడనై స్వాగతము చెప్పుచున్నాను.

మనదేశమునందున్నిపక్షములవారును మరల కాంగ్రెసులో చేరి పనిచేయవలెనని నేను చేసినవిజ్ఞప్తిని వివిధపక్షముల ప్రముఖులు దయతో మన్నించినందులకు నే నత్యధికమగు సంతృప్తిని, సంతసమును చెందుచున్నాను. భారతదేశము స్వాతంత్ర్యమును బడయుటకుగల హక్కుతో అవినాభావసంబంధముగల విఖ్యాతనాములగు నాయకులను, దేశసేవయందారితేరిన ప్రముఖులను, అనుభవజ్ఞులగు ధీరులను మరల మనమధ్యను చూడగలిగినందులకు నేను మిక్కిలి సంతసించుచున్నాను. దేశసేవయందు సహకారులగు నీదేశీయసోదరుల కందరికిని మరల కాంగ్రెసుపతాకచ్ఛాయకు నేను మనఃపూర్వకముగ స్వాగతము చెప్పుచున్నాను. వెనుకటివలెనే యికముందుగూడ భారతమాత యీధీరుల సేవవలన సంపూర్ణఫలమును బడయునుగాక యని ఆశించుచు భగవంతుని వేడుకొనుచున్నాను.

భారతదేశము-సామ్రాజ్యవాదము

కొంతకాలముక్రిందట నేను చేసిన ప్రకటనమునందు ప్రస్తుతమున్న రాజకీయస్థితియందలి ముఖ్యలక్షణములను సూచించుటయేకాక వాని విషయమున మన మవలంబింపవలసిన స్పష్టమగు పద్ధతినిగూర్చి గూడ సంగ్రహముగా నా అభిప్రాయములను వివరించియున్నాను. కావున నావిషయమునుగూర్చి నేనీనా డత్యధికముగా ముచ్చటింపగోరను. సంగ్రహసింహావలోకనమునందుగూడ మనరాజకీయవిధానమును కొనసాగించుటతో ప్రత్యక్షసంబంధముగల ప్రతియంశమును మనము గమనించుచునే యుండవలెను. 'భారతదేశము స్వాతంత్ర్యమును, స్వపరిపాలనమును కలిగియుండవలెను. దేశమునందు నివసించువారికందరికిని సమానావకాశముల నొసంగవలెను. దేశమునందలి అన్ని సంఘములకును గల సముచితములును, న్యాయములునగు హక్కులను కాపాడుటకు పూనీపడవలెను. దేశమున శాంతిని నెలకొల్పవలెను. ప్రపంచమునందన్ని దేశములవారితోను మైత్రిని కలిగియుండవలెను.' అనునదియే మన ఆశయమని మనదేశమునందున్న సకలపక్షములవారునుగూడ నంగీకరించియే యున్నారు. స్వాతంత్ర్యము గల దేశములలో నివసించుచున్న ప్రజలు ఎట్టిహక్కుల ననుభవించుచున్నారో, ఎట్టి స్థానమును బడసియున్నారో అట్టి హక్కులనే భారతదేశమునందు తాము ననుభవింపవలెననియు, అట్టి స్థానమునే తాము బడయవలెననియు భారతీయులు కోరుచున్నారు గాని అంతకంటె అధికముగను, అల్పముగను గూడ నేమియును కోరుటలేదు. బ్రిటిషు సామ్రాజ్యమునందు మా (భారతీయుల) కిది లభించుట సాధ్యమైనచో మేము సామ్రాజ్యమును వదలి పోగోరము. సామ్రాజ్యసంబంధమిందులకు నిరోధకమైనచో ఆ సంబంధమును వదలుకొనుటకు మేము జంకుదీయము. "సాధ్యమైనచో సామ్రాజ్యములో, అవసరమైనచో సామ్రాజ్యమునకు వెలుపల" నను గాంధిమహాత్ముని వాక్యమే మా ఆదర్శవాక్యముగ నుండవలెను.

ఇందులకు చాలకష్టములు కలవు గాన నిది సులభమని నేనవను. కష్టములెన్నియో కలవుగాని వానిలో నన్నిటిలోను సామ్రాజ్యవాద విజృంభణమును, అధికధనాశయును ప్రబలతమములు. నేడు ప్రపంచమునందు సకలదేశములలోను కష్టమును దైన్యమును కలుగుటకీరెండే ముఖ్యకారణములు. సామ్రాజ్యములు నిర్మితములైనవి. సామ్రాజ్యవాదులదురాశ పూర్తియగుటకు వివిధజాతుల స్వాతంత్ర్యము హరింపబడినది. ఐరోపాఖండమునందలి యంత్రశాలలను నింపుటకు పాలితదేశములందలిముడివస్తువులు గుత్తగొనబడినవి. ఆయంత్రశాలలలో ఉత్పత్తియైనసామగ్రులనేకాని యితరదేశముల సామగ్రులను వేనిని పాలితదేశములందు విక్రయింప వీలులేకుండ చేయబడినది. "క్రైస్తవమతప్రచారకులు పాలితదేశములలో నాగరకతను కలుగజేసిరి. పాలితదేశములను పాలించుటకు శ్వేతజాతులవారే బాధ్యులు" అని రాజనీతిజ్ఞులారక ప్రగల్భములు పలుకుచుందురుగాని అందలి నిరుపయోగితను దక్షిణాఫ్రికా సామ్రాజ్యవాదులలో ప్రధానుడగు సెసిలురోడ్సుగారికంటె బాగుగా నెవరును వెల్లడించియుండలేదు. "వంచనలేని లోకహితేచ్ఛ లేక దానము మంచిదే; కాని దాన మీయబడిన ధనముపైని నూటికి సాలుకు అయిదు రూపాయలు వంతున వడ్డీని గూడ లోకహితైషి యియ్యదలచినచో మరింత మంచిది" అని ఆయన నుడివెను. సామ్రాజ్యసిద్ధాంతప్రధానాచార్యుడగు జోసెఫు చేంబర్లేనుగా రింకనుస్పష్టముగానే తెలిపిరి. "సామ్రాజ్యమనగా వాణిజ్యము. వెనుకటినుండి మాతో నర్తకము చేయుచున్నవియు, ఇక ముందుచేయబోవు నవియు నగు నన్ని దేశములలోను భారతదేశము మిక్కిలి ముఖ్యతమమును, అమూల్యమునై యున్నది." అని యాతడు దాపరికములేకుండ తెలిపెను. ఐరోపాఖండవాసులిట్లు విపరీతపరోపకారచింతతో నొనరించుచున్న యీదోపిడిచరిత్ర కాంగో మొదలు కాంటనునగరమువరకు రక్తముతోను, దురవస్థతోను వ్రాయబడియున్నది. దొరతనమువారి ఉక్కుచట్రమువంటి సిద్ధాంతమును, కోట్లకొలది నోరులేని ప్రజలకు సంరక్షకులమను దంభోక్తులును, ఐరోపా మహాసంగ్రామము జరుగకమును పాఖండమునందున్న స్థితిని కప్పిపుచ్చుటకు క్రొత్తగా కనిపెట్టబడిన నానాజాతి సంఘమును బురకాయును సామ్రాజ్యభావమునకుభిన్నస్వరూపములేకాని అన్యములు కావు. హానికరములగు నీసిద్ధాంతముల ననుసరించుచున్నంతకాలమును మానవులదురవస్థకుగల కారణములు వృద్ధినొందుచునే యుండును. విశ్వమానవ సంఘముయొక్క యీదురవస్థను తొలగించుటకు సాధనము భారతదేశాధీనమయి యున్నది. ఏలయన ఈసామ్రాజ్యసిద్ధాంతమును కమానుకట్టడమునకు భారతదేశమే ప్రధానశిలగా నున్నది. కావున భారతదేశము స్వాతంత్ర్యమునుబడయగలిగిన క్షణమునందే ఆకట్టడమంతయును నేల గూలగలదు. భారతదేశము స్వాతంత్ర్యమును, స్వపరిపాలనమును బడయుటచే ఆసియాఖండస్వాతంత్ర్యమునకును, ప్రపంచశాంతికినిగూడ భద్రము చేకూరగలదు.

కాంగ్రెసు రాజకీయవిధానము

ఇక భారతదేశమున కెటుల స్వాతంత్ర్యము లభింపగల దనువిషయము. ఒకపురుషాంతరమునకు పైగా భారతీయనాయకులు ప్రభుత్వమునకు పూర్తిగా సహాయపడుచునేయుండిరి. ఆపద్ధతి విఫలమగునని దాని స్వభావమువలననే తెలియుచున్నది. సమానాశయములుగల పక్షములకు మాత్రమే పరస్పరసాహాయ్యము సాధ్యమగును. ఉద్దేశములు కేవలము విరుద్ధముగా నున్నపుడు సహకారము కుదురదు. అట్టిస్థితిలో బలవంతులకోరికల కనుగుణముగా నడుచుకొనుటకు బలహీనులు తమకత్యంత ప్రియతమములగు నాశయములను వదలుకొనుటయే సహకారమనిపించుకొనును. భారతీయులకును, బ్రిటిషువారికిని ఆశయములందు గలభేదము భారతదేశముపట్ల చాల సానుభూతి గలవాడని పేరొందినవాడును, లిబరలుపక్షమువాడును నగు కీ. శే. మాంటాగుగారు ఇండియామంత్రిగా నున్నపుడు ప్రకటించిన నివేదికయందు వెల్లడియైనంత

స్పష్టముగా మరెచటనుగూడ వెల్లడికాలేదు. 1919 ఇండియా ప్రభుత్వపుచట్టమునకు మాంటేగుగారి నివేదికయే పునాది. అందు బాధ్యతాయుత ప్రభుత్వము కాలక్రమమున నెలకొల్పబడునని వాగ్దానము చేయబడెను; భావికాలమున చాలఅభివృద్ధికలుగునని యెన్నియో ఆశలు చూపబడెను. మఱియు వానితోపాటే అందు "భారతదేశమునందలి వివిధరాష్ట్రములలోని ప్రజలకు భారతప్రభుత్వము ప్రతినిధివర్గ మగుటచే ఆరాష్ట్రములన్నియుగాని, వానిలో హెచ్చుసంఖ్యగాని సంపూర్ణ బాధ్యతాయుత ప్రభుత్వమున కర్హతను బడయగలుగునంతవరకు నద బ్రిటిషుకామనువెల్తునందలి యితరస్వాతంత్ర్యదేశముల దొరతనములతో సమానమయిన సమగ్ర ప్రాతినిధ్యమును, సంపూర్ణ బాధ్యతాధికారమును బడయజాలదనుట నిర్ధారణయేయని మాకు తోచుచున్నది. అప్పటికిని, భారతదేశము పొందగల బాధ్యత అన్నివిధములలోను అధనివేశ రాజ్యములు పొందిన భాగ్యతతో సరిసమానముగ నుండగలదని మేము తెలుపజాలము. భారతదేశ స్థితిగతులనుబట్టియే భారతప్రభుత్వ స్వరూపమును నిర్ణయింపవలసియుండును. సామ్రాజ్యబాధ్యతలను కాపాడవలసిన ఆవశ్యకములనుగూడ ముఖ్యముగా ఆలోచింపవలసియుండును." అని స్పష్టముగా వివరింపబడెను.

ప్రభుత్వముతో సహకారము

దక్కన జాతులను నాగరకులగా చేయుటకు భగవంతుడు తమ్మునే నిర్ణయించెనను భావమును మన పాలకులు వదలుకొనగలిగిన యెడలను భగవంతుని ఆజ్ఞలను అమలుజరుపు కర్తృత్వము తముదేయను భావమునుగూడ వర్జింపగలిగినయెడలను, రాజకీయార్థికవిషయములలో ప్రతికూలముగను విషణ్ణముగను పరాధీనతనుగాంచిన భారతజాతికంటె స్వాతంత్ర్యమును బడసి, మిత్రభావముతోనుండు భారతజాతివలననే తమ కధికమగు లాభము కలుగునని వారు గ్రహింపగలిగిన యెడలను, పెక్కుల, తమ నాగరకతకంటెను, విజ్ఞానముకంటెను శ్రేష్ఠమైనవి కాకున్నను, వానితో సమానములైన నాగరకతావిజ్ఞానములు ప్రపంచమునందు కలవనివారు గ్రహింపగలిగినయెడలను, పాలకపాలిత భేదబుద్ధిని వదలి మనలను తమతో సమానులుగా వారు చూడగలిగిన యెడలను, మేము సహకారమును గూర్చి మరల ఆలోచించుటకు అవకాశమేర్పడగలదు.

శాసనసభల విధానము విఫలమగుట

అసహాయోద్యమమునకు నిరోధము కలిగిన పిమ్మట శాసనసభలకు వెళ్లి నియమానుసారముగా కార్యనిరోధమును కలిగించి ప్రజలయిష్టమునకు ప్రభుత్వము లొంగునటుల చేయదగునని వేరొకపద్ధతి సూచింపబడెను. ఈక్రొత్తపద్ధతిని సూచించువారు (స్వరాజ్యవాదులు) 1919 ప్రభుత్వపుచట్టమునందు విధింపబడిన నిబంధనలనుబట్టి అట్టి ప్రతిఘటన మంతయును నిష్ఫలమే యగుననియు, నియమానుసారముగా కార్యనిరోధమును కలిగించుట గూడ అసాధ్యమనియు సరిగా గమనించియుండలేదు. సరియగు నియమబద్ధరంగమున అత్యంత నియమబద్ధమగు విషయమును గూర్చి పోరాడుట అసంభవమను విషయమును కార్యనిరోధక (స్వరాజ్య)వాదులును సహకారవాదులును గూడ గ్రహించియుండవలసినది. వాదమునందు ప్రతివాదియే సర్వోత్తమ న్యాయాధిపతిగాగూడ నుండునెడల వాదికి విజయ మెన్నటికిని కలుగదు. ఈయవ్యవస్థ పద్ధతియందు నమ్మకము గలవారిసంఖ్య మిక్కిలి హెచ్చుగనుండిన రాష్ట్రములలోగూడ నీపద్ధతి నెరవేరలేదని అనుభవమువలన విదితమైనది. కాని కార్యనిరోధక (స్వరాజ్య)వాదులు శాసనసభలకు వెళ్లుటవలన కొన్ని లాభములు కలిగెను. సంస్కరణములు నిష్ఫలములని విదితమైనది. తమ కనుకూలురగువారినే శాసనసభ్యులనుగా దొరతనమువారు నియమించుటకు అవకాశము లేకుండపోయినది. తమ నిరంకుశచర్యలు ప్రజాప్రతినిధులచే నామోదింపబడినట్లు దొరతనమువారు చాటుకొనుటకు కష్టతరము కలిగెను. కాని యీయాదృష్టివలన మనకు స్థిరప్రయోజనమేమియును చేకూరలేదు; గమ్యస్థానమునకు చేరుటకై మనము పోగలిగియుండలేదు. నిజముగా మనము చెల్లించిన మూల్యముమాత్రము అత్యధికముగా నుండెను. సరిగా ప్రధాన నాయకులు పలువురు శాసనసభలలో చిక్కుకొనియుండుటచే యథార్థజాతీయప్రాముఖ్యముగల సమస్యలనుగూడ వారు పేక్షించుట తటస్థించినది. దేశము నిరుత్సాహమున మునిగియున్నప్పుడు కేవలము పరీక్షార్థక ప్రయత్నముగనే శాసనసభావిధాన మవలంబింపబడెను. మనము దానిని పరీక్షించితిమి. మనము కోరినఫలములు దానివలన కలుగక పోయినచో మనము నిరుత్సాహమును చెంద నవసరము లేదు. మన అనుభవమునుబట్టి మన పద్ధతి నిపుడు మార్చుకొనుటయే కర్తవ్యమగును.

అసహాయోద్యమము

మన లక్ష్యమునుగూర్చి భిన్నాభిప్రాయ మింతమాత్రమును లేదు. భారతదేశమునకు స్వాతంత్ర్యమును, స్వపరిపాలనమును మనమందరమును గోరుచున్నాము. దానిని సాధించుటకై యొక విధానమునే అనుసరింపవలెనను నిర్బంధము మనకేమియును లేదు. ఏదో యొక విధానమే పరమపవిత్ర మనియు, దానినేకాని మరి దేనిని మన మనుసరింపగూడదనియు మన మెన్నటికిని భావించుట లేదు. ఏపద్ధతినైనను, ఏవిధానమునైనను మన మవలంబించుటకు ముందు అది మన దేశమునందలి సాంఘికరాజకీయ పరిస్థితులకు సరిపడునా, అది అనుష్ఠానసాధ్యమా, దానివలన మిక్కిలి ఆలస్యము కాకుండ ఫలితము కలుగునా అనువిషయములనుగూర్చి బాగుగా నాలోచింపవలసియుండును. కడచిన నలుబదియేండ్లలోను మనము కాంగ్రెసు నియమించిన మూడు పద్ధతుల ననుసరించితిమి; వాని ఫలితము మనకు విదితమైనది. ౧. ఏకధాటిని ౩౫ ఏండ్లు ప్రభుత్వమునకు సహకారమొనరించితిమి. ౨. పదునెనిమిది నెలలు అసహాయోద్యమమును సాగించితిమి. ౩. శాసనసభ

లకు వెళ్లి నిరోధించుట, నియమానుగుణ్యముగా కార్యనిరోధమును కలిగించుట యనుపద్ధతిని నాలుగేండ్లు సాగించితిమి. వీనివలన కలిగిన లాభనష్టములను మనమిపుడు తెలుపగలము. సహాకారమువలన కొంచెమైన లాభము కలుగలేదు. శాసనసభలలో నిరోధించుటవలన గూడ నెట్టి మేలును కలుగలేదు. అసహాయోద్యమమువలనగూడ ఆశించినంత మేలు కలుగలేదుగాని దానికి కారణము సరిగా మన మాయుద్యమమును కొనసాగించుట కశక్తులమగుటయే కాని ఆయుద్యమమునందు గల యే లోపము చేతను కాదు. కావున అసహాయోద్యమము మనకు నిరుపయోగము కాలేదు. దానికే మనము నిరుపయోగుల మైతిమి. మొదటి సంగ్రామమునందే మనకు నిస్సంశయముగ ప్రబలమగు పరాజయము కలిగినది. నేడు మరల మనము దానినవలంబించుటకు ప్రస్తుతస్థితిలో ఎంతమాత్రమును అవకాశము లేదనిగూడ నేనే యొప్పుకొందును. సంతాపకరములగు మతసాంఘిక కలహములవలన ప్రజలలో మనస్పర్ధలు, ద్వేషానుమానములు ప్రబలినవి. దేశమంతయు మతరాజకీయ కలహములలో మునిగి కష్టలుగా చీలిపోయి యున్నది. కావున మనమిపుడు మరల అసహాయోద్యమము నవలంబించుటకు అవకాశములేదు. కాని అసహాయోద్యమభావము మాత్రము మన దేశమున స్థిరపడుటకే వచ్చినది. అది భారత రాజకీయములకు తీవ్రోత్తేజకముగా నుండుట నిశ్చయము. తలవనితలంపుగా నేర్పడిన అసాధారణ పరిస్థితులలో తప్ప మనము స్వరాజ్యమును బడయుటకు నీతినర్తనము, ఇంద్రియనిగ్రహము, స్వయంసహాయము, కట్టుబాటును అలవరుచుకొని, ఏదోయొక రీతిని ప్రభుత్వమును ప్రతిఘటించుట కవకాశముగల యుద్యమము నవలంబింపవలసియే యుండును. హానికరమగు యుద్ధమువలన కలిగిన భౌతికనైతిక నష్టముల నిపుడు భారతదేశము పూర్తిచేసికొనుచున్నదనియు, త్వరలో నూతనశక్త్యుత్సాహసమన్వితమై నెలువడి తాను పొందునట్లు నిర్దేశింపబడిన ఫలమును తప్పక పొందుననియు నేను కొండొకచో నుడివినట్లు రూఢిగా నమ్ముచున్నాను.

ఇట్లు దేశము మరల నూతనోత్సాహశక్తి సమన్వితమై రెండవ సంగ్రామమునకు సంసిద్ధము కాగలుగుటకు మనము శ్రేష్ఠముగా పని చేయుటెట్లు? దేశమునందును, కాంగ్రెసులోను, శాసనసభల కెంకను మన ప్రతినిధులు వెళ్లగోరినచో శాసనసభలలోనుగూడ, నైకమత్యమేర్పడిననేకాని మన మీకృషిని చేయజాలమని నేను నిశ్చయముగా నమ్ముచున్నాను. అన్ని దేశములందును ప్రజలలో భిన్నాభిప్రాయములు కలుగుచునే యుండును. అవి వెనుకను ఉండెను; ఇపుడును కలవు. ఇక ముందును ఉండును. ఏస్థితిలో వానిని మనము సర్దుబాటు చేసికొనవలెనో నవి దేశమునకు హానికరములో అను విషయమునే మనము గ్రహింపవలసి యున్నది. వ్యక్తిప్రతిష్ఠకును, జాతీయ లాభమునకును గల భేదమును మనము బాగుగా తెలుసుకొని జాతీయ లాభముకొరకు వ్యక్తిలాభమును వదలుకొనుటకు సంసిద్ధులము కావలెను.

దేశమునం దైకమత్యము

హిందూమహమ్మదీయసఖ్యము

ప్రస్తుతము మన రాజకీయములలో హిందువులకును మహమ్మదీయులకును కలిగిన కలహములే మిక్కిలి అవమానమును, అశాంతిని కలిగించుచున్నవి. అతి విచారకరము లగు కొట్లాట లిపుడు చాల తరుచుగాగూడ కలుగుచున్నవి. నిష్కారణముగా తోడి మానవుల ప్రాణములను తీయుచున్నారు. ప్రాణవిత్తములను దారుణముగా నష్టపరుచుచున్నారు. దేశమునం దేదో యొక భాగమున ఘోర దౌర్జన్యము జరిగిననను వార్త వినని దిన మొక్కటియైన కనబడుటలేదు. ఈకొట్లాటలవలన ఆగ్రహద్వేషములు మితిమీరిపోవుచున్నవి. పరస్పర నిర్మూలనాసక్తులగు ప్రజలయొక్క పక్షములతో దేశమంతయు నిండిపోయి గొప్ప యుద్ధరంగముగా పరిణమించునటు లున్నది. ఈకలహములవలననే కాంగ్రెసు మహాసభకుగల పలుకుబడిగూడ క్షీణించినది. చాలరాష్ట్రములలో మతసంఘములకు, ముఖ్యముగా సంగ్రామతత్పరము లగువానికే, ఉన్నతస్థానము నొసగుచున్నారు గాని, కాంగ్రెసునకు ప్రధానస్థానము నొసగుటలేదు. మొదట మతసంఘములు, పిమ్మట కాంగ్రెసు అను భావము దేశమున ప్రబలియున్నది. ఇట్టి స్థితిని నంతనే అంతరింపజేయవలెను కాని యీరీతిగా నెంతమాత్రమును సాగనీయగూడదు. హిందూమహమ్మదీయ కలహముల నొక్కసారిగా మరల నెన్నటికి తలయెత్తకుండునటు లడచివేయవలెను. ఇందులకు కాంగ్రెసు మహాసభకున్న అర్హత మరేసంఘమునకును లేదు.

భిన్నవిజ్ఞానముల సంఘర్షణము

హిందూమహమ్మదీయ కలహములను పరిష్కరించుటకు మనము ప్రయత్నించుటలో లక్షణమును చూచి వ్యాధియని భ్రమపడగూడదు. కలహకారణము నిగూఢమును ప్రబలమునై యున్నది. అది ప్రపంచమున వెనుక చాలసారులు జరిగియున్నదేకాని నేడు మన దేశమున మాత్రమే క్రొత్తగాకలిగినదిగాదు. అది భిన్నములగు రెండు విజ్ఞానములకే ముఖ్యముగా సంబంధించినదిగానున్నది. ఈ రెండు విజ్ఞానములకును జీవితమునుగూర్చి భిన్నభావములు కలవు. ఈ రెండు విజ్ఞానములును మనదేశమున ముఖాముఖిని తారసిల్లినవి. రెండువిజ్ఞానములును వృద్ధినొందుటకు హక్కును కలిగియున్నవని రెండు మతముల వారును గ్రహింపవచ్చును. పరస్పరసమానగౌరవభావములను వృద్ధినొందింపవలెను. రెండుమతముల యువజనులును కలసి పనిచేయుటకు తగినజాతీయసంస్థల నేర్పరచి విజ్ఞానసామరస్యమును కలిగింపవలెను. రెండు నాగరికతలకును ఆధారములగు నాశయములను రెండుమతముల వారును సరిగా తెలిసికొనగలుగుట కవకాశములను కలిగింపవలెను. ఇదియే యుత్తమసాధనమని నేను తలపోయుచున్నాను. పరిస్థితులను

బట్టి భారతీయవిద్యార్థులు పాశ్చాత్యవిజ్ఞానమును తెలిసికొనుట తప్పని సరి యగుచున్నదిగాని స్వదేశమునందున్న వివిధమతములవిజ్ఞానమును గూర్చి యేమతమువారికినిగూడ కొంచెమైన తెలియదు. హానికరమగు నీఅసంగమును, అతిప్రబలమగు నీఅజ్ఞానమును తొలగించుటలో కొంచెమైన ఆలస్యము చేయగూడదు. రెండుమతములలోను అనాదికాలము నుండియు వేరూనినభావములను పరస్పరము సాకల్యముగా గ్రహించి యొండొరుల ఆశయములపట్ల సానుభూతిని కలిగియున్నచో ప్రత్యేక ప్రాతినిధ్యము, గోవధలు, మసీదులయెదుట వాద్యములు మున్నగు వివాదాంశములన్నియును తొలగిపోవుట నిశ్చయము. అటుపిమ్మట భారతదేశచరిత్రనుగూర్చి పరిశోధనలను సల్పు పండితులకు మాత్రమే అవి ఆకర్షకములుగా నుండగలవు.

అంతవరకును ఈ మతకలహముల సమస్యను మన ముపేక్షింప గూడదు. హిందువులును, మహమ్మదీయులునుగూడ జ్ఞాపకముంచుకొనదగిన ముఖ్యాంశములు కొన్ని కలవు. మనము పరమును భారతీయులము. మనము భారతదేశమునందే పుట్టితిమి. ఇచటనే పెరుగవలెను. ఇచటనే తనువు కొరగవలె నను విషయమును మనమువ్వరమునుగూడ మరవగూడదు. భగవంతుడు మనఅదృష్టములను అవిచ్ఛిన్నముగా బంధించి వేసెను. దేశమునందున్న ఏడుకోట్లమంది మహమ్మదీయులను దేశము నుండి తరిమి వేయగలమని హిందువులలో నెవరైన తలచుచున్నచో అది గొప్పదుర్భ్రమయని వారు వెంటనే తెలిసికొని దానిని విడువకొనవలెను. అట్లు విడువకొనినచో వారికిని దేశమునకునుగూడ చాల మేలు కలుగగలదు. దేశమునందున్న 25 కోట్లమంది హిందువులపైనను తామధికారమును నెరపగలుగుదుమని మహమ్మదీయులలో నెవరైన తలచుచున్నచో అది కేవలము పిచ్చిదనమేయని వారెంత శీఘ్రముగా గ్రహింపగలిగిన నంతమెచ్చుగా మహమ్మదీయసంఘమునకును భారతదేశమునకును గూడ మేలు కలుగగలదు. మనము ప్రయత్నించుచున్న స్వరాజ్యము హిందూరాజ్యమును గాదు, మహమ్మదీయరాజ్యమును గాదు. అది భారతీయు లందరికిని సంయుక్తరాజ్యము. అన్నిసంఘములకునుగల న్యాయమైన హక్కులనన్నిటిని స్వరాజ్యము కాపాడును. ఎల్లప్పుడును కలహించుచుండుట మానవసంఘమునకు సహజస్థితి కాజాలదు. మతసాంఘికాభివృద్ధికొరకు పనిచేయు మతారాధకుడు తనమతమువారికి ఆర్థికరాజకీయ విద్యాదివిషయములం దభివృద్ధిని కలిగింపవలెననియే కోరుచుండును. ఇది అనుచితమని నేననను గాని ఒకజాతికి గాని, ఒకసంఘమునకుగాని స్థిరమును ఘనమునునగు, మేలుకలుగవలెనని న ఆదేశమున ప్రశాంతస్థితి నెలకొనుట ముఖ్యావసరమై యున్నది. తీవ్ర సాంఘిక కలహములవలన నేదైన నొకసంఘమునకు కొద్దిమేలు కలిగిన కలుగవచ్చును గాని యత్యధికమగు మేలు ఎన్నటికిని కలుగదు. దేశమున కసలే మేలుకలుగదు. వివాదములను పరిష్కరించుట కిట్టి అనాగరికపద్ధతుల నవలంబించుట మాని మన దేశమున కంతటికిని ప్రధానజాతీయ న్యాయస్థానమనదగిన జాతీయమహాసభకే యీదేశమునందు నివసించుచున్న అన్నిసంఘముల హక్కులను, బాధ్యతలను వశపరచి ఆసభవారి పరిష్కారముప్రకారము నన్ని మతములవారు నడచుకొనుచుండుట చాల లాభకరమని నే నన్ని మతములవారికిని విన్నవించుచున్నాను.

విదేశీయుల ఆక్రమణమునుండి విముక్తిచెంద గోరుచున్న యే పాలిత జాతియును అంతఃకలహములలో మునిగి యుండజాలదు. స్వాతంత్ర్యమునకు అంతఃకలహములు కేవలము విరుద్ధములైనవిగాన మనము కలహములలో మునిగియుండ గోరినచో స్వరాజ్యమువూటను తలపెట్టుటకైన మన కవకాశ ముండదు. మన దేశమున జరుగుచున్న అంతఃకలహములను విదేశీయులు చూచినపుడు మనము మనఃపూర్వకముగా స్వరాజ్యమును కోరుచున్నామని వారు ఎంతమాత్రమును నమ్మజాలరు. మన దేశభక్తి యంతయును వారికి వంచనగానే తోచును. ప్రతిపక్షులకంటె నేమో కొన్ని అల్పసౌకర్యముల నధికముగా బడయవలెనను నాశవలన మనము అనైచ్ఛికముగ దినదినమునకు బలవృద్ధి నొందుచున్న భారతదేశప్రతిపాలురకు సహాయముచేసినవార మగుచున్నాము. కావున భారతీయుల మగు మన మందరమును గట్టి దీక్షతో కలసి పనిచేసినచో మనగౌరవమును హరించుచున్న యీమనోభావమును నిర్మూలింపజాలకుందుమా? ఆత్మగౌరవమును కాపాడుకొనుటకును, వ్యక్తిలాభమునకును గూడ మనము విశాలభావముల నలవరుచుకొనుట యత్యవసరము. శాశ్వతమగు జాతీయలాభమును బడయుటకొరకు తాత్కాలిక సాంఘికసదుపాయములను మనము వదలుకొనవలెను.

హిందువులకును, మహమ్మదీయులకును మైత్రిని గలిగించుటకు చాలసభలు జరిగినవి. వానిలో రెండుమతముల నాయకులును తమకు కలహకారణము లని తోచిన వానిని విచారించిరి.

రాజకీయవిషయములు మతవిషయములు, నని రెండుతెగలుగా నా కారణముల నన్నిటిని విభజింపవచ్చును.

రాజకీయవిభేదములు

తమహక్కులను కాపాడుటకు విశ్వసింపదగినంతహెచ్చుగా అధికసంఖ్యాకులలో రాజకీయబాధ్యత వృద్ధినొందలే దనుభయమువలన మహమ్మదీయులు ప్రత్యేకప్రాతినిధ్యమును, ప్రత్యేకనియోజకవర్గమును కోరిరి. దీనినిగూర్చి విపరముగ చర్చించుట నిష్ఫలము. ఇది అందరకును విదితమైన పూర్వవృత్తాంతమే. ఇటీవల కలిగిన పరిస్థితుల వలన చాల హాని కలుగగలదని గ్రహించి కాంగ్రెసుమహాసభవారు నిరుడు గౌహాతిలో వివాదములను పరిష్కరించుటకు సాధనముల నాలోచింపవలెనని భారత కాంగ్రెసుసంఘమును కోరుచు నిట్లు తీర్మానించిరి.

"ప్రస్తుతము హిందువులకును, మహమ్మదీయులకును కలిగిన హానికరములగు కలతలను తొలగించుటకు భారతకాంగ్రెసు కార్యసంఘమువారు హిందూమహమ్మదీయ నాయకులతో నాలోచించి సాధనములను నిర్ణయించుటకు వెంటనే పూనుకొనవలెను. 31-3-1927 తేదీలోగా స్థాయిసంఘమునకు తమ నివేదికను పంపవలెను. స్థాయి సంఘమువారా నివేదికనుగూర్చి ఆలోచించినపిమ్మట దేశమునం దున్న కాంగ్రెసుపక్షమువారికందరికిని కాంగ్రెసుమహాసభపక్షమున నీవిషయమున సూచనలనుచేయుట మున్నగు కార్యములను చేయవలెను."

అను తీర్మానము గౌహతీమహాసభలో నామోదింపబడినందున అధ్యక్షుడు రెండు మతముల ప్రధాన నాయకులతోను దీనినిగూర్చి సంప్రతించెను. రెండు మతములవారి సద్భావమును, శ్రద్ధాయుతమగు సహాయమును బడయగోరి శ్రీమాన్ శ్రీనివాసయ్యంగారు దేశమునందంతటను సంచారము నొనరించెను. పిమ్మట ఢిల్లీనగరమున చాల సంభాషణలను జరిపెను.

ప్రస్తుతమున్న రాజకీయవిభేదములను పరిష్కరించుటకు చివరకొకపద్ధతి కనుగొనబడెను. దీనికి శ్రీనివాసయ్యంగారు సద్భావముతోను, దీక్షతోను, గట్టిపట్టుదలతోను పనిచేయుటయే ముఖ్యకారణమని చెప్పకతప్పదు. మహమ్మదీయ నాయకులుగూడ దేశభక్తిని, రాజనీతిజ్ఞతను కలవారై సంకుచితమైన స్వమతలాభదృష్టిని, అనుమానమును దిగనాడి ధైర్యముతో క్రొత్తసూచనలనుచేసి, మహమ్మదీయభావమునకు భారతదేశమున నూతనస్వరూపమును కలిగించినందులకు జాతీయమహాసభవారు చాల సంతసించిరని యీసందర్భమున నేను తెలుపకున్నచో నావిధికి తప్పినవాడనగుదును. పిమ్మట అనాలస్యముగా అధ్యక్షుడు బొంబాయిలో భారత స్థాయిసంఘసభను జరిపించెను. కార్యసంఘమువారి నివేదిక ఆసభలో చర్చింపబడెను. ఢిల్లీలో జరిగిన చర్చలఫలితముగూడ నా నివేదికయందు వివరింపబడెను. 16-5-1927-వ తేదీని బొంబాయిలో జరిగిన స్థాయిసంఘసభకు హిందూమహాసభ ప్రధాన నాయకులలో కొందరుగూడ వచ్చియుండిరి. ఆసభలో ఏకగ్రీవముగా నామోదింపబడిన తీర్మానము స్థాయిసంఘమువారి రాజకీయచాతుర్యమును, అధ్యక్షుని ప్రయత్నసాఫల్యమును, అతనికి గల అనునయనైపుణ్యమును వేనోళ్ల చాటుచున్నది. స్థాయిసంఘసభలో ఆమోదింపబడిన పీఠికతోగూడిన తీర్మాన మిట్లున్నది:

"20-3-27-వ తేదీని ఢిల్లీలో సమావేశమైన మహమ్మదీయ ప్రతినిధులగు నాయకులు చేసిన సూచనలను, హిందూమహాసభ మున్నగు హిందూసంఘములు చేసిన సూచనలను, ఇతర నాయకులు చేసిన సూచనలనుగూర్చి 15-5-27 న జరిగిన సభలో కార్యసంఘమువారు ఆలోచించి 16-5-27 న స్థాయిసంఘమునకు నివేదికను పంపిరి.

కార్యసంఘమువారి సూచనలను పొందుపరచుచు స్థాయిసంఘమునం దుపపాదింపబడిన తీర్మానము సభలో ఏకగ్రీవముగా నామోదింపబడెను. ఆసభకువచ్చిన హిందూ మహాసభ ప్రధాన నాయకులుగూడ తీర్మానము నామోదించిరి. స్థాయిసంఘమువారి రాజకీయ చాతుర్యమును, అధ్యక్షుని ప్రయత్నసాఫల్యమును, అతనికి గల అనునయనైపుణ్యమును ఆతీర్మానము వేనోళ్ల చాటుచున్నది. హిందూమహమ్మదీయ సమస్యనుగూర్చి కార్యసంఘమువారు పంపిన నివేదికను, అందుచేయబడిన సూచనలను స్థాయిసంఘమువారామోదించి, యీక్రింది సూచనలను నెరవేర్చుటకు తగినప్రయత్నముల నొనరింపవలెనని కాంగ్రెసుసంఘముల నన్నిటిని కోరుచున్నారు.

(1) సంయుక్తనియోజకవర్గములు.—

దేశమునందలి శాసనసభలలో ప్రాతినిధ్యమునుగూర్చి యిటుపైనచేయబడెడు రాజకీయవిధానమునందు రాష్ట్రీయశాసనసభలకును, భారతీయశాసనసభకును సంయుక్తనియోజకవర్గములనే యేర్పరుపవలెను.

(2) స్థానములను ప్రత్యేకించుట.—

హిందూ మహమ్మదీయ మతములవారి న్యాయమైనహక్కులు ప్రస్తుతము శాసనసభలలో కాపాడబడునని వారికి గట్టినమ్మకమును కలిగించుటకును, ఆసంఘములవా రట్లు కోరినయెడల జనసంఖ్యనుబట్టి రాష్ట్రీయ భారతశాసనసభలలో సంయుక్తనియోజక వర్గములద్వారా ఆసంఘములకు ప్రాతినిధ్యమును సమకూర్చుటకును కొన్నిస్థానములను ప్రత్యేకింపవలెను. పంజాబులో సిక్కులుమున్నగు అత్యల్పజనసంఖ్యగల జాతులకు తగిన ప్రాతినిధ్యము లభించుటకు జనసంఖ్యనుబట్టి వారికి రావలసిన స్థానములకంటె హెచ్చుస్థానములను పరస్పరాంగీకారమువలన నొసంగవలెను. రాష్ట్రీయసభలలో నంగీకరింపబడిన స్థానముల తారతమ్యమును బట్టియే భారతశాసనసభలో గూడ రెండుమతముల వారికిని స్థానము లేర్పడవలెను.

(3) బ్రిటిషు బెలుచిస్తాను.—

ఎన్. డబ్ల్యు. (వాయవ్యదిక్కు) సరిహద్దు రాష్ట్రము.

పైని పేర్కొనబడిన రాష్ట్రములలోగూడ ఇతరరాష్ట్రములందు వలెనే సంస్కరణముల నమలులో పెట్టవలెనని మహమ్మదీయ నాయకులు చేసిన సూచన సమంజసముగా నున్నది గాన దాని నమలు జరుపవలెను. ఇతరములగు రాజకీయసంస్కరణములతోపాటు న్యాయశాఖాపరిపాలనమునుగూడ నారాష్ట్రములలో నేర్పరుపవలెను.

(3 అ) సింధురాష్ట్రమును విడదీయుట.—

1. సింధురాష్ట్రమును బొంబాయి రాష్ట్రమునుండి విడదీయవలెనను సూచనను బట్టి అన్నిరాష్ట్రములను భాషలనుబట్టి మరల విభజించుటకు తగిన అదను కలిగినదని యీసభవారు తలంచుచున్నారు. కాంగ్రెసువారిదివరకే యీపద్ధతి నవలంబించిరి.

2. కావున భాషలబట్టి విడదీయవలెనని ఏ రాష్ట్రము వారైన కోరినచో వెంటనే అట్లు విడదీయవలెను.

౩. ముందుగా ఆంధ్ర, సింధు, కర్నాటక రాష్ట్రములను భాషనుబట్టి యేర్పరుపవలెను.

(4) అంతరాత్మస్వాతంత్ర్యము.—

ఇటుపైని చేయబడు నట్టిరాజకీయవిధానమున అంతరాత్మ స్వాతంత్ర్యమునకు పూచీ నేర్పరుపవలెను. అంతరాత్మ స్వాతంత్ర్యమును భంగపరచునట్టి చట్టములు ఏ శాసనసభలోకూడ ఆమోదింపబడగూడదు. నమస్కృతము, భగవదారాధన, మతాచారములు, మతసంఘములు, మతవిద్య, మతప్రచారము మున్నగువాని నితరులకు ఇబ్బంది కలుగకుండను, ఇతరులహక్కులకు భంగము కలుగకుండను సాగించునట్టి స్వాతంత్ర్యమే అంతరాత్మ స్వాతంత్ర్యము.

(5) అంతస్సాంఘిక విషయములు.—

ఏశాసనసభలోగాని, సభ్యులుగా నున్న ఏమతము వారిలోనైన సభకు వచ్చినవారిలో $\frac{3}{4}$ మంది ప్రతికూలురుగా నున్నపుడాశాసన సభలో ఏచట్టమును, తీర్మానమును, సవరణను ఉపపాదింపగూడదు; చర్చింపగూడదు;ఆమోదింపను గూడదు. శాసనసభ ప్రారంభమగునపుడు ప్రతిసెషనులోను గూడ రెండుమతములవారిని సంయుక్తస్థాయిసంఘముగ నేర్పరుపవలెను. వారు నిర్ణయించిన సమస్యలన్నియును అంతస్సాంఘికసమస్యలని గ్రహింపవలెను."

1916 సంవత్సరమున లక్నోలో జరిగిన యొడంబడిక యందు కంటె యీ పైతీర్మానమునందు చాల అభివృద్ధి చూపించబడెను. ఈతీర్మానము చాల స్పష్టముగా నున్నదిగాన నేనేమియును తెలుపబనిలేదు; కాని సంయుక్తనియోజకవర్గములను గూర్చి మాత్రము నేనొక్కి చెప్పదలచితిని. ప్రత్యేకనియోజకవర్గములు వివాదముల కొకముఖ్యకారణముగా నుండెను. ఒక అభ్యర్థి తనమతమువారి ఓట్లవలననే ఎన్నుకొనబడవలసియున్నచో వారి ఆదరమును బడసి ఓట్లను సంపాదించుట కతడు మతవివాదముల కధికమగు ప్రాముఖ్యము నిచ్చుట కవకాశ మేర్పడును కావున అత్యల్పసంఖ్యగలజాతులకు ప్రత్యేకస్థానములను నిర్ణయించుచు ఈ తీర్మానము మాతివాపకాశమును కలిగించినది.

జనసంఖ్యనుబట్టి ప్రతినిధుల సంఖ్యను నిర్ణయింపవలెనను సిద్ధాంతము నామోదించుటవలన మననియోజకవిధానము న్యాయముగను, సర్వసమముగనుగూడ జరుగగలదు.అల్పసంఖ్యాకులగుజాతులకు హెచ్చు సౌకర్యములు లభించుచున్నవను మనస్తాపము దీనివలన కొన్నిరాష్ట్రములలో తీరగలదు. వంగపాంచాల (పంజాబు) రాష్ట్రములలో అధిక సంఖ్యాకులు అల్పసంఖ్యాకులుగా చేయబడుటవలన వారికి కలిగిన మనస్తాపముగూడ తొలగగలదు. అల్పసంఖ్యాక పక్షములలో శాసనసభకు వచ్చియున్న యే పక్షప్రతినిధులలోనైన ముప్పాతికభాగము ప్రతినిధులు ఆపక్షమునకు సంబంధించిన యేతీర్మానము నైన నాక్షేపించినచో దానిని త్యజింపవలెనని విధించుటవలన అల్పసంఖ్యాక జాతి పక్షములకుగూడ భద్రము చేకూరుచున్నది.

మత సాంఘిక కలహములను పరిష్కరించుటకు కాంగ్రెసువారి కధికారము లేదని కొందరాక్షేపించిరి. రాజకీయములైనను, మత సంబంధములైనను అవి అంతస్సాంఘికములైనచో కాంగ్రెసువారు కల్పించుకొనరాదని వారు తెలిపిరి. కాంగ్రెసు మహాసభతో సమానమగు గౌరవమును బడయుటకైనను ఏ మతసంఘమునకును, అన్నిమత సంఘముల సముదాయమునకునుగూడ నర్హత లేదనినపుడు కాంగ్రెసు నతిశయించుటకు వేనికినిగూడ నర్హత లేదని నేను వేరుగా తెలుప నవసరములేదు. వివిధమతిసాంఘిక సంఘములు చేసిన పరిష్కారములను నమోదు చేయుటకే కాంగ్రెసు ఏర్పడియుండలేదు. అట్టివిషయములను పరిష్కరించుటకును, అన్నిసంఘములకును సామరస్యమును కలిగించుటకును ముఖ్యమగునధికారము కాంగ్రెసునకేకాని మరే సంఘమునకును లేదు. మత సంఘముల నాయకులు వివాదమూలములగు విషయములలో సమాధానమును కుదుర్చుకొనగలిగిన న్యాయమగు నేర్పాటును చేయగలిగినచో కాంగ్రెసువారు నిస్సంశయముగా దాని నామోదించెదరు. వారట్లు సామరస్యమును కలిగించుకొనజాలనిచో, ఆవిషయములో జోక్యమును కలిగించుకొని సామరస్యమును కలిగించి శాంతిని నెలకొల్పవలసిన బాధ్యత ప్రధానప్రతినిధిసంఘమగు కాంగ్రెసునకుమాత్రమే కలదుగాన అసంతృప్తులును, కుపితులు నగు సాంఘికులు అవిధేయతతో చేయునట్టి బెదరింపులను, ఆక్షేపణలను కాంగ్రెసు లెక్క చేయజాలదు.

మత విభేదములు

రాజకీయ విభేదములనుగూర్చి పైన వివరింపబడిన రీతిని కాంగ్రెసువారు బొంబాయి నగరమున సంతృప్తికరమగు విధానమును సూచించిరి. మతిసాంఘికసమస్యల నింకను పరిష్కరింపవలసి యుండెను గాన వానినిగూర్చి సమాధానమును కుదుర్చుకొనుటకు రెండు మతముల నాయకులకును సిమ్లాలో అధ్యక్షుడు శ్రీనివాసఅయ్యంగారు అవకాశమును కలిగించిరి. కాని అచట జరిగిన సంభాషణలవలన ఫలితము లేలలేదు. కావున కలకత్తాలో భారతకాంగ్రెసు స్థాయి సంఘసభ జరిగినపుడాసమస్యలను పరిష్కరించుటకు తనకును, స్థాయి సంఘమునకును సహాయముచేసి సలహా నొసంగుటకు హిందూమహమ్మదీయ నాయకులను శ్రీనివాసయ్యంగా రాహ్వానించెను. దాని ఫలితముగా కలకత్తాలో నైకమత్యసభలో రెండు తీర్మానము లామోదింపబడెను. స్థాయిసంఘసభవారుగూడ వాని నామోదించిరి.

1. మతదీక్ష.

"తమ మతమును గూర్చి యొక వ్యక్తికిగాని, వ్యక్తులకుగాని వాదమువలనను, నచ్చ జెప్పుటవలనను వారిని ఒప్పించి వారిని తమ మతములో కలుపుకొనుటకు వ్యక్తులకును,సంఘములకునుగూడ హక్కు కలదుగాని యేదో లాభమును కలిగించెదమని ఆశ పెట్టియు, మోసగించియు, నిర్బంధించియు, దౌర్జన్యమును చూపియు ఎవరును మరియొకరిని తమమతములో కలుపుకొనగూడదు. సాధుమార్గమున నొక

రిని వేరొకరు తమమతములో కలుపుకొనుచున్నపుడు కలియుచున్న వాని మతమువారుగాని మరియొకరుగాని, దౌర్జన్యమువలన దానిని నిరోధింపగూడదు. పదునెనిమిదియేండ్లకు లోపు వయసువారిని వారి తలిదండ్రులతోగూడ నైనచో కలుపుకొనవచ్చునేకాని లేనిచో కలుపుకొనగూడదు. పదునెనిమిదియేండ్లకు లోపు వయసుగల యొకమతస్థుడు అనాథగానున్నచో మరియొకమతమువా రతనిని చూచినయెడల వా రతడేమతమువాడో తెలుసుకొని ఆమతమువారికే వానిని వశపరుపవలెను. ఎవరినిగాని ఒకరు తమమతములో క్రొత్తగా కలుపుకొనగోరినపుడును, ఒకమతమువా డింకొక మతములో కలిసిన పిమ్మట పశ్చాత్తాపముకలిగి మొదటిమతమును మరల నవలంబింప గోరినపుడును మతదీక్ష నొసంగువారు రహస్యముగా నొసగగూడదు. ఆవ్యక్తి పేరును, స్థలమును, తేదిని, కాలమును, పద్ధతిని స్పష్టముగా ప్రకటింపవలెను. అట్టి సమయములలో కలుపుకొనినవారు ఆర్భాటములు, ఊరేగింపులు, ఉత్సవములు మున్నగువానిని జరుపగూడదు. ఈనియమములకు విరుద్ధముగా నెవరైన మెలంగినచో, అనగా బలవంతిముగానో, రహస్యముగానో, మోసగించియో కలుపుకొనినను, 18 యేళ్లలోపు వారిని కలుపుకొనినను, ఆవిషయమై ఫిర్యాదు వచ్చినయెడల భారతికార్యసంఘము వారిచే నియమింపబడెడు మధ్యవర్తులు విచారణచేసి వివాదములను పరిష్కరింపవలెను.

2. ఆవులు—వాద్యములు.

ఈ దిగువ వివరింపబడిన తీర్మానమును స్థాయిసంఘమువా రామోదించుచు తీర్మానమునందు వివరింపబడిన రీతిని ప్రచారము చేయుటకు కాంగ్రెసు సభ్యుల కందరికిని అధికారము నిచ్చుచున్నారు. ఈప్రచారమును సాగించుట కొక సంఘమును నియమింపవలెనని కార్యసంఘమువారిని కోరుచున్నారు. చెన్నపురిలో జరుగనున్న స్థాయిసంఘసభలోను, కాంగ్రెసు మహాసభలోను ఈతీర్మానమును మరల నుపపాదించి ఆమోదమును బడయవలెననికూడ కోరుచున్నారు:

" భారతదేశమునం దేసంఘముగాని మరియొకసంఘమును తమ మతవిధుల ననుసరింప వలెనని నిర్బంధింపగూడదు. నీతికిని, శాంతికిని భంగము కలుగకుండ ఎవరయినను ఏమతధర్మములయినను అవలంబించి అనుష్ఠించుట కెట్టి అభ్యంతరమును లేదు.


హిందువులు మతసంబంధమునన్నైనను, ఇతరసంబంధములలో నయినను ఊరేగింపులను జరుపునపుడు సంగీతముతోను,వాద్యములతోను అన్ని మసీదుల చెంతనుండియు పోవచ్చునుగాని మసీదులయొద్ద నాగగూడదు; అచట అట్టహాసము చేయగూడదు; ఆ సంగీతము వలనను, వాద్యములవలనను మసీదులలో ప్రార్థనలు చేయువారి కెట్టి యిబ్బందియును, హెచ్చగు తొందరయును కలుగగూడదు.

మహమ్మదీయులు ఏపట్టణమునందైనను, ఏగ్రామమునందయినను మతనియమములకొరకు ఆవులను బలియిచ్చుటకును, లేదా ఆహారముకొరకు ఆవులను వధించుటకును ఎట్టి అభ్యంతరమును లేదుగాని వారు మ్యునిసిపలు నిబంధనలను గమనించుటయేకాక రాజవీథులలోను, దేవాలయములకును, ప్రార్థనామందిరములకును చేరువగాను, హిందువులకు కనబడునట్లును ఆవులను చంపగూడదు. అట్లు చంపుటకు తీసుకొనిపోవు ఆవులను వీథులవెంట ఊరేగించుచు తీసుకొనిపోగూడదు; ఆర్భాటములను చేయగూడదు. గోవధలపట్ల హిందువులకు అనాదికాలమునుండియు ప్రబలమగు నసహ్యత వేరూనియున్నదిగాన ఏ పట్టణముననగాని, గ్రామముననగాని, మతసంబంధముననగాని, ఆహారముకొరకుగాని మహమ్మదీయులు ఆవులను వధించునపుడు అచటిహిందువులకు మనఃక్షోభమును కలిగింపనట్టి పద్ధతినే గోవధలను జరుపవలెనని ముఖ్యముగ కోరబడుచున్నారు.


ఈ తీర్మానమునందలి మరలుల నెవరైన నుల్లంఘించినట్లు ఫిర్యాదు వచ్చినచో భారతికార్య సంఘమువారిచే నియమింపబడిన మధ్యవర్తులు విచారణచేసి పరిష్కరింపవలెను."

ఇదివరకు ఒక మతమువారికిగల హక్కులను మరియొక మతమువారు నిరోధింప బూనుచుండుటవలన మతకలహముల నణంచుటకు చేయబడిన ప్రయత్నములు సఫలమగుట కభ్యంతరము కలుగుచుండెను. అందువలన అవిశ్వాసమును, సంశయమును తొలగుటకు బదులు వివాదములు మరింత ప్రబలుటయే తటస్థించుచుండెను. ఇపుడు వివిధ మతములవారికి గలహక్కులను పూర్తిగా అంగీకరించుచు సాంఘిక జీవనము శాంతముగాను, సమష్టిగాను జరుగుట కవ్యాపకమగు నిబంధనలను చర్చిచేయబడిన తీర్మానము స్థాయిసంఘసభలో నామోదింపబడెను. తమ హక్కులు భంగమగునను భయమిప్పుడుతొలగుటచే ఉదారభావమును చూపవలెనని రెండుమతములవారి నిపుడు కోరుటవలన నైకమత్యము కలుగుట కనకాశ మధికమైనది. ఒక మతమువారు రెండవమతమువారికి మనస్తాపమును కలిగింపకుండుటకు తమకుగల హక్కులను తామంతటనే వదలుకొనుటకూడ అసంభవముకాదు.

కాంగ్రెసువారు స్పష్టమగు మార్గమును చూపించిరి. భారతరాజకీయ కళేబరమును వేరుపురుగువలె దొలుచుచున్న మతకలహములను సమూలముగ నిర్మూలించుటకు కాంగ్రెసువారు అమృతప్రాయమగు నౌషధమును నిర్ణయించిరి. ఈతీర్మానములనుగూర్చి రెండుమతముల ప్రజలకుచక్కగావివరించిచెప్పి,వారువానినామోదించునటులచేయవలసినభారముకాంగ్రెసుసభ్యులమగుమన పైనే యున్నది. దీనినిగూర్చి మనము గట్టి ప్రచారమొనరింపవలెను. భారతదేశహితైషులందరును వారి రాజకీయాభిప్రాయము లెట్టివైనను గూడ నైకమత్యమును కలిగించువిషయమున మనఃపూర్వకముగా కాంగ్రెసువారికి తోడ్పడవలెనని నేను ముఖ్యముగా కోరుచున్నాను. పత్రికలవారు తమబాధ్యతను గుర్తింపవలెనని వారిని నేను ప్రత్యేకముగా కోరుచున్నాను. ప్రజాభిప్రాయమును సవరించుటకును, అంతస్సాంఘిక సంబంధములను సరిచేయుటకును పత్రికలకుగల ప్రాముఖ్యము మరేసాధనమునకునుగూడ లేదు.




సభామంటప సింహద్వారము



సభామంటప సింహద్వారమునెదుట జాతీయపతాకాస్థాపనము

కాంగ్రెసునగరమున-సభామంటపగమనము



అధ్యక్షులు మొదలగువారు



మఱికొందఱు నాయకులు

మేలుచేయుటకును, హానిచేయుటకునుగూడ పత్రికలు సమర్థములై యున్నవి. ఇదివరకు మన దేశమున మతకలహములు ప్రారంభమైనప్పటి నుండియు పత్రికలు -ముఖ్యముగా దేశభాషాపత్రికలు - ప్రజల మేలు కొరకు పనిచేసియుండలేదని చెప్పవలసివచ్చినందులకు నేను చాల చింతించెదను. ఏవో కొన్ని ప్రశంసనీయములైన పత్రికలు తప్ప తక్కిన పత్రికలన్నియును కలహాగ్నిని ప్రజ్వలింపజేయుటకే పూనుకొనినవి. తమవిధుల నవి పూర్తిగా గుర్తింపలేదు. ఆంగ్లోయిండియను పత్రికలను నేనాక్షేపించుటలేదు. తమ యజమానుల మేలునే ఆపత్రికలు కోరుట సహజము. కాని దేశీయపత్రికలైనను స్వార్థపరత్వమును వదలి సకలజన హితకరమగు జాతీయతాభివృద్ధికొరకు దేశమున మరల నైకమత్యమును, సద్భావమును కలిగింపవలెనని ప్రయత్నించుచున్న పక్షములకు బాసట కావలెనని ఆ పత్రికలను కోరుట అందరాని ఫలమును కాంక్షించుటయే యగునా? పత్రికలకు వార్తల నందించు సంఘములుగూడ మన దేశమున సంతృప్తికరముగా పనిచేసియుండలేదు. కావున నిట్టిపైన దేశమున శాంతిని నెలకొల్పుటకు వారుగూడ సహకారులగుదురని మన మాశింతము. ఈ విషయము మనకు ప్రాణరక్షణవలె ముఖ్యతమ మని మనమందరమును గుర్తింపవలెను. భారత భావిభాగ్య మంతయును మన యైకమత్యముపైననే ఆధారపడి యున్నది.

అస్పృశ్యత

హిందూమహమ్మదీయ కలహములు సర్వవ్యాపియగు క్రిమివలె దేశమునం దంతటను వ్యాపించియుండుటవలననే నే నీసమస్యనుగూర్చి అధికముగా చర్చింపవలసిన అవసరము కలిగినది. అల్పసంఖ్యాకులను అనాగరక తెగగుల సిక్కులు అను విశాలసమస్యలో హిందూ మహమ్మదీయసమస్య యొక అంతర్భాగమే యగును. ఉత్తరమున సిక్కులకును, దక్షిణమున బ్రాహ్మణేతరులకును, సర్వత్ర నిమ్నజాతుల కును సంబంధించిన విషయములను మనము సమానశ్రద్ధతోనే గమనింపవలెను. ప్రస్తుతమున నిమ్నజాతులు, లేక అస్పృశ్యులనుగూర్చి మాత్రమే నేను కొద్దిగ తెలుపగోరెదను. ఈ సమస్యను పరిష్కరింపవలసిన బాధ్యత ప్రధానముగా హిందూసోదరులపైననే యుండినను భారతీయు లందరునుగూడ దీనినిగూర్చి శ్రద్ధపూనవలసియే యుండును. దేశమున నధికసంఖ్యగల యొక తెగవారు సాంఘికముగను, రాజకీయముగనుగూడ చాలకష్టములను పొల్పడుచున్నపుడు మన ముపేక్షించినచో దేశాభివృద్ధికి నిరోధము కలుగక మానదు.

కాంగ్రెసువారిలో నైకమత్యము

ఈరీతిగా దేశమునందు సాంఘిక సామరస్యమును మరల నెలకొలుపుట యెంత ముఖ్యమో, విశాలదృష్టితో కాంగ్రెసును సంస్కరించుటగూడ నంత ముఖ్యమే యగును. అసహాయోద్యమమునందు మనము వెనుకంజ వేయవలసి వచ్చుటచే కాంగ్రెసుకు ప్రబలమగు నష్టము కలిగినది. **1920-1921** సంవత్సరములలో దేశీయు లత్యధికోత్సాహముతో పని చేసిరి. ప్రతి గ్రామమునందునుగూడ కాంగ్రెసు సంఘము లేర్పడెను. ఆయుత్సాహము క్రమముగా తగ్గిపోసాగెను. సాంఘిక మతకలహములు తలచూపినపిమ్మట కాంగ్రెసుపట్ల చాలమంది ఉపేక్షను చూపసాగిరి. కొందరు ప్రతికూలతనుగూడ చూపసాగిరి. కాని వీరిసంఖ్య అత్యల్పము. ఇపుడు భారతస్థాయి సంఘమువారు చేసిన యేర్పాటులవలన సాంఘికసమస్య పరిష్కరింపబడెను గాన కాంగ్రెసు సభ్యతయందు ప్రజల కాసక్తిని కలిగించుటకును, అన్ని పక్షములవారును కాంగ్రెసులో చేరునట్లు ప్రోత్సాహమును కలిగించుటకును మనము ప్రయత్నింపవలెను. మన బ్రాహ్మణేతరమిత్రులు మరల కాంగ్రెసులో చేరుట కంగీకరించినందులకు నేను సంతసించుచున్నాను. ఈసభలో వారి ప్రతినిధులు హెచ్చుమంది యుండుట చాల సంతోషప్రదము. మహమ్మదీయుల సంఖ్యయును, సిక్కుల సంఖ్యయును చాల తగ్గిపోవుట సంతాపకరము. కాంగ్రెసుమహాసభ యేర్పరుపబడిన క్రొత్తలో పార్సీలు చాల శ్రద్ధగా పనిచేయుచుండిరి. ఇపుడు వారు పూర్తిగా విరమించుచున్నారు. దేశీయ క్రైస్తవు లందరును ఇప్పటివరకును కాంగ్రెసులో చేరకుండనే యున్నారు. తాము కాంగ్రెసులో చేరకుండ నుండుటవలననే దేశీయ క్రైస్తవసంఘమున కధికమగు మేలు కలుగునను దుర్భ్రమలో వారు మునిగియున్నచో మహమ్మదీయులకు కలిగిన అనుభవము వలననైన వారిపుడు నిజమును తెలిసికొనదగును. మన దేశమునందలి మహమ్మదీయులు పెక్కువత్సరములవరకును భారతజాతీయతకు ప్రతికూలురగు వారితోనే చేరియుండిరి. అందువలన తగినఫలమును వారనుభవించిరిగాన నిపుడు వారు కనులు తెరచిరి. కాంగ్రెసులో చేరి దేశమునందలి యితర మతములవారితో కలసి సమానముగా పనిచేసిననేకాని మహమ్మదీయ సంఘమునకు మేలుకలుగదని వారిపుడు గ్రహింపగలిగిరి. భారతక్రైస్తవులుగూడ నీప్రత్యేకతను విరమించి కాంగ్రెసులో చేరి భారతజాతీయ దృక్పథము నవలంబించిననే క్రైస్తవసంఘమున కధికమగు మేలు కలుగగలదని వారు గ్రహింపదగును. కాంగ్రెసు ద్వారా జాతీయకార్యములను నెరవేర్చుటలో తాముచేయవలసిన సేవను చేయుటకు మన దేశమునందున్న అన్ని మతములవారును సద్భావముతో నొకరికంటె నొకరధికమగు నుత్సాహమును చూపదగునని నేను కోరెదను. అన్ని పక్షములవారును కాంగ్రెసులోచేరుటకు వీలగునట్లు ద్వారములను పూర్తిగా తెరువవలెను. వివిధపక్షములవారు మరల కాంగ్రెసులో చేరునట్లు చేయుటకు ప్రధానసిద్ధాంతములను తప్ప తక్కినవానినన్నిటిని త్యజించుటకు మన మెంతమాత్రమును వెనుదీయగూడదు. ప్రతిదేశమునందును భిన్నాభిప్రాయము లుండకమానవుగాని వానినిగూర్చి పోరాడవలసిన స్థానము భారతదేశమునందలి రాజకీయసంఘము లన్నిటిలోను ప్రధానమగు భారతజాతీయమహాసభాస్థానమే. ప్రతిపక్షము తన దృక్పథమునుగూర్చి మహాసభవారికి నచ్చజెప్పి అధికసంఖ్యాకులు తన విధానము నామోదించునట్లు చేయుటకు సంపూర్ణావకాశముకలదు. అధికసంఖ్యా

కులు సహేతుకముగనో, నిర్హేతుకముగనో ఒకపక్షమువారి విధానము నామోదింపనిచో అధికసంఖ్యాకుల పాలనముకంటె మంచిపద్ధతిని మనము కనుగొనగలుగువరకును అధిక సంఖ్యాకుల నిర్ణయమునకు లోబడుటయే ముఖ్యకర్తవ్యమగును. ప్రజాప్రభుత్వమున అనుష్ఠానమున కనుకూలమగుపద్ధతి యిది యొక్కటియే. అల్పసంఖ్యాక పక్షమువారు తమవిధానమునుగూర్చి ప్రచారమొనరించుచు అధికసంఖ్యాకులు దాని నామోదించునట్లు పనిచేయుట కిందువలన వారికెట్టి నిరోధమును కలుగదు. వివరములలోను, పద్ధతిలోను భేదాభిప్రాయము కలిగినంత మాత్రమున మాతృసంఘమును పరిత్యజించి ప్రత్యేకపక్షముల నేర్పరుపగూడదు. స్వాతంత్ర్యమును, స్వపరిపాలనమును బడసిన దేశములందు సైతము స్వల్పభేదములకొరకు పక్షముల నేర్పరుచుట లాభకరముకాదు. అట్టిచో మొట్టమొదట హక్కులకొరకే యింకను పోరాడవలసినస్థితిలోనున్న మనదేశమునందిట్టి నిరోధకములును, క్లిష్టములునగు పక్షముల పద్ధతి కసలే తావులేదు. దేశమునందు కోట్లకొలది సంఖ్యగలజనసామాన్యమునకు వారిహక్కులనుగూర్చి యింకను సరిగా తెలియదు. వారికి వానిని బాగుగా బోధింపవలసిన బాధ్యత దేశీయులలో విద్యాధికుల పైననే యున్నది. దేశమున ననేకపక్షము లేర్పడుటవలన కలిగిన కలవరమువలన బుద్ధివైకల్యముగూడ కలుగునుగాన పామరజనాభివృద్ధికి ప్రయత్నించుటయందు నుపేక్ష కలుగును. కావున విభేదాంశములను మనము ప్రకటించుట మాని అనుకూలాంశములను గూర్చియే దీక్షగా పనిచేయవలెను. బాగుగా చూచినచో, విభేదాంశములు మిక్కిలి తక్కువ యనియు, అనుకూలాంశములే చాల హెచ్చనియు తేలకమానదు.

శాసనసభలలో నైకమత్యము

శాసనసభలయందు నాకు నమ్మకము లేదుకాని శాసనసభలకు వెళ్లుటవలన దేశమునకు మేలు కలుగగలదని కాంగ్రెసువారిలో హెచ్చుమంది నమ్ముచుండుటచే ఇష్టమున్నవారు శాసనసభలకు వెళ్లవచ్చునని మహాసభవా రనుమతి నొసగిరి. శాసనసభలయందు నమ్మకము కలవారు శాసనసభలకు వెళ్లుట తప్పనిసరి యని యిప్పుడుగూడ తలంచుచునే యున్నయెడల ప్రజాప్రతినిధులలోగల భిన్నాభిప్రాయముల వలన ప్రభుత్వపక్షమువారి చట్టములు నెగ్గుట కవకాశము కలుగనీయక శాసనసభలలో నుండు ఇతర జాతీయపక్షములతో చేరి ప్రజాప్రతినిధి పక్షము నేర్పరచి యేకముఖముగా ప్రతిపక్షులను ప్రతిఘటించుట కాంగ్రెసువారు శాసనసభలలో చేయదగిన కనిష్ఠసేవ యగునని నేను సవినయముగా వారికి విన్నవించుచున్నాను. చాల సమస్యలలో ప్రజాప్రతినిధులలో నేకాభిప్రాయమే కలుగుచుండును. శాసనసభలలో పనిచేయుటనుగూర్చి కాంగ్రెసుమహాసభవారు చేసిన నిర్ణయమునే కాంగ్రెసువా రనుసరించుచున్నచో నైకమత్యముతో పనిచేయుట కద్ది మూలాధారము కాగలదు. అట్లుల కలసి పనిచేయుటకు నిర్ణయములలో నేవైన మార్పు లవసరమని యెవరికైన తోచినచో, వారు మహాసభలో తమ అభిప్రాయములను స్పష్టముగా తెలుపవచ్చును; కాని వానినిగూర్చి కాంగ్రెసువా రెట్లు నిర్ణయించిన నట్లనే వారు నడుచుకొనవలెను.

రాయలు కమీషను

వెనుకటి రోజులలో పాలకులు ప్రసాదించు వరముల (సదుపాయముల)కొరకు పాలితు లాతురతతో నిరీక్షించుచుండువారు. కరుణామయుడగు సర్వేశ్వరుడు ఈవిచారణసంఘరూపమున మనకు సత్యమగు వరమునే అనుగ్రహించెను. భారతదేశీయులు స్పష్టముగ వెల్లడించిన కోరికలను పాలకు లతి నీచముగా తృణీకరించిన వైఖరిని గాంచుటవలన దేశీయులలో పాలకులయం దిదివరకు సంపూర్ణవిశ్వాసము గలవారు సైతము నిజస్థితిని తెలిసికొనకుండజాలరు. మనలో గల విభేదములను విడలుకొని మన మందరమును కలసి పని చేయవలెననుట కిది ప్రబలతమమగును. బాగుగా నచ్చునట్టిదియు నగు పేరుపై యున్నది. ఈ సంఘమును గూర్చి దేశీయులు నుడివిన, వ్రాసిన విషయము లన్నియును దాని ముఖ్యాంశమును వెల్లడింప లేవనియే నేను తలచెదను. భారతీయులనుగూడ సంఘమునందు సభ్యులనుగా నియమింపక పోవుటవలన అధికమగు ఆశాభంగమును, అక్కజమును కలిగెనని చాలమంది తెలిపిరి. ఇందులకు నాకాశాభంగమును, అక్కజమును గూడ కలుగలేదు. ఇట్లు జరుగునని నాకిదివరకే తెలియును. హిందూప్రముఖులలోనొకరినో, లేక మహమ్మదీయనాయకులలోనొకరినో సంఘమున సభ్యునిగా నియమింపవలెనను విషయమును, భారతీయులు సభ్యులుగనో సహాయులుగనో, (అసెసరు) ఉపదేశకులుగానో సహాకార మొనరింపవలెనను విషయమునుగూడ ముఖ్యమైనవి గావు. దీనియందు గల ప్రధానసిద్ధాంతమే వేరు. అది మూలాధారము, ముఖ్యతమమునై యున్నది. భారతదేశ రాజకీయాభివృద్ధికి పరిమితిని, కాలమును తానే నిర్ణయింపవలెనను బ్రిటనుదేశపు హక్కును లోకజ్ఞానమును, ఆత్మగౌరవమును గల భారతీయు లెవరును నెన్నడును ఆమోదింపజాలరు. మన ఆవశ్యకతలు మనకు తెలిసియున్నంత బాగుగా మరెవ్వరికిని తెలియవు. కావున స్వపరిపాలనస్వరూపమును నిర్ణయించుటలో కడపటి నిర్ణయము మన యిష్టానుసారమే జరుగవలెను. అది మనకు సహజమును, అపరిహార్యమును నగు హక్కు. కాంగ్రెసు సభవారు మొదటినుండియు ఈ సిద్ధాంతమునే అనుసరించుచున్నారు. స్వపరిపాలనవిధాన మిది యని స్థిరపరచి దానిని చట్టముగా వ్రాసి పార్లమెంటుసభవారి ఆమోదమును బడయుటకు ముందు దానిని స్థిరపరుచుటకు సర్వాధికారము నొసగుచు భారత బ్రిటను దేశముల ప్రతినిధుల సభను (రౌండుటేబిలు కాన్ఫరెన్సు) జరుపవలెనని కాంగ్రెసువారు సూచించియుండిరి. వా రిందుల కంగీకరించిననే భారతీయుల ఆత్మగౌరవమునకును, ప్రతిష్ఠకును భంగము కలుగకుండ నుండును. అటు లుండిననే కాని వారు ప్రభుత్వమునకు సహాయ మొనరింపజాలరు. ఈ సూచనలను బ్రిటనుదేశీయు లామోదింపనంతవరకును

మిల్నరుసంఘమును ఈజిప్టుదేశీయులు బహిష్కరించినట్లు ఈ విచారణసంఘమును భారతీయు లందరును బహిష్కరింపవలె ననియే కాంగ్రెసుమహాసభవారు దేశము నొసంగవలసియుండును గాని వేరొక పద్ధతిని వా రెంతమాత్ర మంగీకరింపజాలరు. భారతీయుల అభిప్రాయములకు కేవలము విరుద్ధముగా నియమింపబడిన యీ విచారణసంఘముతో మన మెట్టిసంబంధము కలిగించుకొనజాలము.

స్వరాజ్య విధానావశ్యకత

భారతదేశ స్వరాజ్యవిధానమును మనము సిద్ధపరుచు టత్యావశ్యకము. ఈవిచారణసంఘము రానున్నదను కారణమున దానిను పేక్షింపగూడదు. విధానమును సిద్ధపరుచు టవసరమని చిరకాలము క్రిందనే నిర్ణయింపబడెను. బొంబాయిలో జరిగిన భారతస్వాయిసంఘసభలో దేశమునందలి రాజకీయ నాయకులతో నాలోచించి భారతకార్యసంఘమువారు విధానమును సిద్ధపరుపవలెననికూడ తీర్మానింపబడెను. దానిని సిద్ధపరుచుటవలన స్వరాజ్యము వచ్చినపిమ్మట యెట్టి స్థితి కలుగునో యని సంశయించుచున్న సంఘములకు మనశ్శాంతి కలుగగలదు. వివిధపక్షములవారు కాంగ్రెసులో చేరగలుగును. ప్రజలకు రాజకీయ హక్కులనుగూర్చి బోధించుట కిది అత్యధికముగా నుపకరించును. ప్రజలు దేనిని బడయుటకు సంసిద్ధులు గావలెనో ఆవిషయమును వారికి స్పష్టముగా తెలుపవీలగును. స్వరాజ్యమును బడయుటకు మనము కృషి సలుపుటలో దీనివలన మన కధికముగు బలముగూడ చేకూరగలదు. వివిధమతములకు చేరి వివిధభాషలను మాటలాడుచున్న 32 కోట్లమంది ప్రజలను గలిగియున్న భారతదేశమునకు స్వరాజ్యవిధానమును నిర్ణయించుట ప్రజాపరిపాలనము గల రాజ్యములవా రిదివరకు చేసిన నిర్ణయము లన్నిటిలో చాల గొప్పదియును, అత్యంతవిలక్షణమునుగూడ నగును. స్వపరిపాలనముగల కొన్ని సంస్థానములుగూడ మనదేశమునం దున్నవి. ఇది మరియొక చిక్కు సమస్య. ముత్తముమీద అమెరికాసంయుక్తరాష్ట్రముల పద్ధతినే మనముగూడ నవలంబింపవలసియుండును. రాష్ట్రములకు స్వరాజ్యపరిపాలనాధికారముండవలెను; సంస్థానములుగూడ రాష్ట్రములుగానే పరిగణింపబడవలెను; దేశరక్షణమునం దన్నిరాష్ట్రములునుగూడ తగురీతిని పాల్గొనవలెను; విదేశవ్యవహారములు మున్నగు దేశీయసమస్యల నన్నిరాష్ట్రముల ప్రతినిధులును కలిసియే పరిష్కరింపవలెను. ఈ విధానము ముసాయిదాసిద్ధముకాగానే దానినాలోచించి ఆమోదించుటకు దేశమునం దన్ని సంఘముల పక్షముల ప్రతినిధుల నాహ్వానించి జాతీయసభను (నేషనలు కన్వెన్షను) సమావేశపరుపవలెను.

వంగరాష్ట్రమున నిర్బంధితులు

ఏదేశమునకైనను స్వాతంత్ర్యమును గోల్పోవుటకంటె మహానరకము మరేమియును లేదు. స్వాతంత్ర్యముగల దేశములలో ప్రజలు దేశభక్తిని కలిగియుండుట మిక్కిలి శ్రేష్ఠమగు సుగుణమని ప్రపంచమందంతటనుగూడ నంగీకరింపబడెనుగాని పరాధీనదేశములలో నాదేశభక్తియే దారుణమగు నపరాధముగా నెంచబడుచున్నది. మనదేశమున దేశసేవాపరతంత్రులగువారిలో నించుమించుగా నందరునుగూడ దేశభక్తిని వెల్లడించినందుల కెపుడో యొకపుడు అనేక పాపకార్యముల నొనర్చినవారివలె శిక్షింపబడి కారాగృహములకంపంపబడియేయున్నారు. పాలకులు శాంతిక్రమము లనువ్యాజమున మనదేశమున నన్యాయముగా శిక్షించినవారి సంఖ్యను సరిగా తెలుపుట సాధ్యముకాదు. కోమాగాతామారూ కేసులో శిక్షింపబడినవారును, పంజాబులో సైనికశాసనముక్రింద శిక్షింపబడినవారును (వీరిలో ప్రవాసశిక్ష విధింపబడిన ౧౧-౧౧ఏండ్ల బాలురుకూడ కలరు.), అసహాయోద్యమమునందు శిక్షింపబడినవారును, అకాలీ ఉద్యమమునందు శిక్షింపబడినవారును, ౧౯౨౨ లో శిక్షింపబడి ప్రవాసమున కంపబడిన అత్యధికసంఖ్యాకులగు మోప్లాలును కలసి ౬౧,౧౦౦ మంది యుందురు. కాని యీ ౬౧,౧౧౦ మంది విషయమును మామూలు న్యాయస్థానములలో కొందరికిని, ప్రత్యేక న్యాయస్థానములలో కొందరికిని, సైనికన్యాయస్థానములలో కొందరికిని విచారణ యను దాని నేదో యొకరీతిగా జరిపియే శిక్షవేసియున్నారు. కాని వంగరాష్ట్రమున చాలమందియువకులు దేశభక్తిని కలిగియున్నారను కారణముమాత్రమే వారినందరిని నిందుయోపనముననే విచారణయను ప్రహసనమునైన జరుపకయే కారాగృహముల కంపిరి. నవసినవసి మృతినొందునట్టిగతియే వారికి కలిగింపబడుట అత్యంత దారుణమగు విషయము. ౧౮౧౮ మూడవ రెగ్యులేషను ముత్తాతలనాటి చట్టమును, ౧౯౨౪ లో చేయబడిన బెంగాలు ఆర్డినెన్సు అను కఠినతమమగు ప్రజాపీడకనిర్బంధక సాధనమునకు మరల ౧౯౨౫ లో బెంగాలు క్రిమినలు లా అమెండుమెంటు ఆక్టు అను పెద్దపేరుపెట్టి దానిని ఆధారము చేసుకొని యువకుల కిట్టి కఠినశిక్షలను విధించిరి. వంగరాష్ట్రయువకుల నిర్బంధచరిత్ర ప్రాచీనమధ్యకాలపుచరిత్రవలెనే యున్నది. ఆమధ్యకాలమున మానవప్రపంచమునందు నీతియును, నాగరకతయును గూడ నిప్పటివలె వికసించియుండలేదు. అప్పటికంటె నెన్నియో రెట్లధికముగా నీతిని, న్యాయమును గూర్చిన భావములు ప్రజలలో వికసించినవని చెప్పబడుచున్న 20 వ శతాబ్దమునందే, నాగరికతకు మార్గదర్శకులమని చెప్పుకొనుచున్నవారే యిపుడు వంగరాష్ట్రమున నీవిషాదకథనమును ప్రదర్శించుచున్నారు. దొరతనమువా రేర్పరచిన న్యాయస్థానములందే, వారుచేసిన న్యాయశాస్త్రములప్రకారమే, వారు నియమించిన న్యాయాధిపతులవలననే విచారింపబడుట కీయువకులను రానింపగల ధైర్యము ప్రభుత్వమునకు లేకపోవుట వారికి కలిగిన నైతికాభావమునకు ప్రబలతమమగు సాక్ష్యము. ఇట్లు కఠినముగ ప్రజలను దొరతనమువారు పీడించుచుండుటవలన నత్యంతకఠోరభావములు ప్రజల హృదయాంతరంగములను దహించుచున్నవని నేను దొరతనమును హెచ్చరించుచున్నాను. ప్రజలలో కలిగినస్వాతంత్ర్యవాంఛను చిదిపివేయుట కితరదేశముల దొరతన

ములుగూడ ప్రయత్నించియే యుండెను. వారి ప్రయత్నముల ఫలితమును తెలియగోరువారు రష్యా అయిర్లండు దేశముల ప్రస్తుతస్థితిని గమనింపదగును. ప్రతిదినమును ప్రజల ప్రాథమికములైన హక్కులను, వ్యక్తి స్వాతంత్ర్యమును నిర్లక్ష్యముగ నుల్లంఘించుచున్న దొరతనము వారు భారతభావికళ్యాణమును మనఃపూర్వకముగ కోరుచున్నామని నుడువుచు పెద్దపెద్ద పేర్లతో సిద్ధాంతములను వెల్లడించుట నిష్ఫలము. ఏలయనగా భారతీయులలో నెంతటి అమాయకులైననుగూడ నీప్రకటనలను సాధారణముగా నమ్మజాలరు. భారత బ్రిటనుదేశములకు గల సంబంధమును సరిచేయుటలో బ్రిటిషువారి కిపుడు సద్భావము కలిగినదని నమ్ముటకు వారిపుడైన యీనంగ యువకులను విడుదల చేసినచో నది కొంతవరకు సూచన కాగలదు. ఇపుడు నిర్బంధింపబడిన యువకులను విముక్తులను గావించుటతోనే మనము విరమింపగూడదు. అనుల్లంఘనీయములగు పౌరస్వాతంత్ర్యములను గూర్చి వారెన్నటికినిగూడ నిట్టి అక్రమమును మరల చేయ వీలులేకుండునట్లు దేశీయప్రధాన నిబంధనలలో హక్కుల ప్రకటనమునుగూడ చేర్పించుటవసరము. ఆరీతిగా ప్రతి పౌరునకును వ్యక్తిస్వాతంత్ర్య, వాక్స్వాతంత్ర్య, సహవాస స్వాతంత్ర్య మనః (కాన్షన్సు) స్వాతంత్ర్యములను భద్రపరుపవలెను.

వంగయువకుల సమస్యకును, విదేశములలో ప్రవాసము ననుభవించుచున్న భారత జాతీయవాదుల సమస్యకును సంబంధము కలదు. వారు వెనుక చేసిన చర్యలను మన మామోదింపజాలకపోవచ్చును. కాని వెనుక వారిట్టి చర్యల నొనరించుటకు కారణములైన అసామాన్యపరిస్థితు లిపుడు లేవు. కావున వారు మరల తమ మాతృదేశమునకు వచ్చి సేవచేయుటకు వారికిగల హక్కును నిరాకరించుట కిపుడెట్టి కారణమును కనబడదు.

ఈనిర్బంధితులకును, ప్రవాసితులకును మాత్రమేకాక మామూలు పౌరులకుగూడ చాల ఇబ్బందులు కలుగుచున్నవి. సంచారముచేయుటకును, స్వదేశమునకు వచ్చుటకును, స్వదేశమునుండి మరల వెళ్లుటకును పౌరులకుగల హక్కులనుగూడ దొరతనమువారు ప్యాసుపోర్టుల నిబంధనలను విచిత్రముగా నమలుజరుపుటద్వారా భంగపరుచుచున్నారు. దేశీయులకు నష్టమును కలిగించుట కిపుడు నిరంకుశులకు పాసుపోర్టులుగూడ నొక క్రొత్త సాధనముగా దొరకినవి. భారతదేశ మొక విశాలనిర్బంధస్థానముగ మారినది. విదేశములలో నున్న భారతీయులలో చాలమంది మరల స్వదేశమునకు రాకుండ బాగుగా నిరోధింపబడిరి. దేశమునం దున్న గౌరవప్రతిష్ఠలు గల పౌరులు ఆరోగ్యముకొరకైనను, వాణిజ్యముకొరకైనను, దేశాటనముకొరకైనను విదేశములకు వెళ్లగోరినచో అనుమతి నిచ్చుట లేదు. ఆంగ్లదేశమునందు అత్యధికగౌరవమునకును, పదవికిని అర్హుడుగా నంగీకరింపబడిన బ్రిటీషు పార్లమెంటుసభ్యుడు సాపుర్జీ సకలత్వాలాగారి ప్యాసుపోర్టునుగూడ రద్దుపరచిరి. ప్యాసుపోర్టు నిబంధనలు దుర్వినియోగపరుపబడుచుండుట కిది మిక్కిలి ప్రబలమగు నిదర్శనము. సకలత్వాలాగారు తమ మాతృదేశమునకు రాతగు అనర్హుడని ఆంగ్లపౌరుల ఆమోదముతోనే ప్రకటింపబడెను. ఈ నిరోధము లన్నియును తొలగవలెను. కారాగృహవాస మసలే యుండగూడదు.

భారతదేశము--ఆసియాఖండము

భారతదేశము స్వశక్తిపై నాధారపడియుండునట్లు చేయుటయే మన ముఖ్యకర్తవ్యమని నే నిదివరకే చెప్పియున్నాను. మన మీసమస్యను పూర్తిచేయుటకు తొలుతను ప్రధానముగా మనము మనవనరుల పైననే ఆధారపడియుండవలెను. అందులకు అవసరమైన సంఘములను మనము ఏర్పాటుచేయవలెను. ఈ సమస్యలు కేవలము భారతదేశమునకు మాత్రమే చెందినవని భావించుట మనము మానివేసినచో ఫలసిద్ధికి సౌకర్యములు చాల అధికముగా కలవు. చిరకాలమునుండి ఈ సమస్యలను కేవల భారతీయములుగ మాత్రమే మనము పరిగణించుచుండుటవలన గొప్ప పొరపాటునే చేసియున్నాము. ఇకమీదట వాని అంతర్జాతీయభావమునుగూడ మనము గ్రహింపవలసి యున్నది. విశ్వరాజకీయములందు మన ఇతరులతో సంబంధముగలవాటి నన్నిటినిగూడ మనము గమనించుచుండవలెను. ఈ విషయమున ముఖ్యముగ అపరాధము చేసినవారు మన హిందూసోదరులే. సర్వము దేశమునందే లభించుచుండుటవలనను, వారి సాంఘికనిధానమునందలి ప్రత్యేకపద్ధతివలనను వారికిట్టి అసంగదృక్పథము అలవడియుండెను. బ్రిటిషువారు మనదేశమునందు ప్రవేశించిన పిమ్మట ఈ నిస్సంగభావమును వెంటనే తమలాభముకొరకు ఉపయోగించుకొని మిక్కిలి ప్రపంచముతో మనకెట్టి సంబంధముగూడ లేకుండునట్లు ప్రబలమగు విభేదమును కల్పించిరి. అందువలన మనకు మిక్కిలి చేరువగనుండు దేశములవారి స్థితినిగూడ మనము గ్రహింపజాలకుండునట్లు వారు చేయగలిగిరి. ఒక్క లండనునగరముతో మాత్రమే అదియునుగూడ బ్రిటనుదేశమువారికి అనుకూలముగ నుండునంతవరకే వారు మనకు సంబంధము ననుగ్రహించిరి. కావున బ్రిటిషువారికనులతోనే మనము ప్రపంచమును చూచుచుంటిమి.

మహమ్మదీయులు మాత్రము అప్పు డప్పుడు బహిఃప్రపంచమునందు జరుగుచున్న అభివృద్ధినిగూర్చి భారతీయులకు గల ఔదాసీన్యప్రశాంతో పరిభాగమునందు మాత్రమే అల్పమగు సంభ్రమమును కలిగించుచుండిరి. కాని ప్రపంచరాజకీయములందు మహమ్మదీయులు మతవిషయికముగ మాత్రమే శ్రద్ధచూపుచుండుటచే జాతీయభావప్రవాహము వెనుకటివలెనే సాగిపోవుచున్నది. ప్రకృతిశాస్త్రములు చాల అభివృద్ధి నొందినందున ఇపుడు దూరదేశముల కేగుటకు గల అభ్యంతరము లన్నియును తొలగిపోయినవి. అత్యల్పకాలములో

ప్రపంచము నంతను చూచివచ్చుటకుగూడ సౌకర్యము లేర్పడినవి. కావున దూరభారము లిపు డంతరించిపోయినవి. అన్నిదేశములును ఒండొంటికి చాలచేరువ అయినవి. ప్రపంచమం దొకభాగమున జరుగు విషయములు మరియొకభాగమున వెంటనే ప్రతిధ్వనించుచున్నవి. కావున అసంగమును, ప్రత్యేకతయును ఇపు డెంతమాత్రమును సాధ్యములు కావు. ప్రపంచమునందలి అన్నిదేశముల సమస్యలకును పరస్పరము ఆధారాధేయసంబంధ మేర్పడినందున జాతీయరాజకీయముల స్వరూపనిర్ణయమే పూర్తిగ మారిపోయినది. స్వదేశ సమస్యలపట్ల శ్రద్ధ చూపకుండ పనిచేయుటతోపాటు విదేశములలో జరుగుచున్న విషయములందును, అభివృద్ధియందును అధికముగు శ్రద్ధనుగూడ మనము చూపకపోయినచో మనకు చాలనష్టము కలుగుట నిశ్చయము. ఆసియా ఐరోపాఖండములకు ఏర్పడిన సంఘర్షణమందు ఆసియాఖండము పరాజితమగుటకు కారణ మేమనగా ఐరోపాఖండమునందలి సకలదేశములును కలసి పనిచేయుచున్నవి. ఆసియాఖండమునందలి దేశములు ఐకమత్యము లేకుండ విడిపోయియున్నవి. అందువలననే ప్రతివిషయమునను ఆసియాఖండమునకు పరాజయముకలిగినది. పాశ్చాత్యసామ్రాజ్యవాదులయు, ధనికులయు విజృంభణమును అరికట్టుటకు మనము చేయుచున్న ప్రయత్నములు సఫలములు కావలెనన్న ప్రాగ్దేశములు అధికముగు నైకమత్యములో వాని నెదుర్కొనుచున్న సమస్యలను గూర్చి అత్యధికముగు శ్రద్ధను చూపక తప్పదు. భాగ్యవశమున మన దేశీయులలో ఒకతెగవారికి ఆసియాఖండ పశ్చిమభాగమునందలి దేశములవారితోను, ఇంకొకతెగవారికి ఐరోపాఖండమునకు తూర్పు భాగమునందలి దేశములవారితోను వైజ్ఞానికసంబంధ మేర్పడినది. ఆర్థికసమస్యలలోగూడ ఇంచుమించుగ ఇట్టి సమానధర్మమే కలదు. స్వర్గీయ దేశబంధు చిత్తరంజనదాసుగారు సూచించిన అఖిల ఆసియాఖండ సమ్మేళనము కొనసాగుటకు సమానవిజ్ఞానమును, సమానలాభనష్టములును తోడ్పడగలవు. దేశభక్తులలో అగ్రగణ్యు డగు దేశబంధు దాసుగారు భూగోళసంబంధము లగు నిరోధములను అతిక్రమింపగల భావనాశక్తిని, ఆసియాఖండమున నివసించు సకలజాతులను ఆవరింపగల విశాలదృష్టిని కలిగియుండునట్లు భగవంతుడే అనుగ్రహించెను.

బ్రుసెల్సులో జరిగిన సామ్రాజ్యవాదప్రతికూలమహాసభయందు పాల్గొనుటకు భారతకాంగ్రెసుమహాసభవారు అధికారము నొసంగి ప్రతినిధులను పంపుటయును, సామ్రాజ్యవాద ప్రతికూలసంఘముతో సంబంధము కలిగించుకొనుటయును శుభప్రారంభమే అయియున్నది. ఇపుడు చీనా దేశమునందు జరుగుచున్న సంగ్రామమునందు చీనావారికి వైద్య సహాయమును చేయుటకు కొంతమందిని అచటకు పంపవలెననికూడ కాంగ్రెసువారు నిశ్చయించిరి. ఇది మిక్కిలి ముఖ్యమును, ఫలప్రదమునుకూడ నగునుగాని దొరతనమువారు ప్యాసుపోర్టుల నిచ్చుటకు నిరాకరించుటచే వారు అచటకు వెళ్ల వీలులేకపోయినది. ఇట్లు ప్యాసుపోర్టుల నీయకపోవుటకు కారణములను తెలుపు విషయమున దొరతనమువారు కొంతసారులు తమ హేతువులను సవరించుకొనుటవలననే వారట్లు ప్యాసుపోర్టుల నీయకపోవుటకు యథార్థమగు కారణమువారు బహిరంగముగ తెలిపిన కారణముకంటె భిన్నమని స్పష్టముగా తెలియుచున్నది. యుద్ధము చేయుచున్న ఇరుపక్షములలో ఏపక్షమునకైన వైద్యసహాయము చేయుటకు కొంతమందిని పోనిచ్చినయెడల అకలంకనిష్పాక్షికతకు భంగము కలుగునను దొరతనమువారి వాదము అపూర్వమైనదిగా నున్నది. అది శుద్ధపాక్షికతకు భంగకరమని వారు తెలిపియుండినచో చాలవరకది సత్యమునకు సమీపమై యుండును. సంగ్రామమునరించుచున్నవారికి నిర్నిరోధముగ వైద్యసహాయము చేయుటకు తటస్థులకు మాత్రమే అవకాశము కలదనుట నిర్వివాదాంశము. ఈసిద్ధాంతము ననుసరించియే ఐరోపా మహాసంగ్రామము మున్నగు యుద్ధములలో అంతర్జాతీయ క్రైస్తవ మహమ్మదీయ వైద్యసహాయక సంఘములు అత్యధికముగు సేవను చేయగలిగియుండెను. పదునైదు వత్సరములకు పూర్వము జరిగిన సంగ్రామమందు గ్రేటుబ్రిటను దేశము తటస్థముగా నున్నపుడు వైద్యసహాయము చేయుటకు టర్కీదేశమునకు పోగోరు వారికి బ్రిటీషు దొరతనమువారే ప్యాసుపోర్టులను ఇచ్చిరను సంగతి మరచిపోవుటవలననే ఇప్పుడు దొరతనమువా రిట్టి హేతువును తెలిపిరని తోచుచున్నది. ఈవిషయమున మన అసమ్మతిని వెల్లడించుట నిష్ఫలము. ఇట్టి నిరోధములు కలుగుచున్నను అఖిల ఆసియాసమ్మేళనమును గూర్చి మన ప్రయత్నముల నెంతమాత్రమును విరమింపగూడదు.

జాతీయారోగ్యము

సాంఘిక సామరస్యమును, రాజకీయపక్షముల యేకీభావమును ప్రస్తుతము మన జాతీయతాభివృద్ధికి ముఖ్యతమములగుట వలననే వానినిగూర్చి నేనుచాలసేపు ముచ్చటించుచు మీకుశ్రమను కలిగించినవాడనైతిని. భారతదేశ శ్రేయమును నిక్కముగ కోరువారందరును ముఖ్యముగ గమనింపవలసిన సమస్య ఇంకొకటి కలదు. అదియే జాతీయారోగ్యము. సరిగ చూచినచో ఆరోగ్యము రాజకీయ సంఘముల పరిశీలనలోనికి రాతగినది కాదని కొందర నవచ్చును. ఇప్పటివరకును కాంగ్రెసు మహాసభవారు ఈవిషయమును గూర్చి తగిన శ్రద్ధను చూపకపోవుటకు గూడ ఇదియే కారణమై యుండును. భావికాలమున భారతీయులు స్వపరిపాలనాధికారముగల జాతియై వర్ధిల్లుటకు సంబంధించిన ముఖ్యసమస్యలలో ఆరోగ్యముకూడ నొక్కటియై యున్నది. కాన మనజాతీయార్థికములలో ఆరోగ్యమునకుగల ప్రాముఖ్యమును కాంగ్రెసువారిప్పటికైన గుర్తించి దానినిగూర్చి శ్రద్ధవూనుటఅత్యవసరమైయున్నది.

కడచిన యేబదియేండ్లలోను దేశీయుల ఆరోగ్యము చాల చెడిపోయినదని చెప్పుటకు అపూర్వపరిశీలన శక్తిగల మేధావు లెవ్వరును అవసరము లేదు. అది మనకందరకును స్పష్టముగానే తెలియుచున్నది. ప్రజల ఆరోగ్యము క్రమక్రమముగ క్షీణించుచున్నది. వెను

కటి రెండు పురుషాంతరములలోని యువజనుల శరీరదార్ఢ్యములతో మన పురుషాంతరమునందలి యువజనుల శరీరదార్ఢ్యమునుపోల్చిచూచినయెడల ఆరోగ్యము క్రమముగా అత్యధికముగ క్షీణించుచున్నదని స్పష్టము కాగలదు. ఈవిషయమున అధికముగ విపరములను తెలుపుటఅనవసరము. వెనుకటి రెండుపురుషాంతరములవారికి ఇప్పటివారికి ఉన్నంత మేధాశక్తి యుండకపోవచ్చునేమోకాని వారు ఇప్పటివారికంటె అత్యధికముగు చురుకుదనమును, ధైర్యమును, కష్టములను సహింపగలశక్తిని కలిగియుండిరనుటకు ఎట్టిసంశయమును లేదు. వారికిప్పటివలె వ్యాధులుగూడ తరచుగా కలిగెడివి కావు. ప్రస్తుతము మన దేశమందలి ఆరోగ్యస్థితికిని, పాశ్చాత్యదేశములందలి ఆరోగ్యస్థితికిని పోల్చి చూచినచో మన దేశమందు ప్రబలియున్న అనారోగ్యస్థితి మనకు మరింతస్పష్టముగ గోచరింపగలదు. శీతోష్ణస్థితియును, సాంఘిక ఆర్థిక విద్యావిషయములును ఆరోగ్యశాస్త్రమును అనారోగ్యస్థితికి కారణమని చెప్పవలసి యుండును.

ఉష్ణదేశములందు సంవత్సరములో అధికకాలము ఉష్ణ మత్యధికముగా నుండును. అందువలన మనుష్యులలో శక్తిఅధికముగ వ్యయముగుచుండును. కావున వారికి కడుశీఘ్రముగనే అలసట కలుగుచుండును. శీతలదేశములందును, సమశీతోష్ణ ప్రదేశములందును, ఉష్ణదేశములందును నివసించువారు సమానముగుకాలమునందే నిర్ణయింపబడిన గంటలకు మించకుండ ఒక్కవిధముగపనినే చేసినపుడు గూడ ఉష్ణదేశములవారికే కడుశీఘ్రముగ అలసట కలుగును. శీతదేశాది దేశములవారికి అంతశీఘ్రముగ అలసట కలుగదు. పైగా శీతదేశాది దేశములకంటె భారతదేశమునందు పనిచేయవలసిన కాలము అధికముగగూడ నున్నది. ఈశ్రమను తీర్చుకొని శక్తినిమరల పూరించుకొనుటకు తగినంతవిశ్రాంతికిని, వినోదవిహారములకును భారతీయుల కవకాశములేదు. వారి శక్తి మాత్రము పనివలన దినదినమునకు క్షీణించు చుండును. అందువలననే ప్రజలు బలహీనులగుటయు, చిరకాలము జీవింపజాలకపోవుటయు తటస్థించుచున్నది.

సంఘసంబంధములైన అనుపపత్తులు అందరికిని తెలిసినవేకాన వానినిగూర్చి నేనిచట వివరింపనవసరములేదు. మనస్త్రీయొక్క అంతఃపురములయందలి ఏకాంతవాసము, అతిబాల్యవివాహములు, వివాహవిషయములలో స్వవర్ణమువారినేకాని ఇతరవర్ణములవారిని పెండ్లి చేసికొనకుండుట మున్నగువానివలన మహానర్థము కలుగుచున్నదని సంఘసేవ చేయువారి కందరికిని బాగుగ తెలిసియేయున్నది. కుటుంబసంబంధములగు సాంఘికనియమములు మిక్కిలి కఠినముగ నుండుటవలన కుటుంబముల మానసికశారీరకాభివృద్ధి దారుణమగు నిరోధ మేర్పడుచున్నది. ఇందువలన ముఖ్యముగా బిడ్డలకు హానికలుగుచున్నది. పగ తీర్చుకొనుటలో ప్రకృతికి కనికరము లేదు. మానవజాతికి సంబంధించిన నియమములను మన ముల్లంఘించినచో మానవసంఘము నష్టపడక తప్పదు.

మన దేశమునందు పొలములలోను, యంత్రశాలలలోను పని చేయుచున్నవారే జనసంఖ్యయందు ముప్పాతికవంతునకు పైగానున్నారు. వీరు తమ కుటుంబములను పోషించుటయే దుర్ఘటమగుచున్నది. వారికి పని అధికము. ఆదాయము తక్కువ. తగినఇండ్లులేవు. కడుపు నిండ తిండిలేదు. కట్టుకొనుటకు గుడ్డలేదు. ఈకారణముల వలన అతిసులభముగ వ్యాధులు వీరి నాక్రమించుచున్నవి. కావుననే వేలకొలది అంటువ్యాధులకు బలియగుచుందురు. కలరా, ప్లేగు, ఇన్ఫ్లూయంజా, మశూచికము, మన్నెపుజ్వరము మున్నగువ్యాధులవలన ప్రతి సంవత్సరమును లక్షలకొలది మనుష్యులు చనిపోవుచున్నారు.

దేశమున [illegible] మద్యపానము మితిమీరుచున్నది. ఇందువలన ప్రజల ఆరోగ్యమునకేకాక్కన సాంఘికసంస్థ కంతటికినిగూడ ప్రబలమగు హాని కలుగుచున్నది. మహమ్మదీయమతమును, హిందూమతమును గూడ మద్యపానమును కఠినముగ నిరసించినవి. అట్టిస్థితిలో మద్యపానమును నిర్మూలించుటకు పూనుకొనిన దేశీయులపట్ల దొరతనమువారు సానుభూతిని చూపిన యెడల ఈ మహానర్థ మింత శీఘ్రముగ దేశమునందంతటను వ్యాపించియుండదు. దొరతనమువారిట్లు చేయకపోవుటయేకాక మద్యపాన నిర్మూలనమునకు పనిచేయగోరిన దేశాభిమానులకు ప్రబలమగు నిరోధమునుగూడ కల్పించిరి. మద్యవిక్రయశాలలవద్ద శాంతముగ బోధించుచుండిన వందలకొలది యువకులను చెరసాలలకు పంపిరి. పౌరులకు రాజకీయస్వాతంత్ర్యమును ఇయ్యనందువలన కలిగిన నష్టమును కూడదీయుటకు కాబోలు తప్పత్రాగి ఒడలెరుగకుండ మెలగుటకు పౌరులకుగల స్వాతంత్ర్యమును కాపాడుటకు దొరతనమువారు న్యాయశాసనాయుధమును సంస్కర్తలపై ప్రయోగించిరి. కొందఱు బాల్యమునుండియు, కొందఱు అభ్యాసమువలనను, కొందఱు నిర్బంధమువలనను త్రాగుబోతులగుచున్నారు. మద్యపానమువలన ప్రజల ఆరోగ్యము నశించుచున్నను సరే, ఘోరకృత్యములు మెండుగుచున్నను సరే, కృషికులును, కార్మికులును శక్తిహీనులగుచున్నను సరే, వారికుటుంబములవారు తిండిలేక మాడుచున్ననుసరే, ప్రభుత్వాదాయమునకు లోటురాకూడదు. కావున వారు మద్యపాన నిర్మూలనమునకు సమ్మతింపరు. తమ ఆదాయము తగ్గకుండుటకు తమబొక్కసమును నింపుకొనుటకు ఇతరసాధనములను వేనినైన నవలంబించి ఈయొక్క విషయమందైన ప్రజలయొక్క కోర్కెను దొరతనమువారు మన్నింపగూడదా?

మధ్యతరగతులలోను వారికి క్రింది తరగతులలోను ఉండు ప్రజలస్థితిగూడ చాల ఆందోళనమును కలిగించుచున్నది. వీరు చాల వరకు పట్టణములందును నివసించుచుందురు. అచట ఆదాయము తక్కువ; వ్యయ మధికము. కుటుంబ గౌరవమునకు భంగము కలుగునభయముచే వారు ఆదాయమునకు మించిన వ్యయమును చేయవలసియుండును. అందువలన వారు చాల కష్టములకు పాలగుచున్నారు. వానికి ముఖ్యముగా కావలసిన అన్న వస్త్రములు లభించుటయే దుర్ఘటముగా

నున్నది గాన దార్ఢ్యమును, ఆరోగ్యమును కలిగించునట్టి ఆహారపదార్థములను భుజించుటకు వారికి దారిలేదు. పరిశుభ్రమైన ప్రదేశముల నున్నవారి నివాసగృహములు ఆరోగ్యకరములుగా నుండవు. ఇండ్లలో జనసంఖ్య మిక్కిలి హెచ్చుగానుండును. ఈకారణములచే చాలమంది క్షయవ్యాధిపాలై బాధపడుచుండుట గమనించుచున్నది. గ్రామములలోను,పట్టణములలోనుగూడ ప్రసవసమయమందును, బాల్యదశయందును కలుగుచున్న మరణముల సంఖ్య అతి హెచ్చుగానున్నది. ఈవిషయమున మనము వెంటనే శ్రద్ధవహింపవలసి యున్నది.

ఆరోగ్యమును, పారిశుద్ధ్యమును గూర్చి తగిన యేర్పాటులు లేకపోవుటవలన ఈఅనర్థము మరింత ప్రబలుచున్నది. వ్యక్తులకును, గృహములకును సంబంధించిన పారిశుద్ధ్యమును వృద్ధి నొందించుటకు చాల అవకాశము గలదు. గాలియును, వెలుతురును బాగుగ తగులునట్లును, పరిశుభ్రముగా నుండునట్లును ఇండ్లను కట్టవలెను. నీటివసతి బాగుగా నుండునట్లును, పరిశుభ్రత యేర్పడునట్లును,మురికిని తీసివేయుటకు వీలునట్లును, ఏర్పాటులను చేసిగాని గ్రామములను, పట్టణములను నిర్మించుట అవసరము. ఎట్టిచిన్న గ్రామమునందైనను ఆహారపదార్థములను,మార్కెట్టులను గూర్చి అత్యధికమగు శ్రద్ధతో పరిశీలించుట ముఖ్యతమము. ప్రజలకు వైద్యసహాయము ఇప్పటికంటె చాల హెచ్చుగ లభించునట్లు ఏర్పాటు జరుగవలెను. నిరోధింపవీలైన వ్యాధులనన్నింటిని లోపరచుకొనుటకును, వానిని తుదకు పూర్తిగ నిర్మూలించుటకును ఇవియే ముఖ్యసాధనములు.

ఇవి బాగుగ జరుగవలెననిన ప్రజలలో విద్య విస్తారముగ వ్యాపింపవలెను. ప్రజలకు తగిన విద్యను నేర్పకున్నచో జనసామాన్యమునకు సంబంధించిన ఆరోగ్య విధులను వారు గ్రహింపజాలరు. కావున అతిముఖ్యములును, ప్రాథమికములును అగు నియమములనుగూడ వారు ఉల్లంఘించుచుందురు. మన పురపాలక సంఘములకును స్థానిక సంఘములకును గల అధికారములపైని ప్రభుత్వమువారు చాల నిరోధముల నేర్పరచినను ప్రజలశక్తిసామర్థ్యములు తగ్గిపోవుచున్నను, ప్రజలు మంచి ఆరోగ్యస్థితియందుండుటకును అధికముగు కృషిచేయుటకు వారి కింకను అవకాశము కలదు.

శరీరపరిశ్రమ

అతి ముఖ్యమైనమరొక సమస్య శరీర పరిశ్రమయే. కాని ధనమును, తీరికయునుగల ధనికులును, తదితరులునుగూడ శరీరపరిశ్రమను గూర్చి కొంచెమైన శ్రద్ధవహించుటలేదు. ఇది చాల సంతాపకరమగు విషయము. దేశీయులకుగల ఆయుధధారణ స్వాతంత్ర్యమును పూర్తిగ నిర్మూలించుటవలనను, సేనానాయకత్వమునకు వలసిన శక్తిని, నైపుణ్యమును బడయుటకు మన యువకుల కవకాశము లేకుండచేయుట వలనను శరీర పరిశ్రమనుగూర్చి వారికి సహజముగ నిట్టి ఔదాసీన్యము కలిగినదని తలచెదను. ప్రజలు తమ మానప్రాణములను కాపాడుటకు అశక్తులై పరులపై నాధారపడవలసిన దుర్గతికి దెచ్చబడియున్నారు. ఈపరాధీనభావము దేశమునందంతటను పూర్తిగ నిండియున్నది. పూర్వకాలమునుండిన అఖాడాలు, తాలింఖానాలు మున్నగు శరీరవ్యాయామశాలలు ఇప్పుడంతరించినవి. వానితోపాటు జాతీయగౌరవమునకు ముఖ్యతమమగు ఆత్మవిశ్వాసభావముగూడ నంతరించినది. ప్రజల పౌరుషమును దిగద్రొక్కినప్పుడు సార్వజనికముగ నీ ఆయుధధారణ నిరోధక పద్ధతిని తొలగించి స్వదేశసంరక్షణమునకు దేశీయులను సిద్ధపరుచుటకు భారతీయుల కవకాశ మొసంగవలెనని ప్రభుత్వమువారి నెప్పుడు కోరినను వారు అస్థైర్యమునే చూపుచున్నారు. దానికిగలకారణము మనకు గోచరించుటలేదు. ప్రజలకు ఆయుధధారణస్వాతంత్ర్య మొసంగినచో దేశశాంతికి భంగము కలుగునని సంశయించుట కెట్టి అవకాశమును లేదు. భారతదేశమునందున్న సంస్థానములలో ఆయుధశాసనము లేకున్నను పేటికత్రలను పట్టుకొనుటనుగూర్చి ఎట్టి నిబంధన లేకపోయినను బ్రిటిషుఇండియాయందువలె ఆసంస్థానములందుకంటె అల్లరులు అధికముగ నున్నవి. ప్రజల ఆరోగ్యమును కాపాడు నిమిత్తము అఖాడాలను, తాలింఖానాలను ఏర్పరచుట మున్నగు పనుల నన్నిటిని చేయవలెనన్న ధనము హెచ్చుగ కావలసి యున్నది. ప్రజలీవిషయమున నెంత చక్కని యేర్పాటులు చేసినను ప్రస్తుతస్థితిలో అవి చాలియుండవు. ప్రభుత్వాదాయమునందధికభాగమును ఇందులకై వ్యయపరిచిన గాని నిజముగ జాతీయనిర్మాణస్వభావముగల ఇట్టి సంస్కారములను ప్రారంభింప వీలులేదు. దేశరక్షణమను పేరుతో సైనికశాఖకొరకు భారతదేశాదాయమునందు నూటికి ఇరువది యంతను ప్రభుత్వమువారు వ్యయపరుచుచున్నారు. దేశీయులు అత్యధిక శరీర దుర్బలస్థితియందుండునట్లు చేసినప్పుడు దేశరక్షణ కలుగజాలదని ప్రభుత్వమువారు గ్రహింపవలయును. విస్తారమధికముగ వ్యయపరిచి శిబిరములను, దుర్గములను నిర్మించుట వలనను, మారణయంత్రములను సంపాదించుట వలనను దేశరక్షణము కలుగనేరదు. ధనము వ్యయపరిచి కంటకములను త్రవ్వింపగలిగినను, వానిలో నిలుచుకొని పోరాడు పౌరుషముగల మనుష్యులు కావలెను. దేశీయుల పౌరుషమును, ఆరోగ్యమును వృద్ధినొందించినచో కాని నిజమగు దేశరక్షణ కలుగజాలదు.

సమష్టి

మరల ముందున కడుగిడుటకు దేశమును సిద్ధపరచుటలో మన మెంతమాత్రమును ఆలస్య మొనర్పరాదు. మన రాజకీయశరీరమునందు ప్రవేశించియున్న సాంఘిక రాజకీయ విభేదములను శత్రువులను నిర్మూలించుటకు మనము శక్తిసామర్థ్యముల నన్నిటిని కేంద్రీకరించవలెను. హిందూమహమ్మదీయ వివాదములను పరిష్కరించుటకు కాంగ్రెసు స్థాయిసంఘమువారు చేసిన పరిష్కారము రెండు పక్షములవారికిని న్యాయమైనదిగా నున్నదిగాన రెండు మతములవారును దాని

నంగీకరించి కలహముల నంతరింపజేయ నలసినదని నేను వేడుకొనుచున్నాను. వెంటనే దేశమునందంతటను కాంగ్రెసు సంఘములను సక్రమముగ నేర్పరుపవలెనని నేను నొక్కి చెప్పుచున్నాను. మన దేశమునందు కాంగ్రెసు మహాసభయే ప్రధాన ప్రజాప్రతినిధిసభ యైయున్నది. ఆపేరు సర్వవిధముల దానికి సార్థకమగునట్లు అన్ని సంఘముల వారును; అన్ని రాజకీయ పక్షములవారును కాంగ్రెసునందు చేరవలెనని నేను ఆహ్వానించుచున్నాను. ఇంకను శాసనసభలకు వెళ్లవలెనని యే కోరుచున్న వా రందరును ఒక్క ప్రజాపక్షముగ నేర్పడి కాంగ్రెసు విధానమునే అనుసరించి శాసనసభలలో ప్రతికూలపక్షముగ పనిచేయవలెనని కోరుచున్నాను. కాంగ్రెసువారును, దేశీయులందరును రాజులు కమిషనును సంపూర్ణముగ బహిష్కరింపవలసినదని నిష్కర్షగా తెలుపుచున్నాను. భారతభావిస్థితిని నిర్ణయించుటకు భారతీయులు బ్రిటిషువారితో కలసి పనిచేయవలెనని వ రౌండుటేబిలు కాన్ఫరెన్సును జరుపుట ఒక్కటియే సాధనమని వెనుక కాంగ్రెసువారు తెలిపిన విషయమునే నేను మరల తెలుపుచున్నాను. స్వరాజ్య విధానమును నిర్ధారణ చేయుటకు ఆసభకు సంపూర్ణాధికారము నొసంగవలెను. ఆసభలో భారతబ్రిటిషుప్రతినిధులుకలసి ఆలోచించి దానిని నిర్ధారణ చేయవలెను. స్వరాజ్యవిధానమును కాంగ్రెసువారు వెంటనే సిద్ధపరిచి పిమ్మట నేషనలు కన్వెన్షనును సమావేశపరిచి ఆసభలో దానిని నామోదింపజేయవలెనని నేను సూచించుచున్నాను. భారతీయసమస్యలను అంతర్జాతీయ దృష్టితో మన మాలోచించవలెను. ఆసియాఖండమునందలి ఇతరదేశములలో విజ్ఞానసంబంధమును, స్నేహభావమును వృద్ధిబొందింపవలెనని నేను నాదేశీయులకు విన్నవించుచున్నాను. వంగరాష్ట్రీయయువకులను కారాగృహములనుండి విముక్తులను గావించువరకును, భారతీయుల ప్రాథమిక హక్కులను దొరతనమువారు మరల నెన్నటికిని భంగపరుపకుండ తగిన కట్టుబాటులను చేయువరకును మన ప్రయత్నములను మనము విరమింపగూడదని నేను ప్రజలను హెచ్చరించుచున్నాను. దేశీయుల ఆరోగ్యస్థితి అత్యధికముగ ఆందోళనను కలిగించుచున్నది. కావున ఆరోగ్యమునకు భంగకరములగు కారణములను తొలగించు విషయములలో చాల దీక్షతో పనిచేయవలెనని నేను దేశీయులను కోరుచున్నాను. భారతదేశము నొకజాతిగా వించి అదితన మహాదాశయము గాంచుటకుగల నిరోధములన్నిటిని అమోఘసంకల్పముతోడను, దృఢనిశ్చయముతోడను జయించి, ప్రపంచజాతులలో దాని నర్హస్థానము నాక్రమింపజేయుటకు సాయపడు సాధనము లివియని నేను తలచుచున్నాను.

తీర్మానములు

౧

సామ్రాజ్యతత్వము—ప్రతినిరోధక సమ్మేళనము

1927 సం. ఫిబ్రవరిమాసమున బ్రుసెల్సునగరమున సమావేశమైన సామ్రాజ్యతత్వప్రతిరోధక మహాసభవారు సామ్రాజ్యతత్వమును ప్రతిరోధించుటకు ప్రత్యేకముగ నొక సమ్మేళనము నేర్పరచినందులకీసభవారు తమ ఆమోదమును వెలిపుచ్చుచు, సామ్రాజ్యతత్వముపై గావింపబడు పోరాటమునం దీసమ్మేళనములతో కలసి పనిచేయుటకు అఖిలభారత జాతీయోపసంఘమువారు గావించిననిర్ణయము నామోదించుచున్నారు.

౨

చైనాయెడల సానుభూతి

ఈ మహాసభవారు చైనాప్రజల నభినందించుచు,జాతీయ విముక్తికొరకు వారు సాగించుచున్న పోరాటమునందు సంపూర్ణమగు సానుభూతిని దెలుపుచున్నారు. అఖిలభారత కాంగ్రెసు సంఘమువారు తాము చైనాకు పంపదలచిన వైద్యసహాయక దళమునకు ప్రయాణానుమతిపత్రముల నొసగ నిరాకరించిన ప్రభుత్వచర్యను ఖండించుచున్నారు. చైనాలో తమసామ్రాజ్యాధికారమును బలపరుచుకొనుటకును, చైనాదేశీయులు స్వాతంత్ర్యము సాధించుకొనకుండ నిరోధించుటకును బ్రిటిషు ప్రభుత్వమువారు తిరిగి భారతీయ పటాలముల నుపయోగించినందులకీ సభవారు తీవ్రమగు ఆగ్రహమును దెలుపుచున్నారు.

ఇంకను చైనాలోనున్న భారతీయపటాలములను, పోలీసుదళములను అన్నిటిని వెంటనే తిరిగి స్వదేశమునకు పిలిపింపవలెననియు, సామ్రాజ్యతత్వమును ప్రతిఘటించుటలో చైనీయులు, భారతీయులు ఏకకార్యదీక్షాపరులగుటచే ఇకమీద భారతీయు లెవ్వగును బ్రిటిషుప్రభుత్వమువారి ఏజంటులుగ, చైనాదేశీయులకు ప్రతికూలముగ పనిచేయుటకు చైనాకు వెళ్లరాదనియు ఈసభవారు కోరుచున్నారు.

మెసపటోమియా పర్షియా దేశములనుండియు, బ్రిటిషు కాలనీలనుండియు, ఇతరదేశములనుండియు భారతీయ పటాలములను, పోలీసుదళములను, రాయబారివర్గ రక్షకపటాలములను వెంటనే పిలిపింపవలెనని ఈ జాతీయమహాసభవారు గోరుచున్నారు.

౩

ప్యాసుపోర్టుల నిరాకరించుట

విదేశముల దర్శించుటకు వెడలగోరు భారతీయులలో కొందరకును, భారతదేశమును దర్శింపగోరు భారతీయులకును పాస్‌పోర్టుల



కాంగ్రెసునగరము



స్వచ్ఛందసేవాదళము



శ్రీ రాజా రామపాండ్యగారు, స్వచ్ఛందసేవాదళనాయకుడు



శ్రీమతి ఆచంట రుక్మిణమ్మగారు, బి. ఏ.

నాయకురాలు



శ్రీమతి కమలాదేవి ఛటోపాధ్యాయగారు

ఉపనాయకురాలు

స్వచ్ఛంద స్త్రీ సేవాదళము



స్వచ్ఛంద స్త్రీ సేవాదళము

నిరాకరించుటలో ప్రభుత్వమువా రవలంబించుచున్న విధానమును సభవారు ఖండించుచున్నారు. అనవసరమగు పాస్‌పోర్టుల కర్మకాండ నంతను వెంటనే రద్దుచేసి భారతదేశమునకు వచ్చుటకును, తిరిగి వెళ్లుటకును సంపూర్ణమగు స్వేచ్ఛ నొసగవలెనని ఈ సభవారు కోరుచున్నారు. పార్లమెంటు సభ్యుడగు షాపుర్జీ సకలత్వాలాగారు భారతదేశమునకు వచ్చుట కొసగబడిన ప్రయాణానుమతిపత్రమును రద్దుచేసి అతనిని తన స్వదేశమునకు వెళ్లకుండ నిరోధించి ప్రవాసితునిగ నొనర్చినందులకు బ్రిటిషు ప్రభుత్వమువారి చర్య నీ సభవారు ఖండించుచున్నారు. తనను బలపరచుటకు రెండవవ్యక్తి యైనను సాధారణముగ గనుపింపని పార్లమెంటుసభయందు ఎంత ప్రాతికూల్యమును, కష్టములను ఎదుర్కొనవలసివచ్చినను నిరంతరము భారతదేశ స్వాతంత్ర్యముకొరకు నిలిచి పోరాడుచున్న సకలత్వాలాగారి ధైర్యసాహసముల నీసభవా రెంతయు ప్రశంసించుచున్నారు.

౪

రాబోవు మహాసంగ్రామము

భారతదేశమునందును, ప్రాక్సముద్రములయందును, అందు ముఖ్యముగ భారతదేశమున పశ్చిమోత్తర పరగణాలయందును బ్రిటిషు ప్రభుత్వమువారు గావించుచున్న అసాధారణమగు విస్తారసమరసన్నాహముల నీసభవా రపరిమితాందోళితస్వాంతములతో పరికించుచున్నారు. ఈ సంగ్రామసన్నాహములు భారతీయుల స్వాతంత్ర్యప్రయత్నములను అణచివైచి భారతదేశమున బ్రిటిషు సామ్రాజ్యాధికారమును దృఢతరముగ నొనర్చుకొనుట కుద్దేశింపబడుటయేకాక ఇందువలన వినాశకరమగు సంగ్రామము సమీపకాలమున సంభవించి, ఆ సమయమున విదేశీయులు తమసామ్రాజ్యమును విస్తరింపజేసికొనుటకు భారతదేశమును సాధనముగ నొనర్చుకొనుటకు ప్రయత్నించెదరు.

భారతదేశప్రజలకు తమ ఇరుగుపొరుగువారితో నెట్టివివాదముగాని, పోరసులుగాని లేవనియు, వారితో కలసి శాంతముగ జీవింపగోరుచున్నారనియు, ఏ సంగ్రామమందైనను పాల్గొనుటయా లేదా యనువిషయమును నిర్ణయించుకొనుటకు వారికి సంపూర్ణమగు హక్కు గలదనియు ఈకాంగ్రెసుసభవారు ప్రకటించుచున్నారు.

ఈ సంగ్రామ చిహ్నములను అంతమొందింపవలసినదనియు, బ్రిటిషుప్రభుత్వమువారు భారతదేశమున సంగ్రామమును ప్రకటించి, తమ సామ్రాజ్యమును విస్తరింపజేసికొనుటకు భారతదేశము నుపయోగించుకొన బ్రయత్నించునెడల, అట్టిసంగ్రామమున పాల్గొనుటకుగాని, ఏవిధముగనైనను సహకారమొనర్చుటకుగాని భారతీయులెల్లరును నిరాకరింపవలసినదనియు ఈసభవారు ప్రకటించుచున్నారు.

౫

బహిష్కరణ తీర్మానము

భారతవర్షముయొక్క స్వయంనిర్ణయహక్కును కేవలము తృణీకరించి బ్రిటిషుప్రభుత్వము స్టాట్యూటరీ రాయల్ కమిషనును నియమించినందున సదరుకమిషనును సర్వవిధముల బహిష్కరించుటయే భారతవర్షము అవలంబింపవలసిన ఆత్మగౌరవకరమగు ఏకైకమార్గమని ఈజాతీయమహాసభవారు తీర్మానించుచున్నారు. బహిష్కరణ మీ క్రిందివిధమున గావింపవలెను:

(ఏ) దేశమునందుండెడి కాంగ్రెసుసంఘములన్నియును.

(౧) కమిషను భారతదేశమున దిగినదినమే బహిష్కరణమున కనుకూలముగ ప్రజాభిప్రాయప్రకటన ప్రదర్శనమున కేర్పాటులు దేశమందంతటను గావింపవలెను. కమిషను సందర్శించెడి వేర్వేరు పట్టణములందును అట్టిఏర్పాటులే గావింపబడవలెను.

(౨) కమిషనును సంపూర్ణముగ బహిష్కరించుటకై వివిధ రాజకీయపక్షములవారిని పురికొల్పి ప్రజాభిప్రాయమును ప్రచారము మూలమున బలపరుపవలెనని తీర్మానించుచున్నారు.

(బి) భారతదేశమందలి శాసనసభలలోని అనధికార సభ్యులును, వివిధ రాజకీయపక్ష నాయకులును, సంఘనాయకులును, ఇతరులెల్లరును కమిషనువారియెదుట సాక్ష్యమొసంగరాదనియు, ప్రత్యక్షముగగాని, అంతరంగికముగగాని ఎట్టిసహకారము గావింపరాదనియు, కమిషనువారి కొసంగెడి విందులకు హాజరగుటగాని, అందు పాల్గొనుటగాని గావింపరాదనియు ఈసభవారు తీర్మానించుచున్నారు.

(సి) శాసనసంస్థలందుండెడి అనధికారసభ్యులెల్లరును

(౧) ఏకమిషను సంపర్కములో నియమింపబడినయట్టి ఉపసంఘములకు సభ్యులను నొసంగరాదనియు, అట్టి ఉపసంఘములపై పని చేయరాదనియు తీర్మానించుచున్నారు.

(౨) ఇతరము కమిషనువారి పనులకయి అయ్యెడివ్యయమునకు గాను శాసనసభలం దుపపాదింపబడు గ్రాంటునుగాని, ప్రతిపాదనను గాని దేని నయినను ఓడింపవలెననియు తీర్మానించుచున్నారు.

(డి) భారతశాసన సంస్థలయందున్న అనధికారసభ్యులెల్లరును తమ సభ్యత్వములు రద్దుగాకుండ నుంచుటకుగాని, లేక బహిష్కరణోద్యమమును బలపరచుటకుగాని, లేక మంత్రివర్గము నోడించుటకుగాని, లేక భారతీయాశయములను ప్రతికూలమగు కార్యనిర్వాహక వర్గమువారు [illegible] చేయునట్టి ప్రతిపాదనల నెదుర్కొనుటకుగాని శాసనసభలకు హాజరుగావలయునేకాని ఇతరసమయములందు శాసనసభల కరుగరాదు.

(ఇ) బహిష్కారమును బలయుతమును, సంపూర్ణమును గావించుటకయి సాధ్యమైనతావులందు తాము ఇతరసంఘములతోను, పక్షములతోను సంప్రతించి, వారి సహకారమును పొందుటకై వర్కింగు కమిటీవారికి జాతీయమహాసభవా రధికార మొసంగుచున్నారు.

౬

సంపూర్ణ స్వాతంత్ర్యతీర్మానము

సంపూర్ణ జాతీయ స్వాతంత్ర్యము భారతదేశీయుల యాదర్శమని ఈజాతీయమహాసభవారు ప్రకటించుచున్నారు.

౭

బెంగాలు నిర్బంధితులు

౧౮౧౮ సం.పు 3 వ రిగ్యులేషను క్రిందను, ౧౯౨౫ సం.పు బెంగాలు క్రిమినల్ లాసవరణచట్టముక్రిందను నిరపరాధులగు పౌరులను, కాంగ్రెసుసేవకులను విచారణలేక అంతులేనికాలమునకు కారాగారముల పాల్చేసి, నిర్బంధవిధానము ననుసరించుచున్న భారతప్రభుత్వము యొక్కయు, బెంగాలుప్రభుత్వముయొక్కయు పరిపాలనావిధానమును జాతీయమహాసభవారు తీవ్రముగ ఖండించుచున్నారు. సదరుప్రభుత్వ నిర్బంధవిధానమునకు గురియై మాతృదాస్యవిమోచనకై పలుకష్టముల నంది, ప్రస్తుత మిడుమలకు లోనగుచున్నట్టివా రందరకును స్నేహపూర్వకముగ ధన్యవాదముల నందజేయుచున్నారు.

(అ) ౧౯౨౫ సం.పు బెంగాలు క్రిమినల్ లా సవరణ చట్టము క్రింద నిర్మితములైన ప్రత్యేక న్యాయస్థానములచే శిక్షింపబడిన రాజకీయ నిర్బంధితులయొక్కయు, విచారణలు లేక నిర్బంధమునం దుంపబడిన ప్రవాసితులయొక్కయు సత్వరవిమోచనమును కాంగ్రెసువారు కోరుచున్నారు.

(ఆ) 1818 సం.పు వంగదేశసంస్థాన నిర్బంధితుల 3 వ రిగ్యులేషన్ క్రింద సర్దార్ శాంతిసింగుగారిని నిర్బంధించినందులకు ప్రభుత్వమువారి చర్యను కాంగ్రెసు సభవారు తీవ్రముగ ఖండించుచున్నారు.

౮

కాకోరీనిర్బంధితులు

కాకోరీకేసునందు శ్రీయుతులు యస్. రామప్రసాదుబిస్మల్, రాజేంద్రనాథలాహిరి, అష్ఫగుల్ల, రోషన్‌సింగుగార్లపై విధింపబడిన అమానుషశిక్షలపై ప్రజ లత్యంతాగ్రహము ప్రకటించిననుగూడ దానిని సరకుచేయక శిక్షలను తగ్గింపకుండుటలో ప్రభుత్వమువారు వహించిన అలక్ష్య భావమునకు ఈజాతీయమహాసభవారు మిక్కిలి విచారమును వెల్లడించుచు, అట్టి శిక్షల పాలైనవారి కుటుంబములకు తమ మనఃపూర్వక సానుభూతి నందజేయుచున్నారు.

౯

జనరలు అవారీగారు

నాగపూరు ఆయుధశాసనోల్లంఘన సత్యాగ్రహనాయకు లగు జనరలు మంచర్షా అవారీగారును, వారి అనుచరులును దృఢమగు దేశాభిమానము, స్వార్థత్యాగమును వెల్లడించినందుకు ఈ జాతీయమహాసభవారు అభినందించుచు, అవారీగారు ఆహారనిరసనవ్రతము బూనిన యీ 75 వ దినమున వారియెడల సానుభూతి దెల్పుచున్నారు.

౧౦

భారత బర్మాదేశముల సంయోగము

బర్మాను భారతదేశమునుండి ప్రత్యేకించుటకు జరుగు ప్రయత్నము లన్నిటిలో ఈజాతీయమహాసభవా రనంగీకారమును ప్రకటించుచు, పశ్చిమోత్తరసరిహద్దురాష్ట్ర నిర్మాణాభిప్రాయము ఖండించుచున్నారు.

భారతీయులకును, బర్మాదేశీయులకును భారత బర్మాసంయోగమును సాధ్యమైనన్నివిధముల సరస్పరము బలపరచుటకై కాంగ్రెసువారు విజ్ఞప్తి గావించుచున్నారు.

౧౧

బ్రిటిషువస్తు బహిష్కారము

బ్రిటిషువస్తు బహిష్కారమునకై అఖిలభారతకాంగ్రెసు సంఘమువారు గావించిన తీర్మానమును తిరిగి బలపరచుచు రాష్ట్రీయకాంగ్రెసు సంఘములనా తీర్మానము నాచరణలో పెట్టుటకై తగిన ఏర్పాటులను గావింపవలయును.

౧౨

స్వదేశసంస్థానములు-బాధ్యతాయుతప్రభుత్వము

భారతవర్షమందలి సంస్థానాధీసుల యొక్కయు, ప్రజలయొక్కయు క్షేమములను పాటించినట్లు స్వదేశసంస్థానములందు త్వరలో ప్రజాప్రతినిధిసంస్థలద్వారా బాధ్యతాయుతప్రభుత్వమును స్థాపింపవలయునని తీర్మానించుచున్నారు.

౧౩

దక్షిణాఫ్రికాలోని భారతీయులు

దక్షిణాఫ్రికాయందు యూనియను ప్రభుత్వమువారు భారతీయుల నెక్కువ వాదరముతో జూచుట కభిలాష గలవారని దెలుపుటకు నిదర్శనముగ నంగీకరింపబడిన ఇండోయూనియను ఒడంబడికను ఈకాంగ్రెసు సభవారు అంగీకరించుచు, భారతీయనివాసులకు యూనియను ప్రభుత్వమునందు ఓటింగు అధికారముగల యితరప్రజలతో సరిసమానమగు హక్కు లొసంగినగాని సంతృప్తి నొందజాలమని తమ అభిప్రాయమును దెలుపుచున్నారు. యూనియను ప్రభుత్వమువారు వర్ణభేదముల చట్టము, భారతీయులను హోటల్సులో నౌకరులుగ నియమింపరాదని విధించుచట్టము, మునిసిపలు స్థలముల ప్రత్యేకించు నేటాలుచట్టము మున్నగు జాతిభేదము ననుసరించుకొనియున్న చట్టములను రద్దుపరిచి ఉభయదేశముల మధ్య నూతనముగా గల్గిన సఖ్యమును పెంపొందించవలెనని కోరుచున్నారు.

తూర్పు ఆఫ్రికాలోను దక్షిణఆఫ్రికాలోను భారతీయుల ప్రతిపత్తి నధికము చేయుటకు మానవసేవకు ఎక్కువ పాటుబడిన దీనబంధు సి. యఫ్. ఆండ్రూసుగారికి కాంగ్రెసువారు హృదయపూర్వకముగ కృతజ్ఞత దెలుపుచున్నారు.

౧౪

తూర్పు ఆఫ్రికాలో భారతీయులు

1. తూర్పు ఆఫ్రికను ఫెడరేషనుకమిషను భారతీయప్రతినిధు లెవరు లేకుండ నియమించి, బాధ్యతాయుత ప్రభుత్వ మనునెప

మున అచ్చటి అమాయకులగు దేశీయులను, యూరోపియనులు చేరక మునుపే పోయి వారితో అనేకశతాబ్దములనుండి సఖ్యముగా నుండిన భారతీయులను అణచివేయుటకు యూరోపియనుల కెక్కువ అధికార మిచ్చు విధానమును ఈ కాంగ్రెసువారు తీవ్రముగ నిరసించుచు న్నారు. 2. టాంగన్యికా మాండేటునందు యూరోపియనులకు మాత్రము ప్రత్యేకముగ ఉన్నతస్థలముల నేర్పాటు చేయుచుండుటవలన చాల ప్రమాదము గలదనియు, జాతిసమితివారు ఈవిషయమున శ్రద్ధవహిం పవలెననియు కోరుచున్నారు. 3. కెన్యాస్థానికస్వపరిపాలనము గూర్చి ఫీడముకమిటీవారి రిపోర్టు నెయిరోబీ, మొంబాసాలయందు యూరోపియనులకే యెక్కుడుమించి ప్రాతినిధ్యము అన్యాయముగ నొసంగినందున గాని నిరసించుచు, తూర్పుఆఫ్రికా భారతీయులు సరిసమా నస్వత్వము కొరకు ఆందోళన పూర్తిగ కొనసాగించెదరని నమ్ము చున్నారు.

౧౫

హిందూముస్లిము సఖ్యము

౧వ భాగము—(రాజకీయపు హక్కులు)

కాంగ్రెసువారు ఇట్లు తీర్మానించు చున్నారు:—ముందు సూచింపబడు రాజ్యాంగవిధానమునందు రాష్ట్రశాసనసభలయందును, కేంద్ర శాసనసభయందును సమిష్టి నియోజకవర్గముల నేర్పాటు చేయవలెను.

రెండు పెద్ద సంఘములకు, శాసనసభలవిషయమున వారివారికి గల న్యాయమగు హక్కులకు ఎట్టి భంగము కలుగకుండుటకై, వారు కోరినచో, సమిష్టి నియోజకవర్గములందే, ఆయా సంఘములకు జనసంఖ్య ననుసరించి ప్రతినిధులసంఖ్య ప్రత్యేకించి యుంచవలెను.

పంజాబులో అల్పసంఖ్యాసంఘములకు అనుకూలముగ కొన్ని సౌకర్యములను ఒసంగవచ్చును. శాసన సభా ప్రాతినిధ్యము విషయ మున అల్పసంఖ్యా సంఘములకు నిర్ణీతసంఖ్యకన్న నెక్కువ ప్రాతిని ధ్యము గావలెనన్నచో, తా మధిక సంఖ్యగానున్న యితరరాష్ట్రము లందు ప్రతిపక్షమువారి కట్టి సౌకర్యము నొసంగుటకు అన్యోన్యాను కూలమగు ఒడంబడిక నేర్పరచుకొనవలెను. దానిననుసరించియే పంజా బులోని అల్పసంఖ్యాకులకు సౌకర్య మొసంగబడును. ఉభయమతముల వారికి రాష్ట్రములందు ఈ ఒడంబడికననుసరించి ప్రాతినిధ్యమునం దెట్టివ్యత్యాస ముంచబడునో కేంద్రశాసన ప్రతినిధుల సంఖ్యవిషయ మునకూడ అట్టి వ్యత్యాసమే యుండును.

పంజాబులో శాసనసభా స్థానముల ప్రత్యేకించుటనుగూర్చి తీర్మానించునపుడు సిక్కులనుగూడ ముఖ్యమయిన అల్పసంఖ్యాక సం ఘముగ నెంచి వారిహక్కులగూర్చి పూర్తిగ విచారించుటయగును.

పశ్చిమోత్తర సరిహద్దు రాష్ట్రమునందు, బ్రిటిషు బెలూచిస్థా నునందు ఇతర రాష్ట్రములలో వలెనే సంస్కరణముల ప్రతిపాదింప వలెనని మహమ్మదీయ నాయకులు గావించినసూచన చాల న్యాయ ముగ నున్నదని కాంగ్రెసువారు తలంచుచున్నారు. ఇది వెంటనే అమ లుజరుపవచ్చును. పరిపాలనా విషయమగు ఇతర సంస్కారములతో పాటు న్యాయపరిపాలనా విధానమునందుగూడ తగిన సంస్కారము ప్రారంభింపవలెను.

సింధును ప్రత్యేకరాష్ట్రముగ వేరుచేయవలెనను సూచనగూర్చి భాషాప్రయుక్తరాష్ట్రవిభజనమునకు తగిన అవసరము గలద, కాంగ్రెసువారు తలంచుచున్నారు. కాంగ్రెసునిర్మాణమునందు ఈ సూత్రె మంగీకరింపబడెను. వంటనే భాషలననుసరించి రాష్ట్ర ముల విభజింపవలెను; అట్టి యేర్పాటును ఏరాష్ట్రమయినను తాను కోరినచో వెంటనే ఒసంగవలెను.

ముందుగ ఆంధ్ర, ఉత్కళ, సింధు, కర్నాటరాష్ట్రములను ప్రత్యేకరాష్ట్రములుగ నేర్పాటు చేయవచ్చును.

స్వరాజ్యవిధానమును తయారుచేయుటలో అంతఃకరణస్వా తంత్ర్యమునకు మనము భద్రమును కలుగజేయవలెను. ఈస్వాతంత్ర్య మును భగ్నము చేయునట్టి చట్టములను జేయుటకు భారతశాసనసభకు, రాష్ట్రశాసనసభకు గూడ నెట్టి అధికారము నుండకూడదు.

నమ్మకము, ఆరాధనము, మతానుష్ఠానము, సాహచర్యము, మత విద్య, మతప్రచారము మున్నగువానిని, ఇతరులకు అట్టి విషయ ములలో భంగము కలుగకుండ, నెరవేర్చుటకు వ్యక్తులకుగలస్వాతంత్ర్య మే అంతఃకరణ స్వాతంత్ర్యము.

రాష్ట్రశాసనసభయందుగాని, కేంద్రశాసనసభయందుగాని ఏదే నియొక సంఘమునకు చెందిన సభ్యులలో ¾ వంతు సంఖ్య అభ్యంత రము దెలిపినచో, సాంఘికవిషయములకు సంబంధించినతీర్మానములను గాని, చట్టరూపములనుగాని సభలో చర్చకు దేరాదు; చర్చ చేయరాదు; ఆమోదింపరాదు. "సాంఘిక విషయములకు సంబంధించినవి" అనగా శాసనసభలలోని హిందూమహమ్మదీయ సభ్యులనుండి యెన్నుకొనబడిన జాయింటు స్టాండింగు కమిటీవారు ఆరీతిగా నిర్ణయించునవి.

౨ వ భాగము—మతవిషయమగు హక్కులు

కాంగ్రెసువారిట్లు తీర్మానించుచున్నారు:—తమ యిష్ట మువచ్చినచోట వాద్యములతో ఊరేగింపు జరుపుకొను హిందువుల హక్కులకును, తమ యిష్టము వచ్చినచోట గోవులను వధచేయుట లేక బలివేయుటకు గల మహమ్మదీయుల హక్కులకును భంగము కలుగ కుండ, వీలయినంతవరకు గోవధ విషయమున హిందువుల కోర్కెను మన్నించవలెనని మహమ్మదీయులును, మసీదులయెదుట వాద్యముల విషయమున వీలయినంతవరకు మహమ్మదీయుల అభిప్రాయమును మన్నించవలెనని హిందువులును తమ తమ సంఘములవారికి హెచ్చరి కలు దెల్పుచున్నారు.

కావున హిందువులు, మహమ్మదీయులుగూడ ఈవిషయము నందు దౌర్జన్యమునకు గడంగరాదని కాంగ్రెసువారు కోరుచున్నారు.

అన్యమతస్థులను సహేతుకముగ వాదించి, బోధచేసి, ప్రోత్సహించి తన మతములో కలుపుకొనుటకు ప్రతివ్యక్తికిని, ప్రతిసంఘమునకు హక్కు గలదు. కాని యెవ్వరుగూడ బలవంతముగ వారింప యత్నింపరాదు. మోసముచేసి గాని లౌకిక ప్రలోభనముల జూపికాని మతాంతరీకరణము లొనర్పరాదు. 18 ఏండ్లలోపు వారిని వారి తలిదండ్రులతో దప్ప విడిగా అన్యమతములోనికి చేర్చుకొనరాదు. 18 ఏండ్లలోపువారు అనాథలుగ దొరకినప్పుడు వారిని వారిమతమువారి కొప్పగింపవలెను. ఒకమతమునుండి వేరొక మతములోనికి మార్చునపుడు ఆవ్యక్తినిగూర్చికాని, స్థలమునుగూర్చికాని, సమయమునుగూర్చికాని యెట్టి రహస్య ముండరాదు. ఆకార్యము నెరవేరిన పిదప అమితోత్సాహప్రదర్శనము లేమియు నుండరాదు.

మతాంతరీకరణముగూర్చి బలవంతముగ, లేక రహస్యముగ జరిగినదనికాని, మోసముచే జరిగినదనికాని, అక్రమముగజరిగినదనికాని ఫిర్యాదులు వచ్చినను, లేక 18 లోపువారిని అన్యమతస్థులు స్వీకరించినను ఆవిషయమును వర్కింగు కమిటీవారిచే నియమింపబడు మధ్యవర్తులు విచారించి పరిష్కరింపవలెను.

౧౬

స్వరాజ్యప్రభుత్వప్రణాళిక

దేశమునందుగల వేర్వేరు రాజకీయపక్షములు స్వరాజ్యప్రభుత్వప్రణాళికను తయారుచేయుట కేకమగుట కభిలషించుచుండుటచే, కార్యనిర్వాహకసంఘమువారీసభవారియెదుట నుంచిన చిత్తుప్రణాళికలను, ఇతరులొసగిన సలహాలను సమగ్రముగ నవలోకించి, ఇతర రాజకీయ కార్మిక సాంఘికపక్షములచే నిందునిమిత్తము నియమింపబడు ప్రత్యేకసంఘములతో కలసి చర్చించి, స్వరాజ్యప్రణాళికను తయారుచేయవలసినదని కార్యనిర్వాహకసంఘమువారిని గోరుచున్నారు. ఆప్రణాళికయందు ప్రజల పౌరసత్వపు హక్కులనుగూడ నిర్వచింపవలెను. ఆవిధముగ తయారుచేసిన ప్రణాళికను చర్చించుటకు మార్చినెలలోగా ఢిల్లీలో ప్రత్యేకముగ నొక కన్వెన్షనును సమావేశపరుపవలెను. ఆసమావేశమునకు అ. భా. జాతీయోప సంఘసభ్యులు, పై నుదాహరించిన ఇతరసంస్థలనాయకులు, ప్రతినిధులు, కేంద్రరాష్ట్రీయ శాసనసభయందలి ప్రజాప్రతినిధులు ఆహ్వానింపబడవలెను.

౧౭

కార్యదర్శులు

గత సంవత్సరము కార్యదర్శులుగ నుండి అమూల్యమగు సేవ యొనర్చిన ఎ.రంగస్వామి అయ్యంగారు, వల్లభాయి పటేలుగార్లకు కృతజ్ఞతను దెలుపుటకు దీర్మానింపబడెను.

1928 సంవత్సరమునకు—1. షుయిబ్ కొరేషీ, 2. జవాహిర్‌లాలు నెహూ్రు, 3. సుభాష్‌చంద్రబోసుగార్లను కార్యదర్శులుగ నెన్నుకొనవలెనని తీర్మానింపబడెను.

కోశాధికారులు

1928 సంవత్సరమునకు జమ్నాలాలు బజాజ్, రేవాశంకర జగ్జీవనుగార్లను కోశాధికారులుగ నెన్నుకొనవలెనని తీర్మానింపబడెను.

రాబోవు కాంగ్రెసు

రాబోవుకాంగ్రెసును కలకత్తాలో జరుపవలెనని తీర్మానింపబడెను.

జెండా యేనుఁగు

మద్దిపల్లి వేంకటరమణయ్య గారు



ర్వకాలంబు భారతభూమియందుఁ-జండతరమైన భండనం బొండుజరిగె;   [డవు.
భేరిభాంకారముల దిశల్ మాఱుమొలఁగెఁ;-బెనుతుపాకులుధామ్ముధామ్మనిమొద
నాఁటి సంకుల సమర సన్నాహరంగ-మందు నియమితంబైన కృత్యంబునెరప
భాసురధ్వజవహన సంభారమగుచుఁ-గదలె నొకయేన్గు సాటోపగమనమునను
నాఁడిచూంపులు వ్యూహంబుపైని బఱపి-ఆడకేడ కాకరి మావటీఁడు నడిపె;
ఆకసమునఁ గ్రాలునిజపతాకఁగాంచి-సంబరముచెంద పోరెను సైనికాళి—
"ఆఁగు"మనియెఁ దుదకు నాధోరణుఁడు;శిర-సావహించె నాజ్ఞ సామజంబు;
మెఱుపువలెను వచ్చి కఱకుటమ్మదఁగాఁడె-"హా"యటంచు నాతఁ డవనిఁ గూలె.

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]


[illegible]

[illegible]

[అనుకరణము.]

యుద్ధనివారణము - నానాజాతిసమితి

నేత్రకంటి శ్రీనివాస కోనేటరావు గారు, బి. ఏ., బి. యల్.



ఈ జూలై ఆగస్టు మాసములలో ఆయుధ విసర్జనార్థము బ్రిటిషు, అమెరికా, జపాను ప్రభుత్వములవారి సమావేశమగుటయు, ఏకాభిప్రాయము నందు సమాప్తము పొందించుకొన జాలకుండుట వలన కార్యక్రమము భగ్నమై తత్సభ నిష్ప్రయోజన మగుటయు సంభవించినది. అయినను తరువాత వెంటనే సమావేశమైన వివిధ దేశప్రతినిధులు పెక్కండ్రు గలిగినట్టి నానాజాతి సమితి మహాసభ యందు యుద్ధ బహిష్కారమును గురించి పోలెండు దేశప్రతినిధి తీర్మానమును ప్రవేశపెట్టగా ప్రతిఘటనము గాని, సవరణగాని లేకనే అంగీకరింపబడినది. యుద్ధబహిష్కారము సహజముగ ఆయుధవిసర్జనముపై నాధారపడి యుండగా, ఆయుధవిసర్జనపు సమావేశము నిష్ఫలమగుటయు, పిమ్మట యుద్ధబహిష్కారపు తీర్మానము ఆమోదింపబడుటయు జూచి మిక్కిలి హాస్యాస్పదము. ఇందలి తత్త్వమును గ్రహించినయెడల, అమెరికా, యింగ్లండు, ఫ్రాన్సు, జపాను, ఇటలీ లోనగు గొప్ప ప్రభుత్వముల యొక్క నిజాశయములును, ప్రస్తుత నానాజాతిసమితి యొక్క దౌర్బల్యమును విశదమగును. ఇప్పటి స్వరూపమును, కార్యక్రమపద్ధతులును మారినగాని నానాజాతి సమితి యుద్ధములను మాన్పుట కేవిధముగను సాధనభూతము కాజాలదనియు సువ్యక్తమగును.

గత ఐరోపా మహాసంగ్రామమునకు పూర్వము యూరపుఖండరాజ్యములన్నియు వివిధకక్షలుగా నేర్పడి బాలన్సుఆఫ్ పవర్ (Balance of Power) సిద్ధాంతము ప్రకారము వివిధప్రభుత్వములవారు సమానశక్త్యవకాశములకై పరితపించుచు, అన్యోన్యసహాయార్థము ప్రత్యేక సంధులను గావించుకొనుచు, ఏయొక్క దేశమైనను విశేష బలాధిక్యమును పొందకుండునట్లు అనుగుణముగా స్వీయసైన్యములను, యుద్ధపరికరములను పోటీగా వృద్ధి చేసికొనుచుండుటయు పరిపాటిగా నుండినది. సదా యుద్ధమునకు సంసిద్ధస్థితియందుండుటకై దేశాదాయమునుండి విశేషధనము యుద్ధభటులకొరకును, మందుగుండు సామానుల నిమిత్తమును, నౌకావాయువిమాన నిర్మాణమునకును జంకు కొంకులేక ఒకరికి మించి యొకరు పట్టుదలతో ఖర్చుపరిచిరి. ఈవిషయములో సగ్రగణ్యులు మన బ్రిటిషుప్రభుత్వమువారును, జర్మనీవారును. తత్ఫలితముగ మారుమూలనున్న సర్వియా దేశములో తటస్థించిన యొక స్వల్పవిషయము కారణభూతమై గత ఐరోపా మహాసంగ్రామము సంఘటిల్లి లోకవ్యాప్తమైన విధ్వంసము కావించినది. ఆదినములలో ఉభయకక్షులవారికి యుద్ధ మప్పటికైన పరిసమాప్తి నంద జనసామాన్యమునకు సుఖజీవనము దుండునాయని తోచినది. అప్పటి అమెరికా సంయుక్తరాష్ట్రాధిపతియగు విల్సనుమహాశయుడు సంధిసమాలోచన సందర్భమున శాశ్వతముగ లోకములో యుద్ధమనునది నిర్మూలించుటకును, సంధిపరతులు ధర్మవిహితముగ నెలకొల్పుటకును పదునాల్గుసూత్రములను ప్రతిపాదించి సర్వప్రజాప్రబోధము గావించి పుణ్యము గట్టుకొనినాడు. కాని, ఆమహాత్ముడు తలచిన దొకటి; వర్సైల్సుసంధిస్వరూపము వేరొకవిధముగా పరిణమించినది. ఆమహనీయుని యాశయములను దురాశాపీడితులును, విజయమదోన్మత్తులును అగు ఇంగ్లండు, ఫ్రాన్సు, జపాను, ఇటలీ ప్రభుత్వముల వారు త్రోసిరాజని తాము స్వలాభప్రయోజనములను బడసినారు. నష్టపరిహారము లనుపేరట కోటానకోట్ల ద్రవ్యముల నేటేటను లాగికొనుచు అందుకు హామీగా భాగ్యవంతమగు సార్ వాలీ, రైన్‌లాండు ప్రదేశముల

నాక్రమించుకొని జర్మనీ దేశమును ఆర్థికదాస్యమునకు పాల్గావించినారు. శత్రుపక్షమువారి వలసరాజ్యము లైన తూర్పుఆఫ్రికా, సిరియా వగైరా దేశములను, ఆయాప్రజల కోర్కెలను లక్ష్యపెట్టక తా మాక్రమించుకొని స్వీయ సామ్రాజ్యవిస్తృతిని ఫ్రెంచి, బ్రిటిషు ప్రభుత్వములవారు గడించినారు. వర్సెల్సుసంధివలన పెక్కు అక్రమములు సంభవించినను మహాసంగ్రామఫలితముగ భావియుద్ధనివారణార్థమును, లోకకల్యాణమునకును నానాజాతిసమితి యనుపేరిట నొక నూతనశాశ్వతసంస్థను ౧౯౨౦ సంవత్సర మిత్రమండలివారు జనీవాపట్టణ మునికిస్థానముగా నేర్పరచి సంస్థాపించినారు. మొదట జర్మనీ రష్యా దేశములను చేర్చుకొనలేదు. ఇటీవల వారినికూడ సభ్యులుగ చేర్చుకొనినారు. ఇంతవరకు నీసభాకార్యములవలన నంతర్జాతీయ కలహము లంతరించి ముఖ్యప్రభుత్వములకు యుద్ధము నెడల వైముఖ్య మెంతవరకు పెంపొందినదో గుర్తింప వలసియున్నది.

వర్సెల్సు సంధినిబట్టి ముఖ్యముగా ఇంగ్లాండు, ఫ్రాన్సు, జపాను దేశములకు మాండేట్సు రూపకముగ నూతనరాష్ట్రములు లభించి పూర్వముకంటె ప్రతిష్ఠయు, బలమును హెచ్చెను. ఇయ్యది అమెరికావారి కెంత మాత్రమును సంతోషదాయకము కాదు. రష్యాదేశము విషయములో లెనిన్ మహాయోధుని పరాక్రమ సామర్థ్యములు ప్రబలి మిత్రమండలివారి దుస్స్వభావమును, కుట్రలును సాగనీయక, ప్రస్తుతపు సోవియటు ప్రజాప్రభుత్వము నెలకొల్పబడినది. టర్కీ దేశము కెమాల్‌పాషా మహానాయకుని ధైర్యసాహసముల ఫలితముగ విజృంభించి పు న రు ద్ధా ర ణ ము గాంచినది. రష్యా, టర్కీ దేశములపైన వర్సెల్సుసంధిషరతులు నెగ్గలేదు. కాని మొత్తముమీద సర్వత్ర అధర్మముగను, అసందర్భముగను పరిణమించినందున తత్సంధిని పురస్కరించుకొని యుద్భవ మొందిన నానాజాతిసమితిసంస్థ సరిగా కార్యములను నిర్వహింపగల సమర్థత కలిగియుండదని ఆరంభముననే కొందరు రాజకీయవేత్తలు నుడివియుండిరి.

మరియు, అమెరికా సంయుక్తరాష్ట్ర ప్రభుత్వమువారు యూరపుఖండపు క్లిష్టపరిస్థితులలో చిక్కుకొని తమ స్వాతంత్ర్యమును గోల్పోవువారము కామని సమితియందు జేరుటకు నిరాకరించిరి. వారిసహాయము లేనిది యెుక నిష్ఫలమని యెంచుట కెంతమాత్రమును వీలులేదు. యుద్ధము ముగిసినమ్మట బ్రిటిషువారియొక్కయు, ఫ్రెంచివారియొక్కయు ధోరణి చూచి వారికి పలుకుబడి గలిగినదని చెప్పక తప్పదు. ఈసమితియందు వారి కోరిక ననాదరణమును జూపినను యుద్ధబహిష్కారము, ఆయుధపరిమితములు మొద లమెరికావారు అధికమైన శ్రద్ధ వహించి నేతృత్వపు యత్నము సాధనాన్వేషణమును జేయుచునే యున్నారు. మహోత్కృష్టమగు ఉద్దేశముతో నవతరించిన సమితి యందు అమెరికా లేని లోపము లున్నను, ఉన్న సభ్యులయం దైనను చిన్నపెద్దభావము లేక సరిసమానపు హోదా యున్నచో నీసభాకార్యము సామరస్యముతో సాగియుండును. కాని పలుకుబడియందును, సామ్రాజ్య విస్తారమునందును, పలుకుబడియందును అగ్రేసరులగుటచే బ్రిటిషు, ఫ్రెంచి, ఇటలీ, జపాను వారలు [illegible] పెత్తనమును తమపై వైచుకొని, చిన్నదేశముల యభిప్రాయములను సరకుగొనక కార్యక్రమమును నిరంకుశముగ నడుపుచున్నారు. అందుచే తుదకు సమితియొక్క స్వలాభములను బడయుట కది యెుకసాధనముగా పరిణమించినదనికూడ లోకము సందేహించుచున్నది. ఈ సందర్భమున బ్రిటిషుప్రభుత్వమువారు తమసామ్రాజ్య మున్న ఖండముల యందును కల దనువ్యాజమున తమ వలస దేశము లగు కెనడా, దక్షిణఆఫ్రికా, ఆస్ట్రేలియా,న్యూజీలండు దేశములను ప్రత్యేకసభ్యులుగ చేర్పించినారు. మరియు స్వతంత్రదేశము కాకపోయినను హిందూదేశమునకుగూడ తమ వోట్లబలగము హెచ్చుచేసికొనుటకు నానాజాతిసమితిలో బూటకపు సభ్యత్వమును సంపాదించి హిందూదేశపు టాదాయమునుండి విశేషధనమును చందాగా నిప్పించుచున్నారు. సొమ్ము జమకట్టించుటయే కాని అందువలన హిందూదేశమునకు నిజమైనహోదా యేమియు రాలేదు.

ఏలన, హైందవులు స్వదేశములో బ్రిటిషువారియొక్క పరిపాలనముపైన పడుచున్న బాధలను గురించికాని, విదేశములవారు, ఉదా: దక్షిణాఫ్రికా, కెన్యా, [illegible] ప్రభుత్వములవారు భారతీయులపట్ల కావించుచున్న అక్రమములను, దౌర్జన్యములను గురించికాని [illegible] సమితియందు చర్చకు తీసికొనిన న్యాయము లేదు. కారణమేమన, ఏసామ్రాజ్యవాదులు ఈ [illegible] పరిష్కరించరాదని చెప్పి [illegible] సమితియొక్క జ్యూరిస్డిక్షను [illegible]. కాబట్టి [illegible] స్వాతంత్ర్యమును [illegible] ప్రయోజనము లేదు. సామ్రాజ్యవాద దేశములైన [illegible] రములను బలపరచుకొనుటకును, [illegible] నానాజాతిసమితియొక్క [illegible] కొక గొప్పలో మునిగియున్నది.

మరియు నానాజాతిసమితి [illegible] వారును, సామ్రాజ్యవాదులును [illegible] ప్రాచ్యదేశీయులగు స్వాతంత్ర్యహీనులు [illegible] ముగ జూచుచున్నారు. జపానువారు [illegible] నెగిలించుచున్న [illegible] వారికి గౌరవించుచున్నారు, చీనావారికి [illegible] పట్టియున్నను. చీనాదేశము విదేశీయుల సంపర్కమునుండి తప్పించుకొని [illegible] స్థితిని బడయుట [illegible] వార్తాపత్రికలలో చదువుచున్నాము. [illegible] యందు చీనాదేశమునకు [illegible]. [illegible] బ్రిటిషువారును, జపానువారును [illegible] చున్న అల్లకల్లోలమును, రక్తపాతమును మాన్పుటకు యుద్ధనివారణార్థము ఏర్పడిన నానాజాతిసమితి [illegible] మంతైనను కలుగజేసికొనలేదు. బ్రిటిషుప్రభుత్వమువారు ఇంగ్లాండునుండి యుద్ధనౌకలను, హిందూదేశము నుండి భారతీయసైన్యమును చీనాదేశములోనికి పంపించినప్పుడు వారించుటకు నానాజాతిసమితికి సమర్థత లేకపోయినది.


యుద్ధములకు కారణము వివిధ ప్రభుత్వములవారు [illegible] ప్రత్యేకసంధులను [illegible] లోకక్షేమము నారయక రహస్యాలోచనలను [illegible] గావిం [illegible] లేదు. ప్రత్యేకపు ఒడంబడికలు ప్రపంచరాజకీయ పరిస్థితులయందు కలవరమును పుట్టించి [illegible] కాస్పదమైనట్టియు, అనుమాన [illegible] కలుగజేయును. [illegible] ఉపాహాలు ప్రబలి నానాదేశములను [illegible], క్రమక్రమముగ ద్వేష [illegible]. ఈ విషయమును గ్రహించి [illegible] (Secret Diplomacy) [illegible], ఒడంబడికలను బహిరంగము [illegible] యుద్ధమునకు [illegible] ప్రధానాంశముగ నుగ్గడించి యున్నారు. [illegible] కాని ఆచరణలోనికి [illegible] తాము పెద్ద ప్రభుత్వములవారు రహస్యముగ [illegible] బ్రిటిషువారును, ఇటలీవారును ప్రత్యేకసంధి [illegible]. [illegible] బ్రిటిషువారి [illegible] తీసుకొన్నారు.

ఇటీవల [illegible] ఫ్రాంసువారును, జర్మనీవారును [illegible] రహస్యముగ కలుసుకొనుచున్నారు. రష్యాను [illegible] ప్రభుత్వముతో విడివిడిగా సుమారు అన్ని ముఖ్యదేశములును ఒడంబడికలను కావించుకొనినవి. అమెరికావారికిని, రష్యావారికిని విశేషమైత్రి పొసగుచున్నట్లు [illegible] కొన్ని [illegible]. ఏలన, రష్యావారు బ్రిటిషు [illegible], బ్రిటిషు సరకులను బహిష్కరించి తమకు కావలసిన వస్తువులను అమెరికానుండి దిగుమతి చేయించుకొనుచున్నటులు తెలియుచున్నది. అందుచేత నిష్ఫలము నానాజాతిసమితియందు కట్టులు బయల్దేరుచున్నవి. సమితి సమావేశమునకు ముందు రహస్యముగ మాట్లాడుకొని


ఇతర మహాసభలు-చెన్నపురి



అధ్యక్షులు, అఖిలభారత సంఘసంస్కరణమహాసభ, చెన్నపురి




అధ్యక్షులు, అఖిలభారత హిందూమహాసభ, చెన్నపురి



అధ్యక్షులు, అఖిలభారతప్రజా స్వామ్యవాదిమహాసభ, చెన్నపురి



అధ్యక్షులు, అఖిలభారత గ్రంథాలయమహాసభ, చెన్నపురి



అధ్యక్షులు, అఖిలభారత పారిశ్రామికమహాసభ, చెన్నపురి



సేట్ జమ్నాలాల్ ! బజాజ్ గారు
అధ్యక్షులు, అగర్వైశ్యమహాసభ, చెన్నపురి



శ్రీ జే. యం. సేనుగుప్తగారు
జాతీయపతాకా స్థాపకులు, చెన్నపురి



మహాత్మా గాంధిగారు
ఖద్దరుప్రదర్శన ప్రారంభకులు, చెన్నపురి



శ్రీమతి నరోజినిదేవిగారు
అధ్యక్షురాలు, హిందీమహాసభ, చెన్నపురి

యేపార్టీకి ఆపార్టీవారు తమ భావములను నిర్ణయించుకొని సభ కరుదెంచుచున్నారు. కనుక సభాక్రమము పట్టిసార్న క్రింద పరిణమించుచున్నది. మరియు రహస్యాలోచనల వలన గొప్పయనర్థ మేమనగ, ప్రపంచ రాజకీయరంగము సదా మారుచుండి, నేడు శత్రువులుగ నున్నవారు మిత్రులగుటయును, మిత్రులుగ నున్నవారు శత్రుపక్షమున జేరుచుండుటయు తటస్థించి, లోకమున నేభాగమునందును శాంతి నిలుకడగా పెంపొందజాలదు.

ప్రకృతము యూరపుఖండమున వివిధ దేశముల వారియొక్క సంబంధభావములను స్థూలదృష్టితో తిలకించినచో, పరిస్థితు లెంతమాత్రమును శాంతికరముగ లేవని గోచరించును. ఇటలీదేశ ప్రభుత్వము ముస్సోలినీ నాయకత్వము వహించినదిమొదలు యూరపులో విజృంభించి రాజకీయప్రాముఖ్యమును సంపాదించినది. ముస్సోలినీ తన మాతృదేశమునకు సామ్రాజ్యమును సమకూర్చి పూర్వపు రోమకసామ్రాజ్య ప్రఖ్యాతిని తిరిగి గడించుట తన ఆశయమని నిర్భీతిగా లోకమునకు చాటుచున్నాడు. బాల్కన్సుపైనను, ఉత్తరఆఫ్రికాయందును తమ శక్తిసామర్థ్యములను ప్రదర్శింపవలయునని ఇటలీప్రభుత్వమువారు అనవకాశములను నెమకుచున్నారు. అట్టి సామ్రాజ్యకాంక్ష ప్రబలినచో నూతనముగ రాజకీయ ప్రబోధమును గాంచి స్వాతంత్ర్యబలమును బడసిన ఈజిప్టు, టర్కీ, ట్రిపోలి, అరేబియాదేశపు మహమ్మదీయ ప్రజలకు, తత్ప్రభుత్వములకును ఇటలీవారిపై ద్వేషము హెచ్చి, యిరువదియవ శతాబ్దమున క్రూసేడ్సువంటి మతయుద్ధములను రగుల్కొలుపవచ్చును. మరియు బాల్కను రాష్ట్రములలో నెప్పటివలెనే విషమ పరిస్థితు లేర్పడుచున్నవి. దీనికిగూడ ఇటలీయే కారణమని చెప్పవచ్చును. పూర్వము టర్కీసామ్రాజ్యప్రభుత్వమువారు క్రైస్తవులును, నిస్సహాయులును నగు నీచిన్నచిన్నరాష్ట్రపు ప్రజలను బాధించుచుండిరనియు, అందుచేత నెప్పుడును హత్యలు, తిరుగుబాటులు సంభవించి అశాంతిని ప్రబలజేయుచుండెడివనియు టర్కీవారిపై నిందారోపణ కావింపబడుచుండెడిది. గత మహాసంగ్రామఫలితముగ జూగోస్లావియా (పూర్వపు సర్వియా) బల్గేరియా, రొమేనియా, ఆల్బేనియా దేశములకు టర్కీసంపర్కము నిశ్శేషముగ వదలిపోయినది. అయినను వారిలో వారికి అంతఃకలహములును, జాతి వైషమ్యములును అంతరించుటకు మారుగా హెచ్చు పెరిగినవి. ఇటలీవారు తమపలుకుబడిని ఏడ్రియాటిక్ సముద్రమున కావలివైపు ప్రదేశమున వృద్ధిచేసికొన సంకల్పించినట్లు వెల్లడియగుచున్నది. ఆల్బేనియావారిని, జూగోస్లావియావారిని బెదరించియు, వారిలో నొండొరులను మిత్రభేదముచేసియు సముద్రతీరమున స్వస్థానములను కల్పించుకొనుటకు ఇటలీప్రభుత్వమువారు ఎత్తులు వేయుచున్నారు. అందుకుగాను కలహములను గూడ ప్రేరేపుచున్నారు. ఇటీవల బల్గేరియా జూగోస్లావియా వారలకు కలిగిన భేదములను పురస్కరించుకొని బల్గేరియాపక్షము నవలంబించి జూగోస్లావియా దేశముపై ఇటలీవారు కయ్యమునకు కాలుదువ్వినారు. ఫ్రెంచివారు జూగోస్లావియావారితో అన్యోన్యసహాయార్థము ప్రత్యేకసంధి కావించుకొనినారు. వెంటనే ఇటలీవారు దానికి ప్రత్యుత్తరముగ ఆల్బేనియావారిని చేరదీసి వారితో సంధి జరపి లోకమునకు ప్రకటించినారు. ఇటలీవారి విజృంభణము ఫ్రెంచివారి కెంతమాత్రమును కిట్టుటలేదు. యుద్ధానంతరము ఫ్రెంచివారు సిరియారాష్ట్రమును, బ్రిటిషువారు మెసపొటేమియాదేశమును సంపాదించినరీతిని మాండేటుగా గ్రహించి తత్ప్రజలు ఘోరముగ తిరుగుబాటుచేసి పోరాడినను, తమ పశుబలమును ప్రయోగించి ఆ ప్రదేశమును తమవశము చేసికొనినారు. ఇందునుగురించి ఫ్రాంసువారనిన ఇటలీవారికి మిక్కుటమగు నసూయ కలదు. అందుచేత ఇటలీవారు బ్రిటిషువారితో మైత్రి దినదినము వృద్ధిపరుచుకొనుచు, ఫ్రాంసు, ఇంగ్లండులకు భేదములు పొడసూపినచో సత్వరముగ బ్రిటిషువారిపక్ష మవలంబించుచున్నారు.

ఇక ఆఫ్రికావైపున స్పెయినుదేశ ప్రభుత్వము వారికి టాంగియర్ పట్టణమును (Tangier) తాము సంపా

దింపవలె ననియు, అక్కడనుండి యితరయిరోపీయులను వెడలగొట్టి తమప్రత్యేకపరిపాలనము నెలకొల్పవలెననియు నుద్దేశము కలదు; బ్రిటిషువారి యనుజ్ఞకై ప్రయత్నించుచున్నట్లు ప్రకటింపబడినది. టాంగియర్ పట్టణము జిబ్రాల్టరుపట్టణమున కెదురుగ సముద్రమున కావలితీరమున ఆఫ్రికాఖండమున నున్నది. అట్లాంటిక్ మహాసముద్రమునకును, మధ్యధరాసముద్రమునకును జిబ్రాల్టరువలెనె మార్గద్వారమగుచు, ఆఫ్రికాఖండవర్తకవ్యాపారమునకు నిలయమై, మున్ముందు ప్రాముఖ్యమును బడయగలదు. కావున స్పెయినువారు అబ్దుల్ క్రీమ్ నాయకుని జయించి మొరాకో దేశమును వశపరచుకొనినను, తమకు రాకపోకల కనువగు అసలైన రేవుపట్టణము లేక బాధపడుచున్నారు. అయితే ఆఫ్రికాఖండవర్తకము సందరకును సమానమగు ఆసక్తి కలదు గావున టాంగియర్ పట్టణమును యూరపుప్రభుత్వములవా రందరునుకలసి సమానపుహక్కులు కలుగుట కేర్పరచుకొని న్యూట్రల్ పరిపాలనలోనికి దెచ్చినారు. స్పెయినువారు ఆఫ్రికాయందు విశేషించి ప్రబలులగుట ఫ్రాంసువారికి సుంతయును సరిపడదు. బ్రిటిషుమంత్రి ఛేంబర్లేనుగారితో స్పెయినునాయకుడు ప్రైమొ డివెరాగారు టాంగియర్ విషయమై ప్రస్తావించిరనియు, రహస్యపుటేర్పాటు జరుగుననియు వార్తాపత్రికలో వ్రాయబడినది. ఈకుటిలప్రయత్నములవలన లాభముండకపోవుట యటుండ నూతనసమనఃస్పర్ధలు బయల్దేరుననుటకు సందియము లేదు.

మరియు, యూరపు మధ్యభాగపరిస్థితులను పరికించినచో నచ్చటకూడ శాంతి భంగకరమగు సమస్యలు పొడచూపుచున్నవని తెలియును. వర్సెల్సుసంధి విషయములో పెద్దప్రభుత్వములవారు ధర్మాధర్మవిచారణయు, దూరదృష్టియులేక కొన్ని అక్రమములను కావించి, తత్ఫలితముల నిప్పు డనుభవించుచున్నారు. ఓడిపోయిన జర్మనీవారిపై నష్టపరిహారములను విధించి రైన్లాండు ప్రదేశమును తామాక్రమించుకొనుటతో నూరకుండక, పూర్వపు జర్మనీసామ్రాజ్యముయొక్క తూర్పుభాగమైన పోలండుదేశమును వేరుపరిచి ప్రత్యేకస్వతంత్రరాజ్యముగ సృష్టించియున్నారు. ఏకజాతిప్రభులకు నూతనముగ స్వేచ్ఛనిచ్చి పరాధీనతనుబాపి ప్రత్యేక స్వపరిపాలనమును ప్రసాదించుట స్వయంనిర్ణయసూత్రముప్రకారము తప్పక యుక్తమే. కాని యీసందర్భములోగూడ నొకయక్రమము సరిహద్దుల విషయమున సంభవించినది. విల్నా (Vilna) పట్టణము యుద్ధారంభమున పోలండు కుత్తరమున నున్న లిథూనియా రాష్ట్రమువారు అప్పటి రష్యాసామ్రాజ్యపు సహాయమున జర్మనీవారి నుండి వశపరుచుకొనియున్నారు. కాని యుద్ధానంతరము పోలండువారు విల్నానగరము తమకు సహజముగ చెందవలెననియు, ఆవాస్తవ్యులు తమజాతివారనియు వాదించి బలాత్కారముగా తిరిగి తమ రాజ్యములో కలుపుకొనినారు. పోలండు స్వతంత్రించి చేసిన దౌర్జన్యమునకు నానాజాతిసమితి యేమియు చేయజాలక మిన్నకుండుట తటస్థించినది. కాని లిథూనియావారికి ప్రస్తుతము సోవియటువారు వెనుకనుండి సహాయులగుచుండి పురికొల్పుటచే తిరిగి నేడీవిషయము పైకి వచ్చినది. పోలండును నానాజాతిసమితి వారింపనిచో నీస్వల్ప విషయము నాధారముచేసికొని రష్యా, పోలండుదేశముల మధ్య పోరాటము తప్పదు.

ఇక బ్రిటిషుప్రభుత్వమువారివిషయము చూడవలసియున్నది. లేబరుపార్టీ పరిపాలనము పోయి, సంకుచితాశయులును, ముఖ్యముగ సామ్రాజ్యవ్యాప్తియందు పట్టుదల గలిగి ప్రవర్తించువారును నగు కన్సర్వేటివుపార్టీ వారు తమపాలనమును ప్రారంభించి యిప్పటికి నాల్గుసంవత్సరములు గతించినవి. వారు వచ్చినదిలగాయతు శాంతిపద్ధతులను విడనాడి వైరపద్ధతుల ననుసరించుచు లోకనిందపా లగుచున్నారు. చీనాదేశములో చీటికిమాటికి జోక్యము కలుగజేసికొనుచు, స్వార్థపరులై, నిర్దాక్షిణ్యముగ తమపశుబలమును ప్రదర్శించుచున్న విదేశీయు లందరిలోను మనబ్రిటిషుప్రభుత్వమువారే ముఖ్యులు. ప్రస్తుత సంక్షోభమునకును, నిరంతరకలహములకును వీరే కారకులని వెల్లడి యగుచున్నది. రష్యను సోవియటు ప్రభుత్వ

ముతో లేబరుగవర్నమెంటువలన కుదుర్చబడిన మైత్రిని నిష్కారణముగ వీరు చెడగొట్టి, రష్యావాణిజ్యకార్యస్థానమగు ఆర్కాసుభవనమును ముట్టడించి, గర్భశత్రుత్వము లోనికి దిగుచున్నారు. వీరియుభయులమధ్యను పోరాటము సంభవించిన లోకవ్యాప్తమగు యుద్ధానలము ప్రజ్వలించితీరును. నానాజాతిసమితియొక్క శిక్షణకు వీరు లొంగుదురనుట కలలోనివార్త. ఆశియాఖండమందు బ్రిటిషువారి విశేషాధికారము నశించుటకు సోవియటు ప్రభుత్వమువారు చీనాదేశములో జాతీయపక్షమువారికి ముఖ్యసహాయులుగ నుండుటయేకాక, పర్షియా ఆఫ్గనిస్థానము టర్కీ-దేశములతో ప్రత్యేకసంధులను చేసికొని, సైనికస్త్రములను, కార్యస్థానములను ఆయారాజధానులందు నెలకొల్పి, విశేషవ్యాపారసంబంధములనుగూడ బడసి, మహాధికారమును వృద్ధిపొందించుచున్నారు. నానాటికి బ్రిటిషువారికిని, రష్యాకుకని పోటీసందర్భములు చెలరేగుచున్నవి. న మనవ

ఆన్నిదిశలను ... ల్లి విషమముగ పరిణమించుచున్నది ఆం... లగు భా ప్రయత్నముల ... త్వమును గ్రహించవలసి ... అమెరికావారికి సామ్రాజ్య కాంక్ష మిక్కిలి ... సారస్వతమున ... యునను, ఐరోపాదేశీయులవలె క్రొత్తక్రొ, 'గాంబంబీ' కాకై పేనుగులు ... స్వభావము వారు కాకున ... ; వ్యాపారబాహుళ్యమును బట్టి సముద్రాధికార్య మెవ్వరును ... పంపించుచున్నారు. ఇప్పట్టున బ్రిటిషువారికి ... పోటీ హెచ్చగుచున్నది. కొన్ని ... బ్రిటిషువారు తమ సామ్రాజ్యము విస్తరకావ్యము"ను రచించె ... బలమునుగూడ వృద్ధిచేసికొని, సము 'సంధ్యాకరనన్ది' ... సర్వత్ర రేవుపట్టములను సంపాదించి ... ను రచించెను. (Edi ... కాశాలలను నిర్మించికొని, , M. A: "Memoi ... సముద్రము ngal", vol. III, p ... అధికారమును చలాయించుచున్నారు) ర. "రాఘవనైషధీయ" మే వారికి పూర్వయుద్ధములలో వి ... -2 Sargas) రచించెను. ... ; యుద్ధములు లేనప్పుడు ... నిర్మాతయగు 'రాజచూడామణి ... వాణిజ్య ... బడనీయ" మను శ్లేషకావ్య ... గ్లాండు దేశమునకు విశేష ద్రవ్యల Kamalini Kalahamsa', గత మహాసంగ్రామ సమయమున, సముద్రమంతయు తమకు వశముగావున, బ్రిటిషువారు జర్మనీదేశములోనికి సరకులెవ్వియు పోకుండ మార్గమునుగట్టివేసి వారిని లొంగదీసిరి. ఆ బ్లాకేడ్ (Blockade) మహాస్త్రము బ్రిటిషువారికి లేకనుగలదు. నానాదేశవాణిజ్యమునకు సముద్రయానము ముఖ్యసాధనముగావున అమెరికావారు బ్రిటిషువారి నిరంకుశత్వమును ధిక్కరించుచున్నారు. నౌకానియమము, ఆయుధవిసర్జనము ఇదమిత్థమని నిర్ణయించి, కట్టుబాట్ల ననుసరించి ప్రభుత్వములవారందరును ప్రవర్తించిన గాని లాభములేదని. ఈ నియమములను తేల్చుటకై అమెరికావారు సీఘ్రముగ ప్రదేశ దేశ సభలను జరుపుచున్నారు. ఈవిషయములో జపానువారికి మంచినౌకాబలము కలదు గావునను, విశేషించి పసిఫిక్ మహాసముద్రమున వారిధాటి మిక్కుటమగుటను వారుకూడ ప్రధానవ్యక్తులు. నౌకానిర్మాణమును, ఆయుధసామగ్రిని తగ్గించుకొనుటకు వీరుముగ్గురును ఏకాభిప్రాయమునకు వచ్చినగాని లోకమునకు క్షేమములేదు. నౌకానిర్మాణమును తగ్గించుటకు అమెరికావలె నిశ్చితమనస్కులైనట్లు బ్రిటిషువారు కనుపట్టుటలేదు. ప్రపంచమందంతటను తమ సామ్రాజ్యదేశములు కలవనియును, వానిసంరక్షణబాధ్యత తమపై నున్నదనియును వారివాదము. యుద్ధమును పూర్తిగా బహిష్కరించుటకొరకును, లోకశాంతినిమిత్తమును యీమావస్మందియు నాయుధవిసర్జనమునకు గడంగుచుండగా, సామ్రాజ్యవిస్తృతినిబట్టి నౌకాబలమును, ఆయుధబలము నుండవలెననుట చెల్లదని అమెరికావారి యభిప్రాయము. గత జులై మాసమున జరిగిన సమావేశము నిరర్థకమైనది. తిరిగి కొలదిదినములలో పైదేశములేకాక రష్యావారుగూడ సమావేశమునకు వచ్చి, పునరాలోచన ప్రారంభింతురని ప్రకటింపబడినది. గతసమావేశము విఫలమగుటకు కారణము బ్రిటిషుమంత్రియగు ఛేంబర్లేనుగారే యని స్పష్టపడినది. ఇంతవరకు నానాజాతిసమితిలో బ్రిటిషుమంత్రిపదవి నధిష్ఠించి, ప్రపంచశాంత్యుద్యమమున పేరుగాంచిన సెసిల్

ప్రభువుగారు పదవికి రాజీనామా నిచ్చి తమయాత్మ గౌరవమును గాపాడుకొనుటయేగాక లోకమునకు సత్యమును వెల్లడిచేసియున్నారు. ఛేంబర్లేనుగారన్ననో, తమకు సామ్రాజ్యసంరక్షణయే ప్రధానమనియును, నానాజాతిసమితి వ్యవహారములు ఆదర్శము లనియును కొన్ని శుష్కవచనములను పలికియున్నారు. దీనిభావమేమన, బ్రిటిషువారు తమ సామ్రాజ్యాధిక్యమునకు ఏమాత్రము భంగము వచ్చునని తోచినను నానాజాతిసమితిని, యుద్ధ నివారణసూత్రమును లెక్కపెట్టరని విశదమగుచున్నది. కావుననే కోట్లకొలది ధనమును వెచ్చించుచు సింగపూరు నౌకాశ్రయమును అతిత్వరితముగా కట్టుచున్నారు. ఈచర్య అమెరికావారికిని, జపానువారికినిగూడ అసంతృప్తిని, కోపమును కలిగించుచున్నది. ముందు సమావేశమునం దైన పెద్దప్రభుత్వములవారు త్యాగమున్కై సద్భావముతో ఆయుధవిసర్జనమునుగురించి చర్చించి భావికార్యనిర్ణయమును బడసినచో లోకమంతయు ధన్యత గాంచును.

తేటగీతి—అభినందనములు

దీపాల పిచ్చయ్యశాస్త్రి గారు

౧

తేటతేట లంగి శార్దూలసమితి కాసలను దూలి—గుసిసెను స్త్రైభగిణవా పక లగుచుం బఅపి
మత్తకోకిలకులము కొమ్మలసడంగె—గందములు దక్కుసూచి చ్చినది. ముంజేరం
జంపకోత్పలమాలలు తెంపునడంగె—సీసము మత్తంతి మత్తైన వాసచక్కల్ప విపుల
ఆటవెలదుల సౌభాగ్య మగపడంగె—గవికుమారకులకు బ్రీతి గిపేశముల మ
కావ్యసామ్రాజ్యపట్టంబు గట్టికొనియె—నేటి కారాం! చిన్నారి తేటగీతి

౨

మలయమారుతపోతముల్ మలసినట్లు—సార మధురామృతము జాలుసామ్రాజ్యవ్యా
చెదరి చదలేటితుంపురుల్ చిలికినట్లు—విరిసి విరితేనెవాక జొబ్బిలినపు నగు కస్సర్వేటి
పలుకుపలుకున భావంబు తొలకరింప—జరణచరణంబునను రసస్సరణచి యిప్పటికి నా
బదపదంబున ప్రకృతిసౌభాగ్య మెసయ—బాదపాదంబునను బారవశ్య వచ్చినదిలగాయత
వెలుగునుడికారముల లీరుతియ్యములను—గమ్మకమ్మనిగీతగానమ్ము ల ననుసరించుచు
నవ్యకవిసంతతికి నభినందనములు.

త్వమువారివిపుల
పరిపాలనము పో
దేశములో చీటికిమా
స్వార్థపరులై, నిర్దాక్షి
ంచుచున్న విదేశీయ
ముహారే ముఖ్యులు.
రకలహములకును వీరే
. రష్యను సోవియటు |

౨. సారస్వతము

కవిరాజసూరి కాలనిర్ణయము

శ్రీమాన్ ఈయుణ్ణి వేంకటవీరరాఘవాచార్యులు గారు

"శ్లో. సుబన్ధుర్బాణభట్టశ్చ కవిరాజ ఇతి త్రయః, వక్రోక్తిమార్గనిపుణాశ్చతుర్థో విద్యతే నవా."

—రాఘవపాండవీయము. 1 స. 41 శ్లో.



౧. పీఠిక

ఏ కవిరాజసూరి కీర్తిదీధితికౌశల్యముచే భారతరామాయణారవిందము వికసించెనో, యేకవిరాజరసజ్ఞుడు రామాయణమార్ద్వీకమును, భారతమృద్వీకమును నేకపాత్రమున సంయోజించి రసాస్వాదలోలుపములను రసికమధువ్రతములను నోసంగెనో, యేకవిరాజసంపేతుడు రామాయణరత్న భారతప్రవాళముల నేకసూత్రమున గ్రుచ్చి యమనోహరహారముచే గీర్వాణవాణీగ్రీవము నలంకరించెనో యట్టి సుగృహీతనామముని నామమాత్రస్మరణమున మనము చరితార్థుల మగుదుము.

ఈకవితల్లజునిం బుత్రునిగాం బడసిన పుణ్యాత్ముడెవడో తెలియుటలేదు. ఈకవిశిరోమణిజననముచే నేదేశము పవిత్రమయ్యెనో, యీతని సైకకాలికులగు భాగ్య మెవరికిం గలిగెనో యించుక యెఱుగ నగుటలేదు.

గీర్వాణసారస్వతమున 'వాసవదత్తా' రచయితయగు సుబంధుమహాకవియుం, 'కాదంబరీ' కావ్యనిర్మాతయగు భట్టబాణమహాకవియు శ్లేషకవితానిర్మాణదక్షులు; ద్వ్యర్థికావ్యరచనా దక్షులు కవిరాజునకుం బూర్వ మెవ్వరును లేరు. ౧. "రాఘవపాండవీయము"ను రచించి కవిరాజు ద్వ్యర్థికావ్య నిర్మాణమునకు మార్గదర్శకుం డయ్యె. పిమ్మట నైఘంటుకధనంజయుండు (దశరూపక కారుని కంటె భిన్నుడు) ౨. రాఘవపాండవీయాపరనామముగల "ద్విసంధానమహాకావ్యము"ను రచించెను. పిమ్మటం గ్రీస్తుశకైకాదశశతాబ్దిలో 'సంధ్యాకరనన్ది' యనుకవి ౩. "రామచరిత" మనుద్వ్యర్థికావ్యమును రచించెను. (Edited by M. M. Haraprasada Sastri, M. A: "Memoirs of the Asiatic Society of Bengal", vol. III, p. 1). తరువాత హరదత్తసూరి (17 వ శతాబ్ది) ౪. "రాఘవనైషధీయ"మనుద్వ్యర్థికావ్యమును (Kavyamala Series-2 Sargas) రచించెను. "కమలినీకలహంస" "కావ్యదర్పణా"ది గ్రంథనిర్మాతయగు 'రాజచూడామణి దీక్షితుడు' ౫. "రాఘవయాదవపాండవీయ" మను త్ర్యర్థికావ్యమును రచించెను. (Vide. Preface to 'Kamalini Kalahamsa', p. 5. Sri Vani Vilas Series, Srirangam).

ఆంధ్రసారస్వతమున ౧. వేములవాడ భీమకవి "రాఘవపాండవీయ"మనుద్వ్యర్థికావ్యమును రచించినట్లును, నది పింగళిసూరనకుం బూర్వమే ఖిలమైనట్లును సూరనకృత రాఘవ పాండవీయమువలనం దెలియుచున్నది. (చూ. రాఘవపాండవీయ పీఠిక, ౧వపుట, 10,11 పం. వావిళ్లవారిప్రతి.) ౨. అంతచే "నాంధ్రరాఘవపాండవీయ"నిర్మాతయే యాంధ్రద్వ్యర్థికావ్య నిర్మాణమార్గ ప్రథమసంస్థాపకుడు (క్రీ. శ. 16 శతాబ్ది). తరువాత రామరాజభూషణుండు ౩. "హరిశ్చంద్ర నలోపాఖ్యాన" మను ద్వ్యర్థి ప్రబంధమును రచించెను. పిమ్మటం గృష్ణాధ్వరి ౪. "నైషధపారిజాతీయ" మను నొకద్వ్యర్థికావ్యమును రచించెను. (చూ. గు. శ్రీరామమూర్తిగారి "కవిజీవితములు" ఆంధ్రద్వ్యర్థికావ్యకవులచరిత్ర, 25 పు. 1894). పిండిప్రోలు లక్ష్మణకవి (క్రీ. శ. 18 వ శతాబ్ది) ౫. రావణదమ్మీయము(లంకావిజయము)అను ద్వ్యర్థికావ్యమును రచించెను. ౬. క్రొత్తలంక మృత్యుంజయకవి (క్రీ. శ. 18 వ శతాబ్ది) "ధరాత్మజాపరిణయ" మను ద్వ్యర్థికావ్యమును నిర్మించెను. పిమ్మట బుక్కపట్టణము తిరుమల వేంకటాచార్యకవి పైప్రబంధ పద్ధతిని ౭. "అచలాత్మజాపరిణయ" మను ద్వ్యర్థికావ్యమును రచించెను. పోచిరాజు పెదరామకవి ౮. "శివరామాభ్యుదయ" మను ద్వ్యర్థికావ్యమును రచించెను. (చూ. 'ఆంధ్రకవులచరిత్ర' III భా). మంత్రిప్రగడ సూర్యప్రకాశకవి ౯. "కృష్ణార్జునచరిత్ర"మను ద్వ్యర్థికావ్యమును రచించెను. శ్రీపాద వేంకటాచలకవి ("కౌసల్యాపరిణయ" కర్త; 19 వ శతాబ్ది) ౧౦. "రామకృష్ణోపాఖ్యాన"మను ద్వ్యర్థికావ్యమునురచించెను. ఆంధ్రత్ర్యర్థికావ్యరచనకు ముందంజవేసినవాడు మహామహోపాధ్యాయబిరుదాలంకృతుడగు నెలపూటి బాలసరస్వతి (17-వశతాబ్ది). ఇతడు ౧౧. "రాఘవయాదవపాండవీయ"మను మూడర్థములకావ్యమును నిర్మించెను. నెల్లూరి వీరరాఘవకవి (18-వ శతాబ్ది) ౧౨. "యాదవరాఘవపాండవీయ" మను నొక త్ర్యర్థికావ్యమును నిర్మించెను. ౧౩. అయ్యగారి వీరభద్రకవి "రాఘవపాండవయాదవీయ" మనునొక త్ర్యర్థికావ్యమును రచించెను. ఓరుగంటి సోమశేఖరకవి రాఘవయాదవపాండవార్థముల నిచ్చు ౧౪. "రామకృష్ణార్జునరూపనారాయణీయ" మను నొక త్ర్యర్థికావ్యము నొనర్చెను. ౧౫. మఱియొకకవి "నలయాదవరాఘవపాండవీయ" మను చతురర్థకావ్యమును నిర్మించినట్లు తెలియుచున్నది.

(చూ. 'కవిజీవితములు' ఆంధ్రద్వ్యర్థికావ్యకవుల చరిత్రము-పుట. 42.) గీర్వాణాంధ్ర ద్వ్యర్థి త్ర్యర్థి చతురర్థి కావ్యవిషయము నింతటితో విరమించి లేఖినిని ప్రసంగాంతరచర్చకు మరల్చుదము.

౨. కవిరాజసూరి కాలనిర్ణయము

కవిరాజు కాలనిర్ణయచర్చకుఁ బూర్వము, ప్రాచ్యపాశ్చాత్యవిద్వాంసు లీవిషయమున నొసంగిన యభిమతముల విమర్శింతము.

1. విద్వచ్ఛిరోమణియగు "మెక్‌డానెల్" మహాశయుఁడు స్వవిరచిత 'గీర్వాణసారస్వత చరిత్రము'న నిట్లు వ్రాసి యున్నాఁడు:

"The culmination of artificiality is attained by the 'Raghavapandaviya', a poem composed by Kaviraja, who perhaps flourished about A. D. 800." (Dr. A. A. Macdonell's 'History of Sanskrit Literature, p. 331.)

2. 'డఫ్'పండితునియభిప్రాయము: (As given by Sriman M. Krishnamachariar in his 'History of Skt. Literature'):—

"Dr. Duff's 'Chronology' makes Sruta-kirti the author of the poem, whose name is mentioned in an inscription dated 1130 A. D. In that case, the poem must be assigned to about the 10th or 11th century".

3. శ్రీమాన్ కృష్ణమాచార్యులగారి యభిమతము:— "The poet's (Kaviraja's) history is utterly in the dark; but he appears to have flourished about the beginning of the 9th century." ('History of Skt. Literature', p. 41, by Dr. M. Krishnamacharya, M. A., M. L., Ph. D., M. R.A. S.)

4. పండిత మాధవదాసచక్రవర్తి సాంఖ్యతీర్థునియభిమతము:—

"Kaviraja, the author of 'Raghavapandaviya' flourished at about 800 A. D." ('A Short History of Skt. Lit., p. 141, by Prof. Madhabdas Chakravarty' M. A., Sankhya-tirtha.)

5. పండిత "కీత్" మహాశయుని యభిప్రాయము:— "The ultimate result of the love of playing with language which marks both Bharavi & Magha is seen in the 'Raghavapandaviya' of Kaviraja, which is most probably to be dated under the Kadamba Kamadeva about A. D. 1190, though it has been ascribed to the nineth century." (Dr. A. B. Keith's "Classical Skt. Literature, p. 56.)

6. శ్రీమత్పండిత పరవస్తు వేంకటరామానుజస్వామివారి యభిమతము:— "As Vamana who belongs to the 8th Century A.C., refers to Kaviraja——'Kavyalankara-sutrani, IV Adhikarana, i Adhyaya, 10th Sutra—— he must have flourished in the 7th in the cy. A. C."

'కవిరాజు' కవియొక్క బిరుదము గాని కవినామము కాదు. ఇట్లు బిరుదములచేతనే కొందఱుకవులు వ్యవహరింపఁబడుట సుప్రసిద్ధము. ఉ. 'భవభూతి' కవిబిరుదము; కవినామము 'శ్రీకంఠుఁడు'. 'రసగంగాధర' 'మనోరమాకుచమర్దన' నాదిగ్రంథరచయిత యగు జగన్నాథపండితుఁడు బిరుదనామమగు 'పండితరాయ' పదబంధము చేతనే వ్యవహరింపఁబడుచున్నాఁడు. కవిరాజసూరి నామము మృగ్యము. కావ్యాంతమునందలి (XIII, 62 శ్లో.) చక్రబంధమునఁ గూడ "కవిరాజకావ్య" మనియే వ్రాయఁబడియున్నది.

'కవిరాజ' బిరుదాలంకృతులగు కవుల నరయుదము.—

(1) క్రీ. శ. 4-వ శతకమున రాజ్యపాలన మొనర్చిన సముద్రగుప్తునకుఁ గవిరాజబిరుదము గలదు.

"Samudragupta, we learn, was a poet himself whose title of 'King of Poets' (Kaviraja)—later the style of poet laureate awarded to successful writers—was established by the composition of many poems worthy of imitation by the learned, who was master of a poetic style worthy of study, and who enriched by his efforts the spiritual treasures of the poets.") (Dr. A. B. Keith's 'Classical Skt. Literature,' p. 28.

(2) 'కర్ణభూషణ' మను నలంకారగ్రంథకారుఁడగు గంగానందునికిఁ గూడఁ 'కవిరాజ' బిరుదము గలదు.

(3) 'బాలరామాయణ' 'కావ్యమీమాంస' సాది గ్రంథనిర్మాత యగు రాజశేఖరమహాకవికూడఁ 'కవిరాజ' బిరుదాలంకృతుఁడు. ఇతఁడు 'కర్పూరమంజరి' ప్రస్తావనలోఁ దనపూర్వకాలికులగు 'మృగాంకలేఖా కథాకారాపరాజితకవులు' తన్ను నుతించినట్లుగా "బాలకవిః కవిరాజో నిర్భయరాజస్య తథోపాధ్యాయః" అని చెప్పికొనెను.

రాజశేఖరుఁడు 'కావ్యమీమాంసా' గ్రంథమున (పుట 9) దశవిధకవులను నిర్వచించుచు, "దశ చ కవే రవస్థా భవన్తి, తత్ర చ బుద్ధిమదాహార్య బుద్ధ్యోః స్సప్త, తిస్రశ్చ ఔపదేశికస్య. తద్యథా: 1. కావ్యవిద్యాస్నాతకః; 2. హృదయకవిః; 3. అన్యాపదేశీ; 4. సేవితా; 5. ఘటమానః; 6. మహాకవిః; 7. కవిరాజః; 8. ఆవేశికః; 9. అవిచ్ఛేదీ; 10. సంక్రామయితా చ. ... ... యోఽన్యతరప్రబంధే ప్రవీణః స మహాకవిః; యస్తు తత్ర తత్ర భాషావిశేషే తేషు ప్రబన్ధేషు తస్మింస్తస్మింశ్చ రసే స్వతంత్రః స కవిరాజః" అని వ్రాసి యున్నాఁడు. ఇందు దశవిధకవులలో నాఱవవాఁడు మహాకవి; ఏడవవాఁడు కవిరాజు. నానాభాషాప్రవీణుఁడు, నానావిధప్రబంధప్రణేత, రసభావనిరంతరకవితాదక్షుఁడే 'కవిరాజ' బిరుదార్హుఁడు. కవిరాజు మహాకవికంటె నధికతరుఁడు.

(4) వంగదేశాధీశుఁడగు బల్లాలసేనసూనుఁడగు లక్ష్మణసేనుని సభాలంకారభూతుఁడును, "పవనదూత" కావ్యనిర్మాతయు నగు

'ధోయీకవి'కిఁ గూడఁ గవిరాజబిరుదము గలదు. 'పవనదూత' కావ్యాంతమునందలి గద్య: "ఇతి శ్రీధోయీకవిరాజవిరచితం పవనదూతాఖ్యం కావ్యం సమాప్తమ్."

"శ్లో. దన్తివ్యూహం కనకలతికాం చామరం హైమదణ్డం
యో గౌడేన్ద్రా ద్దలభత కవిక్ష్మాభృతాం చక్రవర్తీ;
శ్రీధోయీకః సకలరసికప్రీతిహేతో ర్మనస్వీ
కావ్యం సారస్వతమివ మహామన్త్ర మేత జ్జగాద."
—పవనదూతమ్, 101 శ్లో.

"శ్లో. × × × యాన ద్రాధారమణారుణీకేలిసాక్షికదమ్బ
స్తావ జ్ఞీయా త్క-విన రపతే రేవ వాచాం విలాసః."
—పవనదూతమ్. 103 శ్లో.

ఈ గ్రాంథికోదాహరణములవలన 'ధోయీ' కవిరాజ బిరుదాంచితుఁడని సుస్పష్ట మగుచున్నది. మఱియు జయదేవమహాకవి నిజ 'గీతగోవింద' కావ్యమున నిట్లు వ్రాసియుండెను. (I-4):—

"శ్లో. వాచః పల్లవ యత్యుమాపతిధరః సన్దర్భశుద్ధిం గిరాం
జానీతే జయదేవ ఏవ శరణః శ్లాఘ్యో దురూహాద్రుతేః;
శృంగారోత్తరసత్ప్రమేయరచనై రాచార్య గోవర్ధన
స్పర్ధీ కోఽపి న విశ్రుతః శ్రుతిధరో 'ధోయీ' కవిక్ష్మాపతిః."

ఈశ్లోకమున జయదేవుఁడు తన సమకాలీనకవుల నుల్లేఖించియున్నాఁడు. ఈశ్లోకమువలనఁ గూడ ధోయీ కవిరాజబిరుదాలంకృతుఁడని తెలియుచున్నది. ఇంతియ కాక, లక్ష్మణసేనుని సభాభవన ద్వారమందున్న శిలాశాసనమునందును—

"శ్లో. గోవర్ధనశ్చ శరణో జయదేవ ఉమాపతిః,
కవిరాజశ్చ రత్నాని సమితౌ లక్ష్మణస్య చ."

అనుశ్లోకము వ్రాయఁబడియున్నట్లు తెలియుచున్నది. దీనివలనఁగూడ ధోయీ కవిరాజబిరుదాంచితుఁడని తెలియుచున్నది. లక్ష్మణసేనుఁడు క్రీ. శ. 12-వ శతాబ్దిలో రాజ్యపాలన మొనర్చుటచే, ధోయీకవిగూడ నాకాలముననే యుండినట్లు నిశ్చితము. రాజశేఖరస్తుత్యుఁడగు కవిరాజు ధోయీకవిరాజుకంటె భిన్నుఁడును, బూర్వుఁడు నని తెలియునది. ఏలన, రాజశేఖర మహాకవి నిశ్చితకాలము క్రీ. శ. 880—920; కాని ధోయీకవిరాజు క్రీ. శ. 12 వ శతకములోనివాఁడు.

(4) 'సాహిత్యదర్పణ' కారుఁడగు విశ్వనాథునకుఁ గూడఁ గవిరాజబిరుదము గలదు. (క్రీ. శ. 14 వ శతాబ్ది.)

కాని రాఘవపాండవీయకారుఁడగు కవిరాజువలెఁ బైఁ జెప్పిన సముద్రగుప్త, గంగానన్ద, రాజశేఖర, ధోయీ, విశ్వనాథులలో నెవ్వరును కేవలబిరుదముచే వ్యవహరింపఁబడుట లేదు. ధోయీకవియైనను బూర్వోదాహృత శ్లోకములలోఁ దప్ప, కవిరాజని వ్యవహరింపఁబడుట లేదు. అందుచే వ్యస్తముగాఁ 'గవిరా' జనిన రాఘవపాండవీయకారుఁడే సూచితుఁడు.

ఇఁకఁ గవిరాజ కాలసమాలోచనము చేయుదము.—

(1) క్రీ. శ. 8 వ శతాబ్దోత్తరభాగమునఁ గాశ్మీర దేశాధీశుఁడగు జయాపీడుని యాస్థానమున నుండిన వామనపండితుఁడు తన 'కావ్యాలంకారసూత్రవృత్తి' లోఁ గవిరాజనామముగల శ్లోకము నుదాహరించెను:

"పాదానుప్రాసః పాదయమకవత్. యే పాదయమకస్య భేదాస్తే పాదానుప్రాస స్యేత్యర్థః. తేషా ముదాహరణాని యథా:

'శ్లో. కవిరాజ మవిజ్ఞాయ కుతః కావ్యక్రియాదరః
కవిరాజం చ విజ్ఞాయ కుతః కావ్యక్రియాదరః."
—(IV అధికరణము, i అధ్యాయము, 10 సూ.)

అందుచేఁ గవిరాజు సప్తమశతకోత్తరభాగమున, నష్టమశతక ప్రథమపాదమునను జీవించియుండెనని నిశ్చయింపనగును. (క్రీ. శ. 650—725.)

(2) రాజశేఖరమహాకవి 'బాలరామాయణ' ప్రస్తావనలోఁ గవిరాజును సూచించియున్నాఁడు:

"శ్లో. స మూర్తో యత్రాసీ ద్గుణగణ ఇవాకాలజలద
స్సురానన్ద స్సోఽపి శ్రవణపుటపేయేన వచసా;
న చాన్యే గణ్యన్తే తరళకవిరాజప్రభృతయో
మహాభాగ స్తస్మి న్నయ మజని యాయావరకులే."
—బాలరామాయణము, I అఙ్కము, 13 శ్లో.

ఈశ్లోకమున రాఘవపాండవీయప్రణేతయే కవిరాజశబ్దసూచితుఁడు. రాజశేఖరుఁడు 880—920 నడుమ జీవించియుండుటచేఁ గవిరాజు నవమశతకమునకుఁ బూర్వుఁడని తేలుచున్నది. పూర్వోక్త వామనపండితుని సూచనచేఁ గవిరాజు 650—725 నడుమ జీవించియుండినట్లు నిర్ణీత మగుచున్నది.

(3) ఇఁక గ్రంథస్థనిదర్శనము విమర్శించెదము.—

రాఘవపాండవీయాన్తిమగద్య— "ఇతి శ్రీసాలఘరణీ ప్రసూత కాదమ్బకులతిలక చక్రవర్తి వీరశ్రీ కామదేవ ప్రోత్సాహిత కవిరాజ పండిత విరచితే రాఘవపాండవీయే మహాకావ్యే కామదేవాఙ్కే రావణదుర్యోధనవధ, శ్రీరామయుధిష్ఠిరాభిషేకో నామ త్రయోదశ స్సర్గః."

అని యున్నది. దీనివలనఁ గాదంబకులతిలకుఁడగు వీరకామదేవుని ప్రోత్సాహముచేఁ గవిరాజు రాఘవపాండవీయమును రచించెనని తెలియుచున్నది. వీరకామదేవుని దేశకాలములు తెలియుటలేదు. అందుచేఁ గవిరాజసూరి దేశకాలములుగూడ నజ్ఞాతము లయ్యెను.

"శ్లో. సుబన్ధు ర్బాణభట్టశ్చ కవిరాజ ఇతి త్రయః;
వక్రోక్తిమార్గనిపుణా శ్చతుర్థో విద్యతే నవా."
—రాఘవపాం. I-41.

అను నీశ్లోకమునఁ గవిరాజు సుబంధుభట్టబాణులును, దానును వక్రోక్తికవితారచనమున దక్షులనియు, నిఁక వక్రోక్తికవితానిర్మాతలు లేరనియు ఘంటాఘోషమున నుద్ఘోషించెను. ఈశ్లోకమువలన భట్టబాణుఁడు (590_650) కవిరాజుకంటెఁ బూర్వుఁడని తెలియుచున్నది. కవిరాజు పూర్వోక్తకవిత్రయముకంటె శ్లేషకవితానిపుణులు లేరని వక్రోక్తిగా నొక్కాణించుటంజేసి, శ్లేషకవితానిర్మాణమున సిద్ధహస్తుఁడు రాఘవపాండవీయాపరనామముగల "ద్విసంధానమహాకావ్య"మును రచించిన ధనంజయమహాకవికంటెఁ 'గవిరాజు' పూర్వుఁడని తెలియుచున్నది. ద్విసంధానమహాకావ్యనిర్మాత యగు ధనంజయుఁడు (దశరూపక కారునికంటె భిన్నుఁడు, బూర్వుఁడు) రాజశేఖర మహాకవికంటెఁ బూర్వుఁడని యీక్రింది 'ద్విసంధానపీఠిక' వలనఁ దెలియుచున్నది:

"884 క్రిస్తాబ్దపర్యన్తం కాశ్మీరాన్ పాలయతు రవన్తి వర్మణః సమకాలీనయోః ర్ధ్వన్యాలోకనిర్మాయకానన్దవర్ధన, హర్షచరిత మహాకావ్యరచయితృ రత్నాకరయోః స్తావకస్య, 959 క్రిస్తాబ్దరచిత యశస్తిలక చంపూనిర్మాతృ జైనసోమదేవేన స్తుతస్య, బాలరామాయణాద్యనేకనిర్మాతృ రాజశేఖరస్య నామ్నా జల్హణాదిసంగృహీత 'సూక్తిముక్తావళ్యాదిషు లిఖితేషు' ప్రాచీనకవి పద్యశ్లోకేషు(సూక్తిముక్తావళి సుభాషితహారావల్యోః)

'శ్లో. ద్విసంధానే నిపుణతాం సతాం చక్రే ధనంజయః,
యయా జాతం ఫలం తస్య సతాం చక్రే ధనంజయః.'

ఇత్యుపలభ్యమానత్వేన 'రాజశేఖరకవేః ప్రాచీనో ధనంజయకవి రాసీత్' ఇతి."

'కవిరాజు శ్లేషకవితానిపుణులను మాత్రమే యుదాహరించెను గాని, సామాన్యులగు శ్లేషకవుల నుదాహరింప లేదు. అందుచేఁ బూర్వోక్తరాఘవపాండవీయ శ్లోకము (I స. 41 శ్లో.)కవిరాజ ధనంజయ పౌర్వాపర్యద్యోతకము కాఁజాల' దని కొందఱియభిమతము. ధనంజయ మహాకవి కవిరాజుకంటె నేవిషయమునను దీసిపోవువాఁడు కాఁడు.

"శ్లో. ప్రమాణ మకలంకస్య పూజ్యపాదస్య లక్షణం
ద్విసంధానకవేః కావ్యం రత్నత్రయ మపశ్చిమమ్."

—ధనంజయనిఘంటువు, II_48 శ్లో.

ఈశ్లోకమువలన నకలంక భట్టారకుని న్యాయశాస్త్రమును, బూజ్యపాదుఁడను దేవనన్దియొక్క వ్యాకరణమును, ద్విసంధానకవి యగు ధనంజయుని రాఘవపాండవీయమును 'ద్విసంధాన' కావ్యమును నసదృశరత్నత్రయమని విశదమగుచున్నది.

"శ్లో. జాతే జగతి వాల్మీకౌ శబ్దః కవి రితి స్మృతః;
కవీ ఇతి తతో వ్యాసే కవయ శ్చేతి దణ్డిని.
కవయః కవయ శ్చేతి బహుత్వం దూర మాగతమ్;
వినివృత్తం చిరా దేత త్క్వ న్వా జాతే ధనంజయే."

—ధనంజయనిఘంటువు, II–49, 50 శ్లో.

స్థలసంకోచముచే నీశ్లోకము లవివృతములు. ఈశ్లోకములవలన ధనంజయుఁడు త్రిపకవిశిరోమణి యని విశదమగుచున్నది. 'ఈశ్లోకములు ధనంజయుఁడు స్వకపోలమర్దనప్రియత్వముచేఁ జెప్పినవి గాని యితరు లెవరును ధనంజయు నిట్లు స్తుతింప లే' దని వీనిని గొందఱు నిరసించినను, ద్విసంధానకావ్యరత్నము నవలోకించిన ధనంజయకవి యసదృశప్రజ్ఞావైభవము తెల్లమగును. కవిరాజు ధనంజయునికంటెఁ బూర్వుఁ డైనచో, నీతఁడు కవిరాజు నేల యుదాహరింప లేదనిన 'ద్విసంధానము'లో ధనంజయుఁడు పూర్వకవిస్మరణము చేయమియే దీనికి హేతువు.

Prof. A. B. Keith opines in his 'Classical Sanskrit Literature,' p. 56. footnote: "A work of the same title (ie., Raghavapandaviya) by Dhanamjaya is mentioned by a Rajasekhara, and the date of it is dubious."

ఇట్లు పండిత "కీత్"మహాశయుఁడు వ్రాసియున్నాఁడు. కాని పూర్వవిమర్శితాంశములఁబట్టి ధనంజయుని, నతని రాఘవపాండవీయమును సూచించినరాజశేఖరుఁడు బాలరామాయణాదిగ్రంథకర్తయే యనియు, నీధనంజయుఁడు కవిరాజునకుఁ బరమునను, రాజశేఖరునకుఁ బూర్వమునను నుండినవాఁడనియు స్పష్టమగుచున్నది. పూర్వోద్ధృత శ్లోకములలో, "కవయ శ్చేతి దండిని"; "కవయః కవయ శ్చేతి బహుత్వం దూర మాగతం." ....అనుటచే (6 వ శతాబ్దిలోనుండిన) దండ్యాచార్యునకుఁ బిమ్మటఁ జాలకాలమునకు ధనంజయుఁ డుండినట్లు తెలియుచున్నది. అందుచే ధనంజయుఁ డష్టమశతకోత్తరార్ధమున (750__800 A. D.)నుండిన ట్లూహింపనగును.

ఇంతవఱకుఁ దేలిన సారాంశము: కవిరాజు క్రీ.శ. 650__725 నడుమ నుండె నన సత్యదూరము గాదు. అందుచేఁ గవిరాజు క్రీ.శ. 725 వ వత్సరమునకుఁ బరమున నుండె నను పెరిడేల్, కీత్ మొదలగు విద్వాంసుల యభిమతము లన్నియు నలీకవాదము లగుటంజేసి నిరస్తములని సత్యాన్వేషణపరాయణుఁడనై మనవి చేయుచున్నాను.



శ్రీ సి. సుబ్బులక్ష్మిగారు, బి. ఏ.,



శ్రీ ఆర్. కృష్ణాబాయిగారు, బి. ఏ., యల్. టి.

మండి రాలుచునుండె దుమ్ము
-ృపాచ్ఛాదనాంబరము దాన.

ల్లకల్మషరాశి చేర నిందుc
వ్వగ దాని మార్పఁదగు దేవ!

ండివలె జీవకోటిపఁయునిc
త్రినిc గళ్యాణవంతంబుc జేయు దేవ

; కన్ను లేదు కనుదు; మఱియు వీను
చరంబులును నద్భుతావహములు,



శ్రీ మిస్. పి. పారిజాతంగారు









జయకవి రాసీత్' ఇతి."

'కవిరాజు శ్లేషకవితానిపుణులను మాత్రమే యు రించెను గాని, సామాన్యులగు శ్లేషకవుల నుదాహరింప లేదు. చే బూర్వోక్తరాఘవపాండవీయ శ్లోకను (I స. 41 శ్లో.)క ధనంజయ పౌర్వాపర్యద్యోతకము కాజాల'దని కొండలేయాఫీ ధనంజయ మహాకవి కవిరాజుకంటె నేవిషయమునను దీసిపోవు కాడు.

"శ్లో. ప్రమాణ మకలంకస్య పూజ్యపాదస్య లక్షణం
ద్విసంధానకవేః కావ్యం రత్నత్రయ మపశ్చిమమ్."

—ధనంజయనిఘంటువు, II-48

ఈశ్లోకమువలన నకలంక భట్టారకుని న్యాయశాస్త్రము బూజ్యపాదుడను దేవనన్దియొక్క వ్యాకరణమును, ద్విసంధాన యగు ధనంజయుని రాఘవపాండవీయమును 'ద్విసంధాన' కావ్య నసదృశరత్నత్రయమని విశద మగుచున్నది.



తృణకణములు

సన్నిధానము సూర్యనారాయణశాస్త్రి గారు



౧

గతిఁగల సర్వజంగమ స్థావరములు - నాదుజన్మలమూర్తులై నాకుఁ దోఁచుఁ
దారకలు దేవ! నీకృపాధార సిద్ధిఁ - గొన్న సిద్ధులమూర్తులై చెన్ను మెఱయు.

౨

కడలికరుడులగమి నాదుకలుషములకుఁ - బ్రతికృతులటంచు ఫేనాంకురములు వ్రాసి
నాకుఁ జూపుచున్నా రనేకగతుల - దేవ! తత్ప్రతీకార మర్థింతు నిన్ను.

౩

మూఢపశుజన్మఁ దప్పించి పూర్ణకృపను - దేవ! నరజన్మమును బ్రసాదించినావు
కాని తొలిజన్మధర్మ మే కారణమున - న్యాయ్యపరివర్తనంబుఁ జేయవు? మహాత్మ!

౪

నిన్ను సాక్షాత్తుగాఁ గాంచ నేరనట్టి - మాదృశుల ననుగ్రహింపఁగఁ దలఁచి
పుడమిపైనిఁ బుణ్యక్షేత్రములమిషమునఁ - దావకకటాక్షముల నిల్పినావె? దేవ!

౫

నిను జపించుచుఁ గూర్చుండ నిశ్చలముగ - నన్యసంకల్ప పక్షిచయంబు వచ్చి
వ్రాలునాదగు చిత్తంబుపైని; విసరి - చూడ్కి యొడిసెలగమి వెలార్చుము మహాత్మ!

౬

కడఁగి యెప్పటికప్పుడే కడిగి తుడుచు - చున్నఁ బైనుండి రాలుచునుండె దుమ్ము
నామనోదర్పణంబున నాథ! కప్పు - మా! భవత్కృపాచ్ఛాదనాంబరము దాన.

౭

పుడమి నాజీవితం బొక్క మురికికాల్వఁ - జేసి యెల్లకల్మషరాశి చేర నిందుఁ
బెక్కుతూముల నిర్మించి పెట్టితేల? - పంటకాల్వగ దాని మార్పఁదగు దేవ!

౮

నీమహాశక్తి శైవాలినీఝరంబు - కొండపైనుండివలె జీవకోటిపైనిఁ
బడుచు సర్వతోముఖముగాఁ బాఱుచుండి - క్షితినిఁ గళ్యాణవంతంబుఁ జేయు దేవ

౯

కేలు లేదు, గ్రహింతువు; కాలు లేదు - పఱతు; కన్ను లేదు కనుదు; మఱియు వీను
లేదు వినుదు నీచరితముల్ దేవ! భువిని - నశ్రుతచరంబులును నద్భుతావహములు.

౧౦

నిను సమీపింపఁగాఁ బలేనని యనంత-కాలమునుండి యత్నింతు గాఢముగను
దేవ! కకుబంత రేఖమాదిరిగ దవ్వు-దవ్వులకుఁ బోవు నిన్నెట్లు దగ్గఱింతు?

౧౧

కన్నుఁ జెలిదమ్ములును మనఃకైరవంబు,-నడుగుఁదామరదోయియు, హస్తకోక
నదము లివ్వన్ని కలిపి దండగను గ్రుచ్చి-తండ్రి! నీకు సమర్పింపఁ దలఁచినాఁడ!

౧౨

నాదు పిల్లనగ్రోవిని నూఁది దేవ!-తావకాలయమంటపస్తంభములను
జిగురువెట్టంగ నొనరించి శీతలమగు-కాయమానంబు నిర్మింతు హాయి నింతు.

౧౩

ధాటి నావైపునకుఁ బోవు త్వత్కృపాశా-రింగిణికి దేవ! నాదు ప్రారబ్ధకర్మ
పర్వతంబయి యడ్డగింపఁ జను సకట!-తప్పుకొని ప్రక్క-నావైపుగా దాఁటిపోయె. దేవ!

౧౪

తావకపదాంబురుహాసన్న ధూళిమునను-మోఁకరిల్లియుండిన గేల్దోయి మోడ్చి
త్వత్కటాక్ష పుష్పాపతనముఁ దయఁ దలిర్పఁ-జల్లి జీవింతునన్న యాశను వహించి.

౧౫

ప్రభుఁడవా! లోకములకు, సేవకుఁడవా? త్వదీయసత్యసాధంబును దెలియకుంటిఁ
బ్రభుఁడవేని ప్రదీప్తము సుమార్గమునకు నను-సేవకుఁడవేని నాకాజ్ఞ సేయుమయ !

౧౬

పువ్వులకు దివ్యపరిమళంబుల నొసంగు-దాక్షిణ్యము సమర్పింపఁ బెక్కు-కోట్ల
ధనము లిత్తును; నీయంగడిని లభించు-రాగి పైసకు రతనాలరాసి దేవ!

౧౭

మామకకటాక్షభూషణమాలికలను-లలితముగఁ దావకాంగము నలంకరించి
చిత్తపీఠంబుపైని నాసీనుఁ జేసి - నినుగుఱించి గీతములు పాడుకొనుదు దేవ!

౧౮

నాదుజీవితగాథ లెన్నటివి నాఁడె - తెలుపుచుంటి నాగాన* తంత్రిలతమీఁద
నత్యవశ్యంబులగు ననేకాంశములకు-నోయి! ప్రత్యుత్తరముఁ గోరుచున్నవాఁడ.

౧౯

ఓసి పుష్పాంజలీ! నీయొకొక్క-పువ్వు-నాకు నొక్కొక్క-దూతవై నాదుహృదయ
వేదనలు సహస్రముఖాల వెల్లడించి-దేవదేవుని కృపను సాధింపఁబొమ్ము.

---

* Coire.

౨౦

నిన్నుఁగన నాకు నిపుడున్న కన్నుదోయి-చాలదనియందువా? యట్లు చాలకున్నఁ
జాలినట్టివి కల్పింపఁజాలవే? యి-దేదొ? నెపము వెట్టి తప్పించుదువు మొగంబు.

౨౧

నను భవత్పరిచారక జనములందు-నెంచుఁ గడవానిఁ గానైన నిలువనిమ్ము
నిత్యమును నీదు దివ్యమందిరము నూడ్చి-కొలువుచుందును నెల్ల వేళలను దేవ!

౨౨

నాదువదన ధారాయంత్రంబునుండి-నెల్లకాలంబు పీయూషసదృశమైన
కవనపూరంబు ప్రవహింపఁగా నొసర్పు-దాని సన్నిధి పేకుతుఁ దలఁచు దేవ!

౨౩

పద్మముల్ గావు నీపాదముల్ నామనో-భ్రమరంబునకుఁ జనకములుగాని
వనజాజి గాదు నీవదనంబు నానేత్ర-కుసుమయుద్వయికిని నవిరగాని
సుమసృష్టి గాదు నీమాటలున్ నా-హృదయ ప్రాంగణపు పాటలుగాని
అమృతంబు గాదు నీహాసచంద్రిక నన్నుఁ-గనువేళఁ బెనువిషాకరము గాని
అభయదమగు నీ హస్తశాఖ-కరుణ నూరి నీకె సాధనము కత్తిగాని
యిట్టి విపరీతకార్యంబు లెట్టు దాల్చు-కొంటికయ్యా! దేవ! నా పాపకర్మమేమొ?

౨౪

బాలరంభాస్తంభజాల సౌభాగ్యంబు-మొత్తంబుగాఁ బోఁతపోసినట్లు
కమనీయ మల్లికాకుసుమ పరిమళరేఖ-గాఢంబుగా గడ్డకట్టినట్లు
మూపున హైమయుంగనీ ముగ్ధనభూతి-జెన్నుగ నిండఁగాఁ బ్రోగు చేసినట్లు
సలలితమాకంద పల్లవసంపత్తి-పెన్పుగా నాకృతిఁ దాల్చినట్లు
ముగ్ధమధురంబునగు జగన్మోహనంబు-నౌ విశాలసౌందర్యమగు భవచ్ఛ్రీరూప
మకట! నాదురదృష్టపిచికలు గప్పి కానఁబడకుండఁ జేసె; నాగతి యిఁకేమి?

౨౫

ఒకసారి బర్హిశాబకములతోఁ గూడి-యుత్సాహంబుగా లాస్య మాడినట్లు
ఒకతేపఁ జంద్రచంద్రికలమవ్వంబును-నవ్వంగఁ గిలకిల నవ్వినట్లు
ఒకమారు మబ్బులందున్న చంద్రికతోనా-సహేతుము దోబూచులాడినట్లు
ఒకసారి మందానిలోదయమున బైనట్టి-వేళ వాహ్యాళికిఁ బిలిచినట్లు
దాఁగిమూఁతల నాడుచు దాఁగినట్లు-చిలుకపలుకులతో నన్నుఁ బిలిచినట్లు
గుసగుసలు వల్కఁ జెవిచెంతఁ గూరుచున్న-యట్లు నాసామి నాసఖుం డిట్టెదోఁచు.

కవిత్వముయొక్క — విలువ

కవికొండల వేంకటరావు గారు

కవిత్వముయొక్క విలువను రూపాయలణాల పైసలలో మన మెన్నటికిని లెక్కింపనేరము. అది ధనధాన్యములు, భూములు, బంగారు, వెండి మున్నగునవి కలవానికివోలె, తనస్వామికి ధనము చేకూర్చునంతనే విలువ కలదని మనము పరిగణింప వలనుపడదు. బమ్మెరపోతనామాత్యుడు తనభాగవతమువలన నెంతధన మార్జించెనని తలపోయనగును? వాల్మీకి తనరామాయణమువలన చక్రవర్తిసిరి ననుభవించెనని యూహింపజెల్లునా? కాదు, కాదు. కలిమికిని కావ్యములకును చాలదవ్వు. దానివిలువ యొకమనఃస్థాయి. సత్యము, అహింస, శౌచము, శాంతి, ఇంద్రియనిగ్రహము మున్నగున వెట్టివో, యట్టి యొకానొక యమూల్యమానసికతత్త్వము కవిత్వము. అది మనము లేదన్నను మనస్సునకు దట్టుచునేయుండు. మన కెందుల కనుకొన్నను డెందంబున కందళించుచునేయుండు. మనము నేర్వకున్నను నేర్చినట్టు లొక్కొక్కతరి స్ఫురించు. ఆ స్వయంసపన్నతయే దానివిలువ—దానికలిమి.

ప్రతివాడును రామాయణము బాగున్నదని నిరతము దానినే పఠించునా? ఇతరపనులు చక్క జూచుకొనడా? ప్రతివాడును భారతము చక్కని కథామంజరి యని అనవరతము దానిని చేతబట్టి తిరుగాడునా? తిరుగడు. మనము చదువుదు మొకానొకప్పుడు; అది మనమనస్సునకు వేఱొకప్పుడు సామాన్యజీవితమునందు సంస్మృతికి దట్టుచు సాక్షాత్కరించు. మనకు దానియగత్య మగుపించు. మనకు సహజముగ గల కవిత్వస్వభావము నయ్యది గట్టిపఱిచి, మనకు సమయమునకు ప్రబోధ మిచ్చుచుండు; మనదృక్పథమును మార్చు. అంతక్రిత నొకవిధముగ జూచులోకమునందు, లోకులవర్తనమునందు నొకానొక క్రొత్తయర్థమును మనము గ్రహించుచుందుము.

ఎట్లు? మనము సూర్యాస్తమయసమయ కుంకుమరాగ ప్రశోభితంబగు నభంబును దిలకింతుము. అది చూచునపుడు మనలో నయ్యెడ నేదైనమార్పు గొలిపించుచున్నదా? గొలిపింపవచ్చు; లేదా మనము పరధ్యానముగ నున్న గొలిపింపకపోవచ్చు. కాని దానిరంగు, దానికాలపరిపక్వత బెడంగు, మన కవ్వేళ గాకున్న వేఱొండుపోటికి జ్ఞప్తికి వచ్చి, యెప్పుడో యొకానొకప్పుడు ప్రతివానిజీవితమునందును తత్తదుచితసంస్ఫురణంబు నుద్దీపింపజేయు. అలనాడు మనల సంచలింపజేయనిదని సూర్యాస్తమయము శక్తిశూన్యమా? సౌందర్యవిహీనమా? కాదు. అది యా మహిమయొకప్పుడు మిక్కిలి సత్తువతో మనకుద్బోధనంబు గావించు. అందలి ప్రతిభ యప్పుడునిప్పుడు నొక్కటియే. కాని అప్పుడు మనము దానివలన చలింపకపోతిమి; నేడు చలించితిమి. కావున మనలోనిది కాని యాలోపము; సూర్యాస్తమయమునందలిది కాదు. అది నేను లోపమనుకొండ ననను. మనతొల్లింటియవస్థ సూర్యాస్తమయముతో వియ్యమందునంతటిదిగ లేదనుకొనవలసియుండు.

అట్లే కావ్యములతో మనము సంబంధ మలవఱుచుకొనునప్పుడును ఒకానొకపొత్తమొకప్పుడు చదువ మన కేమియు నర్థముకాని దుత్తరక్షణమందు మనలో మఱొండు సమయంబున నందలి యంశము స్ఫురించుచు మన కుత్తేజనంబు గల్గించు. అంశములు మన భావనాశక్తిని నిల్పునవి కాని, మన నాలుకచివర నాడునవి కావు. ఆ నిల్పునది మన మానా డెఱుగకపోవచ్చు. కాని యెప్పుడో యొకనాడు దానియందు విలువయనున దున్నయెడల తప్పక తట్టు. అట్లు తప్పక తట్టువాని నుద్గ్రంథము లని కొనియాడజెల్లు. ఏగ్రంథముగాని చదివివేసి బాగులేదని

త్రోసివేయజనదు. ఆగి ఆలోచింపవలెను. ఆ గ్రంథము నందలియంశము తిరిగి మనజీవితమునం దెప్పుడేని స్ఫురించునదియా యని చింతనంబిడ స్ఫురించునదియేని, అది మనకు గవిత్వము ప్రసాదించిన దన్నమాటయే.

మన యవసరమునకు, మన ప్రస్తుతావస్థకు దగు గ్రంథములను కొని మనము వానివలన తాత్కాలికలాభమును బడయుచున్నారమన్న, మనము గ్రంథపఠనము నేకానొక స్వప్రయోజనమును మనసునం దుంచుకొని చేయుచున్నామనుమాట. అందు మనకుగల "పరాకాష్ఠ" వెల్లడియగునే కాని మనము కళను కళకొఱకై యే సేవించునట్లు తోచదు.

ముక్తికొఱకు భుక్తికొఱకు గ్రంథములు పఠించుట లన్న, దేవతాసందర్శనమునకై పుణ్యక్షేత్రములు సేవించుటవంటి దగుగాని, సృష్టిసంపర్శనార్థమై గహనారణ్యములు యదృచ్ఛ జొఱబడుటవంటిది కానేరదు.

మన మొక గ్రంథమును జదువునప్పుడు ఒక ప్రయోజనము నెద నుంచుకొనరాదు; ఒకసూత్రము, ఒక పరిబంధనము, ఒక కట్టుబాటు నరయజనదు. యదృచ్ఛ జదివి, యదృచ్ఛ యోజింపనగు. ఆగ్రంథమునందలి యంశము మన జీవితలక్ష్యము నెందేని, నెప్పుడేని మార్చక పోవునా?

ప్రార్థనపద్యము

ఎవ్వానికొఱకు కోయిలపిట్ట యెలుఁగెత్తి
  కొమ్మఁ గోకోయని కొసరువిసరు
ఎవ్వానికై సెలయేరు జల్లుమని
  పెనుకొండలోయఁ బింపిల్లుగూయు
ఎవ్వానిపొంటె నుయ్యాలఁదూఁగు చిటిపాప
  మవ్వంపుఁజిన్ని లోనవ్వు నవ్వు
ఎవ్వానిఁగూర్చి హాయిగఁ బేదగోపండు
  గుల్లపిల్లంగ్రోవిఁ బల్లవెత్తు
అట్టి చిద్రూపమూర్తి కనశ్వరునకు
సకల జంగమస్థావర సాధు జీవ
లలిత సత్కళాభావచిత్రాలయునకుఁ
బురుషసూక్తున కంజలిపుటి ఘటింతు.

వేణుగానము

భమిడి ఉమామహేశ్వరావధాని గారు

నీలమాల నేలఁజాలు పెన్నెరులు నీదు - చిఱునగవు లొల్కుమోమునఁ జిందులాడఁ
బలుకుపలుకునఁ దేనియ లొలుకునటులు - పాడుమాలీల వేణుగోపాలబాల!
పండువెన్నెలతేటలో నుండుమురుపు - గండుకోయిలపాటలోఁ గ్రాలుహాయివు
తొడరి పీయూషకలిత మాధుర్యగరిమ - కలదు గోవింద! నీవేణుగానమందు.

రాలు కఱంగు; మోడులు వికాసిలుఁ గ్రొంజిగురొత్తి; క్రేపులుం
బాలను ద్రావుటల్ మఱచు; పన్నగముల్ దఱిఁజేరి యాడు; కెం
గేలను వేణువూని మధుగీతములన్ బచరించునంత గో
పాల! త్వదీయశక్తి మది భావనసేయఁగ శక్యమేరికిన్?

౩. నాటకము

పల్నాటి పౌరుషము

నంగనామముల రామచంద్రరావు గారు

అంతిమ దృశ్యము

[బ్రహ్మనాయఁడు కూర్చుండియుండును]

బ్రహ్మ—దైవమా! చెన్నకేశవా! ఎందఱు వీర వతంసులు కారంపూడియుద్ధభూమిలోఁ దెగటాఱిరి!

సీ. వృద్ధికాముండవు మాంపన మల్లదేవుండవు
జీవితకావ్యంబు చిగురుఁ జడవె!
మరలి చూడక యిల్లు మాకోటు కీల్గిరి
యుగ్రాహవోత్సుక యోధవరులు
మాచెర్ల రాజ్య మామంత్రించినను బోయె
మల్లుభూపతి పెరుమాళ్ల సేన
లేక లేక కలుగు నేకపుత్రుండు గోరె
బాలచంద్రుండు రంభాసుఖంబు
అయినవా రందఱును సమరాగ్ని లోన
మ్రగ్గిపోయిరి నల్గామరాజు నేను
నాఁడుగోల్పోని నాగిల్లి మిగిలినాము
అకట! యుద్ధాభిలాష మహాఘకారి!

కన్నమదాసు—(బంధితుఁడైన నాయకురాలితోఁ బ్రవేశించి) తండ్రీ! నమస్కారములు.

బ్రహ్మ—(నాయకురాలిని జూచి) కన్నమా! ఇది యేమి?

కన్న—తండ్రీ!

అన్నదమ్ముల కున్న స్నేహంబుచెఱచి
ఆఁడుపెత్తన మేర్చి రాజ్యప్రతిష్ఠ
నాగులేటను గలిపిన నంగనాచిఁ
ద్రాటఁ గట్టితి నాయకురాలి నిదిగో.

బ్రహ్మ—కుమారా! నీహృదయక్షేత్రంబున నేను నాటిన ధర్మాధర్మపరిచ్ఛిత్తియను లతికను విషజలంబు వోసి పెంచుచున్నావే!

[కోటకేతుఁడు, నలగామరాజు నొకవైపునుండి ప్రవేశించి వినుచుందురు.]

కన్న—(జంకుతో) అదే మట్లనెదరు?

బ్రహ్మ—చెప్పెదను గాని ముందు బంధంబుల విప్పుము.

కన్న—చిత్త మట్లే చేయుదును. (నాయకురాలి కట్లు విడిపించును.)

బ్రహ్మ—(నాగమ్మతో)

ఉ. ఆగురిజాలరాజ్యమహి
మాంచిత మంత్రపదానుభోగమం
దూఁగిన భాగ్యశాలినికి
నోటము వెట్టుట గాక త్రాళ్లతో
నీగతిఁ గట్టియుంట నిగ
దీగఁ దెలుంగిక తప్పఁ జేసె నో
నాగమతల్లి! నీ నికను
నన్నున జింతిలకమ్మ! మానినీ!

(నాయకురాలు తల వంచుకొని యుండును.)

కోటకేతుఁడు—రాజుగారూ! బ్రహ్మనాయఁడు గారు శత్రువుపైఁ జూపునౌదార్యము ప్రశంసాపాత్రము గదా!

నల—అతఁడు సుగుణంబుల పెన్నిధి.

బ్రహ్మ—(కన్నమతో) కుమారా! ఉ

మ. అవమానంబునుగూర్చి యన్యులకు వా మ
రాత్రిం దర్ల వాంచి పె గాసే

ల్లు విలాపింపఁగఁ—జూచి వేడ్కఁ—పడుదు
ల్పుణ్ మాను మోహాంధ్రుడ! యీ
యవమానం బది నీకె యౌనెడలన
ట్యాం బౌనె? లోకంబు నా
త్మవలెం జూచుచు జ్ఞాని శత్రువుల స
న్మానించుఁ బ్రేమంబునన్.

గీ. యుద్ధమున శత్రురాజుల నోర్చియున్న
వారిఘనతను గౌరవింపంగవలయు
ము స్నలెగ్జాండ్రు పురుషోత్తముని జయించి
ఎంతగా గౌరవించెనో యెఱుఁగలేవె.

శాస్త్రవుం డొనర్చు దుశ్చేష్టితంబుల ఖండింపవలెఁ గాని వారికిమాత్ర మెట్టిహింసయుఁ గావింపరాదని నా కుద్బోధము గలుగుచున్నది. సంగ్రామరంగమున నోడింపఁబడిన వా రెంత యవమానకీలలతోఁ దపింతురో విజయధ్వజ మెత్తినవా రంత మహాప్రేమంబును వర్షించి వారిమనస్సునకు శాంతిఁ గల్పింపవలయును. (ఆలోచించి) ప్రేమీ యుద్ధంబున సాధింపఁబడఁజాలని శాస్త్రవులు దౌర్జన్య యుద్ధంబునఁజిక్కఁబడరని తోఁచుచున్నది.

ఉ. ప్రేమము దుష్టమానసవి
రీతి విరోధములం బెకల్చి లోఁ
బ్రాముమ స్నేహితంబు నిరు
పద్రుములందునఁ;గామధేనువై
ప్రేమము లోకసౌఖ్య శుభ
రీతి పయస్సును జేపుచుండ నో
హో! మదమెక్కి చంపితిమి
యుగ్రరణంబున జీవకోటులన్.

అట్టి లోక క్షేమకరంబైన ప్రేమసిద్ధాంతంబు గీటు నంబుచ్చి యీకలియుగంబుననే కాక పూర్వయుగంబు లందును ధర్మజ్ఞులగు వీరులుగూడ శత్రువుల భంజించు పట్ల దౌర్జన్యంబు సూపించి భీమంబుగా రణంబు గావించి పగతుర నోడించి యున్నమాట వాస్తవము. అయినను నంతకంటె నుత్కృష్టతరమై, లోకకల్యాణమునకు దారిఁ జూపుచు, నెట్టి కలుషితుగుండెలనుగూడ ద్రవింపఁజేయఁ గలిగిన దౌర్జన్యరాహిత్యము మనకందఱ కవలంబనీయము.

శా. సాసూయంబుగఁ జూచుచుం బ్రకటదౌ
ర్జన్యంబుఁ గావించి యుం
డ్రో సాధించెదు ఱాతిగుండెగలశ
త్రువ్వైన మోహమోడి యు
ద్దే సౌహార్దము సూప లోఁబడును గా
రుణ్యంబు పోఁగా సహిం
సా సిద్ధాంతరహస్య మియ్యదె ప్రపం
చక్షేమ మిందే సుమీ!

కన్న—తండ్రీ! మఱల సెలవిండు.

బ్రహ్మ—(మఱలఁ జదివి)

గీ. తెలిసి తూగునె గీని సాధింపఁగలుగు
ధన సహింసాస్త్ర మెటికి సందియుఁ గాదు
నేటివీరులు నీన సమ్మికను గలిగి
లోకమోహంబు గూర్పఁబోలును కుమార!

(కొంచె మూంచి) ప్రాణబాధువులు,గడ కేకపుత్రుండగు బాలచంద్రుండును సమరభూమిలోఁ జదసినాడు. నే నింక కస్త్రసన్యాసంబేకాక మానసికసంసారసన్న్యాసంబుగూడ వైరాగ్యబుద్ధిచేఁ గావించి,భవిష్యజ్జీవితంబంతయును బంచ మహాస్వర్గ్యతానిరోధంబుతో పాటుగా నహింసాసిద్ధాంత ప్రబోధంబుగూడఁ జేయుచు లోకోపకారమునకుఁ బూన వలెనని యున్నది. ఈ యహింసాసిద్ధాంతమును దేశమున నెట్లు ప్రచారములో నుంచవలెనో, దాని యాదర్శములు మానవకోటి కెట్లుపకరించునో—యీ మొదలగు సర్వ విషయంబులు విపులముగఁ దరువాతఁ దెలియఁజేసెదను. అస లహింసాసిద్ధాంతము—లేక—ప్రేమ సిద్ధాంతము, కుమారా! నీకెంతవఱకు నచ్చునో తెలియదు.

కన్న—తండ్రీ! భగవంతుండగు శ్రీకృష్ణుం డర్జునునికి నిష్కామకర్మయోగ ముపదేశించినమాదిరి నేఁడు దశురు నాకు దౌర్జన్యరాహిత్యసూత్రములచే నుద్బోధము గావించుటచే ధన్యుండనైతిని. ఇఁకముం దహింసాసూత్ర

లతికలు నలుదిక్కులం బ్రచారామృతప్రసారంబున వృద్ధిం బొందించి వ్యాపింపం జేసెదంగాక.

(నాయకురాలిని జూచి) నాగమ్మగారూ! నేను మీ యెడలం గావించిన మహాపరాధమునకు మన్నింపవలెనని ప్రార్థించుచున్నాను.

నాయ—(తనలో) అహింసాసిద్ధాంతముల నేను గూడ వినవలెననియే యింతసేపు కుమారునికి నాయం డుపదేశించినాఁడు. ఈతని యుద్యమంబులు గొన్ని నాకం గీకారార్హములుగాకున్నను, మొత్తముమీఁద గొప్పధర్మజ్ఞుఁడని చెప్పక తప్పదు.

కోట—ఆహా! మహాత్ముఁడుగదా బ్రహ్మనాయఁడు! నరసింగరాజు, పెదమల్లదేవుఁడు, బాలచంద్రుఁడు రణంబున నిహతులైరనివిని, పరితపించి పరితపించి, వైరాగ్యము దెచ్చుకొని, నాయఁడుగారు లోకోద్ధరణమునకు నూతన సూత్రంబులను బ్రతిపాదించుచున్నారు.

నల—కోటకేతుఁడుగారూ! క్రౌంచమిథునంబును గాంచిన వాల్మీకిమహర్షి రామాయణకథాకవితామృతంబు వర్షించినవిధమున నీకార్యంపూడి యుద్ధపర్యవసానంబును బొడఁగనిన బ్రహ్మనాయఁడుగారు దౌర్జన్యరాహిత్యసిద్ధాంతములు సముజ్జీవింపఁ జేయుచున్నారు. ఇఁక మనము బయలువడుదమా?

కోట—ఊఁ. (దగ్గఱకు వచ్చి) నాయఁడుగారికి నమస్కారములు.

నల—(నాయనిఁజూచి యవమానముతో) నమస్కారములు.

బ్రహ్మ—(నలగామునిజూచి యాశ్చర్యంబును మించిన సంతోషముతో) ఓహో! నా ప్రేమాస్పదుఁడు వచ్చినాఁడే! (పోయి కౌఁగిలించుకొనును.)

నల—(కన్నీరు నించుచు) అయ్యా! మీరు చిన్నతనంబున నాకుఁ దండ్రితరువాతఁ దండ్రియంతవారయి రాజ్యపరిపాలన వివిధధర్మంబు లుపదేశించినను—సత్య[illegible]నియెదఁగాక—మిమ్ములను ద్రోసిపుచ్చి—యీ నాగమ్మగారి మతకుతంత్రములలో మునిఁగి తేలలేక, యామెకు లోఁబడి, సర్వకార్యములందును నామెకుఁ గనుసన్న మెలఁగుచుం, దుదకుఁ గలిగినబంధువుల నందఱను జంపుకొనిన నిర్భాగ్యుఁడనైతిని. పూర్వప్రేమంబును మఱచిపోరని విశ్వసించి శరణార్థినై వచ్చితిని.

బ్రహ్మ—నాయనా!

మ. చిరకాలోపగతాతిమాత్ర రుచిర
స్నేహాంబువుల్ గర్మపుం
బరిపాకంబునఁ గొంతకాలము పరా
మర్శించి లోఁగొంటి సుం
దరహా నీముఖచంద్రబింబమును సం
దర్శించి నాచిత్తసా
గర ముప్పొంగుచు మించివేసినదిన
ల్గామఉమావల్లభా!

మ. కలబాంధవ్యము మాసిపోవఁగ వియో
గంబుల్ పునస్స్నేహముల్
కలయా—నిశ్చయమా—యెఱుంగను మహా
కష్టంబులుం సౌఖ్యరీ
తులు రేయుంబవలుల్ వలెన్ దిరుగువం
తుల్వెట్టి యీమానవా
వళి కాలాఖ్యుని చేతిబొమ్మలు గ్రహిం
పంజాల మీచిత్రముల్.

తండ్రీ! కడచినదానికిఁ జింతింపకుము. నీకు భయము లేదు. రోహిణీకార్తెలో వడదెబ్బ దగిలి శోషిల్లిన లతాకుడుంగములు మృగశీర్ష కరుణామృత వర్షలేశంబున నేదదేఱునట్లు దౌర్భాగ్యప్రభావమువలన విడిపోయిన మన మిర్వుర మీకార్యంపూడి కయ్యంబువలనఁ బునస్సమాగమంబు చేసికొనఁగలిగితిమి. పరమసంతోషము.

కోట—(నాయనితో) అయ్యా! తమరు మహాత్ములు; మహాత్ములయాజ్ఞ యనుల్లంఘ్యము. పల్నాటి రాజ్యంబింక నేతీరున సాగింపవలెనో విచారింపవలెనని కోరుచున్నాను.

[illegible]

[illegible]

బ్రహ్మా—నేనుమాత్ర మేమి చెప్పగలను? పెద్ద వాడ నైతిని. నాయుడు మిగిలిన [illegible] యును సహించినను గూర్చియు, [illegible] దేశంబునకు క్షత్రియోధులు గాని [illegible] నకై ప్రయత్నించినవలెనని యనుకొనుచున్నాను.

కోట— పెద్దలకు నేను చెప్పగలవాడను. [illegible] అయినను,—

అంత యశో విశాలుడగు
నలగమహారాజు [illegible]
మంత్రులు మీరలుండగను
మిత్రుడనై [illegible]
సంతసము లోకులెల్లగను
[illegible]
[illegible]
చేసిన [illegible].

మాచర్ల, గురిజాల— [illegible] పాలనపు సర్వాధికారము మము [illegible] గాను సాగనేరదు. కనుక మీ [illegible] మనవి.

బ్రహ్మా—మరి నన్ను [illegible] నుచున్నారే!

నల— [illegible] సాగించుటకును సాధ్యము గాదు.

బ్రహ్మా—బాలమల్లదేవుడు [illegible] నుండి పరిపాలనమునందు [illegible] మరల నొక్కటియై దానికి నలగ [illegible] వహించుట నా కంగీకారమే.

కన్న—ఇక నాగమ్మగారి విషయమో?

బ్రహ్మా—నాగమ్మగారి పరిపాలనకాలమునందు లోకం బులును, నా మామయు [illegible] నానుపూర్విగ నీవచ్చిన రాజులు [illegible] నంతగా విశ్వసనీయముగా నివేదనను [illegible]. విష యమైనను [illegible] లోకంబు నకుం దెలియును గదా! నాగమ్మగారు [illegible] [illegible] ఆమె [illegible] [illegible] యుద్ధము.

నల— [illegible]! [illegible] యాయ న. మీరలు [illegible] యథార్థ మైనను నేను [illegible] గ్రహించితిని. [illegible] వినయమునం [illegible] చున్నాను. మీరు [illegible] సహించుదురని నా విశ్వాసము.

బ్రహ్మా— (ఆలోచించి) కుమారా! నలగామా! [illegible] యుటకు [illegible] మంత్రి [illegible] చున్నాను. అది [illegible] యుట [illegible] నూచుట [illegible] [illegible] ఉత్సాహము [illegible] గాదు. మరియు,—

ఉ. శైవము వైష్ణవము [illegible]
[illegible] చుచున్
[illegible] నాథుని [illegible]
[illegible] పోటి నే
[illegible] లేక శైవము
[illegible] నాగమ్మ [illegible]
[illegible] ప్రశస్త [illegible] మును
నీవును గన్న [illegible]

చ. మతసహనం బహింసయును
మాలలయుద్ధరణంబు భోగముల్
మితముగఁబొందుటల్ కలిమి
లేమి సమాదరణంబు ధర్మస
మ్మతముగ మద్యపానమును
మాన్పుట లోకహితానుమోది జీ
వితమును నిర్వహించుటవి
వేకుల రాజుల ముఖ్యధర్మముల్.

కోట—కోవిదులగు మీ రుపదేశించు ధర్మములమూల్యములు.

నల—నిరభ్యంతరంబుగా మీ యిష్టంబనుసరించి ప్రవర్తింప సంసిద్ధుఁడను.

కన్న—మా తండ్రిగారు మరల రామరాజ్యమును ప్రతిష్ఠించుచున్నారు.

బ్రహ్మ—నాగమ్మగారూ! మీ రవమానమును బొందనవసరము లేదు. మిమ్మును బల్నాటిరాజ్యంబులోని శైవమతప్రచారమునకు ముఖ్యాధికారిణిగా నియమించుచున్నాము. తమ రీయుద్యోగమును నిరాకరింపరని నమ్ముచున్నాము.

నాయ—నాయఁడుగారూ! పశ్చాత్తాపమునఁ బాపపరిహారము గలుగునని తమబోంటి యార్యులకడ వినుచున్నాను. జరగినదేమో జరగినది. నాలోపములకుఁ బాపములకుఁ బశ్చాత్తప్త నగుచున్నాను. నే నెన్నియొనర్చినను స్వప్రయోజనార్థము గాదనియు, నేను నమ్మిన శైవమతము నుద్ధరించుటకనియే యనియుఁ దమరు గ్రహింపవలెనని నా ప్రార్థన.

బ్రహ్మ—సత్యముఁ బలికితిరి. అందుకొఱకే కదా శైవమతాధిపత్యంబును స్వీకరింపుఁడని ప్రతిమాలుచున్నాము!

నాయ—మంచిది. అట్లే కావించెదను.

కోట—నా ప్రార్థన మంగీకరించినందులకు నాయఁడుగారి నభినందించుచున్నాను.

నల—నాయఁడుగారూ! యుద్ధహతావశిష్టులయిన రాజన్యులను, సేనాప్రకరంబులను నగుగౌరవంబులతో వారివారి రాష్ట్రంబుల కనుపవలయునుగదా.

బ్రహ్మ—మంచిది. నాగమ్మగారూ! పోవుదమా?

నాయ—చిత్తము.

[అందఱు నిష్క్రమించుచున్నారు.]

ఉద్రేకము

తుమ్మల సీతారామమూర్తి చౌదరిగారు



౧

దేశమాత దేశ స్వాతంత్ర్యమునకుఁ బథంబులఁ జంగులోన్నత
శ్రీసతి ప్రకాశనాయఁడు విశిష్టపవిత్రుఁడు పెనార్తిఁ బల్కె నే
మ్మానిత సైమను దేశము న మానవపౌరుషమున్ పెంపుగాఁ దా
నానందగాముకుఁడై వారించి యేగి నొసఁగె దేవుఁడు పోల్చుచున్.

౨

చెన్నపురంబున నగరు కుబుసులగనుంగ బహిరంగసేయు దా
ద్దాని భద్రతాసమున్నతిఁ గుములొన్న దౌర్జన్యప్రవృత్తి ధీ
మంతులు ధర్మజనులేగ మువ్వురకుఁ నెక్కడి వారినెయ్యురిన్
దంతివిమోచన విక్రమములఁ దా నియమించి రణోద్యోగం జనెన్.

౩

నిజభుజశక్తిఁ జూపుటకు నేఁడుగదా! తోడ్తో యుద్ధమునకు న
క్కజమగు సైనికులు నెదఁ గాంచుచు బాలుర కీయనుజ్ఞ దుః
ఖజనకమౌ యెద, వైరి జనకర్కశవాక్యము గాంచినానుఁ దా
గిరిచి విరోధియున్ జాలి కొల్ప్రియురాలి నెల పెరిమెనెన్.

౪

మేడలలో నెలంగుచు సమిత్రులతో నొకనాడు బాలికల్
లాడుచు దోడుగ పిల్లల యాంగిక తెల్లని నిగనిగచి యుని
రేడుక సూచుచుండిరల పిరులనూటలలోని చిచ్చు నెం
డాడుచు బాలికాలఁ గోని గోడుచుఁ బాడుచు సంపుగూడుచున్.

౫

పంచినవాడ్కు సర్దారును బలుమలప ప్రదర్శన పైఁడిమంగళం
బంబరమున్ పగిలింతములు నార్వఁగ "బల్లు" మోటుచువచ్చి విం
తం బాడగాంచుచున్న యొక తన్వికి సన్నపుకట్టమీఁద నా
లెంబాలి వ్రేని వేగమున దెబ్బరమంచు జనంబు లాడఁగన్.

౬

అయ్యోకేదిగ్రేటంగోని "యం-య్యొయ్యో చచ్చితి"నటంచు నన్నమ్మవర్ణ
నెయ్యంపుం జెలులు చెప్పుల-జయ్యా మూసరి విచారసంతాపముల.

౭

అంతొ గోపవనిక నయ్యంతి లేచి నా-వంతలోన కలుషితాత్మ యగుచు
మునసి "ముప్పె"యంచు ముకుళితహస్తుండై-ప్రమాణపూర్వకము బాలుంజూచి.

౮

సోదపన్యాసయుతులైన నెల్లవారి యుర్వీ జనులకోసనే వి
ద్యాచాతుర్యము మీకు శాస్త్రివరులు ధిగ్రానియంగా గావించి ధ
ర్మాచాత్విక్కాసు నంది సర్వుని కిప్పనాసమ మిగ్గినంగ
సచారింపథమింగా బాసర్పుమగదా! సన్యకుతై యుష్కరంబె.

౯

కలిక విరాళ హేతువుల నకుపేవియోగ్న నిహాకు కుర్
పులం బెగ్రేమిం బోవ రణహార్దియుతో ... కిలిక
సలుఖకుమ సమ్మమాలి మనం గొనకక జనకక ...
జెలువాల పాదపద్మముం జెండెవ విప్రరో! నా హిబుష్టమై.

౧౦

సంపూర్ణా నీవుం బాసపసము? కళ్లినగా రమురాజి నేరి నీ
సఖమూలం గాచ శత్రువసుధాతి సేనల నన్నసేసి దో
ర్బలమును ...తేసు మగవాడక మున్తుపు లోను; లిప్లు దు
ర్బలులను నీతుల జగముం బొల్పెసిర నిను బ్రస్వం టట్టటే.

౧౧

నిరాసము దప్పి శాస్త్రపులమూంటికి దూరకగ కొంగలేక నిం .
ప్రాసముం జెండ బందవయి తంప్రులతోక్తికి మచ్చం దెచ్చె నే
పోసము లేసి బాసలకు దోర్బలము బ్రకాశించుమంటి వి
స్స్నీ! సరిపారిలోసం దల నెత్తంగ నీమను నెట్టు లొప్పెడిన్.

౧౨

అని తెగడుచున్న వైశ్యాంగనా పలుకులు ములుకులట్లు గాడిన మది స
ద్గుణనిధి కినుకం జెందక-వినయంబు నయంబు వెలయ వెలందికి ననియెన్.

౧౩

"తల్లిరో! ఎంగిలింతు నిను పైననెంతయుం దాకెంగాని నా
ప్రల్లదమాట? గాటమగు బాధకు నోర్వనలేక శోకమున్
వెల్లువలోనం బడి వివేకము గోల్పడి నన్నుం దిట్టితివే?
కల్లనిజంబులెంగనవు కష్టము? సంపదలోం దలంపుమా.

౧౪

దోషము! ఘోరపాతకా! నిర్దోషము! నే దోషి ననుచుం దోంచినం గడుసం
తోషంబున మన్నింపుము-దోషంబును గాచి దయాగారా! చిట్టకుమా!

౧౫

అని యన్నాలించ గాయం-బునకుం దగ వేపనెల్లం బట్టించును ప్ర
క్కనం నుంచి కట్టు గట్టును-నని తోను మానినితొ నారాయణసరసా లాపనగెన్.

౧౬

ఇచ్చి యచ్చోట నోటికిం బచ్చిపైచి-చాంటుపాటుం జాలించి యనుంగుం జెలువ
సన్నపాతాలంబులంగాంచి నాగ్రహంబు-దుఃఖమును సంభ్రమంబుం దోంపం జనింప.

౧౭

"కంపరగండ నైయలవు గొంచును యంచనగం దాండవిం ను
ద్దండవిరోధికాంతములు దర్పమునన్ విదళించి మించుచున్
గొండలం బిండిసేయంగల క్రోల్పులి కట్టియుప్తవిచ్చు నీ
ముంపకుం జుల్కనై తిం గద మూరినదుర్విధి నేమి సెప్పుదున్.

౧౮

రోసములేని పందనని రోయుచుం గోమటిపెరకాంత నన్
దూసినకూంత లెల్ల ననుంగుంజెలులందలు వింటిరే? యికన్
మీసము దువ్వి శాత్రవుల మింటికి గెంటక యింట నున్నచో
వీసరపోవకున్నె మన విశ్రుతపౌరుష వీరసంపదల్?

౧౯

నిరుపమ విక్రమక్రము లనింద్యులు నాఁ బలనాటి వీరశే
ఖరులు ప్రసిద్ధిఁ గాంచిరి యఖండయశోనిధులై వెలుంగు న
ప్పురుషులలో నొకండనయి పుట్టి కృపాణముఁ జేతఁ బట్టి సం
గర మగుచో నిట న్నిలువఁ గాంతలు నవ్వుటలోన వింతయే.

౨౦

ఈపలనాటిసీమ జనియించిన వీరవరేణ్యుఁ డులస
ద్రూపవిలాస విక్రమ నిరూఢచరిత్రుఁడు నేఁడ కామధా
త్రీపతి గుండె జల్లుమనఁ దాపరియై రణసీమఁ జేరు మీ
రోపిన రాడు చండరిపుయోధశిరంబుల బంతులాడఁగన్."

౨౧

వీరరసోద్రేకంబున-నీరీతి నతండు పల్క- హెచ్చిన వేడ్క-న్
ఘోరాహవప్రయాణ-ప్రారంభము సెంగిలింప బాలుని మిత్రుల్.

౨౨

"ఓపెన రండటంచు మము నుల్లసమాడఁగ నేల బాల! మా
యోపిక లెట్టివో! తెలియవో! వినవో! పెఱవారమా! యశః
ప్రాపణహెనఁ బాసియుఁ బాయక నీవెనువెంట నుంటయే
మాపని గాదె? భీమపుఁబమాఢ్క- మమున్ దయఁబోయుటొప్పునే.

౨౩

ఎవఁడు పరరాజవశ్యమై హీనదాస్య-శృంఖలాబద్ధయై నిజశ్రీవిలాస
దూరయై గతగౌరవోదారయై దు-రంతపరిభవ జనితదుఃఖాగ్ని హేతి
పటలసంతప్తహృదయయై పరితపించు-దేశమాతను గాంచి దుఃస్థితుల నరసి
నవ్వగలఁ గుంది వేఁడికన్నీరు రాల్చి-మాతృదాస్య విమోచన మహితదీక్ష
బద్ధకంకణుఁడై రక్తబలి నొసంగి-పొంగి యాత్మార్పణంబు సేయంగ వెఱచు
నానిరర్థకుఁ డానీచుఁ డానికృష్టుఁ - డిందు సందాను బూజ్యత సందఁ గలఁడె?"

౨౪

అని బాలచంద్రుఁడతో నాడిన విని యవ్వీరుఁ డినుమడించిన శౌర్యం
బున వారిఁగూడి తగుదీ-వనలం గొనఁ దల్లికడకు వడివడి నడచెన్.



దనుజుఁ డోషధీశుఁడు భవత్తనయుండు ప్రపంచకర్త ని
న్నెద నిడికొంచు లోకముల నేలెడివాఁడు భవత్ప్రియుండు నీ
వది సకలం బెఱింగియు ననాఢ్యుల నేమిటి కాశ్రయింతువో
యెద విది మాకులీనులకు నెల్లఁ గళంకముగాదె భార్గవీ!

ఎవ్వని కీయఁగాఁదగును నీ సనికూడి నెఱుంగకుండ నీ
జవ్వనమెల్ల వ్యర్థముగఁ జల్పి పవిత్రతఁ గోలుపుచ్చి ని
న్నెవ్వగపాలు సేయు నవినీతుల నే భజియించుచుండు వే
మివ్విధి నీకు లంటమును నెవ్వఁడు వ్రాసినవాఁడొ భార్గవీ!

ఒక్కఁడు మాటలాడుటకు నోపఁడు చేతులాకఁ జేసి యుట్టివో
ముక్కుముగం బెఱింగి కనఁబోఁడు చెవులాకఁ డంధకల్పుఁ డే
దిక్కును జూడఁజాలఁ డొకఁ డేపఁడు లోకవిగర్హితుండు నీ
కెక్కడఁ జిక్కె నిట్టిగుణహీనుల నాశ్రయణంబు భార్గవీ!

పుచ్చిననక్కమైన నిపుడుబూనక దేశహితంబుపొంటె వి
ద్వచ్ఛయనిందితాత్ములయి ప్రాణము లుండియుఁ గూడ బందిలోఁ
జచ్చినవారి కంటె మును జచ్చినవారల రీతి నుండు నీ
కుచ్ఛితులెల్ల నీకు సమకూరిరి డగ్గఱఁ జేర భార్గవీ!

బ్రాహ్మణవంశమందుఁ బ్రభవంబు వహించియు ధర్మహీనులై
జిహ్మలతోడఁ గూడి సరసింపఁబడందగు సద్గుణంబులన్
బ్రహ్మవిదగ్రగణ్యుల కపాయములన్ గలిగించుచుండు నా
బ్రహ్మల నాశ్రయింతువు పురాకృతమా యిది నీకు భార్గవీ!

గుణములులేనివారికడఁ గ్రూరులసన్నిధియందుఁ గార్యనై
పుణము నెఱుంగనట్టి జడబుద్ధుల గేహములందు నెన్నఁడున్
క్షణమయినన్ వసింపనని చాటుచునుందురు నిన్నుఁ గూర్చి ధీ
మణు లిపు డేమి కాలమహిమంబున నీ విటులైతి భార్గవీ!

విప్రులు ధర్మవేత్తలు వివేకులు నీకు సహత్తులేమి లో
భృత్యప్రతిహాస్యమానులు దురాగతు లజ్ఞులు మిత్రులేమి నీ
వప్రతిమాన శేముషి వనార్యచరిత్రవుగావు నీకు నీ
చప్రసనత్వ మేమిటికి సంఘటిలెనో కదవమ్మ భార్గవీ!

కలుషము లేనిదానవు వికారములం గనఁబోనిదాన వ
ర్థులకు సహించుదానవు సుధల్ గొనిపోవు జూపెడిదాన వన్నిటన్
గలిగినదాన వున్నతులు గాంచినదానవు నీకునిట్టి నీ
చుల పరిసర్పణం బెటులు సోకినదో కనరాదు భార్గవీ!

జలజవుగానఁ దగ్గణము సంధిలె నీకని కొందఱాడు ర
ప్పలుకులు విశ్వసింపఁదగువాటివి గావు తలంచి చూచినన్
జలజము గాదె రత్నము నిశాకరుఁ డప్సరి తెందఱెందఱో
జలజులుగారె నీ సహచరుల్ మున్వారి కద్దె భార్గవీ!


నేమకతోడఁ దా ననుభవింపక పోరాకవాని కీయఁ జే
యూడిక నిన్ను బంధమున యుంచు సదా సపద్వైచు నిర్గళ
ప్రేముల మానదూరుల వివేకవిహీనుల నాశ్రయింతు వీ
జాడ భవత్స్వభావగుణసంభవమా మతిహీనమో భార్గవీ!

అవగుణ నంచు నాయికము లైన విచిత్రములంగను సర్వజం
తువులను ముంచి తేలిచెడి న్యాయచరిత్ర నటించు నిన్ను సా
ధువులు స్పృశింపకుండిరను దోషము నేని మనంబులోన నొం
దవు లవమంత నీకిది విధాత్రవిధానమొ యేమొ? భార్గవీ!

కనుఁగొనఁ గానరా వనధికారుల చెంతకుఁ జేరుచుందు వా
క్యానికిని సౌఖ్య మీయవు వికారములన్ గలిగింతు వీవు ని
ల్వనిమొడలన్ జగంబు వికలంబగు నియ్యది చూడ నద్భుతం
బనునటు దోఁచె నీచరిత మన్యదురాపముగాదె భార్గవీ!



కుర్తాళం జలపాతము



బుద్ధగయాలోని ప్రధాన దేవాలయము

ఉగాది కానుకలు

3

సెట్టి లక్ష్మీనరసింహము గారు

నుక లన్నవి మన దేశములోఁ బూర్వకాలమునఁ గొన్నికొన్ని సమయములందే కొందఱకు కొందఱకే యిచ్చుచుండిరి. ప్రభుసందర్శన సమయములందుఁ బ్రజలు పెట్టుడియలుపాలు, వివాహకాలములందు బంధువులు చదివించు కట్నములు, విద్యాసమాప్తివేళలందు శిష్యులు సమర్పించు గురుదక్షిణలును దృష్టాంతములు. అవియన్నియు సముచితములైన కానుకలు. ఇప్పటివన్నో, యట్టియౌచిత్యమేమాత్రమును గనఁబడదు. దేశకాలపాత్రము లెఱుఁగని కానుకలు కొన్ని పాశ్చాత్యదేశపద్ధతులనుబట్టి మనకు వచ్చినవి. అట్లు వచ్చినవే యుగాదికానుకలును.

ఏవంవిధములైన భావములను వెల్లడించుచు, చెన్నపురముననున్న తన యున్నతసౌధమందలి యొక మీఁదగదిలోఁ గుర్చీపైఁ గూర్చుండి వరదరాజమొదలి తన మిత్రుఁడైన బలరామపిళ్లెతో సంభాషించుచుండెను.

మొదలి బంగారుపిచ్చుక. (బంగారుపిచ్చుక యన్నది నేతిబీరకాయ సామ్యము కాదు.) పట్టణములో నతని తండ్రి బట్టలవ్యాపారముచేసి దిట్టముగా డబ్బు సంపాదించి మరణించెను. మొదలి యేకపుత్రుఁడు. ఆతనియక్క తాయారు పెంపకమునకు వచ్చినది. ఆబిడ తండ్రినాఁటనే వివాహితయై కాఁపురమునకు వెళ్లెను.

మొదలి బ్రహ్మచారి; ఇరువదియైదేండ్ల యీడు. పిళ్లె యంతకంటె కొద్దిగా పెద్దవాఁడుగాని, యతనికిని పెండ్లి లేదు. వారిరువురును బాల్య స్నేహితులు; పచ్చయప్ప కాలేజిలోఁ జిన్నతరగతినుండియు సహాధ్యాయులు. శ్రీరోదక న్యాయమున కుదాహరణప్రాయముగాఁ దిరుగుచున్న వారికి కృష్ణార్జునులన్న పేరు వచ్చినది. పిళ్లెకు చెల్లెలు పదునాఱేండ్ల దున్నది; ఆమె పేరు సుభద్ర. లోకులు పెట్టిన పేరులు సార్థకములగు యోగ మున్నదేమో!

అక్క తాయారు గాక, మొదలికిఁ గల చుట్టపక్కములు పెదతండ్రి పినతండ్రుల కూఁతులు, పెదతల్లి పినతల్లుల బిడ్డలు, వారిసంతానము, పుట్టివచ్చినవారు గాక పుట్టఁబోవు మంద యున్నారు. వారందఱివి పేదసంసారములు. తాయారు వచ్చిన కాలమునాఁటికి మొదలి బాల కందసామిమూఁతు బరిగేకాని, యిటీవల యతని స్థితియుఁ గొంత చితికినది. మొదలి ప్రేమపాత్రుఁడో, మొదలి బంధువులు ప్రేమగలవారో యైయుండవలయును. ఉగాది యుగాదికిని వా రతనికిఁ గానుకలు పంపించుచుండిరి. తండ్రిగతించిన యనిమిదేండ్లనుండి యొక్క యుగాదికైనను గానుక పంపని యొక్క బంధువైనను లేకుండెను. "తమ్ముఁడు వరదరాజు మొదలికి", "మఱఁది వరదరాజు మొదలికి", "బావ వరదరాజు మొదలిగారికి", "అన్న వరదరాజు మొదలిగారికి", "మేనమామ వరదరాజు మొదలిగారికి", అని యీ విధముగా వారివారి బంధుత్వములకుఁ దగినట్లు మీఁదఁ గాగితపుముక్క లంటించి బంధువు లతనికిఁ బంపిన యుగాది కానుకలతో నిప్పటి కొకబీరువా నిండి, రెండవ బీరువా యవసరము పడినది. కానుకలకు మాఱుకానుకలు పంపుట మర్యాద; విధి. అక్కలకుఁ, జెల్లెండ్రకు, బావలకు, మఱఁ

దులకు, అన్నలకు, తమ్ములకు, మేనల్లుండ్రకు, మేనకోడండ్రకు మొదలి యుగాది కానుకలు ద్రవ్యరూపముగాఁ బంపుచుండెను. తనస్థితికిఁ దగినట్లు తాను బంపవలసి వచ్చినందున, మొదలి యందుకొనుచున్న యుగాది కానుకల కంటెఁ బంపుచున్న కానుకల విలువ దశగుణముగాను, గొన్ని యెడల శతగుణముగాను దేలుచు వచ్చినది.

ఆనాఁడు ఫాల్గుణబహుళ ద్వాదశి; అయినను రావలసిన యుగాదికానుక లన్నియు వచ్చి చేరినవి. అవి పిల్లికిఁ జూపించు సందర్భముననే మొదలి తన యుపన్యాసము మొదలిడెను:

"బలరామా, 'ఏండ్లాదికొకసారి పేరయ్యదెబ్బ'యని తెలుఁగు దేశమువా రనుచుందురులే. అదే మాదిరిగా నున్నది యీ యుగాది కానుకల యాచారము. ఇది యెక్కడ నుండి వచ్చినదయ్యా, మనకు? పెండ్లియనియా, పేరంటమనియా? ఎందుకువచ్చిన కానుక లివి? చూడు, కన్నులెత్తియొకసారి. ఇవి యుగాదికానుకలంట! హా హ్హా హ్హా! ఉగాది నాలుగుదినము లున్న దనఁగానే యీచెత్తనా నెత్తినివేసి మొత్తినారు. చూడవయ్యా, చూడు. చూచి, నీకు నావలె బంధువులు లేకపోయినందుకు సంతోషించు. బావలు, మఱఁదులు, మేనల్లుండ్రు, మేనకోడండ్రు లేక నీవు సుఖపడినావు. ఇవి యన్నియుఁ గలిసి, పట్టుమని పది రూపాయిలు చేయునో, చేయవో? ఎందుకును పనికిరాని యీతుక్కుకు మాఱుగా నేను నాలుగువందలో, యైదువందలో చదివింపవలెను," అని మొదలి తన చీకాకును దెలిపెను.


'తుక్కు', 'చెత్త'యని యతఁడు నామకరణముచేసిన యీ వస్తుసముదాయము వ్రాఁతబల్లమీఁదఁ గుప్పగాఁ బడి యున్నవి. వానివంకఁ జూచి పిల్లి చిఱునవ్వుతో, "వరదా, ఏమి, యీవస్తువులకువచ్చిన లోపము? భేషుగా నున్నవి. సంతోషించుటకు మాఱు చిట్లుబుస్సు లాడుచున్నావు. ప్రతిసంవత్సరమును బంధువు లిట్లు నిన్ను మఱవకుండ ఉగాదికానుకలు పంపుచుండుట యెంతటి యదృష్టము?" అనెను.

"ఆవస్తువులకు వచ్చిన లోపమును లేదు; నీతెలివికి వచ్చిన లోపమును లేదు," అని మొదలి పరిహసించెను.

ఊరడింపుగా పిల్లి: "కానుకలవిలువ ఖరీదుఁబట్టి కాదు చూచుట. 'పత్రం పుష్పం ఫలం తోయం'—"

"చాలు,చాలు;నీచదువు చాలించు. కానుకలవిలువ దేనిఁబట్టి యాలోచింతువో యాలోచించి, నామేనల్లుండ్రు, నామేనకోడండ్రు, వారి తలిదండ్రులు, నాకుఁ బంపిన యీ యుగాదికానుకలలో పట్టిచెత్తయుఁ, దుక్కును గాక పనికి వచ్చు వస్తువొక్కటైన నున్నదేమో గాలించి వెదకి చూపింపుము."

"పనికి రానీ, రాకపోనీ. అది ముఖ్యము కాదు. వారికి నీమీఁదఁగల ప్రేమయే కావలసినది. ఉగాది కానుకలు పంపు ప్రేమగలచుట్ట మొక్కఁడును లేఁడుగదా యని నేను దుఃఖించుచుందును. నీకు సంతోషము కలిగింపవలయు నన్నదే యీయుగాదికానుక లన్నిటి యుద్దేశము. మాటవరుసకు, ఈమేజోళ్లి జత—"



"టపటపాల చెప్పులుతప్ప నిండుజోళ్లు తొడుగని నాకు మేజోళ్లేల, గ్రుడ్డికంటికి సులోచనముల లాగున?"

"అయినను—"

"అయినను, ఏమిచేసికొమ్మందువు? పోనీ, రాత్రులు పరుపున్నప్పుడు వెచ్చఁదనముకొఱకుఁ దోముగుడ్డను వలయు నన్నను, నాకాళ్లకుఁబట్టనియంత బిగువు. ఇట్టిజతలు పదు నేడున్నవి: అన్నియు ఉగాది కానుకలు."

"ఆలాగునా?—మఱి, యీమంగలికత్తి? మంచి వాడిగా నున్నదే?"

"సొంతక్షౌరము చేతఁగాని నాకు మంగలికత్తి యెందుకు, గొంతుక కోతకు? ఈ బంధువు లందఱునుగలిసి నాకు జేయఁదలఁచుకొన్న తిరుక్షౌరమున కిది సూచకము కాఁబోలు! మంగలివాని కిచ్చి దానితో క్షౌరము చేయు మంటిని; తెగదు! చౌకపాగురకమఁట! ఇట్టివి పదునాలుగున్నవి. అన్నియు ఉగాది కానుకలు."

"మఱి, యీసబ్బుముక్కలో? నీవు సబ్బు వాడుక చేయుదువు గదా?"

"అవి సబ్బుముక్కలు కావు; సున్నపు ముద్దలు. పెట్టెమీఁది పేరుచూచి భ్రమపడి మొగముపై రుద్దుకొని చూచినాను. మొగమెల్లఁ బొక్కి, తోలుకమూడి, వారము దినములు బాధపడవలసివచ్చినది. ఈసబ్బుతో నుతికిన యుడుపు లెంతో గట్టిబట్టలైనను నాలుగుదినములలోఁ దూగిపోయి పడి జల్లెడయాకారమును బొందును. గుజిలీబజారులో నాలుగణాలు పెట్టెఖరీదు. ఇట్టిసబ్బుపెట్టెలు నాలుగు దొంతులున్నవి. అన్నియు ఉగాదికానుకలు."

"మఱి—"

"బలరామా, మఱిమఱియన్న పాట యేల పాడెదవు? ఈ యపభ్రంశపు, దౌర్భాగ్యపు, నిరర్థకపు,నిష్ప్రయోజకపుఁ జెత్తలోఁ బనికివచ్చు వస్తు వొక్కటియు లేదు; నా మాట నమ్ము."

"అట్లే కానిమ్ము. ఐన నేమి? నే నింతకు ముందే చెప్పి యుంటిని. కానుకలవిలువ ఖరీదుఁబట్టి చూడము. నీబంధువులు నిన్ను మఱవలే దన్నందులకే యీ యుగాది కానుకలు నిదర్శనములు."

"నన్ను వారు మఱవకుండుటకుఁగాదు; వారిని నేను మఱవకుండ జ్ఞాపకార్థము పంపిన నిదర్శనములన్న యెడల సరిగా నుండును. ఒకప్పుడు నేనును సినతెనే నుత్తమముగనునై, యుగాదికానుకల పేరిటి యుపయోగకరవస్తువుల బంధువులకు నాయొడలఁగల యవ్యాజప్రేమకు సూచకములని నమ్మి సంతోషించుచుంటిని. నిజముగాఁ బ్రేమగలవారే ప్రయోజనకరములకుఁ గాని శ్రద్ధపెట్టి, చౌకవైనను నా కుపయుక్తములగు వస్తువులు వారు కొనియుండరా యన్న నాలోచన యిటీవలఁదట్టి, నా కందలి యథార్థ్యము బోధపడినది. నాసౌఖ్యమును గూర్చిన తలంపే లేకుండ, వెట్టితీర్చుకొనుటకుఁ గొన్న వస్తువులేకాని ప్రేమతో నించుక సంబంధమే లేదు. ప్రతిసంవత్సరమును నాసంపాదన బడయుచున్న బహుమతులు నిరుపయోగములు, క్రొత్తసంవత్సరము మరల వచ్చినదని నా బంధువులు నాకుఁబంపిన జ్ఞాపకచిహ్నములే యీ యుగాది కానుకలని నమ్ముము."

"అయ్యో! ఏమి, వరదా, యట్లనెదవు?"

"అట్లు కానిచో, నీ మొగము మఱి యెట్లనుమందువు? ఒక నేఁడా, రెండేండ్లా? ఎనిమిది యేండ్లనుండి జరుగుచున్న భాగవతము."

పల్లి కొంచెముసేపు మౌనము వహించి, కొంత జంకుచు, "వరదా, రాత్రి నాటకమునకు పోయినాము. నిద్రలేక నీకుఁ గొంత చీకాకుగా నున్నది. మామూలుగా కులాసాగా నుండువాఁడవు—"

"చీకాకుచేతఁ జెప్పుచున్న మాటలుకావు; నిశ్చయముగాఁ జెప్పుచున్నాను, విను. ఈయుగాదికి నేను నా బంధువుల కొక యుత్తరము తప్పగాని యేమియును బంపఁ దలఁచుకోలేదు," అని మొదలి బల్లి గుద్దెను.

"చేచే! అది న్యాయము కాదు."

"బలరామా, న్యాయము కాదనుచున్నావు; బాగుగా వినుము. పైసా పంప నంటనే కాని బహుమతులు పంప నవసరములేదు."

"అట్లయినచో సరిగా. ద్రవ్యమునకు మారుగ తగిన బహుమతులు ఇంక నిచ్చెను. తెచ్చేమి?" అని పిల్లి మనస్సమాధానము చేసికొనెను.

"తగిన బహుమతులే ఇంపెదను," అని మొదలి ఇష్టు బిగించి, "ఈ భ్రంశపు, దౌర్భాగ్యపు, నిరర్థకపు, నిష్ప్రయోజకపు చెత్తవస్తువులు వెదకికొనెదను," అనుముగించెను. పిల్లి ఏమోయనుటకు నోరు తెఱువఁగా మొదలి యడ్డు వచ్చి, "బాలామా, నీవును నాతో రావలెను సుమా. ఇద్దఱమును గలిసియే బజారుకు వెళ్లుదము. ఈ మధ్యాహ్నము నీకుఁ దెలుపియే కదా?" అని యడిగెను.

"తప్పక... కాని వరదా, ఏమి యీ యసందర్భము? హాస్యమున కనుచున్నావా, సత్యమా?"

"హరిశ్చంద్రుఁడు సహా యింతకంటె సత్యమైన వచనమున్నఁడును బలుక లేఁడు."

అట్లయిన రానని పిల్లి నిరాకరించెను. ససేమిరా రాను, రాను, రానని మొదటి జిగిలముగా నారంభమైన యీ నిరాకరణము నిముసముగా నైను సమిమమైనను నిలువ లేదు. పిల్లి మనోబలమునకంటె మొదలి దే హెచ్చయినది. "ఇదియు నొక వినోదము గదా?" అని మొదలి పిల్లికుఁ గన్నులు తుడిచెను.

"సరిగే, వచ్చెదను. హాస్యమాడుచున్నావు గాని, నిజముగ కట్లు చేయునన్న నమ్మకము నాకున్నది. వచ్చెదను గాని," అని పిల్లి తన జేబులోనుండి రెండు తెల్లని బిళ్లగుళ్లవంటి మాత్రలు తీసి, "ఇవి నోటిలో వేసికొని కొంచెము నీరు త్రాగుము," అని చేయి చాఁచెను.

"ఇవి యేమి?"

"నీమాట నేను వినుచున్నాను గనుక నామాట నీవు విన వలయును. నీకన్నులు బరువుగా నున్నవి. నిద్ర లేమిచేతఁ దలనొప్పి పుట్టి నీకుఁ జీకాకు కలిగినదనుట నిశ్చయము. ఈయుదయమున నేను రెండుమాత్రలు వేసికొనఁగా, మంచి కులాసాగానున్నది నాకిప్పుడు," అని పిల్లి తెలిపెను.


"మంచి కులాసాగానే కనఁబడుచున్నది నీ ముఖారవిందము!"

"వెక్కిరింతువు గాని, వేసికొమ్ము ముందట మాత్రలు," అని పిల్లి పట్టుపట్టెను.

మిత్రుఁడు తనతో రావలెనన్న కోర్కె బలముగా నుండుటచేతను, నిజముగా రవంత తలనొప్పి యుండుటచేతను, మొదలి కొంత వెడనవ్వుతో మాత్రలు పుచ్చుకొని, "ఇవి నేను వేసికొన్న యెడల, మధ్యాహ్నము నీవు నాతో వచ్చి, వస్తువులను గొనుటలో సాయపడి, కొన్న వస్తువులను గూర్చి నేను చెప్పిన పనులన్నియుఁ జేయుదునని చేతిలోఁ జేయి వేయుము," అని కుడి చేయి చాఁచెను.

అవిఘ్నముగా వారియిరువురకు ప్రమాణముతోడి యొడంబడిక జరిగినది.

మధ్యాహ్న భోజనానంతరమున మిత్రులిరువురును ట్రాము బండిమీఁద చీనాబజారునకు వెళ్లి యచ్చటి పరిసరములఁ గల షాపులమీఁదఁ బడిరి. మొదలిచేతిలో నతని బంధువుల పేరుల జాబితా యుండెను. జాబితా విప్పి మొదలి మొదట



నిలువఁబడిన చోటున కెదుట నొక బంగారు నగలదుకాణ మున్నది. అది చూచి, పిల్లి ముఖము వికసించెను. బాగ సయిన నగ నగదుకంటె స్త్రీలమనస్సులకు హెచ్చు సంతోషకరమని యతనికిఁ దట్టిన యూహ.

మొదలి జాబితాను జూచుచు, "మొదటిది మీనాయక్క తాంబూలము, నామెకుటుంబమును గదా? ఏమి కొందుము మీనాయక్కకు?........ఆఁ! అవును. బంగారుపంటలో తొడుగుకొను తెల్లని రబ్బరుజోళ్ళ జత సరాయముగ వలసిన కానుక. ఆమె నాకు గతమాసము మూడునాలుగు జతల మేజోళ్లు పంపినది. బాలరామా, రమ్ము; జోళ్ళ షాపునకు వెళ్లుదము," అని పిల్లిను లాగెను.

"జోళ్లా?" అని పిల్లి నోరు వెళ్లఁబెట్టెను.

"అవును. మఱి రమ్ము; కొనవలసిన వస్తువులు విశేషముగా నున్నవి" అని మొదలి తొందరపెట్టెను.

"మీనాయక్క జోళ్లు తొడుగుకొనని పూర్వాచారపరాయణురాలు కాఁబోలు! అయినను, బయటికిఁ గాలుపెట్టనియామె గనుక యామెకు [illegible] జోళ్లతో ప్రయోజన మేమి?"

"టకటకలాడుచు నిల్లు తొడుగుకొనువానికి మేజోళ్లతో నేమి ప్రయోజనమో, యట్లనే" యని మొదలి పిల్లిను జోళ్ల షాపుకడ కీడ్చుకొనిపోయెను.

"ఏ కొలత?" అన్నది షాపువాని ప్రశ్న.

"తనపాదములు చిన్నవని మీనాయక్కకు గర్వము" అని పిల్లి చెవిలోఁ జెప్పి, మొదలి గట్టిగా, "ఉన్న జోళ్లన్నిటి లోను పెద్దవి తీయుము" అని షాపువానితో ననెను.

జోళ్లపొట్లము తనచేత మొదలిపెట్టినప్పటి పిల్లి ముఖమునకు ఛాయాపటము తీయవలసినదే. తొందరపెట్టుచు ముందర నడుచుచున్న మిత్రుని వెంబడి మేఁకపిల్లవలె నంటఁబడి పోవసాగెను.

మొదలి: "బాలరామా, పొట్లము పిడిపోవుచున్నట్లున్నది. దారము కొనవలయును; జ్ఞాపకమునకుఁ దెమ్ము. ఇఁక మా కందసామి బావగారికి........ దొరచుట్టలు కొందము, రమ్ము."

"ఆయనకు చుట్టయభ్యాసమున్నదా?"

"పొగాకు పేరు విన్నంతనే యతనికి రెండు దినములు [illegible] యున్నమును నమలమగును. నూతన గ్రాడు చుట్టలపెట్టె యొకటి కొందము రమ్ము."

సలహానుబోధించిన పిల్లి వాక్యములు బూడిదలో బోసిన పన్నీరువంటివైనవి; చుట్టలపెట్టె కొనుట జరిగినది.

"ఇఁక మీనాయక్క సంతానముమాట. చివరవానినుండి మొదటివానికిఁ బోవుదము. అందఱికంటె కడసారి వాఁడు సుందరము; ఐదేండ్లవాఁడు [illegible]కము. వానికొఱకు పుస్తకము కొనియెదను," అని మొదలి యనెను.


పిల్లి కొంతసేపాలోచించి, "అవును-రంగులబొమ్మల పొత్తము"; అని యేదేమో చెప్పుచుండఁగా, వేదాంతసారమన్న పుస్తకము మొదలి కొనివచ్చి యతని చేతఁ బెట్టెను. జోళ్ల పొట్లమును జుట్టలపెట్టెయుఁ గలిసి యెంతబరువో, పుస్తకమొకటిబరువు; వేదాంతమంతయు నడియఁ గట్టఁగా దగిన [illegible]చేతఁ గాఁబోలు!

"బాలరామా, పుస్తకములకొట్టులో నున్నాము గనుక సుందరమునకుఁ బెద్దది సులభముగా నర్థమగు నేదియో గ్రంథమే కొందము. అది రమారమి నేఁడేండ్లట...... దానికొఱకు పాకశాస్త్రమును గొనియెదను. ఇదంతయు [illegible] పనికిరావచ్చును........ అరవ గ్రంథము గాక తెలుఁగుదే కొనియెదను. అందఱును తెలుఁగువారమైనను గట్టిగా నిచట తెలుఁగు నేర్చుకొనునేమో యెవరు చూచినారు?" అని మొదలి మఱియొక పుస్తకమును మిత్రునిపైఁ బడవైచెను.

"సరిదా, నీ వేమి గాడిద ననుకొనుచున్నావా? చాకలవాఁడు—"

"బాలరామా, నేను చెప్పిన పనులన్నియుఁ జేయుటకుఁ బ్రమాణము చేసినావు; మఱచిపోకుము...సుందరముఁ దాఁటినవారు ఆఁడువారు అయినారు. ఆ పిల్లవారు మీనాక్షి, నాంచారు, రామసామి: పది, పదునాలుగు పదునెనిమిది యేండ్ల

వారు. ఏమి కొనుమని నీయుద్దేశము, వారికొఱకు?” అని మొదలి యడిగెను.



“ఇకదా నేనేమి గాశిదవనుకొనుచున్నావా”

పిళ్లకు మరల నిమ్మకముతో ధైర్యము కలిగినది. మొదలికి మనస్సు కరఁగుచున్నదని యాతని యాశ. చేరువను బొమ్మల దుకాణ మొకటి యుండుట చూచి యాతఁడు, పెద్ద దొరసాని బొమ్మ—” యనెను.

“భేష్! బాగుగా చెప్పినావు. అదిగో తగిన కానుక, రామసామికి......కాని దాని నతఁడు చెల్లెండ్ర కిచ్చునేమో? అది వలదు...పొడుగుపాటి చేతికఱ్ఱ...ఊఁహూఁ! అదియు వలదు. దానిని తండ్రి తీసికొనవచ్చును...... చత్వారపు జోడు కొందము. అది వానికి మఱి యిరువది సంవత్సరములపైని బనికి రావచ్చును. మా కందసామి బావగారిది దగ్గఱచూపు గనుక, ఆయనకు వేఱువిధమైన సులోచనములే కాని చత్వారపు జోడు పనికిరాదు. మీనాక్షికి...పదియేండ్లది గదా?...మఱకాళ్ల జత. నాంచారుకు......ఆఁ! మంగలి కత్తి. ఈకాలమున దొరసానులు మంగలకత్తులు వాడుక చేయుచున్నారంట! రమ్ము మఱి; ఇవన్నియుఁ గొనవలసి యున్నది.”

పిళ్లె, “మంగలికత్తి మీ బావగారు వాడుక చేసికొందురేమో సుమా,” అని యెగతాళిగాఁ బలికెను.

“ఆ భయము లేదు. ఆయనయు నావలెనే మంగలి చేతికి జుట్టునిచ్చువాఁడే. స్వంతక్షౌరము చేసికొనునా, కత్తి గంట్లకు సున్నపుబొట్లు పెట్టుకొని పీరులపండుగ వేషము క్రిందఁ దయారగును,” అని నవ్వుచు మొదలి పయిని వివరించిన వస్తువులన్నియుఁ గొని పిళ్లె చేతి కిచ్చి, “బలరామా, భద్రము! పుస్తకములు చంకఁబెట్టుకొని మఱకాళ్లు కుడిచేతిని బట్టుకొనుము. ఇక్కడకు మా యక్క కుటుంబము ముగిసినది. ఇఁక మా పెదతండ్రి కూఁతురు రంగనాయకి కుటుంబము. ఆమెకును, ఆమె మగనికిని గలిపి యేఁబది రూపాయిలు మామూలు........ఏఁబది వీణ తీఁగెలు కొని యిప్పుడు పంపెదను,” అనెను.

“వారియింట వీణ యున్నదా?”

“వీణ కాదుగదా తంబురా కొయ్యయు లేదు. వారి కూఁతు లయిదుగురకు—”

“అయిదుగురే! మగపిల్లలో?”

“లేనే లేరు. పంచకన్యలలాగున నయిదుగురు కొమార్తలే కలిగినారు. వారిలోఁ బెద్దది పదునాల్గు సంవత్సరములది. దానిని నాకుఁ గట్టిపెట్టఁ జూచుచున్నారు. నాంచారును జేసికొందునని మా యక్క తా నూరాశపెట్టుకొని యున్నది. దానికొఱకే మంగలి కత్తి కొన్నాను: మాంగళ్య సూచకము. పక్షపాతము లేకుండఁ బంచకన్యలకొక్కరకపు వస్తువులే పంపవలయును......అవిగో, అక్కడ వ్రేల గట్టి యున్నవి, పట్టగూండ్లు; వానిని గొందము.”

“రామచిలుకలా, గోరవంకలా వారు పెంచుచున్నవి?”

“రాత్రులజోలపాటలు పాడుటకు దోమలే వారు పెంచుచున్నవి. పిట్టగూండ్లు మోయలేవు; చివరనుగొనవచ్చును. రంగనాయకి కుటుంబమైనది. ఆమెతరువాతిది ముత్తులక్ష్మి. లక్ష్మియన్న పేరు పెట్టుటచేతఁ గాఁబోలు, పెండ్లి యయినవెంటనే మగఁడు వైకుంఠవాసుఁ డైనాఁడు! ఆమె కోసము పదివీసెలపసుపు, నాలుగువీసెల కుంకుమ—”

అది యొద్దుబండి. తిరువల్లిక్కేణిలో గంగనామందపము నకుఁ బోవుసరికిఁ జీఁకటిపడినది. దారిలో పల్లి చేసిన యు ...గ మేమనఁగా, బండిలోని వస్తువుల కంటించియున్న కాగి ...ముక్క లతఁడు పదిలముగా నూడఁదీసెను; ఒక్కటి ...ను మిగులనీయలేదు.

...సంచారములేని ప్రక్కసందులో బండి యాఁపించి, పల్లి ...వానితో, "నీకుఁ బెండ్లి యయినదా?" అని జంకుచుఁ ...ంచెను.

...యినది సామీ, ఆఱుగురుపిల్లలు."

...హో! మహాదృష్టము."

...మి యదృష్టము సామీ? పోషింప లేక చచ్చుచున్నాను."

...గో, ఇది తీసికొమ్ము" అని పల్లి వానిచేతిలో నొక ...పాయి పెట్టి, "ఓయీ, మీరు పట్టలేపయినను బెంచు ...న్నారా?" అని యడిగెను.

...లా సామీ? కోడిపెట్ట నొకదానిని బెంచుచున్నాము."

...య్యో! పట్టలు లేవేమి? నీకు-నీకు-నేను కొన్ని పట్ట ...ండ్లీయవలె ననుకొంటిని. ఆమీఁద రబ్బరుజోళ్లి జత ...కటి, చత్వారపుజోడొకటి, ఆపైని గొన్ని గ్రంథములు. ...ట్టు, నీవు వీణ మీటఁగలవా?"

...వాఁడు తెల్లపోయి పల్లి మొగము మిడుతుమిడుతుమని ...చెను.

...మరల: "వీణతీఁగెలు కొన్ని యీయవలె ననుకొంటిని ...కు.........నామాటలన్నియు విని నీవు నన్ను వెఱ్ఱి ...త్రినుండి తప్పించుకొని వచ్చినవాఁడ నేమో యని ...మానపడుచుండవచ్చును. నేను వెఱ్ఱివాఁడను గాను. జెట్కా... గొప్పయాపద సంభవించినది."

డొకఁడు ...ప్ర, పాపము! నాకు నిండ విచారముగా నున్నది

పిల్లవైఖరి చ

డించుచుండెనయేమనఁగా, ఈబండిలోని వస్తువు లన్నియుఁ

అటుతరువా ...హితులకు ఉగాదికానుకలుగా నిచ్చుటకు

వివరించు ...ను. కొన్నితరువాత, ఆస్నేహితు లందఱును

నది. ఆ ...రని తెలియవచ్చినది."

"రామరామరామా! అందఱు నొక్కమాటే? ఏలాగున సామీ?"


"రెయిలుబండ్లు తిరుగఁబడినవఁట!"

"ఎక్కడ సామీ?"

"కుంభఘోణములో.........అందుచేత ఈవస్తువుల యవసరము నాకు మఱి లేదు. వీనిని జూచుటయు నాకుఁ గష్టముగా నున్నది: నాయాపద కివి జ్ఞాపక చిహ్నములుగా నున్నవి."

"అయ్యో! సామీ."

"ఓయీ, విచారింపకు. దైవఘటన! ఎవరు తప్పింపఁగలరు? నాదుఃఖము పోఁగొట్టఁదలఁచితివా, యీబండిలోనివస్తువులు నీవు తీసికొనిపొమ్ము. నీభార్యయు, బిడ్డలును వీని నెందుకైన నుపయోగింపవచ్చును; లేదా యమ్ముకొనవచ్చును. ఇందులో చుట్టలపెట్టె యొకటి యున్నది. దొరలు కాల్చు చుట్టలు. ఏమందువు?"



బండిలోనికిఁ దొంగిచూచి, "హాస్యమా, సామీ?" అని బండివాఁ డడిగెను.

"హాస్యము కాదు. ఈవస్తువులు మఱి నాకన్నులం బడ రాదు. ఇవి నీకు రేపటియుగాదికిఁ గానుకలు; ఇంటికిఁ దోలుకొని పొమ్ము. ఇదిగో"

పిల్లబండి దిగి, "మఱియొక రూపాయి."

"దండము సామీ" అని బండివాఁడు బండి దడదడలాడించుకొని పోయెను.

* * * *

ఉగాదినాఁటి యుదయమునఁ దొమ్మిదిగంటలకు పిల్ల మొదలిమందిరమునకు వెళ్లఁగా, నవ్వుమొగముతో మొదలి మిత్రునిఁ బలుకరించెను.

"బలరామా, నామాట త్రోసివేయవని నేను మొదటి నుండియు నమ్మినాను. ఏమి జరిగినది? ఉగాదికానుక లిచ్చిన తరువాతివినోదము చూచినావా?"

ఎఱ్ఱవాఱిన మొగముతో పిల్ల, "వరదా, నన్ను క్షమింపుము. నేను ముత్యాలపేటకుఁగాని, చాకలిపేటకుఁ గాని వెళ్లనేలేదు. నీవు చెప్పినట్లు చేయుటకు నాకు మనస్కరించినది కాదు" అనెను.

"ఆఁ" అని మొదలి నోరు వెళ్లఁబెట్టి, "మఱి నా వస్తువులో? ఉగాదికానుకలో?"

"వానిఖరీదు నేను నీకు ముజరా యిచ్చుకొందును. అవి యన్నియు బండివాని కిచ్చివేసినాను."

"ఏమి—ఏమిచేసితివి ? ? ? ? ? ?"అని మొదలి పెద్ద గొంతుకపెట్టి యడిగెను,

"బండివాని కిచ్చివేసినాను."


"అన్నియునా ? ? ? ? ? ? "

"అన్నియును; అవి వాఁడు పుచ్చుకొనుటకు రెండురూపాయలు దక్షిణకూడ సమర్పించినాను—ఇఁక నేఁటితో మనమైత్రి కంతమే కాఁబోలు!" అని పిల్ల లేచెను.

నిశ్చలదృష్టులతో నిశ్చేష్టుఁడై నిమిషమువఱకును మొదలి నిలిచియుండుటచేత పిల్ల యూహ నిశ్చయమైనట్లే కనఁబడినది. అటుపిమ్మట, హఠాత్తుగా, అతని మొగమునుండి కోపము మాయమైనది. కన్నులు మెఱయసాగినవి. పెదవులు కదలఁజొచ్చినవి. చిఱునవ్వు మొలకెత్తినది. చిఱునవ్వు నిండునవ్వుగా తేలినది. నిండునవ్వు వెఱనవ్వుగాఁ బరిణమించినది. వెడనవ్వు పెనుబొబ్బ యైనది. మఱల కుర్చీమీఁదఁ బడి యతఁడు ప్రక్కలు పట్టుకొని పకాపక, పకాపక పకాపకమని బొబ్బరించెను.

దిగ్భ్రమచెంది పిల్ల కొంతకోపముతోఁ గొంత విన్నఁబాటుతో, "ఏమి యుందలి కిటుకు?" అని యడిగెను.

"నన్నడుగకు; నేను చెప్పలేను, నాకుఁ దగిన ప్రాయశ్చిత్తము జరిగినది," అని మొదలి కన్నులు తుడుచుకొనుచు



లేచి, "బలరామా, లెమ్ము. భోజనమునకు వేళ యైనది. ఇది యుగాది పండుగ. ఉగాదివిందు నీకు మాయింట. నీవలన నాకుఁగలిగిన సంతోషముకంటె గొప్ప యుగాదికానుక యేముండును? నీవు లోనికి వెళ్లి స్నానము చేయుము, ఇంతలో నేను రెండు తంతివార్తలు పంపి వచ్చెదను," అని పిల్లను లోనికిఁ బంపించెను. అతఁడు పంపిన తంతివార్తలు ముత్యాలపేట కొకటి; చాకలిపేట కొకటి. అవి వట్టివి కావు; ద్రవ్యసహితమైనవి.

* * * *

పిల్లకు మొదలి చెప్పని కిటుకు నాఁటి తెల్లవారుజామున బండివాని యింటికి వెళ్లినవారికిఁ దెలిసి యుండును. వాని పెండ్లాము రబ్బరుజోళ్లు తీసి తొడుగుకొనుటకుఁ బ్రయత్నింపఁగా, రెండుజోళ్లలోను రెండు పదిరూపాయిలనోట్లున్నవి. దానిమగఁడు చుట్టకొఱకు చుట్టలపెట్టె విప్పి చూడఁగా, దానిలో రెండు పదిరూపాయిల నోట్లు. పిట్టగూండ్లలో, అట్లే తక్కినవస్తువులలోఁ, గొన్ని పదిరూపాయిలనోట్లు, కొన్ని యయిదురూపాయిల నోట్లు, కొన్ని రూపాయినోట్లు! ఆకుటుంబమునకు నాఁడు కలిగిన యానందమునకు మేరలేదు. అట్టి యుగాదికానుకలు వారియబ్బ నాఁడు, తాతనాఁడు నెఱుఁగరు.

ముత్యాలపేటకుఁగాని, చాకలిపేటకుఁగాని, నాఁటి యుదయమునఁ బదిగంటలకు వెళ్లినయెడల, అక్కడను పిల్ల తెలియఁ గోరినకిటుకు తెలిసియుండును. తపాలామూలమున నొకటి, తంతిమూలమున నొకటి, వారికి ద్రవ్యరూపమైన యుగాది కానుకలు రెండేసి యందినవి. రెండువిధములఁ బంపినవాఁడును వరదరాజమొదలియే. మామూలుకంటె ద్విగుణముగా వచ్చిన యీయుగాది కానుకలను జూచి, తన పెద్దకూఁతును మేనమామకు పెండ్లి యొనర్చుటకు నిశ్చయించినాఁడని తాయారు సంతోషించినది; రంగనాయకియు నట్లే సంతోషించినది.

చదువరులారా, మీకును ద్విగుణములైన యుగాదికానుకలు కలుగును గాక!

గీ. క్రొత్తసంవత్సరంబు మీకుం ద్వదాప్త
జనులకు సుఖప్రదంబయి జరుగుఁగాక!
ఇట్టిసంవత్సరంబు లనేకము లిటు
మీఁద మీకుఁ గల్గుత పరమేశు కరుణ!

తాళీవని

పెనుమర్తి వెంకటరత్నము

ఈ సమున్నత తాళ భూమీరుహమ్ము - లేయుగాల నాఁటివో? యిపు డనూన
నిశ్చలాస్పందముకుళిత నేత్రములను - తలచుచున్నవి యుగయుగమ్ముల చరిత్ర!

జనని దేశమునుండి నిశ్చలత పొందు; పూర్వలౌల్యమ్ము విస్మృతి పొందినట్టి
జీవులో యేమొ? గాలి వీచినను గాని - పలుక నే పల్క వీరహ ప్రణయమేమొ?

ఈ యుగయుగాంతజీవు లెన్నెన్ని మార్గ - ఆశలను బెంచుకొనిరో! దిగంతములకు
ప్రాకలేనిమానసల తలపై ధరించి - ఇల నిలఁబడు శీతోష్ణములు సహించి!



వేలూరి శివరామశాస్త్రి గారు

[చిత్రకారుడు: అడివి బాపిరాజు గారు, బి.ఏ.]

౧

కొందఱు జన్మము ఉపోద్ఘాతము లేక వెలువడదు. కొందఱు తల్లిని లంచమిత్తురు. కొందఱు ఆత్మసమర్పణ మొనరించుచు తల్లిని గూడ సర్పింతురు, మఱికొందఱు ఏదో చెప్పవచ్చి ఊరకున్నటులు చచ్చి ఊరకుందురు. ఇంకొందఱు తండ్రికిని, మేనమామకును పరలోకమునుండి జాబులు గొనివత్తురు. కసుగందులు కొంద ఱేటులు కొంతమందితో సంయోగ వియోగములు చేసి వారి ప్రయోజనము పలాములు చేయుదురు. ఇట్టి చిలిపవా రరుదు కారు.

ఆశ గర్భములో పడినది మొదలు తనస్వాత్వమును కేటాయించుకొనుచునే యుండెను. తాను గర్భమున జాగరిల్లి తల్లిని నిద్రింపజేసెను. తీగ చెట్టును వంచినట్లు తల్లిని వంచివేసెను. ప్రతిభాశాలుర కది స్వభావము. తుద కాశ జన్మించి తల్లిని దక్షిణ పుచ్చుకొనెను.

ఆశకు తల్లి లేదు. గోవిందునకు భార్య లేదు. ఒకటైనను రెండుగా తోచు ఈలోపము ఆశను ద్విగుణ ప్రేమతో పెంచెను. గోవిందుఁడు ఊయెల నూఁపుచు—ఆశ కిపు డుయ్యాలగో తల్లి' అనుకొనును. నడికిరేయి ఊపఁబోయి ఉయ్యాల త్రాళ్లను జూచి, 'తల్లి ఆకాశము నుండి చేతులు చాఁపుచున్నదా యేమి?' అని నివ్వెఱపడును. ఆశ ఆకాశమును జూచెనా, అతఁ డందు స్వర్గమును చూచెను. నవ్వెనా, ఆనందాభిషేక మొందెను. ఆశ అతని వాసనల పెంపొందింపవచ్చిన ఉపకరణము.

ఆశ బడిలో పడెను. అందు పంతుళ్లు ఇద్దఱు. మొదటి పంతులకడ ఆశయొక్క చూపుడువేలు కొంత అఱిగెను. ఉన్న పిల్లలలో ఎవరివే లెక్కువ అఱిగెనో ఆశ పరీక్షించును. పంతులవేలు ఏపిల్లవేలంతయు అఱుగకపోవుటచేత అతనితో "ఆలోకకు వచ్చినంత చదువు మీకు రాదు" అనును. హారిణయింటికి వెళ్లి హారిణ తన తల్లిని అమ్మాయని పిలుచుట విని ఇంటికివచ్చి—నాన్నా! హారిణఅమ్మ నాకు లేదేమని గోవిందునితో గోఁజాడును.

ఆశ క్రమముగా పెద్దపంతులకడకు వెళ్లెను. అచట దైనందినము ఒకటావు, బుడ్డెఁడుసిరా, ఒకబలపము, ఒక పాళీయు ఆమెకు కావలసిన పరికరములు. బడిపెద్ద యగు శకులాడుఁడు అటిటులు పోవుచుండఁగా కాలుతగిలి ఆశ

సిరాబుడ్డిదొరలి చుట్టుప్రక్కల నున్నవారి పుస్తకముల మీఁద శిల్పప్రావీణ్యమును చూపుచుండును. ఆశ పరాకుగా నున్నపుడు ప్రక్కనున్న 'ఆలోక' టోపు దొంగిలించును. ఆశ పట్టుకొనఁగా ఆలోక 'ఇదుగో, పడవచేస్తాను; దీనిమీఁదెక్కి ఇంటికి వెళ్లవచ్చు' అనునుగాని తుద కా పడవ వారిమీఁద నేయెక్కి వెళ్లును. ప్రతినాఁడును బలపాలు పంచిపెట్టుచుండుటచే ఆశ యింటిపేరు బలపాలవారుగా మాఱెను. ఆశ తన చేతిలోని పలక పుస్తకములను క్రిందపెట్టినపుడు సంచినుండి కలము జాఱినేలలో పాఁతుకొని కలాలచెట్టుగా ఫలిపించుకొనును.

ఆశ క్రమముగా పైబడిలో చేరెను. కావ్యములలో విష్ణుచిత్తీయము, నైషధము, నాటకములలో మదాలస, ఉత్తరరామచరితము, పురాణములలో భాగవతము, స్కాందము, వేదాంతములలో చతుర్వేదసార సూక్తులు, యాజ్ఞవల్క్యసంహిత - ఈ మొదలగునవి చదివెను. మాతులవంశమున ప్రసిద్ధుఁడగు వీరేశ్వరోపాధ్యాయుని చాయ ఆమెయందు టీకాలు వేసినట్లు కానిపించెను.

ఉపాధ్యాయుఁడు ఆశను బడి చివర కూర్చుండఁబెట్టును. సదుత్తరములు చెప్పఁజాలని పిల్లలకు చెప్పినవారిచే దవడకాయలు బహుమతి. ఇపుడాశచే బహుమతి పొందనివాఁ డొక్క ఉపకలాపుఁడే. అపుడపుడు ఆమ్మనుహస్తస్పర్శ మాత్రఁడును, అతని లఘుచపేట ఆశయును పంచుకొందురు. ప్రథమస్థానము నాక్రమించు వారు చేయు వ్యాసంగము ఒకపోరు. అచట కజ్జాలు దొరకుచో వారు కొట్టుకొనరుగాని అవి వారికిరువురకుఁ బోరాడుచో ఘూరమచుందురు. వారు బడి విడిచినా, పరమమిత్రులు. వారు ఇంటి [illegible] స్మృతులు చర్చించి అందలి ఆచారకాండను విమర్శించుకొనుచుందురు.

౨

గోవిందుఁ డొకనాఁడు గురుములూరు పయనమైపోయెను. అచట అతనిసోదరి గంగయు, బావమఱఁది వీరేశ్వరుఁడును, మేనల్లుఁడు ముకుందుఁడును కలరు. భార్యావియోగమయిన పిమ్మట గోవిందుఁ డచటికి వెళ్లుట అదియే మొదలు. గంగావీరేశ్వరులు గోవిందుని అతిభక్తితో పూజించిరి. గోవిందున కింటికడ కూఁతు రేఁటిలో ఇచట ముకుందుఁ డేఁటులు. ముకుందుని ప్రతిపనియు అతనికి ముద్దు. మేనమామ అయిపోయెను గాని గోవిందుని ముకుందుఁడు కనిపెట్టుచో అతనిని గూఢచారిగా భావించును. గోవిందుఁ డచట కొన్నాళ్లుండి బావమఱఁది యనుమతిని గంగాముకుందులను తనయింటికి తీసికొని వెళ్లెను.

గోవిందుని రాకకు కారణము గంగా వీరేశ్వరుల కంటె లోకులు స్ఫుటముగా నెఱిఁగిరి. చదరంగ మాడువారికంటె పయివారికి మంచియెత్తులు తోఁచును. గోవిందుఁడు ముకుందునకు పిల్లనీయవచ్చెనని ఊరును నాడును మ్రోఁగిపోయెను.

ఆశాముకుందు లిరువురు కలిసి భుజించుచుండఁగా, చదువుకొనుచుండఁగా, మాటలాడుచుండఁగా, గంగ కనులపండువుగా చూచుచుండును. గోవిందుఁ డామాపునకె ఆమెను తీసికొనివచ్చెను.

ఆశాహారిణులకు మిగుల మైత్రి. ముకుందుడు ఉన్నను హారిణ ఆశను,ఆశ హారిణను విడనాడియుండలేదు. ముకుందుడు ఆశతో వాదించుచు ఓడిపోవునపుడు హారిణ అతనిపక్షము వహించి వాదమును సమాప్తిబెట్టినపుడు, ముకుందుడామెను ప్రసన్నముగా చూచెడివాడు. ఆశ స్త్రీధన మపహరింపరాదు అని అనుచుండెడిది. హారిణ తలవంచి ఆలోచించి ఏదోపని కల్పించుకొని ఇంటికి పోయెడిది. కాని అరుగుమీద కూర్చుండి చూడకయుండలేక పోయెడిది. ముకుందుడు "ఆశా! హారిణయింటికి పోదమా? అకారణముగా పరిహసించితివి" అనగా దానిని పరిహరించుటకు నీసాయమే కావలయునని ఆశ అనునది. ఆశా ముకుందు లిరువురు హారిణయింటి కేగి హారిణచేతను, వారి పెద్దలచేతగూడ గారవింపబడుచుండిరి.

కొన్నాళ్ళపైని వీరేశ్వరుడు విచ్చేసెను. వారి సమ్మేళనమే అదియొక పండువుగా నుండెను. కొలదిదినములకు భార్యాపుత్రులతో వీరేశ్వరుడింటికి మరలెను. వారలంబంపుటకుం బోలె గోవిందుడువారి ననుగమించెను. గురుములూరికి వెళ్లినపదికొన్నాళ్లకు గోవిందుడు గంగా వీరేశ్వరులతో పెండిలిమాటలు తెచ్చెను. వీరేశ్వరుడానందముతో అంగీకరించెను. గోవిందుడు నిష్క్రమించెను.

ఇపుడు ఆమగనాంతెము వీరి నెవరికి ఈ బంధము నిర్మించిరో వారు దానిని ఇసుమంతయు ఎఱుంగరు. రెండు తాంబూలములతో ఆబంధము నాగపాశ మగును. సంఘమంతయు ఆనాగపాశమునే ప్రాణముచే ధరించును. ఆహా తలిదండ్రుల ప్రేమపాశము ఎంతనాగపాశమో!

బండ్లు పాకలు పందిళ్లు వేయుచుండిరి. చాకళ్లు ఇండ్లమూలమూలల వెల్ల వేయుచుండిరి. వంటబ్రాహ్మణక్కలు పిండివంటలు మొదలుపెట్టిరి. ఈప్రయత్నమంతయు తమకొఱకే యని ఆశకును, ముకుందునకును తెలియకపోలేదు. తండ్రులు తమతో ఆప్రసంగము తేలేదు. వారును తండ్రులతో ఏమియు సంప్రతించలేదు. కాని వారు తమవిధిని ఇటులు నిర్వర్తించుకొనిరి. ఆశ ముకుందున కొకకమ్మ యిటులు వ్రాసెను:

"ముకుందా!

నానోరు మూగది; చేయి వాచాలము.నీవు నాకు బావ వగుటలో సందియము లేదు. నాతండ్రి మాత్రము నిన్నింక 'బావా' అని పిలువకుండ జేయుచున్నాడు.

వలచినవానిని పెండ్లాడవచ్చునుగాని పెండ్లాడినవానిని వలచు టెటులు? పెండ్లాడినవానినే ప్రేమింపుమని పెట్టిన బడిలో శిష్యులు పూర్వపక్షములు మొదలు పెట్టగా ఉపాధ్యాయుడు బెత్తము జాడించుచున్నాడు. ఆదెబ్బ లన్నియు వానిమీదనే వాతలు పడుచున్నవి.

మెడలోగట్టిన మాంగళ్యసూత్రమను ఉరిత్రాటిని జూచి ప్రేమ విలపించుచున్నది. బజంత్రీల బాజాలలో ఆ విలాప మెవరు విందురు?

ప్రేమప్రవాహమునకు ఒకకట్టా? రెండుకట్లా? నా మైత్రికి హారిణను కానుకగా అర్పించుచుంటిని."

ఆశ ఈయుత్తర మెపు డారంభించెనో ముకుందుడును సరిగా అపుడే ఈయుత్తర మారంభించెను.

"ఆశా!

నాకు మీతండ్రిమీదను, నాతలిదండ్రులమీదను గల ఆదరముచే ఇంకముందెన్నడును నిన్ను ఆశా అని నే పిలుతునుగాని, 'ఏమోయ్!ఏమె!ఓయ్!' అని పిలువను. కాని లోకులు నిన్ను ఉళక్కి పెండ్లామందురు. అటు లనకుండ జేసికొనుభారము మాత్రము నీది.

రోగికిని వైద్యునకును పాలే కోరిక. నాకు ఆదేశముగా నచ్చునాతనికి నామైత్రిని కానుకపంపు నీ ఉళక్కి మగడు ముకుందుడు."

ఆశ హారిణను పిలిచి ఈవిషయ మంతయు పూసగ్రుచ్చినటులు చెప్పెను. ముకుందుడు వ్రాసిన ఉత్తరమును చూపించెను. తుదకు తాను వ్రాసిన ఉత్తర మంతయు గుఱుతు తెచ్చుకొని వినిపించెను. అది విన్నంతనే హారిణ మాటాడక వెళ్లిపోయెను.

హారిణయింటిముందు పెద్దపెద్ద మంగళప్రయత్నము లారంభము లైనవి. సరిగా ఆలగ్నముననే హారిణాముకుందులకు పెండ్లి ఆయెను.

3

గోవిందునియింటి పాకలు పందిళ్లు పీకివేయఁబడెను. ప్రజలు ఏమూల చూచినను గుసగుసలు పోవుచుండిరి. గోవిందుఁడు మారుమాట మెఱుఁగఁడు. అతఁడు ఆతని బడిలో స్మృతులు నన్నింటిని తిరుగవైచి చూచెను. ఆచారముల ననుసరించి స్మృతులు మారుటయు, స్మృతులను ఒకానొక మహోన్నతవేగముతో ఆచారము అతిక్రమించుటయు ఈ రెంటికిని ఉండు భేదము నిత్యమనియు అతఁడు గ్రహించెను. అర్థహీనముగా ఆచరింపఁబడి ముప్పెటగా బిఱ్ఱబిగిసిన వివాహబంధమును జ్ఞానమునచ్చిన తనకూఁతుమెడను స్వయముగా తగిలించుట అనాచారమని అతఁడు తనలో తాననుకొనెను.

ఆశ ఎప్పటి చిఱునగవుమోముతో వాకిటి యరుఁగుపై కూరుచుండి హారిణితో అపుడపుడు ముచ్చటించుచుండెడిదిగాని అందలి రహస్య మెవరికిని యెఱుక పడలేదు.

గోవిందుఁడు ఆశతో ఒకమాటయు నాడలేదు కాని ఒకనాఁడు సాహసము సడలెను. అతఁడాశను బిలిచి యిటు లనెను: "నాకు భార్యలేని లోపము ఇపుడు కానపించుచున్నది. ఆశా! నేను లేకుండ నీబాల్యము నీభారమును భరింపలేదు. నీవు అవివాహితగా ఇంట నున్నచో నిన్నును నన్నును వెలివేయరా? లోఁగడనే దిక్కులేని కాకులము; ఇఁక మాలకాకుల మై పోదుము."

ఆశ ఇట్లు లనెను: "నాయనా! నేను తల్లిని జంపి పుట్టితిని. ఇఁక తండ్రిని జంపి బ్రదుకవలసి యున్న దేమో యని భీతి. నీవులేకుండ నేను బ్రతుకలేను. సంఘములందు చాలకాలమునుండి ఏదోకారణముచే రూఢమయిపోయిన ఒక ఆచారముకంటె యమమునకల ఒకానొకజీవి మహత్తరమైనదని నీకుఁ దోఁచనేని నీయింట నన్నుండనిమ్ము. నాయన్నము నేను వండుకొనఁగలను. నాబట్టలు నాఁతా నేనుతుకుకొనఁగలను. నాగది గూడ నీవు తాఁకనీయను. సంఘమును వెలివేసినచో నాకే హానినిమ్ము. నేను కోరునది రక్షకుఁడైన తండ్రియొక్క ఒక్క ప్రసన్నకిరణమే."

గోవిందునకు ఏమి సమాధానము తోఁచ లేదు. కానిమ్ము చూచుకొందుముగాని నాయని అని అనుకొని అచటనుండి వెళ్లిపోయెను.

కొన్నాళ్లయిన పిదప ఆశకును తనకును కొంచెమైన స్పర్శ లేకుండునట్లు ఇల్లు మొదలయినవి కట్టించెను. రాఁబోవు ఉత్సాహతరంగములతో మంగళకరంగములతో కాదు వైరాగ్యలక్షణ అనుకుండి ప్రకృతి దాల్చెను.

ఆశ తనయన్నమును తానె వండుకొనును. తన తావు తానె శుభ్రపఱచుకొనును. చాకివారు కడ తన వస్త్రములు తానె ఉతుకుకొనును. గృహోద్యానపు సోపానములనుండి తుంగభద్రలోనికి దిగి తానె నీరు తెచ్చికొనును. శరచ్చంద్రికలోని సోమలతవలె ఆశ ఆశలో ఏకాంతమున నివసించెను.

హారిణి ఇపుడు ఆశకడకు అంతగా రాకపోకలు చేయదు. ముత్తైదువలందఱకు ఆశ యనినచో కంటిలో కారము. సంఘ మంతయు ఆశపై ధర్మశాస్త్రపుమందు దట్టించి తుపాకులు బారుచేసెను. ఆశ తనలో ననుకొనును —'లోకు లందఱు స్వర్గమునకు శ్మశానమని పేరిడుచున్నారు. అట్టి శ్మశాన మనుపేరుగల స్వర్గధామముననే నే నున్నాను.'

నాలుక ఒకటేరుగ తిరుగదుగదా! లోకులు గోవిందుని పలువిధములుగ ననుకొందురు. అతని నెవరును విందులకుఁ బిలువరు. అతని గృహకృత్యము నెఱిఁగినవారు మాత్రము 'పాము కఱచినయెడల గోవిందుఁడు తనవేలు అని ఊరకుండఁడు' అని శ్లాఘించుచుండిరి. ఇటులు కొన్ని సంవత్సరములు కడచెను.

శకుంతుఁడు ఒకనాటిరేయి ఒకపాదిలో పాంచుండి, గ్రామమునకు వెలుపట నున్న దుర్గాలయమునకు

వెళ్లి ఒంటరిగా వచ్చుచున్న ఆశను వెంబడించెను. ఆచారము నతిక్రమించుచో సంఘమునకు ఎంత అలుసో కదా! అతని ఒకగుండె కొట్టుకొనును. ఒకటి ఉప్పొంగును. ఒక కాలు వెనుకకు మరొకటి ముందులకు నడుచును. మనస్సు కొట్టుకొనును. బుద్ధి నిశ్చల మగును. అతఁడీ యూటుపోటులలో ఉయ్యాలలూఁగి తుదకు ముందరికే నడచెను.

ఆశ ఈయలికిడికి వెనుదిరిగిచూచెను.

శకులాదుఁ డొకపొదలో నంతరించెను.

ఆశ మెల్లగా నడిచి యింటికి వెళ్లిపోయెను. పొదపొదనుండి చెడుపామువలె నిర్గమించి గృహోన్ముఖుఁడగుచుండఁగా వెను వెనుక నేదో శబ్దము అతఁడు వినెనుగాని అతని కెవరును కానరాలేదు. 'నాశబ్దము నే నేను విని భ్రమించియుందు' నని అతఁ డనుకొనెను. అది ఆశను కాపాడుటకు వచ్చిన రక్షకుని దండశబ్దమా?

ప్రతిశుక్రవారమునను ఆశ ఏసమయమున దుర్గాలయమునకు రాకపోకలు చేయునో శకులాదునకు వ్యాక్యావిలె. ఒక శుక్రవారమున ఆతఁడు మఱల ఒకపొదలో పొంచుండెను. ఆశ ఆలయమునుండి క్రమ్మఱుట అతఁడు కనిపెట్టెను. సమయమునకు సాక్షాత్కరించెను. ఆశ అతని ముఖమునందు వలపుదయ్యమును చూచెను. వెంటనే యిటు లనెను: 'శకులాదా! నీ తల్లి ఒంటరిగా వెళ్లుట చూచి కుమారునివిధిని నిర్వర్తింప వచ్చితివా? అటులయిన ఈపొదరింట డాఁగితివేల? ఔను లెమ్ము! కుమారుఁడు తల్లికడ దాఁగుడుమూఁత లాడఁడా?'

శకులాదుఁడు తెల్లఁబోయెను. నాలుగడుగులు ఆమెతో నడచి గమనసౌందర్యమునకు లుబ్ధుఁడయిపోయెను. మెల్లగా నిటులనెను: 'వివాహమే లేనిది నీవు తల్లివెటు లగుదువు?"

'ఓరి వెఱ్ఱినాయనా! పెండ్లికాని నీవు నీ యన్నకొడుకులకు పినతండ్రివి కావా? నీ వింకనుఎంతమందికి తండ్రివో నీ వేమి యెఱుఁగుదువు? వటబీజమున ఎన్ని వృక్షము లున్నవో యెఱుఁగవా? అనంతమాతృరూపయగు శక్తిలో ఎన్ని బ్రహ్మాండము లున్నవో తెలిసికొనవా? నే నాశక్తియొక్క ఒకశక్తిని. ఓయయ్యా! ఇఁక ముందు నడిచి నీయమ్మకు దారిఁ జూపుము.' అని ఆశ అనియెను.

శకులాదుఁడు నిర్విణ్ణుఁడాయెను. అతఁడు విధేయుఁడైన కుమారునివలె ముందు నడిచెను.



"ఆశ అతని ముఖమునందు

౪

ఒకనాఁటి సాయంకాలమున రెండు వేసడములు ఎందలతరబడి తాటాకుపుస్తకముల మోసికొని వచ్చుచుండెను. స్ఫురద్రూపియైన యొకఁడు దారితీయఁగా వానివెంట అంతలింతలైన పదిపదియేనుగురు

వచ్చుచుండిరి. అతఁడు రాజవీథిలో ప్రవేశించిన పిదప అతనిని చూచి,'ఉపకలాపా! ఎక్కడినుండి యీసామాను? అంగడి ఎక్కడ వై పెద'నని కన్నయ్యసెట్టి అడిగెను. 'ఏ దేశపు సరకు?' అని ముత్తయ్య. 'ఇది కాశీసరకు' అని రంగనాథాచార్యులు. 'అంగడి ఎక్కడ?' అని సుబ్బిసెట్టి. 'మెదడులో' అని అనంతశాస్త్రి.

'కాశీనుండి తిరిగివచ్చిన సమూటముబానమఱందలు



వలపుదయ్యమును చూచెను."

ఉపకలాపుని ఉపహాసించిరి. బాల్యమిత్రుఁడుపతాయి అతనిని కౌఁగిలించుకొనెను. గాయకుఁడు అనంతుఁడు వచ్చి ఆదేశమునందలి గాయకుల నడుగుచు కూరుచుండెను. బాల్యసఖి వారాంగన హంసీయాన వచ్చి నమస్కరించి దూరముగా నిలువఁబడెను. బాల్యసఖుఁడు రాజమల్లుఁడు లకుమయ్య అతని వీఁపు చఱచి ముందు కూరుచుండెను. రైతురాచప్ప వచ్చి దండములు పెట్టి—'మీరు చదువు కొన్న భాసలో మీవేగు ఏమంటారు?' అని అడిగెను. ఊరంతయు పండితమైనదని అందఱు సంతసించిరి.

విద్యార్థుల వ్యాసలచే చెవులు చిల్లులుపోవఁదొడఁగెను. గుజలు నునుపు దేలెను. నిమంత్రణములకు కానలసిన ంతిమించి.

కొలఁదికాలమునకే ఉపకలాపునకు వృద్ధులలో డాఁగులు తగిలెను. అవి యివి—ప్రాతస్స్నానము అయిన పిదప భంగువేయుట - మధ్యాహ్నముదాఁక శిష్యులకు పాఠములు చెప్పి అన్నప్రముంతోనే భుజించుట—సాయంకాలమున షికారు వెళ్లుట—బుష్యంతరమతముల నాస్త్రయించినూతనాచారములసాధించుట—వస్త్రమును పింజెలు పోసి కట్టక నడికట్టుకట్టుట—మోమున కుంకుమ తాల్చుట—ఈ మొదలగున వన్నియు అతని 'కాశీగుండా' చేసెను.

అతఁడు కాలుపెట్టిననాఁడే ఆశనుగుఱించి కనుఁగొనెను. అతనికి వచ్చినది మొదలుకొని చిన్ననాఁట తనతో చదువుకొన్న ఆశను చూడను ఆశ. ఆయాశ తోడనే అతఁడు మరల వచ్చెను. గోవిందుఁడు తనను పలుకరించుచో లోపలికి వెళ్లి ఆశను చూడవచ్చునని అతని యభిప్రాయము కాని అతఁడిపు డెవరికి కానిపించును? అటులు అతఁడు వారియింటిమీఁదుగా షికారు వెళ్లుచుండఁగా ఒక సుపరిచిత మయిన ముఖము కన్నులతో ఒకానొక నూతనభాషతో ప్రసంగించెను. అను కొనకయే సమకూరిన ఆశాసందర్శనమున అతఁడు నివ్వెఱపోవఁడునా? మాటలాడునా?

ఉపకలాపుఁడు నెమ్మదిగా నడచిపోయెను. అతఁడొక చెట్టునీడఁ గూర్చుండి, "ఈమె ఎవరికొఱకు ఇంత వఱకు వివాహిత కాలేదో! సంశయము లేదు: నాకొఱకు. కాళిదాసు చెప్పనే చెప్పెను :

* 'సతాం హి సందేహపదేషు వస్తుషు
ప్రమాణ మంతః కరణప్రవృత్తయః'

* సత్పురుషులకు సందిగ్ధవిషయములలో తమ చిత్తవృత్తులే ప్రమాణము.

అని. ఇన్ని సంవత్సరములనుండి ఆశ నానలెనే ఉన్నదా? నా చదువు సఫలము. నన్ను నిక్కముగా ఆశ అర్థము చేసికొన్నది. ఈశ్వరుండా! నీసృష్టికి అర్థ మున్న దే! ఏమీ? ఆశ నన్ను ప్రేమచే అభిషేకించునా?"

ఉపకలాపుడు గృహోన్ముఖుడాయెను. ఆకాశము అతనికి ఆశాముఖమండలము చూపగ గాంబోలు, చంద్రుడు [illegible]. అతని హృదయరంగమున ఒకనటి



హాల్లీసక మాడుచుండెను. ఆశ తలుపు తీసికొని అరుగు మీద కంబము చాటున నిలిచెను. అతని హృదయ రంగమున నటి ప్రస్తావన ముగించి అంకావతరణికను సూచించెను.

అతడు తోటకుకట్టల నన్నిటిని దిరుగవైచి ప్రౌఢావివాహమునకు అనుకూలములగు కారికల నన్నిటిని ఒకచో సేకరించెను.

అతడు ఆమఱునాడు మరల షికారు బయలు దేరెను. కర్ణాంతవిశ్రాంతములగు నేత్రములును, వేపాకులవలె సంపులైన కనుబొమలును గల అతని మోము నంద వేడుక ఆత్మశ్రీమ అధికరించి యుండెను. అతడు కాలుపెట్టినది వీథిమీదనైనను నడచునది ప్రేమోద్యానమున. నడుమనడుమ అతడు మనసున మూర్ఛనలలో మూర్ఛితుడగుచుండెను. ఆశాగృహము సమీపించెను. అతని కూడటి నేరు కదలెను. అతనికాలు దగ్గరపాదముతో బలుపుగా లేచి పడుచుండెను. అతడు గవాక్షమునుండి చూచెను. అతడు నిండారి వెల్లివిరియు తెల్లని చెలువు మరిగొమ్మను తెలిచి వైచెను. ఉపకలాపుని ప్రఫుల్ల ముఖసహస్రపత్రమునందలి దళదళమునను ఆశానిరీక్షణభృంగములే.

ఆశకు ఉపకలాపుడు ఛాయవలె కరగిడినట్లాయెను. 'ఈతనిలో నేను జాగరిల్లినే యుంటిని. నన్ను కులహీనగా ఇతడు తలంచునా? అటులు తలంచెనేని నాకోసమే కులహీన యాయెనని తెలియుంగాక!'

కొంతనడి ఆశ దారిని చూచును. సృష్టికి గల అశక్తికి పరితపించును. తలుపుతీసి వెలికి వచ్చును. మార్గమును చూపులచే సీమంతిత మొనరించును.

ప్రణయిజనుల ఒకదర్శనమునకును మఱియొకదర్శనమునకును నడుమగల కాలము పుణ్యకాలము. ఆన

మయమున వారి ప్రేమానురాగములు ఆడేవి. ప్రతిగాలియు పరిమళ భారమున పెండ్లినడకలు నడచును. వారి ప్రతిదృష్టియు పరస్పరదర్శనమునకు. అనుక్షణకాలమంతయు శుభకము.

వాతాయనమునుండి ... చూచుచుండి ఆశ తీరకుండ చుండెను. ఉషకలాపుడు పుష్పోద్యానములో నిచ్చుచు ఎదుట ఆశ కానరామి స్వప్నమై నిలిచిపోయెను. ఆ ఆశాసాఫల్యంగమును ... పడిపోవుచుండగా, ఆమె ఒయ్యారముగా లేచి వానిని తనవానిగ చేసి ... నిలిపెను. ఉషకలాపుడు విప్పారిన కనులతో ముద్దు ముద్దుగా ముద్దులకు నడచిపోయెను.

౫

... కపుడు ... లోకము ఉషకలాపునకు ... కపుడు ... లోకము ఆశకు తెలియనిచ్చెను. ఇపుడు దాంపత్యప్రతిగ్రహణము నకు తామే ... లకు చెందునని ఆ ... లో ఎవరికని తెలియగా లేదు.

స్త్రీజన సహజముగు గాంభీర్యము కలాపునకెట్లు వచ్చును? లావణ్య పురుష నైజము అవిష్కరించెను.

తుంగభద్రా తీరము నందలి గృహోద్యానమున నతడు ప్రవేశించెను.

నిశాంతమున మేఘములు పెండ్లినడకలు నడచు చుండెను. పులకిత యగు భూమిగంధమును వాయు వెల్లదిక్కులకుఁ బంచిపెట్టెను. రెండు మూడు మెఱపులు మెఱసి సిగ్గుపడి దాఁగుకొనెను. తెల్లవావిలిపూలచే తోరణకట్టఁబడిన తుంగభద్రాతీరమున ఒక పొదరింటి లో పెండ్లికొడుకువలె విశ్రమించెను. ఆ వావిలిపూవులు ఆ యుద్యానవనము పుష్పదాసునివలె పరచుకొనెను.

... ఆకాశమున ... తెల్లమబ్బుకొను చుండెను. వానిలోనుండి ... బయలు దేరి భూమ్యాకాశములను ఏకము చేయుచుండెను. ఆ చిమ్మ చీకటిలో ... ఆగమనము ... భూగర్భ మున నున్న ... నున్న తనప్రియుని ఆశ ... యెను.

ఉషకలాపుడు వావిలిపూలు గుత్తులు గుత్తులుగా చేర్చి ... ఆ పుష్పమునుదాయి మంతయు అన్వేషించెను. అపుడే ... గా ...

... ఆమె ... ఆమె పాదములను ప్రతి ... పరిస్ఫురిత మగుచుండెను. ఉషకలాపుడు పొదరింటి వాకిటికి వచ్చి ... నుద్య మించెను. స్వరము ... కాళ్లు కంపించెను.



రక్తము రివ్వున ప్రవహించెను. అతఁడు గద్గదికతో 'ఆశా, నీకు ఆశీస్సులు!' అని ఉదాత్తానుదాత్త స్వరిత ప్రచయ స్వరములలో అనెను.

'ఓరీ! ప్రేమచోరుఁడా! నీపేరేమి? ఇదిగో, ఉష కలాపునియిల్లు ఇచటనే యున్నది. ఓహోయి విద్యార్థులారా! ఇవీ! ఇతనిపేరు నుడువరాదు' అని ఆశ కాకులతోపాటు అఱచెను.

ఆశ అతనిని శకులుండుఁ డనుకొనెను. ఆమె చకిత పాదములతో ఇంటిలోనికి వెళ్లిపోయెను. ఆమె పరమేశ్వరుని స్మరించి తనభాగధేయమునకు వగచి శకులాదుని యమంగళము ఉషకలాపునిముఖముఁ గాంచి పరిహరించు కొందు ననుకొనెను.

ఉషకలాపుఁడు కానిపించుననుప్రత్యాశతో సమయము సముద్రమునకు పోవునదివలెఁ గడచిపోయెను.

ఆశ గవాక్షమునఁ గూరుచుండెను. బాటసారులు వచ్చుచు పోవుచు నుండిరి. 'ఆతని చూడ మఱచితినా? యీతని చూడ మఱచితినా?' యని ఆశ వెలుపలికి వచ్చి చూచుచు లోనికి జనుచుండెను.

ఆశ వాకిట అంతసే పెన్నఁడును కూర్చుండి యుండలేదు. కూర్చుండెను కూర్చుండెను. సంధ్యాదేవి పేరంటమునకు వచ్చెను. నక్షత్రపుష్పములు కానుక యిచ్చెను. వెన్నెల బట్టలు పెట్టిపోయెను.

ఉషకలాపుడు రాలేదు. చంద్రుఁడు వచ్చెను. కొంతసేపు బంధనమోచనముల ఉన్మత్త తాండవమున కవాటములు నలిఁగిపోయెను.

ఆశ డాబామీఁద కూరుచుండెను. ఉషకలాపుని యిల్లు పొనపొన కానిపించుచుండెను. అది పెద్దనిద్దురలో మునిఁగియుండెను. తుంగభద్ర స్వేచ్ఛగా ప్రవహించి పోవుచుండెను. నడుమ నడుమ చిన్నమబ్బులలో మినుకు మినుకు మను చుక్కల పెండ్లికూఁతుండ్రు చందురు పెండ్లికొడుకును తమభావ మెఱిఁగి పెండ్లిచేయు పెద్దలు లేరుకదా యని తలపోయుచుండిరి. ఆశ ఈదృశ్యమును అదేపనిగా చూచుచుండెను. కొంతసేపటికి చంద్రుఁడు సన్న్యసించి కావిగుడ్డలు కట్టుకొనినటులు ఎఱ్ఱఁబడెను. మెల్లగా అస్తమించెను. ఆశ ఉలికిపడెను.

వావిలిపాద చూచెను. చూపు త్రిప్పకొనెను. అంతఃకరణమునందు ఈ యనుమానము తట్టెను.—న న్నాశీర్వదించిన స్వర మెవరిది? మరల—న న్నాశీర్వదించిన స్వర మెవరిది? అని. ఏమిటి ఆయాశీస్సులు? ఎవరి వవి?

౬

ప్రాతఃకాలములందు స్పష్టముగా వినిపించు ఉషకలాపుని వామనస్తుతి యిపుడు వినఁబట్టదు. విద్యార్థుల వల్లనలు లోకపోవుటచే ఇపుడు ఎవరికిని నిద్రాభంగము లేదు. వఱది వచ్చి తనెసది.

ఊరివారందఱు అనుకొనిరి—'ఉషకలాపుఁ డెక్కడికి వలసపోయెను?'

ఆశ గ్రహించెను—తన యపరాధమే ఉషకలాపుని గ్రామమునుండి బహిష్కరించె నని.

ఆశ అనుకొనెను—'శకులాదోషకలాపుల భేద మింత మాత్రము గుర్తింపనైతి నేమి? శకులాదుఁ డైనచో న న్నాశీర్వదింపఁగలఁడా? ఇపుడు ఉషకలాపునిస్వరము విస్పష్టముగా వినవచ్చుచున్నది. ఈభేద మపుడేల తెలిసికొనలేనైతిని? నాప్రేమలో ఏమైన లోప మున్నదా? ఒకపరమాణువేని లేదు. మఱి యిది యేమి? ఏమైన నేమి? నేను మేలుకొనకముందే నామీఁద అరుణసూర్యకిరణములు ప్రసరించినవి. చీకాకుతో బట్ట ముసుగువెట్టుకొని పవళించితిని. నాదైవము నన్ను వెతకుకొనుచు వచ్చెను: నేను దయ్య మనుకొని వెళ్లఁగొట్టితిని.'

ఇటు లామె చింతించుచుండఁగా ఒక బిచ్చగాఁడు పాడుకొనుచు వచ్చుచుండెను. వాని స్వరము స్ఫుటము; ఉచ్చారణము విశుద్ధము. పాట తేనెయూట.

మనసా! ఓ వెఱ్ఱిమనసా!
నీలోన నున్నట్టి - నీప్రియుడూ వచ్చిన
నిరసించి పోయావె–మనసా! ఓ వెఱ్ఱి మనసా!

తుంగభద్రాయొడ్డు-తూర్పుకోనేటిలోనా
దూరీయున్నాడే-మనసా!-ఓ వెఱ్ఱిమనసా!

భక్తితంతువు బట్టి పాకాడిపోతేను
పట్టంగా నేర్తూవె-మనసా! ఓ వెఱ్ఱిమనసా!
మనసా! ఓ వెఱ్ఱిమనసా!

ఆశ చెవులు దోఁబెట్టుకొని వినెను. 'ఈస్వరము ముకుందునిదా?' అని వాకిటితలుపు తెఱచెను. వాకిలి నిర్మానుష్యము.

ఆశ అనుకొనెను–'నాకు తాళపుచెవి దొరకినది.' ఉన్నది ఉన్నపాళముగా బయలుదేఱెను. తుంగభద్రాతీరమున ఆమెకు ఒక బైరాగి కానిపించెను. ఆమె అతనిని పరికించి పరికించి చూచి అతనిపయనమును గుఱించి అడిగెను. అతఁడనెను–'మేము సన్న్యాసులం. కాశీకి పోతాము నామాహారీ! మాకు ఒహా ఊరేమిటి పల్లేమిటి? తుంగభద్రపొడుగూతా పోతాం.'

ఆమె తుంగభద్రపొడుగున నడిచెను. సూర్యుఁ డస్తమించుచుండెను. ఆమె ఒక యిసుకతిన్నెపై కూర్చుండెను. ఏటిలో నీరొక్కదరిగా కులస్త్రీవలె ఒదిగి ప్రవహించుచుండెను. గూండ్లలోని పిట్టలు తమ తమ ప్రియులను రమ్మని అఱచుచుండెను. ఏటిదరితినెలు బ్రహ్మచర్యమవలంబించిన కన్యలతో వియ్యమందెను. అచటి ప్రకృతిస్వాతంత్ర్యము ఏరాజుచేతను ఆక్రమింపఁబడలేదు. ఏఁటిరింతలు బాకాలూఁది గూండ్లలో చేరుకొనెను. గబ్బిలుఁగుమాత్రము దొంగవలె సలిసప్పుడులేక కూరుచుండెను. రెండుకొంగలు అపుడే నేటినీటిలో తపస్సుచేయుటకు దిగెను.-యానిశా సర్వభూతానాం తస్యాం జాగర్తి సంయమీ.--ప్రవాహమునఁ గొట్టుకొనివచ్చు పూలు నురుఁగువలె నుండెను. ఆశ ఆరామణీయకమును అనుభవింపవచ్చిన ప్రకృతిదేవతయా? ఆమెనుట్టు కొన్నితుమ్మెదలు తాండవముచేసెను. అడవిపావురములు కొన్ని పల్లటీలు కొట్టెను. కడిమిచెట్టు ఆమెపై కొన్ని పూలు వర్షించెను.

తర్క-ముచే స స స యని నిషేధింపఁబడిన తావున విశ్వేశ్వరుఁడు వీరాసనమున కూర్చున్నాడు. స్వభావవాది కూర్చున్నవానిని కూలఁద్రోయుచున్నాఁడు. పలువురు లేదని వివాదపడు ఒకానొకపీఠమును ఆనుషంగిక ఘటన పైనమును అధిష్ఠింపఁ జేయుచున్నది.

దూరముగానున్న ఒకపుట్టమీఁద వాఁడు చూపినతంగేడుపూలలోమునిఁగియున్న-ఒకమృణ్మయవిగ్రహము ఆమెకంటఁ బడెను. పరా లెపరిలించి చూడఁగా తన విగ్రహమే. ఆశ కపుడాకస్మికమైనశక్తి గోచరించెను. 'ఆశక్తియే ఈఘటనావిఘటనలఁ జేయుచున్నది. మఱి ఆశక్తియే ఇఁక నాప్రియుని చూపఁగలదు.' అని అనుకొనుచు ఆశ మరల నడువమొదలిడెను. ఆమెపాదములు తీపులు తీయలేదు. ఆఁకలి అనిపించలేదు. విసువువిరామము లేక నడిచెను. ఆమె నెదురుకొను మంగళమువలె ప్రభాత మాయెను.



౨

సమీపగ్రామమునుండి ఒకపుంతవెంట మేకల మందను తోలుకొని కొందఱు గొల్లలు వచ్చుచుండిరి. వారి మాటలు ఆశకు ఎంత తెలిసెనో ఆశమాటలును వారికి అంతియే తెలిసెను. వారు వెళ్ళిపోవులోపల వారినెత్తి యంతయు బయటంబడకపోలేదు. గొల్లలుకదా యని వెత్తి వారికంటం గట్టరాదు. నిద్రాహారములు లేక లేక నడచినడచి యున్న ఆశ తెలవారుజామున అభినయించు నటివలె నుండెను. మునిముందు కూర్చుండు సభ్యులవలె వారు లేచి నడచి వెళ్ళిపోయిరి.

తుంగభద్ర తూర్పు గట్టున దేవళము కానిపించుచుండెను. ఒకండు స్నానము నొనరించి కావిబట్ట లారంగట్టుకొనుట కానిపించుచుండెను. అతనికి తగుసు స్త్రీ గిష్ఠము స్ఫురించుచుండెను. అతనిముఖము కలకలలాడు చుండెను. దారినిపోవు మేకగాని, పులిగాని, అందఱిగాని, మఱి నాడు గాని అతనిని తనివార చూచినది లెక్కగొనుటలేదు. పరివ్రాజకుని వేష మంత చమత్కారమైనది! అది లక్షల మన్మథులను కప్పుపుచ్చును. కూలి యాయాసక్కఱలేని బంటులను సృష్టించును. జగము నంతయు ఏమి రాయని శాసించును. ఆవేషము ప్రతివానిని ఉబలాట పెట్టును. అది లోపలలో నున్న వానిరూపమునంతయు తినివేయును.

పరివ్రాజకుడు పరికించి చూచినకొలంది ముందు కానిపించునది ఒకసౌందర్యరాశిగా గోచరించుచుండెను. అతం డిపు డామె సౌందర్యమును కనులారం జూచికనులు మూసికొనెను. లోనిచూపును వెలిచూపును ఒకటిగా నుండెను. ధ్యానముయొక్క కాష్ఠ అట్టిది గదా! అతం డనుకొనెను— 'నేను ఆశను ప్రేమించుట అధర్మమా? నామనస్సు ఆప్రేమచేతనే సృజింపబడినది. ఇట్టులుగుయుండును: ఆమె నన్ను అన్యుండని భ్రాంతిపడియుండును.' ఈ మాటలే అతండు పునః పునరావృత్తిగా జపించుచుండెను.

ఆశ ఆచేసవలువలు తాల్చి, 'నే నీపరివ్రాజకునకు నమస్కరించి ఆశీర్వాదము బడసి దేవాలయములోనికి వెళ్ళెదను' అని అనుకొని యేటి కెగువగా చనుచుండెను. వెదురుపొదలు పెద్దమానులు తాళ్లు మొదలైన వృక్షములు దాటెను. నడుచుచునడుచుచు త్రోవలోనున్న పుష్పములు కోసికొని తీసికొనిపోవుచుండెను. పరివ్రాజకుని సమీపించినకొలంది ఆమెకు జాతిస్మరత్వము ఎక్కువ యగుచుండెను. అతనిముఖము చూచినకొలంది ఆశనేత్రములు నిశ్చలము లాయెను. ఆశ వడివడిగా దాపున కరిగి, ఆకుసుమములను అతనిపాదములమీదం బోసి, అతనిముని ముందు మోకాళ్లపైబడి యుండెను.

పరివ్రాజకుం డిట్టులు భావించుచుండెను— "ఆశ యంతకు కేగినది,' ఉపకలాపా! నీప్రేమ సరిగా పక్వము కాలేదు. 'నీ పేరు ఏమి?' అని నేను గద్దరించినపుడు అన్యుని వలె వాపోయితి వేల?"

పరివ్రాజకునిధ్యానము శిలవలె గట్టిపడుచుండెను. తాను నావికిపోవరిగాటు నుండగా ఆశ ఎదురుగా వచ్చు



ఆకుసుమములను అతని పాదములమీదం బోసి,

చుండెను. ఇపుడు అతనికి కంపము కలుగలేదు. ముందులకు నడచి, 'నిన్ను ఆశీర్వదించుచున్నాను.' అనెను. ఆశ 'నీ పేరేమి?' అనెను. 'ఎంత యంధకారమునందైనను నీ ప్రియుని నీవు గుర్తింపవలయును జుమా!' అని అతం డనెను.

నిదురనుండి మేలుకను శిశువువలె అతని నేత్రములు క్రమక్రమముగా విప్పారెను. పరివ్రాజకుండు కనులెత్తి చూచెను. ఎవరెనాతండు వృక్షములందు చెక్కెనో, ఇసుకతిన్నెల గీసెనో, తీరములందు పుట్టమట్టితో

ప్రతిమ లోనరించెనో, ఆమె నేమో! 'ఏమీ! నాధ్యాన మింత వడిగా ఫలించినదా? ఓహో ఆశా! ఇది యేమి? లెమ్ము లెమ్ము.'

'ఉషకలాపా! ఆమబ్బు-చీకటిలో ముత్యమును ఆలిచిప్ప అనుకొంటిని. నీ యనుగ్రహమున గాక నీ శ్రమను నే నెటులు పోగొట్టగలను?'

'నీవు నన్ను వెదకికొనుచు వచ్చుటచేతనే నా శ్రమ సఫలమయినది. శ్రమ యేమి?

* అనాతురోత్కంఠితయోః ప్రసిద్ధ్యతా



అతని మునిముందు మోకాళ్లఁబడి యుండెను.

సమాగమేనాఽపి రతిర్న మాం ప్రతి;
పరస్పరప్రాప్తి నిరాశయోర్వరం
శరీరనాశోఽపి సమానురాగయోః. (మాళవిక)

ఇపుడు మన సృష్టి సఫలము. ఈశ్వరుడా! పరస్పరము ప్రేమించుకొను ఇట్టి ప్రియుల సృష్టింపుము. ఆశా! బాల్యమున నీతో చదివికొను ఆశోషకలాపులముగా మనము మిత్రత్వముంటిమి. అపు డాయుషకలాపుడు ఆశను దాపునకు దీసికొని కౌగిలించుకొనబోయెను.

ఆశ రెండుచేతులు వెనుకకు వైచెను. 'ఉషకలాపా! తల్లియు, తండ్రియు, దైవమును తానైన నా తండ్రి నన్ను నీ కీయగలడు. వెళ్లిపోదము లెమ్ము.'

గోవిందుడు దేవాలయము చాటుననుండి వెంటనే ఆ స్థలికి వచ్చెను. 'ఆశా! నిన్ను ఈనాడు ఆశీర్వదించుచున్నాను. ఉషకలాపా! ఆశను నా యాశీర్వాదముతో పాటు ఈనాడు నీకు ఇచ్చుచున్నాను.'

ఆశ జలజల బాలు బాష్పములతో తండ్రిని కౌగిలించుకొని, 'నాయనా! నీవు నాకు నాయన వే కావు: అమ్మవు. అమ్మవే కావు: సర్వమువు. నేను నీకు పుత్రికనై యెన్ని కష్టములు కలిగించితిని!'

'కష్టములు ప్రసవించెను సుఖము అతిమధురమని నీకు తెలియలేదా? నీ తల్లి పోయినపుడు నాకు ఇన్నాళ్లకు ఆశ్వాసము కలిగినది. ఉషకలాపా! ఇక భారమంతయు నీయది. నాకు కొడుకుగనైనను, అల్లుడుగనైనను, నీవే' అని అనుచున్న గోవిందునకు ఉషకలాపుడు నమస్కరించెను.

నాటి మూడవనాడు గ్రామవాసులకుఁ జనిరి. హారిణ ముకుందులు పెండ్లి పనులు చేసిరి. మరల ఒకబడిలోఁ జేరిన ఆశోషకలాపులకడ పాఠమునేర్చుకొని శిశులందుఁ దను గ్రహింపబడెను. గ్రామస్థులందఱు వారి వివాహమును వేడుకగా చూచిరి. ఆశను ఉత్కృష్టమా అని పిల్చి ముకుందుడు హారిణచే కోరచూపులు చూపించుకొనెను.

---

* అతికోరిక (నిలువనీని తహ తహ) లేనివారికి పొందు చేకూరినా నాకు సంతోషం లేదు. పొందువిషయములో ఇద్దరూ నిరాశులైనప్పటికీ సమానమైన అనురాగము కలవారికి శరీరనాశం సంభవించినా అది కొంచెము సంతోషం.

భర్త

ప్రియసి, రమ్మురమ్ము, విపరీతపు వార్తలఁ జూడు మెవ్వరో
వ్రాయఁ గడంగినా రిదిగొ పత్రిక; బాగుగఁ జూడు మే మనం
బోయెద? విన్ని నాళ్లు మనమున్నది దాది రసప్రవాహమా?
స్వీయవివాహకల్పిత విచిత్రవికారము లెండమావులా?

భార్య

(చదువుచుండును.)

భర్త

విప్రయోగంబునందును బెండ్లిముందు-మాత్రమే కల్గు శృంగారమాస్యరసము
గానఁ బెండ్లితోఁ దీఱు శృంగారమంట!-దంపతుల కాదిరసజీవితం బిఁకేది?

భార్య

పోనిం, డేమొ మహాప్రమాదమని యీబూమెల్ వితర్కించఁగా
నేనా? వే ననుఁ బిల్చి; రారసము పెండ్లిం దీఱ నున్నాదమా?
మానిప్రాత నుతప్రచారమగు దాంపత్యంబు నిస్సారమా?
శ్రీనాథాదుల భవ్యదంపతి లసత్ శృంగారముం జూడమా?

భర్త

నిరసించినఁ బని తీఱునె?-తరుణీ, మనకవులు పెండ్లిదనుకను, దూరం
బరిగిన వెనుకను గాదే,-విరచించిరి తద్రసంబు విపులము గాఁగన్.

'పెండిలినాఁటినుండియుఁ బవిత్రగృహస్థ విశేషధర్మ బ
ద్ధుండయి పూనఁగావలెఁ జతుర్విధ సత్ పురుషార్థ దీక్ష నె
వ్వండు' నటంచుఁ దెల్ప నిటు వ్రాసిరి గాని రసప్రసక్తి లే
కుండుటఁ గాదు; లేదు నవియోగమునందు రసాహితత్వమున్.

భార్య


ఆలును బెన్మిటం చనినయంత విలాసరసంబు లింకఁగా
నేల? సుధాంశుచంద్రికల యింపు లయించునొ! సాంధ్యరాగపుఁ



కీ. శే. సర్ పి. రాజగోపాలాచార్యులుగారు



కీ. శే. సర్ టి. సదాశివయ్యరుగారు



కీ. శే. ఎ. సి. పార్థసారథి నాయడుగారు



కీ. శే. కట్టా పాపయ్యశాస్త్రిగారు



కీ. శే. బొబ్బిలిమహారాజుగారు



కీ. శే. [illegible] పార్వతీశంగారు



కీ. శే. గంటి లక్ష్మీనరసింహ
పంతులుగారు



కీ. శే కాళ్లకూరినారాయణరావుగారు, మహాకవి.

లీలలు మాయఁబోనో! రమణీయవసంతము రాదో! నేఁటికిం
గ్రాలుదు నూతనోష్ణరుధిరంబు శరీరములందుఁ బర్వదో!

భర్త

కలగొను ప్రేమ కైవసము గామిఁ దలోయనచోఁ గటాక్ష సం
చలన వికారదర్శన విచారము—దూరము వాసియుండు గా
దలిగోలిచేయు కూర్మి నెనుగయ్యని నెయ్యపుఁజెయ్వు లెంచి చిం
తిలుటయునుఁగా—రసజ్ఞులము, నిర్వ్యాజము తెప్పలు హేతువర్తనల్?

భార్య

తొలి మీచూపులు మాటలుం గుణము సంతోషంబుతోఁ జూచి నా
కు లభించునుగద యన్ని సర్వమని కోర్కుల్ దగ్గులై సాగఁ దో
ల్తల నూఁగాడితి; నిన్ను వివ్వ గని, నాస్వాతంత్ర్య పైమానికో
జ్జ్వలయానంబున సంచరింతుఁ బరితోషవ్యోమమార్గంబులన్.

భర్త

దూరమువిద్య కే నతికుతూహలతం జనఁబోవు నప్పు, డా
ద్వారముచెంత నిల్చి, పెఱవార లెఱుంగుదురో యటంచు నూపు క
న్నీరు దొఱంగనీయమిఁ గనీనికలన్ నుదివెట్టుచూడ, శృం
గారపుఁ బూలతోరణము గట్టవె నీవసితోత్పలంబులన్!

భార్య

బాంధవాదరణంబున, భర్తృభక్తి-నార్తపోషణ, సకలవిద్యానురక్తి
'నన్నపూర్ణకు నుద్దియౌ నతనిగృహిణి'-యనఁగ విను మీదుచూపులకర్థమేమి?

భర్త

నాదుగుణమును, కవనసన్మానగరిమ,-నేఁ బరీక్షలఁ బ్రస్తుతి నొందుటయును
జనము గొండాడ, నీవు నగ్గనేదు చిన్ని-యదటుచూపులకెల్ల వ్యాఖ్యాన మద్ది.

భార్య

అనుచు మన మాడుకొనుమాట విని విమర్శ-చేయఁగలవారు గల్గిన వేయునేల!
సరసశృంగార రసవిలాసములఁ దేల-దంపతుల లీల సొంపుల నింపదేల?

భర్త

శృంగారాకృతి నీవు నిల్చుట, రసోద్రేకంబుతో నేను వ్రా
యం, గారామునఁ జూచి పద్యములలో నాత్మానుభూతార్థ మొం
దుం గా నుండుట, నీదుచూపు, ప్రోషయుక్, మోదంబు, కోపంబు నై,
శృంగారార్ణవ వీచికోదయములన్ జీకొట్టదే, వాకొనన్?

భార్య

అలనాఁడట్టులు కాలిబాధను విశ్రాంతై యుండు నాదండ మీ
రలు బాధోపశమ ప్రయత్నసువిచారం బందఁగాఁ జూచి, చిం
తిలు సన్నుం గను మీకటాక్షవిలసన్నిర్నిద్ర రాగప్రభల్
కలవా, కాగడబట్టి చూచినను శృంగార ప్రపంచంబునన్?

భర్త

“ముక్కు మొగంబు మీవె మనముద్దులపట్టికి; దేహకాంతు లి
వ్వెక్కడఁ గల్గె?...మీ రెఱుఁగ; రెప్పుడు నాయెదఁ బాయకుండు మీ
యక్కమనీయ కాంతిసముదగ్రత సుం” డని పల్కువేళ నీ
చెక్కులఁ జిందులాడు కళ శిక్షయొసర్చు రసాతిరేకముల్.

భార్య

చిన్నినిసుంగు మోహనునిఁ జెంగ పడంతికిఁ జూపుభాగ్య మి
ట్లెన్నిదినాలఁ గల్గె ననిమేషము, మహాముద మంది తెక్కలన్
మిన్ననఁ దేలుచుంటినను, మీ రట దూరము నుండి చూచునా
సన్ననిచూపులోఁ గులుకు చందము గందుమె యెందు నెన్నఁడేన్?

భర్త

“శ్రీరంగేశు భజించి, తాతిరుపతిన్ శ్రీనాథు సేవించి, తా
ప్పూరిన్, గంచిని గంటి, సేతువున నోముల్ పట్టి తేకోర్కెతో
నారీ, నీ” వన, “నేమొ పొం” డను విధానంబందుఁ గాన్పించు శృం
గారార్థంబును విప్పిచెప్పిన మహాకావ్యంబు గాకుండునే?

భార్య

దైవకృపావిలాసమునఁ ద్రవ్యము సర్వము పోవునాఁడు, నా
కే వగఁ దోఁచనీయక మదేకనిబద్ధ విలోచనంబులన్
దేవగ లౌక్య-రీతిఁ గరుణించి, "బలం! యవకాశ మబ్బె, నీ
కీవిధిఁ బ్రేమఁ జూపి తనియింపఁగ" నంట యు దేరసంపులో!

భర్త

ఇరుసప్పర సుప్రబంధము పఠింపఁగ, నందలి యూహావిలాసవై
ఖరులు నిజానుభూతములుగా కన ఘనంబులో కావో యందములో
నరయుచు నుండు నీశిరమునందలి కంపము, కంటిచూపు, సుం
దరముఖకాంతియుం గరుణ్, తాండవలీల రసాభినేతకున్.


భార్య

బుడుత నెమ్మగంబు వెన్నెలలు ముద్దిడుచుంటె, నొక్క ల్లో కళ్ల కే
కృష్ణు రుచిరాంగులై తెలియఁ, గూరిమి నాలుమగల్ మగంబుతో
నడరిన యాస్వాదముఖములందలి లేనగు తేట చాలదే,
వెడఁగు ప్రబంధసర్గముల వేయుని చీయుచు నాలనాడఁగన్?

వసుబాలుడు

కథకుడు, చిత్రకారుడు: అడివి బాపిరాజుగారు, బి. ఏ.,

౧



శివబాలరెడ్డి సరువుకల కమ్మవారిబిడ్డడు. గజపతుల రాజ్యమైన కొండపల్లి మండలం నుజివీడుసీమలోని "కురగద్దాలి" అని పల్లెటూరినుంచి శ్రీరాయరాయ నరసింహదేవరయ్యవార్లంగారు కొలువుచేయగా శివబాలరెడ్డి తన రెండెడ్లబండిపై గూడుకట్టుకొని కతిపయప్రయాణాలు చేస్తూ విజయనగరం ప్రవేశించాడు. అప్పట్నుంచి కత్తినడుము కట్టి రాయల బుజానవేసుకొని రాయలదండులో కాల్బలంలో చేరాడు. దళవాయి అవడం, సేనాపతి అవడం, చివరకు శ్రీవారు రాయరగండ శ్రీకృష్ణదేవరాయ లయ్యవార్లంగారి సేనాధిపతుల్లో ముఖ్యుడవడం, శివబాలరెడ్డి అదృష్టమో! పతివ్రతాశిరోమణి అయిన ఆతని భార్య అదృష్టమో?

విజయనగరంలో జన్మించాడు మన వసుబాలుడు. కాని పుట్టినప్పట్నుంచి వసుబాలుడు కవిత్వం ప్రారంభించాడు. 'అమ్మ' 'అక్క' అనేమాటలు రాకుండానే "తమ్ములై ఎవ్వలు ముకరేకలపుటియుల్లై" అని పద్యాలు ఎవరికీ ఏమీఅర్థంకాకుండా గళగ్రాహంగా చదివేయడం ప్రారంభించాడు. శివబాలుడిదిన్నీ చూసి ఒక్కనిట్టూర్పు వదిలేస్తూవుండేవాడు. పెద్దనామాత్యుల శిష్యుడయ్యాడు; పండితుడయ్యాడు, కవిస్వరూపం దాల్చాడు. వసుబాలరెడ్డి కాని, తండ్రిగారి మోస్తరుగా కత్తికటారు తిప్పడంలో చాకచక్యం ఎక్కడా కనబడలేదు అతనిదగ్గర.

శివబాలరెడ్డి తీరని విచారానికి ఎవ్వరూ ఉపశమన వాక్యాలన్నా చెప్పేవారు కారు. వృద్ధులైన తమ్మన్ననాయకులు సేనానాయకులలో చాలా పేరు పొందాడు. ఆయనతో తన విచారమంతా వెళ్లబోసుకున్నాడు శివబాలరెడ్డినాథుడు.

తమ్మన్న—అబ్బాయికి ఏమీ ఇష్టం లేదనే అంటారా?

శివబాలుడు—సుతరామూ! ఈరహస్యం తమరితోతప్ప ఎవరితోనూ నేను సెలవియ్యలేదు. మావాడు నాకు సిగ్గుగా వుండండి, మావాడు పిరికికూడాను.

తమ్మన్న—అంటే! ఎలా తెలిసింది! తమవుద్దేశం ఏమిటీ!

శివబాలుడు—(ఒక్క దీర్ఘనిశ్వాసం విడుస్తూ) చిన్నతనాంనుంచీ నేను చూస్తూనే వున్నానండి. ఎప్పుడవుతే ఉలిక్కిపడి కెవ్వున కేక వేస్తూ లేచేవాడు; పిల్లిని చూస్తే భయపడేవాడు; చీకట్లో ఒక్క డూ వుండలేకపోయేవాడు; ఒక్కడూ పడుకోలేకపోయేవాడు—

తమ్మన్న—అది చాలా కష్టమే.

శివబాలుడు—కత్తి పట్టలేడు; గుఱ్ఱం స్వారీ చేయలేడు; రక్తం కళ్లచూస్తే మూర్ఛపోతాడు. నావంశములో ఇంత దురదృష్టం యిదాక ఎప్పుడూ లేదండి. మా అత్తవారిళ్ల పుట్నా లేదు. ఎక్కడనుంచి దాపురించిందో ఈదురదృష్టపు పిరికిదేవత!

తమ్మన్న—కవిత్వం సగం పిరికిమందు పోస్తుంది. అబ్బాయిని కవిత్వంలో పెట్టారేమిటి?

శివబాలుడు—నేను పెట్టలేదండీ! పెద్దనామాత్యులు చిన్నప్పట్నుంచీ మావాణ్ణి బుజ్జగిస్తూ చేరతీసారు. ఇంతప్పటినుంచీ కవిత్వం. గంటం, స్వామి రాత్రిళ్లు నిద్రపోను ఆపిన్చి వస్తే, ఊహాని రాగాలు తీస్తూ రాస్తూనే వుంటాడు.

తమ్మన్న—దీనికి వుపాయం నేను ఆలోచించి తమకు మనవి చేస్తా.

శివబాలుడు—ఈరహస్యము అతిగోప్యంగా వుంచి నాకుటుంబమునకు తాము వుపకారంచేస్తే మిమ్మెప్పుడూ తలపోస్తూనే వుంటాము.

తమ్మన్న—నే నేమి చేసేది, కొన్నాళ్లు పోయిన వెనుక చెప్తానులెండి.

పెద్దనామాత్యుని భవనముననే సదా వసుబాలుడు మకాం. ఇంటికికూడా రావడం మానివేసాడు. ఆంధ్రభాషలో "విద్యానగరచరిత్ర" అను నరవాహనదత్తవిజయము అనే అసాధారణ కవిత్వం ధారాళంగా ప్రవహిస్తూవున్న గ్రంథం రచించడమేకాక, కర్ణాటకభాషలో పదునెనిమిదేండ్ల బాలుడయిన వసుబాలుడు ఒకవ్యాకరణము, రామచరిత్ర అనుకృతిని రచియించి రాయలకు అంకితం చేసాడు. సంస్కృతములో నిదే అన్నారు వసుబాలుణ్ణి. కావ్య వ్యాకరణ మీమాంసాది శాస్త్రాలన్నీ భాష్యాలతో పెద్ద

నామాత్యులు తన ప్రియశిష్యుడికి నూరిపోసాడని విజయనగర పండి తబృందం అనుకుంటూంటే శివబాలరెడ్డి సేనానాయకులు విని, తన భార్యతో, "అబ్బాయి కత్తి ఏలా వుంటుందో తెలుసుకొని సూర్యభౌ యోగోజులు వచ్చాయి" అని అన్నాడు.

వసుబాలుడికి పొరశకం అగస్త్య మహారాష్ట్రభామలు నేర్పు కుందామని తోచింది. అదే నెత్తి పట్టింది. పంప్రశేసి, సురువును వేపుకు తింటే సరేఅని వొప్పుకున్నారు. బీజపురం వెళ్లడం మహోత్తమం అన్నారు. నవాబుగారికి స్నేహితుడుగా వెళ్లడం సరివృత్తమంగా! తండ్రిగారి దగ్గరనుంచి కొండపల్లి మండలాధిపతికి పత్రం; అక్కడ నుంచి కటకపురికి గజపతి మహారాజులుంగారికి పత్రం తీసికుని వెళ్లాడు. వారిసభలో నాలుగురోజులు గొప్పవాలు గెందాము; పండితు లతో వాదించాడు; "సింహంపిల్ల రా; సింహంఅయితే ఎట్లావుంటుందో" అని ఆస్థానకవులు త్రిల్లిపోయేటట్లుగా ప్రతాపం చూపించాడు. శ్రీమహారాజు మెచ్చుకుని, ఆయనిచ్చిన ఆదేశం గ్రహించి, బీజపురంనవాబ్ బహా దూరువారికి స్నేహపు ముద్రిక ప్రసాదించగా, అది తీసుకుని వెళ్లాడు. ఒక ఏడాది నిరాటంకంగా బీజపురం నవాబు మన్ననకు పాత్రు డవుతూ, పండితులచే గౌరవం పొందుతూ, రాజబంధువుల స్నేహం సంపాదించుకుంటూ, ఆభాషలు మాట్లాడుతూ నేర్చుకున్నాడు. పండితు డైన అయ్యావని పలవూపుకున్నాడు కూడాను.

౨

రాజవంశీకుడు మహమ్మదుయిబ్నె బహుల్లాఖాన్ అమీర్ జంగ్ జముల్ ముల్క్ అనేపేరులతో, వసుబాలుడూ ఒక గోడౌన హుక్కా పీలుస్తూ మాట్లాడుతున్నారు ఆ అసామాన్యమైన బాలుడు యింట్లో.

అమీర్ జంగ్ — భాయ్, నీకు చదువు పూర్తిఅయిందే, యిం టికి పోరాదూ?

వసు— ఎందుకు?

అమీర్ జంగ్ — మా సుల్తాన్ బహదూర్ వారికిన్నీ విజయ నగ రం కిష్ణరాయలకీ యుద్ధంగా! ప్రారంభం అయిందా, నీగతి ఎట్లా అవు తుందో! ఆలస్యం ఎందుకూ?

వసు— రాయలకీ నవాబ్ బహదూర్ వారికిన్నీ యుద్ధం లేదుగా; సంధిరాయబారాలే జరుగుతూవుండేవిగా!

అమీర్ — వెఱ్ఱివాడా! మా సైన్యం సర్వసిద్ధం. ఒక చిటికలో బెల్గాంవగ్గిర్నుంచి ఉస్మాన్ పూర్ దాకా సైన్యం బారులు తీరుస్తుంది; ఒకరాత్రిలో కృష్ణ దాటుతుంది. రెండవరోజుకు ఆవిజయనగరంవాళ్లు నిద్రకళ్లు నలుపుకుంటూ వుండగానే ఆవూరుమీదబడినాశనంచేయడం.

వసు— అబ్బా! విజయనగరం చాలా అందమైన మహాపట్నం అంటారు. అది నిష్కారణంగా పాడుచెయ్యడమే!

అమీ— అవసరమైతే అంతే. ఇప్పుడు ముఖ్యావసరం కాబట్టి మగపురుగన్నవాడు కత్తిపట్టాలని సుల్తాన్ బహదూర్ వారి ఆజ్ఞ. సెలవు తీసుకుంటా. కటకపురినుంచి మహారాజావారి వేగరావులతో నీకు పత్రాలు నాకు పంపుతూవుంటావుకదూ! నీపెళ్లి అయినప్పుడు నేను వివాహానికి హాజరు. అని ఆబాలుడు వసుబాలునికి సలాం పెట్టి చేయి ముద్దుపెట్టుకొని వీడుకోలిచ్చాడు.

వసుబాలుడి గుండెల్లో రాయిపడింది. 'మహాయుద్ధా లే మిటి! ఒకళ్లని ఒకళ్లు లక్షలకొలదీ చంపుకోవడమే' అనుకున్నాడు. అతనిచెవులు హోరుమన్నాయి; కళ్లు తిరిగిపోయాయి. రక్తప్రవాహాలు పేలు పేలు కమ్మినట్టే కనిపించాయి; యుద్ధం మొదలుపెట్టేలోపుగా తాను నెమ్మదిగా గజపతుల రాజ్యంగొండు విజయనగరం చేరాలి. 'ఎంత విద్వచ్ఛిరోమణిఅయితేనేం; కళాస్వాదయం కలవాడయితేనేం' 'సరసశృంగారరస వీచికాసల్లాప సంతోషకవి' అయితేనేం; శ్రీశ్రీ రాయలు ఈయుద్ధాలవిషయంలో కటికవాడే' అనుకున్నాడు. ఉన్న రాజ్యం చాలదన్నమాట! అబ్బా!

రెండుసుల్తానులగాంభీర్యపు సవాళ్లకోటలో దేవిడినుంచి తనవిడిది కు పోతూవుంటే లోకం అంతా గిరగిరా తిరిగిపోతూవున్నట్టే అయింది. కత్తులు రాపిళ్లు, జేవురించినమొగాలు, ఒకళ్ళనొకళ్ళు పీక్కు తింటూవున్నట్టే వసుబాలుని కళ్ల ఎదుట తాండవంచేస్తూవున్న విగ్రహాలు అనంతంగా కోటానుకోట్లు కనబడ్డాయి.—

ఈ లిక్కి—పడి—బండివానితో మాట్లాడితే స్వైర్యం!

"ఏమయ్యా, 'బగ్గివాలా,' శ్రీవారు మావారికి ఎన్ని అరబ్బీ గుఱ్ఱాలున్నాయి?"

బగ్గివాలా— లక్షల్, సఫేద్ నర్గం, హాజీబలంసం, నేగం, విశ్వాసం, లడాయిలో నిర్భయం—అఖరిప్రాణం పోవాలా, అప్పటికి రౌతునీ కాపాడవాలా, మహారాజ్ నవాబ్!

"యుద్ధానికేమిగాని—"

బగ్గివాలా— ఖుదావంద్, యుద్ధం అంటారే, నేను రేపు యెల్లి పడనా! యిగోధులు ఎంతమందికి చంపితే అంతాసంతోసం!

"అబ్బా!"

ఆలోచించుకుంటూ యింటిలోకి వచ్చాడు. బసలో తన దేవిడీ అంతా కంగారుగావుంది.—ఒక సేవకుడు పరుగుపరుగున రెడ్డిదగ్గిరకు వచ్చి, "తురకసర్దారులు కొందరు వచ్చి మీసామానంతా వెతుకుతూ వున్నారు, మహాప్రభూ; వెళ్లి చూసుకోండి" అన్నాడు. రెడ్డి దడదడ మనే గుండెతో లోపలికి వెళ్లి, "ఏమి దౌర్జన్యం" అన్నాడు. నలుగురు సిపాయీలు, ఒకదళవాయి రెడ్డిగారి పెట్టెలు బేడలు అన్నీ కలగాపులగంచేసి, మంచిమంచి జరీకండువాలు, అంగరకాలు, దోవతీలు అన్నీ చిందరవందరగా పారేసి ఏమిటో వెతుకుతూ వున్నారు.

రెడ్డిగారులోపలికి రాగానే ఆదళవాయి పందిరిమంచంమీద కూచున్న వాడు లేచి సలాముచేసి, "జనాబ్! మీరు పరాయిదేశంవాళ్లు. మీదగ్గిర ఏమైనా రాజద్రోహకరమైన గ్రంథం వుందేమోని వెతుకుతున్నాము. ఏమీ కనబడలేదు." అన్నాడు.

వసుబాలునకు ఏమన్నా ధైర్యమనేది వుంటే మటుమాయమైపోయింది. "నువ్వెవరవు? నాసంగతి తెలుసునా? ఇదిగో శ్రీసుల్తాన్ సాహబ్ బహదూరువారి ఫర్మానా" అని ఆదళవాయి చేతికిచ్చాడు వసుబాలుడు. సిపాయిలందరూ మోకరించారు. దళవాయి వంగి సలాము చేసి ఆజ్ఞాపత్రం నెత్తిమీద పెట్టుకొని కన్నుల నద్దుకొని ముద్దు పెట్టుకుని, "శ్రీసుల్తాన్ శ్రీకటకపురనివాస రాజాధిరాజ మహారాజ అనంతనాగ సర్వశత్రువిదారణ శ్రీగజపతిరాజబహాదూరు స్నేహితుల రాజ్యసభికుడైన వసుబాలరెడ్డిగారు మారాజ్యము విడిచి క్షేమంగా వారిరాజ్యం చేరుకోడానికి చేసే ప్రయాణంలో మాప్రజలు, సేవకులు, సేనాధికారులు, తాబేదార్లు యావన్మందిన్నీ సర్వగౌరవాలతో వారికి నౌఖరీ చేయవలసింది. ఇది పాదుషాఆజ్ఞ." ముద్ర ఉన్నది.

ఈ ఆజ్ఞాపత్రం చూసేటప్పటికి ఆ దళవాయి కొంచెం మెచ్చుతగ్గగా పనికాడు – అస్తమానం సలాములే–"అన్నీ సర్దండి" అని పారసీకంలో సిపాయీలకు ఆజ్ఞ యిచ్చాడు. అది చూసి పౌరుషంతో వసుబాలవర్యుడు పక్కన నవ్వాడు.

అంతా నిమిషంలో సర్దారు. ఆదళవాయి సలాముచేసి,"జనాబ్ ఖుదాహఫీజ్–మీరు త్వరగా మీదేశం పొండి తాళికోట మీదుగా. అక్కడ మా సైన్యాలు వుండవు. ప్రజలు మిమ్మల్ని చాలా గౌరవం చేస్తురు. నేను తాళికోట తహశీల్, తాలూకాదార్లకు అంచె పంపుతుండా. తమకు ఆరు బగ్గీలు, నాలుగు ఒంటెలు, ఒక ఏనుగు, ఇరవైలమ్కార్ హుకుం."

వసు—తాళికోటలో శుభ్రమైన బస వుంటయ్యా?

"జీహాఁ, పాండేకరుబస పెద్దాభవనం; అన్నీ సౌకర్యాలు; చాలా మంచిది".

వసు—సరే; యిక నువ్వు పోయి నావెంట వచ్చే దళం పంపించు జల్దీ!


ఈలోపుగా అంతా సర్ది వెయ్యడం అయ్యింది. ఆ దళవాయి సైనికులు వెళ్లి పోయారు.

వసు—బాలుడిగుండె నెమ్మదించింది. ఏమో, తాను రాయల మనిషి అని గ్రహించి, ఇన్నాళ్లనుంచీ వాళ్లనిచేసిన మోసం ఊహించి కొంత వేయిస్తే! చాలాగొప్పగండం తప్పింది. ఇక్కణ్ణుంచి త్వరగా ప్రయాణాలు సాగించి కటకపురం పోతే కొంత ప్రాణం కుదుటపడుతుంది.

3

తాళికోటలో పాండేకరుగృహంలో ముకాం చేశాడు వసుబాలరెడ్డి. స్నానం భోజనం పూర్తిచేసుకొని పోకుగా ముస్తాబుచేసుకుని పూరుమార్గానికి బయలుదేరాడు. అక్కడ కొన్ని గొప్పదేవాలయాలున్నాయి. మంచిమసీదుంది.

శిల్పచాతుర్యము, భవననిర్మాణకుశలత చూసి చాలా మెచ్చుకుంటూ బజారులో విచిత్రమైనవస్తువులు కొన్ని కొన్ని కొనుక్కుంటూ, వసుబాలరెడ్డి సాలిహానినెత్తిమీద సరుకులతో యింటికి వచ్చినాడు. ఈ తెచ్చినసామాను తన సంచిని తోలుపెట్టెలో, కొంత కావిడిపెట్టెలోను సర్దుకుంటున్నాడు. అప్పుడు తనబట్టలమధ్య దివ్యమైనరవిక కనపడింది. ఆరవికసౌరభం చూసేసరికి వసుబాలుడి హృదయం పోయి మనోరాగాలు పాడింది. ఘుమఘుమ పరిమళించింది ఆ రవిక. జరీ



పువ్వులు, ఆణిముత్యాల అంచులుకుట్టిన ఆమేలిపట్టు ఉదారరవిక ముట్టుకోడంతోనే వసుబాలుడివళ్లు జల్లుమంది. ఒక దివ్యసుందరవిగ్రహమైన బాలామణి రవిక విప్పి, మడతపెట్టి తనపెట్టెలో కొన్నిరోజుల కింద పెట్టినట్టే వుంది.

ఆ ఆనందంలో ఈరవిక తనపెట్టెలో ఎట్లా వచ్చింది అని ఆలోచన కలిగింది. విద్యానగరం బయలుదేరినప్పటినుంచి వుందా? తనపెట్టె లక్షసారులు సర్దుకున్నాడు; వుంటే కనపడదూ? పైగా తన యింటిలో ఇల్లాంటిరవిక తొడుక్కునే బాలికలు ఎవరున్నారు?

రవిక చేత్తో పట్టుకునేవున్నాడు. ఇంకా గుడ్డలు తీస్తూవుంటే; మనోహరమైన చీర కనిపించింది. మాయా? కలా? పరవశం చేసేటంత అందంగా వుంది ఆచీర.పొద్దున్న అరుణకాంతిలా మృదుత్వంగా వుంది

వెన్నెలలా లాలిత్యంతొల్చింది; చుక్కలమినుకులా లేనేలేదనునట్లుగా అతిసన్నతనం; వేయిపూవులతావులు ప్రాణాలు కరిగించే నుడితలు అక్కడక్కడ.

ఈయింద్రజాలం అర్థం కాలేదు. ఆలోచనలేని ఆనందతన్మయత్వంలో ఒకనిమేషం మునిగిపోయి వసుబాలుడు ఇంక "అనగా అనగా ఒక్క రాజకుమార్తె రాణాలీ——"

అంటూండగా గవాక్షాలున తలుపులు తోసుకుని మేఘంలో మెరుపులా ఒకవ్యక్తి సుగంధంతో నిండిపోయిన సుడిగాలిలా వచ్చి వసుబాలుణ్ణి కౌగిలించుకొని, "నాథా ఎన్నాళ్లకు కలుసుకున్నాము!" అన్నది. కన్నవిరుస్తాంగకాలు ఆమెని చేతులు చుట్టివేయడంతోనే ఆతనికి శరీరమంతా రోమాంచ పులకాంకురాలు పుట్టినవి. కౌగిలించిన ఆవ్యక్తి అంతటితో పోనివ్వలేదు! కళ్లనిమీలితాలుచేసి, వసుబాలుని తలవంచి, అతని పెదవులమీద కొసరికొసరి ముద్దులవర్షం కురిపించింది. వసుబాలుడు తన్మయుడై అప్రయత్నంగా, అగ్నిగంగా, ఆనందతుందిలంగా వచ్చిన ఆసుఖానుభవంలో ప్రాణాల్ని ఎక్కడికో పోనిచ్చి ఏమి తెలియకుండానే ఆవ్యక్తిని తనదేహానికి గట్టిగా అదిమివేసుకున్నాడు.

ఇంతలో ఆనూతనవ్యక్తి కౌగిలి సడలించుకుంది. వెనుకకు పోయి, అచ్చట వుండే ఒక పీఠంపై చదికిలబడి, "ఇప్పటికి నాప్రాణం మరల వచ్చింది" అని మెల్లగా అనుకున్నది.

ఆమె పదహారేళ్ల ఎలప్రాయాన వలిగిపోయే బాలిక. చాలా అందంగా వుంది. మోము మూటగట్టినముద్దులే; మంచి నెవిల్పయినకళ్లు. ముక్కు సమంగా సన్నంగా సంగంలోని సంగతిలా వుంది. ముద్దుకర వీరం మొగ్గలే పెదవులు. చిన్ననోరు. దివ్యవిలాసమూర్తి. గాలిచేత చెదిరిన నీలిమబ్బుల్లా ఆమెజుట్టు ముంగురులు చెదరిపోయివున్నయి. కళ్లల్లో నీరు తిరుగుతుంది; కాంతులు చిందు ఆకళ్లలోనే వెనకవెనక కనబడ్తున్నై. పెదవులచివర నవ్వుతో హాస్యాన్ని విషాదాన్ని సమైక్యం చేసిన సన్నని గీతలు అతిచిన్నవి తిరుగుతున్నవి.

"మీరు పంపిన బేగరావు అంపగానే ఆలస్యం లేకుండా అందలం మీద వచ్చాను."

వసుబాలరెడ్డికి పిచ్చియినా ఎత్తివుండాలి, లేక చైతన్యంఅన్నా తప్పివుండాలి. తెల్లబోయి అలాగే చూస్తూవున్నాడు. మాటలేదు.

ఆ అమ్మాయితోవచ్చిన దాసీలున్నూ అయింట్లోనేవున్న పనికత్తెలున్నూ వెళ్లిపోయారు.

ఆబాలిక లేచి అగదితలుపు మూసుకున్నది. అప్పుడామె కళ్లు లేడికళ్లలా బెదరుతున్నవి. రెండు చేతులతోనూ కళ్లు మూసుకొని వెక్కివెక్కి ఏడవడం మొదలు పెట్టింది.

ఇదంతా తనచరిత్ర కనుక్కోటానికి నవాబుపన్నిన తంత్రం కాదుగదా అనుకున్నాడు వసుబాలుడు. అతనికి చెమటపట్టింది.

అయితే ఈఅమ్మాయి తప్పకుండా పక్కా బోగంది; ఎంత పన్నాగం పన్నింది! తనగుట్టు తెలియడానికి ఏమన్నా పొరపాటు పని చేయలేదుగదా తాను! అతిజాగ్రత్తగా వుండాలి. ఈ రాయలు కవిత్వాలువింటూ సరసభోగాలు అనుభవిస్తూవుండక యీయుద్ధాలు ఎందుకయ్యా! తనకి ప్రాణభయం లేదుగనా?- అతని ఆలోచన లేడి పరుగులా పరుగెత్తుతోంది.

"వసుబాలరెడ్డిగార్యా!"

ఉలిక్కిపడి తలఎత్తి చూశాడు వసుబాలుడు. ఆబాలిక తన స్వప్న దీనత్వం నవ్వుల్లో అపాంగవీక్షణాలు పంపిస్తూవుంది.

"మహావీరుడైన శివబాలరెడ్డి సేనానాయకుణ్ణి స్మరించుకోండి."

ఏమిటిది ఎవరీబాలిక? తనగుట్టు అంతా తెలిసింది. నవాబు పన్నిన పన్నాగం ఇది. సాయంత్రంలోపుగా తల గోసిరిపోతుంది. పారశీకభాష నేర్చుకోటానికి ఎందుకు బీజాపురం వచ్చాడో!

వసు——నువ్వు ఎవరవు?

బాలిక——మాది రాయచూరు కాపురము.

వసు——అయితే?

బాలిక——నేను ఈదేశంలోంచి పారిపోవాలి.

వసు——ఏల?

బాలిక——బీజాపురం నవాబుకు శ్రీవారు రాయరగండ శ్రీకృష్ణరాయ సార్వభౌములవారికిని యుద్ధం వచ్చింది.

వసు——ఎందుకు?

బాలిక——శ్రీకృష్ణరాయలయ్యవార్లంగారు రాయచూరు ముట్టడించారు.

వసు——ముట్టడిస్తే?

బాలిక——రాయచూరు నవాబుది: అందుకని యుద్ధం.

వసు——నాకెందుకు అంతా ఎందుకు?

బాలిక——మీచేతిలో నాప్రాణం వున్నది.

వసు——నీది రాయచూరు కాపురం అయితే యీయుద్ధభయం ఎందుకు?

బాలిక——రాయచూరుపూర్వకాలంనుంచి విజయనగరంవారిది.

వసు——అది నువ్వు పారిపోవడానికి కారణ మెట్లా?

బాలిక——రాయచూరులోవుండే ప్రజలంతా విజయనగరపక్షపాతులు—నేనున్నూ విజయనగర పక్షపాతిని—అందుచేత విజయనగరరాజ్యంలోకి పోవాలి.

వసు—నువ్వు యిక్కడ వుంటే ఏమిభయం? నువ్వు ఇక్కడ వుండడం ఏలా తటస్థించింది?

బాలిక—నేను ఈచుట్టుపక్కల మాచుట్టాల యిళ్లల్లో వుండడం తటస్థించింది. రాయచూరు సంగతులన్నీ గ్రహించాను; నేను శ్రీరాయలవారి వేగువారిలో ఒకర్తెను, అంతఃపుర నారీమణులతో మెలగుతూ అనేక వేషభాషలతో సంచరిస్తూ రహస్యములు ఎన్నో గ్రహించాను. అవన్నీ ఎల్లుండి ఉదయంలోగా అప్పాజీవారికి అందాలె. అట్లా అందాలంటే తమరొక్కరే ఆధారం.

వసు—మాప్రభువుకున్నూ మీరాయలవారికిన్నీ మనస్పర్ధలు చాలా వున్నాయి. మాది కటకపురం; నేను నవాబువారికి స్నేహితుణ్ణి. నేను నీకు ఎట్లా సహాయం చేస్తాను. నాదగ్గర మాప్రభువు గజపతిరాజులవారి ఆజ్ఞాపత్రిము, శ్రీనవాబువారిఫర్మానాయున్నూ ఉన్నవి.

బాలిక—మీరన్నది కొంత నిజమే. కాని మీచరిత్ర పూర్తిగా తెలుసును. శ్రీశివబాలరెడ్డిపర్యులను అందుకోసమే జ్ఞాపకం తెచ్చుకొమన్నా. నేను నవాబుతరఫున మనిషిని అని మీరేమిన్నీ భయపడనక్కు. మీరీవూరు సంవత్సరంక్రితం వచ్చి పారశీకం నేర్చుకున్నారు. మీ గ్రంథాలన్నీ చదివాను.

ఆ ఆఖరుముక్కకు వసుబాలుని హృదయం హాయిమంది.

"నేనున్నూ, మాతండ్రి ప్రతాపనాయలవారున్నూ రాయచూరులో రాయలవారి వేగుసైన్యంలో పనిచేసేవారం అంతఃపురాల్లోని రహస్యాలు గ్రహించడంలో అతి చమత్కారంగా పని చేస్తానని మా నాయన గారంటూరు. ఆయనగ్రహించిన రహస్యాలు, నేను గ్రహించిన రహస్యాలు నాదగ్గరవున్నై; ఆయనదారిగా ఆయన, నా దారిగా నేను పారిపోదామని అనుకుంటూవుండగా ఆయన పట్టుబడ్డారు. మా యిద్దరికితప్ప యింక ఎవరికీ ఈరహస్యాలు తెలియవు. మీ చరిత్ర మొదటనుంచీ మాకు తెలుసును. మాతండ్రిగారు పట్టుపడిన తరువాత నేను మాచుట్టాలయిళ్లల్లో మాయమయ్యాను. నాసంగతి నవాబు వేగు సైన్యాధిపతికి, అతని జాబేదార్లకు చాలామట్టుకు తెలియవచ్చింది. పూర్తిగా తెలియదు. చిన్నతనాన్నుంచి మగబిడ్డలు లేని మాతండ్రి నాకీ వేగువిద్య చాలాబాగా నేర్పారు."

వసు—అయితే. నేను నీకు ఎట్లా సహాయం చేయగలను?

బాలిక—మీదగ్గిర నవాబు ఫర్మానా వుంది. అందులో వసుబాలరెడ్డిగారు అన్నది పంక్తిచివర వున్నది. అక్కడ భార్యతో అని చేరిస్తే సరిపోతుంది.

ఆమెముఖం సిగ్గులతో కెంపువారింది.

వసు—నీవు అవివాహితవా?

బాలిక—అవును.

వసుబాలుడికి ఏమిటో ఆనందమైపోయింది.

వసు—నువ్వు చెప్పేసంగతులు యథార్థములన్న గుర్తేది?

బాలిక తలవాల్చి చిరునవ్వు పెదవులచివర సుడులు తిరుగుతూ వుండగా వెనకకు తిరిగి ఏదోవస్తువు తీసి అతనివైపు తిరిగి చూపించింది.

అది శ్రీరాయల రహస్యముద్ర. ఆముద్ర విద్యానగర ప్రజలలో చాలా కొద్దిమందికే తెలుసును. వసుబాలుడికళ్లు పువ్వుల్లా విడ్డాయి.

"అమ్మాయీ అట్లాగేకాని నేను ఆఫర్మానా దిద్దలేనే."

"ఆపని నాదండి; ఆఫర్మానా నాచేతి కివ్వండి."

"కాని నాఫర్మానాలో వున్నసంగతులన్నీ నీకెట్లా తెలిసినవి?"

"అయ్యా! బీజపురంలో మిమ్మల్ని తణికీచేయడానికి వచ్చిన ఒకనాయిసైనికులు శ్రీచక్రవర్తి వేగుసైన్యంలో వున్నవారే!"

వసుబాలుడికి ఆశ్చర్యం వేసింది.

"అయితే నాపెట్టెలోవున్న రవిక, చీర నీవా? అవి బీజపురంలోనే ఆసైనికులాయి పెట్టివుంటారా ఏమిటి?"

"అవినావే. ఆసైనికులాయే మీపెట్టెలో పెట్టాడు. ఆయనే మీఫర్మానా చూశాడు. మీమీదే మావేగు ఆధారపడి వున్నదని మేమంతా నిశ్చయం చేసుకున్నాము."

ఆమె ఆఫర్మానా పుచ్చుకున్నది. ఆమె కూడా తెచ్చినపెట్టెలోంచి రంగులపెట్టె తీసి ఆఫర్మానామీద రాసిన వస్తూరిలాంటి వస్తూరితో అటువంటి రంగుతోనే "భార్యతో" అని రాసింది. వసుబాలుడు చూస్తూనే క్షణంగా మైమరిచి పోయాడు.

✂

వసుబాలుడి కవిహృదయం యాత్రస్తూ ఆబాలికమీదనే వుంది. ప్రేమాలోచనలమీద ప్రేమాలోచనలు వెల్లువల్లా పొగ్గుకు వస్తున్నవి. ఏవేవిటో భావించుకుంటాడు. తనెక్కిన గుర్రంబండి ఆమెసవారి వెనక్కు పోనిస్తాడు. ఏమి అందమైంది! పెద్దన్నగారి కవిత్వంలో, యితరకవుల కవిత్వాల్లో యీలాంటి నాయికను వర్ణించారూ? కనక ప్రబంధాల్లోనూ, గ్రంథాల్లోనూ లేరు అపరిమిత సుందరమైనటువంటి స్త్రీలు—అయితే ఎల్లాగ తాను ఈనవాబుసైన్యాలు దాటడం; ఎల్లాగ ఈబాలికనూ......వాళ్ళవాళ్ళకి అప్పచెప్పడం? బాలికలు కూడాచాలా తెలివైన వాళ్లు వుంటారు! ఏమి చాకచక్యంగా మాట్లాడింది; ఎంతనేర్పుగా వ్యాపారం సర్దుకువచ్చిందీ! ...... ఎంతకష్టం వచ్చినా ఆబాలికే తప్పించేశక్తి వుంది.—

అదృష్టవశాత్తు అతని ప్రయాణంకూడా రాయచూరు ప్రక్కన వున్నది. ఉలింది, అక్కడనుంచి పానగల్లు, దేవరకొండ మీదుగా గోలకొండరాష్ట్రము, అక్కడనుంచి నాలుగైదు మజిలీల్లో కళింగరాజ్యం చేరుకోవడంగా నవాబు వుద్యోగస్థులు ఏర్పాటుచేసివున్నారు.




[illegible] బాలికా పాఠశాల [illegible]



[illegible]త్సవము. శ్రీశారదాసమాజము. అనంతపురము



శ్రీశారదా [illegible] గ్రంథ పఠనాలయము.


రా. సా. వేమూరి సుందరి లక్ష్మీనరసింహారావుగారికి వీడ్కోలువిందు, బెజవాడ



దారిపొడుగునా నవాబుగారి సైన్యాలే ఎదురుపడ్డవి. వాన ప్రయాణీకుల్ని ఆపుచేయడం, నవాబుగారి ఫర్మానా చూపి పోని య్యడం నాలుగయిదుసార్లు జరిగింది. ఎప్పటికప్పుడు వసుబాలుడి ప్రాణా లైదున్నూ అతని అరచేతిలోకి చేరుకుంటూ వుండేవి.

మరునాడు సాయంకాలానికి వుళింది చేరుకున్నారు; సత్రంలో బసచేశారు. వూరంతా సైన్యాలు నిండి వున్నవి. సత్రంలో దిగగానే, ఒక సుబేదారు కొంతమంది సర్దారులతో వచ్చి వసుబాలుణ్ణి నవాబు ఫర్మానా చూపించమన్నాడు.

వసుబాలుడికి భయంవేసింది; కొంచెం కోపమూ వచ్చింది. మాట్లాడకుండా ముగం చిట్లించుకుంటూ ఫర్మానా తీసి చూపించాడు. ఫర్మానాకు సలాంపెట్టి ఆసుబేదారు దీక్షతో ఫర్మానాను ఎగాదిగా చూశాడు; కాగడాలు తెమ్మని ఆవెల్తురులో పరీక్షించాడు.

సుబేదారు—మీ భార్యపేరు?

అమ్మగొయ్యో! ఇదేం ప్రశ్న! వసుబాలుడిగుండె గుబుక్కుమన్నది. కోపముఖంతోనే-"సిరియాలదేవి."

సుబే—మీకెప్పుడు వివాహం అయింది.

"ఏడున్నర్థం అయింది."

ఈమాత్రం ధైర్యం వసుబాలుడికి ఇదివరకు కలగనేలేదు.

సుబే—మొదట వచ్చేటప్పుడు భార్యతో వచ్చారా?

"లేదు; కాని మాఅత్తవారూరికి బేగిరావుటపా పంపాను."

సుబే—ఏవూరగదీ?

వసు—(తడుముకోకుండా) అమరాబాదు.

సుబే—అయ్యా, మీరు కొండపల్లి సంస్థానం నుంచే వస్తున్నారు. మీసంగతి నాకు ఇదివరకే వేగు వస్తూవున్నది. కాని మీరు వివాహమైనట్లుగా నాకేవిధమైన సంజాయిషీ వచ్చివుండలేదు. మీరు బీజపురంలో వున్నంతకాలం ఎక్కడా భార్యతో వున్నట్లు కనపడలేదు.

వసు—ఏమంటే పారసీకం నేర్చుకునేటందుకు వచ్చేటప్పుడు- ఒక్క ఏడాదే పరదేశంలో వుండవలసి వచ్చినప్పుడు- భార్యనుకూడా తీసుకురావాలా? ఇంక స్వదేశం పోతున్నాంకదా, కంభంలో చుట్టాలు వుండడంచే ఆపట్నంపోదామని, భార్యను పంపమని మామ గారికి వుత్తరం పంపించినా.

ఆ సుబేదారుడు ఇట్లీ మాట్లాడకుండా వసు బాలుణ్ణి ఒకగదిలోకి తీసికొనిపోయి అన్నిదుస్తులువిప్పించి శల్యపరీక్ష చేశాడు. "సరే,మీరు పొండి" అన్నాడు.

సుబే—అయ్యా,మీ భార్యను కూడా తనిఖీచెయ్యాలి. మాలో ఆడవేగువాళ్లు వున్నారు. వారు పోయి తనిఖీచేస్తారు.

వసు—ఏమయ్యా, నేను శ్రీగజపతి మహారాజావారికి ముఖ్య సభ్యుల్లో నొకణ్ణి. వారి శ్రీముఖము, వారికి ప్రాణస్నేహితులైన శ్రీశ్రీ సుల్తాన్ బహదూరువారి ఫర్మానా వున్నవి. అప్పటికి నువ్వు అగౌరవం చేస్తున్నావు. ఇది మాప్రభువుకు విన్నవించుకోవాలి. అటుపైన ఏమిజరిగేదీ నువ్వు ఆలోచించుకో.

సుబే—సలామ్. మీరుచెప్పింది నిజం. అయితే మారహస్యాలు కొన్ని ఒకస్త్రీ—అంటే ఒకబాలిక,మీ భార్య అంతవున్నది- గ్రహించుకొనిపోయింది. ఆమె ఇంద్రజాలంలా మాయమై పోయింది. ఆమె పారిపోకూడదు. అందుకని మేము ఈలాంటి కట్టుదిట్టాలు చేయవలసి వచ్చింది. క్షమించాలి.

ఆబాలిక పరీక్ష అయింది.

ఒకస్త్రీ మేలిముసుగు వేసుకు వచ్చి ఆసుబేదారుకు ఒకకాగితం ముక్క యిచ్చింది అది వసుబాలుడు తనమామగారికి రాసినవుత్తరం. భార్యను త్వరగా పంపించమని, కంభంలో వున్న మామగారి యింటికి వెడుతున్నానని అందులో వున్నది.

కంభంలో నిజంగా వసుబాలుడి మేనమామ వుండడం నిజం. నిజంగా ఆవుత్తరంలో "శ్రీఅనురాగాది వాత్సల్యాలున్నా ...... శ్రీమామగారి పాదసముఖానకు లిమ్మానేని వసుబాలరెడ్డి సాష్టాంగ

దండప్రణామాలు చేయగలవాడై అర్పించుకున్నటువంటి మనవి......"

ఆశ వున్నది. అది తాళపత్రాల్లో యథాలాపంగా చూసివుంటాడు. లేకపోతే ఆవూరు తొందరగా ఏలా జ్ఞాపకం వస్తుంది? అప్పయ్యయ్యా, భగవంతుడు మహోపద్రవమైన గండం తప్పించాడు.

సుబేదారు—అయ్యా, నేను చెప్పిన ఆబాలికను ఎరిగిన కొందరు స్త్రీలు వున్నారు, రాయచూరు కాపురస్థులు. వాళ్లు పాళెంపుగంలో వున్నారు. వాళ్లని తీసుకురమ్మని అతివేగంగల రౌతును పంపించాను. వాళ్లు పొద్దున్నకు వస్తారు. అందాకా మీరు ఈస్థలంనుంచి కదలి వెళ్లకూడదు.

౬

వసుబాలుడి హృదయంలో రాయి పడింది. అతడు 'సరే' అని అతిస్థైర్యంగా కబురుచెప్పి లోనికి పోయాడు. గదిలో ఆబాలిక కూర్చునివున్నది. వసుబాలుడు "ఇది అంతా ఏమిటి—" అని ఏదో అడగబోతున్నాడు. 'ఉస్' అని ఆబాలిక సైగచేసింది. దగ్గరగా కూర్చుండమని పిలిచింది. పరవశుడైన వసుబాలుడు పోయి ఆబాలిక ప్రక్క కూచున్నాడు. ఆబాలిక అతిరహస్యంగా అతనిచెవులో— "నాగంగులపెట్టె వాళ్లెవ్వరికీ తెలియకుండా దొడ్డిముందు కాలవలో దాచివాను. రేపు నన్నెరిగున్న ఆడవాళ్లు వస్తారు. నన్ను ఆనవాలు కడతారు. నేను మిమ్మల్ని వృథాగా ఎందుకు ప్రాణాపాయమైన అవస్థలోకి తీసుకురావడం? నేను పారిపోతాను. మిమ్మల్ని వాళ్లేమీ చేయరు."

"నువ్వు పారిపోతే వాళ్లకి పట్టుబడకుండా వెళ్లగలవా?"

"ఏమో! నాశక్తి వున్నంతవరకు ప్రయత్నం చేస్తాను. నాప్రభువుకోసం నాప్రాణం పోతే ఏం?"

"అయ్యయ్యో! నువ్వు ఒక్కదానివే పారిపోగలవా? ఒక్క మనిషివి ఎంత పరుగెత్తగలవు— నీకు సహాయం చేసేవాళ్లు యుద్ధం ప్రారంభం అయిన తరువాత ఎవరు దొరుకుతారు—"

"మానాయనగారు 'ఎవరికి వారే సహాయం. వేసువారు పరసహాయం కోరరు. ప్రాణానికి వెరవరు—' అని చెప్పుతూవుండేవారు." వసుబాలుడు దీర్ఘంగా ఆలోచన ప్రారంభించాడు. అతనికి ఏమీ పాలుపోలేదు. ఈబాలికతో వెడితే ఇద్దరూ పట్టుబడతారు. తప్పదు! అప్పుడు ఇద్దరికీ మృత్యువే. చావు చాలా భయంకరమైంది; వొళ్లుజలుపు గొలుపుతుంది. తాను మహాకవిత్వభావాలు నేర్చుకున్నాడు. ఈమధ్యేళ్లలో రాసిన గ్రంథాలు గురువుగారికి వినిపించలేదు. ఆయన చిరునవ్వుతో మన్నించడం— తోడి సహాధ్యాయుల మెప్పులు పొందవద్దూ? రాయలకే అంకితమూ—అప్పాజీఅయ్యవారికి కృతి ఇద్దామని ఎంతకాలం నుంచో—

వసుబాలుడు ఉలిక్కిపడ్డాడు. ఆబాలిక ఉన్నదనే మరిచిపోయాడు. భయంతో ఆమెదగ్గిర్నుంచి కొంచెం పక్కకు జరిగాడు. శ్రీరాయల సభావైభవం, ఆనందంతో కూడుకొనివున్న తన సాధారణ జీవితం, పద్యాలు చదవడం— అన్నీ ఎదురుగుండా కనిపించినవి.

కాని—ఈబాలిక ఎంత అందకత్తె!— ఆమెలావణ్యం ఎంత వర్ణింపరానిది! కాని— ఇంతకష్టాలకు అధిదేవత అని ఎవరనుకున్నారు! అయితే తనప్రభువుకోసం ప్రాణాలకి వెరవకుండా రాజసేవా పద్ధతులలో తేలిపోయే దివ్యహంసలా వున్నది. ఆడవాళ్లకు రాజసేవ అవసరం లేదు. మడిచిమూర్ఛకుండా ఏమిటో—వికారమైన కార్యాలు!—నిజమైన సేవ సరస్వతీసేవ.—ప్రభువులు లేకపోతే సరస్వతీసేవ చేయనిచ్చేవారు ఎవరు? తనుకూడా వుంటే ఆబాలిక్కి కష్టం; ఎవరికివారని వారు పోతే!

అస్పష్టంగా చెవులకు వెక్కివెక్కి ఏడుపు వినవచ్చింది. వసుబాలుడి మనస్సు కలుక్కుమన్నది. ఆఅమ్మాయి చెయ్యిపట్టుకుని ఆబాలికను దగ్గరకు చేరదీసుకున్నాడు. అతనిచేతిమీద వచ్చిన కన్నీటిచుక్కలు పడినవి.

అస్పష్ట ధ్వనితోనే "ఓఅమ్మాయీ! నీకు సిరిగూలదేవి అని పేరుపెట్టుకున్నా......అప్పుడు నాహృదయం ఎంత ఆనందంతో భగవంతునికి ఎరుక! నాటి నా ఉత్సాహం, నాఆనందం ఈనాటికి మరిపోదు. నువ్వు ఒక్కదానవు వెడితే తప్పక సవాబునైనికుల చేతుల్లో పడిపోతావు. నువ్వు పరుగెత్తలేవు. నువ్వు నడవలేవు. ఒకరిద్దరు పగోడులు వస్తే వారితో—అ—అ—యుద్ధం చేయలేవు. కాబట్టి నేను న్నూ నీతో వుండాలిసిందే."

"మీరు కవులు; భక్తులహృదయం ఆనందతాండవం తన్మయమై పోయేటట్లు చేయగలరు. మీకు ఈతుచ్ఛయుద్ధాలు, ఈగొడవా వద్దు. నాకు కళ్ల నీళ్లువచ్చింది భయంచేత కాదు. ఆడదాన్ని—నేతగానిదాన్ని— ఇదివరకు పరపురుషునితో ఏవిధమైన సంపర్కమున్నూ కలిగివుండలేదు. నాప్రభువుకు ఏలా సేవచేస్తానా, రాయచూరు ఏలా స్వతంత్రస్వాధీనమవుతుందా—అని ఆలోచించగా ఆలోచించగా హృదయంలో వేగంపుట్టి, కంటినీళ్లువచ్చినవి. మాఆడవాళ్ల స్వభావమే కాదా అది."

వసుబాలుడికి పులకరాలు పుట్టినవి. ఏమికవిత్వం? తాను పురుషుడు— తనప్రభువు మహాచక్రవర్తి కృష్ణరాయలు మహాకవి — మహా విద్వాంసుడు—భోగి—వీరుడు—భక్తుడు! అతనికోసం ప్రాణం ధారపోయటం అత్యంతమూ గొప్ప కాక, అపరిమితమైన సంసారంగి తనజీవితం, ఆత్మ, సర్వంలయంచేసుకుంది. పూర్వకథానాయకులు ఎవరింత అదృష్టవంతులు! ఆబాలికదగ్గిరవుంటేనే పదివేలు. మందిగంధపుచెట్టు పెరటిలోవున్నట్టే! వెన్నెల వెన్న, అమృతము, పారిజాతపుష్పపువాసన, గీతావీచికలలో వున్న అంతరాంతర మాధుర్యం— అంతా మూర్తిభవించినట్లు వున్నది. ఈమె లేక నాబ్రతుకు కేమిటి; కవిత్వం ఏమిటి?

ఆతని వదనము జేవురించింది. వెయ్యి ఏనుగుల బలం వచ్చినట్లయింది. ఉత్సాహం తేజస్సులా వచ్చి ఆవరించి వేసింది. ఆమె దగ్గరగా వచ్చాడు; ఆమె పాదాగ్రము కరతలాలతో పట్టుకున్నాడు; తన హృదయాన్ని అదుముకున్నాడు; భగవంతుని ప్రార్థిస్తూ ఆమె నొసటి మీద పెదవులను ఆనించాడు.

ఆమె లేచి నుంచుంది. వసుబాలుని హృదయం ఆ బాలికకు అంకితం అయిపోయింది. ఆతని చెవిలో కొన్ని రహస్యాలు చెప్పింది. వసుబాలుడు మాట్లాడకుండా సత్రంకిటికీకి వున్న కమ్ములు నాలుగూ అతిబలంగా పీకివేశాడు. ఇద్దరు చప్పుడు కాకుండా ఆ చీకటిలోకి సత్రం వెనకగా గోడపక్కలనుంచి సందులో పడి బయట పొలాల్లో పరుగెత్తి మాయమైపోయారు.

సత్రంలో కీళ్ళగాని ఎదురుగుండా పహరాయిచ్చేవాడు ఏమరుపాటు లేకుండా హాం యిస్తూనే వున్నాడు.

౨

ఆ రాత్రల్లా పనికిపోట్లు పడుతూ, ఉలసుపడి ఒరిగిపోతూ, కాళ్ల నొప్పులతో, కనుతలబరువుతో యిద్దరు మైళ్ళు నడిచారు. రాంకలు-సుట్టలు- కష్టాలాంటి రాళ్లు. కొండ రాళ్లు, అడవిమృగాలధ్వనులు గుండెలు కలత పట్టేస్తున్నవి వసుబాలునికి. నక్షత్రాలు ఆసరగా నక్షత్రాల్ని చూచి ఆనవాలు పట్టుకుంటూ పశ్చిమంగా పోతున్నారు.

చల్లనిగాలి వీచింది. అస్పష్టమధురరాగం వినపడింది. కొంత కారుణ్యం గానంగానే పట్టెడుపు కృష్ణావని.

దారిలో సవాలక్షసైన్యాలు నెగళ్ళదగ్గిర కనపడ్డాయి. డేరాలు ఆ చీకట్లో తెల్లని గుడారాల్లా వున్నవి. భయపడుతూ చుట్టుదారులు చుట్టుకుంటూ వచ్చారు. నీరసము పడుతూన్నకొద్దీ, ఆయాసము ఎక్కువ అవుతూన్నకొద్దీ వసుబాలుని ధైర్యం, ఆనందం ఎక్కువగా సాగింది.

ఇంక ఏలాగు కృష్ణ దాటడం? అక్కడ కృష్ణ బొబ్బరిగట్టుగా వుంది. కొంచెం నిలువుగా కోసి వుంది. రాళ్లు రప్పలు. నెమ్మదిగా ఆగట్టునే తూర్పుగా వెళ్లడం ప్రారంభించారు. ఆ చీకట్లోనుంచి ఒక పిశాచధ్వనిలా, "ఎవరుమీరు? అక్కడ కదలకండా ఆగండి" అని వినవచ్చింది. ఇద్దరూ నిశ్చేష్టుల్లా అల్లాగే నిలుచుండిపోయారు.

ఎవరో చెకుముకి వెలిగించి కాగడా ముట్టించారు. ఇద్దరు నవాబు సైనికులు వీళ్ల దగ్గిరకు వచ్చి వీళ్లిద్దర్ని ఎగాదిగా చూచి వారిలో వారేదో సైగ చేసుకున్నారు.

ఒకడు—ఎవరు మీరు?

వసు—మేము దారి తప్పిపోయిన బాటసారులము.

వాడు—ఇక్కడ ఎక్కడ దారి తప్పిపోయారు?

బాలిక—ముల్కనుట్ట్రి గ్రామంనుంచి గద్వాల పోతున్నాం. దారిలో దొంగలు కొట్టినారు. అక్కడనుంచి పొత్తూ ఈలా వచ్చినాము.

వాడు—అల్లాగా! మిమ్మల్ని మా స్త్రీ మాసి చూస్తే అనుమానంగా వుంది. ఇక్కడ మైలుదూరంలో మా సైన్యం విశ్రాంతి తీసికొంటోంది. అక్కడికి మీరిద్దరు రావాలి.

వసుబాలుడు తన నడుముకు కత్తి వేసి వాగమాలెత్తి, ఆ అమ్మాయి ఆతనికేసి తీక్ష్ణమైన ఒక్క చూపు పంపించింది. "కత్తితో పనికాదు" అని మనసుని నిబ్బరం అయ్యింది వసుబాలునికి. కత్తి దగ్గరకేసి పోర మాలాడు. వాండ్లు ఇక్కడ వున్నారు. పోట్లు, కొట్లు వున్నవి. వీళ్లతో తాను దెబ్బలాడగలడా? ఇది సమయం ఉపాయంచేసి తెరగడం. అయితే ఏం? ఆతనిబొట్లు తెరచెను. ఇది సమయం. తన పరియాలను ఆశ్చర్యపడి పనిలో చూచ్చుకో నాలి. తెలుసుకున్నకొద్దీ ఆతనికి ఉత్సాహం ఎక్కువయింది. కోపం పెంచుకున్నాడు. సింహంలా ఒక్కగంతు వేసి ఎదురు నిల్చున్నవాడు పట్టుకొని ఒక్క తోపులో కింద పడేసి వాడి మొలనున్న కత్తి లాగుకున్నాడు. ఈ సంగతి మెరుములా జరిగింది. ఆయినవాడు కాగడా పట్టి పొడిచిన కత్తి చూసి ముందుకు దూకినాడు.

వెరాలనుంచి వసుబాలుడి కుటుంబంలో వున్న ఉగ్రం రాయిపెకలించుకొని వచ్చి ఒక పెద్ద వరదలా ప్రవహిస్తూ వచ్చింది. తండ్రి మహావీరుడు. ఆతని క్షాత్రియప్రాభవము ఆ ప్రాంతదేశంలో ప్రతివారి చేత పొగడ్త పొందింది. శత్రువులను గుండెల దడియాచేస్తుంది. ఆ ప్రాభవ్యము వసుబాలుని ఆత్మలో వుంది; దేహంలో సమైక్యమైవుంది. నాలుగైదు పోట్లు, అడ్డకోతలు, ఏటులు, మోపికలు అయినవి. ఆ సిపాయి డొక్కలో చేయిపెట్టి చిమ్మచీకట్లోనా నచ్చుకొన్నం ఆపు చేసుకుంటూ పడిపోయాడు.

ఆ బాలిక ఇదంతా చూస్తూనే వుంది. వసుబాలుని సాహసం చూసి ఆశ్చర్యపడ్డది. ఆమెకు అపరిమితసంతోషం కలిగింది. ఆమె కన్నులు నక్షత్రాల్లా మిలమిలలాడిపోయినవి. పడియున్న సిపాయి లేవకుండా ఆమె ఆతని పక్కపై కాలుపెట్టి నొక్కివుంది, ఆతనినదుమునే వేలాడుతున్న కైజారు తీసి కదలితే పొడిచివేయ వలెననివున్నది. కిందపడి వున్నవాడు తల రాయికి తగిలి చచ్చిపడింది; అతనికి స్మృతి వచ్చి కదలినాడు. బాలిక వెనక్కి తిప్పుకున్నది. వసుబాలుడు పీరూపం, స్నేహితుడి అనస్థా చూసి ఆతడు వసుబాలునికి తోడుకొరించాడు. వసుబాలుడు పారిపోదామని సైగ చేసాడు. అశోటుడు ఒక్క చిటికలో ఆ తెలతెలపోయే చీకట్లో డొంకలలో మాయమైపోయాడు.

వసుబాలునికి ఉత్సాహం వదలింది; భయము కలిగి గజగజలాడిపోయినాడు. తాను ఎల్లా చంపాడు ఒక మనుష్యుణ్ణి!—తన యింట్లో మాంసభోజనాదికములు పూర్తిగా మానివేసాడే. అమ్మయ్యో, వసుబా

లుసు కూలబడి వణుకుతూ అస్పష్టసంధ్యలో లీనమైపోయేముఖం రెండుచేతులా మూసుకున్నాడు.

ఆ బాలిక నలుగున్న చాకు అక్కడే పారవేసి వసుబాలుని దగ్గరకు గంతువేసి అతన్ని కౌగిలించుకొని, "మీరు చూపిన ధైర్యం, సాహసము, ఆయుధకుశలత అపరిమితమైన ఆనందాన్ని కలిగించినవి. మీకేమిభయం? మీరు శివబాలరెడ్డికుమార్లు కదా? ఒక్కమనుష్యుణ్ణి-విరోధిని-మనప్రాణాల్ని నిశ్చింతగా నన్నిని చంపివేసినట్లు తీసివేయదలంచుకొన్నవాడిని చంపుట ఏమిదోషము?" అని సానందాశ్రునయనాలతో అతనిముఖం చూసింది. వసుబాలునికి జీవితము ధన్యమనిపించింది. ఆ వెలుగు-చీకట్లలో చెదిరిపోయిన ముంగురులతో కాంతులని విజ్ఞతేమోముతో సౌందర్యపూర్ణమైన కన్నులతో తన్ను కౌగిలించుకున్న బాలికను చూచి వసుబాలుని పిరికితనం తెల్లవారి మంచులా పటాపంచలైంది. అతడామెను ఒడిలోనికి తీసుకుని దీర్ఘ మాఘ్రాణించి, "నువ్వు నన్ను ప్రేమిస్తున్నావా?" అని చిన్న ప్రశ్న వేశాడు.

"నాకు నువ్వు ఇష్టంలేదు; కాని మిమ్మల్ని చూచినకొద్దీ నాహృదయం సంపూర్ణంగా నీరాపాలయింది. ఇప్పటితో నా ఆత్మ, నాసర్వస్వము మీలో లీనమైపోయింది."

వసుబాలుడి హృదయం రాగాలుపాడింది.

"అయితే పరపురుషుణ్ణైన నాయెంపిక నన్ను తోటకోటలో ...."

"మానాయకుడు కొద్దివారాలక్రింపట మానాయనగారికి రహస్యమైన ఉత్తరం పంపించాడు. అది చూచి ఆయన గడియలకొద్దీ అదే ఆలోచించుకున్నారు. ఒకనాటి రాత్రి ఆయన నన్ను మారువేషం వేసుకోమన్నారు; ఆయనా వేసుకున్నారు. ఇద్దరం బయలుదేరాము. బీజపురంలో నవాబుగారి బందుఖానాలో మీదగ్గరకు వచ్చాం. ఒకవారం ఒక ముసలిసుబేదారుగా నటించారు, ఆయనకునూరుపూ రాలేదూ!"

"అయిద్దరు మీరా! నిజంగా!" ఆ బాలికను తన హృదయానికి ఇంకా అదుముకున్నాడు.

"మేము బయటికి వెళ్లిపోయిన తరువాత మానాయనగారు నన్నుచూసి, 'అమ్మాయీ అరవిందా, ఆ అబ్బాయే నీభర్త; అది శ్రీశ్రీ మన చక్రవర్తిఆజ్ఞ సుమా!' అన్నారు.

వసుబాలుడు ఆశ్చర్యంచేత అనిమిషుడయ్యాడు.

౭

తెల్లవారిపోతున్నది; మంచు విడిపోయింది; ప్రకృతి అంతా తూర్యారావములు సలిపింది.

వసుబాలుడు అరవిందాదేవి చేయిపట్టుకొని నెమ్మదిగా కృష్ణ దాటడం ప్రారంభించాడు. కొంతదూరం పోయేటప్పటికి లోతు



అయింది. వసుబాలుడికి ఈతరాదు. మళ్లీ వెనక్కు వచ్చారు. ఒడ్డున వున్న పడిపోయిన రెండుచెట్లు కట్టపడి కృష్ణలోకి తోశారు. ఇద్దరూ పట్టుకుని నెమ్మదిగా కాళ్లుకొట్టుకుంటూ నదిలోకి, లోతుల్లోకి తేలిపోయారు.

ఆ ప్రవాహానికి నదిలో చాలా దిగువను గట్టు ఎక్కారు. ఎండ వచ్చింది. దంతధావనాదులు చేసుకుని రాయదూరు ఎటు వుందా అని కృష్ణానదీతీరం వెంబడే నడక సాగించారు. వసుబాలుడు తలకు చుట్టుకున్న పైకండువా తడవలేదు కాబట్టి అది చీరపిడుచుకుని కట్టుకోమని అరవిందాదేవికి ఇచ్చాడు.

ఆమె పునహాపట్టుచీర పాముకుబుసంలాంటిది ఆ ఎండలో ఒక అరగంటకే ఆరిపోయింది. ఆరిపోయిన బట్టలు కట్టుకునిఇద్దరూ దారిసాగినారు.

ఆకలి! పొద్దెక్కినకొద్దీ ఆకలి ఎక్కువ అయింది.

అలాగే నడుస్తూవుండగా నెమ్మదిగా నెమ్మదిగా ఫిరంగుల చప్పుడు వినవచ్చింది. పెద్దకల్లోలము హోరు. వీళ్లు నెమ్మదిగా ఒక గుట్ట ఎక్కారు. ఎదుట రెండుసైన్యాలు హోరాహోరిగా పోరుతున్నారు. రెండుక్రోశాలు వ్యాపించి వున్నవి ఆసైన్యాలు. బందూకులు, తోపుఖానాలు చెవులపుటాలను బద్దలుకొట్టుతున్నవి. అతి పారవశ్యంగా కించిత్తు భయంతో చూస్తూ నిలుచుండిపోయాడు వసు

బాలుడు. అరవింద ఆకలిచేత, బడలికచేత, ఆయాసంచేత ఒడిలిపోయిన పువ్వులా నేల వాలిపోయింది. వసుబాలుడు చూసి, 'అమ్మగొయ్యో' అని ఆబాలికను ఎత్తుకొని నెమ్మదిగా అగుట్ట దిగాడు. "ఆనెగొంది సైన్యం రాయలసైన్యం అయివుంటుంది. అక్కడకు ఎలాగైనా జేరుకుంటేమా, మాప్రాణాలు మావి" అనుకుంటూ వసుబాలుడు ఆవైపుకు ఆ చెట్ల చాటునుంచి వెళ్లుతూవున్నాడు.

ఆతని హృదయాన్ని పసిపాపలా హత్తుకుపోయిన ఆ బాలిక



ఆతని ముగం చూసి, "ఈ సమయంలో నేను బ్రతుకుతానని తోచదు. నన్ను వదిలి మీరు వెళ్లిపొండి" అని అన్నది.

వసుబాలుడు భయపడి కోపంతో, "నేనా నిన్ను వదలడం? పెన్నిధి దొరికిన పేదలా వున్నాను. పాలసముద్రంలో లక్ష్మి విష్ణువుకు దొరికినట్లు నాకు దొరికినావు. నా ప్రాణం అంతా నీలోనే వుంది. నువ్వులేని ఈ జగత్తులంలో శిలాబాలపక్షి పుణ్యములేని పంజ్రి—"

ఆ బాలిక నవ్వుతూ ఆతనినోరు మూసివేసింది.

"ఆనెగొంది శ్రీచక్రవర్తి సైన్యం, మనం ఎలాగో అక్కడికి పోవాలె. నాకు ఏమీ ఓపిక లేదు. కాబట్టిమీరు నన్ను దింపండి; కొంత దూరం నడవగలను. అలా నడవలేనప్పుడు మీరు నన్ను......ముఖ్యంగా ఈరెండువస్తువులు మీదగ్గిర వుంచండి: ఇది శ్రీచక్రవర్తి రహస్య ముద్రిక; ఇది మీరు మాకు అమరాబాదు పంపిన భేగరావు ఉత్తరం" అని నవ్వుతూ యిచ్చింది. "ఎందుకూ ఈవుత్తరం" అని చిరునవ్వుతో వసుబాలుడు ఆవుత్తరం చూసుకున్నాడు. అచ్చంగా తన దస్తూరే.

"ఈవుత్తరం ఎందుకు దాచుకోటం?"

"ఆవుత్తరమే అతిముఖ్యమైంది. ఒకవేళ మీరు వొక్ఖరే మాట్లాడే స్థితిలో వుంటే అప్పాజీవారికి ఈవుత్తరం యివ్వండి."

"ఈవుత్తరం, ఈముద్రిక ఎలా దాచావు దేవీ! ఆసరదారు ఒక స్త్రీచేత తణిఖీచేయించాడు కదా!"

"వేగులవారిలో శ్రీచక్రవర్తి వేగులవారికి సరిపోయినవాళ్లు భరతఖండంలో లేరు. ఆరెండున్నూ నాజడముడిలో దాచుకున్నా-నామయంతా వెతికిన మనిషి తలకట్టు వెదకలేదు సుమండీ!"

వసుబాలుడు ఈనాలుగునాళ్ళుంటి కష్టంలోనూ ఎరగని కొత్తసంగతులు నేర్చుకోడమనే ఆశ్చర్యంలో పడివున్నాడు.

ఆరెండువస్తువులున్నూ వసుబాలుడు నడుముకు కట్టుకుని బట్టలు సర్దుకున్నాడో, లేదో విరిగిపడ్డ ఒకకొండ ప్రవాహంలా సుల్తాను సైన్యం పారిపోతూ ఆదారిని వచ్చారు. అనేకమందికి గాయాలు తగిలి నెగరుస్తూ వున్నారు. వారివస్త్రాలు రక్తాలు; కారుతున్నవి. వారి గుర్రాలు విరిగిపోయివున్నవి. విరిగినకత్తులు ముక్కలైనడాళ్లు ప్రాణాలకోసం పరుగెత్తుకుపోతూ వచ్చారు.

వాళ్ళు వీళ్లని చూశారు. కొందరువేగులు ఓపిక లేకపోయినా గుర్రాల్ని వీళ్ల మీదకి తిప్పారు. వసుబాలుడు అరవిందాదేవిని వెనక్కు తోసి, కత్తిలాగి ఝళిపించి, జేవురించిన ముగంతో హృదయంలో ఏమాత్రంలేని భయంతో నిలుచున్నాడు. గుర్రాలు సకిలిస్తూవుండగా నలుగురువేగులు నాలుగువైపులా వచ్చారు. అరవింద చూస్తున్నది.

ఆగోజాన వసుబాలుడు దెబ్బతగిలిన సింహంలా పోరాడుచు; దెబ్బలుతిన్నాడు; రక్తధారలవరుపుతో ఉదయభానుబింబం అయ్యాడు. కొనవూపిరి వున్నంతసేపు ఏటు ఏటుకు తప్పుకోడం, గాడుపు పోటుకు సంగడం, అలా యుద్ధంచేసి వేటకుక్కలముందర కొమ్ములజింకలా, పెద్దపులులమధ్య వృషభరాజంలా, తనదగ్గిరకు వాళ్లని రానీయకుండా యుద్ధంచేశాడు.

చేతిలో కత్తి యెగిరిపోయింది; నెత్తిమీద బలమైనగాయం తగిలింది. కళ్లలో మెరుములుకమ్మి గిర్రున తిరిగిపోతూ గబుక్కున చైతన్యం తొలగి పడిపోయాడు.

దాచి వుంచుకున్న బాకు తీసింది; నాలుగు దెబ్బలు తిన్నది, ఒకవేగువాణ్ని పొడిచివేసింది; మహాశక్తి అయిపోయింది అరవిందాదేవి. నాలుగుక్షణాలు జరిగినవి.

ఇంతలో దిక్కులవిన్పడు, సింహనాదాలు వినబడ్డవి. రాయలు గుర్రపుదళంకాబోలు, విల్లునుంచివచ్చే బాణంలావచ్చింది. దానితో చెల్లాచెదరై పారిపోయారు బీజపూరు ఆరౌతులు. అందులో ఒకడు కసిగొని గుర్రంమీదనుంచే వంగి, తూలి పడపోతూవున్న అరవిందాదేవిని ఒక్క ఉదుటున జీనుకి లాక్కొని పారిపోయాడు.

ఆవచ్చినరౌతులది చూశారు; వాళ్ల వెనక అమితవేగంగా వచ్చిన సైన్యం తరుముతూ ఉడాయించారు. కాని నాయకుడు పక్కనున్న రౌతుకి "ఇప్పుడు జరిగిన ఆఅధర్మయుద్ధంలో ఒకవ్యక్తి పడిపోయివున్నట్టున్నాడు: చచ్చినాడో బ్రతికివున్నాడో చూచిరా—కొనవూపిరివుంటే నెమ్మదిగా నీదగ్గిరమందులు ఇచ్చి మన శిబిరానికి తీసుకుపో"

అని ఆజ్ఞయిచ్చాడు. ఆతడు వెనుతిరిగి మన వసుబాలుడు పడివున్న స్థలానికి వచ్చాడు. నాడి చూశాడు. 'ఊ' అని తల వూపుకున్నాడు. మందులసంచిలోవున్న ఒక చిన్న మాత్ర తీసి పళ్లు బిగిసిపోయివున్న వసుబాలుడి నోరు బలంతో విడదీసి ఆమాత్ర వేశాడు. దానితో వసుబాలుడు ఒక్క నిమేషంలో మూలగడం ప్రారంభించాడు.

౬

వసుబాలుడికి మెలకువ వచ్చేటప్పటికి ఒకగుడారంలో వున్నాడు. మందిపగుపులు, దిండ్లు ఒకమూలకు పెంపెంపుగా పరిచివుండగా, అందుమీద పడుకొనివున్నాడు. గుబురుకన్న తోబ్బోగా అక్కడేవున్న ఒకాయన బుద్దిని వనక్కు పడుకో పెట్టాడు.

వసు—నే ఎక్కడున్నాను?

అతడు—శ్రీవిద్యానగరాధీశ శ్రీశ్రీవీరాధిరాజ యరగంపు కృష్ణరాయసార్వభౌముని శిబిరంలో వున్నావు.

వసుబాలుడు ఆశ్చర్యంతో మళ్లీ లేవబోయాడు. నెమ్మదిగా చిరునవ్వు నవ్వుతూ "వద్దు!" వసుబాలుణ్ణి వెనక్కు పడుకోబెట్టాడు.

వసు బాలుడు—ఒక బాలిక వుండాలి!

"ఆమె క్షేమంగా వున్నదిలెండి".

వసు బాలుడికి అప్పుడు ధైర్యం కలిగింది.

అతడు—ఈరోజుకు నువ్వు కదలకూడదు. గాయాలు బలమైనవి తగిలాయి. రక్తం చాలా నష్టం అయింది. అందుకని నా ప్రార్థన.

వసు—అవంతా నాకు తెలియదండీ. నేను ఇప్పుడు తత్క్షణం అప్పాజీవారిసన్నిధికి పోవాలి. నేనువారికి అతి ముఖ్యమైనటువంటి వేగు యివ్వాలి.

అతడు—రేపు యివ్వకూడదూ?

వసు—ఇప్పుడు జరిగే యుద్ధప్రాముఖ్యం మీకు తెలుసునా?

అతడు—నేను వైద్యుణ్ణయ్యా!

వసు—వైద్యులకికూడా ఎందుకు యుద్ధం చేతకాకూడదూ? కవులుఅందరూ యుద్ధం చేయవలసిందేకాదా!

అతడు—నిజం, నేను శ్రీనరసింహదేవరాయ సార్వభౌములదగ్గిర సేనానాయకత్వం చేశాను.

వసు—అమ్మయ్యా! అట్టయితే సరే. మీకు నమస్కారము. నాకు ఇప్పుడు బలం వచ్చేటందుకు ఇవ్వండి. నేను అప్పాజీవారి శిబిరానికి పోతా!

ఫిరంగులమోత వినబడుతూనే వుంది.

ఆవ్యక్తి మారుమాట్లాడకుండా తన మందులపెట్టెలోంచి ఒక బుడ్డి తీశాడు.

"ఇందులో ఒకమందు వుంది: ఒక చుక్క అమృతం; రెండు చుక్కలు విషం. ఈచుక్క తాగిన పదునాల్గు గడియలదాకా మనిషి యుద్ధం చేయగలడు; ఏనుగును ఎత్తగలడు. తర్వాత నాలుగు రోజులు లంకణాలు చేయవలసివస్తుంది."

వసుబాలుడు సరే అన్నాడు. ఆచుక్క తాగినాడు. ఆతని దేహంలో ఒకశక్తిప్రవాహం అతివేగంతో ప్రవేశించి కొండ పిండికొట్టగలనన్న బలం వచ్చినట్లయింది. లేచాడు. ఆవైద్యుడు పైనవున్న సేవకునికి ఆజ్ఞయివ్వగానే ఆతడు గుర్రం ఒకటి తీసుకువచ్చి నిలుచున్నాడు. వసుబాలుడు ఆగుర్రం ఎక్కాడు. ఇంకొకరౌతు సిద్ధంగా వున్నాడు. ఆతడు ముందు, వసుబాలుడు వెనకగా మహాపట్నంలావున్న శిబిరంలో ఆగుడారాల వీధుల్లోనుంచి వెళ్లి వెళ్లి, అనేకమంది రౌతులు; బలమైనపదాతులు కావలికాస్తూ, పట్టుజల్తారిముత్యాలతో అలంకరించి కుచ్చులందించిన వున్న గుడారందగ్గిరకు వెళ్లారు. ఆపక్కనే ఆడంబరరహితంగా సౌభాగ్యము చూపిస్తూవున్న గుడారందగ్గిరకు వెళ్లారు.

దారిలో వసుబాలుణ్ణి అనేకమంది రౌతులు ఆపినారు; కాని ముందుపోయే ఆశ్వికుడు ఏదోజవాబుగాచెప్పగా పోనిస్తూవుండేవారు.

ఆగుడారందగ్గిరకు వెళ్లి గుర్రాలు దిగారు. అక్కడవున్న ద్వారపాలకుడు లోపలికి పోనీయేందుకు గునుస్తూ వున్నాడు. వసుబాలుడు ఒకముఖ్యకార్యమువల్ల శ్రీసార్వభౌముని సేవకుడు వచ్చాడని చెప్పమన్నాడు. ద్వారపాలకుడు పనికిరాదన్నాడు. వసుబాలుడికి కోపం వచ్చింది. "చాలాముఖ్యవిషయం: అందుమీదనే అంతా ఆధారపడి వుందయ్యా!" ద్వారపాలకుడు లాభంలేదని తలవూపినాడు.

వసుబాలుడు గుర్రంయెక్కి బయలుదేరినప్పటి నుంచి తాను పఠాణీలతో పోరినవిధం, తనకు స్పృహతప్పినవిషయం అంతా జ్ఞాపకం వచ్చింది. తనకు శ్రీదేవి అరవిందాదేవి ఏమయి పోయినది? సురక్షితంగా వుందంటే! ఎక్కడ వున్నది? ఆవైద్యుణ్ణి ఇంకా తప్పేళ్లు అడగవలసిందే! కాని ఆ రేపి ఆజ్ఞ శిరసావహించేగా, తాను యీవేగు శ్రీఅప్పాజీవారికి తెలియజేయడానికి వచ్చింది. ఆ, జ్ఞాపకం వచ్చింది. ఆబేగిరావు ఉత్తరంతోపాటు ఆమె శ్రీసార్వభౌముని రహస్యముద్రిక యిచ్చింది. అది పనికిరాదా!

"ఓద్వారపాలకుడా! ఈగుర్తుచూసి నీయిష్టం వచ్చినట్లు చేయి" అని వసుబాలుడు తన దేహాన భద్రపరుచుకొన్న ఆముద్రిక చూపించాడు. ఆద్వారపాలకుడు వంగి నమస్కారముచేసి, తత్క్షణమే లోపలికి పోయి వచ్చి, "శ్రీఅప్పాజీప్రభువు మీరాకకోసం చూస్తూవున్నారు" అని అన్నాడు.

వసుబాలుడు లోనికి పోయాడు. విజయనగరసామ్రాజ్యం దేదీప్యమానంగా మట్టమధ్యాహ్నసూర్యుడులా వెలిగేటట్టుచేసిన శ్రీసాళువ

తిమ్మరుసు మహామంత్రులవారు పరుపులపై అధివసించి, ఏవో పత్రాలు తిరగవేస్తున్నారు.



వసుబాలుడు అమ్మగునకు వీరనమస్కారముచేసి నుంచున్నాడు. తిమ్మరుసు "నువ్వు ఏవేగువాడివయ్యా! నీముఖం నాకు పరిచయంగా వుండే."

"ప్రభూ, నేను వేగుసైన్యంలో లేను. ఈవుత్తరం తమకి అందజేయవలసిందగా ఒకబాలిక- అరవిందాదేవి, ప్రతాపనాయులవారి కుమార్తె- ఇచ్చింది." అని ఆవుత్తరం యిచ్చాడు.

తిమ్మరుసు అతి ఆనందంతో ద్వారపాలకుణ్ణి పిలిచి, "శ్రీ తిమ్మన నాయకులవారిని, శ్రీ వేగేశిన అనంత మల్లవర మహారాజులంగారిని సార్వభౌముని సభాభవనానికి రావలసిందిగా చెప్పు" అని ఆజ్ఞ యివ్వగానే ఆ ద్వారపాలకుడు పైనవున్న ఒక చమూపతికి ఆ ఆజ్ఞ అందిచ్చాడు. అప్పాజీ లేచి వసుబాలకుణ్ణి దగ్గరగా తీసి, "అబ్బాయీ! నీవిషయం చూస్తే నువ్వు అపరిమితమైన కష్టాలకు ఓర్చి ప్రాణాపాయప్రదమైన లేఖ పట్టుకువచ్చినట్లు నాకు స్పష్టమౌతూంది. శ్రీసార్వభౌముల కడ నీచరిత్ర చెప్పవలసినదిగాని రా!" అని ఆతన్ని వెంటపెట్టుకొని, తన మందిరం దాటి సార్వభౌముని మందిరంవైపు నడవడం మొదలు పెట్టినాడు. దారిలో సైనికులు, చమూపతులు, దళవాయులు అంతా వీరనమస్కారములు చేస్తూనే వున్నారు. అప్పాజీగారిని చూడగానే సార్వభౌముని మందిరపు ద్వారపాలకులు, చక్రరక్షకులు, రక్షకవీరులు, అంతా నమస్కారాలతో దారి యిచ్చారు. ఒక పారి పార్శ్వకుడు పరుగెత్తికొనిపోయి, సార్వభౌమునికడ మోకరించి, శ్రీ అప్పాజీవారు వస్తున్నారని మనవి చేసుకున్నాడు. సార్వభౌముడు చిరునవ్వుతో లేచి స్వాగతమిచ్చారు. మన వసుబాలుడు సార్వభౌముని ఎదుట మోకరించినాడు. సార్వభౌముడు అప్పాజీవంక చూచి, తలపంకించి, ఇది ఎవరు అని సంజ్ఞగా ప్రశ్నించినాడు.

"ప్రభూ! ఇతడు అతి ముఖ్యమైన వేగు పట్టుకొని వచ్చినాడు. తిమ్మన్న నాయకులకు, అనంతమల్లవర మహారాజులకు కబురు పంపించినాను."

సార్వభౌముడు ఆపరుపుల సింహాసనంమీద కూచున్నాడు. వసుబాలుణ్ణి ఎదుటవున్న పరుపులమీద కూచోమని శ్రీఅప్పాజీ సంజ్ఞ చేశాడు. ఇంతలో తిమ్మన్న నాయకులు, అనంతమల్లవర ప్రభువూ వచ్చారు.

వారు వీరనమస్కారాలు చేసి తమ ఆసనాలమీద సార్వభౌముని కనుసన్నతో అధివసించారు.

అప్పాజీ అరవిందాదేవి వుత్తరం తిమ్మన్న నాయకులకు యిచ్చినాడు. ఆవుత్తరం చూసి తిమ్మన్న నాయకులు "ఇదేమి" అని ప్రశ్నించాడు.

తిమ్మరుసు- "అరవిందాదేవి వుత్తరం."

"ఆఁ! వచ్చినదా! వచ్చిందా! ఇక రాయరాయలు రెండునిముషాల్లో పట్టుపడింది! ఏది! ఎవరది- నీళ్ల డేగిసా చిన్నది పట్టుకురా" అని సంతోషంతో తొందరపడ్డాడు. డేగిసా రాగానే తన దగ్గర వున్న సంచిలోని సీసాలోవున్న సారా కొంత అందులో చల్లి నీళ్ళు కలపమని ఆజ్ఞయిచ్చి ఆవుత్తరం అందులో వేశాడు. పైన వసుబాలుడు సిరియాలదేవిని పంపమని నాయుడుగారికి రాసినవన్న వుత్తరం అక్షరాలు మటుమాయమైపోయాయి. ఆవుత్తరం నీళ్ళలోంచి తీసి, అద్దె, హారతికర్పూరపు వుండ ఒకటి తీసి వెలిగించి ఆసెగలో ఈవుత్తరం పట్టుకున్నాడు. మంత్రంలా ఆపెద్దపత్రంమీద గీతలు, అక్షరాలు చీమలబారులాంటివి కొత్తవివచ్చి ప్రత్యక్షమయినవి.

సార్వభౌముడు, తిమ్మరుసు, తిమ్మన్న, మహారాజు అందరూ ఆవుత్తరం మధ్య పెట్టుకొని, "ఇదిగో, ఇక్కడ అగడ్తలోతు తక్కువ,

అని ఆజ్ఞయిచ్చాడు. ఆతడు వెళ్ళకాపలా ఎక్కువ వుంచలేదు. ఇక్క స్థలానికి వచ్చాడు. [illegible]తం. ఇక్కడ ఫిరంగులు మంచివి కావు." అని మందునీ చూసుకుంటూ దీక్షగా ఒకగడియ తదేకధ్యానంలో వున్నారు.

అయినది. సార్వభౌముడు చిరునవ్వునవ్వుతూ వసుబాలుణ్ణి దగ్గిరకురమ్మన్నారు. వసుబాలుడు దగ్గిరకువెళ్లి ఆసనందాపునిలబడ్డాడు.

"నీచరిత్ర చెప్పు."

వసుబాలుడు చక్రవర్తి ఆజ్ఞకాగానే ఆజలతారు సుగారం, ఆ మణిదీపం బుడ్ల మిరుమిట్లు, పట్టుపరుపులు, కాశ్మీరరత్నకంబళ్లు, పట్టుకలంకారీతెరలు, ముత్యాలజాలర్లు- అన్నీ మరచిపోయాడు. కవి భావోన్మాది; ప్రేమప్రాణైకజీవి. ఆనందాత్ముడు అయిపోయి మొదటనుంచి పూసగుచ్చినాడు; చరిత్ర ఏకరువుపెట్టినాడు.

ఆతనికథలో అందరూ తన్మయత్వం పొందినారు. సార్వభౌముని ముదము, అప్పాజీగారిసంతోషము కన్న తమ్మన్ననాయకులు పొందిన ఆనందము అపరిమితము; ఒకపారిపార్శ్వకునితో చెవులో రహస్యం చెప్పి పంపించాడు.

"ఏమిటోయ్, నువ్వు శివబాలరెడ్డి నాయకుల కుమారుడవా?" అని సార్వభౌములు ఆశ్చర్యం వెలిపుచ్చినారు.

"పెద్దన్నగారి శిష్యుడవా!" అని తిమ్మరుసు తల పంకించాడు.

"పారశీకం నేర్చుకునేందుకా బీజపురంవెళ్లా" అని మల్లనరప్రభువు చిత్రం అయిపోయాడు.

తమ్మన్న నాయకులు మాట్లాడనే లేదు.

వసుబాలునికథ పూర్తిఅయింది. ఆతడు చక్రవర్తి ఎదుట సాష్టాంగ నమస్కారించి, "మహారాజాధిరాజా! నేను ఆబాలికను......... ఆమె ఇప్పుడు ఎక్కడవున్నది? ఆమెకుఆపద లేదుగదా? ఆమెచరిత్ర ఏమిటి? నాకు తెలియజేయ ప్రార్థించుచున్నాను" అన్నాడు.

సార్వభౌముడు చిరునవ్వుతో వసుబాలుణ్ణి దగ్గిరకు రమ్మని, తన మెళ్లోఉన్న దివ్యమణిహారం ఒకటితీసి ఆతనిమెళ్లోవేసి, తల నిమిరి— "కవివిన్నీ, వీరుడవున్నా అయి నీను [illegible] —స్వయంగాకేమూర్తా [illegible] చసుకో!-అని పెద్దనామాత్యులకి కబురు పంపవలసింది" అని అన్నారు.

ఒకద్వారపాలకుడు వేగంగా పోయినాడు. వసుబాలుడు భూలోకంలో లేడు. ఇదివరకు చక్రవర్తిని మారంగా చూడడమే; ఆయనతో మాట్లాడలేదు. ఆయన తలనిమిరినప్పుడు శ్రీఆదివిష్ణువు ఆశీర్వదించినట్లయింది. జన్మసాఫల్యంఅయిందిఅనుకున్నాడు వసుబాలుడు.

ఇంతలో ఒకపక్కనుంచి పెద్దనామాత్యులు, ఒకపక్క నుంచి శివబాలరెడ్డినాయకులు చక్కావచ్చి సార్వభౌమునికి నమస్కారములు చేసి ఆసనాలు అధివసించారు.

వసుబాలుడు ససంభ్రమంగా లేచి గురువుగారికి సాష్టాంగ నమస్కరించాడు. ఆయన లేవదీసి, "ఏమి చిక్కావు, గట్టితనం దాల్చావు; ఈగాయాలు, ఈకట్లు ఏమిటిది!" అనిఅన్నారు.

వసుబాలుడు తండ్రికి సాష్టాంగనమస్కారించినాడు. ఆతడు కుమారుని ఎత్తి మూర్ధమాఘ్రాణించా. డుకళ్ళనీళ్ళు తిరుగుతూవుండగా, గొంతుకలో డగ్గుత్తిక పడుతూవుండగా, కుమారుణ్ణి గట్టిగా కౌగిలించుకున్నాడు. అక్కడవున్న అందరకు కళ్లల్లో నీళ్ళు తిరిగినవి.

అప్పాజీ "శివబాలరెడ్డివర్యా! నీకుమారుడు తన సార్వభౌమునికి, శ్రీవిజయనగర సామ్రాజ్యానికి తీరరాని ఉపకారం చేసినాడు. శ్రీసార్వభౌములు అతనికి నూరాపాలెం జాగీరు దయచేయుచున్నారు." అని అప్పుడే చక్రవర్తి స్వహస్తనామాంకితమైన ముద్ర వేయగానే అపత్రము పుచ్చుకొని వసుబాలుడికి యిచ్చినారు.

ఇంతలో ప్రతాపనాయులు ఒక బాలికను మేలిముసుగులో కొనివచ్చినారు. అందరూ ప్రతాపనాయకుణ్ణి బహూకరించారు.

వసుబాలుడి గుండెలు కొట్టుకున్నవి. ఆతనికి దివ్యగీతానాదములు వినిపించినవి. నేయూరు అపరిమిత సుగంధములు వీచినట్లయినవి.

అప్పాజీ- ప్రతాపనాయకా! నువ్వు నీసార్వభౌములకు చేసే సేవ అపరిమితము. నీకుమార్తె ఎవ్వరికిన్నీ సాధ్యముగాని రహస్యభేదనాలు నీసహాయంతో చేసి అత్యుత్కృష్టమైన సేవ చేసింది. ఆమెకు శ్రీసార్వభౌములు నూరాపాలెం జాగీరు పక్కవున్న వీరాపాలెం జాగీరు దయచేస్తూవున్నారు. ఆరెండు జాగీర్లు కృష్ణాతుంగభద్రల్లా ఉండుగాత!

సార్వభౌములు, మల్లనరప్రభువు, తమ్మన్ననాయకులు "తథాస్తు" అని అన్నారు.

అప్పాజీ సార్వభౌమునివంక చూసి అన్నారు- "దేవా! ఈతమ్మన్ననాయకులే ఈనాటకానికి సూత్రధారులు. ఈలా వస్తుందని అనుకోలేదు. ఈఅమ్మాయి అంతం లోకప్రసిద్ధం. అమ్మాయిని వసుబాలుడికి యివ్వడానికి తనకుడిచెయ్యి అయిన ప్రతాపనాయని కోర్కతో ఆబాల ఏదో కష్టంలో, దొంగలు కొట్టినట్లుగా ఏర్పాటు చేసి, వసుబాలుడు చూసేటట్లుగా చేసి ఆతను ఆమెను రక్షించేటట్లు చేయాలిసిందిగా ఆజ్ఞ పంపించాడు. శివబాలుని 'కుమారునకు ప్రతాపునకుమార్తెను యిచ్చునట్లు శ్రీదేవర ఆజ్ఞ ఇదివరకే పుచ్చుకొన్నాము కదా!' అని నేను పంపినాను. కాని అసలు జరిగినకథ వేరు. విగ్రహుడే వసుబాలుని కథ తాను నడిపాడు."

౧౦

వసుబాలుడు ప్రతాపుని శిబిరానికి పోయాడు. అంతఃపురండేరాలు ప్రతినాయకుని డేరాకు వెనుకగా వుంటాయి. అంతఃపురస్త్రీలు కనబడరు! అయితే అదృష్టం, ప్రతాపనాయకులు లేరు. ఇంతలో డేరాకు ఒకద్వారానికి వున్న తెర ఒత్తిగింపబడింది. ఒకవ్యక్తి మెరుములా, సుగంధప్రవాహం సుడిగాలిలా, వేయి ఆనందాల సుడిగుండంలా వచ్చి వసుబాలుడి ఒళ్లో పడింది. వసుబాలుడు మైమరచాడు. వెనకయీలాగే వచ్చిందికా! వాళ్ళిద్దరూన్నూ ఆతన్మయంలో ఒకరిగాయాలు ఒకరు చూసుకుంటూ ఒక్కటే ఆశ్లేషంలో తమతరువాయి కథారహస్యం చెప్పుకుంటూ వుండిపోయారు.

తుమ్మెద పెండ్లికొడుకు

జి. జాషువగారు



కొండల నందు గుంజిగురుఁగొమ్మలు మేసి మదించు భద్రనే
దండకపోలదానజల ధారలఁ దానము లాడఁబోయి యు
ద్దండకఠోరకర్ణములు దాఁకిన మూర్ఛిలితో? మరేల రా
కుండెద? నీవిలంబనము నోర్చునె తేఁటిపడంతి షట్పదా?

కోరిక పల్లవింప నదిగో సుదతీమణులెల్ల నీముఖాం
భోరుహదర్శనార్థమయి పుష్పవిపుట్టములన్ ధరించి కాం
తారనికేతనాంగణవిశాలతలంబుల విశ్రమించి యు
న్నారిఁక రాకయున్న దహనంబునఁ గ్రుంకెదరోయి షట్పదా!

కాకులు కూసినంతన యొకాయొక నిద్దురనుండి లేచి మా
ధ్వీకము దొంగిలింపఁ బరువెత్తితి వబ్జహితుండు క్రుంకునం
దాఁక సుధాశనాపహరణం బొనరించెద వేలనోయి? నా
లీకవనంబు కన్నుముకుళించిన సిగ్గిటు లేమి షట్పదా?

తమ్ముల చుట్ట మస్తగిరి దాఁగ; మృగాంకుఁడు తూర్పుకొండనె
త్తెమ్ముల కెక్కె చిక్కని సుధారసభుక్తి చకోరబంధు బృం
దమ్ముల కిచ్చె నింతనలదాఁక గృహంబుఁ దలంప వేల? నీ
తుమ్మెదపెండ్లికూఁతుల నెదుర్కొనఁ రాఁగదనోయి షట్పదా!

పూవులు దాఁచుకొన్న మధువుం దనివారఁగఁ గ్రోలియింటికిం
దేవలెనన్న యాస నలుదిక్కులకెక్కెడు నీచరిత్రయం
దేవ జనించి పద్మవనవల్లి మొగంబు మరల్చె నింత తృ
ష్ణావిలబుద్ధి తమ్మిచెలి కంపకపోవదు నిన్ను షట్పదా!

మొన్న వివాహమాడితివి ముగ్ధపడంతుల పెండ్లియైన యం
త నన్నవమల్లికామధునదంబులఁజొచ్చితి వెంతకాల మీ
క్రొన్ననతీవ జొంపములఁ గూఁతలువెట్టెద వింకనైన రా
కున్న జగంబు మెచ్చదనియుం దలపోయ వదేల షట్పదా?

బంగరుపూవుటింట్ల తలవాకిలిఁ ద్రొక్కని బిచ్చగాని ని
న్నుం గని నవ్వుచుండు సుమనోనిచయంబిది నోటివింత నీ
యంగనకంఠమం దలరదా యలనాఁటి సువర్ణసూత్ర మో
భృంగకుమారకా! కుదువఁ బెట్టవుగా మధుమద్యపాయివై?

———

నీలాంబరి

రాయసం వెంకటశివుఁడు గారు, యం. ఏ., యల్. టి.

౧

చెన్నపురిమహాసభలు దర్శించి, సొమ్మిచ్చి శోకము తెచ్చుకొనినట్లు మనస్తాపమున క్రుగ్గుచు, సాయంసమయమున కీల్పాకుతోటలోఁ గూర్చుంటిని. ఆచటి పెద్దచెట్లపై పిల్లవాయువులు ప్రసరించుట వలన మెల్లని సంగీత మారంభమయ్యెను. మెత్తని పానుపువంటి పచ్చిక మీఁదఁ బండుకొని, నిర్మలమగు నంబరతలము నుపలక్షించుచు ఈమూఁడునాళ్లనుండి నన్ను విడనాడిన మనశ్శాంతిని మెల్లమెల్లగఁ జేపట్టుకొనుచుంటిని. మనస్సును గలంచెడివి చిన్నచిక్కులే యైనను ఒక్కపెట్టున వాని నుండి విముక్తిఁ గాంచుట దుస్తరము. మరల మరల నా మనస్సు తాత్కాలికకష్టములు తలపోయుచు వంతఁ జెందుచుండెను. దేశీయసభా ప్రతినిధులకు విడుదులలోఁ గలుగని సదుపాయములవైపుకును, సంస్కరణసభలో నాంధ్రజనులు గాంచని ప్రాముఖ్యము కొఱకును, పార్కు వేడుకలలోఁ జూపఱకు లభించని వినోదముల దెసకును నామనస్సు మరలమరలఁ దిరుగుచుండెను. అంత దూరమున వచ్చెడి యొకపురుషుని యాకారము గానఁబడెను. ఈయన నాకుఁ బరిచితుఁడే; నా పూర్వపు గురువులలో నొకరు. సజ్జనుఁడయ్యును, ప్రాఁతవడిన యూహలు నంటిపెట్టుకొనియుండు నీమహాశయునినుండి ముఖము త్రోలఁగింపఁ దలఁచుకొంటిని! స్వర్గము చేరినను 'నడేకులు' తప్పవే! ప్రాఁతమనుష్యులు, ప్రాఁత భావములు, ప్రాఁత పద్ధతులు—వీనిని మొదలంట నాహృదయమునుండి పెరికివేయఁ దలంచితిని. యౌవనపు నూత్న భావములతో నుప్పొంగు నా మనసున కీప్రాఁతవానితోఁ బనియేమి? యువకులు, క్రొత్తత్రోవలు, నూతనపరిస్థితులు వీనిలోనే భారతదేశమోక్ష మిమిడియున్నదని తలంచి, తలవంచి యామనుజుని బారినుండి తప్పించుకొనఁ జూచుచుంటిని.

ఆయన యంతమాత్రమున నూరకపోక, "ఎవరక్కడ? పురుషోత్తమూ!" అని కేకవైచెను. "ఇదేమిరా, ఈసంధ్యవేళ నీయనకంటఁ బడితిని!" అని సణుగుకొనుచు విధిలేక నేలఁబరచిన యుత్తరీయము నెత్తిసిజుట్టి, లేచిపోయి యాయనను గలసికొంటిని. ఉభయకుశలోపరి, గురువు తనదారిని దాను సాగిపోయి, అమితవాంఛనీయ మగు స్వేచ్ఛకు శిష్యుని వదలివేయునని కాంక్షించితిని! కాని యటు జరుగలేదు. చీఁకటిపడుచున్నతఱి చెట్లనీడ నిలువ రాదనియు, నామనస్సును గలంచెడివి నిజమైన కష్టములు గావనియు నన్నాయన బోధించి తనతోఁ దీసికొని పోయెను. యౌవనముపై వార్ధక్యము చూపించెడి యట్టి నిరంకుశాధికారమునకు నేనంత లోఁబడక గసలినను, చేయున దేమియు లేక, ఆయనవెంట నడుగు లిడితిని. మహాసభా ప్రతినిధులకు మద్రాసువారి యాతిథ్యము ఒప్పిదముగ నున్నదనియును, సంఘసంస్కరణసభా కార్యక్రమభారము మనయాంధ్రసోదర సోదరీమణులే యాతూరి సహించుట ఎంతో శుభావహమనియును మాగురువులు నాకు నచ్చఁజెప్పిరి. మనస్సునఁ గొంతకలఁక దేఱి నేనంత వారితోఁ గలసిపోతిని.

"అయ్యో! రాత్రిసమయమైనది. బసకుఁగాక మన మిపు డెచటికి బోవుచున్నాము?" అని నే నడిగితిని.

"పురుషోత్తమూ! నీకుఁ జెప్ప మఱచితిని- చెన్నపురి వచ్చినప్పుడెల్ల, నాపూర్వపరిచితులఁ జూచికాని మరలిపోను. రేపే నే పయన మేర్పఱచుకొన్నాను గాన కొందఱుమిత్రులఁ జూచి పోవలెనని యిటు వచ్చుచున్నాను" అని నాగురువర్యులు చెప్పి,ఒకచెట్టున కెదురుగనున్న యింటిసంఖ్య తెలిసికొనిరమ్మని నన్నంపిరి.

తెలిసికొనివచ్చి చెప్పితిని. ఆగుమ్మమునొద్ద కాయన పోయి,"నీలాంబరమ్మ యున్నారా!" అని తలుపుతట్టెను.

పరిచారిక తలుపుతీసి, "అమ్మా, స్త్రీలసభకుఁ బోయి నారు. వచ్చుసమయమైనది. మీరు లోపలఁగూర్చుండుఁడు" అని యాహ్వానించెను. అంత మేము పురుషపురము లోనికిఁ బోయి కూర్చుంటిమి.

"పురుషోత్తమా! మనము సందర్శింపఁబోవు స్త్రీ చరిత్రము విచిత్రమైనది. ఆమె వచ్చులోన నాకథ విని పించెదను" అనిపలికి హరాయన యిట్లు ప్రారంభించెను.

౨

"నలువదియొక్క సంవత్సరములకుఁ బూర్వము క్రిస్మసుపండుగలలో నొకానొకసంవత్సరము వేడుకలు జరుపుటకై పేరున్నపార్కులో నెన్నియో పెద్దకుటీరములు వేయఁబడెను. ఇప్పుడు నా కన్నులకు దప్పగాఁ గానవచ్చిన పార్కువేడుకలలో నాలుగవవంతువానికే ఆనాఁటివారు చెవి కోసికొని యుండిరి. అప్పటి స్వల్ప వినోదములకే యాకాలపు ప్రజలు ఆనందమున మిన్నుముట్టుచుండిరి. ప్రతిదినమును వేలకొలఁది జనులు వినోదములు దర్శించుట కాయుద్యానవనమునకే వచ్చుచుండిరి. ఒక కుటీరమున నాటకము, రెండవదానిలో గారడీ, మూఁడవదానియందు విచిత్రవస్త్రప్రదర్శనమును జరుగుచుండెను. ఇటు లేకకాలమున నెన్ని వినోదములలో జనుల చిత్తాకర్షణము చేయుచుండెను.

"ఒకసాయంకాలము, ఒక కుటీరమునిండ జనులు మూఁగియుండి, గారడీవినోదములు చూచుచుండిరి. అప్పుడు ప్రమాదవశమున దడీ నిప్పంటుకొని, పాకపై కెగఁబ్రాకెను. జనులదృష్టి యాటలయందే యుండుటచేత, మంట నడి కప్పున కెగయువఱకును పెక్కండ్ర కా యుపద్రవము దృగ్గోచరము గాకుండెను. చూచినకొందఱు ఒకమాఱుగ లేచి, 'పాకకు నిప్పంటుకొనినది!' అని గట్టిగ నఱచి, ద్వారమువైపునకుఁ బరుగులిడిరి. మంటలు కనుఁబడకుండియును, మాటలు వినఁబడకుండియును, వీరిని జూచి నలుదిశలనుండినవా రొక్కుమ్మడిగ లేచి, ఏదో యుపద్రవము సంభవించినదని మాత్రము గ్రహించి, కేకలు వేయుచు ద్వారమువైపు ముఖులైరి. పార్కులో వేసిన యా నాఁటిపాకల కన్నిటికి నొక్కొకద్వారమే యేర్పడియుండెను. ఆ యిరుకుదారిని వందలకొలఁది మనుష్యు లొకసారి పోవుట కలవిగాక జను లొకరినొకరు త్రోసికొనుచు, బైటపడుట కనేకప్రయత్నములు చేసిరి. ప్రాణభయము చేత పలువురు పరుగిడఁబోవ ప్రయత్నించిరి, స్తంభముల తాఁకుటచేత గాయపడి, చేతులు విఱిగిపోయిరి. ఇంతలో పొగ మంట తెగఁబ్రాఁకి, పాకను యావత్తు వ్యాపించెను. కాలు చుండిన కొయ్యలు పడి, గారడీచేయువారి సమీపము లోని జనులు కొందఱు జారి, యగ్నిహోత్రునకు నాహుతియైరి. వెలుపలకు రాలేకపోయినవారు లోపలనుండి, చెప్పనలవికాని వేదన కగ్గమై కొట్టుకొనుచుండిరి.

చేరువనే యుండిన తక్కిన పాకలలోనివారి కగ్ని నిజము వెంటనే ప్రమాదము తెలుపఁబడెను, లోన మూఁగిన జనులు చెప్పనలవిగాని యలజడిపాలైరి. ప్రజాసంక్షోభమునకు మితిలేదు. ఉజ్జ్వలముగ ముష్టిదగ్ధములకో మూఁడు కందమని జను లనుకొందురు. పరిస్థితిమన్ననో, విస్తృతమునకు నవ్యాయుపదమునను చెప్పఁజాలను! ఎవరో ఒకరు పాకకు నిప్పంటుకొనెననియు, పార్కుప్రాంతమందలి బోనుల నుండిన పెద్దపులులు తప్పించుకొని పాకలలోఁ జొచ్చె ననియును ప్రజలు విపరీతముగ నేర్వాటువిధమునఁ జెప్పు కొనిరి. 'నిప్పు', 'పులి' యను సగముపూర్తిమాటలు చెవిఁ జొచ్చిన జనసమూహము ఒక్కపెట్టున పాకలలోనుండి బైటపోవుటకుఁ బ్రయత్నించుచుండిరి. పాక కొక్కొక మార్గమె యుండుటచేత, జను లొకరినొకరు త్రోసికొనుచు, ఒకరిపై నొకరు పడుచుండిరి. శరీరసత్త్వము లేని వారు, పసిపిల్లలు, స్త్రీలు, వృద్ధులును జనులయొరపిడికి క్రుంగుచును, కాళ్లక్రింద నలుగుచును, దెబ్బలుతినుచును, చెప్పనలవిగాని బాధలపాలైరి. ఆమూఁకకు నిజము చెప్పి, ధైర్యమార్గము సూచించి, అపాయములో నుండఁగలవా రెవ్వ రుంగారాకుండిరి. కానిచో మృత్యుదేవత అనాయాసము గాను, ఆవినోదరంగమున, తన వేయినోళ్లను తెఱచి,

లీలాలాస్యము చేయుచు, జనసమూహమును దనయిచ్చ వచ్చినచొప్పునఁ గబళించుచుండెను.

3

"బాల్యదశనుండిన నే నాకాలమున చెన్నపురిలో విద్యార్థిగ నుండి, వినోదములుచూచుట కానాఁడు పార్కునకు వెళ్లియుంటిని. ఉపద్రవముసంగతి వీనులఁ బడఁగనే నేనుండు కుటీరమున జనసమూహము తుపానుసమయమున సముద్రతరంగములవలె లేచి, పిచ్చివారివలె కేకలు వైచుచు, ప్రాణసంరక్షణార్థమై ద్వారముకడకుఁ బరువులిడసాగిరి. జను లచ్చట మిక్కిలి క్రిక్కిరిసి యుండుటచేత, కాలుసాగుటకే సందుండకుండెను. అందుచేత, ప్రజాసంక్షోభము మేరమీఱి యుండెను. పైఁబడు నుండనున్న యుపద్రవము మాకుటీరమున లేకున్నను, ఎవరిప్రాణములు దక్కించుకొనుటకు వారుచేయు ప్రయత్నములే యందఱికిని ఉపద్రవము తెచ్చిపెట్టుచుండెను. దారికొఱకు పెనఁగులాడుచును, త్రోసికొనుచును, తిట్టుచును, శోకించుచును, అచటి మనుజులు తమమానవత్వమును మఱచిపోయి, మృగప్రాయులుగ సంచరింపసాగిరి. ఒక్కింత యోపికగలిగి మెల్లమెల్లగ నడచినచో నందఱును భద్రముగ, సులభముగ ద్వారము చేరియుందురు. కాని ప్రాణములమీఁది మమకారమున ఒకరికాళ్లొకరికి బంధములుగను, ఒకరిచేతు లొకరికి ఉరిత్రాళ్లుగను బరిణమించెను. నే నపుడు పైకిఁ జూచి, 'ఆహా! నిర్హేతుకముగ నెట్టిఘోర మృత్యువు పాలు కానలసివచ్చినది దైవమా!' అని నిట్టూర్పువిడిచితిని.

"ఈసంక్షోభము వలన ఆకుటీరమున నొకరిమొగ మొకరికిఁ గానఁబడుటలేదు; ఒకరిమా టొకరికి నచ్చుచుండుటలేదు. ఐన నట్టి కోలాహలమునందు, 'తొందరపడవద్దు!' అనుమాటలు పలుకు బొంగుగొంతొకటి యపుడపుడు వినవచ్చుచుండెను. ఇది మొదట నెవరును లెక్కచేయలేదు. కాని యిట్లు హెచ్చరించుచుండు మనుష్యుఁడు కొన్నినిముసములలో ద్వారపుస్తంభమున కెగఁబ్రాఁకి, అచట దడిని తనచేతి బెత్తముతో మోఁదుచు, 'సోదరులారా! వేగిరపడకండి! మెల్లగ నడచిపొండి— మీకు వచ్చిన యుపద్రవ మేమీలేదు!' అని బిగ్గఱగ నఱచుచు, బెత్తమును కదలించుచు, జనుల తీవ్రగమనము సరికట్టుచుండెను. ఈతఁ డెవరాయని నే నట్టె పైకిఁ జూడఁగా బుగ్గమీసములతో శోభించు పెద్దపులిమోమునంటి లావుమొగముగల మిల్లరుదొర యాకృతి కానవచ్చెను. మిల్లరుదొర హెచ్చరికపుమాటలవలన జనుల యాతురతయు, ఆర్పులును క్రమక్రమముగ శమించెను. ఇపు డచటినుండి ప్రజలు నెమ్మదిగ నడచిపోఁజొచ్చిరి. నడువలేని బాలకులను తనమూఁపుననిడుకొని మిల్లరు బైటికిఁ గొనిపోయి విడిచివచ్చుచుండెను. ధైర్యవిహీనలగు నబలల కామిహా సీయుఁడు తన చేతికఱ్ఱను చేయూఁతగ నిచ్చి రక్షణస్థానముఁ జేర్చుచుండెను.

"బైటపడి బ్రతికితినిరా దేవుఁడా యని నిట్టూర్పు విడుచుచు నేను దూరమునఁ దగులఁబడుచున్న పాకవైపునకుఁ బరుగులిడుచున్న గుంపును జేరితిని. అచటనే ముట్టమొదట నిప్పుపుట్టినదని ప్రజలు దానిని జూపించుచుండిరి. ఆకుటీరమునుండి తప్పించుకొనఁగలిగిన జను లిదివఱకే బైటికి వచ్చివైచిరి. ఇఁక నెందఱో లోపల చిక్కుపడియుండిరనియు, కొందఱి దేహములు తగులఁబడుచున్నవనియును, కొందఱు కాలుసేతులు విఱిగి పడిపోయిరనియు జనులు చెప్పుకొనుచు, కుటీరద్వారముఁ జేరిచూడవలెనని త్రోసికొనిపోవుచుండిరి. కాని యచటి వోద్యమము చూడవలె ననుకొందురే కాని, ఆపన్నులను దప్పింపఁ గోరెడి సచ్చింతమాత్రము వారి కెవ్వరికిఁ బొడమకుండెను. ఆ ద్వారముఖముదగ్గఱ వెనుక మాకుటీరమునొద్ద యఱచిన పురుషుని కంఠస్వరమె నాకు వినవచ్చెను. 'ఇక్కడ కెవరును రావలదు. లోపల చచ్చిపోవుచున్నవారిని వెలుపలికీడ్చివేయవలెను.' అని మిల్లరుదొర గొంతు చీల్చుకొని యఱచుచుండెను. ఆయన చొక్కాయి మసితోఁ గప్పఁబడియుండెను. పైనుండి రాలు నిప్పుకణములవలన దానిలో తూట్లు పడుచుండెను. 'మీరిఁక కదలిరండి, రండి!' అని యాయన కనేకులు బైటనుండి బోధించి, సైగచేయు

చుండినను, ఆమహామహుఁడు అట్లు చేయక, ఒకమూల యడఁచుచును, ద్వారముదగ్గఱ పడిపోయి సగము మృతి నొందిన వారి కళేబరములను బైటికి లాగివేయుచును, ఇంక నిట్టిసాయము నేగచేయుట కెవ్వరైన తనకుఁ దోడ్పడుఁడని జనుల వేఁడుచును ఉండెను. ఆయనకు సహాయులు ఎంత్తిగ లేకపోలేదు: ఇంకొక తెల్లవాఁడును, ఒక హిందూ యువకుఁడును ఆయనను శీఘ్రము కలిసికొని ఆయన యాజ్ఞ చొప్పునఁ బనులు నెఱవేర్చుచుండిరి. లోకము నిండ వ్యాపరించుచున్న యంధకారమును బైటికిఁ దోలుట కేర్పడిన వా యనునట్లు, పైనుండి గాలి పడిపోవుచుండిన యొక్కొయ్యాల మెఱుఁగులు ప్రజ్వలనే చేయు నాముగ్గురు మనుష్యుల ముఖములును తళతళమని మెఱయుచుండెను. లోకసంరక్షణార్థ మావిర్భవించిన దేవతలవలె వారు గాన్పించిరి.

'ఈపాటికి వెడలిపోవుదము!' అని యిరువురు సహకారులును ఎక్కుడు తొందరపెట్టుచున్నను మిల్లురు దారు వారిమాటలు వినక, 'కడసారి ప్రయత్న మొకటి చేసెదను. దక్షిణపుదిక్కున నొకస్త్రీ యాక్రోశము గాన వచ్చుచున్నది!' అని మండిపోవుచున్న యింటిలోనికి కట్లు చొచ్చెను. తోడనే పొగ వారి కనులను గప్పివైచెను. అగ్నిదేవుఁడు నాలుకలు చాఁపుచు వారి నాహుతిఁగఁ జేయఁ జూచుచున్నట్లుగఁ గానఁబడెను. 'ఇంక రండి, రండి!' అని యిరువురు స్నేహితులును, మూఁగిన జనులును మిల్లురుదారను బిలిచి, చప్పట్లు గొట్టిరి. అంత నొకశరీరమును కుడిబుజమున వైచుకొని, యింకొకరిని జేత నుంచుకొని, తగులఁబడుచున్న తనదుస్తులను రెండవ చేతితో నులిపికొనుచు, మిల్లురుదార బైటికి వెడలివచ్చెను. ఆనిముసమముననే పాకపైకప్పు ఒక్కమాఱుగఁ గ్రిందికి గుభాలునఁ గూలిపోయెను!

మిల్లురుదార దుస్తులు అచ్చటచ్చట కాలిపోయెను. యుద్ధరంగమున మహావీరుని శరీరమువలె నాతని దేహము గాయములతోఁ గప్పఁబడియెను. ఆయన మాత్రము తన బాధను దలంపక, తాను కడపటిసారి తెచ్చిన శరీరమును గ్రింద నుంచి, 'మిత్రులారా! నే నీస్త్రీ నెట్లైన రక్షింపవలెనని మండుచున్న కుటీరములోనికిఁ బోయి, నేల పడియుండిన యామెశరీరమును కదలింపఁగాఁ, అది చుక్కవలె నిప్పుగాఁ గనఁబడెను. ఆమెహస్తములలోఁ గట్టిగ బంధింపఁబడి యొకపిల్ల యుండెను. శిశువును దిగవిడుచుట పాపగా దని యాపెఁ జేత నుంచుకొని తల్లిని మూఁపున మోచికొని, మెల్లగ బైటఁ దెచ్చితిని. మూర్ఛపడు: ఈశిశువునకుఁ గొనయూపిరి యున్నట్లున్నది!' అని పలికెను. ఆపుడు ముఖముమీఁద నీళ్లఁజిలికింపగాఁ, ఆపిల్ల కదలి, కనువిచ్చి, కూర్చుండెను. ఇట్లుండఁ జూచి బిడ్డ యంతట చేసెను బడియుండిన తల్లి యొమ్ముఁ జేరి, నిర్జీవయగు మాతయొద్ద నశ్రుపాతము చేయఁజూచెను. ఆదృశ్యము మానవ హృదయమును బాష్పతోయములు ముంచివైచెను. కొండవలె నిలువఁబడియుండిన మిల్లురుదార యుడిమచేత నున్న దేహదుఃఖములతోఁ దన కనులు దుడుచుకొని, కుడి చేతితో ఆపిల్లను తల్లికళేబరమునుండి తీసియెత్తి, 'నీలాంబరిమూ! నీవును, నా సోదరుఁడు పాదరు ఫిలిప్పును చేసిన పాపమునకే యింత పిల్ల యెట్లు నాఁడు బ్రదికినది. ఇది హిందూబాలిక. తల్లి అమ్మనుండి తీసి నిన్ను నీవశము చేయుచున్నాను! నీవే యికనుండి దీనికిఁ దల్లియు, తండ్రియు! మన మిపుడు ఇంటికిఁ బోవుదము. దుస్తులు మార్చి నలుపుచున్న గాయములకుఁ గట్లుగట్టించుకొందము' అని పలికెను. రణరంగమునఁ బోరి శత్రుసమూహముమీఁదఁ బరిపూర్ణవిజయముఁ గొనిన శూరాగ్రేసరులవలె నాముగ్గురు ముందుపట బైటికి వెడలివచ్చిరి. వారిని బాగడి ప్రశంసించని వ్యక్తి మద్రాసునగరమున నాదినములలోఁ గానరాదయ్యెను.

౪

"నేను క్రైస్తవుఁడను కాను-మిల్లురుదారశిష్యుఁడను కాను-కాని, ఆనాఁటనుండియు నాకును మిల్లురుదారమహానీయుని మనస్సున గాఢముగ నాటినది. పురుషనామమున కట్టి మహానీయుఁడే యర్హతగలవాఁడు. ఈమిల్లరు దైవాంశసంభూతుఁడు కాఁడాయని నేను పలుమారు మనస్సున వితర్కించుకొనుచుందును. మనుష్యమాత్రున కిట్టి

మహాత్కార్యనిర్వహణము సాధ్యమగునా యని యనేకప ర్యాయములు నేను విస్మయమందుచుందును! ఆపుణ్యపురుషుఁడానాఁడు గావించిన సత్కార్యము లీక్షించి మిరుమిట్లుగొనిన నాకన్నులసంభ్రమ మింకను శాంతింపలేదు!- మిల్లరుదొర ఎమ్మట చిరకాలము చెన్నపురికి, భారతదేశమునకుఁ జేసినసేవ లోకవిదితమే. ఆయన పడసిన విఖ్యాతియు నపారమైనదగే. కాని, పి లమ్మాడి గొంగడిన బొగ్గులును ఆమ్ముచుందురు: ఆపుణ్యపురుషుని వినుతించిన నోటనె ఆయనమీఁద నిందను జనులు గుసగుసలుగఁ జెప్ప కొనసాగిరి. తాము నీరుపోసి పెంచిన కీర్తిస్మృతిమును తమ చేతులతోనే తెగటార్చినఁగాని మాయప్రపంచమునకుఁ దనివితీరదు! లోకమెట్లు ప్రేలినను నావిశ్వాసము నాది సుమీ! మిల్లరుదొర పరమపవిత్రుఁడని నామతము. ఆయనను దరింపఁజేయుట కానాఁడు ఆయనగావించిన మహోపకార కార్యములే చాలును. ఎట్టిమానవులకైన జీవన్ముక్తి గాంచుట సాధ్యమగునేని ఎట్టిమహాశయులలో మిల్లరుదొర ప్రథమగణ్యుఁడని నా పరిపూర్ణవిశ్వాసము!

"నీలాంబర మొదల్యారు ఆకాలమున మిల్లరుదొరకు ప్రియమగు విద్యార్థులలో నొకఁడు. అట్లు తనగురుసన్న్యానితోఁ బాటుపడ వారిచే నొసఁగఁబడిన బాలికను మూఁపునఁగైకొని యింటికేఁగిన నీలాంబరమును ఈబాలిక నెట్లు పెంచఁగలనా యనుచింత నాఁటినుండియు వేధింపఁదొడంగెను. బ్రహ్మచర్యాశ్రమముననే విద్యాపరిపూర్తి యగువరకు నుండవలెనని కాంక్షించు నీలాంబరము అభిమానపుత్రికారక్షణము కారణముగా వెనువెంటనే గృహస్థాశ్రమస్వీకారము చేయవలసివచ్చెను. లోకజ్ఞానమెఱుఁగని యాబాలదంపతులు పుత్రికారక్షణముతో సంసారయాత్ర నారంభింపవలసివచ్చుటచేత మితిలేని కష్టములపాలైరి. కాని యల్లారు ముద్దుగఁ బెరుఁగు "నీలాంబరి"ని జూచి వారు తమకష్టములన్నియు మఱచిపోయిరి. నీలాంబరి యున్నతవిద్యాభ్యాసముచేసి, తన వినయవివేకసంపదచే జననీజనకుల కాచంద్రార్కమగు కీర్తి సమకూర్చెను. నాసహపాఠియు, మిత్రుఁడునగు నీలాంబర మొదలియారు తనపుత్రికకుఁ జేయవలసిన విధ్యుక్తధర్మము నెఱవేర్చి యిటీవల కీర్తిశేషుఁడయ్యెను. నీలాంబరి విద్యాధికుఁడును, సుగుణాన్వితుఁడు నగు నొకపురుషుని కిల్లాలై, సత్సంతానమును గాంచి, ఋజువర్తనమున మెలఁగుచున్నది!"

ఇట్లు నాగుహూర్తముఁడు పలుకుచుండఁగనే, వీథితలుపు తెఱచినచప్పుడయ్యెను. గృహస్థుఁడును, గృహిణియును తమసంతానముతో నింటఁ బ్రవేశించిరి. నాగురుప్రముఖాబమున నేలని పెఁబరిచితుఁడనైతిని. క్రిందటిదినము సంఘసంస్కర్తల... మండెను. ఆ స్త్రీస్వాతంత్ర్యమునుగుఱించి తీర్మానమును పాదించిన స్త్రీరత్నమే నీలాంబరి యగుటకు నే నాశ్చర్యపడి లోకేశ్వరుని సంకల్పములు విచిత్రములుగదా యనుకొంటిని. వీరు హిందువులయ్యును, వీరిపుత్రులకు మిల్లరు, ఫిలిప్సు అను క్రైస్తవ నామములు గలుగుట నా కెంతమాత్రము విపరీతములుగఁ దోఁపలేదు. నా ప్రియమగు నీలాంబరమును గుఱించి మాటాడుచున్నపుడు, నడివయస్సున నుండిన యాకాంతకనుఁగొనలనుండి యశ్రువులు సంతతధారగ నొలుకుచునే యుండెను. ఇంక మిల్లరుదొర స్మరణ మావనితామణికి రామస్మరణమే. చనిపోవుట కాఱునెలలముందు ఆమహాపురుషుఁడు తనకు వ్రాసినజాబు పెట్టెనుండి తీసి యాకాంత చదువుచుండఁగా, మిల్లరుదొరమాహాత్మ్యము నేను గూడ కొంత గ్రహింపఁగలిగితిని. ఇప్పుడైన మన మద్రాసువారు మిల్లరునకు 'మహాత్మ' యను గౌరవబిరుద మొసఁగి యేల తమపేరు నిలువఁబెట్టుకొనఁగూడదా యని నేను విస్మయ మందితిని.

కవిసోదరులు: పువ్వాడ శేషగిరిరావు, చోడవరపు జానకిరామయ్య గార్లు



నాకవాహిని సవతు రత్నాకరుండు-చనవులం జూపి మన్నించు శైలజాత
తెలుఁగుపొలములం దీయనిజలము పోసి-స్వర్ణధాన్యవర్ష్మఁ బండించు సస్యలక్ష్మి.

చనుఁ గుడిపి తెనుఁగుదేశము-జనియించినదాద యమ్మ సాకెను వనితా
మణి కృష్ణానది; తొత్తొట-మును గలవ్రాతియుఁ డితమయి యుయ్యాలఁ దూఁగెఁ గటర్.

నను లేఁతపచ్చిక కోనలపైఁ దం నెత్తి-వికసించుఁ జిలుపుఁబూవునకీయ శోభ
అరవిమ్ముచున్నట్టి విమలమౌక్తికములు-మధుపానఁ జొక్కు భృంగములు గములు
ఒకటొకటి నలిసితెరాకు టొంగిరమ్ము భజించి-'కూ'యని కూయు పుంస్కోకిలములు
గగనమ్ము నెలపెసి గరుసతీమూఁపున్ - ధరణిపై బల్లని గుంతయుబాలు
లేఁత ప్రొద్దులను బలి గిల్లింత లిడఁగ-నుబ్బి నృత్యమ్ము సేయు మయూరములును
తేఁత పంగావిమలుసఁ దాల్చిన సాంధ్య-కన్య కాతిథ్య మిచ్చెడి కరణి దోఁప.

సూర్యనాగపాశము వనానూనరుచులు-తనువునం జెల్ల నింపిన యుదయ విధాన
'గరగర'నింపొందుచు క్రొమ్మొనిచాంతిఁ బూని-విరుల సకమ్ముఁ దైకొని వెలఁదపూర్తి.

మేలిమిజాళువా సిగ్గెడి మేని నిగారపుఁ జెల్వు గుల్కఁ జం
బాలసముద్భవాభ సుకుమారములై సొబగారు బాహువల్
గ్రాలఁగ నంచయానము బయాబరి సేసి చరించు మానవా
వాలకుఁ బాపొసంగి వనవాటికఁ బూవులు సేకరించుచున్.

కమ్మని దేహకాంతి యొడికమ్మగు చక్కఁదనంబు గండభా
గమ్ములు లేఁతనవ్వు చలికారము విశ్వముతోఁ జెలిమిన్ విశా
లమ్మగు ఫాలభాగము విలాసపుమూర్తియుఁ గల్గి "మూఁడులో
కమ్ముల నిట్టి చున్నె" యనఁగాఁ దగు సుందరుఁ డొక్కఁ డచ్చటన్.

అలసగతిఁ బోవుచుండఁ బయ్యంటచెఱఁగు-నేల జీరాడ నెడనెడఁ గేల సరిది
కొనుచు వనభూమిఁ దిరుగాడు వనితఁ జూచి-హృదయ మించుక బెదరినఁ బదిల
[పఱచి.

పైపైఁ దోఁచెడి కౌతుకమ్ము మునుమున్ బాదమ్ము సాగింపఁగా
నాపున్ గొంకొంకవంకఁ ద్రోచి వెనుకంజన్ వేయ నీలీల ని

ర్వ్యాపారుండయి నెమ్మదిన్ గడకు వాంఛాయత్తముజేసి వా
చాపాండిత్యము తోడఁ జేరి పలికెన్ జంద్రాస్యతో నిట్టులన్.

"ప్రతిభావంతము నీదురూపు, కడునిర్మానుష్య మీవంక, నీ
గతి నీవీసమయంబునం దిటకు రాఁగా నక్కజం బయ్యెడిన్
మతి నావంతయు నందియంపడక సాంతంబైన వృత్తాంత మో
యతివా, తెల్పుదె? మామకీనహృదయాహ్లాదంబు సంధిల్లఁగన్."

అని ప్రశ్నించెడి యావనిం గనుచు నొయ్యారంబు రూపైన రీ
తిని గాంతామణి నిల్చి, "ఒంటి, ననవీథిన్, బూనుషుల్ మానినీ
మణి నొక్కర్తుకఁ బల్కరింపఁ "దగివా? మైపోకగా నేంతువే!"
యనిరన్, నస్తుపదాతిరిక్త గమనం బైనన్ విలోకింపవో?"

అని నొడువ రసికుండవని యాతని నెఱిఁగి నెలంత సొగసు సొగసాధరమున్
మునిపంట నొక్కి నవఁ గేవలను వాతో నశరంగ దన్నఁ దన్నెటు పలికెన్.

"ప్రవిమలానంద రసధుని రచితా భస్యపూరిత తలములయందు నిర్వ్రలఁ జరింతు
నా యుషఃకన్యకయును సంధ్యాలతాంగి-నాకుఁ గడుఁ గూర్పు మిత్రరత్నములు
[చూవె!
మఱఁగన్ దేశనిసమాగత లసన్మందానిలస్వాదితో
జ్జ్వలవారిపూర తుషార బిందువులు—నాచ్ఛాదింతుఁ గ్రొందళ్కు-పూఁ
తల ను న్బట్టుచెఱఁగు—రంగుకయి నేతల్ నేసి—మీరందఢా
రలు చిందన్ ఘటియింతు స్తోత్రములకున్ రమ్యానుసిద్ధాంతముల్.

నా రాజ్యంబునఁ గష్టకారణము కానన్ రాదు, సౌఖ్యార్ణవ
శ్రీ రాజిల్లఁగ నెల్ల వేళల విపంచీగానమాధుర్య లీ
లారమ్యాత్వము సత్కవిత్వ గహనోల్లాసంబుతోఁ గూడి నిం
డారన్ మోదముఁ గూర్చు నెవ్వనికి నైనన్ క్రొత్త మూరింపుచున్.

భావనాశక్తి బుద్ధివైభవముతోడ-సరసవాక్చాతురీ విలాసములు గలిగి
ప్రకృతి తోడుత నైక్యభావంబు నెఱపు-కవులు చూపెనత్రోవ మార్గమ్ము నాకు.

వినవలతు నీచరిత్రము-వినిపింపఁగఁ దలఁతు వేని వీనులు తనియం
గను" నను ననితను గని యా-తనిమోముపైఁ దోఁచి వెలయు దరహాసరుచుల్.

"ఏనిముసాని కానిముసనమే కనిపించెడి క్రొత్త సోయగం
బానుతమిన్ జనించు నభిమానముచేఁ దొలివేల్పుచేత ని



వైశ్యగురుకులాశ్రమము: విద్య నేర్పుట



వైశ్యగురుకులాశ్రమము, గుంటూరు



పెద్దాపురపు వావిలి రాజకుటుంబము



శ్రీ కోనసీమ కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్, పాలకవర్గము—౧౯౨౨-౨౩

ర్మాణము నొంది చూపఱం గరంబుఁ గరంచెడి పూలతోఁటలన్
మానక సంచరింతు లలనా! కడుచిత్రము నాప్రవర్తనల్.

[లందు

తలిరు గుబురుల కొనల నెత్తావులూయుంగు-ముచ్చట్లై పాటలు సెలయేటి మలుపు
పోఱలి తీరమ్ములొరయు నిర్ఝరిణులందు-తన్మయత్వంబునొంది సంతసముఁగనుదు.

రమణీ! రమణీయమై యనురాగరసము-లూరి జాలైన నింకింప నోర్తురెవరు?
కలిగినంతకు వలపు మొక్కలకుఁ దార్చి-పూలుపూయించు కొంద్రు కాదా లతాంగి!

ఇది నీకు సమ్మతముగా-మదికిన్ తోఁచెడును రేని మగువా! మనకున్
బదనైన జీవ కుసుమము-తుదిలేని మరంద ధారఁ దోఁగుట కలుగున్.'

అని పలుకంగఁ దోఁచి దరహాసము మోమున తేకులెత్తఁ జి
క్కని తెలిచూపుకాంతి కడగన్నులఁ బాఱఁగ నమ్మొలంత యా
తని పలుకుల్ గ్రహించిన వితంబు బయల్పడ, నాతఁడున్ మనో
జ్ఞ నయనముల్ విశాలములు చారుతరంబులునై తనర్పఁగన్.

కెంపువాతెఱ చపులఁ బుక్కిటను బట్టి-మొలకజవ్వనిఁ జక్కిలింతలకుఁ దాగ్ర
బోటి జడకుచ్చు ద్రోటు వీపునకుఁదగిలెఁ-గాముకుల చాటుచెయిదాల గడన యేల?

ఆరాతిరి గల జాములు-పాఱెను కృష్ణానదీప్రవాహము వోలెన్
రేఱేఁడు వెల్లఁబోఁ దెల-వాఱెను—ప్రాచీలతాంగి ప్రభ గయిసేసెన్.

తొలిప్రొద్దువేళ కెంపుల నీను బాలభా-స్కరు గుబాళించు కెంజాయ నొరసి
తొలుకాడు తెలినీటి తళుకురేకలలోని-నిద్దంపుసొగసుఁ బన్నిదము చఱచి

తులలేని వెలిదమ్మి చలువచూపులలోని-ముత్యాలబెళుకు సొంపులకుఁ దార్చి
తొలిజాము మంచుబిందులలోన వికసించు-పవమాను పేశలత్వము భజించి
గరగరిక చేసి—నిద్దురకలఁత వాసి-జాఱుపయ్యెదతోన సింగార మొలుక
రమణి నిలిచెను కవికుమారకుని చెంత-సిగ్గుతరఁగలు మోమునఁ జెంగలింప.

సిగ్గుతరఁగలఁ గలువపూఁజివురుటాకు-దొన్నెల న్నించి కృష్ణావధూటి యిచ్చు
దేవకాంచనపుష్ప సంకీర్ణహాళి-తలుపు దీపించె వాగ్దేవతాలతాంగి.

"కవిత"నుండి.

శుంగకాణ్వవంశములు

ఆండ్ర శేషగిరిరావు గారు, బి.ఏ., (సారస్వత సమాజము)

౧
ఉపోద్ఘాతము

నాటి దేశస్థితి



అశోకవర్ధనుని అనంతరము మౌర్యవంశమున ప్రజ్ఞాదక్షులగు రాజులు అవతరింపలేదు. అట్లగుటచే అశోకుని తరువాతి మౌర్యులు విశేషరాజ్యభారమును సహింపలేకపోయిరి. ఉత్తర హిందూదేశమున కాలకాలమున ప్రతాపమహత్తుగల మగధరాజు కావలసియుండెను. ఆ దినములలో పశ్చిమమునుండి యవనులు హిందూకుష్పర్వతముల నతిక్రమించి దేశమునకు చొరబారుచుండిరి. అట్టి యవనులదాడినుండి తమ్ము, తమ దేశమును రక్షింపగల ప్రజ్ఞావివేకికొఱకు ప్రజలు తల్లడిల్లజొచ్చిరి. పుష్యమిత్రుడనువాడు స్థితిగతులరసి దేశరక్షణార్థము ముందునకు వచ్చెను. (పుష్యమిత్రునకు పుష్పమిత్రుడని నామాంతరము కలదు.)[1]

బృహద్రథుని పతనము

పుష్యమిత్రుడు మౌర్యులలో కడపటివాడగు బృహద్రథుని సేనాని. బృహద్రథుడు విశాలరాజ్యక్లేశము కోర్వలేని దుర్బలుడు. కావున పుష్యమిత్రుడు బృహద్రథుని త్రోసిరాజని తానే మగధరాజ్యసింహాసన మాక్రమింప దొరకొనెను. బృహద్రథమౌర్యునకు చూపు నెపమున ఆతని సేనాపతి పుష్యమిత్రుడు తన సేనాబలమంతయు ఒక్కచో చేర్చెను. రాజు వానిని చూడవచ్చెను. ఆ సమయమున పుష్యమిత్రుడు తిరుగబడి బృహద్రథుని తునకముట్టించి మగధసింహాసన మాక్రమించెను.[2] ఇది క్రీ. పూ. ౧౮౫-న సంవత్సరమున జరిగెను. ఇంతకు ముందే రాజ్యక్షేమము నుద్దేశించి మంత్రిసభవారు (Council) తమ రాజును త్రోసిపుచ్చి పుష్యమిత్రుని వాని స్థానమున రాజుగా ఎన్నుకొనిరని హావెల్ చరిత్రకారుడు వ్రాయుచున్నాడు.[3] ఇది సరికాదని స్మిత్ అభిప్రాయము. బృహద్రథమౌర్యుని తుదముట్టించి మగధరాజ్యసింహాసన మెక్కిన ఈ పుష్యమిత్రుడు శుంగవంశీయుడు. ఇతనితో మగధసామ్రాజ్యమున శుంగవంశప్రభుత్వము ప్రారంభమగుచున్నది.

వంశవృక్షము

మగధరాజ్యమును పాలించిన శుంగరాజులు పదిమంది అనియు, వారు నూటపండ్రెండు సంవత్సరములు రాజ్యపాలనము చేయుదురనియు పురాణములు చెప్పుచున్నవి.[4] పురాణముల ననుసరించి ఆపది శుంగరాజుల నామములును, వారి రాజ్యకాలపరిమితియు దిగువ నీయబడుచున్నవి:—

1. కాళిదాసకృత మాళవికాగ్నిమిత్రము.
2. Harsha-Charita-Translated by Cowell and Thomas; p. 193.
3. Havell p. 119.
4. Pargiter: Dynasties of the Kali Age; P p, 30-3, 70.

వరుస నెంబరు	రాజు పేరు	రాజ్యకాల సంవత్సరములు
౧	పుష్యమిత్రుడు	౩౬
౨	అగ్నిమిత్రుడు	౮
౩	వసుజ్యేష్ఠుడు లేక సుజ్యేష్ఠుడు	౭
౪	వసుమిత్రుడు	౧౦
౫	ఓద్రక లేక ఆంధ్రక	౨
౬	పుళిందకుడు	౩
౭	ఘోషుడు	౩
౮	వజ్రమిత్రుడు	౯
౯	భాగవతుడు	౩౨
౧౦	దేవభూతి	౧౦
	మొత్తము	౧౧౨ I

[I. పురాణములలో వ్రాయబడిన మొత్తము (112)తో సరిపోవును.]

శుంగవంశము

శుంగవంశీయులు సామవేదులు;[5] బ్రాహ్మణులు. వీరు వేదాంతశాస్త్రప్రవీణులై అనాదినాటిలో పేరు పొందియుండిరి.[6] శుంగవంశీయులు మొదట పారోహిత్యమునందు ప్రవేశించిరి.[7] అశోకుని కాలమున మౌర్యులు బౌద్ధమతము నవలంబించుటచే వీరి పౌరోహిత్యమునకు అవకాశము లేకపోయినది. అయినను మౌర్యులు శుంగవంశీయులను గౌరవప్రపత్తులతోడనే చూచుచు వచ్చిరి. శుంగవంశపు రాజులలో కొందరి నామములు చివర 'మిత్ర' శబ్దము (పుష్యమిత్ర, అగ్నిమిత్ర, వసుమిత్ర మొదలైనవి) ఉండుటచే వీరు పారసీకదేశస్థులనియు, సూర్యోపాసకులనియు కొందరి అభిప్రాయము. కాని విన్సెంటుస్మిత్తు ఇది సరికాదనుచున్నాడు.

౨
పుష్యమిత్రుడు

రాజధాని: రాజ్యవిస్తీర్ణము

క్రీ. పూ. ౧౮౪-వ సం. న పుష్యమిత్రుని రాజ్యకాలము ప్రారంభమయ్యెను. మౌర్యుల కాలమునందువలెనే పుష్యమిత్రుని కాలమునకూడ పాటలీపుత్రమే రాజధానిగా విలసిల్లెను. ప్రస్తుత మగధరాజ్యములోని మధ్యభాగములు, అనగా బీహారు, తిరుహూత్, ఆగ్రా, అయోధ్య అను ప్రదేశములు పుష్యమిత్రుని అధికారమునకు లోబడియుండెను. అతని రాజ్యము దక్షిణపు సరిహద్దు నర్మదానదివరకు వ్యాపించియుండెను. అశోకుని అనంతరము మౌర్యులుకాని, శుంగవంశజులుకాని పంజాబునందు అధికారము చెలాయించి యుండుటకు వీలు లేదు.[8] అయినను శుంగరాజుల కాలమున మగధరాజ్యము కొంతవరకు విశాలమై యుండెననుట కాధారములు కలవు.[9]

ఖారవేలుని ముట్టడి

క్రీ. పూ. ౧౭౫-వ సం. న ప్రాంతమున కళింగరాజగు ఖారవేలుడు పుష్యమిత్రుని రాజ్యముపై దండెత్తి పాటలీపుత్రనగరప్రాంతమునకు సేనల సాగించుకొని పోయెను. యుక్తిపరుడగు పుష్యమిత్రుడు ఓడ చూచి పాటలీపుత్రమును విడిచి మథురాపట్టణమున కొత్తిగిల్లెను. పుష్యమిత్రుని వెనుకగులుటకు బహుశా యుద్ధసంరంభము లేకపోవుటచేనో అస్వస్థతకు మొదలైన దనియు, భావించి ఖారవేలుడు గోరథగిరులనుండి మరలి కళింగదేశము చేరెను.

5. Smith: Early History of India (4th edition)p. 208.
6. Journal of Bihar and Orissa Research Society, IV, 1918.
7. Ibid.
8. Smith: Early History of India (4th edition); p. 209.
9. Rapson: Ancient India, Chapter VIII, P. 115.

ఖారవేలుని రెండవదాడి

నాలుగు సంవత్సరములు గతించిన తరువాత ౧౬౧ లో ఖారవేలుడు మరల పుష్యమిత్రునిపై కత్తి దూసెను. సేనల కూర్చుకొని ఉత్తరహిందూస్థానమున ప్రవేశించి, హిమాలయపర్వతప్రాంతమున కొన్నినాళ్లు జరిపెను. అనంతరమతడు ఉత్తరమునుండి ఏనుగుల సాయమున గంగానదినిదాటి అకస్మాత్తుగ పాటలీపుత్రమును ముట్టడించెను. అట్టి స్థితిలో పుష్యమిత్రుడు లోబడక తప్పినది కాదు. ఖారవేలుడు పాటలీపుత్రమును కొల్లగొట్టెను. అట్లు కొల్లగొట్టబడిన వస్తువులలో ప్రథముడను డగు ఋషభదేవుని శిలాప్రతిమ యొకటి. ఆ ప్రతిమ మూడుశతాబ్దములకు పూర్వము మొదటి నందరాజుచే కళింగదేశము నుండిగొని కొంపోబడియెను.[10] తిరిగి దానిని జైనరాజగు ఖారవేలుడు స్వదేశమునకు గొనివచ్చెను.

మినాండరు దండయాత్ర

ఇంతతో పుష్యమిత్రుని యుద్ధకథనము ముగియ లేదు. ఖారవేలునికంటె ప్రబలమైన శత్రువొకడు ౧౫౫-వ సంవత్సరమున పశ్చిమమున పొడసూపెను. ఈ శత్రువు మినాందరుఅనుయవనుడు. ఇతడు నాటి బౌద్ధగ్రంథములలో మిళిందుడనిపేర్కొనబడుచున్నాడు. ఇతడు బాక్ట్రియా రాజగుయూక్రెటైడ్సునకుచుట్టము; కా(బూ?)బూలు, పంజాబు రాజ్యములకుపలిక. రెండవ అలెగ్జాండరు అనిపించుకొనవలయునను ముచ్చటతో ౧౫౫-వ సం. న మినాందరు హిందూదేశముపై ఎత్తివచ్చి సింధుడెల్టా, సురాష్ట్రము, మఱి కొన్ని పశ్చిమసముద్ర తీరదేశములను జయించి తనరాజ్యమున కలుపుకొనెను. అంతతో తనివినొందక ఆతడు యమునానదీతీరస్థమగు మధురాపట్టణ మాక్రమించుకొని, రాజపుత్రస్థానములో మాధ్యమిక నగరమును (ప్రస్తుతము చిత్తూరునకు ఎనిమిదిమైళ్ల ఉత్తరముననున్న నగరి) ముట్టడించి, సాకేతపట్టణమును చుట్టుముట్టి, పుష్యమిత్రుని రాజధానీనగరమగు పాటలీపుత్రముపై పడ నుంకించెను.

పుష్యమిత్రుడు ౧౫౩-వ సం.లో మినాందరునకు ఎదురైపోరి ఆతనిని ఓడగొట్టెను. చేయునదిలేక గ్రీకు రాజు తిరుగుమొగము పట్టెను. హిందూదేశమును జయింపవలయునను మినాందరు ఉద్దేశ్యములన్నియు ఇట్లు గాలి కెగిరిపోయినవి. అయినను ఆతడు జయించిన పశ్చిమతీరభాగములు మఱికొంతకాల మాతని రాజ్యమునకే అంకితములైయుండెను. క్రీస్తుతరువాత మొదటిశతాబ్దములోకూడ మినాందరునాణెములు భరుకచ్ఛము రేవున చెలామణియగుచుండెనని పెరిప్లసుగ్రంథకర్త వ్రాయుచున్నాడు[11].

భూమార్గమున హిందూదేశముపై ఎత్తివచ్చిన యూరోపియను రాజులలో మినాందరు కడగొట్టువాడు. దరిమిలాను వచ్చిన యూరోపియను రాజులు జల మార్గమున వచ్చిరి. "ఇటలీ అలగ్జాండరు, సెల్యూకసు, మినాందరు అను యూరోపియను రాజులు ఈదేశమునకువచ్చి మొదట కొంతజయమును, రాజ్యమును సంపాదించిరి. కాని ఈదేశపురాజుల శౌర్యసాహసముల నెదిరించి శాశ్వతముగ నిచ్చటనిలువలేక, తుదకీదేశమునుండి వెడలిపోవలసినవారైరి. ఇది అప్పటి హిందువుల పౌరుషమునకు వన్నెకదా!"[12]

అగ్నిమిత్రుని వృత్తాంతము

పుష్యమిత్రు డిట్లు యవనరాజు మినాందరుపై జయముగొనిన దినములలో ఆతని కుమారుడును, యువరాజును అగు అగ్నిమిత్రుడు విదర్భరాజుపై జయముగొని తనతండ్రిరాజ్యమునకు బలగౌరవములు చేకూర్చెను. మాళవికాగ్నిమిత్రమను కాళిదాసకృతమైన నాటకములోని నాయకుడీ అగ్నిమిత్రుడే. నర్మదానదికి ఉత్తరమున నున్న మగధరాజ్యభాగమును తనతండ్రికి ప్రతి

10. Journal of Bihar and Orissa Research Society, vol III, 1917, p. 425.
11. Smith: Early History of India(4th edition), p. 227.
12. హిందూమహాయుగమునుండి.

నిధిగా అగ్నిమిత్రుడు పరిపాలించుచుండెను. యమునకు ఉపనదియగు వేత్రవతి (నేటి బేత్వా) యొడ్డున నున్న విదిశానగరము (నేటిబిల్సానగరము) ఆతని పాలిత రాష్ట్రమునకు రాజధాని. ఆ దినములలో నర్మదానదికి దక్షిణమున నున్న విదర్భదేశమునకు యాజ్ఞసేని యనువాడు పాలకుడు. ఇతడు ఆంధ్రుడో కాక ఆంధ్రశాతవాహన రాజులకు సామంతుడో అయియుండును.[13] విదర్భరాజ్య విషయమున యాజ్ఞసేనికిని, ఆతని పినతండ్రికిని తగవు వచ్చెను. ఇట్టి తగవులాటలో అగ్నిమిత్రుడు జోక్యము కలిగించుకొని యాజ్ఞసేని పినతండ్రి పక్షము వహించి, యాజ్ఞసేనునిపై ఎత్తివెళ్లెను. యుద్ధమున ఓడిపోయి యాజ్ఞసేనుడు తనరాజ్యములో సగభాగము పినతండ్రి కిచ్చునట్లు అచ్చుకొనెను. గోదావరి ఉపనదియగు వరదానది యాజ్ఞసేని రాష్ట్రమునకును, ఆతని పినతండ్రి రాష్ట్రమునకును సరిహద్దుగా అంగీకరింపబడెను.[14]

అశ్వమేధయాగము

తనకు మిత్రులతో కలిగిన జయమునకును, తన కుమారునకు యాజ్ఞసేనునితో కలిగిన జయమునకును సంతోషించి పుష్యమిత్రుడు ఆర్యావర్తమునందలి తన సార్వభౌమత్వమును సూచించుటకు అశ్వమేధయాగమును చేయ తలపెట్టెను. అధ్వరఘోటకలక్షణములు గల గుఱ్ఱమును ఆగమవిధానని ఆతడు విడిచిపుచ్చెను. తన మనుమడు అగు వసుమిత్రుని పుష్యమిత్రుడు యాగాశ్వరక్షకునిగా నియమించెను. ఈ వసుమిత్రుడు అగ్నిమిత్రునకు ఆతని పట్టపురాణి ధారిణియందు జనించినవాడు. ఇతడు నవ యౌవనుడు; మొక్కవోని పేరుడు. యాగాశ్వరక్షణమున సాహాయ్యముగా నూర్గురు రాజపుత్రులు వసుమిత్రునివెంట వెళ్లిరి.[15] వసుమిత్రుడు యాగాశ్వరక్షణము చేసి పితామహునకు సంతోష మొసగూర్చెను. బుందేలు ఖండమునకును, రాజపుత్రస్థానమునకును నడిమి ఎల్లగా ప్రవహించు సింధునది (పంజాబునందలి సింధునది కాదు) దక్షిణపార్శ్వమున యవనులగు అశ్వికులు కొందఱు యాగాశ్వమును పట్టిరి. వసుమిత్రుడు యవనాశ్వికులతో పోరి వారిని తుదముట్టించి, యాగాశ్వమును విడిపించెను. యాగాశ్వమును పట్టనున్యమించిన ఇతరవీరులను కూడ వసుమిత్రుడు దిగ్విజయము నిర్జించుచు వచ్చెను. ఇంతలో యాగాశ్వము దేశమున తిరుగవలసిన కాలపరిమితి సంవత్సరమును పూర్తియగుటచే వసుమిత్రుడు అశ్వముతో పాటలీపుత్రము చేరెను. అప్పుడు పుష్యమిత్రుడు అశ్వమేధమును తన రాజధానీనగరమున యథావిధిని నిర్వర్తించెను. ఈ యంశము లన్నియు మాళవికాగ్నిమిత్రనాటకములోని దిగువ వాక్యములవలన దెలుపబడెను.

"శ్రీరస్తు. విదిశానగరమున నున్న చిరంజీవియగు మాపుత్రుడగు నగ్నిమిత్రుని సేనాపతియగు పుష్యమిత్రుడు ప్రేమపూర్వకముగ నాలింగనము చేసికొని యజ్ఞశాలనుండి పుత్తెంచిన పత్రిక. నేను రాజయజ్ఞదీక్షితుడనయియుండి నూర్గురు రాజపుత్రులను తోడిచ్చి మనవసుమిత్రుని తురంగరక్షణార్థము సంవత్సరము క్రిందట నియోగించి తనమనసువచ్చినట్లుగా సంచరించుటకై గుఱ్ఱమును విడిచిపెట్టితిని. అది సింధునది దక్షిణతీరమున దిరుగుచుండగా దాని నశ్వసేనాధిపతియైన యవనుడు పట్టుకొనియె. అప్పు డుభయసేనలకు ఘోరయుద్ధము సంభవించె. అతులయశస్వియగు వసుమిత్రుడు నాగుఱ్ఱమును తీసికొనిపోవ యత్నించిన శత్రువుల నోడించి నాయుత్తమాశ్వమును మరలించెను. అంశుమంతుడు సగరుని కశ్వమును దెచ్చియిచ్చినట్లుగా నాపౌత్రుడు నాకు యజ్ఞాశ్వమును దీసికొనిరాగా నేనిప్పుడు చేయగలిగిన యీయజ్ఞమునకు నీవు రోషము మాని వధూజనసహితముగా యుక్తసమయమున రావలెను."[16]

13. Cambridge History of India; vol. I, Edited by E. J. Rapson.
14. Smith: Early History of India (4th Edition) p 211
15. Cambridge History of India, vol.I, E. J. Rapson-p. 520.
16. వీరేశలింగముపంతులు అనువదించిన మాళవికాగ్నిమిత్రము నుండి (౫-వ అంకము.)

సంస్కృతసారస్వతధురంధరులలో నొకడైన పతంజలి తన గ్రంథములో ఈ యాగవిషయమై ప్రస్తావించెను. ఆ ప్రస్తావితవాక్యమునుబట్టి ఈయాగము ఆతని కాలమున జరిగెననియు బహుశః ఆతడీ యాగమును స్వయముగ చూచియుండవచ్చుననియు ఊహించుట కెడమున్నది. పతంజలి పుష్యమిత్రునకు సమకాలీనుడు కాడనియు, ఇంతకుపూర్వమే ఆతడుండవలెనని కొందరనుచున్నారు.[17] పతంజలులిద్దరుండిరనియు, అందొకడు యోగశాస్త్రము రచించెననియు, మరియొకడు వ్యాకరణ మహాభాష్యము రచించెననియు; వ్యాకరణమహాభాష్యము రచియించిన పతంజలి పుష్యమిత్రుని సమకాలికుడనియు, యోగశాస్త్రకారకుని కాలము సరిగా నిర్ణయింప వీలేమనియు మరికొందరు వాదించుచున్నారు[18].

బ్రాహ్మణమతోద్ధరణము

జీవహింసకు సుతరాము ఇష్టపడని బౌద్ధమతము ప్రబలుటచేతను, అశోకవర్ధనుడు జీవహింసను నిషేధించి యుండుటవలనను బలియాగాచరణము హిందూదేశమున నశించిపోయెను. బ్రాహ్మణమతమున బలియాగములు గొప్పకర్మలు. అట్టి కర్మలు నష్టపడిపోవుటచే బ్రాహ్మణమతప్రాబల్యము డిందుపాటు నొందెను. పుష్యమిత్రుని అశ్వమేధాచరణము తిరిగి బ్రాహ్మణమత ప్రాబల్యమునకు దారితీసెను. అయిదు శతాబ్దములకు పిమ్మట సముద్రగుప్తుని కాలమున కలిగిన బ్రాహ్మణమత విజృంభణమునకు ఇది ప్రథమదశ యన చెల్లును.

బౌద్ధమత విద్వేషము

యజ్ఞయాగాదిక్రతువు లొనర్చి, వైదికకర్మలు పునరుద్ధరించి, బ్రాహ్మణమతప్రాబల్యమునకు కారకుడగుటయే కాక పుష్యమిత్రుడు బౌద్ధమతమునెడ విద్వేషమూని బౌద్ధుల నాశనముచేయుటకుగూడ ప్రయత్నించెనని తెలియుచున్నది. అతడు బౌద్ధవిహారముల నెన్నిటినో పరశురామప్రీతి చేసెను. అశోకుడు రాజధానీనగరమున నెలకొల్పిన కుక్కుటారామ మను బౌద్ధవిహారమును పుష్యమిత్రుడు నాశనము చేయ ప్రయత్నించెను.[19] మగధదేశము మొదలు పంజాబునందలి జలంధరువఱకు గల బౌద్ధభిక్షుకుల నాతడు చంపివేసెను. చావు తప్పించుకొనిన భిక్షుకులు సరిహద్దులకు పారిపోయిరి. ఇట్లని బౌద్ధగ్రంథములు చెప్పుచున్నవి. ఇది కొంతవఱకు అతిశయోక్తి యుండవచ్చును. అంతమాత్రమున ఈవిషయము కేవల మసత్య మనుట సాహసమే యగును.[20]

పుష్యమిత్రుని ప్రాముఖ్యము

పుష్యమిత్రుని చరిత్ర ప్రాక్తనభారతీయచరిత్రయందు మూలాధారమైన ముఖ్యమైనది. మౌర్యచక్రవర్తి యగు అశోకవర్ధనుని తరువాత, ఆంధ్రశాతవాహన గౌతమీపుత్ర శాతకర్ణి సాహసమునకు పూర్వమును హిందూదేశమును పరిపాలించిన రాజులలో ఎన్నదగినవాడు పుష్యమిత్రుడనుటకే. అంతియేకాదు; ప్రాక్తన హిందూదేశ స్వాతంత్ర్యము నిలబెట్టిన జాతీయవీరులలో పుష్యమిత్రు డొకడు. అలెగ్జాండరు భారతదేశమునుండి పోయిన గ్రీకుసైనికుల మూకలను చంద్రగుప్తమౌర్యుడు తన రక్తమాంసములు పునాదులోనైచి స్థాపించిన దేశీయ సామ్రాజ్యము సంరక్షకుడు లేకుండిరి విదేశీయులచేతుల బడనున్న సమయమున పుష్యమిత్రుడు కార్యరంగమునకు దిగి, ఎత్తివచ్చిన యవనరాజును నిర్జించి, దేశమును కాపాడెను. గ్రీకురాజగు అలెగ్జాండరును ఎదురించి పోరిన పురుషోత్తముడును, యవనరాజగు సెల్యూకసును ఎదిర్చి ఓడించిన చంద్రగుప్తమౌర్యుడును ఎట్లు జాతీయవీరులుగా పూజనీయులో అట్లే పరరాజగు మినాండరుదాడి నరికట్టి నిలిచిన పుష్యమిత్రుడును పూజనీయుడై వెలుగొందు

17. Kunte: Vicissitudes of Aryan Civilization in India.
18. The Yoga-Sutra of Patanjali, translated into English by Manilal Nabhubhai Dvivedi.
19. Cambridge History of India.
20. Smith. Early History of India (4th edition), p. 213.

చున్నాడు. మఱియు నాతడు అశ్వమేధయాగ మొనర్చి, వైదికకర్మల పునరుద్ధరించి, బ్రాహ్మణమత ప్రాబల్యము నకు పునాదులువైచి, హిందూమతోద్ధారకు లగు గుప్తరాజులకు మార్గదర్శకుడయ్యెను. పుష్యమిత్రుడు రాజ్యము చేయుకాలమున జీవించియుండి పతంజలి యోగశాస్త్రమును, వ్యాకరణమహాభాష్యము రచించి సంస్కృత సారస్వతమును పెంపొందించెను. ఇట్లు పుష్యమిత్రుని పరిపాలన రాజకీయ మత సారస్వతవిషయములందు ప్రాముఖ్యము వహించెను.

3

తరువాతి శుంగరాజులు

ఇట్లు ముప్పదియారు సంవత్సరములు రాజ్యము చేసి పుష్యమిత్రుడు క్రీ.పూ. ౧౪౯లో మరణించెను. అంతనతనికు దక్షిణరాజ్యభాగమునకు రాజప్రతినిధిగను, యువరాజుగను ఉండిన అగ్నిమిత్రుడు తండ్రిపిమ్మట పాటలీపుత్ర సింహాసన మధిరోహించెను. ఇతడు విదిశానగర ప్రాంత దేశమున ప్రతినిధిగా నున్నప్పుడు జయించిన విదర్భరాజ్యము లోని అర్ధభాగమును ఆంధ్రశాతవాహన రాజులు అచిర కాలముననే తిరిగి తమ సామ్రాజ్యములో చేర్చుకొని రని ఊహింపనై యున్నది.[21] అగ్నిమిత్రుని అనంతరము సుజ్యేష్ఠు డనువాడు (వసుజ్యేష్ఠుడని కూడ కలదు) రాజై ఏడుసంవత్సరములు పరిపాలించెను. ఇతడు బహుశః అగ్నిమిత్రుని సోదరుడు కావచ్చును. సుజ్యేష్ఠుని తరువాత వసుమిత్రుడు రాజయ్యెను. అగ్నిమిత్రుని కొమారుడును, పుష్యమిత్రుని యాగాశ్వరక్షకుడునునైన వాడితడే కావచ్చును. వసుమిత్రుడు పదియేండ్లు రాజ్యము పరిపాలించెను. అతనితరువాత అతనికొమారుడు ఓద్రక (ఆంధ్రక అని కూడ కలదు)అనువాడు రెండుసంవత్సరములు ప్రభుత్వము చేసెను. అనంతరము పుళిందకుడు మూడుసంవత్సరములు రాజ్యమేలెను. ఈరాజులిట్లింత తక్కువకాలము రాజ్యము చేసియుండుటనుబట్టి చూడగా రాజ్యమున అశాంతియు, అంతఃపురమున కలహములును ప్రబలియుండెనని ఊహింప నగును. ఈఊహ సత్యమే అనుటకు బాణుని హర్షచరిత్రమునందలి యొకకథ ముఖ్యమైన ఆధారము. వసుమిత్రునకు [illegible]అనువాడు కాక సుమిత్రుడనువా డొక పుత్రుడు కలడు. ఇతడు విషయాసక్తుడు. ఎల్లవేళల నటులతో సహవాసము చేయుచు నాటకముల చూచుటయందే ఇతడు కాలమును వినియోగించుచుండెను. ఇట్లొకనాడు నటకులతో వినోదించుచుండగా మిత్రదేవుడనువాడు వచ్చి ఈతని తల నఱికివైచెను.[22] ఈకథనుబట్టి ఆకాలమున అంతఃపురమున కలహములు, అశాంతియు మొదలుకొని యుండెనని గ్రహింపనగును. పుళిందకుని తరువాత ఘోషుడు మూడుసంవత్సరములు రాజ్యపాలన మొనర్చెను. ఘోషుని అనంతరము వజ్రమిత్రుడు తొమ్మిదిసంవత్సరములు రాజ్యముచేసెను. వజ్రమిత్రుని పిమ్మట భాగవతుడు రాజయ్యెను; ముప్పదిరెండుసంవత్సరములు రాజ్యముచేసెను. బేస్నగరమున గరుడస్తంభ శకలముపై ఇతని శాసన మొకటి గలదు. దాని ఇతని పదునాల్గవ పరిపాలనాసంవత్సరమున చెక్కబడినది.[23] భాగవతుని [illegible] ఇతనినిగూర్చి మఱి యేమియు తెలియరాదు. భాగవతునిపిమ్మట దేవభూమి (దేవభూతి అనికూడ కలదు) రాజ్యమునకు వచ్చెను. ఇతడు మిక్కిలి చంచలచిత్తకలవాడు; మూఢవిహారి. ఇతనిమంత్రి వాసుదేవుడు ఈస్థితిగతులు చూచి రాజ్యమాక్రమింప నుద్యమించెను. తనరాజు (దేవభూమి) యొక్క దాసిపుత్రికకు రాణివేషము వేయించి ఆమెచే వాసుదేవుడు దేవభూమిని తుదముట్టించెను. ఇట్లని పురాణములు[24]ను, బాణుని హర్షచరిత్రయు[25] చెప్పుచున్నవి. క్రీస్తుపూర్వము ౧౮౫వసంవత్సరము మొదలు నూటపండ్రెండుసంవత్సరములు మగధ రాజ్యపాలన మొనర్చిన శుంగవంశ మిట్లు అపకీర్తి నొంది, హైందవచారిత్రక రంగమునుండి అస్తమించెను. ఇది క్రీస్తుపూర్వము ౭౩వ సంవత్సరమున జరిగినది.

౪

కాణ్వవంశము

దేవభూమిని తుదముట్టించిన వాసుదేవుడు బ్రాహ్మ

21. Cambridge History of India vol. I; edited by E. J. Rapson.
22. Bana's Harsa, earita Chapter VI: Cowell and Thomas, translated by·p. 192.
23. R. D. Bhandarkar: Archeological Survey of India, Annual Report, 1913-14, p. 190.
24. Pargiter: Dynasties of the Kali Age, p. 71.
25. Bana's Harsa Carita, chapter VI; translated by Cowell and Thomas· p. 193.

ణుడు. సుమిత్రుడను శుంగవంశీయుని తలనఱికివైచిన మిత్ర దేవుని వంశమువాడు కానచ్చునీతడు. వాసుదేవునిది కాణ్వ వంశము. దీనికే కాణ్వాయన వంశమనికూడ పేరుకలదు. వాసుదేవుడు దేవభూతినిహతము చేసి సింహాసన మెక్కుట తోమగధసామ్రాజ్యమున కాణ్వవంశప్రభుత్వము ప్రారంభ మగుచున్నది. మగధరాజ్యమేలిన కాణ్వవంశీయులు నలుగురనియు, వారు నలువదియైదు సంవత్సరములు పాలించిరనియు పురాణములవలన తెలియుచున్నది. పురాణములననుసరించి ఆనలుగురి కాణ్వరాజుల నామములును, వారి రాజ్యకాలపరిమితియు దిగువ నిచ్చుచున్నాను.

వరుస నెంబరు	నామము	కాలము
1	వాసుదేవుడు	9
2	(పుత్రుడు) భూమిపుత్రుడు	14
3	(పుత్రుడు) నారాయణ	12
4	(పుత్రుడు) సుశర్మ	10

ఈ కాణ్వరాజులను గూర్చి విశేషము లేమియు తెలియరావు. వీరిలో కడగొట్టువాడగు సుశర్మను చంపి ఆంధ్ర శాతవాహనరాజులలో నొకడు క్రీస్తుపూర్వము ౨౭-వ సంవత్సరమున మగధరాజ్య సింహాసన మాక్రమించుకొనెను.[26]

సాటి నీ కెవరమ్మ! శ్రీ జానకమ్మ!

జనమంచి సీతారామస్వామి గారు



జనక రాజర్షి సుపుత్రిగా జనన మొంది-నిరుపమోత్తమ లక్షణాభరణ వగుచు
భవ్యగుణధాముడగు రామభార్య వైతి-సాటి నీ కెవరమ్మ! శ్రీజానకమ్మ!

భక్తివినయానురాగభావంబు మీఱ-ముచ్చువ్వురత్తలకును నీవు మ్రొక్కనట్టి
దినము లేదనియే చెప్పుకొనెద రహహ-సాటి నీ కెవరమ్మ! శ్రీజానకమ్మ!

ఎన్నడు నొకపల్లెత్తు మాటని యనక-దాసదాసీజనము నెంతో దయను జూచి
అందఱకు ప్రాణపదముగ నలరినావు-సాటి నీ కెవరమ్మ! శ్రీజానకమ్మ!

పతిని బరమేశ్వరునిగానె సతముఁ దలఁచి-యతని కఖిలోపచారము లాచరించి
ఇంతులకు నెల్లరకు మేలుబంతి వైతి-సాటి నీ కెవరమ్మ! శ్రీజానకమ్మ!

"ప్రాణనాయక! నీచెంత బ్రతుకునప్పు-డడవిగూడ నయోధ్యయే యగునునాకుఁ
గాన నీతోడ నే రాక మాన"నంటి-సాటి నీ కెవరమ్మ! శ్రీజానకమ్మ!

అమితకష్టంబుఁ బడుచున్నయప్పుడైన-హనుమచే రామసన్నిధి కరుగఁబోక
"భర్త యొక్కఁడె నన్నంటఁ బాత్రుఁ"డంటి-సాటి నీ కెవరమ్మ! శ్రీజానకమ్మ!


ఉంగరముఁ జూచినంతనె పొంగిపొంగి-వ్రేలికిని సేమమా? యని ప్రేమమీఱ
నాథుఁగూర్చియుఁ బ్రశ్నించినావు దాని-సాటి నీ కెవరమ్మ! శ్రీ జానకమ్మ!

"నేఁ బతివ్రత ననుమాట నిక్కమేని-అగ్నియే చల్లఁబడి సాక్షి యగు"నటంచు
నందుఁ బడి క్షేమ మందినా వబ్బురముగ-సాటి నీ కెవరమ్మ! శ్రీజానకమ్మ!

పలుకు పలుకున దేనియల్ లొలుకునట్లు-శ్రీకరంబైన నీకథఁ జెప్పినట్టి
కవి ఋణంబును దీర్ప శక్యంబె మాకు?-సాటి నీ కెవరమ్మ! శ్రీజానకమ్మ!

---

26. Smith: Early History of India (4th edition), p. 271









* అనంతపుర మండలము నందలి ఆదిమాంధ్రులు

సీరిపి ఆంజనేయులు గారు

ఉత్పత్తికాండము

1. మాల మాదిగలు (పూర్వగాథ)



పూర్వము కైలాసగిరియందు పార్వతీపరమేశ్వరుల సన్నిధి నొకధేను వుండెను. దానిపోషణార్థము మహాదేవుఁడు సిద్ధుని బాలునిగ సృష్టించెను. [illegible] దంపతులను మనశ్శాంతికొఱకు నా [illegible] చుండిరి. దంపతులు తమ కాలక్షేపమునకు [illegible] లలో దేనిసేని బసవాయిసుల కిచ్చుచుండెడివారు. ఒకనాఁడు [illegible] కులలో నొక్కనికి కాలగోచరము పెట్టెను. వాఁడది భుజించి దాని మాధుర్యమున కలరి, తత్పదార్థప్రాప్తికై మూలమైన [illegible] నున్మూలించినచో నట్టిది యింకను విరివిగ లభింపవచ్చు నని తలంచి, యాపనికై తెంపరివానిఁ బ్రేరేపి యొప్పఁబరిచెను. అనంతరము ద్వితీయుఁ డా నవనీతికను వధించుటయుఁ, బ్రథముఁ డాధేను [illegible] పలలముఁ బంచుకొనుటయు సంభవించెను. ఈవార్త నీశ్వరుఁ డాగ్రహించి, గోహంతకులును, మాంసభక్షకులును నయిన వారిద్దరును లన్యులఁ దాఁకరానివారినిగను, మునుపటి నామమును బాప సంకల్పించి నవాఁడు మాంసాధికారి కాక పాత్యతగలవ్యాళి మునిని శిక్షించువాఁడును "మాల" యనఁబడునట్లును, ద్వితీయుఁడు పలంగాథ కారిగాను మాంసప్రదాత యనుచు, 'మాదిగ' యనఁబడునట్లును శపించిరి. అట్లు శాపసంత్రస్తులగు నాగోహంతకుల వంశజులే మాలమాదిగ లనఁ బిల్లినట్లు లీప్రాంతమునందలి యాదిమాంధ్రులు చిరకాలముగ నొకకట్టుకథ చెప్పుకొనుచున్నారు.

2. మాల మాదిగల పరస్పర సంబంధము

అనంతపురమండలమున మాలలు గ్రామములకు మిగుల సమీపమునను, మాదిగలు దూరమునను నిండ్లుకట్టుకొని వసించుచున్నారు. ఈ గ్రామములందు మాలమాదిగల కేవిషయమునను పొత్తులేదు. అన్ని సంపర్కములయందును మాదిగవారు వేఱుగనే యుందురు. ఈకులభేదము బహుకాలమునుండి కలదు. చివరకది జాతితిరస్కారముక్రిందఁ బరిణమించినది. మాలమాదిగలలో నొండొరులకుఁ బంక్తి భోజనము లేదు. ఒకరినొకరు వేఱుగాఁ జూతురు. ఒక్క తాంబూలస్వీకారమునదప్పఁ బెక్కువిషయములను నొండొరులకుఁ గలుపు మెలుపులు లేవు. సృష్టిలో గ్రామ మాలలను మాదిగలును, మాదిగలకు మాలలు నుహీనులు. [illegible] గలదు; కాని కుగ్రామ వాసు [illegible] నాగరకతగల ప్రదేశములందు వాపు [illegible] ధరించుచున్నారు. విద్య నేర్చుకొనుట [illegible] లేదు. ఉభయవర్గముల బాలికా [illegible] గానుండి, విద్యార్జనమునకయి ప్రయత్నింపవచ్చును. [illegible] లలోఁ దెలివి నేటి యధికముగ నున్నట్లు కన్పట్టుచున్నది.

ఆచారకాండము

1. [illegible] — బ్రాహ్మణుఁడు

[illegible] బ్రాహ్మణుఁడు [illegible] పెట్టినను, బ్రాహ్మణులింటిలోఁ బంచముఁడు ప్రవేశించినను నాదిమాంధ్రునకు దారిద్ర్యము సిద్ధించును. [illegible] కర్మయనకుఁ గలవేరు పాత్రను బ్రాహ్మణునిచే సవరించినను, బ్రాహ్మణుల తులసివనమునందు నాదిమాంధ్రుఁడు నడచినను బంధములని [illegible] యాగ్రామ [illegible] దిమాంధ్రులలోఁగల స్థితి; కావున నీమండలమునఁ [illegible] నాదిమాంధ్రులు తమవాడకు బ్రాహ్మణులను రానిచ్చుటయును, బ్రాహ్మణులచేతి భోజనము గ్రహించుటయును జరిపియుందున్నారు. స్నానపానములకు నిరభ్యంతరము.

---

* ఆచారవ్యవహారాదికములలో రాష్ట్రమునందలి యాదిమాంధ్రుల వ్యవహారము లొకమండలమును వేఱొక మండలముతోఁ బోల్చునెడలఁ గొంతకుఁగొంత భిన్నించియున్నట్లు తెలియుచుండుటచే ననంతపురమండలమునందలి యాదిమాంధ్రుల చిరకాలాగతాచార వృత్తివిశేషములను యథాక్రమమున నిరూపించునుద్దేశమున నిది వ్రాయఁబడినది. రాష్ట్రమునఁగల ప్రజానాయకులును, సంఘసంస్కారప్రియులును దేశసంహితకరమును తమకృపావీక్షణము నిట్టి సాంఘికదైన్య చరిత్రములవంక మరల్చి, పతితజాతిజనుల దుర్భరనిమ్నపరిస్థితులకు మూలమగు కీలకము నెఱిఁగి, దానిఁ దొలఁచుటకయి యనుతప్తహృదయమున—మనసారఁ గృషిసల్పుచో నిఁక నాజాత్యభివృద్ధినిగూర్చి శంకింపనియుండదు. ఇందాదిమాంధ్ర పదమునకు సమముగఁ బంచమశబ్ద ముపయోగించు వ్యాసరచనా సౌకర్యార్థమేయని పాఠకులు గ్రహింతురుగాక! సీ. ఆం.

2. ఆదిమాంధ్రుల వివాహవిధానము-అంతశ్శాఖలు

ఈమండలమునందలి యాదిమాంధ్రులలో గౌరీపరిణయములు, రజస్వలానంతర వివాహములు, వితంతూద్వాహములు కూడుకొను [illegible]ములు గలవు. పైగా దాసురాండ్రతెగ యొకటి యున్నది. ఇందన్నింటను గౌరీకల్యాణములే ప్రశస్తములుగఁ బరిగణింపఁబడు చున్నవి. రజస్వలానంతర వివాహమునకుఁ బందిరి, పచ్చతోరణము, ఱొల్లెడ, కలశము, ముసుఁగు చీర, హరివాణము, బాసికము, నలుఁగు సేసలు లేవు. కన్యాశుల్కము మూఁడువరాలు మాత్రమే. తక్కిన వన్నియు గౌరీవివాహ క్రమమునే యనుసరించును. వారపుదాసరి యను కులపురోహితుఁడు పంచముల పెండ్లితంతు నడపును. వివాహము మూఁడుదినములైనను, నైదునాళ్ళయినను జరుగును. రజస్వలానంతర వివాహవిధిని బతి యగువానిన దంపతు లిరువురు నలుఁగు సేసలలోఁ బాల్గొన గూడదు. ఈపద్ధతి ననలంబించిన గౌరీవివాహితలుగాని, మధ్యమావివాహితలుగాని యితరుల తోడుగదు. కొన్ని ప్రాంతములలో మాత్రము చీరలకుఁ గంచుక ధారణ మున్నది. గుత్తి, తాడిపత్రి, కల్యాణదుర్గము (పశ్చిమప్రాంతమునఁ గొందఱుకును) తెలుగాకాలతో స్త్రీపునర్వివాహ పద్ధతి యున్నది. తక్కిన భాగములం దది లేదు; కాని యీజాతిలోఁ బహుపత్నీత్వ మున్నిపైపులను సమానముగఁ గలదు. అవిక తోడుగ కొని గళమునగిన్నె బొట్టు ధరించుట సంసారిణులకంటె దాసరాండ్ర కెక్కుడను లాంఛనము. బసివిరాండ్రను కొందఱు నుదుట శ్రీచూర్ణముగూడ నుంచుకొందురు.

స్త్రీలలోఁ బ్రథమవివాహమునలనఁ బుట్టిన సంతతికిని, ద్వితీయ వివాహమువలనఁ గలిగిన సంతానమునకును నంతశ్శాఖాభేదము లేదు. దాసురాండ్రసంతతికిని, విధివిధానమునఁ వివాహమాడినవారి సంతానమునకునుగూడ నట్టి తారతమ్య మేదియును గానము. ఆచారానుసారముగ వివాహము జరుగక యౌవనమునుండి కూడుకొన్న పురుషుని వలనను, నగరము గలించిన విస్మృత విటభర్తవలనను బుట్టినసంతతికి గోళకులనియు, కుండగోళకులనియుఁ జెప్పు. కంచుక ధారణము లేని ప్రాంతమున నీగోళకులు కులభ్రష్టులుగ నెన్నఁబడుదురు. రజస్వలానంతర కన్యావివాహపద్ధతియు, నీగోళకుల వివాహపద్ధతియు సమానమే; కాని సంతానమున మాత్రము గోళకులు భ్రష్టులనియు, రజస్వలానంతర వివాహితల బిడ్డలు స్వజాతీయులనియు భావింపఁబడుచుండుట చిరకాలమునుండి యున్నది. ఈప్రాంతము నందలి యాదిమాంధ్రులలో నింతకంటె నంతశ్శాఖలు వేఱుగ లేవు.

3. ఆదిమాంధ్ర స్త్రీలు

హిందువులలోఁగల సమస్తజాతులయందువలె నాదిమాంధ్రుల లోను స్త్రీలకు స్వతంత్రాధికారము లేదు. వారున్నతస్థలముల నాసీనులయి యుండఁదగదు. గోటిపైఁ గూర్చుండి సంభారములు సిద్ధము సేయరాదు. చెప్పులువేసికొని తిరుగఁగూడదు. పదిమందిపురుషు లొకచోటఁగూడి మాటాడుచున్న సమయమున నామార్గమున వెళ్ళఁ దటస్థించిన స్త్రీ వినయభావమున వంగి యొదిగి పోవలయును. మగవారి యెదుట నింతు లొండొరులు దూషించుకొనరాదు. పరస్పరవాక్కలహములయం దెవ్వరును జెప్పు, చీఁపురు మున్నగు తుచ్ఛసాధనముల నోట నుచ్చరించుట యపచారము. వయసు చెల్లిన పెద్ద ముత్తయిదువ యైననే తప్ప, భర్తతో నేయుసతియు మద్యశాల కరుగు టొప్పదు. నాగరకత హెచ్చినచోట్ల నీనియమములంతగాఁ గన్పట్టవు.

4. జాతినియమములు - కులదేవతలు

తాడిపత్రిభాగమునను, గుత్తిప్రాంతమునఁ గొంతప్రదేశమునందును నాదిమాంధ్రులకుఁ జాకలవాండ్రు నుప్పులు గలవని తెలియుచున్నది. క్షౌరకు లేవైపున నాదిమాంధ్రుల కుపయోగపడరు; పంచముల శుభాశుభ కర్మలయందు వాద్యములు ప్రయోగింపదగు వారు. ఆదిమాంధ్రులు తమకుఁ దామే పరస్పరము క్షౌరకర్మ గావించుకొందురు. హిందూపురము, కల్యాణదుర్గము, పెనుగొండ, ధర్మవరము, అనంతపురము భాగములలో నాగరకతవెలసిన కొన్నిపట్టణములందుఁ దప్పఁ దక్కినచోట్ల అంగవస్త్రమే కాని యాదిమాంధ్రుల కంగవస్త్రము లేదు. ఇందులకుఁ బ్రబల హేతువు దారిద్ర్యమే యైనను క్రమక్రమముగ నది జాతినియమముగ మాఱిపోయినది. స్త్రీలలోఁ గంచుకధారణము లేకుండుటకుఁగూడ నింతకంటెఁ బ్రబలమగు కారణము తోఁపదు. పురుషులందు మూఁడునెలల కొకక్షౌరము నాలునెలల కొకస్నానము పెక్కుచోట్ల సిద్ధము.

కుంటెమ్మ, కొల్లాపురమ్మ, గంగమ్మ, ఎల్లమ్మ, నల్లమ్మ, పెద్దమ్మ, బాటమ్మ, మారెమ్మ మున్నగునవి యాదిమాంధ్రుల స్త్రీదేవతలు. జోతిబోనముల నర్పించి, కోళ్ళఁ బొట్టేళ్లను బలి యొసఁగుచుఁ బంచము లీదేవతల నారాధింతురు. ఓబళేశుఁడు, పోతలప్ప, నరసింహుఁడు మొదలగు పురుషదైవములను బుష్పఫలపత్ర నైవేద్యములతోఁ బంచములు పూజింతురు.

వృత్తికాండము

1. పంచముఁడు - పంటకాఁపు

వృత్తులు—ఈప్రాంతమునందలి యాదిమాంధ్రులకు సేద్యమే ప్రధాన జీవిక. మాలలు నూలుగుడ్డలు, కంబళ్లుగూడ నేయుచున్నారు. వారేకులను మిగుల నాణెముగఁ దీర్చి చాలసన్నముగ నడుకకొత్తురు. ఈప్రాంతమునఁ జిరకాలమునుండి మాలనూలు మిగులఁ బ్రసిద్ధివహించినది. మాలలనేత బిగువునందును, నాగరకతయందును దొగటవాండ్ర నేతను మించుననుటకు సందియము లేదు. ఇప్పటికిఁ గొన్ని యేండ్లక్రిందటి వఱకుఁ జెక్కుతరములుగ రైతులకు మాలలే గుడ్డలన్నియు సిద్ధముచేసి యిచ్చు

చుండిరని తెలిసెడిని. సేద్యమును, నేతయునుగాక మాలలకు దాసరి తనమును, వెట్టిపనియుఁ గూడఁ గలవు. ఉపవృత్తు లెన్ని యున్నను బంచమునకు వ్యవసాయము లేకున్నచో జీవిక కష్టతమమగును. కాన నాదిమాంధ్రుఁ డెప్పుడును బంటకాఁపు నాశ్రయించియే యుండును.



అనంతపురమండలాదిమాంధ్రులు-గ్రామవాసులు-వ్యవసాయవృత్తి
పంచముల గృహపతి తనకుమారులతో వ్యవసాయవృత్తికివలయు పట్టెడలు మున్నగువానికి త్రాళ్లు సిద్ధముచేయుచున్నాఁడు

అనంతపురమండలమునఁ బంటకాఁపు పంచములకుఁ బట్టుకొమ్మ. పంచమునకును, బంటకాఁపునకును కేవలము సన్నిహితసంబంధ మున్నది. ద్వాదశవిధ పుత్రులలోఁ బంచముఁడు పంటకాఁపునకు స్వయందత్తుఁడనఁదగును. శ్రీరామున కాంజనేయునివలెఁ బంటకాఁపున కాదిమాంధ్రుఁడు విశ్వసనీయుఁడగు బంటు. కొన్నియెడలఁ బంటకాఁపు లింటి మాదిగలను స్వసంతతికంటె నధికానురాగమునను, ప్రియబంధువులకంటె గాఢాభిమానమునను జూచి మన్నించుచుండుటయుఁ గలదు. సూర్యోదయము మొదల స్తమాన పర్యంతము నాదిమాంధ్రుఁడు పంటకాఁపు గృహమునను, పొలములలోను నొడలు వంచి మనసారఁ బాటువడుచుండును. పంచముని విహారరంగములు పంటనేలలే. పంటకాఁపు పసులకొట్ట మాతని విరామభవనము. ఒక్కవంటయింటను, పూజాగృహమందిరమునను దక్క యజమానుని గృహమునఁ గేవల స్వతంత్రవృత్తిని సంచరించి, యందలి పిన్న పెద్దలతోఁ బూసలలోని దారమట్లు వర్తించి, పంచముఁడు సోదరుఁడు త్సాహాతిశయమునఁ బనిచేయుచుండును. సమస్త శుభాశుభకార్యములయందుఁ గూడఁ బంటకాఁపు సన్నిధిలోఁ బంచముఁడు సంసిద్ధుఁడయి యుండును. కింకరశబ్ద మీ సేవకునియెడ సార్థకము. క్రిందివిషయములవలనఁ గాఁపునకును, నాదిమాంధ్రునకును గల సంబంధము విశదపడఁగలదు. రైతునకుఁ బంచముఁడును, బంచమునకు రైతును నియమానుసారముగ నిచ్చి తీసికొనవలసిన వస్తువిశేషములు సయితమిందుఁ గ్రమరీతిని వివరింపఁబడును.

2. పంచముని విధి

ఒక యెకరము సాగుబడి గావించినయెడల నొక జత క్రొత్త చెప్పులు, కాండికొక చిల్లకోల, రెండుకాండ్లకపిలెయొద్దుల కొక చిల్లపోటు, నారి, పంచముఁడు క్రమముగ నొసంగుచుండవలయును. పొలములలో నాటుపెట్టుట, కలుపుతీయుట, విత్తనము చల్లుటకు నొకమనుష్యుఁడు పనికిఁ బోవుచుండవలయును. రాగి, జొన్న, కొఱ్ఱ మున్నగువానిని విత్తవలసిన కాలమున నన్నిదినములుకట్టి తీయుటకును, పని యాగుటకును రెండుదినము లొక్కొక్క మనుష్యుఁ డందుకుఁ బనికి నప్పచెప్పుచుండవలయును. విత్తనపు బెండ్లుగాని, పసిగాని, లేనిచో యమునను, కపిలెయొద్దులను నలముల నుండి వానిని మోసి తెచ్చుట కొక మనుష్యుఁడు వచ్చుట యావశ్యకము. పాతచెప్పులు సవరించుట యాదిమాంధ్రుని విధి. ఎద్దుల పట్టెడలకు దమ్ములుంచుట, చర్మపు ముసుఁగులు వేయుట, వారులు పెట్టుట, మొలతోలు (కపిలెతోలునప్పుడు కృషికుఁడు పిక్కలకుఁ గట్టుకొనెడు చర్మాంబరము. దీనినే తొడతోలని కొందఱందురు.) కుట్టుట, పంచ



అనంతపురమండలాదిమాంధ్రులు-పట్టణవాసులు
చర్మకారకవృత్తి
"ఇంటియజమానునికి గౌరవార్థముగఁ బిన్న పెద్ద జోడు సిద్ధముచేసి యీయవలయును."

మునకు ముఖ్యము. కపిలెచర్మము పాతగిలినపుడు దానిని బాగుచేయుటకు బంపమున్నదే వేళను సిద్ధముగ నుండవలయును. పంచాంగపు గృహమున బిడ్డ యీనినతరువాత నొకటిన్నర నెలలోపల లేగమృతి నొందినచో, వచ్చిన గూడచర్మము నొలిచి యాకారమును గుదిర్చి తల్లి యొనుమునుండి పాలుపిదుకుట కను వేర్పాటుపడవలయును. పాలు మాన్పుటకొరకు దూడల మూతికి బిగించుటకయి పంచాంగపు మూతిచిక్కము కుట్టించి యీయవలయును. కాంపుసాని రొట్టము నకై పగ్గముతో డెవులుచేసి యిచ్చుచుండవలయును. కదురు వడితీర్చి యిచ్చు సిద్ధము చేసి కాంపుసాని కిచ్చుచుండుట పంచాంగుని యిల్లాలి కర్తవ్యము. సూర్యచంద్రగ్రహణ సమయములయందు గ్రహశాంతి కర్మలకయి వెళ్ళుట కేసందర్భమున నాదిమాంధ్రుడు నొకమనుష్యుని సిద్ధముంచవలయును. కళ్ళము చెక్కుట, యాలి శుభ్రముచేయుట, నాదిమాంధ్రుని కార్యము. పైరు కోసినపిమ్మట ధాన్యమిలుచేరువఱకును కుప్పవేయుట, కంకు లాఱబోయుట, గుండ్లవానలలో రాసికి గావలి యుండుట, గడ్డి దొడ్డికి గొలుట, వామివేయుట మొదలగుపను లన్నింటిని బంచమసోదరుండే చూచుకొనవలయును. ఇంటియజమానునికి గౌరవార్హముగ చిన్నపెద్దజోడు సిద్ధముచేసి యీయవలయును.

పంచాంగపుల యిండ్లు వెలిప్రక్కనుండుటకును, కట్టెలు కొట్టుటకును నొకమనుష్యుని నిలుపుట పంచమున కావశ్యకము. రైతుల యిండ్లలో కన్య పుష్పవతి యైనపుడు దతడు కొమ్ము గొరిజలీయవల యును. వివాహవేళలందు బదిమందికి మించని యధికసంఖ్యాకులతో నాది మాంధ్రసోదరుడు రైతునకు దోడ్పడవలయును. రెండవ మూడుదినము లింటిమెత్తు, పూత, కట్టెలు కొట్టుట, మున్నగు పనులు చూడవలయును. [illegible] [illegible] వాని గొనిపోయి సకాలమున జేర్పవలయును. వివాహసమయమున ధాన్యపు బాతఱకయి పెండ్లికుమారునకు బనులకో డియవలయును. వివాహసందర్భములలో దప్పెటలు మ్రోయింపవలయును ఆడుబిడ్డ పుట్టినింటినుండి నూతన వస్త్రములతో నత్తగారింటికి బోవునపుడెల్ల క్రొత్త చెప్పులజత కుట్టి యిచ్చుచుండవలయును. పంచాంగపు గృహమున మగబిడ్డ పుట్టినచో, నాబాలకుడు దైదేండ్లవాడైన పిమ్మట, చెప్పులజత కుట్టికొనిపోయి యాసామికి దొడుగవలయును.

పిల్లులు, కొక్కులు, గాడిదలు, గుఱ్ఱములు మున్నగు నంటరాని జీవములు చచ్చి వీధులలో బడియున్నపుడు వాని గొనిపోయి దూరమున మఱుగుచేయవలయును. గ్రామమున జాతర, పండుగ, పబ్బములు మున్నగు రైతులపనులకయి దండోరా వేయవలయును. గ్రామదేవరసందర్భమునందు కట్టెలుకొట్టుట, చావళ్లు చప్పరములు నిర్మించుట, వీధు లూడ్చుట, ఊరికి బచ్చతోరణములు గట్టుట, గ్రామదేవత కావశ్యకమగు సమస్తోపకరణములను సమకూర్చుట, పలకలు కొట్టుట, కొఱవికట్టెలు (పంజాలు) పట్టుట, బలివేయుట ఆదిమాంధ్రుని కర్తవ్యము.

అనాథప్రేతములు మోయుట, అశుభకార్యములలో దహనాది క్రియలు గావించుట, వార్తలు గొనిపోవుట పంచమసోదరుని విధి. ఇంటియజమాని కైతునకత్యవసరములగు చిక్కువేళలలో నెల్ల బంటుగ నతడు పనికి వెళ్లుచుండవలయును.

3. పంటకాలపు పంచమునకు పొందదగిన మేరలు

౧. కట్టుబడి—ఒకనాటికి పరిష్కరించబడిన నేబదిసేర్ల ధాన్యము నకు సరిసమానముగ నిచ్చెడు నొకపైరుకట్టయు, నొకవడియు. (గట్టిధాన్యము పండించు చోట్లనుండు నొక్కొక్కపొలమున నొకమనుజుడు మోయదగిన యొక్కొక్క మోపెడు కంకులును, జొన్నగాక చిన్న పద్దజతి, కపిలెచర్మపుపోటు ఇచ్చినందులకయి జొన్న, రాగి పైరుపెట్టిన పట్టుల నొక్కొక్కస్థలమునను నొక మొంటెపట్టుపుగంబళి మోపెడు కంకులును, గంపలు, చేటలు సవరించి వానికి జర్మపుబత్తుకులు వేయుటకును, గాదెలు బండి జల్లెలు మున్నగువాని నలుకుటయు లోనగు పనులకయి యిరువదిసేర్ల ధాన్యము పట్టగల గంపతో నొకగంపెడు కంకులు నాదిమాంధ్రుని కొసగవలయును.)

౨. ఒడికంపులు—ఆడువాండ్రు రొట్టపుచెవులు తీసికొనిపోయి యిచ్చినందులకును, కదురు వడి తీర్చినందులకును, నోడిలో భరింపగలిగినంతవఱకు నాదిమాంధ్రుని యిల్లాలికి గాంపుసాని పెట్టెడు కంకులు.

3. పంపకపు గింజలు—ధాన్యపు పంపకమునకు గడకళ్ళము నాడు దాపువేసి పెట్టిన నన్ని కొలములయందును బండెడు ధాన్యములో బదింట నొకపాలు పంచమునకు బంచియీయదగిన గింజలు.

౪. దండికట్టు—ధాన్యము తూర్పాఱబోసిన తరువాత గట్టి గింజలన్నియు రాసికి జేర్చి విడిచెడి కొనభాగపు ధాన్యము.

౫. మిరాసిపట్టు—రాసి కొలచినతరువాత నడుమున రెండంగుళముల నిలువున నిలుచునుండు గింజలు.

౬. రాసి యడుగువిడుపు—పంపకమైన రాసిలో గొలత పోగా మిగతభాగమునందు బంటునుబట్టి విడిచెడు ధాన్యము.

౭. గస్తు—గింజలన్నియు రాల్చుకొనగా తప్పదారి తగులు కొన్న నడితఱకలను రాలగొట్టుకొనుటకై పంచమునకు వదలిపెట్టెడి యుత్తకంకులు.

౮. నెత్తిప్రమాణికింపగింజలు—ధాన్యము తూర్పాఱబోసి రాసికి జేర్చునపుడు రమారమి యొనిమిదిసేర్లకు తగ్గక పంచముడు వేసికొనెడి గింజలు.

౯. కళ్లపుసాడ్పు—కళ్లములోని గింజలు రైతు చేతితో నూడ్చుకొనగా నడుగున నంటుకు నిలిచెడు ధాన్యము.

౧౦. అత్తిముత్తి—పాత చెప్పులు కుట్టి యిచ్చినపుడును, కళ్లె మలికిననాడును బొంతము (తాడు)తోఁగల కొంకాయ పరిమితిని బెట్టెడు సంకటిముద్ద. (ఇతరసమయములయందుఁ గూడ నింటిపని చేయుచున్నంతకాలము నాదిమాంధ్రునకు పండుగలందు భోజనము పెట్టుచుండవలయును.)

౧౧. కోడలీకము—ఇంటియజమానుని కోడలు మాలవాస్త్రములతో వత్తిగారియింటికిఁ బోవునపుడెల్ల నన్నదానము పెట్టి యిచ్చెడు ప్రాత వస్త్రము.

౧౨. ఉద్దాలగింజలు—యజమానుని యింటిబిడ్డలు క్రొత్తచెప్పులు తొడిగినపుడు బిడ్డని పాదము లెంచుకొని పెద్దలు పోసెడు ధాన్యము.

౧౩. పెండ్లియీవి—వివాహసందర్భము గూడెము నాదికెల్ల నొకపూట భోజనము పెట్టి, యింటియాదిక కొనుపక్షమునగాని, యాపుల యుపునుగాని, (కుకుపవాండ్లైనయెడల) గొర్రెనుగాని, మేఁకనుగాని యిచ్చెడిదానము.

౧౪. అంబటిగింజలు—కపిలెకయి క్రొత్తగా బొక్కెన సిద్ధము చేసిననాఁడు అంబలికొఱకుఁ బెట్టెడు ధాన్యము. (ఈధాన్యము కొన్ని గ్రామములలో నాలుగున్నరసేర్లును, మరికొన్నిచోట్ల నాలుసేర్లును నిచ్చెడి పద్ధతి గలదు.)

౧౫. కుక్కలదోసిళ్ళు—అడవిలోని జంతువులు చచ్చిపోయి నపుడు వానిని లాగివేసిన వెట్టిపనికయి పెట్టెడు మూఁడుసేర్లధాన్యము. ఎకరమునకు ముప్పావుమేర. వంకోలపనికి జొన్న రాగి పంటల కొక్కొక్క కపిలెబావికి పండ్రెండుసేర్ల ధాన్యమునుమునుబ కనుసైన కంకులు. వరిపొలమునుండొ నొక్కొక్కసట్టున నొక్కొక్కపంటకు వెన్నులవగ్గిజ గజము త్రొటిబినుపుగల యొక్కపైకట్టు. పంటనుబట్టి నిరి పముకూడ వేఱుగ నుండును. ఇంతియకాక యుగాది, సంక్రమణము, మహాలయపూర్ణిమ, నాగలచవితి, ఏకాదశి, పితృతర్పణము, అమా వాస్య మున్నగు తిథులయం దింటింట భోజనము పెట్టుటకూడ.

౧౬. సైబాబు—పాలపంటితోఁ బసువు చచ్చినపుడు పూర్తి యును, పెద్ద పసరము పడినపుడు సగమును నొసఁగెడు చర్మము.

౧౭. కాలిబాటగ—మరణవార్త కొనిపోయి బంధువుల కంపఁ జేయు కాలమున భోజనము కట్టి యిచ్చుచు, పరువునకు రెండణాల వంతున నిచ్చెడు డబ్బు.

౧౮. ప్రేతసంస్కారము—కట్టెలు, పిడుకలు నూరిలోనుండి మోసికొనిపోయి శ్మశానవాటికఁ జేర్చి, కాష్ఠములఁ జేర్చి శవదహ నము చేసినందులకయి యొసఁగెడు రు ౨|- ల పయికమును, దాని తో నిచ్చెడు నాముదాలు నాలుగుసేర్లు, ఉప్పు రెండుసేర్లు. (చనిపోయి నవారి కంత్యక్రియలు జరిపిననాఁడు గృహపతి యాదిమాంధ్రులలోఁ బండ్రెండుగురకు భోజనతాంబూలము లర్పించి, యొక గొడ్డాయబహు మతిగ నీయవలయును.)

౧౯. నంతతామీక—శవము నెత్తినపుడు దీనమునొత్తిక గొనఁగువాడు.

4. పంచముమాదిమాండ్రుల మతసంబంధమగు సౌకర్యములు, సంపదముని యాశీర్వము

౧. కాటిపాపని సుంకము—పంచముఁడు కాటికాపరి శ్రేష్ఠా ది కార్యనిర్వాహిత కాటిసుంక మీయవలసి యుండును. ఈకాటిపా పడు వీరబాహుని సంతతివాఁడని తెలియుచున్నది. కొందఱు గొల్లఁ డనుమాన్యుగాని యని నమ్మవలెదకాదు. ఆచారధర్మము వెల యించి రాక్షసులలో గుర్తించి పెంపొందించిన చంద్రఖండ శేఖరుని వంశపువాఁడనియు, ఆచారధర్మావలంబియనియు, నిందుల కాతఁడు ధరించిన విభూతి, పసుపుకొమ్మల పేరు, చర్మాంబరము, తలపాగ, ఇత్తి కొమ్ము, కాటుక, కావివస్త్రము, కట్టుగంటలే నిదర్శనము లనియుఁ గొందఱనుచున్నారు.

"మునిని ఫాలభస్మధర్మ - ములను నెముక పేరు లి
ట్లరయ నార్యులెల్ల నింద్య - మనుచు గూలుచుండఁగా
నెరసు సేయ కివి ధరింప - నేమికారణంబు
నీ చరిత మెల్లఁ జెప్పుమయ్య - చంద్రఖండ శేఖరా."

అని యూతని మత ధర్మములను గూర్చి పార్వతి శివునిఁ బ్రశ్నిం చునప్పటి నగ్నస పంపర్కమును బట్టి చిరకాలాగతమైన యట్టివేషమే తమకు నుండుటచేతను, నందుఁ బ్రోక్తములైన ధర్మములే తాము నాచ రించుచున్నందునను, దాను చంద్రఖండ శేఖరుని సంతతికిఁ జెందిన వారమని యూజనులు నుడువుచున్నారు. గ్రామములయందు వసింపక శ్మశానములఁ గాపుండి, యందువలనఁ దమకు లభించు కాటిమాడలచే జీవించుట వారికి ధర్మము; కాని యిపుడట్లుగాక యూరూరు తిరిగి బిచ్చమెత్తుకొనుచుఁ, గాటిమాడలకొఱకయి సంవత్సరమున కొకతడవ వీరు పంచములగూడెము సమీపించుచుందురు. పంచములలోఁ బ్రతి కుటుంబమునను గుటుంబమున కేఁడాదికి రెండురూప్యములు, పండ్రెం డుసేర్ల ధాన్యము, ఒకకోడి వీరి కీయవలసి యున్నది.

౨. మాష్టీనివాండ్రు—ఒకప్పుడు శెట్టికోమటి దేవాంగ కమ్మ సాల ఒంటెద్దుగాండ్ల ఏకల గొల్ల బోయ మాదిగ మొదలగు 'పంచా చార (పాంచాల)ఘనకట్టు'నకుఁ జేరిన జాతులవారు విశ్వబ్రహ్మను బుర స్కరించుకొని యొకప్రక్కను, నేతికోమటి లింగబలిజ సెట్టిబలిజ కుమ్మర చాకల తొగట మాల మొదలగు 'సెట్టి ఘనకట్టు'నకుఁ జెందిన జాతులవారు వీరశైవునిఁ బురస్కరించుకొని యొకవంకను నిలిచి, మతవిషయములలో ఘోరయుద్ధము సల్పిరనియు, నాకాలమునఁ బంచాచారఘనకట్టునకు సహాయభూతులుగ వచ్చి తమశస్త్రవిద్యాకౌ

శిలముఁ జూపిన పక్క.ను సింధువాంధ్రులో నీమాస్టీనివాంధ్రుదు కూడ నొక తెగవారనియుఁ జెప్పుదురు. అందులకుఁ దార్కాణముగ వంశాచారమునుబట్టి యేఁడాది కొక్క-పర్యాయము వీరు తమపూర్వుల బలదర్పాతిశయాదుల నూరూరఁ బొగడి చెప్పుకొనుచుందురు. వీరికిఁ జదువు రాదు.

3. సింధువాంధ్రులు—వీరలు గోసంగిసంతతికిఁజెందినవాంధ్రులు; లింగధారులు;అష్టగంధము, నక్షతలు దాల్చి,యాచారపరులుగ నుందురు. వసుపురాణ్ణి బలస్తంభనేత్ర్యాది గ్రంథములం బఠించి, యితరులకు వినిపించుచుందురు.

4. మాష్టీనువాంధ్రులు—జాంబవంతుని జ్యేష్ఠపుత్రుఁడగు నీలముని సంతతివారమని వీరు చెప్పుకొనుచున్నారు. వీరికి గాయత్రీధారణముగలదు. స్నానసంధ్యాద్యనుష్ఠాన తత్పరులై, వీర లాదిపీఠము నుండి యింతవఱకుఁ జెల్లిన యుగపురుషుల చరిత్రముల, నేయుగమున నెవ్వ రెవ్వ రెల్లెల్ల నిద్రించి కీర్తిగాంచిరదియుఁ దెల్పుచు, జాతీయధర్మములఁ బ్రకటించుచు, కల్పవృక్షము, కామధేనువు, చింతామణి మున్నగు వాని యుత్పత్తి క్రమాదుల నెఱింగించుచు, ఆగతానాగత వృత్తాంతములఁ దెల్పుచుండువారు. పంచములు వీరి నంటరానివారినిగ భావించి తమపాళెమునకు రానీయరు; నీరెత్తిపోయుదురు. వీరిని దాఁకినచోఁ దమకు వినాశము నిస్సంశయమని యాదిమాంధ్రులు తలంతురు. ఇందు 2,3,4 భాగములలో వివరించిన ముత్తెగలవారు పురప్రవేశమొనర్చి, యది సవలిపోవునను నాదిమాంధ్రులు వారిభోజనవ్యయములను దాము భరించుటయేకాక, ప్రతివర్గమువారికిని గడప యొక్కటికి నాల్గణాలను, సేరుధాన్యమును తాంబూల సహితముగ నొసంగి వారిని సాగనంపెదరు.

5. పెద్దయింటి గొల్లవాంధ్రులు—వీరు లాఁగు, చుంగురుమాలు, కాలియందె, నీలికాసె, ముకుగాలము, నాగస్వరము రక్తచందనము ధరింతురు. పూర్వము బ్రహ్మరథోత్సవకాలమున, సెట్టిఘంకట్టు వారి మంత్రశక్తివలన పంచాచారఘంకట్టువారి తేరు నిలిచిపోయియుండ, విద్యాబలముచే నారథముఁ దనముకుగాలమువలన లాగి, యుత్సవము సాగించిన పెద్దయింటి గొల్లవాని సంతతికిఁ జెందినవారమని యీతెగవారు చెప్పుకొనెదరు. పాములు బట్టుట, మోడివేయుట, యింద్రజాలాదివిద్యలను గనబఱచుట, యీవర్గమువారి కార్యములు. వీరికిఁ గడపకు రెండణాలు, రెండుపావులగెంజలు నాదిమాంధ్రు లీయవలసి యున్నది.

6. ఆదిజాంబవ మహాముని—పంచములకు గురువర్గములోనివారు. విభూతి, లింగము, జన్నిదము, రుద్రాక్షలురీ దండకమండలువులు, పాదుకలు, పిడిబాకు, కొంగ, వాలుగత్తి, త్రిశూలము, గండకత్తి (వేఁటకొడవలి), కాషాయాంబరము మొదలగు వానిని ధరింతురు. గుఱ్ఱముపై నెక్కి, నెమలిపించె వెలయ, బంగరు తప్పెటలు మ్రోయుచుండఁ, బరివారవర్గముతోఁ జూపఱకుఁ గన్నులపండువుగ వెడలుదురు. వీరు పంచముల పాళెమునకు బయలుదేఱుటకు ముందు భటులతో శిష్యవర్గమునకుఁ శ్రీముఖ మంపుదురు. దాని ననుసరించి వారికయి పంచములొకవిడిది కుదిర్చి, పవిత్రపఱిచి, దానిఁ బచ్చతోరణములతోను, పందిరులతోడను సైసేసి, పాళెపు ముఖద్వారములకుఁ దోరణములు గట్టి, ముత్తయిదువులతో, మల్లెడ కలశములతో, పుష్పగంధ తాంబూల దక్షిణాదికములతోఁ, వరుకుఁడగిన పనికొమ్ము, పనిరాలు, కాళిమంత, ఆరె, అంపె, చినకష్టులతో (సింధుక్రీడాసహితముగ) నాడుచుఁ బాడుచు నాసంవభూమ వెళ్లివిరియ, సత్కారపూర్వకముగఁ బొలిమేరకడ నాదిమాంధ్రు లాచార్యునకు స్వాగత మొసఁగి యుత్సవపురస్సరముగ మహావైభవముతో వారిని రాజవీథిని బాళెమునకుఁ గొనిపత్తురు. గురుఁ డశ్వముమీఁదనుండి దిగుటకు ముందుగ వారికి నీరాజనము సమర్పించి,యనంతరము పాదములు గడిగి యమ్మహాశయుని విడిదిఁ జేర్తురు. దేశకాలపరిస్థితులఁ బొందుచుండెడికాలము నాతనికిసలయు పదార్థములఁ గొదవలేక సమకూర్తురు. అనంతరము న్యాయములు పోఁగాఁ గుటుంబమున కొకమాడ (రమారమి రూప్యములు) చొప్పున గురుదక్షిణ సమర్పించి, యవియగులకు మంగళమిడి, విభవాభిరామము సాగనంపి, యాచార్యునిఁ బొలిమేరకడ నీడ్కొనెదరు.

ఉపసంహారకాండము

1. ఆదిమాంధ్రులదుర్దశ- అందులకుఁ గారణములు

ఈమండలము నందలి యాదిమాంధ్రులకు సేద్యమే ప్రధాన జీవికయని మనక తెల్పియుంటిమి. వ్యవసాయమునకును, బంచముల యున్నత్తికిని నవినాభావ సంబంధ ముండుట పాఠకు లెఱుంగుదురు.



అనంతపురమండలాదిమాంధ్రులు-గ్రామవాసులు

"పెద్దలలో స్త్రీపురుషులును, వృద్ధులును బగలెల్లఁ దమ పూరిగుడిసెల నీడలలోఁగూరుచుండి పుక్కిటిపురాణములతోఁ గాలమున్వ్యర్థము సేయుచు, నుదయ సాయంసమయములయందుఁ దమ బిడ్డల నుపాదానమునకయి యూరిలోనికిఁ బంపుచుందురు."

పురపారిశుద్ధ్యసంఘమువారి వశమున నున్న పట్టణములలో మాలమాదిగలు వీథు లూడ్చుట, మఱుంగు దొడ్లను శుభ్రముచేయుట మొదలగు పనులవలన జీవించుచున్నారు; కాని యీప్రాంతమునందలి యాదిమాంధ్రుల హీనదశ వర్ణనాతీతముగ నున్నది. ఇందులకు వారికండగ నుండిన రైతుసంఘమున విశేషభాగము స్వవృత్తినుండి విరమించుట యొక ముఖ్యకారణము.

పెద్దపెద్ద యూళ్ల యందు నేలసేద్యము చాలవఱకు నశించినదనవచ్చును. సకాలవర్షము లేకపోవుట కృషికుల యుత్సాహము భగ్నమగుటకుఁ బ్రధానహేతువు. ఇందులకుఁ దోడుగ బావుల [illegible] గూడ పాడయ్యెను. చెఱువుక్రింది కృషిమాత్ర మింకను [illegible]తో నిలిచి యున్నది. ఈమండలమునందలి [illegible] చెఱువులకు జీవప్రదములుగ నుండిన [illegible] సర్వరాష్ట్రమున గట్టుపై చుట్టచేతను, [illegible] ప్రత్తిచెట్టు [illegible] ప్రదేశములందలి [illegible] దిగ నొక నీటిచుక్కయైనను గానకయుండగా, [illegible] యాపన్నులు వెలచేయుచుండిన యన్నిటిపట్ల [illegible] గాక, నిరర్థకములయి యున్నవి. [illegible] [illegible] భాగములయందలి [illegible] బట్టి చిక్కక [illegible]. [illegible] ములయందలి రైతులలో [illegible] నొక్కక [illegible] నొప్పునఁ గాని, యొకబండి నుండుకొని [illegible] కూలిపనులకుఁబోయి యెట్లను జంపుకొని, తమ [illegible] కుటుంబపోషణము జరుగనందున బుద్ధిభ్రష్టులయి [illegible]చున్నారు. [illegible] కాఁపు లిట్లు బ్రతుకులు [illegible] [illegible], వారి నాశ్రయించియుండిన [illegible] వృద్ధిచెంది, జీవనోపాధి కన్యమార్గములు [illegible] ప్రయత్నములు గావింపమాని, దుస్థితికి వచ్చుచున్నారు. [illegible] గ్రామాంతరములకు వెళ్లి యెముకలు, తోళ్లు [illegible] నాయించి, సంచకారములు [illegible], [illegible] సంసారవ్యయములకును, త్రాగుడునకును వినియోగించి, [illegible] సంస్కారములకయి క్రొత్తయజమానులను వెదకుచుందురు. [illegible] కొనిపోయిన వానిలో నింటివెచ్చముల కుపయోగించుకొన్నది పోఁగా, నిలువపైకముతోఁ జిన్నచిన్నఁగ వ్యాపారములు సాగించుచు, త్రాగుడునకును, యజమానుల ద్రోహాచర్యములకును పాలై, నగల [illegible] లేక పడిపోవుచున్నారు. మఱియుఁ గొందఱు తెచ్చిన సరకునకంటెఁ దీసికొనిపోయెడు ధనమే యధికముకాఁగా దానిని దీర్పఁజాలక, యజమానులకంటఁబడక నెలలఁకొలఁదిఁ దిరుగుచుఁ, జివర కెప్పుడో యాకస్మికముగ బుణప్రదాతల హస్తగతులై నూటికి మించి [illegible], వర్ణింపరాని మానహానికరములను వేదనలకుఁ బాల్పడి, [illegible] దల తాకట్టు పెట్టు వఱకు వచ్చుచున్నారు.

ఈమండలమునందలి యాదిమాంధ్రులలో నాత్మగౌరవాత్మవిశ్వాసములు క్రమక్రమముగ నశించుటకు, ఆకులమునందుఁ [illegible] రుఁగుచుండెడి త్రాగుఁబోతుతనమునకంటెఁ బ్రబలతరమగు కారణము వేఱొండు కాన్పింపదు. ఇందుల కనుగుణముగ సోమరితనము సహితము వీరిలో నానాఁట వేరూనుచున్నది. పెద్దలలో స్త్రీలును, పురుషులును, వృద్ధులును బాలెల్లఁ [illegible] ప్రొద్దుగ్రుంకినపిదప [illegible] బయలుదేరి [illegible] సారాయి [illegible] యగ్గిలమునకై ముస [illegible] బంపుచుందురు. పదిమందియున్న కుటుంబమునఁ బాటుపడువార లొకరిద్దఱకంటె నెక్కుడుమంది యుండుట యరుదు. వారైనను దమరాఁబడిలోఁ జాలభాగ మెప్పటికప్పుడే మద్యవిక్రేత కర్పించి వ్యర్థులగుచున్నారు. త్రాగుడునకు స్త్రీపురుష లెల్లరు [illegible] నాడుకపడి యున్నారనుట విపరీతాభిప్రాయముగాదు. [illegible] గ్రామవాసులయందుకంటెఁ బట్టణవాసులలో నధిక[illegible]. [illegible] [illegible] [illegible] పండుగలు మద్యశాలకన్నఁ [illegible] బసిబిడ్డలనుసయితము [illegible], [illegible] గండలనుగూడఁ ద్రావించి యానందించుచుండుట కొన్నియెడల [illegible]. [illegible] [illegible] [illegible] [illegible]. ఇంతియకాక గ్రామమధ్యమున [illegible] బట్టిమాకృషియము [illegible] రైతు నాశ్రయించి కొంతవఱకు గౌరవముననే కాలముగడుపుచున్నారు.

ఆదిమాంధ్రులయం దీత్రాగుడు లేకున్నచో [illegible]. కులనిర్ణయము ననుసరించి ప్రతిగృహమునకు [illegible] స్వీకారము నత్యంత ముఖ్యముగఁ [illegible]చున్నారు. [illegible] [illegible] సమయములయందు [illegible] [illegible] 'మాలు[illegible]' యను పేర నొకయాచారమును, నాఁడుబిడ్డ పెండ్లికిఁ [illegible] కానుక 'బాలు'ను జేరి [illegible] సనాతనమును, గృహపతు లాదిమాంధ్రులలోని పెద్దల కొసఁగవలసిన కట్టుబడులు. [illegible] [illegible] కానియైన నిలుపలేక యంతయును మద్యవ్యాపారికి ముట్టచెప్పి ప్రసుతులంపటు భాగములంతునఁ దీర్థసేవనము గావింతురు. పండుగలలో ఎల్లమ్మ భక్తులు. విపు సం ఖ్య గ ల సం వ త్స ర ము ల లో నా దేవతకు సాగుబోయుచున్నారు. ఒక క్రొత్తకడవ [illegible]. పసపు కుంకుమములతో నాకుండముఁ బూజించి, గూడెము [illegible] సాగించి, యిష్టబంధువర్గముతో నిష్టాగోష్ఠి సంపాదించి [illegible] దరు. త్రాగెడు నలవాటులేని బిడ్డలచే [illegible] తీర్థ [illegible] జల్లుకొనవలయును. ఊర జాతిర సందర్భములలోఁ [illegible], చప్పరములు నిర్మించుట మున్నగు కార్యములకయి వచ్చెడి భాగధనమెల్లకు సమానముగఁ జేరవలసి యుండుటచేత, వది ముఖ్యముగ కల్లుసారాలకే వినియోగింపఁబడుచున్నది. కులసంబంధ ముగు [illegible]

పడినప్పటికి, పెద్దలు విధించుశిక్షాద్రవ్యభాగమింటింటికిఁ జెందవలయు నను నియమమున, దానిని సురకయియే వెచ్చించి, పిన్నలును, పెద్దలును సమముగ నందుఁ బాల్గొనుచున్నారు. పురపాలకసంఘకార్యాలయములయందు వెట్టిపనులలోనుండు పంచములు వేతనములందిన దినము మొదలు వరుసగ రెండుమూఁడునాళ్ళు కల్లంగళ్ళు విడువరు. మద్య సేవాభిరతిచేఁ జెక్కుండ్రు పనులకుఁగూడ వెళ్లరు.

2. సంఘముల ప్రోత్సాహము-ప్రభుత్వముల సహాయము


పరిపాలకవర్గమును, స్థానికసంస్థలును, సేవాసంఘములును పంచముల పురోభివృద్ధినిగురించి మండలమున బాహుముఖముల ప్రయత్నించు చున్నవి. నిమ్నజాతుల విషయమునఁ బ్రత్యేకముగ [illegible] వారి [illegible] తలను మఱింతసులువుగఁ దీర్చుటకయి కార్మికశాఖయొకటి నియోగింపఁబడినది. పంచమబాలుర విద్యాభివృద్ధి [illegible] విరివిగ సంస్థాపింపఁబడుచున్నవి. గ్రామపాలకసంఘములందును, స్థానిక, మండలిక, రాష్ట్రీయసభలయందును వారికవకాశ [illegible] బడుచున్నది. [illegible] వారియున్నతికి వలయు సమస్తసహాయములను గావింపఁబడు చున్నవి.

ఆదిమాంధ్రుల యున్నతికిఁ [illegible] సాధనములలో విద్య ప్రధానమైనదనుట నిర్వివాదాంశము; కాని దానివలని ప్రయోజన మొకకొంత కాలమునకే వ్యక్తమగునది కావచ్చును. [illegible] నసురసురగ నున్న యీపరిద్రజాతియందు విద్య యంత ప్రోత్సాహసంజనకముగ వృద్ధి నొందుచుండలేదు. తలిదండ్రులు [illegible] రగుటచేఁ దమసంతతికి విద్యావిషయమున నేవిధమునను దోడ్పడఁజాలకుండుట యటుండఁ, వేళకుఁ గంజి తీర్థముల నమర్పలేకున్నారు. బాలురపఠనమున కావశ్యకములగు వస్తువుల నసలే తీసి యీయ నిచ్చగింపరు. రాత్రులయందు బాలకులు చదువుకొనుట కింటఁదీపములలోఁ [illegible]. ఆదిమాంధ్రుల బిడ్డలుగూడ క్షుధాతురు లగుటచే, విద్యార్జనమున వస్వి [illegible] వెనుబడుచున్నారు. ఆదిమాంధ్రవిద్యార్థులు సంఘమేతరులగు నగ్రవర్ణజాలతోఁ గలసి విద్యాభ్యాస మొనర్చుటచేత, వారి వేషభాషాదులందుఁ గొంతవఱకు మార్పుగలుగుననుట నిస్సంశయము: కాని పంచమేతర పాఠశాలలయందున్న తకుల జా లాదిమాంధ్రసంతతి నధీమాన భావమునఁ జూచుట యగును. ఉత్తమవర్గమునకుఁ జెందిన యుపాధ్యాయులు కొందఱు పంచమవిద్యార్థులను గడ గంటఁగాంతురనువాదమునఁ గొంత సత్యము లేకపోలేదు. ఆదికారణముగ నగ్రవర్ణమునకుఁ జేరిన సహపాఠులుగూడ నాదిమాంధ్రబాలకులను హేళనము గావించి, యుత్సాహభంగకరముగ మాటలాడెదరు; ఇట్టి భిన్నవ్యాపార మెంత కాలమో సాగనేరదని మన మెఱుఁగుదుము. అయిన నాదిమాంధ్రుల పెంపు పంచమేతర పాఠశాలలలో వారిని జేర్చుటయందు మాత్రమే యాధారపడియుండలేదు.

వివిధసంఘములయందు గౌరవసభ్యులుగఁ జేరుటవలన వసంతపురమండలము నందలి గర్భదరిద్రులగు నాదిమాంధ్రుల కడ్డిడు కిరీట మేదియును లేదు. పలుతెగల మనుష్యులతోఁ గలసిమెలసి వర్తించుటచేఁ గొంతవఱకు వారినాగరకత పెంపొందుననుటతప్ప, పంచముల భుక్తిమార్గమున కది తోడ్పడకుండుట స్పష్టము. భుక్తికి సాధనము కాకపోవుట యటుండ, నది యొకవిధముగ వారినష్టమునకుఁగూడ హేతుభూత మగుననుట ప్రమాదకరవిషయముకాదు. ఈపదవుల నవ్వి [illegible] యని యబ్బురమునఁ దమ్ముఁ దామే మురిచి, కష్టపడిపనిచేయు సమర్థత యుండియుఁ గార్యములపట్ల ననాదరము చూపి, మిట్టపెత్తనముల [illegible], ఉన్న ప్రబ్బలములనుగూడ [illegible] కోని, కష్టముల [illegible] స్వతంత్రత [illegible] నున్నారు. ఒకపంచమసో [illegible] గౌరవసభ్యత్వము [illegible] వృత్తిలోఁ బ్రవేశింపవల్లె, [illegible] విధి [illegible] [illegible] బుద్ధిగఁ [illegible]. [illegible] కాదను [illegible] చేసి, [illegible] తన [illegible] చెప్పి, [illegible] గుటుంబనిర్వహణము [illegible]. [illegible] నెల్ల [illegible], [illegible], పుల్లవిఱుపుమాటలచేఁ గడ[illegible] యట్టివారిది ప్రబలుచు [illegible] చున్నవి. ఈమండలమున నిట్టి స్థానములు [illegible], నవి పంచమసోదరుల కే [illegible]. [illegible] ప్రధాన పట్టణములయందు మాత్ర మేయొకనిద్దఱికో యిట్టి యవకాశ మబ్బుచుండ వచ్చుఁగాని లభింపదు. [illegible] స్థానములకుఁగూడ సర్వులను సోదరు లగుదురు, మండలమునందలి యాదిమాంధ్రులస్థితి యెంతయు విచారకరముగ నుండుననియు నూహించుట సులభము. [illegible] వారిలో దినమున కొక్కపూటకుఁ గడుపారఁ దింతగంజి ప్రాప్తిగలవారి సంఖ్య యంత హెచ్చుగాదు. పక్కపోట్ల నాదిమాంధ్రులు రెండుమూఁడు దినములుకూడఁ గంజి లేక పాడి వర్తిలగుచుండుట తటస్థించుచున్నది. ఇఁక ప్రాయఁ జదువనేర్చినవార లెచ్చటనో స్వల్పసంఖ్యాకులుగ నున్న [illegible] నేదియో యొక యుద్యోగము నాశ్రయించి, తమ్మంత మున సంసారయాత్ర సాగించుటకు శ్రమనొందవలసినవారుగనే యున్నారు. తోళ్లు [illegible] చెక్క వ్యాపారములయందుఁ బ్రవేశించి, స్వతంత్రవృత్తితో జీవనము సాగించుకొనఁ దగుశక్తి వారికున్నను నిందుల కత్యవసరమగు మూలధనము సేకరించుట వారి కెంతమాత్రమును సులువుగాదు! కాన నీమండలమునందలి యాదిమాంధ్రుల స్వచ్ఛందజీవనోపాధికి వెరవుఁ గల్పింపఁజూచుట నాయకుల ముఖ్యవిధి యగుచున్నది.

3 అభివృద్ధిమార్గము

ఈవల నాదిమాంధ్రులలోఁ బ్రతికుటుంబమునను దలయొకటికి రెండేసి యెకరముల మెఱకనేల యొసఁగ నిశ్చయింపఁబడినటులు తెలియుచున్నది. ఈపద్ధతి చాలవఱకుఁ బ్రయోజనార్హమే; అయిన



పరబ్రహ్మానందాశ్రమము- బ్రహ్మవిద్యాసాధనాలయము







ఆంధ్రసోదర సంఘము, పిఠాపురము





రాజమహేంద్రవరము

నిందును బంచముల పురోభివృద్ధినిగూర్చి శంకింపఁదగిన తర్కాంశమొకటి లేకపోలేదు. ఈమండలమున నిప్పుడెందును వ్యవసాయమున కర్హమగు నేలలు నిలువలో లేవనుట నిజము. ఇఁక మనపంచమసోదరులకుఁ జెందనున్నవి పోరంబోకుభూములే. పోరంబోకులన గొఱ్ఱమాలిన సారవిహీనములగు మరుస్థలములనుట వింతకాదు. అట్టి నిరుపయోగప్రదేశముల నెన్నింటిని గొన్నను మండలమునందలి యాదిమాంధ్రుని దారిద్ర్యము పోయఁజాలదు. కావునకుఁ దావలమయిన యీమండలప్రాణముల నిలువఁబెట్టఁ దలంచువో, ముఖ్యముగ నిందు జలాధారములను విరివిగఁ గల్పించి, వానిఁ జెంపొందించుట ప్రధానకర్తవ్యమను భావమీవఱకే పెద్దలలోఁ బ్రబలతమముగఁ గలదు. ఏఁటేఁట నెంగులకు నుపకరింపక నిరర్థకముగ మున్నీటి పాలగుచుండు నేటినీటి నీప్రాంతములకుఁ ద్రిప్పి మండల వ్యవసాయాభివృద్ధి కాధారము గల్గించుటకన్న మండలాభివృద్ధికి మార్గాంతరము లేదు. వ్యవసాయము భారతమాతకే వెన్నెముక యనుట నది పెంపు వహింపనిచో మండలసౌభాగ్య మింతయు నింపనేరదు. భారతప్రపంచమునకుఁ బ్రాణసులువ్యఁడగు పంటకాఁపు లేమి లోకదారిద్ర్యమూలముగాక మరేమి! ఈమండలమునందలి యాదిమాంధ్రుని వృద్ధి తగతరములుగఁ బంటకాఁపువశమున నుండినదనుట యతిశయోక్తి కానేరదు. పంటకాఁపు నేఁటిప్రభుత్వ ప్రశస్తవశయందున్నంతకాలము మూఁడుపువ్వులు నాఱుకాయలుగఁ, బంచముఁడే పంటకాఁపట్లు ముప్పాతిగ్గులఁ గనుపాగ ఘుజించుచు నాఁకలియెట్టిదో యెఱుఁగక, పేదఱికమనునది తెలియక, యాచేతినిమ్మపండువలె నుండెను. కావునవలన వ్యవసాయ మంతరించుటయు, దానితోఁ బంటకాఁపు భగ్నహృదయుఁడగుటయు, నాహేతువున మండలమున పీఁటపెట్టుటయు, నందుచే నాతి మాంద్యమునివృద్ధి సన్నగిలుటయు సంభవమయ్యెను. వ్యవసాయార్హములై ప్రశస్తములైన నేలలు నందలకొలఁది యెకరములు బీడుపెట్టుకొని, యందువలనఁ గాసుతీసమేని బ్రయోజనము గానకుండుట యటుండఁ, బన్నులనోసఁగెడు ప్రయాసపహితము పైకొన భూస్వాములే యెందఱో యలజడి నొందుచుండ, నట్టి యాదరువును లేని తుంగయైనను మొలవని యూషరక్షేత్రముల నెన్నింటిని గైవస మొనర్చికొనినను, బంచముఁ డందువలన మూటగట్టుకొనున దేమియు నుండఁజాలదు. అట్టి నేలలకుఁ బ్రప్రథమమున జలాధారములను గల్పింపఁ బ్రయత్నించుట నాయకుల ప్రధానవిధి. ఆభూములను సేద్యమున కర్హమగురీతి నొనర్చుకొని, తన్మూలమునఁ జాలినంత ద్రవ్యోత్పత్తిని బొందుదనుక తకాలినుండి వడ్డిలేకయో స్వల్పమైన వడ్డిపైననో ఋణ మిప్పించి, యాదైన్యవిచారపరులఁ గార్యావలంబులనుగ నొనర్చుట యనంతరము కాఁదగినది. ఇదియైన నొక్కపెట్టున నాదిమాంధ్రుని వశమొనర్చుటయు మేలుగాదు. ఒక్కొక్కయూరను బరోపకారగవాంఛగల గ్రామపంచాయతీ సంఘమొకటి యుండనేయుండునుగదా! సహాయ ధన మాసమాజనశమున నునిచి, యాదిమాంధ్రుల కార్యసౌకర్యము ననుసరించి వారికై దానిని వినియోగించు విధమున నాసంఘమువారి తోడ్పాటున నాదిమాంధ్రులకృషిని బెంపొందింపఁ దివురుట నాయకుల ధర్మము.

4. నాయకుల కర్తవ్యకార్యములు

ధర్మకారకకర్మయందు దాసక్తహృదయులగు యువకులను స్థలాంతరములకుఁ బంపి, వివిధములగు కరశిల్పములయందు వారలఁ గుశలురుగ నొనర్చి, యాజాతిసోదరుల కులవృత్తికిఁ బోషణము గల్గింపవలసియున్నది. వ్యవసాయమునకుఁ దరువాత మానవజాతిపురోభివృద్ధిని గాపాడునది వాణిజ్యమే; కావున సెముకలు, తోళ్ళు, తంగేడుచెక్క మొదలగు లాభకరములైన యనుకూల వ్యాపారములయందుఁ బంచమజాతి కభిరుచిఁ గొల్పుట యుక్తము. అందులకుఁ దగిన విధమునఁ బరపతిసంఘములు పాటుపడునట్లు చూచుట యవసరము. బావులు నొక్కఁజేయుట, కావులు త్రవ్వించుట, కుంటలు గట్టించుట, ప్రభుత్వమువారి కట్టడములు నిర్మించుట, మొదలగు ప్రజాహితకర కైంకర్యములయందుఁ, జిన్నచిన్నగఁ బంచములకుఁ బ్రవేశము గల్గించి, యావిషయమున వారికిఁ జేయూఁత యొసఁగుట యొప్పును. పంచమబాలికా బాలురలలో యథాక్రమమున నొకవంక విద్యను సాగించుటయు, పగలు తీఱుబడిలేని యువకులకు రాత్రిపాఠశాలలు స్థాపింపఁబూనుటయు నాయకులవిధి. విద్యతోఁగూడఁ బంచముల చేతిపనులకుఁ బ్రోత్సాహమీయఁదగును. బాలురకు నేఁతయు, బాలికలకు వడుకుటయు, గృహవితరణాదికములును గఱపఁబూనుట యుక్తము. ముఖ్యముగ మండలభాగములలోని ప్రధానపట్టణములయందెల్లఁ బంచమవిద్యార్థుల కుచితభోజన వసతిగృహములఁ గల్పింపవలయును. ఈక్రియాకలాపములతోఁగూడ నన్నింటికంటె నవసరముగను, నత్యంతావశ్యకముగను నాజాతియందలి పిన్నపెద్దలలోఁ జక్కఁగఁ బాదుకొనియున్న మద్యపాన దురభ్యాస మహామహీరుహమును గూఁకటివ్రేళ్ళతోఁ బెల్లగించుటకయి వలయుప్రయత్నముల నన్నింటిని గావింపఁదివురుట లెస్స. ధర్మవరప్రాంతమునందలి పంచములు కల్లుద్రావకుండఁ గట్టుదిట్టము లేర్పఱుచుకొనిరిగాని, కొంతకాలమునకే యది యజగరోపవాసము ననుసరించెను. ఆ పెనుభూతము వీడనంతవఱకుఁ బంచముల శ్రేయము నాసించి చేసెడుసర్వప్రయత్నములను బూదిలోని హోమమునలెఁ బరిణమింపక తీఱదు. అట్లగుచోఁ జివర కాదిమాంధ్రుల యున్నతి గగనకుసుమమే యగును. ఈకీలక మెఱిఁగి వర్తించి పంచములను బతనదశనుండి తొలఁగించి నాయకులు వారి నుద్ధరింతురుగాక!

వడ్డాది సుబ్బారాయఁడు గారు

ప్రభవ శ్రావణ శుద్ధపంచమికి మత్ప్రాయంపువర్షంబు లో
యభవా! డెబ్బదిమూఁడు నిండె భవదీయావ్యాజదివ్యద్దయన్;
విభవాదుల్ మఱికొన్ని భక్తునకుఁ జూపింపం దలంపేని, నా
ప్రభువా! సల్పు దృఢాంగు; నిల్పు నిజసేవన్, భక్తచింతామణీ!

మేలుం గీడు ఘటించెద-వేలో వంతుమెయి; నెదెపు డెట నెటో తెలియం
జాలము; వేకువ దేవా-తే లఱకా ల్గుట్టె మేడ దిగి నడ నడవన్.

నరములబలహీనత కీ-వఱువాతను దేలువిసము పరమౌషధమా?
మొఱవెట్టఁ గొండిసూచిక-నఱకాలను గ్రుచ్చితివి శివా! భవవైద్యా!

ఆపద నేరికేనిఁ దరమా మరలించుకొనన్ స్వశక్తిచే?
నోపరమేశ! లేదు వెర వొక్కఁడు నీనియమంబు మీఱఁగా;
దీపము చేతఁ బట్టుకొని తేలుపయిన్ దెలవాఱుజామునన్
నాపద మూని తద్విషమునం బగలున్ రెయి బాధఁ బొందితిన్.

ధరణి యొకసారి గిట్టునఁ-దిరుగకమును విషపుబాధ తిరుగదు మణి మం
తరమున మందున మూఁకునఁ-గొఱవిం జూఁడినటు తేలు గుట్టిన నొవ్వన్.

చెప్పుల నడచుచు నొక్కఁడు-సప్పమొగసి జంఘుఁ గఱవ జామునఁ జచ్చెన్
ముప్పులరాకడ నెవ్వఁడు-దప్పించుకొనంగలండు తన వెరవులచేన్?

కేలును గాలు నొల్లు మహికిన్ మఱి దేనికిఁ దాఁకకుండఁగా
గాలిని నాకసంబునఁ బగల్ నిసి సంచరణం బొనర్తుమా?
తే లెట దాఁగునో ముణిఁగి దీనిని గృహ్యముఁ జేసె స్రష్ట హా!
యేలొకొ; యింటిదొంగ నలయీశుఁడుఁ బట్టఁగ లేఁ డటంద్రుగా!

మెయిఁ జొరఁ బాఱినంతన యమేయదురత్యయవేదనాకరం
బయిన విషానలంబు తనయం దెపు డుండెడు వృశ్చికం బెటుల్
సయిచునో బాధ నాఁ జనదు, సాజము గావున దాని కద్ది; య
ట్లయిన నెటుల్ మనున్ జనుల ప్రాణము దీయుగరాగ్ని సర్పముల్.

గొల్లున నేడ్చుచుండఁ గనుఁ గొందుముగా ప్రజఁ దేలు గుట్టినన్;
గల్లయొ నిక్కమో చెవులెకాని యెఱుంగవు కన్ను లెన్నఁడున్
"జిల్లులువోవు బిందెలును జెంబులు" నం "డ్రొక వెండ్రు కూడెడుం
బిల్లికి నేమి దద్విషము వేదనసేయ" దటందు రెందఱో.

గోడమీఁదిబొమ్మ, గొలుసులబొమ్మ, వ-డ్డించుబొమ్మ యని పాడిచెడుకట్టు
కథకు నర్థమైన ఘాతుకప్రాణిని-దలఁచుకొన్న నొడలు జలదరించు.

పూర్వ వాణిజ్యము

కిలాంబి రంగాచార్యులు గారు, యమ్.ఏ., బి.యల్., గర్భాం అప్పారావు గారు, బి. ఏ.

౧



సముద్రము ఋగ్వేదకాలమునాఁటి యార్యులకుఁ దెలియునా, తెలియదా యను విషయముం గూర్చి విద్వాంసులు విభిన్నాభిప్రాయులై యున్నారు. ఓడలు ప్రయాణముచేయు సముద్రమార్గములు (సు-ముద్రియాః) వరుణునకుఁ దెలియు నని ఋగ్వేదము(1-25-7)లోఁ జెప్పఁబడి యున్నది. (1-56-2) ఋగ్వేదములో వణిజులయొక్క వ్యాపారసందర్భమున సముద్రము చెప్పఁబడి యున్నది. వరుణుని యొక్కయు, వసిష్ఠుని యొక్కయుఁ బ్రయాణ వర్ణనలో సముద్రమును, నావయుఁ జెప్పఁబడి యున్నవి. (R. vii 88.3-4). తుగ్రకుమారుఁడైన భుజ్యుఁడు జనకునిచే శత్రుజయార్థము పంపఁబడి సముద్రమధ్యమునం దున్నపు డతనినౌకలు వ్రక్కలై యతఁడును అతనిసైనికులును ప్రాణహానిఁ జెందనుండిరి. అపుడు భుజ్యుఁ డశ్వినీ దేవతలఁ బ్రార్థించెను. అంత నశ్వినీదేవతలు సైన్యముతోఁ గూడ భుజ్యుని రక్షించిరని ఋగ్వేదగాథ యొకటి కలదు. మఱియు నీయశ్వినీదేవతలే వంద తెడ్లుగల తమయోడపై నీభుజ్యు నింటికిఁ బంపినారని చెప్పఁబడి యున్నది. (R. i. 116, 3.5)

సిరియా, సుమేరియా దేశములలో నీ నడుమఁ బురాణవస్తు శాస్త్రజ్ఞులు ప్రేతస్థానములు మున్నగువాని యందుఁ గన్గొనిన ముద్రాదికములపై ఋగ్వేదాది మంత్ర కర్తలగు ఋషులనామము లుండుటంబట్టియు, నీజిప్టుదేశమునందు సంగ్రహింపఁబడియున్న ప్రేతవస్త్రములు కొన్ని నీలిరంగుగల వగుటచేతను, నీజిప్టురాజ్ఞియగు హాట్సెప్సిటు కాలములో భారతదేశమునందలి చందనము నీజిప్టు దేశమునకుఁ దెప్పించుకొనియుండుటచేతను, ఉరా ప్రదేశమందలి చంద్రదేవతాలయ నిర్మాణమునందు హిందూదేశపు టేకుపయోగింపఁబడుటచేతను, వేదకాలము నుండియు భారతదేశమునకును, నీజిప్టుమున్నగు దేశములకును వర్తకము జరుగుచునేయుండెడిదని మన మూహింపవచ్చును.

౨

బూలరుదొరవారు భారతదేశీయాక్షర సంజ్ఞలు అస్సిరియాదేశ సంబంధమైన తోలముపై నుండు సంజ్ఞలతోడను, క్రీస్తుజననమునకుఁ బూర్వ మేడెనిమిదితొమ్మిది శతాబ్దములనాఁటి మేషశాసనములందలి కొన్ని యక్షరములతోడనుసరిపోవుచున్నవని కనుఁగొనిరి. కెన్నెడిదొరవారు (1898 వ సంవత్సరములో జర్నలు ఆఫ్ది రాయలు ఏషియాటిక్కు సొసైటీలో) సుమేరియా, సిరియా దేశములకును, భారతదేశమునకును క్రీస్తు జననమునకుఁ బూర్వ మేడవశతాబ్దములో మిక్కుటముగ వ్యాపారములు జరుగుచుండెడివని కనుపఱచిరి. పాణినీయ సూత్రములంబట్టి ద్వీపాంతరవాసులతో భారతీయులు వాణిజ్యముం జేయుచుండెడివారని నిశ్చయమగుచున్నది.

యవనులు మున్నగువారి వ్రాఁతలలోఁ గూడ భారతదేశమునకును, దదితర దేశములకును మిక్కిలి ప్రాచీనకాలమున విస్తారముగ వాణిజ్యము జరుగుచుండెడి దని తెలియఁజేయు విషయము లున్నవని విద్వాంసులు చెప్పుచున్నారు. హోమరను యవనకవివరుఁడు 'టిన్' అనులోహమునకు 'కస్సిటేరాస్' అనుపదమును వాడెను.

ఈలోహామునకే సంస్కృతభాషలో 'కస్తీర' అని పేరు. క్రైస్తవవేదముయొక్క ప్రథమఖండములో (Old Testament: Kings) రాజులంగూర్చి చెప్పెడు భాగములో సోలమనురాజుయొక్క నావలు, ఆఫిరు దేశమునుండి కొనివచ్చెడు వస్తువులలో తుఖిమ్ (మయూరము), కోఫ (మర్కటము), షెన్హాబ్బిమ్ (దంతము) అనునవి ముఖ్యముగఁ బేర్కొనఁబడుచున్నవి. తమిళభాషలో మయూరమునకు లూకి యని యందురు. సంస్కృతమున శిఖి యందురు. కోతికి సంస్కృతమునఁ గపియందురు. పైఁ జెప్పఁబడిన పదములు హీబ్రూభాషకుఁ జెందకుండుటచే 'ఒఫిర్' అను దేశము హిందూదేశముయొక్క పశ్చిమభాగమున నుండెడి యరేబియా మండలమై యుండి యుండు ననియును, తత్పూర్వకాలములో భారతదేశమునకును, బాబిలోనియా మున్నగు దేశములకును మిక్కుటముగ వాణిజ్యము జరుగుచుండెడి దనియును విద్వాంసులు చెప్పుచున్నారు.

స్మృతులు చూచిన, బోధాయన ధర్మసూత్రము త్తర హిందూదేశ వాస్తవ్యుల దురాచారములలో సముద్రయానమును బేర్కొనుచున్నది. ఇఁక బౌద్ధగ్రంథములం బరికించినచో జాతకకథలలో ననేక స్థలము లందు సముద్రయానము పేర్కొనఁబడుచున్నది. బవేరు జాతకములో బవేరుపట్టణమునకు నౌకలపై వర్తకులు పోవుచుండిరని చెప్పఁబడినది. బవేరుపట్టణము బాబిలాను పట్టణమనియే విద్వాంసు లూహించుచున్నారు. వాలహాస్సజాతకమునఁ దాంబపన్నికి నోడలపై వర్తకులు పోవుచుండినట్లు చెప్పఁబడినది. లోశక, శిలానిసమ్స, ధమ్మద్ధజ, పండర మున్నగు జాతకకథలలో సముద్రయానముఁ జేయువారు పడుకష్టములును, నావలు బద్దలై చావు తప్పి ప్రాణములతో నొడ్డునఁ జేరినవారి యిడుమలును బరిస్ఫుటముగ నభివర్ణింపఁబడుటచే నట్టివానిం గేవల కల్పితములని త్రోసిపుచ్చఁజాలము. మఱియు నీ జాతక కథలలోఁ జెప్పఁబడిన నావలు ఘనమైనవి. సముద్దవణిజ జాతకములో నొక నావయందే వేయిమంది రథకారులు ప్రయాణమై పోయినట్లు చెప్పఁబడినది. శంఖజాతక కథలో నెనిమిదివందలమూరలు పొడవుగల యోడ పేర్కొనఁబడినది.

బవేరు, ధమ్మద్ధజజాతకములలో సముద్ర మధ్యమున నోడ యుండునపుడు ఓడనడుపువారు భూమియుండు దిక్కుఁ దెలిసికొనలేక కాకములను విడిచిపెట్టి, యవి పోవుమార్గముంబట్టి నావను నడిపి యొడ్డుచేరుచుండెడివారని చెప్పఁబడినది. మఱియు దిఙ్నిర్ణయకయంత్ర మెచ్చోటను బేర్కొనఁబడలేదు. ఈ సముద్రపు వర్తకులలో గొందఱొడ్డునంటిపోవుచు వాణిజ్యముం జేయుచుండెడివారనియుఁ, గొందఱు సముద్రమునుదాఁటి దూరస్థదేశములకుంబోయి వర్తకముం జేయుచుండెడివారనియు మన మూహింపవలయును. గంభీరపట్టణ, భరుకచ్ఛ, రోరుక, సుప్పారక, కావేరీపట్టణ మున్నగు నౌకాశ్రయస్థానములు కొన్ని జాతకకథలలోఁ బేర్కొనఁబడుచున్నవి.

3

క్రీస్తుజననమునకుఁ బూర్వ మైదాఱువందల సంవత్సరములనాటి గ్రంథములంబట్టి చూడ ధైర్యశాలులగు వర్తకులు బహువృషభశకటములపై వస్తువుల నెకరించుకొని భారతదేశపు వివిధభాగములకుం బోవుచు వ్యాపారము చేయుచుండెడివారని స్పష్టమగుచున్నది. ఇట్లు దేశములోనే వ్యాపారముం జేయు వర్తకులు చనుపలంగూర్చుకొని రాజబాటల ననుసరించికాని, నదులమీఁద నోడలపైఁ బోయికాని వర్తకముం జేయుచుండెడివారు. ఇట్టి చనుప లేనూఱు మొదలు వేయిశకటములవఱకుఁ గలిగియుండెడివని జాతకకథలలోఁ జెప్పఁబడినది. చనుపల నేర్పాటుచేసి వాణిజ్యముం జేయువర్తకులు తమలో నొక్కని ముఖ్యునిగ నియమించుకొనుచుండెడివారు. అట్టివాని పేరు సథవాహుఁడు. ఈరీతిని వ్యాపారముం జేయువారు బహుకష్టములకుఁ బాలగుచుండెడివారు. చనుపను సంరక్షించుటకై రక్షకభటు లున్నను జోరులవలన హాని కలుగుచుండెడిది. సట్టిగుల్మ జాతకములోఁ

జనుపలను గొల్లగొట్టెడి మైదువందలదొంగ లొకగ్రామ మున వసియించుచుండెడివారని చెప్పఁబడినది. చోరభయ మునకుఁ దోడు ఘోరమృగాక్రాంతములగు వనములవ లనను,నిర్జలములగు నెడారులవలనను నిట్టివణిజులకు బాధ లు కలుగుచుండెడివి. విశాలములగు నెడారులలోఁ గర్ణధా రులు నక్షత్రములంబట్టి జనుపల నడుపుచుండెడివారని తెలియవచ్చుచున్నది. ఎడారులఁదాటవలసి వచ్చునపుడెంత వేఁడిమి మిక్కుటమగుటచే నట్టివారు ప్రయాణ మాపి విశ్ర మించి, రాత్రిసమయములోఁ బ్రయాణము సాగించిపోవు నాచార ముండెడిదఁట.

జనుపలు ముఖ్యపట్టణములలోను, వ్యాపారము మిక్కుటముగ జరుగుప్రదేశములలోను నాఁగుచుఁ గ్రయ విక్రయములను జేయుచుండెడివారని మన మూహింపఁద గును. ఇట్టి వ్యాపారస్థానములయందు వస్తుజాలములు సమీపస్థ ప్రదేశముల కమ్మకమునకుఁ గొంపోఁబడుచుండె డివి. ఇట్టి స్థానములు సంప్రవిభాగమూలస్థానములై వర్ధి ల్లుచుండును.

దేశమునందుఁ బండుపంటలును, దయారుచేయఁబ డిన వస్తువులును నిగమములకుఁగాని, పట్టణములకుఁగాని గొంపోఁబడి యచట నమ్మఁబడుచుండును. వాణిజ్యస్థానము లకు నిగమములందురు.వస్తువులమూల్యము బేరమువలన నే నిర్ణయింపఁబడుచుండెడిది. అర్థశాస్త్రములందును, ధర్మ స్మృతులయందును, వస్తువులధరలు రాజులచే నిర్ణయింపఁ బడుచుండవలె నని చెప్పఁబడినను, జాతకకథలకాలము నాఁటికి మాత్రము (క్రీస్తుజననమునకుం బూర్వమాఱేడుశ తాబ్దములనాఁడు) అట్టినిర్ణయము లుండియుండ లేదు.

పట్టణంబులలో నాపణంబు లుండెడివి. వర్తకు లలో లావణికులు, శలాటుకులు నేకజాతివస్తుక్రయ విక్ర యములనే చేయుచుండెడివారని తెలియవచ్చుచున్నది. (పాణిని ౪౧-౪౨)వలె గాడిదలపై వస్తువులను వేసికొని వీథులం దిరుగుచుఁ దమతమవస్తువులను వర్తకులకమ్ముచుం డెడివారు. ఆపణంబులందు లేక పణ్యాగారములందు వివి ధవస్త్రములు, ధాన్యములు,పుష్పములు, సుగంధిద్రవ్య ము లు ము న్న గు వా ని న మ్ము చుం డె డి వా రు. బజారులలో రథములు, బాణములు, కరవాలములుగూడ నమ్ముచుండెడివారు. పట్టణములలో సురాపాన గేహ ములు (కల్లుపాకలు),పూఁటకూటియిండ్లు, మిఠాయిదుకా ణములు నుండెడివి. (పణ్యాగార, ఔదనిక,పక్వమాంసిక). మేఁకలు మున్నగువాని జంపి వాని మాంసముల నమ్ము టకై సూనగృహంబు లుండెడివి. (అర్థశాస్త్రము, రెండవ ఖండము: వినయ (i. 20, ii. 267). కూరలు, చేఁపలు మున్నగువాని బురద్వారములందుంచి యమ్ముచుండెడి వారు.

రాజసేవకులలో 'అగ్ఘకారకుఁడు' అనువాఁడు రాజోపయోగార్థమైన వస్తువుల క్రయధనమును నిర్ణ యించుచుండెడివాఁడు. ఈయగ్ఘకారకుఁడే స్వదేశవస్తువు లపై వానిమూల్యములలోఁ బదునెనిమిదవ వంతును, బర దేశాగతవస్తు ముఖ్యములలోఁ బదియవ వంతును గర ములుగ విధించి బలిప్రతిగ్రాహకులచే వసూలు చేయించు చుండెడివాఁడు. సుర, ద్రాక్షరసము మున్నగువానిపైఁ గరములు విధింపఁబడుచుండెడివి. అట్టివానిని వసూలు చేయువాఁడు గ్రామణికుఁడు.

గాంధారి

గున్నేపల్లి అక్షయలింగము గారు


రవాన్వయ దీపకళికవోలె జనించి - పెంపు గాంచిన గుణోపేతుఁ డగుట
చెలువారు కురురాజ్య సింహాసనమ్ము న-లంకరించు ప్రజానురాగి యగుట
అమిత దోర్బలులు భీష్మాదిమహాయోధు-లాప్తబాంధవులు, సహాయు లగుట
సకల రాజన్యమస్తక విభాసిత పద-ద్వయుఁడు పాండువిభుండు తమ్ముఁ డగుట
ఆంబికేయుని సంబంధ మన్నివిధుల-సర్వోత్తమ మంచు నెంచి నీయనుఁగుఁ దండ్రి
యెఱిఁగియును బుట్టుగ్రుడ్డి కిం పెసఁగ నిన్నుఁ-బరిణయము చేసె సుబలభూవరకుమారి!

నయనానందము లేని రాజటవె! నానాథుండు మేలంచు న
ప్రియముల్ వల్కక తల్లిదండ్రులయెడన్ ప్రేమమ్ము నిండార నే
పయనంబైతివి హస్తినాపురికి నీభవ్యాత్మ్యముల్ లోకవి
స్మయకారిత్వ మహత్త్వముం బొరసి శశ్వత్కీర్తి సంధిల్లఁగన్.

ఎన్న సతీత్వసిద్ధి కిదియే తగవైన సుధర్మవృత్తి నాఁ
గన్నులఁ బట్టముం బఱచి గాఢతరాప్రతిమాన భక్తిసం
పన్నతఁ గాంచి భర్తృపదపద్మములన్ సతతమ్ముఁ గొల్చుచున్
జెన్నెసలార వర్తిలి ప్రసిద్ధి వహించితి వెంతధన్యవో?

ప్రకృతి సౌందర్యమును జూచు భాగ్యగరిమ-పతికి లేదంచు నీవును బదయవైతి
కనులు గల్గియు లేకున్నగతి మెలంగ-నెంతటి మనోబలమ్ము వహించితమ్మ!

తనయుల నూర్వురం గని పదంపడి కూఁతును గాంచి యెన్నఁడున్
గనుఁగొనవైతి బిడ్డలను గన్నులఁ గట్టినకట్టు విప్పి యే
జనని సహింపఁగాఁ గలుగు సంతతి నిమ్మెయిఁ జూపు కుంపు నీ
కెనయె సతీలలామలు మహీవలయమ్మున నెందుఁ జూచినన్.

పాలుపార నవమాసములు మోసి చిరతపః-ఫలము నాఁ బడసిన భవ్యమూర్తి
మూఁడుప్రొద్దులు నీకు మ్రొక్కునట్టిగుణాఢ్య-భానుమతీ దేవి ప్రాణవిభుఁడు
అనుఁగునెచ్చెలికాని యసదు వాయఁగ నంగ-రాజుగాఁ జేసిన రాజరాజు
రాజ్యలక్ష్మీకరగ్రహణలోలత నొప్పు-త్రైలోక్యనుత మహాస్థైర్యఘనుఁడు

విజయమును గోరి తన్ను దీవింపు మనఁగఁ-బుత్రవాత్సల్యమును ద్రోసిపుచ్చి యసురు!
ధర్మమే గెల్చునని చెప్పఁదగితి వమ్మ!-పుడమి నీవంటిధర్మ విస్ఫురిత గలదె?

భవ్య, లోకారాధ్యఁ, బరము, నురుక్రము-తపియింపఁ జాలిన సత్త్వగరిమ
ప్రేమారఁ గొడుకు శరీర మెల్లను వజ్ర-నిభముఁ జేసిన సమున్నిద్రశక్తి
యమసూతి, రాజసూయపవిత్రు పద నఖ-మ్ములను గందించిన యలఘుమహిమ
జరఠ చంద్రునివెన్కఁ జనెడి చంద్రికపోల్కిఁ-బతితోడ నడవి వెంబడిన ఘనత
వెలుఁగులై సేతుశీతపృథ్వీధరాంత-రమున నీపుణ్యభూమి సంతమస మెల్లఁ
బాపి యిల్లాండ్ర కెపుడు సౌభాగ్యలక్ష్మి-నోజఁ గూర్చుత! గాంధార రాజతనయ!

అనంతవరతామ్రశాసనము

వేటూరి ప్రభాకరశాస్త్రి గారు

ఈశాసనము రాగిరేకు లిప్పుడు గానరావు. సర్వేయర్ జనరల్ మెకంజీదొరగారియొద్ద నుద్యోగిగా నున్న 'మల్లయ' క్రీ. 1811 సం. డిసెంబరు 16 వ తేదిని రాగిరేకులనుజూచి మూలముప్రతి వ్రాసికొనివచ్చినాఁడు. ఆప్రతి ప్రాచ్యలిఖితపుస్తకశాలలోనున్నది. దానినిబట్టి నే నీశాసనమును బ్రకటించుచున్నాఁడను. అనంతవరములో నేఁడా రాగిరేకులు దొరకునేమో యని యక్కడివారి నడిగితిని గాని యెవ్వరును నున్నట్టుచెప్పలేదు. అప్పుడున్న యారేకు లీనూటపదునేడేండ్లలో నెప్పుడో యెందుక్రిందనో మాఱియుండవచ్చును.

శాసన గౌరవము

రెడ్డిరాజులతర్వాత నోడ్డెరాజులు తెలుఁగుదేశమును గొంతకాలము పరిపాలించిరి. కాని నే నెఱిఁగినంతలో నేఁడు చరిత్రములు వ్రాసి ప్రకటించినవా రాయొడ్డెరాజుల పరిపాలనమును గూర్చి విపులముగా పరిశోధనము జరపలేదు. వారిశాసనములుగూడ నెక్కువగా దొరకలేదు. కీర్తిశేషులయిన బుక్కపట్టణము రాఘవాచార్యులుగారు మాత్రము కొంచెముగాఁ దమ యాంధ్రదేశచరిత్రలో * వీరినిగూర్చి చర్చించిరి. శ్రీకృష్ణదేవరాయలవారిచేఁ బరాజితుఁడై తనకుమార్తె నారాజేంద్రున

* ఈగ్రంథ మముద్రితము. ఈరాఘవాచార్యులుగారించుమించుగా నిరువదియేండ్లక్రింద కీర్తిశేషులయిరి. బోర్డుమెంబరగు కార్మైకేల్ దొరగారి ప్రాపున వీరు పెక్కుశాసనములను బరిశోధించి యాంధ్రదేశచరిత్రను గొన్నివాల్యములుగా వ్రాసిరి. అందుఁ గొన్నివాల్యములను మద్రాసులో నున్న యాదొరగారికిఁ బంపినట్లు తెలియును. దొరవారాగ్రంథములను సరిగా సంరక్షింపకపోయియుందురు. మన్మిత్రులు మా. రామకృష్ణకవిగారు పెక్కువత్సరములకుముందు గుజిలీపుస్తకములయంగళ్ళలో వ్రాఁతప్రతులను శాసనచరిత్రవిషయములతోనున్నవానినిజూచి కొంతసొమ్మిచ్చి కొనిరట! కాకతీయులనుగూర్చి వ్రాసినభాగము వారిదగ్గఱఁ గలదట! మఱొకపట్టు చరిత్రలో వ్రాసిన విషయములకు ఆకరములయిన శాసనములు గొన్ని గలది. అట్టిది శ్రీకవిగారు నాకు ఎరవుగా ఒసఁగిరి. వారు నాకొసఁగిన వ్రాఁతప్రతికాగితములు మిక్కిలి నిస్సారములై చూర్ణములైపోయినవి. అందలిశాసనము లనేకము లిటీవల ప్రకటితము లయినవే. క్రొత్తవిగాఁ దోఁచినవి కవిగారుగాని, వారియనుమతిని నేను గాని ప్రకటింతుము. ఇది యిట్లుండె. నే నే డెనిమిదేండ్లక్రింద గుంటూరుజిల్లాటూరులో నుండఁగా నర్సారావుపేటలోను, పొన్నూరిలోను గ్రంథకర్తయగు శ్రీరాఘవాచార్యులవారికుటుంబమువారిని యాదృచ్ఛికముగాఁ దెలిసికొనఁగల్గితిని. వారిదత్తపుత్రులు తమయింటఁ బొడిపొడియై చెడిపోయి యొకవాల్యము పెంటపాలుకాఁగాఁ దత్తుల్యదశలోనున్న వేఱొకవాల్యమును నాకుఁ జూపిరి. కార్మైకేల్ దొరగారికిఁ బంపినవాల్యముల ప్రత్యంతరములుగాఁబోలును వారియింట నున్నవి. నేఁడు క్రొత్తవిగా నపేక్షింపఁదగిన విషయము లనేకములు లేకున్నను, నేటి చరిత్రకారు లెవ్వరును దలయెత్తక పూర్వము అనన్యసాధారణమయిన పరిశ్రమచేసిన మహనీయుని గ్రంథమని కన్నుల కద్దుకొని పెద్దలయస్థులఁబోలె నాచినిఁగిన తునుకలకట్టను ప్రాచ్యలిఖితపుస్తకశాలకుఁ జేర్చితిని. అంతగానింగ్లీషురాని యావిద్వాంసుని యట్టిపరిశ్రమచేఁ బరితోషితుఁడై కార్మైకేల్ దొరగారాయనకు ఫస్టుక్లాస్ రివిన్యూ ఇక్స్పెక్టరుపదమునుండి సబ్ మేజస్ట్రీటు ఉద్యోగము నిప్పించిరి. ఈయాచార్యులుగారిట్టి చరిత్రరచనమే కాక కువలయాశ్వవిజయమని ప్రశస్తమయిన తెలుఁగుప్రబంధమునుగూడ రచియించిరి. దానినిగూడ ప్రాచ్యలిఖితపుస్తకశాలకుఁ జేర్చితిని. మాసిపోవనున్న మహనీయుని పరిశ్రమను బయల్పఱుపఁగల్గినందుకు సంతోషించితిని. కాని యామహనీయుఁడు సేకరించియుంచిన తామ్రశాసనము లించుమించు 10, 15 అపరిశీలితములుగా వారి యాఁడుబిడ్డ కాఁగులక్రిందను, గంగాళములక్రిందను మార్పించిరని తెలిసికొని వారిపుత్రులును, నేనును వగవవలసినవార మయితిమి.

కర్పించి శరణాగతుఁ డయినవాఁడు, తెలుఁగుదేశమును పాలించిన యొడ్డెరాజులలోఁ గడపటివాఁడు నగు ప్రతాపరుద్ర గజపతిది యీశాసనము. ఈరాజుశాసనము లింతవఱకు రెండుమూఁడు మాత్రమే దొరకెను. అందు విశేషవిషయము లంతగా లేవు. అవి యును ముద్రితములు గాలేదు. ఈశాసన మన్నింటికంటె గొప్పది; అపూర్వవిషయములు గలది. కాన దీనిఁ బ్రకటించుచున్నాఁడను. అపూర్వవిషయము లేవో యిఁకఁ దెలియఁ గలవు.

అర్థసంగ్రహము

వరాహహేరంబసింహాద్రినృసింహులు ముప్వురు మూఁడుశ్లోకములలో స్తుతింపఁబడిరి. 4. సూర్యప్రశంస. 5. ఆ(సూర్యుని)వంశమునఁ బరాక్రమశాలి యైనవాఁడు కపిలేశ్వరుఁ డనురాజు జన్మించెను. 6. ఎప్పుడును దానము లొసగుచుండు నీగజపతిని లోకులు సింహాసనవర్తులగు మూఁగురురాజులలోఁ బుణ్యవదగ్రగణ్యుఁడని పేర్కొనుచుందురు. 7. ఈతఁడు అనేకాగ్రహారముల నొసఁగెను. 8. ఈతఁడు బలాత్కరించి కర్ణాటరాజధాని యైన విద్యానగరిని తనసేనలతో నరికట్టి సమున్నతమయిన మానమునుబోలె హెచ్చుపన్నును గైకొనెను. 9. ఆతనియానతిచొప్పున కుమారహంవీరవిభుఁడు దక్షిణదిక్కును జయించి శత్రురక్తసిక్తమయిన తనఖడ్గమును దక్షిణసముద్రోదకములందుఁ గడిగెను. 10. ఉత్కళదేశనాయకుఁడగు నాతఁడు (కపిలేశ్వరుఁడు) దిగంతసామంతకిరీటమాలికామణిద్యుతిద్యోతితపాదుఁడై కటకము రాజధానిగా రాజ్యమేలెను. 11. ఆతనికిఁ బురుషోత్తముఁడు కుమారుఁడు. ఆతనియెడ వసుంధర పతివ్రతాధర్మము నెఱపెను. 12. ఆతఁడు మహాదాత. 13. ఆతని ప్రతాపాగ్నిజ్వాలయో యనునట్లు కుసుంభవర్ణము గలది ధ్వజపటము కానరాఁగా, శత్రువులు చిదికిపోవుచుండువారు. కర్ణాటదేశాధిపుఁడయిన నరసింహరాజు అభయయాచనాంజలితో ఉదయగిరి నర్పించుకొని తనప్రాణములఁ గాచుకొనెను. 14. ఆతనిధాటిని విన్నంతనే శత్రురాజు లడవులపా లగుచుండెడివారు. 15. ఆతనికి ప్రతాపరుద్రుఁడని కుమారుఁడు జన్మించెను. 16. అమాత్యులచే అభిషేకాదిసత్క్రియలఁ బడసి వృద్ధి పొంది యీతఁడు తండ్రికిఁ దర్వాత రాజ్యమేలెను. 17. ఆతఁడు యుద్ధమందు కాలరుద్రుఁడని, దానమందు కల్పవృక్షమని, సకలజనరంజనమందు చంద్రుఁడని, సౌందర్యమందు మన్మథుఁడని, విద్యలందు బ్రహ్మయని తలఁపఁబడుచుండును. 18. ఆతఁడు కర్ణాటాంగవిదర్భతురుష్కరాజులకు వెఱపుగొలుపువాఁడుగా నుండెను. 19. ఆతఁడు సేనాసమేతుఁడై దక్షిణదిగ్విభాగము దాడివెడలి కృష్ణాతీరమును జేరి బ్రాహ్మణులకు భూదానము చేయ నుద్దేశించెను. 20. 1422 అగు శకాబ్దమందు రౌద్రివత్సరమున కార్తికమాసమున (పూర్ణిమా) గురువారమునాఁడు చంద్రగ్రహణపుణ్యకాలమున శ్రీవీరరుద్రగజపతి కృష్ణానదీపశ్చిమతీరమున సస్యశ్రీయుతమై విరాజిల్లుచున్న యాతుమూఁడియను నగ్రహారతిలకమును బ్రాహ్మణులకు దానముచేసెను. 21. సర్వవిద్యావిశారదులయిన బ్రాహ్మణులతోనున్న యాతుమూఁడియగ్రహారము నూటయిర్వయెని మిది భాగములుగా విభాగింపఁబడినది. 22. వృత్తిమంతుల గోత్రనామములు చెప్పఁబడినవి. ఉత్తరవీథి నారంభించి తూర్పువీథినుండి ప్రదక్షిణక్రమముగాఁ జూడవలెను. తరువాత భాగస్వాములగోత్రనామములు, భాగసంఖ్య, సీమాచిహ్నములు గలవు.

దత్తాగ్రహారము

ఆతుమూఁడి అనఁగా, తెనాలితాలూకాలోని అనంతవరమే. మెకంజీదొరగారి లోకల్ రికార్డువాల్యంలో, "ఆతుమూఁడి ప్రతినామధేయమయిన అనంతవర" మని వ్రాఁత కలదు. మఱియు, నీశాసనమునఁ జెప్పఁబడిన యెల్లలు నేఁడును నావ్యవహారముతోనే కలవు. అవి తెనాలితాలూకాలో కృష్ణాతీరమున విద్వద్బ్రాహ్మణ భరితమయిన గొప్పగ్రామముగా వెలయుచున్న 'అనంతరవము'

అజంతా చిత్రములు.

కొ. నరసింహాచారి గారు



౧. అలంకార వైఖరి-ఒకటవ గుహాలయమునందలి చిత్రము



౨



3

శిరోజాలంకారములు



౪. నేత్రపానము




౫. అశ్వదానము


నకే చెల్లుచున్నవి. మఱియు నీశాసనమునఁ బ్రతిగ్రహీతలుగాఁ జెప్పఁబడినవారి వంశపరంపరలలోనివా రనఁదగిన వారు బ్రాహ్మణులుగొందఱా గ్రామమున నేఁడునువసించుచున్నారు.

చరిత్ర వివరణము

కళింగదేశాధీశ్వరులగు గాంగవంశ్యుల తామ్రశాసనములు పెక్కులు దొరకియున్నవి. ఆరాజులకును నీశాసనమునఁ బ్రస్తుతులగు రాజులకును నేమేని సంబంధము కలదో లేదో నా కెఱుఁగరాలేదు. * ఈవంశపురాజులలోఁ దొలుతటిరాజుగాఁ దెలియవచ్చినవాఁ డీశాసనమునఁ దొలుతఁ బ్రస్తుతుఁడగు కపిలేశ్వరగజపతియే. కపిలేశ్వరుని వంశమున పూర్వులెవరో, వా రెక్కడ నుండిరో నా కెఱుఁగరాలేదు. 'గజపతి గౌడేశ్వర నవకోటికర్ణాట కలుబరగేశ్వరు'లని సరస్వతీవిలాసమునను, కొన్ని శాసనములందును వీరిబిరుదావళి గానవచ్చును. ఈబిరుదావళి కపిలేశ్వరగజపతినాఁటికిఁ గలదనుట కాధారము గానరాదు. కపిలేశ్వరునినాఁటనుండియు వీరికి రాజధాని కటకము. నేఁ డది 'కటక్' అనియుచ్ఛారణము గలిగి జగన్నాథక్షేత్రముచేరువ నున్నది. ప్రతాపరుద్రగజపతిరచితముగాఁ జెప్పఁబడియున్న సరస్వతీవిలాసమున వీరి వంశక్రమ మిట్లు గలదు:



శాసనములఁ బరిశోధింపఁగా నీవంశమున మఱి కొందఱు పురుషు లెఱుఁగవచ్చుచున్నారు. గణదేవుని కొండవీటి తామ్రశాసనమున [1] నిట్లు గలదు.




ఈశాసనమున వర్ణితు లగువారు కపిలేశ్వరగజపతి సంతానక్రమమువారో, జ్ఞాతివంశమువారో యని నా సంశయము. ఇందుఁ గడపటివాఁడగు గాణమహీపతి కపిలేశ్వరగజపతికిఁ బ్రతినిధిగాఁ గొండవీట నుండెను. మఱియు జక్కంపూడి శాసనమున [2] ప్రతాపకపిలేశ్వరదేవ మహారాయలకు అంబదేవ మహారాజని కొమారుఁ డున్నట్లు గాన నగును. ప్రతాపరుద్రగజపతికిఁ దిరుమలప్ప రాయఁడని పినతండ్రి యొక్కఁడున్నట్లును, ఆతఁడు కృష్ణరాయలచే శా. ౧౪౩౭ భావ జ్యేష్ఠ బ. ౨ నాఁడు పట్టుకొనఁబడినట్లును ఉదయగిరి శాసనమునఁ గలదు. ప్రతాపరుద్రున కాతఁడు సరిగాఁ బినతండ్రియో, పినతండ్రి వరుసవాఁడో యెఱుఁగరాదు. సరస్వతీవిలాస మాతనిఁ బేర్కొనకుండుటచే నాతఁడు స్వయాన పినతండ్రి కాఁడేమో యని నా సందేహము. మఱియుఁ బ్రతాపరుద్ర గజపతికిఁ వీరభద్ర గజపతి యని కొడు కున్నట్లు శాసనములు తెలుపుచున్నవి. సరస్వతీవిలాస మాతనిఁ బేర్కొనలేదు. కాని ప్రతాప

* గంగవంశానుచరిత మను సంస్కృతసంపూర్ణగ్రంథమున నిట్లు గలదు: "గౌడగంగరాజు గజపతులను వెడలఁగొట్టి తత్సింహాసనమునఁ దాను గూర్చుండెను. తద్వంశక్రమము: రాజరాజేశ్వరుఁడు, అతిరథుఁడు, కామదేవుఁడు, మదనకామదేవుఁడు, అనంగభీముఁడు, నృసింహుఁడు, (లాంగూలనృసింహుఁడని నామాంతరము), భీమనృసింహుఁడు, పురుషోత్తముఁడు, కలినృసింహదేవుఁడు, అవటానృసింహదేవుఁడు, ప్రతాపనృసింహదేవుఁడు, నిశ్శంకభానుఁడు, వాతూలభానుఁడు, వీరభానుఁడు, రుచిరభానుఁడు, మధుపభానుఁడు, కజ్జలభానుఁడు—ఈతఁడు దిగ్విజయమున కరిగియుండఁగా, కటకరాజధానిలో మంత్రులు కపిలేశ్వరు నభిషేకించిరి. ఆతఁడు గుడీరి ఉదయగిరి(?) కటకమున దాక్షిణాత్య రాజును దొలఁగఁద్రోలి అక్కడ రాజ్యముచేసెను—" దీనినిబట్టి గంగవంశపురాజులకును కపిలేశ్వరాదులకును సంబంధ మెట్టిదో నిశ్చయింపఁ గుదురదు. వారి కీవంశమువారు బంధువులేని, సేనాపతులేని, శత్రువులేని కాఁదగుదురు.

1. ఇది హుల్ట్జుదొరగారిచే 1891 సం॥ ఇండియను ఆంటిక్వెరీలోఁ బ్రకటితము.

2. ఈశాసన మముద్రితము. లోకలురికార్డ్సు 16-6-37 సం. సంపుటము పేజి 208 లోఁ గలదు. "మవుంజె జక్కంపూఁడి పరగణేనుయి లవరం జక్కంపూఁడిగ్రామమునకు తూర్పున చెర్వు పడమర భూమిమీఁద శాసనం" అని కలదు.

రుద్ర గజపతికిఁ బురుషోత్తముఁ డని కొడుకున్నట్టందుఁ గలదు.[1] ప్రతాపరుద్రగజపతికి ‘భద్ర’ యను నామె కుమార్తెగలదు.[2] ఆమెను ప్రతాపరుద్రగజపతి శ్రీకృష్ణ దేవరాయలవారి కొసఁగెను. ప్రతాపరుద్రగజపతికుమాళ్ల తర్వాతి వంశవృత్తాంతము నా కెఱుఁగ రాలేదు. ఆంధ్ర దేశమునకు వారిసంబంధ మప్పటితోఁ దీఱిపోయినది. ఇప్పుడు పరామర్శించిన విధమున వీరివంశవృక్షమి ట్లేర్పడును:



శక. ౧౦౫౭ గజపతివంశజుఁ డగు గణపతి గోపరాజు రామప్రధానునకు భూదాన మొసఁగినట్లును, బాలభాస్కరదేవుఁడని రాజప్పుడున్నట్టును కొన్ని వ్రాఁత ప్రాఁత లున్నవి.[3] సరస్వతీవిలాసమునుబట్టి, శాసనములను బట్టి మీఁదఁ జూపఁబడిన వంశముతో వారి కేమేని సంబంధము గలదో లేదో, అట్టివారు కలరో లేరో నేను నిర్ణయింపఁజాలకున్నాను. వీరు గాక లాంగూలగజపతి, బాహుబలేంద్ర గజపతి, హరిశ్చంద్ర గజపతి, విద్యాధర గజపతి మొదలగు గజపతులపేళ్లు కొన్ని శాసనములందును, దండకవిలెలందును, లోకలురికార్డులు మొదలగు ప్రాఁతవ్రాఁతలందును గానవచ్చుచున్నవి. వారిలో నేను గుర్తింపఁగలిగినవారి నాయారాజుల ప్రసక్తిలోఁ దెల్పుదును.

కపిలేశ్వరగజపతి

ఈతని రాజ్యారంభకాల మేదో నేను గుర్తింపఁజాలనయితిని. కటకము రాజధానిగా రాజ్యమేలుచు నీతఁడు క్రీ. 1455 కిఁ బూర్వమే కొండవీటిరాజ్యమును జయించి తనవంశమువాఁడగు గాణమహీపతి నక్కడఁ దన ప్రతినిధినిగా నిల్పెను. ఈతనికి శ్రీవీరగజపతి గౌడేశ్వరప్రతాప కపిలేశ్వరుఁడని జక్కంపూడిశాసనమున బిరుదుపేరున్నది. ప్రస్తుతశాసనమున నీతఁడు ‘విద్యానగరము ముట్టడించి విద్యానగరరాజు దగ్గఱనుండి పన్ను గొన్నాఁ’డని యున్నవిషయము క్రొత్తది. ఈవిషయ మన్యత్ర నా కెక్కడను గానరాలేదు. “ఈతనియాజ్ఞచేఁ గుమారహంవీరవిభుఁడు దక్షిణదిగ్జైత్రయాత్ర సాగించి శత్రురక్తసిక్తమగు తన ఖడ్గమును దక్షిణసముద్రోదకములందుఁ గడిగె”నని ప్రస్తుతశాసనమందే కలదుగాన విద్యానగర నిరోధాదిక మాకుమారహంవీరవిభుని జైత్రయాత్రలో జరగిన దయియుండును. కుమారహంవీరుఁ డనఁగాఁ (కపిలేశ్వరునికిఁ) గుమారుఁడగు హంవీరవిభుఁడని రాఘవాచార్యులుగారు వ్రాసిరి. ఇది యెంత విశ్వాస్యమో! శాసనములలోఁ గాని, సరస్వతీవిలాసమునఁగాని స్పష్టముగా నీవిషయము గానరాదు. కృష్ణదేవరాయఁడు కొండవీటిని బట్టుకొన్న

1. స్వయం పురుషోత్తమోఽపి పురుషోత్తమ తనయః, స్వయం పురుషోత్తమ తనయోఽపి పురుషోత్తమ జనకః, స్వయం పురుషోత్తమ జనకోఽపి పురుషోత్తమసేవకః. (సరస్వతీవిలాసము)

2. శ్లో. ప్రతాపరుద్రస్య గజేశ్వరస్య పుత్రీంపవిత్రీకృత భూతధాత్రీం, ప్రత్యగ్రహీద్యః ప్రకటప్రతాపో భద్రాంసుభద్రా మివపాండవేయః.
—తిమ్మరసు ప్రబోధచంద్రోయవ్యాఖ్య.

3. ఈవని పాలాల్లో ఉండేశాసనము — అర్కసంఖ్యాక గోత్రాణాం విప్రాణాంచ మహాత్మనామ్। ద్విచత్వారింశ సంఖ్యానా మూర్వీం గణపతి ర్దదౌ। .... శ్రీమాన్ శకాబ్దే రసబాణఖేందుసంఖ్యాప్రవృత్తే ద్విజ పుంగవేభ్యః। గ్రామాన్ దదౌ శ్రీ గణపత్యభిఖ్యో వృత్తిప్రయుక్తాన్ గజపత్య ధీశః।......... శరబాణాభ్రభూ సంఖ్యే ప్రవృత్తే శకవత్సరే। ప్రమాదీచాఖ్య వర్షేతు గజపత్యన్వయోద్భవః అర్కసంఖ్యాక గోత్రాణాం విప్రాణాంచ మహాత్మనామ్। బాలభాస్కరదేవేశో.........ఇత్యాది—ఇట్లు లోకల్ రికార్డు వాల్యూములలోఁ గలదు. ఆంధ్రదేశచరిత్రమున శ్రీ బుక్కపట్టణము రాఘవాచార్యులుగారును వ్రాసిరి. ఈవనిపాలాలలో నయిశాసన మున్నట్టు ఇప్పుడు తెలియరాలేదు. ఈవ్రాఁత ప్రామాణికమే యని నిర్ణయింపఁదగ్గ యాధారము నాకుఁ గానరాలేదు. కొండవీటి దండకవిలెలోఁ గూడ గోపరాజు రామప్రధానుని గూర్చి, గణపతి గజపతిని గూర్చి ప్రశంస గలదు. ఇది నమ్మఁదగినదిగా నాకుఁ దోఁపదు.

ప్పుడు దుర్గముమీఁదఁ బ్రతాపరుద్రగజపతి కుమారుఁడగు వీరభద్రరాయఁడును, కుమారహంవీరపాత్రునికుమారుఁడగు నరహరిదేవు మొదలగువా రుండిరని కలదు. కపిలేశ్వర గజపతి క్రీ. 1455 కింకను బూర్వమే కొండవీటిరాజ్యము నాక్రమించుకొన్నాఁడుగాని యానాఁటికి రాజమహేంద్రవరమున వీరభద్రారెడ్డి కుటుంబము రాజ్యమేలుచునే యుండెను. వారితో మైత్రి గల్గి, వారితోడ్పాటును బడసియే కపిలేశ్వరుఁడు కొండవీటి నాక్రమించుకొని యుండును. వేమ వీరభద్రారెడ్లు ఉత్కలరాజుతో మైత్రి గలవారని భీమఖండముననను, గాశీఖండమునను గలదు. 'ఉత్కలకర్ణాటతురుష్కరాట్పరమమిత్రా!' 'కర్ణాటోత్కల పారసీక నృపసఖ్యప్రాభవశ్రీనిధీ!'—కాశీఖండము. వేమవీరభద్రారెడ్లకుఁ గొండవీటి పెదకోమటి వేమారెడ్డికుటుంబముతో విరోధము గాన వారు కొండవీటి విజయమున నుత్కలులకుఁ దోడ్పడియుందురు. ఇప్పుడు విశాఖపట్టణ మండలమునఁగల పార్వతీపుర మీకపిలేశ్వరునిభార్య పేరఁ గట్టఁబడిన దనియు,కృష్ణామండలమునఁగల కపిలేశ్వరపుర మీతని పేరఁ గట్టఁబడినదనియు,బహుపరాక్రమశాలియగుటచే బాహుబలేంద్రుఁ డనికూడ నీతనికి బిరుదుపేరనియు,ఏలూరిదగ్గఱఁగల బాహుబలేంద్రునిగూడ మా బిరుదుపేర వెలయింపఁబడినదనియు శ్రీ రాఘవాచార్యులుగారు వ్రాసిరి. కాని బాహుబలేంద్ర గజపతి పురుషోత్తమ గజపతికిఁ దర్వాతివాఁడని, ఆతఁడు కపిలేశ్వరగజపతికంటె భిన్నుఁడని యీక్రిందిపద్యము చెప్పుచున్నది:

"వీరశ్రీ గజపతి పురుషోత్తమ గజపతి నిర్మితంబును ....అగు పురుషోత్తమపట్టణంబున......

ఉ. సాంద్రయశోధనుండు హరి
శౌర్యుఁడు బాహుబలేంద్రుఁ డాహరి
శ్చంద్ర మహీతలేశుఁడు భృ
శంబుగ సత్యవచో(?) నొసంగఁగాఁ
ఇంద్ర సుగంధపుష్పఘన
సంకుమదాంబర రత్నరాజిని
స్తంద్రశుభోక్తిఁ గైకొనిమె
దాసరిగంగన లోకమెన్నఁగన్."

మాఘమాహాత్మ్యము— ఒద్దిమూఁడి పెద్దన.

ఈకపిలేశ్వర గజపతి క్రీ. 1460, లేక 1461వఱకు రాజ్యమేలెను. ఈతని 3రవ విజయరాజ్యాంక వత్సరమున వెలయింపఁబడినదిగా నొకశిలాశాసనము దాక్షారామక్షేత్రమునఁ గలదు. శ్రీకాకుళమున నాతని ౫రవ విజయరాజ్యాంక వత్సరమున నొక శాసనము కలదు. కాని యాతఁడు కొండవీటిని జయించినపిదపఁ బదియేండ్లకు మించి రాజ్యమేలినట్లు తెలియును.

పురుషోత్తమగజపతి

తండ్రివోలె నీతఁడు విద్యానగరి రాజ్యముమీఁదికి దండువెడలి యక్కడ రాజ్యమేలుచున్న సాళ్వగుండ నరసింహరాయలను బట్టుకొనఁగా నాతఁ డభయయాచనాంజలితో నుదయగిరిరాజ్యము నొసఁగి తన్ను విడిపించుకొనెనని ప్రస్తుతశాసనము చెప్పుచున్నది. కావున నీతనికాలమున నుత్కలరాజ్యము, కర్ణాటరాజ్యములోని భాగములగు నుదయగిరిసీమను గూడ నాక్రమించెననియుఁ, గర్ణాటకులకు గుండెదిగులు గొల్పుచుండెననియుఁ దలఁపఁదగును. పురుషోత్తమగజపతి రెడ్డిరాజు లొసఁగిన యగ్రహారదానశాసనములు కొన్నింటిమీఁదఁ దన పునరంగీకారమును జెక్కించుకొన్నాఁడు. ప్రజలు ప్రార్థింపఁగా నీతఁడు క్రీ. 1486లో పెండ్లిసుంకములను తీసివేసినాఁ డని కొండవీట శాసన మున్నది. ఈతఁడు సంస్కృతమున విద్వాంసుఁడు—త్రికాండ శేషము, ఊష్మ భేదప్రకాశిక మొదలగు గ్రంథము లీతనివి గొన్ని గలవు. ఈతఁడెంతకాలముదాఁక రాజ్యమేలెనో నేను గుర్తింపఁజాలనయితిని. క్రీ. 1490 వఱకు నీతనిశాసనముల యునికిని గుర్తించితిని. బెజవాడదగ్గఱ నున్న పురుషోత్తమపట్టణమీతనిపేరఁ గట్టఁబడినది. ప్రతాపరుద్రగజపతికాలమున బాహుబలేంద్రగజపతి, విద్యాధరగజపతియు నాపట్టణమున నుండిరి.

ప్రతాపరుద్రగజపతి

ఈతఁడు 'దుర్గావరపుత్త్రుఁ'డని సరస్వతీవిలాసమునఁ బ్రశంస గలదు. పురుషోత్తమగజపతి బెజవాడకనకదుర్గకు భక్తుఁడనియుఁ, దదనుగ్రహమునఁ బ్రతాపరుద్రగజపతి జనించెనన్న నమ్మికచే నాతనికిఁ 'దుర్గావరపుత్త్రుఁ'డన్న బిరుదు వొసఁగెననియుఁ దలఁపఁదగును. 1490 దాఁకఁ బురుషోత్తమగజపతి శాసనములు గానవచ్చుచున్నవి గావునను, చైత్రయాత్ర వెడలినప్పుడు చేసిన మన ప్రస్తుతశాసనము కాలము 1500* కావునను నీతఁడు 1495 ప్రాంతముల రాజ్యమునకు వచ్చియుండునని తెలియఁదగును. పురుషోత్తమగజపతికాలమునను, నీతనికాలమునను నోఢ్రదేశమున గొప్ప మతప్రవర్తకుఁ డొక మహనీయుఁడు వెలసెను. ఆయన గౌరాంగదేవుఁడు. చైతన్యమత మాయనమహాత్మ్యునిచే బ్రసిద్ధమైనది. ఆయన విద్యానగరమునకుఁగూడ విచ్చేసినట్లు గాథలు గలవు. ఈగజపతుల యభ్యర్థనముచే విద్యానగర దండయాత్రాకాలమున నాయన వచ్చినను వచ్చియుండవచ్చును. ప్రతాపరుద్రగజపతికి వైదికాచారముమీఁదను, సంస్కృతభాషమీఁదను నాదరము హెచ్చు. సంస్కృతభాషలో సరస్వతీవిలాసమని యొకగొప్ప ధర్మశాస్త్ర నిబంధనగ్రంథము తత్కృతముగా వెలయుచున్నది. అందుఁ బ్రతాపరుద్ర గజపతినిగూర్చి యీక్రిందివిషయములెఱుఁగవచ్చుచున్నవి. "వీరరుద్రోఽపి పద్మాశ్లిష్టతనుః --కటకనగరీం పద్మాం పద్మాలయోలా మహిలాభిస్సమం సమ్మానయన్-" ఇత్యాదివాక్యములచే వీరరుద్రగజపతికిఁ బద్మయని యొకర్త భార్య గలదని స్పష్టముగా నెఱుఁగనగును. రాఘవాచార్యులుగారు మహిలాపదమునుబట్టి యామె పేరు మైలమాంబ యని తలఁచిరి. మైలమాంబకూడ వేరొకతె యుండిన నుండవచ్చును—"స్వయం విద్యాధర సదృశోఽపి కింకరీకృత విద్యాధరః" అని యందుఁ గలదు. దీనిచే విద్యాధరుఁడని యొకఁడు తదనుజీవి గలఁడని యేర్పడును. ఈవిద్యాధరునిపేరనే బెజవాడదగ్గఱ విద్యాధరపురమని గ్రామము వెలసినది. మఱియు సరస్వతీవిలాసమున వీరరుద్రుఁడు గౌడేంద్రమానమర్దనుఁడనియు,జమునాపురాధీశ్వరుఁడగు హుసేనసాహి యనుతురుష్కుఁడుశరణాగతుఁడు కాఁగా శత్రులనుండి వాని రక్షించెననియుఁ గలదు. కొండపల్లిదగ్గఱ నీతఁడు గాలబుఖాఁ అనే తురకసర్దారును జయించినట్లు కొండపల్లి దండకవిలెలోఁ గలదని రాఘవాచార్యులుగారు వ్రాసిరి. కొండపల్లిదండకవిలె యెక్కడఁగలదో నేఁజూడలేదు. మఱియు రాఘవాచార్యులుగారు "ప్రతాపరుద్రగజపతికే విద్యాధరగజపతి యనిపేరు. ఈయన పేర కొండపల్లిలో దుర్గంక్రింద విద్యాధరగజపతిచెరువు అని చెరువు ఉన్నది. ఆచెర్వులో యింతవరకు ఒక్కడ పడవమీంద షికారుచేసేవారట" అని వ్రాసిరి. విద్యాధరగజపతి ప్రతాపరుద్రగజపతిక్రింది యుద్యోగియని సరస్వతీవిలాసమునఁ గలదుగదా! ఈతనికి "వీరశ్రీ గజపతి గౌడేశ్వర నవకోటి కర్ణాట కలుబరిగేశ్వర శ్రీ దుర్గావరపుత్ర రాజాధిరాజ రాజపరమేశ్వ"రేతి బిరుదావళి గలదు.

సరస్వతీవిలాసము ప్రతాపరుద్రగజపతి కృతియని గద్యమునను, అవతారణికలోను గలదుగాని యది విశ్వసనీయము గాదు. అందొక్కయుల్లేఖ మెల్లఁ గృతికర్తృవంశప్రశస్తియని కలదు. ఆప్రశస్తియుఁ, గాదంబరీగద్యములంబోలు గద్యములతోఁ, హృద్యపద్యములతోఁ నద్భుతకావ్యముగా నున్నది. గ్రంథకర్తయే తన్నుఁ దానిట్లు ప్రస్తుతించుకొనవచ్చునా యని యాక్షేపమును,దాని కేదో యప్రౌఢసమాధానమునుగూడ నందుఁ గలదు. ఎన్నియున్న నేమి?

---

* ఈసమయముననే బాపట్లతాలూకాలోని దగు ఈడ్పులపాడు గ్రామమునుగూడ యాజ్ఞవల్క్యబ్రాహ్మణాల కీతఁడు దానముచేసెను. "శాకాబ్దే కరనేత్రవార్ధిశశభృత్సంఖ్యే రౌద్రే శర, మ్యార్జేమాసి విధూపరాగసమయే శ్రీవీరరుద్రేభరాట్, భారద్వాజసగోత్రమాధవబుధాయా [ ] శాఖాజుషే, ప్రాదాదిట్పులపాటినామక మహాగ్రామం నృపగ్రామణీః. సీ. శ్రీయాజ్ఞవల్క్య ప్రసిద్ధాన్వయమునందు ముఖ్యుండు దామయ్య ముత్తతాత–ఇత్యాది– సంస్కృతాంధ్రపద్యమయ శాసనము– గవర్నమెంటువారి 1922 సం|| శాసనసంచయమున 802 సం|| గలదు. ఇది యప్రకటితము.

అది వీరరుద్రగజపతి స్వయంకృతము గాదని స్పష్టముగా తెలియఁగనగుచున్నది. వీరరుద్రగజపతి యాస్థానమున లొల్లలక్ష్మీధరుఁడని గొప్పవిద్వాంసుఁ డుండెను. ఆగ్రంథ మాతఁడు రచించినది. అట్లనుటకుఁ గారణము లివి:—

లొల్లలక్ష్మీధరుఁడు బహుగ్రంథకర్త. ఆవిద్వాంసుని సౌందర్యలహరీవ్యాఖ్యానారంభశ్లోకములే సరస్వతీవిలాసారంభమునను గలవు. గ్రంథకర్త ప్రతాపరుద్రగజపతియే యగు నేని మహాకావ్య మనఁదగినట్లు స్వవంశప్రశస్తిమయమగు ప్రత్యేకోల్లాసమును, ప్రశస్తవాక్య రచనతో గ్రంథమెల్లను రచింప నేర్చినవాఁడు గ్రంథారంభశ్లోకములను ఆస్థానకవికృతమగు గ్రంథాంతరమునుండి కైకొనఁ గోరఁడు. వేఱుగా శ్లోకములు వ్రాయించి చేర్పఁగలవాఁ డయినను లక్ష్మీధరపండితుఁడు సరస్వతీవిలాసము తన కృతి యని భావిలోకము గుర్తించుట కిదియునొకసాధనమై యుండుఁ గాక యనుతలఁపుతోఁ గాఁబోలు, సౌందర్యలహరీ వ్యాఖ్యా పీఠికాశ్లోకములనే యిందుఁ జేర్చినాఁడు. మఱియు నాపండితుఁడు రాజాజ్ఞచే దసపరిశ్రమము నానాఁడు రాజార్పితముఁ జేసినను భావికాలమునఁగూడ వాస్తవము ప్రవ్యక్తమగునుగాక యనుకోరికతోఁ గాఁబోలును, తన సౌందర్యలహరీ గద్యమందు సరస్వతీవిలాసమును పేసుగల స్మృతి నిబంధనమును దాను రచించినట్లు చెప్పుకొన్నాఁడు

సౌందర్యలహరీ వ్యాఖ్యాంత గద్యము.

"........నిఖిలయామళతంత్రావగాహన రుద్రేణ ఆశ్రయీకృత గజపతివీర రుద్రేణ నీలగిరి సుందరచరణారవింద చంచరీకేణ వాణీ సహచరీకేణ, సరస్వతీవిలాసాద్యనేకస్మృతినిబంధన, లక్ష్మీధరాద్యనేక సాహిత్య నిబంధన, నయవివేకాద్యనేక గురుమత నిబంధన, యోగదీపికాద్యనేక పాతంజల మతనిబంధన, మహానిబంధనాఖ్య మానవ ధర్మశాస్త్రటీకా, కర్ణావతంస బర్హావతం సాద్యనేక కావ్య కల్పకేన ఆశ్రితజనకల్పకేన నిగ్రహానుగ్రహకౌశికేన శ్రీమహోపాధ్యాయ లక్ష్మీధర దేశికేన—"

ఈలక్ష్మీధర పండితుని వంశమువా రిప్పటికిని కృష్ణాతీరమున ప్రస్తుతశాసనమున దత్తాగ్రహారమగు ననంతవరమునకుఁ గనుఁజేరువనే కొల్లూ రనుగ్రామమున లక్ష్మీధర పండితుఁ డార్జించిన విపులసంపదల ననుభవించుచు వెలయుచున్నారు.

ఈలక్ష్మీధరపండితుఁడు గాక ప్రతాపరుద్రగజపతి యాస్థానమున దివాకరుఁడను కవిశ్రేష్ఠుఁడుగూడ నుండెను. ఆతఁడురచించిన మహాకావ్యము 'భారతామృతము' చెన్నపురి ప్రాచ్యలిఖితపుస్తకశాలలోఁ గలదు. ప్రతాపరుద్ర గజపతి యాతనికిఁ దన యాస్థానమున 'కవిచంద్రరాయ' పదము నిచ్చెనట. ఆతని భారతామృతము ప్రౌఢము, రసవంతము నగు మహాకావ్యము. ఆతనిచరిత్ర మిట్టిది:—

'యం ప్రాసూత పవిత్రచరితా గుణవతీ..., శ్రీపైద్యేశ్వరితో విభూషితభరద్వాజాన్వయాంభోనిధౌ, కావ్యే తస్య దివాకరస్య కృతినో బాలాంబికాస్వామినః, ఖ్యాతే భవ్యాపదోఽయ మాద్య గత సర్గ స్సమాప్తోఽభవత్ — కావ్యే తస్య పవిత్రనీతకవిస్తవం తత్సాహిత్య విభూషితః. యద్భ్రాతా మధుసూదనో మధురయా కం నామ నానందయత్, భాగ్యోఽభవత్ యేన ధూర్తచరితం చేతశ్చమత్కారకృత్, యో దేవ్యా స్తన్యపి మద్రిరాజదుహితు స్సూక్తే కృతే నాకరోత్, యస్యాగ్రే నాజననే యునామపి కులే యోఽనేకవిద్యాపతిః, రమ్యం చాకృత పారిజాతహరణం సన్నాటకం, యాచ్ఛాపత్ కవిచంద్రరాయ పదవీం రుద్రభూమీభుజః. యత్పుత్రా కవిసింహమోఽపి కవితావాదే జితః, యః శ్చక్రే రసమంజరీతి రసికాహ్లాదాయ పద్యావళిం, కావ్యే తస్యసహోదరా నభసనా శ్రీగోవిందతః.'


ఈతని చరిత్రము తెల్గుదేశపు సంస్కృతకవుల చరిత్రలో విస్తరించి వ్రాసితిని.

లొల్లలక్ష్మీధరపండితుఁడును, నీ దివాకర కవియు క్రీ. 1519 లో ప్రతాపరుద్రగజపతి ఆంధ్రరాజ్యమును బూర్తిగాఁ గోల్పోయినపిదప, శ్రీకృష్ణదేవరాయలవారి యాస్థానకవులై పేర్వాసిరి. దివాకరకవి 'కర్ణాటాధిప కృష్ణరాయసదసి ఖ్యాతస్య విద్యాస్తు యో' అని చెప్పుకొన్నాఁడు. లొల్లలక్ష్మీధర పండితుఁడుగూడఁ గృష్ణరాయలవారి సమ్మానమునఁ గొన్ని కృతులఁగూర్చెను. వానిలో దైవజ్ఞ విలాసము ప్రధానమయినది.

ఈసమస్య శ్రీకృష్ణరాయల పేర లక్ష్మీధర పండితుఁడు పూరించినది:

శ్లో. శ్రీకృష్ణక్షితిపాల దత్తమణిభి ర్విద్వత్కవీనాంగృహా,
నానారత్నవిచిత్రకుట్టిమభువో రత్నాకరత్వంగతాః,
అబ్ధిః కేవలవారిపూరనిలయః సంభావ్యతేసజ్జనై,
రంభోధి ర్జలధిః పయోధి రుదధి ర్వారాంనిధి ర్వారిధిః.

ప్రస్తుత శాసనము ప్రతాపరుద్ర గజపతి క్రీ. 1500 లో దక్షిణదిగ్జయార్థము బయలువెడలి కృష్ణాతీరమున బ్రాహ్మణుల కగ్రహారదానము చేసిన సందర్భమందలిది గదా! ఇది జరపినపిదప గజపతి జైత్రయాత్ర సాగించెనో లేదో, దక్షిణదేశ మేమి జయించెనో యెఱుఁగరాదు. క్రీ. 1513 సంవత్సరముదాఁక నీతఁడు క్రొత్తదేశమును జయింపకున్నను, బూర్వ ముండిన దేశమును గోల్పోలేదని సమ్మవచ్చును. కొండవీటిలోఁ గుమారుఁ డగు వీరభద్ర గజపతిని, ఉదయగిరిలోఁ బినతండ్రియగు తిరుమల రౌత రాయ మహాపాత్రుని నెలకొల్పి యేల్పడిని బలిష్ఠముగాఁ జేసినాఁడు. ఈతనికి నమ్మకముగల భృత్యులై యాంధ్ర దేశమున నొక క్షత్రియకుటుంబమువారు మిక్కిలి సహాయపడుచుండిరి. వారివంశవృక్ష మిట్టిది:



రాఘవాచార్యులుగారు కపిలేశ్వరగజపతి పరంపరవారును, వీరును ఒక్కవంశమువారే యని తలఁచిరి. ఈతలఁపు సదాధారము గలదిగా నాకుఁ దోఁపదు. మీఁదఁ జూపఁబడిన వంశవృక్షమునఁ గల తిర్మలరాయఁడే (క్రీ. 1524) ప్రతాపరుద్రగజపతి పినతండ్రియు, నుదయగిరి దుర్గము మీఁద నున్నవాఁడు నని వర్ణితుఁడయిన తిరుమల రౌత మహారాయఁడని వారువ్రాసిరి. అతఁడు, నీతఁడు భిన్నులని నాతలఁపు. శ్రీకృష్ణరాయలు క్రీ. 1514లో ఉదయగిరిని బట్టుకొని, అక్కడనుండి వీరరుద్రగజపతిని వెనుకకుఁ ద్రోలెను. 1515 లో కొండవీటిని జయించెను. 1516 తిరిగి కళింగదేశ విజయార్థము దండయాత్ర వెడలి, 1519 లో పొట్నూరిలోఁ బ్రతాపరుద్ర గజపతి నోడించి విజయస్తంభము వేయించి, యాతని కుమార్తెయగు భద్రను బెండ్లాడి, యాంధ్రదేశమున గజపతిరాజ్యము నంతరింపఁజేసెను. కాని కృష్ణరాయల తర్వాత ప్రతాపరుద్రగజపతి కుమారుఁడు గాఁబోలును, మరల కన్నడము మీఁదికి దండెత్తి రాఁగానో, రాఁబోవఁగానో, పెద్దనామాత్యుఁ డీక్రింది పద్యము చెప్పి యాతని సిగ్గిలఁ జేసెనట!

సీ. రాయరాహుత్తమిండ రాచయేనుఁగు వచ్చి
యారట్లకోటఁ గోరాడునాఁడు
సంపెట నరపాల సార్వభౌముఁడు వచ్చి
సింహాద్రి జయశిలఁ జేర్చునాఁడు
సెలగోలుసింహంబు చేరి దిక్కరులఁ గంచు
తల్పులఁ గరుల డీకొల్పునాఁడు
ఘనతరనిర్భర గండపెండెర మిచ్చి
కూఁతు రాయల కొనఁ గూర్చునాఁడు
ఒడ లెఱుంగవొ చచ్చితో యుర్వి లేవొ
చేరఁ జాలక తల చెడి జీర్ణమైతొ
కన్నడం బెట్లు సొచ్చెదు గజపతీంద్ర
తెఱచినిలు కుక్క సొచ్చిన తెఱఁగు దోఁప.

గజపతుల పరిపాలనకాలమున నాంధ్రదేశమున స్మార్తధర్మములును, సంస్కృతవిద్యయు నభ్యుదయము

నందెను. గజపతులు స్వయము తెలుఁగు గ్రంథములను వేసిని గృతు లందరయిరి. కాని వీరి మంత్రులగు తెలుఁగు వారు కొన్నికృతులందిరి. వీరి పాలనకాలముననే శ్రీనాథ కవిసార్వభౌముఁడు దారిద్ర్యదగ్ధుఁడై కడగండ్లు గుడిచి యుసురు విడిచెను.

"వీరు స్వతంత్రాధికారము గల రాజు లయినందుకు దృష్టాంతముగా వీరి నాణెములు వేఱుగా నుండెను. గజపతివారి నాణెములమీద హావుదాతో ఏనుగు స్వరూపము వేయబడియుండెను. కొన్నిటిమీద సూర్యచంద్రులు సమేతం ఉండును" అని రాఘవాచార్యులుగారు వ్రాసిరి.

రాఘవాచార్యులుగారీశాసనము నెఱుఁగుదురు. వారిచరిత్రలో దీనిని బ్రస్తావించిరి. వారియింటఁ జెడఁగొట్టఁబడిన శాసనములలో నిదియుఁ జేరియుండునేమో! ఈశాసన వివరణమున రాఘవాచార్యులు గారి గ్రంథము నాకుఁ గొంత యుపకరించినది.

ఆతుమూడి ప్రతినామధేయమయిన

అనంతవరముతామ్రశాసనము*

శ్లో. లక్ష్మీంనశ్చిరమాతనోతుభగవాన్ లీలావరాహోహరి
ర్మగ్నాముద్ధరతఃపయోధిసలిలేవిశ్వంభరాందంష్ట్రయా
లగ్నాయస్యతనూరుహేషుసరితో భ్రాంతిస్మసప్తార్ణవా
భూకాంతాపరిషంగసౌఖ్యజనితస్వేదాంబులేశాఇవ. ౧

,, హేరంబశ్శ్రియమాతనోతుజగతాం గండస్థలీసంచర
ద్భృంగీమంగళగానకర్ణనసుఖవ్యాసక్తచిత్తాంబుజః
యస్యేంద్రాదిమరుత్సుతైస్సహచరైఃప్రక్రీడతశ్శైశవే
క్రీడాకందుకతాంభజంతివిపులాశ్చిత్రంకులక్ష్మాభృతః.

,, అస్మాకమచలాంశ్రియం వితనుతాం సింహాద్రిచూడామణే, స్స్నేహాద్యస్య కరాంబుజద్వయగతౌ శ్రీశంఖచక్రౌచిరం, సూర్యాచంద్రమసోర్విలోచనపదంసంప్రాప్త
యోర్భ్యాయసో, స్తీర్యఙ్నిర్గతతేజసావిలసతో బింబావివాత్యాయతౌ. 3

శ్లో. పతిస్త్వేషామస్తిసరోజినీపతిస్త్రయీ మయూఖాత్మతమసాంనిషూదనః, ప్రకాశసంవీతదిగంబరంజనాః శివస్యమూర్తిం సముదాహరంతి యమ్. ౪

,, తదీయవంశేతదనుప్రతాపవాం శ్చిరస్యరాజా కపిలేశ్వరాహ్వయః, అభూదభూతోపమపౌరుషోర్జితో జితో భయారాతిగణోగుణోన్నతః. ౫

,, యమగ్రగణ్యంకిలపుణ్యవర్తినాం నృపేషు సింహాసనవర్తిషు త్రిషు, అజస్రదానాంబుఝరకరత్కరం వదంతి లోకా భువి దంతినాంపతిమ్. ౬

,, ఘనేనయేనద్విజసంఘసాత్కృతా మహాగ్రహారాశ్శుచిహార్త్తికోజ్జ్వలాః, మహీపురంధ్రీహృదయావలంబినో మహాగ్రహారా ఇవ సంచకాసతే. ౭

,, ప్రసహ్యకర్ణాటమహీపతేః పురీంనిరుధ్య విద్యానగరీంనిజైర్బలైః, సమున్నతం మానమివోచ్ఛ్రయం కరం సమాదదేకర్కశచక్రవిక్రమః. ౮

,, కుమారహంవీరవిభుర్యదాజ్ఞయా విజిత్య కార్తాంతదిశం ప్రతాపవాన్, అశోధయచ్ఛాత్రవశోణితోక్షితాం కృపాణికాం దక్షిణసాగరాంబుషు. ౯

,, సరాజధానీం కటకాభిధామశా సకంటకా ముత్కళదేశనాయకః దిగంతసామంత కిరీటమాలికా మణిద్యుతిద్యోతితపాదపంకజః. ౧౦

,, సుతోభవత్తస్య సురేంద్రతేజసః పురందరశ్రీః పురుషోత్తమోనృపః వసుంధరాయత్రవసూపమే దధౌ మహీధరస్థేమ్ని పతివ్రతావిధిమ్. ౧౧

,, యద్దానేన వినిర్జితా సురగవీ ఖాద త్యజస్రంతృణం చిత్తేసంతతచింతయా సురమణిశ్చింతామణిత్వంగతః, మేరౌ సంభృతవల్కల స్సురనగో ఘోరంతపస్తప్యతే మాలిన్యంజలదోబిభర్తి గణనాకావాపరేషామహో.

,, యస్మైనిత్యశరప్రతాపదహన జ్వాలాయమానధ్వజస్తంభాబద్ధ కుసుంభ రక్తవసన ప్రేతైర్విభగ్న ద్విషే, సంధాయాభయయాచనాంజలి మహోదత్వో దయా

* వ్రాఁతప్రతికలోఁ జెక్కులు తప్పు లున్నవి. స్పష్టమయినవానినిమాత్రము దిద్దితిని. ఇంకను నిండుఁ దప్పు లున్నవి.

ద్రంభయా, దాత్మానం ముముచే నృసింహ నృపతిః కర్ణాట దేశాధిపః. ౧౩

శ్లో. యద్ధాటీచల ఘోటికాఖురపుటక్షుణ్ణక్షమా మండల ప్రోద్ధూతాధ్వవిసృత్వరాధిక రజస్తోమం సమీక్ష్య ద్విపః, ధావంతే సపదిజ్వలిష్య దలఘుప్రౌఢ ప్రతాపానల, ప్రోద్గచ్ఛద్ఘనధూమమండలధియా భీతా వనాభ్యంతరమ్. ౧౪

„ జాతస్తస్య సుతః ప్రతాపపదవాగ్రుద్రాధిపః శ్రీనిధిః, ఖ్యాతానంత గుణాన్వితాచల మహాధర్మాగ్రహప్రోత్సుకః, విధ్వస్తాలఘుదుర్జయారినగరః ప్రాప్తాచ్యుతోగ్రజ్వాద్భాసద్భాతిరివేశ్వరోధృత శివ శ్రీరాజచూడామణిః.

„ అమాత్య(...)తాభిషేక ముఖ్యసత్క్రియా ప్రవర్ధితామల ప్రభాధిభాసు భాసురాంగ సౌష్ఠవః, అనంతరం పతుర్మహీం మహాదశాత్ర వామయం ప్రతాపడింభగధితిః ప్రతాపరుద్ర పార్థివః. ౧౬

„ యుద్ధే కృద్ధం విపక్షక్షితిపతినివహాః మస్య తే కాలరుద్రం కంప్రత్ర్ గేహాయాం కవిబుధనికరోదాసశౌండ ప్రభావమ్, లోకాః పీయూషభానుం సకలజనమనోరంజనోదారవేషం, కాంతాస్సాక్షాద్రతీశం కమలభవమపి ప్రౌఢ విద్యాయుతం వా. ౧౭

„ ఆధత్తేధ విరస్య రుద్రనృపతే ర్ధాటీదిగంతద్రవ, ద్ఘోటీశైల గుహాంతరస్థిత రిపుక్ష్మాభృద్వధూటీగణమ్, కర్ణాటం వినాట మంగనృపతిం తుంగాద్రి శృంగాలయం, వైదర్భం నవవర్భగర్భ మరసం శుష్కం తురుష్కం రణే. ౧౮

„ నేదం వజ్రగండ మాండల గళద్దానాంబుధారాప్లుతో, త్పాదన్యక్కృతసైన్య సైన్యనివహక్షుణ్ణక్షమామండలామ్, యాత్రాం దక్షిణదిగ్జయాయ విదధన్నంప్రాప్య కృష్ణాతటీం, సోయం రుద్రనృపస్స మైత్ర దనఘో దాతుం ద్విజేభ్యో మహీమ్. ౧౯

„ శాకాబ్దేద్వయనేత్ర వేదశశభృత్సంఖ్యాకరాద్వ్యాహ్వయే, కార్తిక్యాం గురువాసరే గజపతి శ్రీ వీర రుద్రాధిపః, సస్యశ్రీయుత మాతుమూడివిదితం చంద్రోపరాగే ముదా, విప్రేభ్యోఽదిశ దగ్రహారతిలకం కృష్ణాతటీపశ్చిమే. ౨౦

ఆదినా(?)మాతుమూడిప్రవిదితధరణీ దేవరమ్యాగ్రహారే, వేదైర్విప్రై ష్షడంగశ్రుతిపఠన సరోజాసన ప్రౌఢవాగ్భిః, కీర్ణేవాక్యప్రమాణ స్ఫుటపద పదవీవాక్పతిఖ్యాతవృత్తైః, భాగానా మష్టవింశత్యధికశతమితా క్లృప్తసంఖ్యావిభాతి.

వృత్తిమద్గోత్రనామాని లిఖ్యంతేదక్షిణాదికం, ఉత్తరశ్రేణిమారభ్య ప్రాచీవీథ్యా ప్రదక్షిణమ్.

కౌశికగోత్రః అచ్చన్న సోమయాజీ ఏక భాగః-కౌండిన్య గోత్రః కోటమల్లుభట్టః అర్ధభాగః-కాశ్యప గోత్రః తల్లప్పన గంగాధరభట్టః అర్ధభాగః-శృంగిభారద్వాజ గోత్రః రేగులగడ్డ రామాభట్టః ఏకభాగః- శౌనకగోత్రః ఇంగువజ్యేష్ఠ సోమాభట్టః తదనుజసోమాభట్టః పుత్రసోమాభట్టః ప్రత్యేక మేకైక భాగినః-శృంగి భారద్వాజ గోత్రః తనికెళ్ల పోతుభట్టః ఏకభాగః - శాండిల్య గోత్రః హోతాలక్ష్మణ భట్టః ఏకభాగః-హారితసగోత్రః మల్లాది యజ్ఞేశ్వరభట్టః ఏకభాగః-శృంగిభారద్వాజగోత్రః తనికెళ్ల గంగాధరభట్టః అర్ధభాగః-శ్రీవత్సగోత్రః జనసానిఅన్నం భట్టః అర్ధభాగః-ఆథ...సగోత్రః గుంటూరి గణపతిభట్టః ఏకభాగః-కాశ్యపగోత్రః పాలపర్తి రామాంభట్టః ఏకభాగః-శృంగిభారద్వాజగోత్రః రేగులగడ్డ యర్రంభట్టః అర్ధభాగః-పర్తిమ్మాభట్టః అర్ధభాగః-రేకపల్లి రామాభట్టః ఏకభాగః-గుంటూరి రాఘవభట్టః అర్ధభాగః-కాశ్యప గోత్రః ములుకుట్ల గంగాధర భట్టః అర్ధభాగః- ఆత్రేయ గోత్రః ఆకొండి గిరిపండితః ఏకభాగః - హారితస గోత్రః కొరవిగంగాధరభట్టః అర్ధభాగః-తదనుజఃసింగాభట్టః అర్ధభాగః - కౌండిన్యగోత్రః బ్రొక్కదుర్గాభట్టః అర్ధభాగః-కౌశికగోత్రః కాండవ కొండుభట్టః అర్ధభాగః-శ్రీవత్సస గోత్రఃభావనారాయణభట్టః ఏకభాగః-కౌశికగోత్రః వేదం మల్లుభట్టః అర్ధభాగః-కౌండిన్యగోత్రఃబ్రొక్కతిమ్మాభట్టః అర్ధభాగః-కౌశికగోత్రఃఅక్క పెద్దిపోతుభట్టఃఅర్ధభాగః కౌశి

కగోత్రః జయంతిభైరవభట్టః అర్ధభాగః-తద్గోత్రః మంచి భట్టః అర్ధభాగః-భారద్వాజగోత్రః రాళ్లపల్లికొండుభట్టః అర్ధభాగః-గౌతమగోత్రః పినపాటియల్లుభట్టః ఏకభాగః-కౌండిన్యగోత్రః శ్రీనృసింహాభట్టః ఏకభాగః-ఆత్రేయగోత్రః తాడేపల్లి లక్ష్మణభట్టః ఏకభాగః-దేవరాతగోత్రః యేర్లగడ్డ విశ్వనాథభట్టః ఏకభాగః-హారితసగోత్రః వేమూరియల్లుభట్టః ఏకభాగః-శ్రీవత్ససగోత్రః పినపాటిఓబళ భట్టః అర్ధభాగః-భారద్వాజగోత్రః చివ్వలూరి ఓబళ భట్టః అర్ధభాగః-వైష్ణవ తిరుమలభట్టః అర్ధభాగః-హారితసగోత్రః వేమూరిసామాభట్టః ఏకభాగః-హారితసగోత్రః బొడ్డుపల్లి రాఘవభట్టః ఏకభాగః-శ్రీవత్సగోత్రః సౌమిత్రి సామాభట్టః ఏకభాగః-భారద్వాజగోత్రః యం..రంమాధవభట్టః అర్ధభాగః-కౌండిన్యగోత్రః ప్రాక్కు-యల్లుభట్టః అర్ధభాగః-శ్రీవత్సగోత్రః వజ్ఝల..నల్లుభట్టః ఏకభాగః-కౌండిన్యగోత్రః ప్రాక్కు-సర్వాభట్టః ఏకభాగః-కాశ్యగోత్రః కట్టమూరి రుద్రాభట్టః అర్ధభాగః-కౌశికగోత్రం పిల్లలమఱ్ఱితిరుమలభట్టః ఏకభాగః-శ్రీవత్సగోత్రః రాళ్లపల్లి రాఘవభట్టః ఏకభాగః-శ్రీవత్సగోత్రః రాళ్లపల్లి రామాభట్టః ఏకభాగః-హారితగోత్రః లొల్ల లక్ష్మణభట్టః ఏకభాగః-శాలావతగోత్రః సుస్వ అక్కు-భట్టః ఏకభాగః-కౌండిల్యగోత్రః చమిటిగంటి తిరుమలభట్టః ఏకభాగః-శ్రీవత్సగోత్రః నారాయణభట్టః ఏకభాగః-కాశ్యపసగోత్రః ములుకుట్ల కొమ్మాభట్టః అర్ధభాగః-హారితగోత్రః వేదాంతం మల్లుభట్టః ఏకభాగః-భారద్వాజగోత్రః మునగాల పెద్దిభట్టః ఏకభాగః-భారద్వాజగోత్రః రాలపల్లివల్లభభట్టః ఏకభాగః-కౌశికసగోత్రః మామిళ్లపల్లి నారాయణభట్టః అర్ధభాగః-తదనుజసూరంభట్టః అర్ధభాగః - కౌశికగోత్రః......ద్దికొండుభట్టః ఏకభాగః-తత్పుత్త్రః నారాయణభట్టః ఏకభాగః-శ్రీవత్సగోత్రః రాళ్లపల్లి కామాక్షీభట్టః షడ్భాగః-కౌండిన్యగోత్రః చల్లసరగిరిభట్టః ఏకభాగః- కుమారలింగభట్టః ఏకభాగః-తజ్జామాతా లక్ష్మణభట్టః ఏకభాగః-శ్రీవత్సగోత్రః రాళ్లపల్లి హరిభట్టః ఏకభాగః - శ్రీత్సగోత్రః రాళ్లపల్లి సింగాభట్టః ఏకభాగః-భారద్వాజగోత్రః ప్రాలసోమయాజీ ఏకభాగః-శ్రీవత్సగోత్రః యేటూరికాళహస్తి అర్ధభాగః-హారితగోత్రః కొమ్మనకూచిసింగాభట్టః ఏకభాగః-తదనుజతిమ్మాభట్టః అర్ధభాగః-భారద్వాజగోత్రః వడ్డె మహాదేవభట్టః ఏకభాగః-తదనుజతిరుమలభట్టః అర్ధభాగః-హారితగోత్రః కలగనృసింహాభట్టః అర్ధభాగః-భారద్వాజసగోత్రః రాళ్లపల్లికృష్ణంభట్టః ఏకభాగః-భారద్వాజగోత్రః మునగాలకృష్ణంభట్టః ఏకభాగః-హారితసగోత్రః తుమ్మపూడి అనంతభట్టః అర్ధభాగః-హారితసగోత్రః తూమునూరి కామాభట్టః అర్ధభాగః-శ్రీవత్సగోత్రః రాళ్లపల్లి కృష్ణంభట్టః ఏకభాగః-శ్రీవత్సగోత్రః చిట్టాపూరిదేవంభట్టః ఏకభాగః-భారద్వాజసగోత్రః నోరిసర్వాభట్టః ఏకభాగః-శ్రీవత్సః యేటూరిలక్ష్మణభట్టః అర్ధభాగః-హారితగోత్రః అడ్డాడ...మలభట్టః అర్ధభాగః-కౌండిన్యగోత్రః లంకయల్లుభట్టః ఏకభాగః-భారద్వాజగోత్రః సాలసకృష్ణంభట్టః ఏకభాగః-లోహితగోత్రః గుళ్లపల్లికృష్ణంభట్టః ఏకభాగః-భారద్వాజగోత్రః పినపాటి అక్కంభట్టః అర్ధభాగః-తత్ తిమ్మాభట్టఃఅర్ధభాగః-భారద్వాజగోత్రః పినపాటినారాయణభట్టఃఏకభాగః-భారద్వాజగోత్రఃశిష్టురామాభట్టఃఏకభాగః-భారద్వాజగోత్రః(కువ?) మానభట్టప్రోలుభట్టఃఅర్ధభాగః-కౌండిన్యగోత్రః ప్రాక్కు-త్రివిక్రమభట్టః అర్ధభాగః-హారితగోత్రః తూమునూరిపెద్దిభట్టః ఏకభాగః-శ్రీవత్సగోత్రః రాళ్లపల్లిపిన్నాభట్టః ఏకభాగః-శ్రీవత్సగోత్రః రాళ్లపల్లియల్లుభట్టః ఏకభాగః-హారితసగోత్రఃతూమునూరికొమ్మాభట్టః ఏకభాగః-శ్రీవత్సగోత్రః రాళ్లపల్లియఱ్ఱుభట్టః అర్ధభాగః-హారితగోత్రః తూమునూరికనిష్ఠతిమ్మాభట్టః ఏకభాగః-హారితగోత్రః తూమునూరిసర్వాభట్టః ఏకభాగః-శృంగిభారద్వాజగోత్రఃఅప్పతాతనృసింహాభట్టః ఏకభాగః-హారితగోత్రః తూమునూరినూరుభట్టఃఏకభాగః-భారద్వాజగోత్రః పెద్దిసామావధానీ ఏకభాగః-కౌండిన్యగోత్రః శిష్టయీశ్వరభట్టః అర్ధభాగః-కౌండిన్యగోత్రః తత్కృష్ణావధానీ అర్ధభాగః-భారద్వాజగోత్రః ఖండవెల్లి జగన్నాధభట్టః అర్ధభాగః-కౌండిన్యగోత్రః నడిమింటినారాయణభట్టః ఏకభాగః-వాధూలసగోత్రః హరిఅయ్యం

గారిభట్టః అర్ధభాగః-భారద్వాజసగోత్రః మట్టపల్లితిరుమలభట్టః ఏకభాగః-అల్లూరి అనంతభట్టః అర్ధభాగః-వారణాశి తిప్పాభట్టః అర్ధభాగః-కాశ్యపగోత్రః గొడవర్తిగంగాధరభట్టః ఏకభాగః-విదుకేశ్వరపురాఘవభట్టః ఏకభాగః-ఆత్రేయసగోత్రః సొలవపెద్దిభట్టః ఏకభాగః-కాండూరి యజ్ఞేశ్వరభట్టః అర్ధభాగః-భారద్వాజగోత్రః చామర్తినరసింహాభట్టః ఏకభాగః-కాశ్యపసగోత్రః మాగంటిఅమరేశ్వరభట్టః ఏకభాగః-హారితగోత్రః అడ్డాడరామాభట్టః అర్ధభాగః-కౌండిన్యగోత్రః యజ్ఞఅప్పనసింగాభట్టః అర్ధభాగః-అడ్డాడజ్యేష్ఠతిరుమలభట్టః అర్ధభాగః-హారితగోత్రః అడ్డాడకనిష్ఠప్రోలుభట్టః అర్ధభాగః-గౌతమగోత్రః లక్ష్మణజోస్యః ఏకభాగః-వేముజొభలభట్టః అర్ధభాగః-శాండిల్యగోత్రః వేంగాభట్టః అర్ధభాగః-శ్రీవత్సగోత్రః గొడవర్తియాశ్వరభట్టః అర్ధభాగః-శ్రీవత్సగోత్రః గొడవర్తితిరుమలభట్టః అర్ధభాగః-హారితసగోత్రః శ్రీకంఠసోమయాజులరామచంద్రభట్టః ఏకభాగః-భారద్వాజసగోత్రః కామకొల్లిభయిరవభట్టః అర్ధభాగః-భారద్వాజగోత్రః కామకొల్లిజ్యేష్ఠభైరవభట్టః అర్ధభాగః-మౌద్గల్యగోత్రః మంత్రమూర్తిఅవుభళభట్టః అర్ధభాగః-మౌద్గల్యగోత్రః మంత్రమూర్తిబసవాభట్టః పాదాధికభాగః-మౌద్గల్యగోత్రః మంత్రమూర్తిలక్ష్మణభట్టః పాదోనైకభాగః-లోహితగోత్రః గుళ్లపల్లితిమ్మావధానీ ఏకభాగః-హారితగోత్రః గరికపాటి విశ్వేశ్వరభట్టః ఏకభాగః - శ్రీవత్సగోత్రః యేటూరి పెద్దిభట్టః ఏకభాగః-కౌండిన్యసగోత్రః బ్రొక్క తిమ్మాభట్టః అర్ధభాగః - కౌండిన్యసగోత్రః సర్వాగ్రహారప్రతిగ్రహీతా శిష్టకపర్దీశ్వరభట్టః-పంచభాగః తత్సర్వాభట్టః పాదభాగః-కౌండిన్యసగోత్రః పెదతిప్పాభట్టః అర్ధభాగః-కౌండిన్యగోత్రః శిష్టమాభట్టః అర్ధభాగః-ఏతేసాష్టభోగాభాగాః. శ్లో. దానపాలనయోర్మధ్యే దానాచ్ఛ్రేయోనుపాలనమ్ దానాత్స్వర్గమవాప్నోతి పాలనాదచ్యుతపదమ్, అస్యగ్రామస్యమాచిహ్నాని లిఖ్యంతే.

ఆతుమూడి పొలిమేర సీమా చిహ్నాల లక్షణం పూర్కి తూర్పున చలుమూర్కి పొయ్యే దొంక్కనుండి పొలిమెర దక్షిణముఖమై కొత్తమెరరాగాను అక్కడనుండ్డి కునిపల్లం జొచ్చి తూర్పుగా వచ్చి అన్దుండ్డి దక్షిణముఖమై వచ్చి యీపూరి నల్లగుంట్ట తూర్పు ద్రోచికుంట్ట ఉత్తరపుకట్ట మోపుకొని పశ్చిమంకుని నుండ్డి దక్షిణముఖమై వచ్చి ఆమీదట పడమట పిన్నకుని అన్దుండ్డి దక్షిణముఖమై వూరిపొలిమేర పుట్టనుండ్డి ఆవలకునిగా పశ్చిమపుముఖమై వెళ్లంబాటి వుత్తరంగా వచ్చి అన్దుండ్డి కుని దక్షిణముఖమై వచ్చిదక్షిణము ముట్టిన ఆగ్నేయ కోణం పుట్టనుండ్డి పడమరముఖమై వచ్చి ఆమీద దక్షిణ ముఖముకుని ఆమీద నైరుతి ముఖమైవచ్చి అవురుదుబ్బలపల్లం జొచ్చి పడమరగా వచ్చి ఆతుమూడి దక్షిణపు పొలము నైరుతిమూల వెళ్లబాటి కుచ్చిళ్లపాటి పొలిమెరకూడలినుంచ్చి కుచ్చిళ్లపాటి పొలిమెరతూర్పు పట్టుకుని వుత్తరముగాను కొంట్లిమేర రాగాను అన్దుండ్డిపడమరముఖమై వచ్చి అన్దుండ్డి వుత్తర ముఖమై కుని ఆమీదను పడమరగాకుని ఆమీద వుత్తరముఖమై కుని ఆమీదను పడమటిముఖమై వచ్చి అన్దుండ్డి వుత్తరముఖమై అన్దుండి పడమరగాకుని అన్దుండ్డి వుత్తరముగాకుని ఆమీద కుంట్ట తూర్పుముఖముగా వచ్చి వుత్తరపు...ట్టనుండ్డి చముడుపాటి పొలిమెరసంద్దినుండ్డి పడమరగావచ్చి ఆమూలనుండ్డి కున్కి వుత్తరం వాయువ్యముఖమై అన్దుండి వచ్చి భీమారెడ్డి కుంట్టపడమర చముడుపాటి దావులూరి పొలిమేర మోచుకొని తూర్పుగా మెడితోపు వుత్తరము కునిగా వచ్చి అన్దుండ్డి తూర్పుముఖమై రాగాను కుని కుంట్ట దావులూరి పొలిమేరసంద్దు వుత్తరపు ముఖమై వచ్చి అన్దుండ్డి కుని పడమర వచ్చి అన్దుండికుని వుత్తరముగావచ్చి దావులూరు పొలిమేర తూర్పు సరసదూల గొట్టి కొనదాకాను తూర్పుగా వచ్చి అన్దుండ్డి తూలుగొట్టి కొననుండ్డి వుత్తరముగావచ్చి పడమర దావులూరి పొలిమేర సంద్దు వాయువ్యం మూల తూములూరి పొలిమేర సరసనంటించ్చుకకుని తూర్పుగావచ్చి అన్దుండ్డి పిన్న కుని వుత్తరంగా వచ్చి తూమునూరి ఆగ్నేయం పొలిమెర దక్షిణపు సరసను తూర్పుగా రాగాను

అంద్దుండ్డి మేడితోపు వుత్తరముగా వచ్చి తూపుఽగా కొంత్త మెర రాగాను అంద్దుండ్డి ఆతుమూడి మెలెపాడు తూములూరు యేలెపాడ్కి పడునునయించ్చి పసువుల యిచ్చి(?) పసుపుదొడ్డిపొలం తూములూరి పొలాననుండ్డి ఆతుమూడి వాయవ్యభాగాననుండ్డి తూపుఽ ముఖమై కొంత్త మేర రాగాను పెద్దపుట్ట అంద్దుండ్డి వుత్తరపు ముఖమై రాగాను పెద్దజంమ్మిన్ని వెంట ఒకజంమ్మిన్ని అంద్దుండ్డి వుత్తరపు ముఖమై రాగాను నక్కశిరిగిచెట్టు అంద్దుండ్డి వుత్తరము ముఖమై రాగాను తాడిమొలక పడ్మరగా వచ్చెడి డొంక్కగలశి వుత్తరముఖమై వచ్చి జువ్వి మొలక చింన్న జంమ్మిన్ని తాటింన్ని అంద్దుండ్డి వుత్తర ముఖమై రాగాను పాడిఆవుల ఆధరి డొంక్క వుత్తరపు పాడల్కు మేడిమూడి దక్షిణపు కట్ట డొంక్కనుండ్డి తూపుఽముఖమై వచ్చె తూపుఽగా దావులూరి డొంక్క వచ్చి శివుని పాయను జొచ్చి యీశాన్యపుకోణను వుత్తర ముఖమై దావులూరి పెదలంక్క యీశాన్యపుకోణం పుట్టనుండ్డి తూపుఽగా పుచ్చలలంక్క పడమటిదరి పట్టుకుని ఆగ్నేయముఖమై గాదెలమట్ట తూపుఽనద్ద అంన్న వరపు మినుములలంక్క చేని వుత్తరపువి మెరపట్టుకుని నైరుతిముఖమై వచ్చి కొంత్తమెర సింన్నకుని వాయువ్య ముఖమై శివునిపాయ వుత్తరపుధరి పట్టివచ్చి అంద్దుండ్డి దక్షిణముఖమై ఆతుమూడి అన్నవరపు కాలేల్లిడొంక్క పట్టుకుని దంట్టబోయినవానివాగు జొచ్చి వీరంరాజురావి తూపుఽకాలవ ధరిదాకా వచ్చి అంద్దుండ్డి తూపుఽముఖమై డొంక్కవద్ది కెడమాసాభండ్డి ఆపుసంగ్గాను దక్షిణముఖమై డీవిడొంక్కకువచ్చి అంద్దుండ్డి తూపుఽముఖమై డీవిడొంక్క దక్షిణపు పొలిమెరగట్టు పట్టుకొనివచ్చి అంద్దుండ్డి అంన్నవరపు బుడమలశెనుపొలం హద్దుఆనుకుని పడమటి గరవుపట్టి పొలిమెర దక్షిణముఖమై వచ్చి అంద్దుండ్డి పడమరగావచ్చి అంద్దుండ్డిదక్షిణంగ్గా కొంత్తమెరవచ్చిఅంద్దుండ్డికునితూపుఽగా కొంత్త మెరవచ్చి అంద్దుండ్డియీశాన్య మూల అంన్నవరం పొలిమెర దక్షిణం..తూపుఽముఖమై అంన్నవరపు మాలవాడ తూపుఽ జంమ్మి వుత్తరపు పెద్ద పుట్టనుండ్డి డొంక్కలంక్క పొలం కృష్ణవేణిలోపల్కి తూపుఽగా దిగి అంద్దుండ్డి యీశాన్యప్రాచిని అయులూరాక్క పడమర వెపుకుని దక్షిణముగా వచ్చి రావి లంక్క తోటఛాయ లంక్క పడమటి లంక్కమీది జంమ్మిదాకాను పడమటిముఖమై వచ్చి అంద్దుండ్డి పడమర ముట్టి వాయువ్యం పడమటిదరి మోచి నేల జంమ్ములగట్టు పట్టుకుని వాయువ్యముఖమై అంన్నవరం దక్షిణపుదిక్కు మూడో పెద్దజంమ్మి దక్షిణపుదాకా వచ్చి అంద్దుండ్డి యించ్చుక పడమరముఖమై చిలుమూరి ఉత్తరపుపొలిమెర యీశాన్యమూల తూపుఽగట్టు పట్టుకుని వుత్తరముఖమై రెండ్డో జంమ్మి దక్షిణాన కొంత్తమెర నుండ్డి పడమరముఖముగా వచ్చి అంద్దుండ్డి కుని దక్షిణ ముఖమై అంద్దుండ్డికుని పడమరగావచ్చి పొలిమెరపటి దక్షిణముగా వచ్చి అంద్దుండ్డి ఆగ్నేయముఖమై కునిగాను యించ్చుక మేర వచ్చి అంద్దుండ్డికుని దక్షిణముఖమై వచ్చి అందుండికుని పడమరగా వచ్చి అంద్దుండ్డి దక్షిణముఖమై వచ్చి అంద్దుండ్డి ఆతుఅంద్దుండ్డికుని పడమూడి తూపుఽ చిలుమూరిపొలం పొలిమెరమీది డొంక్క కలిశెను.

ప్రతివిలేఖకుని వ్రాంత:—

—“ ప్రజోత్పత్తినామ సం॥ మార్గశిర బ. ౧౦ జయవారం తే ౧౦ డిశెంబరు ౧౮౧౧ సంవత్సరం.

ఈవ్యాసమునుగూర్చి నేను వ్రాసినదానిని ముద్రణదశలోఁ జూడఁగా మన్మిత్రులు శ్రీ సోమశేఖరశర్మగారు వారు సేకరించుకొన్న విషయమును దీనినిగూడఁ జేర్చుకొని వ్రాసియిచ్చిరి.

కళింగ గంగవంశపు రాజులయొక్కయు, ఒరిస్సా గజపతులయొక్కయు చరిత్రమునుగురించి కొంత పరిశ్రమచేసి మన్మోహన చక్రవర్తిగారు కొన్ని వ్యాసములు వ్రాసియున్నారు. వారు వ్రాసిన వ్యాసములనుబట్టియు, శాసనములనుబట్టియు ఈక్రింది విషయములు తెలియుచున్నవి: గంగవంశములోనివాఁడైన నాలుగవ భానుదేవుని పిదప బహ్మానిరాజు సహాయముతో కపిలేశ్వరగజప

లో క్రీ. శ. ౧౪౩౪-౩౫ లో రాజ్యమునకువచ్చి ౧౪౬౯-౭౦ వఱకు పరిపాలించెను. ఇతడు ౧౪౬౨ ప్రాంతముల విజయనగర రాజ్యముపై దండెత్తివెళ్లెను. అప్పటికి విజయనగరమును పాలించుచుండిన రాజు మల్లికార్జునరాయలు. గంగాధరకవి విరచితమైన 'గంగాదాస ప్రతాప విలాస' మను సంస్కృత నాటకములో మల్లికార్జునరాయలు పేర్కొనబడుటయేకాక, ఆతడు సింహాసనమెక్కిన కొద్దిదినములకే గజపతిప్రభువు తురుష్కసుల్తాను సాయముతో విద్యానగరమును ముట్టడించినట్లును, మల్లికార్జునరాయలే విజయము నొందినట్లును, ఆతని శత్రువులు ప్రాణావశిష్టులై పారిపోయినట్లును చెప్పబడి యున్నదట. ఇందు పేర్కొనబడిన గజపతిప్రభువు కపిలేశ్వరుడే కావగును. అతడు ఓడిపోయినమాట ఎంతవరకు సత్యమో కాని క్రీ. శ. ౧౪౬౪ నాటి అతని శాసనములు కంచికి దక్షిణమునను గాన్పించుచున్నవి.

కపిలేశ్వర గజపతికి కొడుకులు చాలమందిగలరు. వారిలో పురుషోత్తముడొకడు కాని యితడు జ్యేష్ఠుడు మాత్రము కాడు. కపిలేశ్వరుని యనంతరము సింహాసనమునకై కొడుకులలో కొడుకులకు తగవులు పుట్టినవి. తుదకు బహ్మనీసుల్తానయిన రెండవ మహమ్మదుషా సాయమున పురుషోత్తమ గజపతియే క్రీ. శ. ౧౪౬౯-౭౦ లో రాజ్యమునకువచ్చి ౧౪౯౬-౯౭ వరకు పాలించెను. చైతన్యచరితామృతమను చైతన్యస్వామి జీవితము ననుసరించి, ఈపురుషోత్తమగజపతి విజయనగరముపై దండెత్తి అచటినుండి యొక రత్నసింహాసనమును దెచ్చి జగన్నాథస్వామి కర్పించెననియు, సాక్షి గోపాలవిగ్రహమును దెచ్చి తనరాజధానిలోనే యుంచుకొనెననియు దెలియుచున్నది. ఇతని తరువాత క్రీ. శ. ౧౪౯౬-౯౭లో ప్రతాపరుద్రుడు సింహాసనమునకు వచ్చెను. ఇతనికి వెంకటగజరాజ, త్రిభువనమల్ల, తోడరమల్ల బిరుదములు కలవు. ఇతడు తన రాజ్యపు దక్షిణభాగమున నున్నపుడు గౌడదేశాధిపతి పుట్టనుండి యతనిముఖముకుని ఆవిగాహార్వాధీనము చేసుకొనెను: ఈవిషయము [illegible] యూరెను మరల నాభూపతిపై దాడివెడలి ఆతని నోడించి తన రాజ్యమును దిరిగి స్వాధీనము చేసుకొనెను. గౌడభూపాలుని ఓడించుటచేతనే కాదగును ఈతనికి పించగౌడాధినాయక బిరుదమును గలదట.

ప్రతాపరుద్రదేవుని రాజ్యాంత మెప్పుడో తెలియదు. ఇతని తరువాత ఇతనికొడుకు 'కాలు-ఆ-దేవు' సంవత్సరము అయిదుమాసములును, అటుపిదప అతని మరియొక కొడుకగు 'కఖ్యాసి-ఆ-దేవు' మూడుమాసములును రాజ్యముచేసెరట. ఈ యిరువురినిగూడ వారి మంత్రియైన గోవింద విద్యాధరుడు వధించి క్రీ.శ.౧౫౪౧-౪౨ సంవత్సరమున సింహాసన మెక్కెనట. దీనివలన ప్రతాపరుద్రుడు క్రీ. శ. ౧౫౩౯-౪౦ వరకు పాలించిన ట్లు భావింపవలసి యున్నది.

కృతస్మృతి

మండలేముల వెంకటశాస్త్రి గారు, బీ. ఏ., యల్. టీ.

కృతపుణ్యుఁడు గుణగణ్యుం-డతిమాన్యుం డార్యనుత మహాసౌజన్యుం
డతులితమతిమంతుఁడు మ-త్పితరుఁడు సత్కీర్తి నొంది వెలసెన్ బుడమిన్.

అక్షయవర్ష ఫాల్గుణసితాష్టమి ప్రొద్దునఁ బుట్టి పూర్వపున్
బక్షపుఁ జంద్రు మాడ్కి నభివర్ధనుఁడై కళలందు మిన్న నా
దక్షత నొంది సత్పథముఁ దప్ప చరింపక పుణ్యమూర్తియై
యక్షయహా యశోధన మనారతముం గడియించె ధాత్రిలోన్.

ఆడినమాట కేనాఁడేని భంగ మింతైనఁ గన్పడని సత్యవ్రతుండు
భువి "నాత్మవత్సర్వభూతాని" యనున్యాయ మరసిన భూతదయాపరుండు
సుఖదుఃఖములు గల్గువో మోదఖేదంబు లూనని యాత్మవిజ్ఞాన ఘనుఁడు
తన కెంత నష్టమని తెలిసినను యన్యులఁ జేసాచి యడుగని శీలవంతుఁ
డిలను బండిత వంశమై వెలయుచుండు-మండలేముల సత్కుల మండనుండు
బొబ్బిలి నృపాలు నాస్థాన భూషణుండు-మద్గురువరుండు సద్గుణమండలుండు



కీ. శే. మండలేముల సీతారామశాస్త్రి గారు

విలసితబాహు విక్రమ వివేక ధురీణచరిత్రులైన బొ
బ్బిలినరపాలసింహముల విశ్రుతసచ్చరితంబుఁ దెన్గునన్
సలలితపద్యకావ్యముగఁ జక్కనిశైలి రచించి రంగభూ
తలపతిచే బహూకృతు లుదారముగాఁ గని మించె నెంతయున్.

ఘనతరకాళిదాస కవికల్పమహీరుహ జాతమై సుధీ
జనశుకభోగ్యమై మధురసమ్ముల నెమ్మెయిఁ జిమ్ము సత్ఫల
మ్మును రఘువంశకావ్యమును ముద్దులు మూటలుగట్టు మాటలన్
దెనుఁగునఁ బద్యకావ్యముగ ధీమహితుం డొనరించెఁ బూనికన్.

అమృతరసప్రవాహయుతమై శ్రుతిపర్వ మొనర్పఁ జాలు వా
క్యములబెడంగు, నెన్నఁదగు నంచిత సుస్వరవైభవంబు, న
ర్థము వివరించు కౌశలము, రాగ విశేషము నొప్పగాఁ బురా
ణముల నతండు పండితగణమ్ములు నౌనని మెచ్చఁ జెప్పెడున్.

ప్రాణము వోవనున్నతఱిఁ బ్రక్కను జేరిననన్నుఁ జూచివి
న్నాణము మీరఁగా "ననుఁగునందన! ధర్మపరత్వమున్, శ్రిత
త్రాణపరాయణత్వమును దప్పనిధర్మము లంచు నెమ్మదిన్
బూనుము నీకు మేలగును బొ"మ్మని పల్కెహితోపదేశమున్.

ధీరగుణాఢ్యుఁ డంచుఁ బ్రఖ్యాతిన్ గని సద్యశ మందఁజాలి సం
సారముఁ బాయఁజాలని విచారము నవ్వలఁ బారఁదోలి జం
ఘారిని గొల్చి స్వర్గసుఖ మందెడు వేడ్కను జాలిమాలి యీ
తీరునఁ బాసిపోయి మము దీనుల జేయఁగ మీకుఁ బాడియే?

మిత హిత సత్యభాషణము, మేర యెఱుంగనిజ్ఞానభాగ్య, మా
ర్జిత ఘనసద్యశంబుఁ, దగుశీలము, నూర్జితభావ, మార్య స
న్నుతచరితంబు నియ్యవి యనూన నిసర్గసులక్షణంబు లో
పితృవర? మీకు నెయ్యెడల వేల్పులు సాటి యనంగఁ బోలునే?

శాంతరస మొల్కు బ్రహ్మతేజంబు గల్గి-వైదికాచారసంపదఁ బరిఢవిల్లి
జ్ఞానమూర్తి యనంగ బ్రజ్ఞావిశేష-మమర మోసితి గాదె మహాత్మ నీవు?

కర్మవశంబునన్ గలుగు కాయము వోవు టదేమివింత? స
త్కర్మము లాచరించి గతకల్మషులై మనినట్టి మీకు నేఁ
డర్మిలి మోక్షలాభ మగు టబ్రమె? పండితవర్య! మాకు మా
కర్మమె తోడు వచ్చునని కాదె త్యజించితి వీవిధమ్మునన్.

పురుషార్థంబుల గెల్చి సౌఖ్య మనయంబున్ బొంది సత్కీర్తి కా
కరమై పొల్చి సుపుత్ర పౌత్రతతి వేడ్కన్ గొల్వఁ బెక్కేఁడు లు
ర్వరపై నిల్చి కృతార్థతన్ బరఁగి యార్యశ్రేణి మెచ్చంగ నేఁ
గిరి యీలోకము వాసి మీచరితమున్ గీర్తింపరే పండితుల్!

అనఘా! మీఋజువర్తనం బిలను మా కాదర్శమై ధర్మవ
ర్తన సౌభాగ్యము గూర్చుఁగావుతఁ! గృపాధౌరేయులై మేలి దీ
వెనలన్ మమ్ము ననుగ్రహింపుఁ డిదె సంప్రీతిన్ బితౄణంపున
ప్పనమున్ గైకొనుఁ డార్జితోన్నత యశోభాగ్యోదయా! పావనా!

అనుపమభక్తిసమన్విత- ఘనులగు మీయాత్మ కొసఁగుఁగావుత శాంతిన్
మనసున వాకునఁ గన్నులఁ-గనరాని పరాత్పరుఁడు సుఖప్రదుఁ డగుటన్.

ఆంధ్రనాటకరచనము

పాతాళభేది సుబ్రహ్మణ్యకవి గారు

“సంసారవిషవృక్షస్య ద్వేఫలే అమృతోపమే, కావ్యామృతరసాస్వాద స్సల్లాప స్సజ్జనై స్సహ.”

అను నీపెద్దలనుడి జగద్విదితముగదా. సంసారమను విషవృక్షమునకు నమృతోపమానంబులగు రెండుపండ్లలోను దొలిది కావ్యామృతరసాస్వాదము. అమృతరసము గురియుచుండు కావ్యములు శ్రవ్యములని, దృశ్యములని రెండువిధములు. ఈదృశ్యకావ్యములనే యార్యులు నాటకములని,రూపకములని వ్యవహరించిరి. మనహిందూదేశమునందుండు భాషల కన్నింటికిని దల్లి సంస్కృతమని యెల్ల రెఱింగిన విషయమే. ఆభాషను దృశ్యకావ్యములు రసము లొలుక, నమృతము గురియింప ననువగునట్లు రచియింపఁ గవులకు మార్గము చూపఁగల ప్రతాపరుద్రీయ దశరూపకసాహిత్య రత్నాకరాది లక్షణ గ్రంథము లెన్నేనియుం గలవు. కాని తెలుఁగుభాషను నట్టిరూపకలక్షణగ్రంథ మొక్కటియైనను గానవచ్చుట లేదు. ఇప్పుడిప్పుడు ననేకాంధ్రకవులు సంస్కృతవిద్యాగంధ లేశమైనను లేక యేరెండు పదములో కూర్చి యెట్టులెట్టులో కష్టపడి పద్యమున నర్ధపాదము నల్లఁగల్గినతోడనే నాటకములు వ్రాయ నుపక్రమించుచున్నవారు. అట్టి నాటకములఁ గన్నప్పు డంతయు నాంధ్రభాషాయోషకు నెట్టియిక్కట్టు ప్రాప్తించెనాయని పెద్దలు చింతింతురు. ఈవిషయమునుగూర్చి ముచ్చటించుచు నాంధ్రసాహిత్యపరిషదష్టమ వార్షికోత్సవ సమయమునఁ దత్సభాధ్యక్షులగు మహామహోపాధ్యాయ కళాప్రపూర్ణేత్యాది బిరుదాంకితులగు బ్రహ్మశ్రీ వేదము వేంకటరాయశాస్త్రులవారు తమ యుపన్యాసమునఁ జెప్పిన విషయము గొంత తెలిపిన సమంజసముగా నుండకపోవని యెంచి తెలుపుచున్నాను.

“రూపకములు ప్రకృతకాలముననే ఉత్పన్నములై ఇప్పటికే ఎల్లెడలను పదమిడవలనుపడనియట్లుగాఁ జెత్తపెరిఁగి, కవితానగరసంస్కరణాధ్యక్షులకు మితిమీఱిన పనిం గలిగించుచున్నవి. ఇవి పెక్కులు ఏలక్షణముం బొరయక హూణరూపక లక్ష్యములం గని కవి యూహించుకొన్న మార్గమున వ్రాయంబడినట్టివి. ఇవిగాక సంస్కృతనాటకముల కాంధ్రీకృతము లగుటచేతను, ఆంధ్రకవి యిచ్ఛచేతను భరతోక్తలక్షణానుసారులైన రూపకములును కొన్ని కలవు. ఈరెండులక్షణములలో ఏది శ్రేష్ఠము. హూణమే సులువు: మంచినీళ్ల జాలు. భరతోక్తలక్షణము హఠయోగము: గురుశుశ్రూష లేక యలవడదు. ఈపీడ యేలని దీనిని పెడంటులకు ‘ఒగ్గివయిచి’ అమూల్యయశోలిప్సు శిఖామణులు హూణమార్గము నవలంబించుచున్నారు. ఈవిషయమున ఇందు ఏమార్గము శ్రేష్ఠమో పండితులు నిర్ధారింపవలసియున్నది. రెండింటిస్వరూపములను విస్తరించు గ్రంథములు రచింపవలయును.” అని యుపన్యసించియున్నారు. పండితవర్యులు తెలుఁగున నాటకము లెట్లుండిన రసవంతములుగను, సర్వజనసమాదరణీయంబులుగను నొప్పఁగలుగునో యారసి తల్లక్షణగ్రంథములు రచియించి యాంధ్రభాషామతల్లికిభూషణములు పెట్టవలసియున్నది. సంస్కృతాంధ్రములఁ జక్కఁగ నాఱితేఱిన పండితప్రకాండులు పనిఁబూని యీకార్యమునకుఁ దొడంగుట లగ్గు.

నే నీవ్యాసమున నాటకలక్షణముల ననుశాసింపఁబూనినవాఁడను గాను. ఏ నద్దానికి వలంతిని గాను. ఇప్పుడిప్పుడు వెలువడుచుండు ననేకనాటకగ్రంథములఁ జూచి యందందుఁగల కథాసరణులందును, పాత్రపోషణములందును, పాత్రోచిత భాషావిరచనములందును నాస్వల్పబుద్ధికిఁ దోఁచిన కొన్ని యంశములను జెప్పి నాయోపినకొలఁది భాషాసేవయుఁ, దన్మూలమున దేశసేవయుఁ జేయనెంచితిని. పండితవరులీసాహసకృత్యమునకై నన్ను మన్నింతురుగాక.

దేశాభిమానమును, ప్రపంచమును బాగుపఱుపఁగల నీతిమార్గములును జనులకెల్లరకును దెలియఁజేయఁ గలుగుటకేమి, భగవద్భక్తి ప్రబోధింపనేమి యిట్టి యన్నివిషయములకును నాటకమువంటి సులభమార్గము వేఱొక్కటి గానరాదు. కావున నాంధ్రలోకమునకే కాక ప్రపంచమున కంతకును నాటకప్రదర్శనము మేలుగూర్చునట్లు వేఱొదియు మేలుగూర్పఁజాలదని చెప్పనగును. పూర్వ


రాజుల చరిత్రములేమి, పూర్వికుల యాచారవ్యవహారములేమి, పూర్వికుల సమృద్ధి ప్రతిభలేమి, ప్రజలకుఁ జక్కఁగఁ జిత్రించి చూపఁగల ఫలకము నాటకమేయని ఘంటాఘోషముగఁ జెప్పఁదగియున్నది. కావున నాటకములు ప్రజలకు నీతి గఱపునట్టివిగా నుండవలయును. అందలి నాయకులు సత్యవాదులుగను, న్యాయమార్గావలంబులుగను, ధర్మసంస్థాపకులుగను, నధర్మోన్మూలకులుగను, దుష్టశిక్షకులుగను శిష్టరక్షకులుగను స్వార్థత్యాగులుగను దేశోద్ధరణ తత్పరులుగను నుండునట్లు నాటకకవులు చిత్రింపవలయును. నాటకకథా సంవిధానమునందును నీగుణములు లెస్సగ ద్యోతకములగుచుండిన నెంతయు బాగు. అట్లుగాక యే యుద్యానవనములలోననో, యే యుత్సవములలోననో నాయకుఁడు నాయికను జూచుటయు, నంతలోడనే వారల కొండొరులపై మోహ ముదయించుటయు, నంత వారికిఁ బునర్దర్శనమేని సంభవింపక విరహము గలుగుటయు, నప్పట్టున వారు చంద్రమందానిలముల దూఱుటయు, నేవిదూషకుఁడో, యే చేటియో వారలను గూర్చుటయు నను నింతవట్టు విషయములే నాటకములలోని కెక్కఁ జేసినయెడల నెట్టి లాభమును బొందఁజాలము. నాయకుఁడు నిజముగ దుర్మార్గుఁడే యైనను వారివలన నెవ్వియేని జనులు నేర్చుకొనఁదగిన యంశములున్న యెడలఁ గవులు నిరంకుశులైనదానిచేత సాధ్యమైనంతవఱకు నట్టినాయకుల దుర్మార్గములను సన్మార్గములుగ మార్చి చిత్రించును వారి సన్మార్గము లావంతయు వీడక ప్రజలకుఁ జిత్రించి చూపవలయును. అట్లుకదా రోమునగరాధిపతియగు జూలీసు సీజరను నాతఁడు నిశ్చయముగ నత్యాశ గలిగి స్వార్థపరుఁడే యైనను షేక్స్పియర్ కవిచంద్రుఁడాతనియెడ నుండిన కల్మషవస్తువులఁ గనఁబఱుపక యాతని యెడలఁ బ్రజలకెట్టి యసూయయుఁ బుట్టకుండునట్లు రచియించి వన్నె వెట్టియున్నాఁడు. అట్లే బొబ్బిలియుద్ధమప్పుడు తదంతఃపురాంగనలు పెండ్లికూఁతులయ్యును, గర్భిణులయ్యును, గన్యలయ్యును బతులచేతఁ గుత్తుక లుత్తరింపఁబడినట్లు దేశచరిత్రలు నుడువుచుండినను, శ్రీ వేంకటరాయశాస్త్రులవారు రచియించిన బొబ్బిలియుద్ధనాటకమున నీయంతఃపురాంగన లెల్లరును వీరపతివ్రతలై తమంతఁ దామే మనసార నగ్నిప్రవేశముఁ జేసి స్వర్గమునఁ దమపతులకు స్వాగతములు సమర్పింప నెదురుమాడఁ బోయినట్లు రచియింపఁబడియున్నది. దానంజేసి ప్రజలకు రంగారాయాదుల శౌర్యమును, వారి వీరపత్నుల పతిభక్తియు వెల్లడియయి మనస్సుల నూతనోత్సాహ మంకురించుచున్నది.

నాటకములు ప్రజాపరిస్థితికి మేలు గూర్చునట్టి విషయములు బోధించునట్టివై యుండవలయునుగాని వేఱువిధము లైనచో గుణ ముండదు. నాయకుని దుర్మార్గమువలనఁ బ్రజలు మేలందునట్టి పరిస్థితి గలుగునేని దానిని దప్పక తెలుపవలయును. "కంసుఁడు హింసయే పనిగాఁ బూని చేయుటంజేసి కడకుఁ దానే హింసింపఁబడెను. పరసతీమోహమునంజేసి రావణుఁడు హతుఁడయ్యెను. లోభబుద్ధియయి దుర్యోధనుఁడు చంపఁబడె"నను నిట్టివిషయము లెఱింగించుచోటె వారి దుండగములు ప్రజలకు లెస్సగఁ జిత్రించి చూపవలయును. కంసునిహింసాకరణము చూపక కృష్ణుని లీలలనియాతని కొంటెతనములఁ జూపుచు వానిసందునఁ గంసవధమును జూపినయెడల నెట్టినీతియుఁ దోఁపదు. అందుఁ గృష్ణుని కొంటెతనమే తెలిపినయట్లగును. నాయకుల దుండగములఁ జిత్రించుటలోనను గవులు యుక్తాయుక్తములు లెస్స విచారించి చేయవలయును. దుర్యోధనుని దుండగమేకదా యని యాతఁడు పతివ్రతాతిలకమగు ద్రౌపదీదేవిని సభ కీడ్చి తెప్పించి తమ్మునిచే నామె పుట్టము లొలిపించినది ప్రత్యక్షీకరింపరాదు. నీతి యున్నదని యవినీతు లెక్కువగనుండు నెట్టి యితివృత్తములును నాటకములుగ రచింపరాదు. గురుద్రోహముచేసి చంద్రుఁడు కళంకి యయ్యెనని 'తారాశశాంకము' నుడువుచున్నది. దీనిలో నెట్టినీతి యుండినను పల్లికి మాతైన గురుపత్నియగు తారయుఁ, బుత్రతుల్యుఁడగు చంద్రుఁడును నొండొరులు వలచిరని నీతికి వెలితియైన విషయము చూపి దానిచేతఁ జంద్రుఁడు కళంకి యయ్యెనన్న నీతి గ్రహింపఁజేయుట కొండను త్రవ్వి యెలుకను బట్టుట వంటిది. 'అహల్యాసంక్రందనీయము' నట్టిదే యగును.

కవులు తాము రచించు నాటకములలో నౌచిత్యముదెస మిగుల జాగరూకులై చూపుంచి యుండవలయును. పైనఁ జెప్పినశాస్త్రులవారి యధ్యక్షోపన్యాసమునందే, "ఈ సులభరూపకం పుటలలో నౌచిత్యము అసలంటుచున్నది. రాజును మంత్రియు, రాజు,మంత్రిని ఓరీ యనక మానరు. రాణికూఁతురు నిండుగుస్తృత రాణియమాత్యసత్తముని ఓరీ యనకమానదు. క్షత్రియచక్రవర్తి ఘనసంపైన తురకబీబీని ఉంచుకొనక మానఁడు. ఆయుత్కృట సుకృతమునకు ఫలముగా


"త్రిభిర్మాసై స్త్రిభిర్వర్షై స్త్రిభిఃపక్షై స్త్రిభిర్దినైః
అత్యుత్కటైః పుణ్యపాపై రిహైవ ఫల మశ్నుతే"

అను మహాదాశీఃప్రభావమున బీబికా గర్భశుక్తిముక్తామణీభూత నిజారసపుత్రునిచేత రణరంగంబునం బ్రాణముం గోల్పోకమానఁడు. అంతటితోఁ జంద్రవంశపరిపాలనము అస్తమింపక మానదాయెను. ఆసేతు వింధ్యము ఆంధ్రాదిలోకము అంధతామిస్రలోకము కాకమానదాయెను. ఇట్టి యనౌచిత్యపుఁ జెట్టలను తొట్టలోలుకనే దిట్టపండితులు నెట్టివై వవలయును" అని చెప్పియున్నవారు. ఈ తుదివిషయము శ్రీ శాస్త్రులవారు "రామరాజు" నాటకముపైఁ దీసినదెబ్బ యని యానాటకము చదివియో చూచియో యుండు నెల్లరును నెఱుఁగఁగలవారు. అరయఁగా దేశచరిత్రములలో నెందును లేని రామరాజుయొక్క యీ విపరీత వ్యభిచారప్రవృత్తి మేల తెలుపవలసివచ్చెను. అవలఁ బితృహత్యచేసి తినని పఠాణీకిఁ బిచ్చిరయొత్తి, తత్పాతకము మత్తు తల కెక్కఁ, దనవలచిన కాంత నాషాబీని జంపిఝైచెను. అంతలో శాస్త్రీ హత్యకుఁ గందుచ నొడలు తెలిసి యాయుంతివల విరహ మార్వక యాత్మహత్యతోఁ బిత్స్స





శ్రీ రామదాసు కట్టించిన మంటపము




భద్రాచలయాత్రకై రాజమహేంద్రవరమున పడవలెక్కుట



శ్రీ రామగిరి గ్రామము పెద్దకొండపై రామాలయము శిలము




పర్ణశాల దేవాలయము




పట్టాభిషేకమంటపము (అసంపూర్ణనిర్మాణము)



సీతను రావణుడు రథమున కొనిపోయిన అనవాళ్లు



పాపికొండలు



పర్ణశాల-సీతాదేవి

దుఃఖమె

చ్చినక

లేమటం

వరా,"

నే "యారక

దైవము

ష్టు తనపైఁ బెట్టు

ట్టిది మనుష్యులకు

నాటకమునఁ బ్రకృతి

యా కాని కవి నాయకుని సర్వ

పంచావర్ష్యప్రాయునిఁగా నొనర్చుట

హత్యయు, స్త్రీహత్యయుఁ గలిగించిన కిల్బిషమును బోఁగడిగికొనెను. ఆహాహా! ఈతఁడు తనవలపులాఁడితో వీరస్వర్గమునఁ గలిసికొనియుండు నేమో కదా. ఈ వీరస్వర్గము యుద్ధమరణము నొందినవా రుండు నా వీరస్వర్గమునకంటె వేఱుగ నాత్మహత్యలును, స్త్రీహత్యలును, పితృహత్యలును నొనర్చినవారికని, బ్రహ్మసృష్టికిఁ బ్రతిసృష్టి యొనరించిన విశ్వామిత్రసృష్టిలోని త్రిశంకుస్వర్గమునకుఁ దోడుగ నేర్పడిన యింకొక్క వీరస్వర్గమై యుండునేమో. ఈకథ నీతి రామరాజు వ్యభిచరించిన దానం జేసి వచ్చెనని యో, కాక మఱేట్టిదో, తెలియరాదు. కవులు దేశాభివృద్ధి గలుగునట్టి విషయములు చెప్పి దేశాభ్యుదయమునకుఁ దోడ్పడ గావలయును. విక్కలి పేరును చెంపును వహించియుండిన రాజ్యము లట్టిస్థితి కెట్లు రా గలిగెనో తెలిపిన బాగు గాని యట్టి రాజ్యముల వినాశ మెట్లుగింపరాదు. దానిచేత నెట్టి ప్రయోజనమును గలుగదు. నాటకమందలి యితివృత్త మెంతవఱకుఁ దోఁచినఁ బ్రేక్షకులమదికి విసుగు పుట్టింపకుండునో యట్లుండిన బాగు గాని శ్రవ్యకావ్యములంగువలె మూఁడునాల్గు తరములకథ యొక్కటే రాత్రి ప్రవర్తించునట్లు రచింపరాదు. ఆంధ్రకవితాపితామహుఁడగు నల్లసాని పెద్దనామాత్యుని మనుచరిత్రములోని మూఁడుతరముల కథలను మూఁడు రూపకములుగ రచియించిన నెంతబాగుగ నుండును. "దశావతారచరిత్ర" మనునాటకమును నిట్టిదియే యగును. అట్టిది మనోహరక చిత్రపటప్రదర్శన మే యగును గాని నాటకప్రదర్శనమని యనిపించుకొనదు.

రంగస్థలమున యుద్ధము, ముద్దిడుకొనుట, చంపుట మున్నగు నిట్టి యంశములు చూపరాదని సంస్కృతమున లాక్షణికులు నిషే[illegible] లిందుఁ బొంన్నవారు. సాధారణముగ నాటకములలో నభిన[illegible]రయుదురుగాక. కాండ్రుగాని, యోధులుగాని కారు. నాటక[illegible] [illegible] జూపునట్లు రచియించిన[illegible]

"(ఆయుధ ప్రహారమున గొట్టి) ఓరీ దొంగా, చెప్పరా. చెప్పరా. రతనమును బొదుగునెడఁ జేరుచెక్కిన యీయుంగరము నీ కెక్కడనుండి వచ్చినదిరా.

మానిసి—(భయమును నటించుచు) సాములారా! దయనే యుండు. నే నిటువంటిపనికిఁ బోయెడివాఁడను గాను.

మొదటివాఁడు—ఓరీ, నీవు మంచి వాఁడవని యెంచి యేలినవారు నీకు దానము పుచ్చుకొమ్మని యిచ్చినారేమోగదరా.

మానిసి—ఇప్పుడు నేను మనవి చేసికొనుదాని వినుండు. నేను శక్రావతారతీర్థమునకు దాపున నుండెడి జాలరివాఁడను."

తె

"కావలివాండ్రు—(కొట్టి) ఓరేయ్. ఓరిదొంగా. శెప్పరా. శెప్పరా. రతనాల కట్టులోన యేలినవోరి పేరుశెక్కిన యీవుంగరం నీకెక్కడ నోకే దొరికింది.

దలవంపులు గలిగింపకుండుట లగ్గు. అట్టియెడల ధూర్తులగు పురుషులు గొంగలు చూడవచ్చిన యంవకత్తెలఁ జూచి నవ్వుటలును, గొక్కరించుటలును మున్నగు గుండగము లనేకములు సంభవించును. కొందఱు నాటకశాలలలోఁ బ్రేక్షకస్థానమునుండి నాటక మెంత బాగుగ నుండినను సద్దానిని జెఱచుటకైయే వచ్చుచుందురు. ఇఁక నట్టివారికి నిట్టివియు నొదవునేని వచింపవలసినదే లేదు. కాఁబట్టి కవులు రంగస్థలమున నిట్టి శయనాగారపుఁ జేష్టలు సంభవింపనట్లు రచింపవలయును.

రంగస్థలమున నొకరినొకరు చంపుకొనుటయుఁ జూపరాదు. ఒకప్పుడు తిరుపతిపురమున నుండియుండిన "శ్రీనివాసవిలాససభ" యను నొక నాటకసమాజమునఁ బ్రహ్లాదచరిత్ర మాడునపుడు నృసింహమూర్తి భూమికను ధరించిన యాతనికి శరీరము పెరుఁగ నాతఁడు హిరణ్యకశిపు భూమికను ధరించిన యాతనిమీఁదికి లేచెను. వెంటనే హిరణ్యకశిపు (పాత్రధారి) నాటకశాలవీడి ప్రాణములు దక్కించుకొని నింటికిఁ బరువిడవలసివచ్చెను. "నాటకశిరోమణి" యని కర్ణాటకదేశమున నెల్లరెడలను ఖ్యాతిగనిన కీర్తిశేషులైన శ్రీమాన్ మైసూరు వరదాచార్యులవారు "విష్ణులీల" యను నాటకమున హిరణ్యకశిపు భూమికను ధరించువారు. తత్సమాజమువారు హిరణ్యకశిపువధను ప్రదర్శింపఁ బోవునపుడు ప్రేక్షకులలో నృసింహపాత్ర కర్తియెకము హర్తిధారులు గాని యునవాను.

[illegible] 3. ఎఱు—శేఁడా! గోముమీఁజిన యాముశేనుఁగుతో సాము చేసి మోముఁ జించి గీమునకుం దెచ్చియున్నాను.

4. ఎఱు—ఒడయఁడా! సంగడికార్లతోఁ బొంగిపోవం గని దొంగవలె లొంగియుండిన సింగము మోముపై నొంగడి గప్పి చెంగించియున్నాను.

5. ఎఱు—ఎకిమీఁడా! త్రుళ్లిపడుచుఁ గ్రేళ్లుఱుకు లేళ్ల గమి కాళ్లుపట్టి వేళ్లు వాటికి త్రాళ్లఁ గట్టియున్నాను.

ఈ పాత్రలను గవిపండిత వర్యులకంటె మిన్నలుగ సృజియించి నాఁడు. పాత్రోచితవేషము లాని యీపాత్రలు శుద్ధాంధ్రకవిత్వము రంగమున వెలువరించినచో రసభంగముగ నుండదా. గొప్ప పండితులకే యొక్కొక్కప్పుడు శుద్ధాంధ్రము దురవగాహముగ నుండ నెల్లవిధముల వారును జేరియుండు ప్రేక్షకు లిట్టిభావ వినఁగనే యది యేరాక్షసభాషయో యని బిక్కమొగము లిడికొనరా. పాత్రలకు వేషము లెట్లుచితరీతి నుండవలయునో యట్లే భాషయుఁ దత్తదుచితరీతిని నుండవలదా. రసజ్ఞు లరయుదురుగాక.

ఆంధ్రనాటక పితామహుఁడని వాసికెక్కిన కీర్తిశేషులైన శ్రీమాన్ ధర్మవరము కృష్ణమాచార్యులవారు రచియించిన 'విషాదసారంగధర' నాటకమునఁ దలవరులమాట లెంత రసవంతములో యారయుఁడు.—

సంకీర్ణసంకరులు ౨౧

౧౭	ఆవృత్తుడు	ఉగ్రస్త్రీకి బ్రాహ్మణునివలనఁ గలిగినవాఁడు	
౧౮	ఆభీరుఁడు	అంబష్ఠస్త్రీకి బ్రాహ్మణుని వలనఁ బుట్టినవాఁడు	
౧౯	ధిగ్వణుఁడు	ఆయోగవస్త్రీకి బ్రాహ్మణుని వలనఁ బుట్టినవాఁడు	౧. చర్మములచేఁ జేయుపనులు చేయుట, ౨. ఉపవనాదులలో వసించుట.
౨౦	పుక్కసుఁడు	శూద్రస్త్రీకి నిషాదుని వలనఁ బుట్టినవాఁడు	కలుగులు త్రవ్వి యెలుకలు మొదలగువానిని బట్టుకొనుట; శైలాదుల వసించుట.
౨౧	కుక్కుటకుఁడు	నిషాదస్త్రీకి శూద్రుని వలనఁ బుట్టినవాఁడు	
౨౨	శ్వపాకుఁడు	ఉగ్రకులస్త్రీకి క్షత్రియుని వలనఁ బుట్టినవాఁడు	పైనఁ జెప్పిన చండాలవృత్తు లన్నియు వీనికిని జెప్పఁబడినవి.
౨౩	వేణుఁడు	అంబష్ఠస్త్రీకి వైదేహకపురుషుని వలనఁ బుట్టినవాఁడు	వాద్యభాండములను (డోళ్లు, రమడోళ్లు, తాషాలు మున్నగువానిని) వాయించుట.
౨౪	భూర్జకంటకుఁడు	బ్రాహ్మణస్త్రీకి ఉపనయనాది సంస్కారములు లేని బ్రాహ్మణుని వలనఁ బుట్టినవాఁడు	
౨౫	నటుఁడు లేక కరణుఁడు	రాచస్త్రీకి ఉపనయనాదులు లేని క్షత్రియుని వలనఁ బుట్టినవాఁడు	
౨౬	సుధన్వాచార్యుఁడు లేక సాత్వతుఁడు	వైశ్యస్త్రీకి ఉపనయనాదులు లేని వైశ్యునివలనఁ బుట్టినవాఁడు	
౨౭	సైరింధ్రుఁడు	ఆయోగవస్త్రీకి దస్యునివలనఁ బుట్టినవాఁడు	వలలు పన్ని మృగములను బట్టుట, తల దువ్వుట, ఒడలు పిసుకుట, ఉచ్ఛిష్టభక్షణము.
౨౮	మైత్రేయకుఁడు	ఆయోగవస్త్రీకి వైదేహకుని వలనఁ బుట్టినవాఁడు	సూర్యోదయమున గంట వాయించుట, మధుర భాషణము.
౨౯	మార్గవుఁడు, లేక కైవర్తుఁడు	ఆయోగవస్త్రీకి నిషాదునివలనఁ బుట్టినవాఁడు	ఓడలపని.
౩౦	కారావరుఁడు	వైదేహకస్త్రీకి నిషాదునివలనఁ బుట్టినవాఁడు	చర్మపుపని.
౩౧	పాండుసోపాకుఁడు	వైదేహకస్త్రీకి చండాలుని వలనఁ గలిగినవాఁడు	వెదురు బేరము.
౩౨	ఆహిండకుఁడు	వైదేహకస్త్రీకి నిషాదునివలనఁ గలిగినవాఁడు	
౩౩	సోపాకుఁడు	పుక్కసస్త్రీకిని చండాలునికిని బుట్టినవాఁడు	వధశిక్ష విధింపఁబడినవారిని వధించుట.
౩౪	అంత్యావసాయి	నిషాదస్త్రీకిని చండాలునకును బుట్టినవాఁడు	శ్మశానవాసము.
౩౫	ఆంధ్రుఁడు	కారావరస్త్రీకి వైదేహకునివలనఁ గల్గినవాఁడు	గ్రామముల వెలుపల నుండెడివాఁడు.
౩౬	మేదుఁడు	నిషాదస్త్రీకిని వైదేహకునికిని బుట్టినవాఁడు	గ్రామముల వెలుపల నుండెడివాఁడు.

పూర్వకవీశ్వరులు తమకాలములందలి ప్రపంచపరిస్థితులను సయితము నాటకములలోఁ జిత్రించుచుండిరి. దీనికి ముద్రారాక్షస మృచ్ఛకటికములే తార్కాణములు. సామాన్యముగ నప్పటి నాటకములలోఁ జిత్రలేఖనమన్నకళ యభివర్ణితమై యున్నది. కాళిదాసును, భవభూతియు నీలలితకళను దమనాటకములలోని కెక్కఁజేసి యున్నారు. కాని మన యాంధ్రనాటకములలో నిట్టి చిత్రలేఖనమునకు మాఱుగఁ జెక్కింపు నవసరములు గల్పింపఁబడి జాబులు చొరఁబెట్టఁబడి యుండెడిని.

నాటకమున ముఖ్యాంగమగు పాత్రపోషణమునకుఁ బాత్రౌచిత్యమును, బాత్రభేదమును నెఱింగి తత్తదుచిత భాషాప్రయోగము చేయుట మెఱుఁగుగ నుండుననియు, నవ్విషయమున సంస్కృతకవుల పథము ననుసరించుటయే సమంజసమనియుఁ జెక్కురమనత్నై యున్నయది. నీచపాత్రలకును, నుత్తమపాత్రలకును దటాలున విభేద మెఱుంగఁజేసెడివి పాత్రోచిత వేషభాషలు. ఆహార్యాభినయమునకు సంబంధించిన పాత్రోచితవేషముతో మన కిక్కడ నక్కఱ లేదు. పాత్రోచిత వేషమూని యొక్క నీచపాత్ర రంగస్థలముఁ బ్రవేశించి గొప్పవైయాకరణులకన్న మేలగు విలక్షణభాష యాడునేని నాటకమున రసపోషణ మెంతవఱకు సొంపుగ నుండునో తజ్ఞు లారయుదురుగాక.

సంస్కృతంబున సంస్కృత ప్రాకృతాదిభాషలు పాత్రౌచిత్యము ననుసరించి వాడఁబడి యున్నవి. అట్లే యాంధ్రంబునను బాత్రౌచిత్యము ననుసరించి గ్రాంథికవ్యావహారిక గ్రామ్యంబులు వాడిన నెంతరసవంతముగ నుండదు. కాళిదాస మహాకవికృతమగు శాకుంతలమున నిట్టియొక పట్టునకు రెండువిధములైన యాంధ్రానువాదము లిందుఁ బొందింతు. వానిలోన నేది రసవత్తరమో ధీమంతు లరయుదురుగాక.

౧

"తలవరులు—(మానిసిని గొట్టి) ఓరీ దొంగా, చెప్పరా. చెప్పరా. రతనమును బొదుగునెడఁ బేరుచెక్కిన యీయుంగరము నీ కెక్కడనుండి వచ్చినదిరా.

మానిసి—(భయమును నటించుచు) సాములారా! దయసేయుండు. నే నిటువంటిపనికిఁ బోయెడివాఁడను గాను.

మొదటివాఁడు—ఓరీ, నీవు మంచి బాఁపఁడవని యెంచి యేలినవారు నీకు దానము పుచ్చుకొమ్మని యిచ్చినారేమోగదరా.

మానిసి—ఇప్పుడు నేను మనవి చేసికొనుదాని వినుండు. నేను శక్రావతారతీర్థమునకు దాపున నుండెడి జాలరివాఁడను."

౨

"కావలివాండ్రు—(కొట్టి) ఓరేయ్. ఓరిదొంగా. చెప్పరా. చెప్పరా. రతనాల కట్టులోన యేలినవోరి పేరుచెక్కిన యీవుంగరం నీకెక్కడ నోరె దొరికింది.

పురు—(భీతి నటించుచు) బాబులారా. నామీ ద్దయి సేండి. నా నిలాంటిపని సేసినోణ్ణి గానుండి.

కావలివారిలోఁ బ్రథముఁడు—మఱిగంటే నువ్వు మంచిబాఁపనయ్యావోరివని యేలినవోరు నీకు దానమిచ్చినారా యేంట్రా.

పురు—యినుండి మారాజా యినుండిమఱి. నానుండి శక్రావతారం రేవులో బదికేవోణ్ణి జాలరోణ్ణుండి."

రెండవవిధమున నగరమున నుండు కావలివాండ్రకును, నెక్కడనో పల్లెల నుండు జాలరివానికిని భాషయం దెట్టి భేదము చూపఁబడి యాయిరుదెఱఁగుల నీచపాత్రలలోని భేదము రసవంతముగ నెట్లు తెలుపఁబడెనో యారయనగును. మఱి తొలిదానియం దెల్ల సంభాషణమును నచ్చతెలుఁగుననే సాగినది. ఇట్లే కొండొక్క నాటకమున నడవులఁ దిరుగు వేఁటకాం డ్రచ్చతెలుఁగుననే గాక వృత్త్యనుప్రాస శబ్దాలంకారముఁ బోషించుచు నాలంకారికులవలె సంభాషించి యున్నారు.

"1. ఎఱు—ఏలికా! అంపందుఁ జిందులు ద్రొక్కుచు సందడి చేయుచున్న పంది గున్నను నేఁడు క్రిందఁ గెడపి ప్రమందించియున్నాను.

2. ఎఱు—సామీ! అత్తమిల్లు సత్తువగల కత్తిమెకము హత్తి కత్తిఁ గత్తిరించి యున్నాను.

3. ఎఱు—ఱేఁడా! గోముమీఱిన యామునేనుఁగుతో సాము చేసి మోముఁ జించి గీమునకుం దెచ్చియున్నాను.

4. ఎఱు—ఒడయఁడా! సంగడికార్లతోఁ బొంగిపోవం గని దొంగవలె లొంగియుండిన సింగము మోముపై గొంగడి గప్పి చెంగించి యున్నాను.

5. ఎఱు—ఎకిమీఁడా! త్రుళ్ళిపడుచుఁ గ్రేళ్ళుఱుకు లేళ్ళ గమి కాళ్ళుపట్టి వేళ్ళు విఱిక త్రాళ్ళఁ గట్టియున్నాను.

ఈ పాత్రలను గవిపండిత వర్యులకంటె మిన్నలుగ సృజియించినాఁడు. పాత్రోచితవేషము లూని యీపాత్రలు శుద్ధాంధ్రకవిత్వము రంగమున వెలువరించినచో రసభంగముగ నుండదా. గొప్ప పండితులకే యొక్కొక్కప్పుడు శుద్ధాంధ్రము దురవగాహముగ నుండ నెల్లవిధముల వారును జేరియుండు ప్రేక్షకు లిట్టిభాష వినఁగనే యది యేరాక్షస భాషయో యని బిక్కమొగము లిడికొనరా. పాత్రలకు వేషము లెట్లుచితరీతి నుండవలయునో యట్లే భాషయుఁ దత్తదుచితరీతిని నుండవలదా. రసజ్ఞు లరయుదురుగాక.

ఆంధ్రనాటక పితామహుఁడని వాసికెక్కిన కీర్తిశేషులైన శ్రీమాన్ ధర్మవరము కృష్ణమాచార్యులవారు రచియించిన 'విషాదసారంగధర' నాటకమునఁ దలవరులమాట లెంత రసవంతములో యారయుఁడు.—

సంకీర్ణసంకరులు ౨౧

౧౭	ఆవృత్తుఁడు	ఉగ్రస్త్రీకి బ్రాహ్మణునివలనఁ గలిగినవాఁడు	
౧౮	ఆభీరుఁడు	అంబష్ఠస్త్రీకి బ్రాహ్మణుని వలనఁ బుట్టినవాఁడు	
౧౯	ధిగ్వణుఁడు	ఆయోగవస్త్రీకి బ్రాహ్మణుని వలనఁ బుట్టినవాఁడు	౧. చర్మములచేఁ జేయుపనులు చేయుట, ౨. ఉపవనాదులలో వసించు.
౨౦	పుక్కసుఁడు	శూద్రస్త్రీకి నిషాదుని వలనఁ బుట్టిన వాఁడు	కలుగులు త్రవ్వి యెలుకలు మొదలగువానిని బట్టుకొనుట; శైలాదుల వసించుట.
౨౧	కుక్కుటకుఁడు	నిషాదస్త్రీకి శూద్రుని వలనఁ బుట్టిన వాఁడు	
౨౨	శ్వపాకుఁడు	ఉగ్రకులపుస్త్రీకి క్షత్రియుని వలనఁ బుట్టినవాఁడు	పైనఁ జెప్పిన చండాలవృత్తు లన్నియు వీనికిని జెప్పఁబడినవి.
౨౩	వేణుఁడు	అంబష్ఠస్త్రీకి వైదేహకపురుషుని వలనఁ బుట్టినవాఁడు	వాద్యభాండములను (డోళ్లు, రమ్‌డోళ్లు, తాషాలు మున్నగువానిని) వాయించుట.
౨౪	భూర్జకంటకుఁడు	బ్రాహ్మణస్త్రీకి ఉపనయనాది సంస్కారములు లేని బ్రాహ్మణుని వలనఁ బుట్టినవాఁడు	
౨౫	నటుఁడు లేక కరణుఁడు	రాచస్త్రీకి ఉపనయనాదులు లేని క్షత్రియుని వలనఁ బుట్టిన వాఁడు	
౨౬	సుధన్వాచార్యుఁడు లేక సాత్వతుఁడు	వైశ్యస్త్రీకి ఉపనయనాదులు లేని వైశ్యునివలనఁ బుట్టినవాఁడు	
౨౭	సైరింధ్రుఁడు	ఆయోగవస్త్రీకి దస్యునివలనఁ బుట్టిన వాఁడు	వలలు పన్ని మృగములను బట్టుట, తల దువ్వుట, ఒడలు పిసుకుట, ఉచ్ఛిష్టభక్షణము.
౨౮	మైత్రేయకుఁడు	ఆయోగవస్త్రీకి వైదేహకుని వలనఁ బుట్టినవాఁడు	సూర్యోదయమున గంట వాయించుట, మధుర భాషణము.
౨౯	మార్గవుఁడు, లేక కైవర్తుఁడు	ఆయోగవస్త్రీకి నిషాదునివలనఁ బుట్టిన వాఁడు	ఓడలపని.
౩౦	కారావరుఁడు	వైదేహకస్త్రీకి నిషాదునివలనఁ బుట్టిన వాఁడు	చర్మపుపని.
౩౧	పాండుసోపాకుఁడు	వైదేహకస్త్రీకి చండాలుని వలనఁ గలిగినవాఁడు	వెదురుబేరము.
౩౨	ఆహిండకుఁడు	వైదేహకస్త్రీకి నిషాదునివలనఁ గలిగిన వాఁడు	
౩౩	సోపాకుఁడు	పుక్కసస్త్రీకిని చండాలునికిని బుట్టిన వాఁడు	వధశిక్ష విధింపఁబడినవారిని వధించుట.
౩౪	అంత్యావసాయి	నిషాదస్త్రీకిని చండాలునకును బుట్టినవాఁడు	శ్మశానవాసము.
౩౫	అంధ్రుఁడు	కారావరస్త్రీకి వైదేహకునివలనఁ గల్గినవాఁడు	గ్రామముల వెలుపల నుండెడివాఁడు.
౩౬	మేదుఁడు	నిషాదస్త్రీకిని వైదేహకునికిని బుట్టిన వాఁడు	గ్రామముల వెలుపల నుండెడివాఁడు.

పద్మనాభ ప్రభావము

(మదీయాంధ్ర భవిష్యత్పర్వములోనిది)

మల్లాది సూర్యనారాయణశాస్త్రి గారు

జనమేజయుఁడు—

ఒకనాఁ డాప్తగురుప్రధానతతితో నోడ్డోలగం బుండి య
య్యకలంకం బగుభారతంబు హరివంశాఖ్యానముం బ్రీతితో
సకలంబుల్ వినుపించునట్టి ముని వైశంపాయనుం జూచి పు
ణ్యకథాగోష్ఠికి డెంద మానపడ విన్నాణంబుగా నిట్లనెన్.

కమలనాభుం డెంతకాలంబు వారాశి-నీరంబులో యోగనిద్ర నుండు?
కాలకారణుఁ డాతఁ డాలీల నేలొకో-పవళించు మరల నెప్పటికి లేచు?
లేచి వెండియు నాత్మలీల నెవ్విధి బహు-చిత్ర చరాచర సృష్టి చేయు?
ఎదఱు బ్రహ్మలై రింతకుఁ బుష్కరం-బున నెట్లు పొడమిరి మునులు సురలు?
సకలభూతప్రపంచంబు సమయునపుడు-పరమపూరుషుఁ డాతఁ డెప్పగిది నుండు?
అనెడి నాసంశయము లెల్ల నణఁగఁ గరుణఁ-బద్మనాభప్రభావం బుపన్యసింపు.

అన నత్తాపసుఁ డిట్లు పల్కెన్ జననాథా! బ్రహ్మజిజ్ఞాస మీ
ఘనవంశంబున కుగ్గుపా లగుటచేఁ గాంక్షించి తీ విట్లు పా
వననారాయణ కీర్తి కీర్తనము నీప్రశ్నాళి కారూఢ బో
ధనిరూఢాత్ములు గాక యన్యులు సమాధానంబు లీ నేర్తురే?

ఏనను బాదరాయణ మహాముని సద్గురుఁ డాగమాంత వి
ద్యానిధి నాకుఁ జెప్పినవిధంబున, నాదిపురాణ మర్మ వి
జ్ఞానధనాదితేయ మునిచంద్రపరంపర దెల్పినట్టి చం
దానఁ బరాత్మ తత్త్వము యథామతి నీకు నుపన్యసించెదన్.

...ఆపురుషోత్తముఁడు మహాభూత వివిధభౌతికజాతంబు సంహరింప నభిలషించి సప్తమూర్తియగు విభావసుండై ప్రచండ దీప్తిగభస్తిచయంబులఁ జతుర్దశభువన సర్గంబు నిశ్శేషంబుగ భస్మంబు గావించి ప్రచండమారుతుండై దానినంతను దన యందు లీనంబు గావించి యా మాహోగ్రతేజోరూపం బుపసంహరించి నష్టార్కపవనాకాశంబై సకలశూన్యంబైన యాసూక్ష్మంబునఁ దానొక్కరుండ యద్వితీయుండై పరంజ్యోతియై వెలుంగుచు నాత్మమాయాప్రభూతంబు క్షీరనీకాశ మధురంబునగు దివ్యతోయంబున నేకార్ణవసంజ్ఞితంబైన జలౌఘంబు గల్పించి యందుఁ బౌరాణరూపం బాశ్రయించి పవ్వళించి యోగనిద్ర నానందించుచుండు.

అత్యద్భుతం బైనయట్టి యేకార్ణవ-విధి యిట్టి దని చూపువిధియు లేదు
అమ్మహాయోగీంద్రుఁ డాశ్రయించినయట్టి-యోగంబుఁ జూచు వేఱొండు లేదు
ఎంతకాలం బాతఁ డెందుల కట్ల ని-ద్రించునో బోధించు దిక్కు లేదు
ఎవ్వఁ డాయోగీంద్రుఁ డేమి యోగం బది-యంచుఁ దెల్పెడుదారి యైన లేదు
ఏమి చెప్పుదు రాజేంద్ర! యేక మద్వి-తీయ మవ్యక్తము నఖండ తేజమైన
యాపరబ్రహ్మ మాయోగ మవ్విలాస-మాతఁ డేకాక తెలియంగ నన్యుఁ డేడి?

అనుపమ యోగయజ్ఞమున కగ్నులు ఋత్విజు లాగమంబులుం
దనర నిజాంతరంగమునఁ దత్పరమాత్ముఁడు యజ్ఞకర్త యై
యనితరవేద్యరూపమున నట్టు లనేకయుగంబు లాజలం
బున శయనించి యుండు నని పూర్వులు చెప్పఁగ విందు భూవరా!

ప్రలయం బొందిన యాజగంబు తనగర్భంబందు లీనంబుగా
జలజాక్షుం డటు పవ్వళించినతఱిన్ సర్వంసహాతీర్థయా
త్రలు సాగించు చిరాయురున్నతుఁడు మార్కండేయుఁ డక్షీణ ని
ర్మలపుణ్యాంచిత దివ్యయోగబల నిర్వ్యాపన్న నైజాకృతిన్.

ఆపరమేశ్వరోదరగతాఖిలతీర్థము లాడి చూడి యా
త్రాపరితుష్టచిత్తుఁ డయి క్రమ్మఱి సన్ముఖమార్గగామి యై
వే పయి వచ్చి యెల్లెడలఁ బెల్లగు చీఁకటిగ్రేటు నాటి చూ
పే పఱి క్రిందఁ గూలఁ బడియెన్ భయసంభ్రమవిహ్వలాంగుఁ డై.

ఆయేకార్ణవ మట్లు చొచ్చి యతఁ డాహా స్వప్నమా భ్రాంతియా
మాయావేశమ? యేమివింత యిది? నిర్మర్యాద గాఢాంధకా
రాయత్తం బయి లోకమి ట్లనిలచంద్రాదిత్య తారాదులం
బాయం గారణ మేమి? యేమిగతి యీపై నాకు జీవింపఁగన్?

ధరణీభాగము గానరాదు గిరిబృందం బంతరించెన్ లతా
తరుగుల్మాదులు లేవు జంతుపతిశబ్దం బేని లే దీదశాం
తరముం జొచ్చి జగంబు చేడ్పడుట సత్యం బౌనె? కాకున్న దు
స్తరలోకాంతరమో యదంచు బహు చింతామోహ నిర్మగ్నుఁ డై.

అరయఁగలేక సత్య మపు డాపద దాఁట నుపాయశూన్యుఁ డై
మరణము నిశ్చయించుకొని మానస మాతఁడు నూలుకొల్పి యీ
శ్వర భజనంబు సల్పి హిమశైలనిభంబును గోటిసూర్యభా
స్వరమును నీలమేఘ సదృశం బగు తత్పురుషోత్త మాకృతిన్.

దనగతి

ఘనపట

జేసి యు

ఇదియొక

మద నలరి

జదురుడ

కొదవునో

ఆలోకాం

కాలాత్మ

జేలా

దక్షిణ ని

మూ

శ్రీయా

కనుఁగొని యంతఁ డెవ్వఁడని కన్గొనఁ జేరఁగఁ బోయి యజ్జనా
ర్దనువదనానిలంబు వడిఁ దజ్జఠరంబును వెండి చొచ్చి ని
ద్రను గని మేలుకాంచినవిధంబునఁ దన్నుఁ దలంచి తొంటి యో
జను జగతీతలాటనము సల్పఁగ వెల్వడి యల్లనల్లనన్.

హరియుదరంబులోని విపినాంబుధిశైలనగీనదంబు ల
ధ్వరములు నాశ్రమధర్మపరతంత్రము జాతిచతుష్టయంబుఁ దా
నరసి యనంతకాల మచలాంతము గానక యొంత కేని నే
సరి తెనచొచ్చినట్టి గతిచాలున వెల్వడి వచ్చి వెండియున్.

మును పడినట్టి యబ్ధిఁ బడి మున్గుచుఁ దేలుచు నీఁదు లాడుచున్
దనగతి యట్లు లోటఁ బరితాపము నొందుచు నంత ముందటన్
ఘనవటశాఖశాఖల నొకానొకయాకునఁ బవ్వళించి యుం
డిన యుదయార్క తేజు నొకడింభకుఁ గన్గొని కౌతుకంబునన్.

ఇదయొక వేలువింత మును పీవటవృక్షము చూడలేదు నా
మది నలరించు సీరివిసమానుఁడు బాలుఁడు లేఁడుగాని యేఁ
జదురుఁడ నొక్క యీశిశువు సన్నిధిఁ జేరగ నిట్టిమేలు నా
కొదవునొకో? యటంచు వగ నూర్చుచు నమ్ముని తల్లడిల్లుడున్.

ఆలోకాంతకుఁ డా జగన్నిలయుఁ డా యాదిత్య నీకాశుఁ డా
కాలాత్ముం డగు చిన్ని బాలకుఁడు, మార్కండేయ! వత్సా! భయం
బేలా నీ కిటు రమ్ము ధీరుఁడవు గావే? యైన నియ్యబ్ధిలోఁ
జాలా డస్సితి వెంతకష్ట మని యాశ్వాసించె నమ్మౌనియున్.

విని యాపల్కులు కోపగించి యెవఁడో వీఁ డిట్లు పేరెత్తి న
న్ననుమానింపక పల్కె నాతపసు నాయాయుస్సుఁ దేజస్సునుం
గనఁ డౌరా! నిజ మిమ్మహత్త్మునకుఁ బోఁగాలంబు దాపించెఁ బే
ర్కొనె నే నన్నిటు లాపతామహుఁడు రుద్రుం డచ్యుతుం డెన్నఁడేన్?

అమ్మహేశులు నన్ను దీర్ఘాయు వనుచుఁ-బిలిచెదరుగాని పేరెత్తి పిలుచువారె?
యిట్లు నన్నవమానింప నిక్కుమారుఁ-డేను ఘోరశిరుండ నా నెఱుఁగఁడేమొ!

అనుటయుఁ జిన్ననవ్వు నగి యవ్వటశాయి, కుమార! నేన నీ
జనకుఁడ నొజ్జ దైవమును సర్వము, నీపిత పుత్రకాంక్ష ము
న్ననఘ తపంబు చేయ నమితాయువుఁ బావకతేజు నిన్ను న
మ్ముని కిడినాఁడఁ గావునన పోకడ దాఁటితి వీలయంబునన్.

వైదిక కవులు

పెండ్యాల వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రి గారు

శ్రుతిః. నమ ఋషిభ్యో మంత్రకృద్భ్యో మంత్రపతిభ్యః
మా మామృషయో మంత్రకృతో మంత్రపతయః పరాదుః
మాహ మృషీన్ మంత్రకృతో మంత్రపతీన్ పరాదాం.
—తైత్తిరీయారణ్యకే చతుర్థ ప్రపాఠకః.

"వైదికకవులు" అనువ్యాసము వైదిక నియోగి కవి చర్చకాదనియు, నాకావివాదముతోఁ బనిలేదనియు, వేదముఁ జెప్పిన కవులని నాతాత్పర్యమనియు విన్నవించుచున్నాఁడను.

"అపౌరుషేయ" వేదమునకుఁ గవు లేమని యొక సందేహము తిరిగి బాధించుచున్నది. కాని, వేదమునందే "మంత్రకృత్తులు, మంత్రపతులు" నను రెండువిధములగు మును లున్నారు. ఆవేదవాక్యముఁ జూడుఁడు:

"నమ ఋషిభ్యో మంత్రకృద్భ్యో మంత్రపతిభ్యః."

తా. మంత్రములఁ జేసినట్టియు, సంప్రదాయ ప్రవృత్తిచే మంత్రములఁ గాపాడినట్టియు ఋషీశ్వరులకొఱకు నమస్కారమగుఁగాక.

"మా మామృషయో మంత్రకృతో మంత్రపతయః పరాదుః."

తా. నన్నామంత్రములఁ జేసినట్టియు, మంత్రములఁ గాపాడినట్టియు ఋషు లనుగ్రహింతురు గాక.

"మాహ మృషీన్ మంత్రకృతో మంత్రపతీన్ పరాదాం."

తా. నేనాఋషులను మఱపక గౌరవించుచుందును.

ఈమంత్రమునకు భాష్యముఁ జేయునపుడు "విద్యారణ్యుల"వారి కపౌరుషేయ వేదముఁ జేయుట యేమని సందేహముదోఁచి యిట్లు సమర్థించుకొనిరి. యుగాంతమందంతర్హితమైన వేదములను తపస్సుంజేసి భగవదనుగ్రహముచేఁ బొంది సేతిహాసములతో లోకములోఁ జెప్పిన వారు మంత్రకృత్తులనియు, ఆమంత్రములను సాంప్రదాయములతోఁ గాపాడినవారు మంత్రపతులనియు ఆరణ్యక భాష్యమునం జెప్పియున్నారు. వ్యవధిలేనందున నాచర్యను విపులముగా వ్రాయలేదు కాని వేదములో మంత్రములకు ఋషులు వేఱుగాను, "కాండలు" లేక "మండలము"లకు ఋషులు వేఱుగాను కలరనియు. మంత్ర ఋషులు భాస్కరరామాయణములోని "కుమార రుద్రదేవుఁడు, మల్లికార్జున భట్టు" మొదలగువారివలెఁ దుల్యులనియు, "మండల, (లేక) కాండ" ఋషులు "భాస్కర" మహాకవివలెఁ దుల్యులనియుఁ, బ్రస్తుతకాలమునందుండు వాఙ్మయములో "విలేఖరి, పత్రికాధిపతుల"వలెఁ దుల్యులుగా మంత్రద్రష్ట కాండద్రష్టలుందురనియు మనవిచేయుచు నీచర్చను ముగించుచున్నాను.

ఆర్యులారా! మన దురదృష్టవశమునఁ వేదవాఙ్మయమును మహారత్ననిధిని చూడక, పరిశీలింపక, దాని ముందు పాషాణసదృశమగు నిదరవాఙ్మయమును శోధింపుచు మన మతనైతిక చారిత్రకాదులలో నితరులచే ననుమానింపఁబడుచున్నా మని చెప్పినందులకు క్షమింపుఁడు. మన ప్రాచీనుల విజ్ఞానము విశేషముగా వేదవాఙ్మయమునఁ గలదు.

ఆర్యుల వాణిజ్యవిశేషములు, వ్యవసాయ పరిజ్ఞానము, వాస్తుశాస్త్ర పరిజ్ఞానము, భూగోళఖగోళ శోధన, వైద్యపరిజ్ఞానము, సూక్ష్మక్రిమిశోధనాదికము మొదలగు ప్రకృతిశాస్త్ర పరిజ్ఞానవిశేషములు వేదవాఙ్మయమును శోధించినకొలఁదియుఁ గాన్పించుచున్నవి. "కుక్కు" మొదలగు పాశ్చాత్యులవలె నుత్తరధ్రువ పరిశోధనకుఁ గడంగి విఫలులైనవారును, సఫలులైనవారును మన ఋషులలోఁ గలరు. "బోసు"వలె వృక్షశాస్త్ర పరిశోధనముఁ జేసి మనుష్యునియందుండు నవయవజీవాది పరికరము లావృక్షము

లలోఁగూడఁ గలవని కనుఁగొనిన మహర్షులు కలరు. రోగములు సూక్ష్మక్రిమిసముద్భూతము లనియు, నా క్రిములు మారణ మిట్లు చేయవలయు ననియు శోధించి చెప్పిన మహామునులు కలరు. వేయునేల? నేటి "ప్రాచ్య, పాశ్చాత్య" పరిశోధకులు లౌక్యక శాస్త్రముల కెంతెంతయో పరిశోధన మెట్లు చేయుచున్నారో వేదర్షులు నట్లుల శోధించి శోధించి వేదవాఙ్మయమున నిమిడిచి యున్నారు. ఇంతమాత్రమె కాదు: సాహిత్యమున కనుకూలములగు ఛందోఽలంకారాదికమును గూడ మహర్షులు వేదవాఙ్మయమున బాగుగఁ బ్రదర్శించియున్నారు. ఇట్టి మహోపకారము నా ఋషులు చేయుటచేతనే ద్విజులు నిత్యముఁ జేయు పిత్రుతర్పణముకంటె ముందుగ ఋషితర్పణముఁ జేయవలెనని ప్రాచీనులు ధర్మశాస్త్రములలో వ్రాసియున్నారు. నేటికిని పూర్వాచారపరులగు బ్రాహ్మణోత్తము లట్టుల ఋషితర్పణముఁ జేయుచున్నందులకు వారికిఁ గృతజ్ఞులము. కాని వా రెందుల కట్లు చేయుచున్నారో మాత్రము తెలియనందులకు విచారింపవలసి యున్నది.

అయ్యలారా! ఆర్యావర్తము, అందు పాంచాలము వేదవాఙ్మయమునకుఁ బుట్టినిల్లని తెల్పియు నుడువుచుంటిని. దేవదేశ మనఁబడు బ్రహ్మావర్తము నేటి పాంచాలాంతర్గతము. ఏనాఁడు "డాల్‌హౌసీ" ప్రభువు ఆవేదభూమి యగు పాంచాలమును "కోహినూరు" మాణిక్యముతోఁ గూడఁ బాశ్చాత్యాధీనముఁ జేసెనో, నాఁడే వేద వాఙ్మయము కూడఁ బాశ్చాత్య కరగతమైనదని తెలుపవలసియున్నది. డాల్‌హౌసీ పంజాబును క్రీ. శ. 1848 సం. ర ప్రాంతమున స్వవశముఁ జేసికొనెను. ఆవత్సరమే (1848) సామవేద సంహిత "లిప్‌జిక్" (జర్మనీ దేశములోనిది)లో ముద్రింపఁబడినది. 1850 సం. రమున "ఋక్సంహిత" ఆక్స్‌ఫర్డులోను, 1852 సం.రమున "శుక్లయజుస్సంహిత" బర్లిన్‌లోను, 1855 సం. రమున "అథర్వసంహిత" బర్లిన్‌లోను, 1871 సం.రము "కృష్ణయజుస్సంహిత" లిప్‌జిక్‌లోను ముద్రింపఁ బడినవి. ఇంతమాత్రమె కాదు. వేదానుక్రమణికలు, శిక్షలు, కల్పసూత్రములు మొదలగు వేదాంత గ్రంథములు భారతదేశమునుండి పాశ్చాత్యులు తమ సీమలకుఁ గొనిపోయి పరిశోధించి, భారతీయులకంటె ముందుగ ముద్రించి ప్రకటించుచుండుటయే కాక, భాషాంతరీకరించి మన విద్యారణ్యాదికముఁ బోసిరా యనుచున్నారు. మన దేశముననో, ఆ వేదవిద్యను బ్రాహ్మణులలోఁ గొందఱు మాత్రము నూటికి 99 మంది యర్థవిచారమును జేయక, పోకుంపఁగ మాత్రము నేరించి, బరోడా రాజ్యములోని "సంచార పుస్తక భాండాగారము"లతో సమానులై పొట్టను పోషించుకొనుటకుఁ దేశమున నిటనట నచటఁ దిరుగుచుఁ గాన్పించుచున్నారు.

పాశ్చాత్యుల వైశద్యమునకు మనము వారికిఁ గృతజ్ఞులము కావలసియున్నది. వారి భాషాంతరీకరణమె మన యాంగ్లవిద్యావంతులకు వేద స్వాతంత్ర్యమును దెలిసికొనుటకు మార్గదర్శక మగుచున్నది. సాయనభాష్యము కంటె "గ్రిఫిత్, యొగ్గహీంగ్, జిమ్మరు, మాక్సుముల్లరు" మొదలగువారి భాషాంతరీకరణములే మన వేద విశేషములఁ జెప్పుచున్నవి. కాని "భారతీయ సాంప్రదాయానభిజ్ఞులగుటచేఁ" బాశ్చాత్యుల భాషాంతరీకరణము పొరఁబాటులతోఁ గూడుకొని యున్నదని సాహసించి చెప్పుచున్నాఁడను. ఐరోపా అమెరికాలలోఁ గల వైదికగ్రంథ రాజములు కొన్ని పుట్టినిల్లగు మన దేశమునఁ గాన్పింపకున్నవి. కౌషీతకీ శ్రౌతసూత్రములకు "హార్వర్డు" (అమెరికాలోనిది)ను, అథర్వవేదము యొక్క "పైప్పలాద" శాఖకు "సిడ్నీ" (ఆస్ట్రేలియాలోనిది) యును నివాసమైనది. మహాయుద్ధమున నలిగి నశ్నగలిన దనుకొనిన జర్మనీ దేశము సంస్కృత మహాభారతము యొక్క మొదటి రెండుపర్వములను యుద్ధానంతరము ప్రకటించి యున్నది. "కోపెన్‌హేగన్"లో భారతానుక్రమణిక సిద్ధమైనది. తెనుఁగు దేశపు రాజగు కాటయవేముని శాకుంతలవ్యాఖ్య ౧౮ వ శతాబ్దారంభముననే "ఫ్రాంసు" దేశమునకును, పిమ్మట జర్మనీ యింగ్లండు దేశములకును వ్యాపించి "మోనియర్ విల్లియం"గారి యాంగ్ల వ్యాఖ్యానమునకుఁ గారణమైనది. పాశ్చాత్యుల యీమహాశ్రద్ధకు మన మాశ్చ

ర్యము నొందవలసియున్నది. ఈచరిత్ర నింతటితో ముగించి ప్రకృతాంశమునకు వచ్చెదను.

ఆర్యులారా! కవియన "జ్ఞాని" యని యర్థము. సామాన్యజనులకతీతమగు జ్ఞానమును పద్య, గద్య, గేయ రూపములతో లోకమున వెల్లడించినవాఁడు కవి. అట్టి మహాకవులు, సాధారణకవులు పెక్కు-వందలమంది వేద వాఙ్మయమును సృష్టించియున్నారు. ఆవాఙ్మయములో కొన్ని పద్యరూపకముగను, గద్యరూపకముగను, గేయ రూపకముగను మహర్షులు తమ యానసమాసప్రజ్ఞచే చూపియున్నారు. ఛందోబద్ధమై పాదవ్యవస్థ కలది ఋక్కు, గేయము, సామము. మిశ్రమము యజుస్సు. ఋగ్యజుస్సులతోఁ గూడియు, దానిపోలిక నివారముఁ జెప్పిన దథర్వము. దీని విశేషములు పూర్వమీమాంసా శాస్త్రమున విశేషముగాఁ గలవు. సమయము లేనందున నేఁటి భారతీయులకు మిక్కుటముగా మంత్రములయందక్కుయు వేదశాఖావిశేషములను విడచి వేదస్థ కవిత్వవిశేషములను మాత్రమే నుడువుచున్నాను.

ఒకటిగాని, పెక్కులు గాని ఋక్కులు, సామములు, యజుస్సులుఁ జెప్పినవాఁడు మంత్రద్రష్ట. అట్టి మంత్రములను ఏమంత్రి మందులకుఁ జెప్పఁబడెనో, దానిసాంప్రదాయము నొకగ్రంథముగా సమకూర్చినవాఁడు కాండర్షి, లేక మండలఋషి. ఋగ్వేదము 10 మండలములు కలది. అందు 1, 10 మండలములకు మండలఋషి కాన్పింపఁడు. తక్కిన తొమ్మిది మండలములకు విశ్వామిత్రాదు లధిపతులు.

ఇట్లే కృష్ణయజుర్వేదము 54 కాండలు కలది. ఆ కాండలకు ప్రజాపత్యాదులు 12 గురు కాండర్షులు. సామాథర్వవేదములకు కాండర్షులు కాన్పింపరు కాని మంత్రర్షులు 40 వఱకు సామవేదమునకు, 80 వఱకు అథర్వవేదమునకుఁ గాన్పించుచున్నారు. ఈ ఋషులలో ఖండకావ్యములఁ జెప్పినవారును, హాస్యరచనలఁ జేసినవారును, గేయములను రచించినవారును, ఈశ్వరప్రార్థనముఁ జేసినవారును, గజేంద్రునివలె నాపత్సమయమున నాపదుద్ధరణమునకై కామాదేవతలఁ బ్రార్థించినవారును కలరు. ఆ కవులు బ్రాహ్మణులుమాత్రమె కారు: అంబరీషాది క్షత్రియులు, విశ్వేదేవాదవైశ్యులు, అసురులు, నాగులు (ద్రావిడులు), స్త్రీలుకూడ కలరు. వారి మంత్రములను అక్షరసంఖ్యతోఁ గూడ పోకుండఁగ నానామంత్రసాంప్రదాయములతో జాగ్రత్తచేసి కాండర్షులు వినుతికెక్కిరి.

వారివారి కవిత్వవిశేషములను యజ్ఞదక్షతుప్రులం సంయోగించుట కొక్కొక్కఋషి యొక్కొక్క యుగమున "వ్యాస" బిరుదముఁగైకొని వేదభాగములఁ జేసియున్నాఁడు. అట్టివారిలో మంత్రపు కలరు. మొదటి వ్యాసుఁడు "స్వాయంభువ" మనువు. కడపటివాఁడు "కృష్ణుఁ" డను పేరుగల పారాశర్యవ్యాసుఁడు. వాల్మీకికూడ నొక వ్యాసుఁడే. వాల్మీకి, సామ్వేదీయులలో వాల్మీకి కొన్ని నామములను, సాంఖ్యాయన ఋగ్వేద శాఖాముఖములలో 11 ఋక్కులుగల 3 సూక్తములను, యజుర్వేదశాఖలలో నొకవాక్యమును మాత్రము చెప్పినట్లు గాన్పించును. కాని రామాయణ మహాభారతములను రచించుట చేతనె వారికి "వ్యాసత్వ" మబ్బినది. కాని లోకము కృష్ణద్వైపాయనుఁడే వేదభాగములఁ జేసినట్లు తలంచుట మాత్రమె మాశ్చర్యకరము. వేదర్షులలోఁ గొందఱికవిత్వవిశేషములను మాత్రము దిఙ్మాత్రముగా నుదాహరించి నావ్యాసము ముగింతును.

పరాశరుఁడు

ఈతఁడు ఋగ్వేద ప్రథమ మండలములో 41 ఋక్కులను మాత్రము చెప్పియున్నాఁడు. ఆ ఋక్కుల రచన పరాశరస్మృతిగాఁ బిమ్మట నొకపరాశరగోత్రికుఁడు వ్రాసియుండునని తలఁతును. పరాశరుని కవిత్వ మత్యంత మనోహరమై, యెక్కుడుపమేయమునకుఁ బెక్కు లుపమానములు చూపుచు, వాల్మీకికిని, బిమ్మట కాళిదాసునకును దారి చూపియుండునని తలఁతును. రెంటిని మాత్రము మాతని ఋక్కులఁ జూపుచున్నాఁడను.

విరాట్. సధార క్షేమ మోకోన రణ్వః యవో న పక్వః జేతా జనానాం ఋషిర్న స్తుభ్వా విక్షు ప్రశస్తో వాజీన ప్రీతో వయో దధాతి.

అ. (అగ్ని) క్షేమం=క్షేమమును; దధార=కలుగఁజేయుచున్నాఁడు; ఓకఃన=గృహామువలె; రణ్వః=సంతసపెట్టువాఁడు; యవఃన=యవధాన్యమువలె; పక్వః=భోగయోగ్యుఁడు; జనానాం=శత్రుజనులకు (ను); జేతా=జయించునట్టి; ఋషిఃన=ఋషివలె; స్తుభ్వా=స్తుతిఁజేయునట్టి; విక్షు=మనుష్యులలో; ప్రశస్తః=ప్రశస్తుఁడు; వాజీన=గుఱ్ఱమువలె; ప్రీతః సంతోషపెట్టి; (అగ్ని) వయః=అన్నమును; దధాతి=కలుగఁజేయునుగాక.

విరాట్. పుత్రో న జాతో రణ్వో దురోణే వాజీ న ప్రీతో విశో వితారీత్.

అ. పుత్రఃన=పుత్రునివలె; జాతః=పుట్టిన (యగ్ని); దురోణే=గృహమునందు; రణ్వః=సంతోషకరుఁడగుచున్నాఁడు; వాజీన=గుఱ్ఱమువలె; ప్రీతః=సంతోషకరుఁడగుచు; విశః=శత్రువులను; వితారీత్=అతిక్రమించుచున్నాఁడు.

ఈవిధమగ్ని స్తుతి ఖండకావ్యముగాఁ గాన్పించును.

శునశ్శేఫుఁడు

ఋ. కస్య నూనం కతమస్యామృతానాం మనామహే చారు దేవస్య నామ; కో నో మహ్యా అదితయే పునర్దాత్ పితరం చ దృశేయం మాతరం చ.

అ. అమృతానాం=దేవతలలో; కతమస్య=ఎట్టి; కస్య=ఏ; దేవస్య=దేవునియొక్క; చారునామ=శుభమగు నామమును; మనామహే=ఉచ్చరింతుము; కః=ఏ దేవుఁడు; (నన్ను) పునః=మరల; మహ్యై అదితయే=విస్తారమగు భూమికొఱకు; దాత్=ఇచ్చెను (పుట్టించెను); నూనం=నిజముగా; పితరం=తండ్రిని; మాతరం=తల్లిని; దృశేయం=చూచెదనా?

శునశ్శేఫుఁడు హరిశ్చంద్రుని యాగ యూపస్తంభమునకుఁ బశువుగాఁ గట్టఁబడి ప్రాణభీతిచే దేవునిఁ బ్రార్థించు ఋక్కు. ఈఋక్కు గజేంద్రమోక్షములోని—

శా. ఏరూపంబున దీని గెల్తు నిటమీఁ దేవేల్పుఁ జింతింతు నె
వ్వారిం జేరుదు నెవ్వఁడడ్డ మిఁక నివ్వారిప్రచారోత్తమున్
వారింపం దగువార లెవ్వ రఖిలవ్యాపార పారాయణుల్
లేరే మ్రొక్కెద దిక్కుమాలిన మొఱాలింపం బ్రపుణ్యాత్మకుల్.

అను పద్యమునకు మాతృకగాఁ గాన్పింపదా? ఇట్టిఋక్కులు పెక్కులు వేదమునఁ గలవు కాని వాని నుదాహరింప సమయ మిది కాదని మానితిని.

తెనుఁగులో హాస్యరసప్రధానపద్యములు పెక్కులు కలవు. వానిని సమకూర్పఁ బ్రయత్న మింకను మనము చేయుచుండుటలేదు. కాని కొంతవఱకు మాత్రము హాస్యరస ప్రధానములగు ఋక్కులను సమకూర్చి యున్నారు. అట్టి రెండుఋక్కులను మాత్రము వ్రాయుచున్నాఁడను:

భావయవ్యుఁడు

ఋ. ఆగధితా పరిగధితా, యా కశీకేవ జంగహే। దదాతి మహ్యం యాదురీ యాశూనాం భోజ్యాశతా.

తా. సంభోగార్హురాలును; మిక్కిలి ప్రీతితోఁ బరిగ్రహింపఁబడినదియు, బాలెంతయును ముంగిసవలె విడిచియుండక నోల్లనిదియునను వీర్యపుష్టిగల (రోమశ) నాకమితసౌఖ్యము నొసంగుచున్నది.

ఈమాత్రమును గర్భాదాన సమయమునందు ఋక్కును వినియెడి యోగ్యతనుభవించు వైదికులు ఋగాశీర్వచనముగాఁ జేయుట విచారకరము. ఇది భార్యను గూర్చి పలికినపలుకు వినోదముగా భావయవ్యుఁ డను రాజు హేళనముఁ జేయుఋక్కు.

దానికి (రోమశ) హేళనముగా నిట్లు సమాధాన మిచ్చెను:

ఋ. ఉపోప మే పరామృశ మా మే దభ్రాణి మన్యథాః; సర్వాహ మస్మి రోమశా గంధారీణా మివావికా.

తా. నేను ప్రౌఢను గాననియు, అసంపూర్ణ యౌవననియుఁ బలుకకుము: నన్ను తడవి చూడుము; నేను గాంధారదేశపు గొఱ్ఱెవలె రోమములు కలదాననై యుంటిని.

ఇట్టి హాస్య ప్రహాసకము లగు పద్యములు "శతపత్రేక్షణ మిత్రుని" మొదలగునవి తెనుఁగులోఁ గలవు. వాని నొక గ్రంథముగా సమకూర్చుట యావశ్యకము.

వేదములోని వచనభాగమును స్వల్పముగా నుదాహరించి నావ్యాసమును ముగించెదను.

ఋక్సామవేదములలో మాత్రము వచనము లేదు. తక్కిన వేద వాఙ్మయములలో విస్తారము వచన భాగము లుండును.

యజుర్వేద తాళకము

"అపశ్య మహా మేతాం త్వష్టనూర్త్య నిత్య పంచాక్షరా వాత్సాయనః సప్తకర్ణశ్చ ప్లాక్షిః."

అనుశ్రవిక ఏవ నౌ కశ్యప ఇతి. ఉభౌ వేదయితే | నహి శేక మివ మహామేరుం గన్తుం | అపశ్యే మహ మేత త్సూర్యమండలం పరి వర్తమానం | గార్గ్యః ప్రాణత్రాతః | గచ్ఛంతం మహామేరుం | ఏకం చాజ హాసం | భ్రాజపటరపతంగాని హనే | తిష్ఠ న్నాతప న్తి | తస్మా దిహ తప్తి తపాః.

తా. సంపర్కమిది—సూర్యమండలమును, మహామేరువు (ఉత్తర ధ్రువము)ను శోధించుటకు మువ్వురు ఋషులు ప్రయత్నించిరి. అందు నాత్స్యాయనుఁ డను సంపర్కణుఁడును, ప్లాక్షి యను సప్తకర్ణుఁడును (రెంటిని) కను గొన లేరైరి. కాని సూర్యుఁ డేమగంసులతో నుండుట మాత్రము చూచిరఁట.

(ఉత్తర సైబీరియాయం దేడుగంగులు మాయ సూర్యు లుద్భవించుచుందురని, వెలుఁగుగూడులు కలుగు ననియు భూగోళశాస్త్రమునం జదివియున్నాము.) గర్గుని వంశజుఁడగు ప్రాణత్రాతర్షి మాత్రము గిఱ్ఱునఁ దిరుగు సూర్యుని, పరిభ్రమించు మహామేరువు(ఉత్తరధ్రువము)ను జూచితినని చెప్పియున్నాఁడు.

పారాశర్య వ్యాసవాక్యము

"స హోవాచ వ్యాసః పారాశర్యః విద్యుద్వహ మే వాహం మృత్యు మైచ్ఛ మితి."

తా. "వ్యాసుఁడు పిడుగు వలె నేను వచ్చితిని అని చెప్పెను."

నే ననుటలో "ఆత్మావై పుత్రనామాసి" యను శ్రుతిచే శ్రీశుకుఁడై యుండును. శ్రీశుకులు వనములో వృత్తములఁ బ్రతిధ్వని కలుగఁజేసి, భూతమయుఁడై యంత ర్హితుఁ డగుట పురాణప్రసిద్ధము. అథర్వ వేదములోఁ బృథివీసూక్తమునం దిటులు కలదు. ఆసూక్తభావమే బంకిన్ చంద్ర ఛటర్జీయొక్క "సుజలాం సుఫలాం" అను గేయమునకు మాతృకయని తలఁతును.—

ఋ. జనం బిభ్రతీ బహుధా వివాచసం నానాధర్మాణం పృథివీ యథౌకసం | సహస్రం ధారా ద్రవిణస్య మే దుహాం ధ్రువేవ ధేను రనపస్ఫురంతీ.

తా. ఈభూమి పెక్కుభాషలను మాటలాడుచు, నానాధర్మములుఁ గల జనులను వారివారి స్థితుల కనుకూలముగా నుంచి గోవు పాల నిచ్చునటుల సహస్రవిధములుగా ధనము నిచ్చుచున్నది.

ఋ. యస్యాం సముద్ర ఉత సింధు రాపో యస్యా మన్నం కృష్టయః సంబభూవుః.

తా. ఏభూమియందు సముద్రములు, నదులు నుదకము నిచ్చుచున్నవో, వ్యవసాయముచే నేభూమియం దన్నము లభించుచున్నదో (అట్టి యీభూమి యానందదాయక మగుచున్నది).

ఋ. గిరయస్తే పర్వతా హిమవంతో రణ్యం తే పృథివీస్యో నామస్తు బభ్రుం కృష్ణాం రోహిణీం విశ్వరూపాం ధ్రువాం భూమిం పృథివీ మింద్రగుప్తాం అశీహతో అక్షతో ఒధ్యష్ఠాం పృథివీ మహత్.

తా. ఓభూమీ, నీయందుండు హిమవత్పర్వతములు, ఇతరపర్వతములు, అరణ్యము ఆనందము నిచ్చుఁగాక! పచ్చని యెఱ్ఱని నల్లని రంగులు గలిగిన క్షేత్రములు గలిగి పరమేశ్వరునిచే రక్షింపఁబడు భూమి యాజన్మాంతము నా కానంద మిడుఁగాక!

వలపు చెలమలు


శ్రీరంగం నారాయణబాబు (కవితా సమితి)

నవ వయస్సను వాన కందువనుబట్టి
విషయ వాంఛాకలుష పంక వీచికలను
భావశృంగాల ప్రవహించి ప్రణయహృదిని
మలినసలిలాల నామనఃస్థలిని బారలె.


దీర్ఘనిశ్వాస పవనాగ్ని దిశల జెరగి
మన వియోగనిదాఘాగమన సమయము
రాగ, వేగ, రాగాంబుపూరంబు లింకె.
తొలిసుఖస్మృతులను తడిచలియిసుకల

మనకు సహకారి యగుచు మన్మథుడు వెదకి
వాడి యలుగులగాడి త్రవ్వంగ, క్రొత్త
చెలమలేర్పడి తేటలౌ జలములూరె.
సలలితములైన యీతీపి వలపుచెలమ.

లందు తేరిన యవ్వి శ్రీచందనోప
మాను రాగ సుధాగంధిలామల ప్ర
సన్న పావనతో యముల్ సకియ, యివియు
నింకిపోవును నీవు గ్రహింపకున్న!







ఆంధ్రజన సంఘము, ఖరగపురము


ఆంధ్రయువజన సంఘము, ఖరగపురము



సాంఘిక కర్మకాండ సమస్యలు

HINDU RITUAL AND SOCIOLOGY

వల్లూరి సూర్యనారాయణరావు గారు



మన హైందవమతములో మతసంబంధమైన నిత్య నైమిత్తికకర్మలకును, సాంఘికాచారములకును, ఒండొంటితో సంబంధ ముండుటచేత మన సంఘమందు కాలానుసారముగ సంస్కరణములను చొప్పించుట మిక్కిలి కష్టమగుచున్నది. సంఘసంస్కరణ మనగానే తల కంటగించుకొను కొద్దిమంది పూర్వాచారపరాయణులుతప్ప, తక్కిన ప్రజలందరు కొద్దిగనో, గొప్పగనో కొన్ని సంస్కరణలు సంఘాభివృద్ధి కావశ్యకమని యభిప్రాయ పడుచున్నారు. మనకర్మకాండయు, సాంఘికధర్మములును సంస్కృతభాషలో నుండుటచేత జన సామాన్యములోని మూఢవిశ్వాసములు మన పూర్వశ్రుతిస్మృతులలో చెప్ప బడినసాంఘికనైతిక ధర్మములకుకూడ వ్యతిరేకముగను వని వారిని ఒప్పించుట మిగుల దుస్సాధ్యముగ నున్నది. వానిని తెలుగుటీకతో వ్రాయించి ప్రజలలో వెదజల్లిన యెడల ఈవిషయములలో ప్రవేశము గలిగి తరువాత విమర్శనకు గడంగెదరు. హేతువాదముతో కూడుకొనక మతవిశ్వాసము మీదనే యాధారపడిన కర్మకాండను, సాంఘికాచారములను పూర్వాచారచరిత్రమూలము ననే కాని మార్పించజాలము. పూర్వనాగరికతాభిమానులగు నిప్పటిశాస్త్రపండితులు తమయిచ్చకువచ్చిన కారికలను, భాష్యములను మాత్రమే ప్రజలయెదుట నుంచుచు తక్కినవన్నియు మరుగుపరుచుచున్నారు. వర్ణాశ్రమధర్మములు, అనులోమప్రతిలోమ వివాహములు, అంతర్వర్ణవివాహములు, భోజన ప్రతిభోజనములు, యువతీ వివాహములు, షోడశకర్మలు, వర్ణమిశ్రమములు, మాంసాహారము, మద్యపానము, విదేశయాత్ర, వితంతూద్వాహములు—ఈ మొదలగు ముఖ్యవిషయములలో నెట్లు ఆయాకాలములకు తగినట్లు మార్పులు కావించబడుచుండెనో విమర్శనా పూర్వకమగు గ్రంథములను వ్రాయుటకు సాహసించరు. అయిదువేల సంవత్సరములనుండి వ్రాయబడుచున్న మనవారి గ్రంథము లన్నియు పరమ ప్రమాణములనియు, సమానాధికారము గలవనియు, శ్రుతిస్మృతుల చేత నంగీకరింపబడినవి కూడ ప్రస్తుతాచారములకు వ్యతిరేకముగ నున్న త్యజింపబడవలెననియు, ఈయాచారములను మార్చుటకు ప్రయత్నించినయెడల, శాస్త్రములకు భంగకరమనియు నిట్లు స్వవచన విరోధముగ వాదించుచుందురు.

శాస్త్రచర్చ వదలివేసి సంఘసంస్కరణలను హేతువాదముమీద నిలువబెట్టుటకు మన దేశములో కొందరు ప్రముఖులు ప్రయత్నించిరి గాని కడచిన ఏబది సంవత్సరముల సాంఘికచరిత్రను బట్టి యీమార్గ మంతగా జయప్రదమైనట్లు కనుపడదు. నేనీమార్గమును నిరసించువాడను కాను గాని, సంఘమునుండి విడిపోయి, సంస్కరణలను బోధించువారి మాటలను జనులు పెడచెవిని బెట్టుట సహజము. పందొమ్మిదవ శతాబ్దములో బ్రహ్మసమాజము, ఆర్యసమాజము మొదలగు సాంఘిక విప్లవములుకూడ హైందవమత సూత్రములమీదనే ఆధారపడినవి. పై రెండుమతములు కూడ బొంబాయి, మద్రాసు, పశ్చిమోత్తర పరగణాలు, మధ్య పరగణాలు మొ॥ దేశవిభాగములలో జయప్రదము కాలేదు. మన [illegible]ంతమే దీనికి ముఖ్యకారణము. ఏవియో కొన్ని యా[illegible]ముల నవలంబించి యే కులములోనో చేరగలిగిన[illegible]రీశ్వరవాదులకైనను సంఘములో స్థానము కల[illegible]కమున కాటంకము లేదు; నైతిక సూత్రము

"నీరసము నీరసము మఱి నీరసంబు"

వల్లీ పూర్ణప్రజ్ఞాచార్యులు గారు

వసుధోత్తంససుకుట్టిమోపరితలవ్యాసక్త సౌవర్ణ చి
త్ర సరోజంబును గాంచి పాఱెదరు తత్ప్రాంతంబు, నాకారపుం
బసయే కాని యథార్థదృష్టి కది దివ్య దివ్య పద్మంబాకో?
రసమా? గంధమ? తేటులార! యిటు మీరాకల్ ప్రశంసింతురే.

రసికులరు మీరు, మీవలె-రస మానెడువారు మధుకరములారా! యీ
వసుమతిఁ గలరే, పై పై-మిసమిసలం గాంచి, యిటు భ్రమిసెతిరి, కానీ.

అరయరైతిరి పెద్ద యాడంబరమె కాని లే దిందు సారంపైన తావు లంచు
తలపోయ రయ్యో! పత్రములు డాబే కాని లేదు లోపలఁ బస లేశ మనుచు
కన రయ్యో! వర్ణసాంకర్యమే కాని, లోపల నున్న దెల్ల నభావ మనుచు
భావింపరైతిరి పైవిలాసమె కాని యన్వేష్య మిందు లే దసలె యనుచుఁ
దెలియఁజాలకపోతిరే తేటులార!-నీరసమె కాని రస మిందు నెగడ దంచుఁ
దెలివితో నిప్పుడేనియుఁ దిరిగిపొండు-జనులు మీరసికతను సంస్తవ మొనర్ప.

కనఁగ మీపూర్వజన్మవాసనలు దప్ప-స్వాప్నమే నీకు నితరవాసనలు కలవె?
ఏల యెఱుఁగకపోతిరి తేటులార-కొంచెమే నిది నిర్గంధకుసుమ మనుచు.

అర్థమార్గంబునం దేని యయ్యో! మీకుఁ-దెలియదయ్యెను గా మృగతృష్ణ యనుచుఁ
ద్వరగ దయచేయుఁడీ యింత తన్నుకొన్న-రసము పుట్టదు తేటులారా! యిఁ కిందు.
పూవుఁదేనెలతోడ బోసంబు లిడు వియద్వాహినీహేమాబ్జవనము లుండ
సంతతంబును మదాసారంబుఁ గురిపించు మత్తేభఘనగండభిత్తు లుండ
నిర్భరమకరంద నిర్నిద్రపుష్పగుచ్ఛోల్లసద్వల్లీమతల్లు లుండ
స్యందమానమరందబిందుమానసహార వరరసాల ప్రసవంబు లుండ
వీని నన్నింటి విడిచి యోవెఱ్ఱితేటు-లార! తగునొక్కొ మీర లీదారి మెలఁగ?
మానుఁడీ కిక్క-వేయి జన్మములకైన-రసము లవలేశమును గూడఁ బాసఁగ దిచట.

ఎఱిఁగియును నీరసం బని యిట్టు లేల-దానికడ నుంద్రు పక్షపాతమ్ముతోడఁ
బంతమున వీడి యిపుడైన బయలు దెడు-పొరఁబడితి రంద్రు మీగొప్ప పోదు దీన.
ఎపుడు రస ముప్పతిల్లునో యిం దటందు-రకట! యీదింపుఁగళ్లపు టాస యేల
రసము పుట్టదు పో దీన వ్రాసి యిత్తు-నీరసము నీరసము మఱి నీరసంబు.

ఒకసౌధోపరిసీమఁ జిత్రపటమం దొప్పారు పొందమ్మిఁ దా
నొకభృంగంబు భ్రమించి కంజ మని పో నూహింప వెన్వెంటఁ దేఁ
టికొలం బెల్లను బోయెఁ దేనియలఁ బోటీఁ గ్రోలఁ దన్మాంద్యముం
సుకవీంద్రుం డొకరుండు చూచి దయ నీసూటిఁ బ్రబోధించెడిన్.

కలరా—విషూచి

వేటూరి శంకరశాస్త్రి గారు, ఎ. యం., ఎ. సి.

కలరావ్యాధి భారతదేశమున ప్రాచీనకాలము నుండియు లేదని యు, ఇప్పటికి సుమారు నూరేండ్లక్రిందట పశ్చిమఖండవాసులు క్రొత్తగ నీవ్యాధిని కనుగొనిరనియు సామాన్యులే కాక కొందరు చరిత్రజ్ఞులుగూడ దలంచుచున్నారు. 1817 సంవత్సరమున 'జెస్సోర్' లోను, 1832, 1849, 1854, 1866 లో నింగ్లండులోను ఈవ్యాధి భయంకరరూపమున తనధాటిని జూపి, అనేకుల తనపొట్ట బెట్టుకొనెను. అప్పటి నుంచియే పాశ్చాత్యులు దీనినిగూర్చి యెక్కువగా పరిశోధనలు జరిపిరి. తుదకు 1883 లో 'కాచ్' అను జర్మను శాస్త్రవేత్త 'కామా' (,) రూపమునయుండు నొక సూక్ష్మజీవి కలరావ్యాధిని కలిగించుచున్నదని కనిపెట్టెను. అప్పటినుంచి యిప్పటివరకు నీవ్యాధి కారణము ఈ సూక్ష్మజీవిగానే తలంపబడుచున్నది.

ఈవ్యాధియొక్క కారణములు, లక్షణములు, నివారణములు ఈవిషయముల నటుంచనిచ్చి, 'కలరా పూర్వము భారతదేశమున గలదా' యను విషయమును మాత్రమే యిక్కడ చర్చింప నుద్దేశించినాను. వైద్యశాస్త్రచరిత్రము చక్కగా తెలిసికొనినచో, ఈవ్యాధి 1817 నాటిది గాదనియు, అంతకు పూర్వమే ప్రాగ్దేశవాసులు దీనిని గూర్చి పరిశోధనలు జరిపి, గుర్తించినారనియు తెలియగలదు. పూర్వమీవ్యాధిని ఇప్పటివలె 'కలరా', 'గొట్టాలమ్మ' మొదలగు పేళ్లతో పిలువలేదనియేకాని, ఇప్పటి కలరావ్యాధితో నిశ్చయముగా సరిపోల్పదగినటువంటి 'విషూచి' యనబడు నిట్టివ్యాధి కలదని ముందుచర్చను బట్టి తెలియగలదు. క్రీస్తుపుట్టుకకు పూర్వము 1000 సంవత్సరములకే 'విషూచి' అను పేరుతో నీవ్యాధి చరక, సుశ్రుతాది వైద్యగ్రంథము లందు విపులముగా నిదాన, రూప, లక్షణాదులతో వర్ణింపబడి యున్నది. చైనాదేశజులు క్రీ. పూ. 5-వ శతాబ్దిలో 'Ho-lovan' అను పేరుతోను, అరబిక్ వైద్యులు 'హైజా' యను పేరుతోను వ్యవహరించి యుండిరి. ఇప్పటికిని కొన్నిచోట్ల నీ వ్యాధి ని 'హైజా' యని పిలుచువాడుక గలదు. చరిత్రపరిశోధకులు కొందరు పూర్వపు విషూచి ఇప్పటి కలరాకు పోల్పదగునా యని సంకోచపడిరి. పూర్వమొకప్పుడు బౌద్ధసంఘమువారిసభయందు దీనిని గూర్చి చర్చ జరిగెనట. అందు అపరిశుభ్రమును, దుర్గంధయుక్తము నగు నీటిని త్రాగుటచేతను, అపక్వపదార్థముల నతిగా భుజించుటచేతను నీవ్యాధి కలుగుచున్నదని వారి గ్రంథములనుండి కొన్నియాధారముల జూపి నిశ్చయించిరట! మాగురువర్యులు దివంగతులగు గోపాలాచార్యులుగారుకూడ 'విషూచి' యనబడు వ్యాధి వేదకాలమున గూడ భారతవర్షమునగలదని ఋగ్వేదాదులనుండిగూడ కొన్ని యుదాహరణముల జూపియున్నారు. (చూ: వారి 'విషూచి' యను పుస్తకము.) పూర్వము విషూచి చెప్పబడియున్నను, ఇప్పటి కలరాకును, అప్పటి విషూచికిని గల సంబంధమే మన కిక్కడ చర్చనీయాంశము. ఈరెంటికి సంబంధము లేదని వేరువేరు వ్యాధులుగనే డాక్టరు మహేంద్రలాల్ సర్కారుగారు నిశ్చయించినారు. కాని తగు బలిష్ఠములగు నాధారము వారు చూపలేదు. డాక్టరు సర్కారుగారి యూహాప్రకారము కలరా, విషూచి వేరువేరువ్యాధులు కావనియు, ఒకేవ్యాధి నామాంతరములచే పిలువబడుచున్నదనియు తగు సాక్ష్యముతో నే నిక్కడ చూపబోవుచున్నాను. పైయూహకు నాధారముగా మన ప్రాచీన గ్రంథములందు గల యీక్రిందివిషయముల ముందు జూపుచున్నాను.—

"తం ద్వివిధ మామప్రదోష మాచక్షతే భిషజో విసూచికామలసంచ.
తత్ర విసూచికా మూర్ధ్వం చాధశ్చ ప్రవృత్తా మదోషాం యథోక్త
రూపాం విద్యాత్. తత్ర వాతః శూలానాహాంగమర్దముఖశోష
మూర్ఛా భ్రమాగ్ని వైషమ్య సిరాసంకోచన స్తంభనాని కరోతి.
పిత్తం పునః జ్వర మతిసార మన్తర్దాహతృష్ణామదభ్రమప్రలపనాని
శ్లేష్మాతు ఛర్ద్యరోచకావిపాక శీతజ్వరాలస్య గాత్ర గౌరవాణి."

(చరక—విమాన—ద్వితీయాధ్యాయః.)

"సూచీభిరివ గాత్రాణి తుదన్ సన్తిష్ఠతేఽనిలః,
యస్యాజీర్ణేన సా వైద్యై రుచ్యతేతి విసూచికా.
నతాం పరిమితాహారా లభన్తే విదితాగమాః,
మూఢాస్తా మజితాత్మానో లభన్తే కలుషాశయాః. [దాహః;
మూర్ఛాతిసారౌ వమథుః పిపాసా, శూలం భ్రమోద్వేష్టనజృంభ
వైవర్ణ్యకంపౌ హృదయే రుజశ్చ, భవంతి తస్యాం శిరసశ్చ భేదః;
యఃస్యావవన్తోష్ఠనఖాల్పసంజ్ఞో,వమ్యర్దితోఽభ్యంతర జాతనేత్రః."

(సుశ్రుత.ఉత్తర.)

"పీడ్యమానాహి వాతాద్యా యుగపత్తేన కోపితః,
ఆమే నాన్నేన దుష్టేన తదేవావిశ్య కుర్వతే;
విష్టం భయన్తోఽలసకం చ్యావయన్తో విసూచికాం,
అధరోత్తరమార్గాభ్యాం సహసైవాజితాత్మనః;

వివిక్త శ్వేదనోద్భేదై ర్వాయ్వాదిభ్యశ్శకోపతః,
సూచీభిరివిగాత్రాణి విధ్యతీతి విసూచికా;
తత్ర శూల భ్రమానాహ కంప స్తంభాదయోఽనిలాత్,
పిత్తా జ్జ్వరాతిసారాంతర్దాహతృట్ప్రలయాదయః;
కఫాచ్ఛర్ద్యంగగురుతావాక్సంగ ష్ఠీవనాదయః."

(వాగ్భట.సూత్ర.)

పైవిషయములనుబట్టి 'విషూచి'యనువ్యాధి అపక్వపదార్థముల నతిగాభుజించుటచేత వాతాదదోషములు ప్రకోపమునొంది,అజీర్ణము ప్రధానముగా గలిగి, ఊర్ధ్వాధోమార్గములనుండి వమన, విరేచనములు గలిగించు వ్యాధియని సామాన్యముగా తెలియుచున్నది గదా!

పాశ్చాత్యవైద్యపద్ధతి ప్రకారమును, ఆయుర్వేద వైద్యపద్ధతి ప్రకారమును 'కలరా, విషూచి' వీనియొక్క లక్షణాంగములను పోల్చి చూచినయెడల రెండును వేరువేరు వ్యాధులు కావని చదువరులే గుర్తింపగలుగుదురు: చూపుచున్నాను—చిత్తగింపుడు.

పాశ్చాత్య వైద్యపద్ధతి	ఆయుర్వేద వైద్యపద్ధతి
Cause:— Excess in eating, often of badly prepared or decomposing food.	"నతాం పరిమితాహారం లభంతే విదితాగమాః, మూఢాస్తా మజితాత్మానో లభంతే ఽసనలోలుపాః." (సు) (భా)
Prodromal or premonitory diarrhoea.	అజీర్ణ (సు) విపాక (చ)
FIRST STAGE or the stage of evacuation.	విసూచికాయా మూర్ధ్వం చాధశ్చ ప్రవృత్తిః. (చ)
Vomiting: first stomach contents, then rice water.	వమథు (భా) ఛర్ది (చ)
Purging: profuse and frequent.	అతిసార (భా)
Stool: foecal first, then rice water stool.	అతిమాత్రప్రలీనమల (చ)
Cramps and stabbing pain especially of calf muscles and those of feet, abdominal muscles less so.	సూచీభిరివగాత్రాణి తుదన్ (సు అంగమర్ద చ) ఉద్వేష్టన,హస్త పాదయోః(భా) ఖల్లీ(చ)హస్తాదౌ శిరమోటన రూపావేదనా (శి) అంగాదీనాం మోటనం 'ఖిలధరా' ఇతి లోకే (డ)
Thirst: Unquenchable	ముఖశోష(చ) తృష్ణా పిపాసా(భా) తృష్ణా (చ)
Prostration, sudden loss of strength, yawning.	జృంభన (భా) ఆలస్య (చ)
Gastrodynia.	శూల (చ)

SECOND STAGE the stage of collapse	తంద్రా (చ) సంస్తంభన (చ)
Nausea.	ఉత్క్లేశ (చ ద) ఉపస్థితంవమనమివ (భా)
Cramps.	ఖల్లీ (చ)
Failure of strength, complete lassitude.	విముక్తసంధి (భా)
Animal heat; superficial temperature reduced.	కంప (భా) శీతజ్వర (చ)
Rectal temperature: elevated sense of heat. Hyperthermic type fatal.	అంతర్దాహ (చ)
Circulation; heart pulse-imperceptible.	దాహ (భా) హృదయరుజా (భా) సిరాసంకోచన(చ)
Exeretions: urine; aneuria	మూత్రాఘాత (భా) ఆనాహ (చ)
Voice: Vox cholerica.	వాక్స్తంభ(వా) వాక్సంగ (వా)
Excessive rest-lessness, then apathy.	గ్లాని(భా) గాత్రగౌరవ (చ)అంగగురుతా (వా)
Perspiration: profuse; cold clammy skin.	ఘర్మ; స్వేద
Countenance: peculiar expression; pinched face.	వైవర్ణ్య (భా)
Eyes: sunk.	అంతఃప్రవిష్ట నేత్ర (భా)
Complexion: blue.	శ్యావవర్ణ (భా)
Doughiness of the skin of the abdomen.	కుక్షిరానహ్యతే(సు) ఆధ్మాన (చ)
Dulness of perception.	అల్పసంజ్ఞా
Common sensibility: dull.	భ్రమ (భా)(చ) మూర్ఛా (చ)
Appetite: anorexia.	అగ్నివైషమ్య (చ) అరోచక (చ)
Vision, Hearing } impaired	విసంజ్ఞతా (భా)
Taste	అరోచక (చ)
Integrity of consciousness.	విసంజ్ఞతా(భా) భ్రమ (భా) (చ)
The intellect: delusion.	మత్తతా, ప్రలాప(చ) ప్రల్లాప (వా)
Head ache	(శిరఃశూలం భా) శిరోరోగం (శి) శిరసః భేదః (సు)
Sleeplessness	అనిద్రా (భా)

THE THIRD STAGE
or the stage of reaction.

Cholera typhoid: surface warmer. Pulse; distinct urine; secreted temperature; febrile. Typhoid stage. — జ్వర (చ) (వా)

DEATH — మోహ తంద్రా (చ)
Coma and convulsion

CHOLERA SICCA
The patient dies of collapse without showing symptoms of vomiting or diarrhoea. "There is no, or very little diarrhoea and vomiting, collapse sets in so rapidly that the patient is quickly overpowered as by an overwhelming dose of some poison, and dies in a few hours, without purging or any attempt of reaction. At the postmortem examination, the rice water material so characteristic of cholera, though it may have not been avoided during life, is found in abundance in the bowels."

"నాధోయాతి నచాప్యూర్ధ్వ నాహారోనచపచ్యతే, కోష్ఠే ఒస్థితో లసోభూత స్తతో ఒలసకః స్మృతః." (కాశ్యప)

అలస = Idle

భుజించిన యాహారము జీర్ణింపక, ఊర్ధ్వాధోమార్గముల బయల్వెడలక అలసునివలె కోష్ఠమున నిలిచి యుండును. అది 'ఆమవిషము' గ పరిణమించి అసాధ్యము లగు లక్షణముల గలిగించి మనుజుని జంపును. దీనినే 'దండకాలసక' మనిరి. (చ)

Dyspnoea — మహాశ్వాసః; నిరుద్ధో మారుతో వాపి కుక్షావుపరిధావతి (సు)

Hiccough — హిక్కా (సు)

Belching — ఉద్గార (సు)

Tympanites — ఆధ్మాన, విష్టంభ (చ)

Cries of Pain — అత్యర్థం కూజతి (సు)

Retention of urine and faeces — వాతవర్చోనిరోధః (సు)

అలసక (Cholera Sicca); విషూచిక (Cholera Gravis): వీనియందు అసాధ్యలక్షణములు—

Blueness of teeth, lips and nails. Cyanosis. — దంతోష్ఠనఖశ్యావవర్ణం (భా)

Slightly conscious. — అల్పసంజ్ఞా

Eyes deeply sunk in the orbit. — అభ్యంతరయాతనేత్రః (మా

Loss of Consciousness. — మోహః

Weak Voice. — క్షామస్వర (భా)

Looseness of joints. — విముక్తసంధి (భా)

Cessation of stools entirely is a symptom of evil omen. — స్తంభ (సు)

[ఇందు ఈగుర్తు లుపయోగింపబడినవి:—(చ) చరకము; (సు) సుశ్రుతము; (భా) భావప్రకాశము; (శి) శివదాస; (డ) డల్హణాచార్య; (చ.ద.) చక్రదత్త; (వా) వాగ్భటము; (మా) మాధవ.[

పై లక్షణసామ్యమునుబట్టి కలరావ్యాధికిని, విషూచివ్యాధికిని భేదములేదని నిశ్చయింప సాధ్యమేకదా! భేదము:—ఆయుర్వేద గ్రంథములందు రోగలక్షణాదులు శ్లోకరూపమున నుండుటచేత సూత్రప్రాయముగా వ్యాఖ్యానావసరము లయియుండును. ఆంగ్లభాషయందు అట్లుగాక, విపులవివరణములతోడనే వర్ణింపబడి యుండును. ఇదే భేదము.

ఈవ్యాధికి 'విషూచి' యని పేరుగలుగుటకు ఈవిధముగా వ్యుత్పత్తులు చెప్పబడుచున్నవి:—

"విశేషేణ మృత్యుం సూచయతీతి విసూచీ." (శబ్దకల్పద్రుమము)

విశేషముగా మరణమును గల్గించునుగాన—విసూచి.

"విశేషేణ సూచీభిరివ తుద్యత ఇతి విసూచీ."

శరీరమంతయు సూదులచే పొడిచినట్లు బాధపెట్టునుగాన—విసూచి.

"విష్వక్ (సర్వతః) అఞ్చతీ (గచ్ఛతి)తి విషూచీ"

శీఘ్రముగ వ్యాపించునదిగాన—విషూచి.

ఈ పైవిషయములను బట్టి కలరా వ్యాధిని బహుప్రాచీనకాలమునాడే భారతీయులు కనుగొనిరనియు, పాశ్చాత్యులు నూతనముగ కనిపెట్టినది కాదనియు తెలియగలదు.*

* ఈవ్యాసము గిరీంద్రనాథముఖర్జీగారి "హిస్టరీ ఆఫ్ ఇండియన్ మెడిసిన్" గ్రంథము ననుసరించి వ్రాయబడినది.

సత్కవి

సోమంచి వాసుదేవరావు గారు

గంగాతరంగిణీ కల్లోల మాలికాడోలికా కేలికాలీలలందు
సనుపమ శరదాగమారంభ సంపూర్ణ పూర్ణిమాచంద్రికా స్ఫురణమందు
ఘనఘనాఘనకాలకలితసౌదామినీసుషమావిశేషవిస్ఫూర్తియందు
నానాసురభిదివ్యసూనరంజితవనీత్స్మోత్సలప్రకృతి సౌష్ఠవమునందు
బాలభానుమయూఖసౌభాగ్యలలిత పుష్కర రమావిలాస విస్ఫూర్తియందు
సత్కవి, భవన్మనోమానసౌక మసయ-మనితానంద పారశ్యమునఁ బొందు.

ప్రకృతి విచిత్రచిత్రము లభంగవిలాసమునన్ భవన్మనో
ముకురవినిర్మలస్థలిని బొల్పెసఁగన్ బ్రతిబింబితంబులై
ప్రకటవచోవిలేఖనిని భవ్యకృతి ప్రతిసేర నాత్మరూ
పకములు గాంచి విశ్వజనభావములన్ గరఁగించు సత్కవీ!

కలకంఠ కలరవంబు లెసంగుచోటఁ దేఁటులు ఝుంకృతిధ్వనుల్ సలుపుచోట
రాయంచకూఁతలు రాజించుచోట మాయూరి కేంకృతులు చెన్నారుచోట
సెలలచప్పుళ్లు పెంపలరారుచోట వీచిమృదురవములు చెలఁగుచోటఁ
జిగురుంగములసంజ జగజిగిఁ గనుచోటఁ బ్రసవకాండామోద మెసఁగుచోట
మంద పవమాన నటనముల్ మలయుచోట-లలితలతికాగృహంబు లింపొలయుచోట
సత్కవి, భవన్మనో మానసౌక మసయ-మనితానందలీల వాహ్యాళి నలుపు.

లలితకళాసుమంబుల విలాసమునన్ జరియించి తన్మరం
దలహరిఁ గావ్యశీధుసదనంబునఁ గూర్చియుఁ బ్రాణలేక లో
కులకు నొసంగి స్వార్థమును గోరక నెమ్మిఁ బరోపకారితన్
బొలుచు భవన్మనోమధుపముల్ నుతియింతు సతంబు సత్కవీ!


ఈశ్వరుని మహిమంబుఁ దా నెంతయేని- వెల్లడించెడు ప్రకృతిని వెల్లజనుల
కీవు దెలియంగఁ జేసెద వెపుడు సుకవి,-నిన్నపరసృష్టికర్తగా నేఁ దలంతు.

నీవపరసృష్టికర్తవు నీదువాక్కు- లాగమ సమానములు సుకీర్త్యంగనావి
లాసలాస్యకరములు నీ లలిత కృతులు- నిన్ను వినుతింపఁ దర మగునే కవీంద్ర!

ప్రేమపీయూష రససమన్వితము తావకీన హృదయాంబురుహము ప్రకృతివిధాన;
నిత్యుఁడ వచింత్యుఁడ వమేయ సత్యమూర్తి- వతులుఁడవు నీవు సుకవి, బ్రహ్మంబురీతి.

అతిగభీరంబు నిర్మలం బనుపమాన- కాంతివిభ్రాజితం బయి కవివతంస!
తావకీనమానస నది తనరుచుండు- నది కళాసస్య వితతుల నలరఁజేయు.

పూర్ణిమాచంద్ర చంద్రికా స్ఫురణ నలరు- గగనరమఁ బోలు నీమది కవివతంస!
భావసంతతు లందులోఁ బొలుచుచుండు- విమల గంగానదీతరంగములభాతి.







శ్రీ ఆనెం మల్లయ్యగారు











ఆరోగ్యరక్షణము

టి. రంగమన్నారుగారు, ఏ. యమ్., ఏ. సి. (భిషగ్వర)

శ్లో. నమామి ధన్వంతరి మాదిదేవం, సురాసురై ర్వందితపాదపద్మమ్;
లోకే జరారుగ్భయమృత్యునాశం,ధాతారమీశం వివిధౌషధీనామ్.

ఉ. తలతుఁ బ్రఫుల్లనేత్రు నిజదాససుమిత్రు సమంకగాత్రునిన్
బిలుతుఁ గృపాలవాలు నవనీతసుచేలుఁ గుచేలపాలునిన్
గొలుతు విహంగరాజవరఘోటకవాహు వినీలదేహు ని
స్తులతరభక్తిఁ బాపపరిశోషణు విష్ణుని ముద్దుకృష్ణునిన్.

క. చరకుని సుశ్రుతు వాగ్భటు
నిరుపమవైద్యాంబునిధుల నిశ్చలభక్తిన్
గరకమలయుగము ఫాలము
దరిఁ జేర్చి నుతింతుఁ జేర్పఁ దరి యత్నంబున్.

క. స్తుతమతి విలసద్విద్యా
యుతుఁడు వినిర్మలయశఃపయోనిధి లక్ష్మీ
పతి మద్గురువరు ననిశము
స్తుతియింతుఁ బ్రసిద్ధగరిమ సుస్థిరబుద్ధిన్.

"సర్వమన్యత్ పరిత్యజ్య శరీర మనుపాలయేత్;
త దభావేహి భావానాం సర్వాభావః శరీరిణామ్".

అందుచేత మానవజన్మమెత్తిన ప్రతివాడును దన శరీరారోగ్య రక్షణము పట్ల మిక్కిలి జాగరూకతతో బ్రవర్తింపవలెను. మరియు–

"ధర్మార్థకామమోక్షాణాం సాధనం యతః;

అతో రుగ్ణ్య స్తనుం రక్షే న్నరః". అను వచనప్రకారము ధర్మార్థకామమోక్షంబుల నీడేర్చుటకు పంచభూతాత్మకంబైన శరీరము ముఖ్య కారణము. అట్టిదానికి రోగములు రాకుండ గాపాడుకొనవలెను. అట్లు చేయకుండినయెడల బైపురుషార్థములు సిద్ధింపనేరవుగదా.

హిందువుల శాస్త్రము లనేకములందు శరీరారోగ్యవిధులను ఋషిచంద్రులు చెప్పియున్నారు. అం దాయుర్వేదమున నవి విపులముగ జెప్పబడియున్నవి. ఐనను నట్టిసూత్రరాజములను బరికించి యనుసరింప బ్రయత్నించువార లిపుడు మన దేశమునం దెంతయు జరుగదు. పాశ్చాత్య వ్యామోహమునం బడి తమశక్తి దా మెరుంగలేక హిందూవైద్యశాస్త్రమునందు రోగానుత్పాదనీయ సూత్రములు చెప్పియుండలేదను దురభిప్రాయమున నున్నవారలు మెండు. అట్టియభిప్రాయము కేవల మనాధారమైనది. ఈనాచిన్న వ్యాసమునందు శాస్త్రములందప్పటచ్చట నుండి కొన్నియారోగ్య రక్షణ విధులను చదువరుల నామూలాగ్రముగ శాస్త్రమును జదువ బ్రోత్సహించుదునను నమ్మకతో వ్రాయసాహసించుచున్నాడను.

ఆయుర్వేదమునకు బ్రధానసూత్రమగు "వ్యాధ్యుపసృష్టదేహానాం వ్యాధిపరిమోక్షః స్వస్థస్య రక్షణంచ"యను నుపదేశము భగవానుడగు శ్రీధన్వంతరి తనశిష్యకోటి కుపదేశించియున్నాడు. ప్రస్తుతాంశము స్వస్థరక్షణముగాన దాని నించుకంత యాలోచింతము.

"ఆచారా దాయు ర్లభ్యతే" యనెడు ఆచార్యవచనానుసరణముగ నాయువును బాలించుట కాచారమే ముఖ్యసాధనము. "ఆయురారోగ్య మైశ్వర్యం యశో లోకాంశ్చ శాశ్వతాన్" అని యాచారఫలము చెప్పబడినది. ఆచారమనగ ఆహారవిహారాదులయందు ఆరోగ్యమునకై ప్రతిదినము ప్రవర్తించందగు క్రమము.

స్వస్థుడనగా నెవడు? నీరోగి–సమమైన వాతాది దోషములు, జాఠరాగ్ని, ధాతువులు, మలములు క్రియలు గలవాడుగను, నిర్మలమైన యింద్రియసముదాయము గలవాడుగను, మనస్సుగలవాఁడుగను నుండవలెను. "బ్రాహ్మే ముహూర్త ఉత్తిష్ఠేత్ స్వస్థో రక్షార్థ మాయుషః" అనగా నీరోగి యైనవాడు సూర్యోదయమునకు రెండుగడియల పూర్వము ఆయుః పాలనార్థమై నిదురనుండి మేల్కొనవలెను.

పిదప మలమూత్రాది వేగములను విసర్జించి ప్రక్షాళనము చేసుకొని దంతధావనము చేయవలెను. మలవిసర్జనానంతర మెనిమిదిమారులును, మూత్రవిసర్జనానంతరము నాలుగుమారులును చల్లని నీటితో బుక్కిలించి ఉమ్మివేయవలెను.

దంతధావనము

"అపోథితాగ్రం ద్వౌకాలౌకషాయం కటుతిక్తకమ్;
భక్షయే దంతపవనం దంతమాంసా న్యబాధయన్."

అనగా ఉదయ సాయంతనములయందు వగరు, కారము, చేదుగా నుండు పుడకలలో నొకదానిని దుంచెవలెనమలి దంతమాంసములకు బాధలేకుండ దంతధావన మాచరించవలెను. మరియు సుశ్రుతుడు "ఏకైకం ఘర్షయే ద్దంతం" అని కూడ చెప్పియున్నాడు. బంగారు,

రెండి లేక రాగిరేకు, లేకపై పుడక బద్దతో నాలుకయందలి మలమును తొలగింపవలెను.

"తథాస్యమలవైరస్యం కంఠాస్యజిహ్వాస్యదంతజాః,
రుచివైశద్యలఘుతా భవంతి న భవంతి చ".

అని జిహ్వా నిర్లేఖనగణములు చెప్పబడియున్నవి. దంతధావనానంతరము పదునారుమారులు చల్లనినీటితో బుక్కిలించవలెను.

అభ్యంగము

అనగా తైలము పూసుకొనుట. "అభ్యంగ మాచరే న్నిత్యం" అనుటచే ప్రతిదినము చేయవలెనని అర్థమగుచున్నది, గాని యట్లుచేయుటకు సాధ్యము కానేరదు. అందుచే నథమమున వారమునకు రెండుసారులైనను తైలమును పూసుకొనందగు. ఆపూసుకొనుటలో–

"శిరశ్శ్రవణపాదేషు తం విశేషేణ శీలయేత్"

అని యుండుటచే తల, చెవులు, పాదముల క్రింద భాగము వీటి యందు విశేషముగ పూసుకొనవలెను. అభ్యంగగుణ మీవిధముగ జెప్పబడియున్నది:

"...సజరాశ్రమ వాతహా, దృష్టిప్రసాద పుష్ట్యాయుఃస్వప్న సుత్వక్త్వదార్ఢ్య కృత్."

ఉద్వర్తనము

అనగా పరిపుష్టచూర్ణములచే నలుగుపెట్టుకొనుట. శరీరదుర్గంధము, బరువు, చెయి కాళ్లు నచ్చుకొని పోవుట, దురద, శరీరము మీది మలము, అధికమగు చెమటవలన గల్గుదుర్గుణాదులు–ఇవన్నియు నలుగు పెట్టుకొనుటవల్ల నశించుచున్నవి.

స్నానము

ఉత్తమమైనది నదీస్నానము. తటాకస్నానము మధ్యమము. కూపస్నానము సామాన్యమైనది. భాండస్నానము వ్యర్థమైనది. నవరంధ్రసమన్వితమగు దేహము మిక్కిలి మలినమైనదిగదా! తద్ద్వారములగుండా అహర్నిశములు మలములు స్రవించుచుండును. స్నానము వలన అట్టి మలములు శుద్ధియగును. "ద్వౌకాలౌ ఉపస్పృశేత్" అనగా నుదయసాయంతనములందు రెండుసారులు దినమునకు స్నాన మాచరించ దగు. దిగంబరియైగాని, ఒక్కవస్త్రమును ధరించిగాని స్నాన మాచరించరాదు. మరియు నలసట తీరకమున్న స్నాన మాచరించుటగాని, స్నాన సమయమున జలమునందు మూత్రపురీషముల విడుచుటగాని, ఉమ్మి వేయుటగాని చేయరాదు.

"దీపనం వృష్య మాయుష్యం స్నాన మూర్జాబలప్రదమ్;
కండూమలశ్రమస్వేద తంద్రాతృడ్దాహపాప్మజిత్."

అని స్నానఫలము చెప్పబడియున్నది.

బలము

"బలాధిష్ఠానా మారోగ్యం తస్మాత్ బలం యత్నేన పాలయేత్."
ఆరోగ్యమునకు బలము పునాది వంటిది; అందుచే సర్వప్రయత్నముల చేతను బలమును పాలించవలెను. బలము సహజము, కాలజము, యుక్తిజము అని మూడు విధములు. సహజమనగా పుట్టుకతో వచ్చునది. వయస్సు, లేక శీతోష్ణాది కాలములవల్ల గలుగునది కాలజము. వ్యాయామాహార విహారముల యోగముచేత గల్గునది యుక్తిజము.

అందుచే నిక వ్యాయామము, ఆహారము వీట్లగూర్చి యాలోచింతము.

వ్యాయామము

"శరీరాయాసజననం కర్మ వ్యాయామ సంజ్ఞితమ్." శరీరమున కాయాసము కల్గించు పని వ్యాయామ మనబడును. మరియు నేపరిశ్రమము శరీరమునకు స్థిరత్వము కల్గించునో, బలమును వృద్ధిచేయునో అట్టి శరీరచేష్ట వ్యాయామ మనంబడును. దాని పరిమాణమును గుర్తెరిగి యాచరింపవలెను. వ్యాయామానంతరము సుఖముగా శరీరమును మర్దనచేసుకొనవలయును.

పదునారుసంవత్సరములకు లోబడిన బాలురు, డెబ్బదివత్సరములకు పైబడిన వృద్ధులు వ్యాయామ మాచరింప వగదు. హేమంత, శిశిర, వసంతములు వ్యాయామమునకుం దగుకాలములు. ఇతరకాలములందు తక్కువగ నాచరింపవలసియుండును. దేహపటుత్వము, కాంతి, స్థిరత్వము, అగ్నిదీపనము మొదలగు గుణములు కల్గును. శరీర స్థౌల్యమును బోగొట్టుటకు వ్యాయామము సాటి వేరొక్కటి లేదు. అన్నిటికన్న "ఆరోగ్యం చాపి పరమం వ్యాయామా దుపజాయతే।" అనుటచే జక్కని ఆరోగ్యముకూడ కల్గును. "ప్రాక్ శ్రమాత్ వ్యాయామవర్జీ స్యాత్" అనుటవల్ల శ్రమ కలుగకపూర్వమే దేహపరిశ్రమము విడువవలెను.

ఆహారము

"న రాగా న్నా ప్యవిజ్ఞానా దాహార ముపయోజయేత్,
పరీక్ష్య హిత మశ్నీయా ద్దేహో హ్యాహారసంభవః."

అనగా అపేక్షవలనగాని, అజ్ఞానమువలనగాని యే యాహారమును పుచ్చుకొనరాదు. దేహ మాహారమువలన బుట్టినది గనుక దానిని జక్కగా బరిశోధించి హితమైనదానిని దెలిసికొని భుజించవలెను. ఉదయసాయంతనములు రెండే భోజనసమయములు. ఒక జామునకు లోపల భుజించిన నజీర్ణము పుట్టును. రెండుజాములు మించిన బలక్షయమగును. దానంజేసి మొదటి జామునందు భుజింపగూడదు. రెండవజాము అతిక్రమించకపూర్వము భుజింపవలెను. చేతులు, కాళ్లు, ముఖము కడుగుకొనక, నోరు పుక్కిలించక, పండ్లతో జక్కగ నమల కుండ అన్నమునుగాని, మరి దేనినిగాని తినకూడదు. మరియు "నజాతు

భుక్తవాన్ ఖాదే న్మాత్రాం ఖాదేద్వ్యాబుభుక్షితః." అనగా భోజనము జేసినవెంటనే తిరిగి భుజింపరాదు ఆకలి కల్గినపుడుకూడ మితముగా హితమగు నాహారము భుజింపవలెననుమాట.

వర్జనీ యాహార మీరీతిగా జెప్పబడియున్నది.

"భోజనం తృణకేశాది దుష్ట ముష్ణీకృతం పునః,
శాకావరాన్నభూయిష్ఠ మత్యుష్ణలవణం త్యజేత్".

ఆహారపరిమాణము చెప్పవలెనన్నచో, ఉదరముయొక్క రెండుభాగములు అన్నముచేతను, ఒకభాగము ఉదకపానముచేతను నించి మిగతయొకభాగము వాతాదుల సంచారమునకు శేషముగ నుంచవలెను. భోజనానంతరము చల్లనినీటితో పన్నెండుమారులు పుక్కిలింపవలెను.

నిద్ర

సుఖము, దుఃఖము; పెంపు, కృశత్వము; బలము, దుర్బలత్వము; పుంస్త్వము, నపుంసకత్వము; తెలివి, తెలివిలేమి; బ్రతుకు, చావు–ఇవన్నియు నిద్రాధీనములై యున్నవి.

"తస్మాత్ హితాహితం స్వప్నం బుద్ధ్వా స్వప్యాత్ సుఖం బుధః" అందువలన బుద్ధిమంతుడగు వాడు నిద్రయొక్క హితాహితమును చక్కగా దెలిసి నిద్రింపవలెను. కాలము నతిక్రమించకుండ సాత్మ్యముగా రెండు లేక మూడుజాములు రాత్రియందు నిద్రింపవలెను. రాత్రులయందు దొకప్పుడు జాగరణము చేసినయెడల జాగరణ కాలములో సగకాలము ఉదయమునందు భుజింపకయే పరుండవలెను.

పాడుట, చదువుట, స్త్రీసంగమము, వ్యాయామము, దారి నడచుట–వీటిచే నలసినవారు, ఆహారము జీర్ణించుకొనలేనివారు, గాయములు, దెబ్బలు తగిలినవారు, బాలవృద్ధులు, బలహీనులు, అతిసారము కడుపు లేక రొమ్మునొప్పి వీటిచే బాధపడువారు, ఉన్మత్తులు, కృశులు హిక్కా–శ్వాసరోగులు, ఎత్తునుండి పడినవారు, కుపితులు, దుఃఖితులు, జాగరణము చేసినవారు, పగటినిద్ర యలవాటు గలవారు–వీరెల్లరు పగటినిద్ర కర్హులు. క్రొవ్వుచే స్థూలముగ నుండువారలు, కఫస్వభావులు, రోగులు, స్నిగ్ధమైన ఆహారమును సేవించువారు, దూషీవిషాదులచే బీడింపబడువారు పగటి యందెన్నడును నిద్రింపజనదు. గ్రీష్మకాలములో వాత వృద్ధియును, ఆదానకాల స్వభావమువలన అధిక రౌక్ష్యమును, నిద్రకు చాలకుండెడి స్వల్పరాత్రియును గల్గియుండుటవలన పగటినిద్ర ఎల్లరకు హితకరమైనది.

"దేహవృత్తౌ యథాహారః తథా స్వప్న స్సమాసతః–" అనగా, శరీరపోషణ యందెట్లాహారము ముఖ్యమై యున్నదో నిద్రయు నట్టిదిగానున్నది.

విహారము

ఐదుదినముల కొకసారి తలవెంట్రుకలు, మీసము, గోళ్లు వీటిని కత్తిరించవలెను. ఎల్లప్పుడు చక్కగ నుతికిన బట్టలు కట్టుకొనవలెను. సుగంధద్రవ్యములను పూసుకొనవలెను. నోటిలో నుంచుకొనవలెను. తలవెంట్రుకలు చక్కగా దువ్వుకొనవలెను. పెద్దలవలె వస్త్రాలంకారాదులను ధరింపవలెను. 'ఛత్రీ దండీ మాలీ ఉపానహాభ్యాం యుగమాత్ర దృక్ విచరేత్' అనగా–గొడుగు, కర్ర, పాదుకలు, జోళ్లు వీటిని ధరించి రెండుగజముల దూరము ముందునకు జూచి నడువవలెను. ఎదురుగాలి, అత్యధికమైనగాలి, ఎండ, మంచు వీటిని వర్జింపవలెను.

సభయందు ముఖమునకు చేయిచాటు లేకుండ ఆవలింత, తుమ్ము, హాస్యము వీనిని జేయరాదు. శుభ్రతలేని చింపిగుడ్డలు, ఎముకలు, ముండ్లు, అమేధ్యము, వెంట్రుకలు, పొట్టు, వంటకుప్ప, బూడిద, పుర్రెలు, స్నానము చేయుస్థలములు వీటిని విడువవలెను. గ్రామమున, పట్టణమున, దేవాలయమున, శ్మశానమున, నాల్గుత్రోవలు కలియుచోట, తటాకాదుల సమీపమందు, మార్గమునందు మూత్రపురీషాదివేగములను విడువరాదు. మరియు చాటులేని స్థలములయందు విడువకూడదు.

"నవేగాన్ ధారయే ద్ధీమాన్–" బుద్ధిమంతుడగువాడు మలమూత్రములు, శుక్రము, వాంతి, వాతము, తుమ్ము, ఎక్కిళ్లు, ఆవలింత, ఆకలి దప్పి, కన్నీరు, నిదుర, శ్వాసము ఈ వేగముల నాపఁజనదు. మరియు "ధారయేత్తు సదావేగాన్ రోగాదీనాం జితేంద్రియః." అని చెప్పియున్నారు. ఇంద్రియనిగ్రహులైన లోభము, శోకము, భయము, క్రోధము, మానము, నిర్లజ్జ, ఈర్ష్య, అత్యాశ, పరద్రవ్యాపేక్ష ఈ వేగముల నెల్లప్పుడు అణపవలెను.

"ప్రసంగాత్ గాత్రసంస్పర్శాత్ నిశ్వాసాత్ సహభోజనాత్,
ఏకశయ్యాసనాచ్చైవ వస్త్రమాల్యానులేపనాత్;
కుష్ఠం జ్వరశ్చ శోషశ్చ నేత్రాభిష్యంద ఏవచ,
ఔపసర్గికరోగాశ్చ సంక్రామంతి నరా న్నరమ్."

అనగా–దగ్గరగ మాటలాడుటవలనను, శరీరమునకు శరీరము తాకుటవలనను, ఊపిరివలనను, కలసి భోజనము చేయుటవలనను, ఒక్క–పక్కపై పరుండుటవలనను, ఒక ఆసనముమీద కూర్చుండుటవలనను ఒకరు ధరించిన వస్త్రములు, మాలలు, లేపములు ధరించుటవలనను కుష్ఠము, జ్వరము, క్షయము, నేత్రరోగము, స్త్రీరోగములు మొదలగు సంటువ్యాధులు మనుష్యునినుండి మనుష్యునకు వ్యాపించును. అందుచే నట్టివనులు మానవలెను.

కోపించువాని సమాధానపరచువాడుగ, భయపడువాని దిగులు తీర్చువాడుగ, దీనునియందు దయగలవాడుగ, "సర్వప్రాణిషు బంధుభూతః స్యాత్"–సర్వప్రాణులయందు బంధుభావము గలవాడుగ నుండవలెను. ఎల్లప్పుడును మంచినడవడిగల స్నేహితుని గపటరహితుడై సంపాదించుకొనవలెను. చెడుగొట్టులను దూరముగ వర్జింపవలెను.

మరియు—"న అనృతం బ్రూయాత్; న అన్యస్త్రియం అభిలషేత్, న అన్యశ్రియం; నవైరం రోచయేత్–" అనియు, "న మద్యద్యూతవేశ్యాప్రసంగరుచిః స్యాత్–" అనియు, "న పాపేపి పాపీస్యాత్–"

అనియు, "న పీడయే దింద్రియాణి న చైతా న్యతిలాలయేత్." అనియు, "సంపద్విపత్స్వే కమనాః హ్యేతావీక్ష్య త్ఘలేనతు" అనియు, "కాలే హితంమితం బ్రూయా దవిసంవాది పేశలమ్." అనియు ననేక సద్వృత్తనియమములు చెప్పియున్నారు.

మరియు "బ్రహ్మచర్య జ్ఞానదానమైత్రీ కారుణ్యహర్షోపేక్షా ప్రశమ పరశ్చస్యా దితి." అనగా బ్రహ్మచర్యము, జ్ఞానము, దానము, మైత్రి, కరుణ, సంతోషము వీటిచే ఆత్మప్రశాంతి గలుగవలెననియు మొదలగు ననేకవిషయములు చెప్పియున్నారు. మన శాస్త్రమున స్వస్థహితచికిత్స శరీరమునకు, మనస్సునకు రెంటికినిగూడ చెప్పియున్నారు. అందు మొదటివిధమగుచికిత్సనే నేనిట వ్రాసితిని. రెండవది వ్రాయుటకు తావును లేదు, సమయమునుగాదు. మరియు శరీరస్వాస్థ్యము ననుసరించియేకదా యుండును రెండవదియగు మనఃస్వాస్థ్యము. అందుచే మన ప్రయత్నములు మొదట తొలుతటి దానియం దనువర్తించవలెను. రెండవది దాని ననుసరించుచునే యుండునుగదా!

నగరగ్రామాదుల ఆరోగ్య రక్షణవిధులను గూడ శాస్త్రములందు బహువిపులముగ వ్రాసియున్నారు. ప్రస్తుతవ్యాసమునందవి యెల్లనే వ్రాయ సమకట్టలేదు. వేరొకప్పుడు పరిశీలించెదము గాక.

పాఠకమహాశయులార! మానవుడు జీవించియుండువరకు ప్రాణరక్షణకార్య మాచరింపవలెనుగదా. అట్టి సంరక్షణోపాయముల సూక్ష్మముగ నేనిందు చదువరులనే గ్రంథపఠనమందు ప్రోత్సహించునను నుద్దేశ్యముతో బొందుపరిచితినని తొలుతనే తెల్పియుంటిని. మరల దెల్పితిని. భగవంతు డనుగ్రహించుగాత.

ఉమర్ ఖయాము-ఈశ్వరుఁడు

ఉమర్ అలీషా గారు



ఏను భవన్మహామహిమ నిందు జనించితి నీకతాన నిం
దేను ప్రవర్ధమానుఁడయి యెమ్మెసలారితి నూఱువర్షముల్
ఘూని యఘంబులన్ సలుపఁ బూనెద నీదయ పెద్దదో మదా
ధీన యఘంబు పెద్ద దొవిధీ! యిఁక నిన్నుఁ బరీక్ష సేసెదన్.

అక్కట కాలమెల్ల వృథయై చనె దుర్విషయప్రసక్తిలోఁ
జిక్కి నిషేధముల్ మెసవి చేడ్పడి పాపమలీమసంబులన్
బొక్కి భవన్నియుక్త హితమున్ బొనరింపక నేఁడు నీదెసన్
మ్రొక్కఁగ వచ్చినార మిట మోమునఁ గజ్జల మావహింపఁగన్.

చెప్పుము పాపముల్ నరులు చేయనివా రెవరో జగంబునన్
జెప్పుము పాపముల్ నరులు చేయనిదే బ్రతు కెట్లు సాగునో
తప్పులు మేము చేసెదము దండన నీ వొనరింతువేని నీ
గొప్పతనంబు మా కిడిన కొద్దితనం బిఁక నేది యీశ్వరా!

నీదయపైని భార మిడ నేర్తుమె కాని వృథా తపస్సుపై
కా దల పాపపుణ్యములఁగాదు; భవత్కృపఁ గల్గెనేని నా
మోదముతోడఁ బాపియును మోక్షము నొందు ముముక్షుఁడైన మున్
నీ దయ లేనిచో నరక నిష్కృతియే గతి గాదె యీశ్వరా!

ఏ నరిషట్కమున్ గెలువనెంచిన నామతి యేదొ లోపముల్
బూని యొనర్చు మాన దఘపుంజము నీదయచేతఁ బాపి నా
పైని ననుగ్రహింతు వభవా, యటులైనను నీదు ప్రేమల నే
నే నొనరించినాఁడ నఘమేగతి లే దననేర్తు సిగ్గునన్.

ఏను మహాఘపుంజముల నెన్నిటినో యొనరించినాఁడ నా
ప్రాణము మేను వానికయి యాహుతి యయ్యెడుఁ గాన నీశ్వరా
నీనయభక్తి నల్పుదను నిన్ బతిమాలుచు నాదుపాపముల్
మానుపఁ వేఁడుచుంటి ననుమానము మాని దయన్ దలంపుమా.

ఏల మదీయప్రార్థనము నీమహిమంబునకంటె మించు నే
యేల మదీయపాపములు నీమహనీయత డిందు సేయు నే
యేల నిబద్ధు సేతు విటు లీశ్వర నీమము పెద్దకాలమున్
దాళియె పట్టె దీవు త్వరితంబుగ నీడెదవం చెఱుంగుదున్.

ఓప్రభు యేల పాపముల కూరక చింత నొనర్చెదీవు నీ
ధ్యానము తల్లడిల్లినను వచ్చెడి దున్నదె లేశమైన నీ
భూవలయంబునన్ గెలుపమున్ బొనరింపనివో శరణ్యా మా
దేవుఁ డొసంగు నెవ్వనికి? దీనులనే కద కాచు నాథుఁడున్.

ఓకరుణాళు! నీవు కరుణోదధివై మముబోఁటి పాపులన్
గైకొని కాచుటే కరుణ కావున స్వర్గమునందు పాపులన్
జేకొనవేమి నీతపము చేతనె ముక్తి యొసంగెదేని అ
య్యో! కరుణాళువన్ బిరుద ముండునె కావున మమ్ముఁ బ్రోవుమీ.

తపమున కుంకువగా నీ-యపవర్గ మొసంగెదేని యది విక్రయమౌ
కృప యనఁ జెల్లదు నీ కది-యపకీర్తికరంబు గాదె యారయు మభవా.

అక్కట నీవు దగ్ధనరకాగ్నినిఁ బ్రజ్వలనం బొనర్చుచోఁ
బొక్కుచు నెంతకాలము ప్రభూ, కరుణింపు మటంచు వేఁడుచున్
మ్రొక్కెద విట్టు లీశ్వరుని ప్రేమలఁ బదంపడి ఓవు మర్ ఖయా
మెక్కడినుండి వచ్చితివి **యీశునకున్** దయ నేర్పిపెట్టఁగన్.

౬. నైతికము

సీత సతీత్వము

శ్రీమతి కనుపర్తి వరలక్ష్మమ్మ గారు



పరమపావనమైన మన భారతవర్షము పూర్వకాలమునుండియు సాధ్వీమతల్లులకు పుట్టినిల్లు. కష్టసహిష్ణుతయందును, ధైర్యశీలతయందును, దయాధర్మశాంతివాత్సల్యాది సద్గుణసంపత్తియందును నసదృశలగు మహిళామణుల కాటపట్టగుటవలననే కడిగిన ముత్యమువలె, కరగించిన యపరంజివలె, సానబెట్టిన రత్నమువలె మన భరతఖండము నాటినుండి నేటికిని నసమానకాంతితో విరాజిల్లుచున్నది.

మన శ్రుతిస్మృతి పురాణేతిహాసచారిత్రాది సమస్త గ్రంథములందును నిట్టి యమూల్యములగు సాధ్వీమణుల సచ్చరిత్రములు విరివిగ వివరింపబడియే యున్నవి. అయినను నిట్టి మహనీయచరితల చరిత్రము లెన్నిమారులు లిఖించినను స్మరించినను చర్వితచర్వణదోషము లేదు. అల్పమతులును, నజ్ఞానులును నగు నాధునిక స్త్రీలు వాని నెన్నిమారులైన స్మరించి వారిశీలము నలవరుచుకొనవలసిన వారుగా నున్నారు.

శీలవతులలో కెల్ల మేటి సీత. ఆమె మహారాజపుత్రి; మహారాజ పత్ని. కాని ఆమెజీవితములోని విశేషభాగము దయనీయమైన కష్టములతోనే కడచినది. ఆకష్టసహిష్ణుతయందు సీత భూపుత్రియను నామము చెల్లిపోయినది. సీత జీవితమెల్ల పరికించితిమేని యామె యసమానక్షమాసంపత్తిని ప్రత్యంశమునను బరికింపగలము. క్షమయందు సీత అసదృశ. క్షమయే సీత. సీతయే క్షమగా బుట్టియుండె ననినను నతిశయోక్తి కాదు. క్షమయందే యామె సతీత్వమెల్ల రాణించినది.

శ్రీరాముని యువరాజ పట్టాభిషేకమునకు సర్వసంభారములు సిద్ధమైనవి. పుర మలంకరింపబడినది; రాజనగరు లలంకరింపబడినవి; మహారాజులు, ఋషులు మున్నగువారెందఱో తదుత్సవసందర్శన కుతూహలురై వచ్చి పట్టణమంతటను విడిసిరి; మంగళతూర్యఘోషములతో పురము ప్రతిధ్వనించిపోవుచున్నది; సీత యుత్సాహమునకు గూడ మేర లేదు. రాచపుత్రికి పెనిమిటి పట్టాభిషిక్తుడగుటకంటె మిన్నయగు నానంద మెద్ది గలదు? పట్టాభిషేకోచితాలంకారాలంకృతుడై తనప్రియుడగు శ్రీరామచంద్రుడేతెంచునని జానకి యెదురుతెన్నులు చూచుచున్నది. ఇంతలో మంథరాదుస్తంత్రప్రయోగమువలన మహారాజగు దశరథేశ్వరుని కైకేయి కోరిన రెండువరములు శ్రీరాముని పట్టాభిషేకము నాపుటయే కాక నతని పదునాల్గేండ్ల యరణ్యవాసమునకుగూడ నేర్పాటు చేసినవి.

అడవికి వెళ్లవలసినది రాముడే! సీతారాములు వేర్వేరు కారని కైక కోరలేదు. దశరథుడాజ్ఞాపింపలేదు. వెలుగుతో నీడయు, నగ్నితో తేజమును తొలగుట సహజమే! దానికి ప్రత్యేకశాసన మెందులకు? వెలుగునీడలవలెనే, అగ్నితేజములవలెనే యైక్యమైపోయిన ప్రణయస్వరూపులు సీతారాములు. వారొకరిని విడిచి యొకరెట్లుండగలరు? పదునాల్గేండ్లు యడవులలో గాయగసరుల మేయవలసి వచ్చినను సహధర్మిణియగు సీత సమస్తభోగభాగ్య నిలయమగు నంతఃపురమున నెట్లుండగలదు? శీలవతియగు సీత యట్టి ధర్మేతరక్రియ కంగీకరించునా? రాముడు సీతను జేరి, "సీతా, నేనడవులకు వెళ్లవలెను. బహుకాలము గాదు; పదునాలుగేండ్లు మాత్రమే. క్షణములో గడపివత్తును. నీవిచ్చటనే యుండుము" అనెను. ఆపలుకులాలించుటతోడనే సీత నిర్విణ్ణయై నేల గూలినది. అది పట్టాభిషేక మాగిపోయెనను చింతచే గాదు; కైకాదశరథులు తనపెనిమిటి నడవులపాలు చేసిరే యనుదుఃఖముచే గూడ కాదు; తనప్రాణప్రియుడగు శ్రీరామచంద్రుడు తన్నువీడి యొంటరియై యడవుల కేగెద ననుటచేతనే. అడవులలో గలిగెడి మృగములబాధలు, రాక్షసులతొందరలు, త్రోవనడచుటయందలి కష్టములు, వల్కలాజినముల ధరించుటలు, వన్యఫలముల మేయవలసి వచ్చుటలు నాదిగాగల వనవాసక్లేశములనెల్ల శ్రీరాముడు సీతకు వివరించి చెప్పెను. కాని యవేవియు శ్రీరాము నెడబాసి యుండుటవంటి కష్టములుగా సీతకు దోచలేదు. పతి ననుగమించుటయే తననిశ్చయమని సీత దృఢముగా బలికినది. రాముడు కాదనలేక వెంట తీసికొనివెళ్లినాడు. సుకుమారసుందర శరీరయు, మహారాజకుమారియు నగు సీత యంతఃపురమును విడనాడి, చీనిచీనాంబరము లుజ్జగించి, రుచిరాన్నముల విసర్జించి, కఠినశిలాకంటక పరివృతములగు నరణ్యమార్గములకు పతివెంట నడచినది.

ఆ సుకోమలగాత్రిని నడవులలో శ్రమపెట్టవలసివచ్చినందులకు శ్రీరాముడు చింతించినాడు. లక్ష్మణుడు చూడలేక కైకపై క్రుద్ధుడైనాడు. కాని అపారక్షమాశీలయగు సీత తనవనవాసక్లేశములకు గారణభూతులైన మంథరను గాని, కైకను గాని పల్లెత్తి యొక్కమాటయైనను ననలేదు.

సీతారాములు కలిసియున్నంతకాలము వారి కరణ్యావాస మెంతమాత్రము కష్ట మనిపింపలేదు. అంతఃపురోద్యానవిహారమువలె నానందదాయకమే యైనది. కాని ఆయరణ్యమందైన సీతారాములు కలిసియుండుట ఈశ్వరసంకల్పము గాదు. ఏప్రాణప్రియుని విడువలేక సీత తానుగ్రాటవి కేతెంచెనో, ఆప్రాణప్రియునకును నామెకును నెడబాటు గల్గించుటయే విధాత సంకల్పము. రామలక్ష్మణులు పర్ణశాలయందు లేనితరి చూచి పరదారాపహరణాభిరతు డగు రావణుడు కపటవేషమున వచ్చి సీతను గొనిపోయి తనలంకాపట్టణమునందలి యశోకవనమునందు మృత్యువును బ్రతిష్ఠించుకొనినట్లు ప్రతిష్ఠించుకొనినాడు. అచ్చట—

క. "దానవనాయకు చెఱఁబడి
జానకి యురిఁ బడిన హరిణశాబము పోలెన్
మానిని సంతత భర్తృ
ధ్యాన వివశ యగుచు నుండెఁ దాపం బెసఁగన్."

మానవతియగు యువతికి దుశ్శీలు డగు పరపురుషునిచే బట్టువడుటకంటె మిన్నయగు దుస్సహదుర్భరదుఃఖము వేరొండు గలదే! ఆదుశ్శీలునిచే పట్టువడిన క్షణముననే సీత యసువు లెగిరిపోవలసినదే! కాని సీత సుకోమలహృదయమునందు వజ్రకఠినసదృశ మగు ధైర్యము గలదు. ఆ ధైర్యకవచమువల్లనే యామె జీవములు వీడక నిలిచియున్నది. అంతియే కాక చచ్చుటకూడ నామె కిష్టములేదు. ఆమె చావును గోరియున్నచో నేపైటకొంగుతో నురిబోసికొనియైన నసురుల విడిచియుండును. కాని యామె మరణించుటకే ప్రయత్నింపలేదు. ఏలయందురా? సీత పతిగతప్రాణ. శ్రీరామచంద్రునియం దామెకు మహాప్రేమ. రామునకును సీతయనిన మిక్కిలి మక్కువ. ఒక్కమాట, ఒక్కపత్ని, ఒక్కబాణము గలవా డనుబిరుదును బొందిన పురుషులల్లు దాతో[illegible] అట్టి రాముడు—సీత తాను ప్రాణమువిడిచినచో దనవియోగదుఃఖముచే రాముడును ప్రాణము విడుచును. అంత నిఖిల లోకసంతాపకరుడైన రావణుడు మృత్యుభీతి లేక చిరకాలము భూమిపై మనును. మానవతీ మనఃకంటకుడగు రావణుడు జీవించుటయు, శ్రీరామచంద్రుడు నశించుటయు సీత కిష్టమా? ఎంతమాత్ర మిష్టములేదు. కాన రావణుని శీఘ్రముగా నిర్మూలింపదలచుచో దాను ప్రాణములతో నుండుట యవసరము. తాను బ్రతికియుండిననేకాని రాముడు రావణసంహారమున కుపక్రమింపడు. ఇన్నియు యోచించి రాక్షసాంతఃపురనివాస మను దుర్భరక్లేశమును సీత సహించినది. ఈవిధముగా సీత పదిమాసములు రావణమందిరమున కేవల ముచ్ఛ్వాసనిశ్వాసమాత్ర ప్రాణముతో నిలిచినది.

రావణుడు బలవంతుడే! సాహసవంతుడే! పరస్త్రీమోహపాశబద్ధుడే! అయిననేమి! దినమణికిరణముల దివాంధమువలె సీతాదేవి యొక్క దుర్నిరీక్ష్యమైన పవిత్రతేజమును ఆమోహాంధుడు చూడలేకపోయినాడు. కణకణలాడు నవలఘురాశివలె నున్న యామెనుస్పృశింపలేకపోయినాడు. కాన దూరమునందియే బతిమాలినాడు; ప్రాధేయపడినాడు; తన సంపదల నేకరువు పెట్టియు, తన ప్రతాపము నుగ్గడించియు నామెను మోహపెట్టి వశపఱచుకొన యత్నించినాడు; కాదనినప్పుడు సంహరించెదనని భయపెట్టినాడు; కాని సీత చలింపలేదు. మహాధైర్యముతో దన ప్రాణనాథుఁ డగు శ్రీరామచంద్రుని బలశౌర్యము లుగ్గడించి రావణుని తృణీకరించినది. తాను నిస్సహాయయగు నబలయై యుండియు జగత్త్రయశాసనదక్షుడైన రావణుని నెదిరించిన జానకి సాహసము మహాస్తుత్యమైనది. అదే సమయమున మహాభక్తుడగు హనుమంతునకు సీతాదేవి సందర్శనలాభము గలిగినది. ఆమె యుండినవిధమును జూచియు నక్కడ రాముడున్న విధము తలచియు—

క. "ఈరామమనం బెప్పుడు
నారామునియంద యుండు నారామమనం
బీరామయంద యుండును
ఘోరవ్యసనము లిరువురకు సమానంబుల్."

క. " ఇరువురుఁ జిత్తంబులనొం
డొరువులఁ జెడఁబాసి యునికి నొక్కడ దారొం
డొరులఁ గనఁ డివురు నాశా
భరముల నన్నారు తెగక ప్రాణమ్ములతోన్."

అనుకొనినాడు హనుమంతుడు. సీత యాంజనేయునిచే బంపిన సందేశము సర్వతోభావంగనోచితమైనది. అట్టియెడ దా నెట్లున్నదియు వివరించుచు సీత పలికినపలుకులు మొల్ల తన రామాయణమునందు వర్ణించి మనోవాక్కాయకర్మములచేత గూడ సీతయున్న తెఱగును తన యక్షరతూలికచే జిత్రించి మన మనోనేత్రములకు గోచర[illegible]నట్లు చేసినది. ఆపద్యరత్నము నీసందర్భమున స్మరించుట యప్రస్తుతము గాదని తలంచెదను.

"సీ. నిమువపెన్నెజివేణి జడలుగా సవరించి
మలినజీర్ణాంబరం బొలియఁ గట్టి
భూమిగజంబు విభూతి పూఁతగఁ బూసి
తన దివ్యమూర్తిఁ జిత్తమున నిల్పి
నిరశనస్థితితోడ నిలిచి భూశయ్యను
బవళించి నిదుర యేర్పడఁగ విడిచి
తారకబ్రహ్మమంత్రంబుఁ బఠింపుచుఁ
గఠినరాక్షస దుర్మృగములలోన
నహిత లంకామహాద్వీప గహనసీమఁ
దపము సేయుచు నున్నాను దన్నుఁ గూర్చి
నాకుఁ బ్రత్యక్ష మగు మని నాథునకును
విన్నవింపుము సత్వసంపన్న, నీవు!

వానర సేనాసమేతుడై శ్రీరామచంద్రుడు సేతువు గట్టి, సముద్రముదాటి, లంక ప్రవేశించి, అనుజ పుత్ర మిత్రామాత్యభృత్య

సమేతముగా రావణుని సంహరించినాడు. రావణ సంహారము విని సీత మిక్కిలి సంతోషించినది. తన ప్రాణప్రియుడగు శ్రీరామచంద్రుని మరల నేత్రానందకరముగ సందర్శించు భాగ్యము గలిగినందులకు హర్ష నిర్భరచేతస్క యైనది. సముచితశృంగారముచే సీతరాముని సన్నిధికి తీసికొని రాబడినది. రాము డామెను కన్నెత్తి చూడలేదు. "లోకకంటకుడగు రావణుని బరిమార్చుటయు, నీకు బంధవిమోచనము గావించుటయు మాత్రమే నాలక్ష్యముగాని, సీతా, నీయందు నాకు బరిగ్రహణబుద్ధి లేదు. నీయిచ్చవచ్చినతావునకు వెళ్ళవచ్చు"నని మొగమోటములేకుండ బలికినాడు. హృదయవిదారకములగు నాపలుకు లాలించి సీత మూర్ఛపోయినది. శ్రీరామచంద్రు డావిధముగా నన శీలమును శంకించి తృణీకరించునని సీత యెప్పుడును భావించి యుండలేదు. కలనైన నూహించియుండని విపత్తి యామె నెదుర్కొనినది. ఆమె శ్రీరామునియం దుంచిన విశ్వాసమునకు బ్రతిఫలముగా నాత డాడిన వాక్కులు నిజముగా నతి దారుణములైనవి; మహాకర్కశములైనవి. శ్రీరామునివంటి పత్నీప్రియునినోట వెలువడవలసినవి కావు. సామాన్యస్త్రీయై యుండినచో నప్పుడు తాల్మి వహించియుండజాలదు. కాని వైదేహి యప్పుడుగూడ తనకు సైజమగు నోర్మిని వీడలేదు. పరుషములు పలుకలేదు. "హనుమంతునిచే నానవా లంపుటకంటె నన్ను పరిగ్రహింపనని వర్తమాన మంపిన బాగుగ నుండునే; నేనప్పుడే యసువుల బాసి యుందునే" అనిమాత్రమే సీత పలికిన పలుకు. మఱియు నొక విషయముసుగూడ సీత చెప్పినది. ఏమనగా, "పరపురుషుని చెఱయం దుండి వచ్చిన నన్ను మీరు శంకించుట సహజమే. మన వివాహకాలమందు సాక్షియై యున్న అగ్నివలననే నాశీలమును బరిశీలించి, శుద్ధచరితనని ఋజువైనచో నన్ను బరిగ్రహింపుడు; లేదా,పరిత్యజింపుడు" అని నుడివినది. రాము డంగీకరించినాడు. లక్ష్మణుడు క్షణములో పొద పేర్చ సీత యందు ప్రవేశించినది. జానకిపవిత్రత యనెడి వేడిమి కంటె దహనునివేడిమి యెక్కుడు తీవ్రము కాదేమో! అనలుడు చల్లబడిపోయినాడు. సిగపూవు వాడకుండ సీత అగ్నినుండి యీవలకు వచ్చినది. సువర్ణగ్రాహకుడు సువర్ణముయొక్క మంచిచెడుగులను నిరూపించుకొనుటకు నగ్నియందు తప్తపఱచి చూచుకొనునట్లే శ్రీరాముడు సీత నగ్నియందు కాల్చి నాణెము నిర్ణయించుకొనినాడు. సమస్తదేవతలు, ఋషులు గూడ సీత శుద్ధచరిత పరిగ్రహింపుమని నమ్మ బలికినారు. మహాదారుణదహనజ్వాలల జొచ్చియు కసుగందని వైదేహిని రాముడు సంతుష్టుడై పరిగ్రహించి,పుష్పకవిమానమ్ము నెక్కించుకొని, అయోధ్యానగరమునకు దోడ్కొనివచ్చినాడు. అప్పట్టున సీత యెన్ని సుగుణములచే దననాథుని వశపఱచుకొనెనో పోతన యిట్లు చెప్పినాడు:

"ఆ. [illegible]ముట గల్గి సింగారమును గల్గి
[illegible] గలిగి చాల భయము గల్గి
[illegible] ప్రియము గల్గి వరనాథుచిత్తంబు
సీత [illegible] వశము చేసికొనియె."

దుస్సహములగు వనవాసక్లేశముల నెల్ల మఱచి సీతారాము లొకవిధముగ నానందముగ గడపుచుండిరి. కౌసల్యాసుమిత్రాది సతీమణు లెల్ల హర్షనిర్భరచేతస్కలు కా,సీత గర్భవతి యైనది. కోటిసౌభాగ్యముల నొప్పు నిల్లాలిని జూచి శ్రీరామచంద్రుడు మేరలేని యానంద మందెను.

"మనః ప్రసాద సౌమ్యత్వం మౌన మాత్మ వినిగ్రహః,
భావసంశుద్ధి రిత్యేత త్తపో మానస ముచ్యతే." —గీత.

"మనోనైర్మల్యము, సద్వృత్తియు,మితముగా మాటలాడుటయును, మనోనిగ్రహమును కపటములేమియు, మనస్సునకు సంబంధమైన తపస్సు"లని శ్రీభగవద్గీతలలో చెప్పబడియున్నది. కావుననే సుజనులైనవా రానియమమును బాటించి మితముగా భాషింతురు. అనవసరముగ వాగ్వ్యయము సేయరు. కాని పామరులు వాగ్వ్యయము వలని ప్రమాద మెఱుగరు. నోటికి వచ్చినట్లెల్ల వ్యర్థముగ బ్రలాపింతురు. ఈవదరుబోతులవలన నొక్కొక్కప్పు డెంతైన నాపద ఘటిల్లును.

అగ్నిపరీక్షచేసి యెల్లరచే పరిశుద్ధురా లనిపించుకొని రాముడు సీతను బరిగ్రహించెను. ఇక నామె నాక్షేపింప [illegible]సిన పనిలేదు. కాని వదరుబోతు లూరకొనరుగదా! పదిమాసములు పర[illegible]రుషుని చెఱలో నున్న సీతను రాముడు పరిగ్రహించెనని పామరులు [illegible] దాక్షేపించిరి. రాముడు ప్రజారంజకుడు; ప్రజాక్షేమాభిలాషి; [illegible]ష్టానువర్తి.

"య ద్యదాచరతి శ్రేష్ఠ స్తత్తదే వేతరో జనః,
స య త్ప్రమాణం కురుతే లోక స్త దనువర్తతే." —గీత.

అనగా, శ్రేష్ఠుడు దేని నాచరించునో దానిని ప్రమాణముగా గైకొని యితరు లెల్లరు దాని ననుకరింతురు—అని తాత్పర్యము. కాన లోకమున కాదర్శభూతుడుగా నుండువా డేలోపమును లేక యుండవలెనని రాముని సంకల్పము. కాన లోకములో దనవిషయమై యాక్షేపణీయముగానున్న సీతను బరిగ్రహించుటయను లోపమును సీతను బరిత్యజించి బాపుకొనవలెనని శ్రీరామచంద్రుడు నిశ్చయించెను. కాన తాపసాశ్రమములజూపించువ్యాజమున సీత నడవిలో డించి రావలెనని రాముడు లక్ష్మణుని కాజ్ఞాపించెను. అగ్రజాజ్ఞాబద్ధుడగు లక్ష్మణుడు అమలచరితయగు సీతను అడవిలో విడిచివచ్చెను. భర్తతో నరణ్యవాసము సేయుటకంటె నొంటరియై యరణ్యముననుండుట మిన్నయైన దుఃఖముగదా! అట్టి మహావిపత్తి మహారాజపత్నియై, నిండుచూలాలై యున్న సీత నెదుర్కొనినది. మహాక్షమాశీలయగు సీత యప్పుడుగూడ సంభ్రమము చెందలేదు; పతిపై గినియలేదు; లోకుల నిందింపలేదు. రాము డిక దన్ను బరిగ్రహించుటనట్టిది—కాన నసువుల బాయవలెనని తలంపలేదు. ఆమె త్వరపడి మరణించిన గర్భమున నిర్భయులై యున్న యర్భకులుగూడ మరణింతురు. రాము డేకపత్నీవ్రతుడు. సీతగర్భమున నున్న యర్భకు[illegible] నశించినరాముని కింక సంతానప్రాప్తియే లేదు. [illegible] మింక నిర్వంశమై పోవును. ఇన్నియు నాలోచించి మహోద్ధర్మ

...లయగు సీత వాల్మీకాశ్రమము సేరి యిరువురు తనయులను గని, వాల్మీకమహామునిచే యాబాలురకు జాతకర్మాదిషోడశకర్మల నడిపించి, వేదాదివిద్యల నేర్పించి, శ్రీరామచంద్రునకు సమర్పించినది. ఆసమయమున,

ఆ. "సీత ముద్దరాలు చిత్తవాక్కర్మంబు
లందు సత్యమూర్తి యమలచరిత
పుణ్యసాధ్వి విడువఁబోలదు చేకొను
రవికులాబ్ధిచంద్ర, రామచంద్ర."

అని వాల్మీకమహాముని శ్రీరామచంద్రున కొడఁగించినాడు కాని ప్రజాభీష్టానువర్తియగు శ్రీరామచంద్రమూర్తి చేకొనవలెనని సీతనంగీకరించ మూడలేదు. చేకొనుమందురా? యని ప్రజలనంగ నడిగినాడు. ప్రజలు కిమ్మనలేదు. నిస్సందేహముగ బరిగ్రహింపుమని రామున కనుజ్ఞ నీయలేదు. అంత నిరాశుడై రాముడు చూచిన యొక్క చూపుతో సంతాశయై సీత యసువుల విడిచినది. ఈవిధముగా మహాసాధ్వియగు జానకి పామరజనులవాదులకు బలి యైపోయినది. ఇట్లు జీవితాంతముదాక కెక్కువిధముగా లెక్కకుమిక్కుటములైన కష్టము లనుభవించుట జేసి యేస్త్రీయైన నెక్కువకష్టపడుచున్న "సీతమ్మ కష్టాలు పడుచున్న"దనిచెప్పుట లోకసామ్యమైపోయినది. అనగా, సీత పడినకష్టములకంటె మిన్నయైన కష్టములు లోకములో లేవన్నమాట. సీత సిగ్గు, సింగారము, భయము, భక్తి, నయము, ప్రియము అను ఆరు సుగుణములచే వనవాసమునిచ్చిన విభుని వశము చేసికొనియెనని పోతన కవీంద్రుడు తన భాగవతమునందు వర్ణించియుండెను. కాని తన యపూర్వ క్షమాగుణముచే సీత యఖిలభారతీయుల హృదయమును వశముచేసికొని యున్నది. ఆమె సతీత్వమెల్ల యొక్క క్షమాగుణమునందే యత్యధికముగా రాణించినది. ఇటు లనుటచే నామెయందు తక్కుంగల గుణములు లోపించెనని భావము కాదు. సీత సకలసద్గుణసమ్మేత. సతీత్వమునకేమి గొప్ప యామె జీవితమునందు రాణించినట్లు మరియొక స్త్రీజీవితమునందు రాణించియుండలేదు. కాని ఇతోధికముగ నామె యందు ప్రకాశించినది తాల్మి. అడవుల కేగినపుడు తాల్మి; రావణునిచే జెఱబడినపుడు తాల్మి; రాముడు మరల నడవులకంపినపుడు తాల్మి; ఎప్పుడు తానుసమున కపకారము గల్గెనో అపుడెల్ల సీత ధైర్యముతో గూడిన తాల్మియే వహించినది.

కావుననే శ్రీభగవద్గీతయందు,

"కీర్తిశ్శ్రీర్వాక్చ నారీణాం స్మృతిర్మేధా ధృతిఃక్షమా" అని నారు శ్రీకృష్ణస్వామి. అనగా, "స్త్రీలయందు కీర్తిలక్ష్మి, వాక్కు, తెలివి, బుద్ధి, ధైర్యము, ఓర్పు నేనే"అని అర్థము. ఇన్ని సుగుణములను గలిగియుండుటచేతనే సీత దేవ్యంశసంభూతగా బూజింపబడుచున్నది.

భారతహృదయములందు జానకి గలస్థానమత్యున్నతమైనది. పాటలుగను, పద్యములుగను, కథలుగను, కావ్యములుగను పరమపావనమైన జానకీదేవి చరితము పండితపామరభేదములేక యెల్లరచే గీర్తింపబడుచున్నది. వివిధవిధములగు గేయములుగా రచియింపబడియున్న యామె కష్టగాథలు పాడి, కనికరించి,దుఃఖవివశలై కన్నీరువిడుచు వృద్ధస్త్రీ జనసంఘము మనము నిత్యము చూచుచుందుము. ఆబాలవృద్ధముగ నందఱు నెఱిఁగియున్న యిట్టి సీతా సతీమణిచరిత్రమును దెలుపుట దివిటీతో దివాకరుని జూపుటవలె బరిహాసాస్పదమని నే నెఱుగుదును. అయినను నాసతీమణి సత్సతీత్వము నొకపరి భక్తితో స్మరింపవలెనను నిచ్ఛయే నన్నీవ్యాసమును వ్రాయ బ్రేరేపించినది. విజ్ఞు లిందలి దోషముల సైరింప వేడెద. పవిత్రతకు నావలమై, క్షమ కునికిపట్టై, ధైర్యమునకు గాణాచియై, పతిభక్తికి తావై యొప్పెడి జానకీదేవి సతీత్వముభారతమహిళామణుల కాదర్శనీయమై యొప్పుచున్నది. ఆంధ్రయువతీమణులెల్లరు శ్రీవైదేహీచరితమును బలుమాఱులు బఠించి యామెవలె సతీత్వమును బడయ యత్నింతురు గాక!

ఆవేదన

కొంపెల్ల జనార్దనరావు గారు

అంటి తొలఁగింపఁజాల మదర్పితములు
ముగ్ధకుసుమముల్ కసుగంది పోవునేమొ!
తహతహ నడంపఁజాల- నీదర్శనమున
నొడలు పులకించు ధన్యత నొందవలయు!

ఆశుభపవిత్రపూజనావేశ గరిమఁ
బ్రాణమధురమూర్తినే కల్పించె దుదకు
ఆర్ద్ర మోహాస సురభి లతాంతచయము,
పరమభక్తి పరిప్లుత భావచయము!

నీరసిల్లిన నిష్ఠావినీతి నిపుడు
మ్రొక్కికొందు పేదమనస్సు బూరటిల్ల:
తహతహ నడంపఁజాల నీ దర్శనమున,
కంటి తొలఁగింపఁ జాలఁద్వదర్పితములు!

౧౦. వ్యవసాయము

హిందూదేశవ్యవసాయాభివృద్ధి

దరిశి చెంచయ్యగారు, బి. ఎస్ సి.

1. ప్రతిదేశమందును ప్రజలలో నెక్కువభాగము వ్యవసాయమువలననే జీవించుచుండుట మనకు తెలిసినవిషయమే. ఇతరదేశములకంటె, మనదేశమందు వ్యవసాయమే యాధారము చేసికొన్నవారు ఎక్కువగా నుండుటచేతను, ఇతరవృత్తులవలన జీవించెడివారు అతిస్వల్పసంఖ్య యగుటవలనను, మనదేశాభివృద్ధి కోరువారు వ్యవసాయమభివృద్ధి గాంచుమార్గముల నరసి, వ్యవసాయదారుని, అందువలన దేశమును ఎక్కువద్రవ్యవంతము చేయుటకు ప్రయత్నించవలెను.

2. మనదేశమున వ్యవసాయవృత్తి విద్యావంతుల నెందుకు ఆకర్షించలేదు? పశ్చిమదేశీయులలో చాలమంది విద్యాధికులు దానినే ముఖ్యవృత్తిగా చేసికొననేల? ఈదేశమందలి వ్యవసాయకళాశాలలో చదివినవారుకూడ ఈవృత్తి వదలి యుద్యోగములకు పోనేల? విద్యాధికులభూములు సయితము సాగుచేయబడుటకు విద్యావంతులు కానివారి స్వాధీనము చేయుట విచారకరమైనవిషయము కాదా? వీటి కన్నిటికిని సమాధానము మనదేశమందు వ్యవసాయము ఇతరవృత్తులయంత ప్రతిఫల మిచ్చుటలేదు. విదేశములలో విద్యావంతులకు వ్యవసాయవృత్తి లాభకారిగా నుండుటకును, మనవిద్యావంతులకు లాభకారిగా నుండకపోవుటకును కారణములు ఏవో తెలిసికొనుట మంచిది. భూములనుండి ఏపద్ధతులవలన ఎక్కువఫలితమును పొందగలరో, వాటిని నేర్పుటయందు విదేశముల వ్యవసాయకళాశాలలలో ఎక్కువశ్రద్ధ పుచ్చుకొందురు. ఏయేభూమిలో ఏయేపైర్లవలన ఎక్కువలాభము సంపాదింపవచ్చునో అట్టి శాస్త్రపద్ధతులను వారు పఠించుచున్నారు.

3. మైసూరురాష్ట్రవ్యవసాయశాఖవారు ఈలాగున వ్రాసిరి: "ఒక యెకరములో ఫలితమును అభివృద్ధి చేయవలెననిన, ఎరువులు, మంచివిత్తనములు, కొత్తపనిముట్లు ముఖ్యావసరము. యిరోపా అమెరికాఖండములలో తెలిసికొనబడిన విషయ మేమనగా, ఎక్కువగా లభించుచున్న ఫలితములో నూటికి 50 పాళ్లు ఎరువులవలనను, 30 పాళ్లు మంచిజాతి విత్తనములవలనను, 20 పాళ్లు క్రొత్తపనిముట్లవలనను ఏర్పడినది. కాబట్టి ఫలితాభివృద్ధికి ముఖ్యమైనది ఎరువులను వేయుటవలననే యని తెలియుచున్నది." కాబట్టి యీ యెరువులను గురించి యీవ్యాసమందు చర్చింతము.—

4. ఆనాటి కానాడు ప్రజాభివృద్ధి అయినకొలది, ఎక్కుడు నేల సాగులోనికి తేబడుటవలన, పశువులకు బీళ్లు తగ్గిపోయి, ఎరువులు లభించుట దుర్లభ మగుచున్నవి. సాలునకు ఒకటిరెండుపంటలు సర్వసాధారణముగా నున్నది. ప్రతిపంటవల్లను భూమిలోనుండి ఫలితమును తగ్గించుచున్నాము. తిరుగ భూమిని బలపరచుట ముఖ్యావశ్యకమని తెలిసియు, పెంటలు లేకయు, మరేవిధముగా బలపరచుట తెలియకయు, నూటికి ఏపదవభాగము నేలలోనో ఎరువులు వేసి, మిగిలిన నేలను బాగుచేయలేక పోవుచున్నాము. రానురాను మిగిలినభూమి బలహీనమై పెట్టుబడికి తగినవడ్డీ యైనను వచ్చుట లేదు. భూమిని బలపరచుట ముఖ్యవిధియని ప్రతిరయితు ఎరిం గియు, తనకుగల పెంట, పాటిమట్టి, పచ్చిరొట్ట మొదలుగాగల ఎరువులు తన పొలమునకు చాలక తహతహపడుచున్నాడు. ఏయేదేశమందు వరి ఎకరమునకు ఎంతెంతసరాసరిని పండుచున్నదో యీక్రిందపట్టికను చూచిన తేటపడుటేకాక మనకుగలుగు నష్టము సయితము తెలియగలదు.—

దేశముపేరు	ఎకరమునకుసరాసరి ఫలించెడివడ్లు	మాగాణివిస్తీర్ణము
స్పెయిను	5700 పౌనులు	116,000 ఎకరములు
ఇటలీ	3,800 ,,	316,000 ,,
ఈజిప్టు	3,300 ,,	
జపాను	2,100 ,,	
ఇండియా	830 ,,	80,171,558 ,,

5. పైపట్టికను గమనించిన, మనదేశములో 8 కోట్ల ఎకరముల మాగాణిభూమిలో ఫలితము తక్కువయినందున కలిగెడి నష్టము తెలియగలదు. కొన్ని యితరదేశములలో రయితులు సంపాదించెడి ఫలితములో అయిదవవంతుమాత్రమే మనము పండించుచున్నామని తేలుచున్నది. మన భూములబలము అంతమాత్రమే యని అనుకొందమా? ఇటీవల వ్యవసాయశాఖవారి పరిశోధనలలో కోయంబత్తూరు వ్యవసాయస్థానమందు 1924-25 సంవత్సరములలో రసాయనపు ఎరువుల నుపయోగించుటవలన ఈక్రిందిఫలితము లభించినది:—

ఎకరమునకువేసినయెరువు	ఎకరమునకుపండినవరిధాన్యము
(1) పచ్చిరొట్ట—15,000 పౌనులు	4,680 పౌనులు
(2) పచ్చిరొట్ట—1,500 పౌనులు + 50 పౌనులు అమ్మోనియమ్ సల్ఫేటు	5,020 ,,
(3) పచ్చిరొట్ట 15,000 పౌనులు + 50 పౌనులు నైట్రేటుఆఫ్‌సోడా	4,785 ,,

(4) పచ్చిరొట్ట 15,000 పౌనులు + 50 పౌనులు సల్ఫేటు ఆఫ్ అమ్మోనియా + 100 పౌనులు కాన్సెన్ ట్రేటెడు సూపర్ఫాస్ఫేటు	5,755	,,
(5) పచ్చిరొట్ట 15,000 పౌనులు + 50 పౌనులు నైట్రేటుఆఫ్‌సోడా + 1 0 పౌనులు కాన్సెన్ ట్రేటెడు సూపర్ఫాస్ఫేటు	4,915	,,

6. చాల బలమైన భూములలోను, ఎక్కువగా నాటు ఎరువులను వేసియు కొందరు కొన్ని గ్రామములలో పై మొత్తమును ఫలింపజేయుచుండుట వాస్తవమే. కాని కావలసినంత పచ్చిరొట్టయు, పశువుల ఎరువులును లభించని కోటను, బలహీనమైన ప్రదేశములలోను పైమొత్తములు పండించగలమా? స్పెయినుదేశములో సంవత్సరి ఎకరమునకు 5,700 పౌనులధాన్యము పండుచున్నదని వ్రాసియుంటిని. వారు ఎకరమునకు ఎంతెంత రసాయనపు ఎరువులు వేయుచున్నారో యీపట్టీవలన తెలియగలదు.

ఎరువుపేరు	ఎకరమునకు వేయబడు పౌనులు		
1. సల్ఫేటు ఆఫ్ అమ్మోనియా	240	మొదలు	320
2. సూపర్ఫాస్ఫేటు	324	,,	432
3. సల్ఫేటుఆఫ్ పొటాష్	36	,,	48
	600	,,	800

రసాయనశాస్త్ర పరిజ్ఞానమును తెలిసి భూమియందు ఏయే మూల పదార్థములు లోటుగా నున్నవో కనుగొన గలుగు ఈదినములలో, ఏనాటి భూములనైనను సారవంతమైనవిగా మార్చగల యీ దినములలో, రసాయనపుఎరువులు మన రయితులకు ఇంకను తెలియకుండుట విచిత్రముకాదా? 1840 సంవత్సరముమొదలుకొని భూరసాయన శాస్త్రవేత్తలయిన లీబేగ్, లూయిగిల్బర్టు మొదలుగా గలవారందరు నేలలోను, పయిర్లలోను గల భూతములను కనుగొని అనేకపరిశోధనలు చేసి, వ్యవసాయాభివృద్ధికి సహాయపడిరి. ఏయేనేలలో ఏయే పయిర్లకు ఏయే యెరువులను ఎంతెంతవేసినయెడల ఎంత ఫలితమును పొందగలమో ఆరహస్యములను బయల్పరిచిరి. ఇందువలన రసాయన సంబంధములైన యెరువుల పరిశ్రమాలయములు ఏర్పడి, పశ్చిమ దేశవాసుల వ్యవసాయమునకును, అత్యధిక ద్రవ్యోత్పత్తికిని ఆధారములయినవి. ఈక్రింద కనుపరిచిన ముఖ్యమైన రసాయనపుఎరువులు 1924 సంవత్సరములో పశ్చిమదేశములలో తయారుచేయబడి ఆదేశ కృషికులచే వినియోగపెట్టబడినవి.

సూపర్ఫాస్ఫేటు	టన్నులు	11,366,828
బేసిక్ స్లాగు		3,321,974
సల్ఫేటుఆఫ్ పొటాష్		1,173,137
నైట్రేటు ఆఫ్ సోడా		2,192,000
సల్ఫేటుఆఫ్ అమ్మోనియా		2,472,600
		20,526,539

7. అదేసంవత్సరమున మనదేశములో 12,000 టన్నులమాత్రము వాడబడినది. ఒక్క కృష్ణా, గోదావరి డెల్టాలలో నొక్కొక తాలూకాలో 75,000 మొదలు 100,000 ఎకరముల మాగాణియున్నప్పుడు, ఆ 12,000 టన్నుల రసాయనపు ఎరువు ఒక్క తాలూకాకైనను చాలనప్పుడు, మనదేశమందు ఒక్క మాగాణికి మాత్రమే ఎంతయెరువు కావలసియున్నదో చదువరులే తెలిసికొందురుగాక! చెరకు, అరటి, పొగాకు, మిరపకాయలు, ఉల్లి, పసుపు, కొబ్బరి మొదలయినవాటికి ఈ యెరువులు అలవాటుపడినప్పుడు పై రెండుకోట్ల టన్నుల యెరువులు మనదేశమునకే చాలవు.

8. పాఠకమహాశయులారా! వ్యవసాయమందు మన మెంతవెనుకబడియున్నామో తెలిసికొనుడు! మన రయితులకు భూసారము క్రమేణ క్షీణించిపోవుచున్నదని తెలియును. ఏదయినా ఎరువును వేస్తేన భూమి పండుననియు తెలియును. తనకు మామూలుగా తెలిసిన పేడ, పచ్చిరొట్ట, పాతిమన్ను మొదలయిన యెరువులు చాలనప్పుడు ఏమి చేయవలెనో మన రయితులకు తెలియదు. రసాయనపు ఎరువులను గాని, వాటిని ఎకరమునకు ఎంతెంత ఏలాగు వాడవలెనో ఆ విషయములు గాని తెలియవు. రయితు పగలెల్ల పొలమందే కష్టపడును; తనపశువులను కష్టపెట్టును; కాని మూలసూత్రము తెలియక అసహాయుడైయున్నాడు. ఇట్లెంతకాల ముండవలయును! రసాయనశాస్త్రపద్ధతులను తెలిసికొని తనభూమిని బాగుచేసికొనుటకు తగినంతవిద్య లేదు. ఎక్కువ పంటలను పండించుకొని తాను భాగ్యవంతుడై మనదేశమును భాగ్యవంతముగా చేయగలవారు రయితులే. కాని వారు అలాగు చేయుస్థితిలో లేరు!

9. భూములను సారవంతము చేయు మూలపదార్థము లేవో, బలహీనమైన నేలలకు ఏయే యెరువులను వేయవలెనో, వాటివెల యెంతో, అందువలన వచ్చేడిఫలిత మెంతో, రసాయనపు ఎరువుల వలన భూములకు గలుగు చెరుపు లేవో, మొదలయినవిషయములను నర్చించనిది యీవ్యాసము ఆంధ్రపాఠకులకు వినియోగపడదని పై విషయములను క్లుప్తముగా వ్రాయుచున్నాను.

10. ప్రపంచము 83 భూతములచే నిర్మింపబడినట్టును, వృక్షజాతిలో 13 భూతములు మాత్రమే యున్నట్టును రసాయనశాస్త్రజ్ఞులు తెలిసికొనిరి. ఈ 13 భూతములలో 10 భూతములు మాత్రము నేలలో విశేషముగా నుండి, ఎప్పటికిని తరుగనిస్థితిలో నున్నందున, వీటినిగురించి మనము ఆలోచించ పనిలేదు. భూమిలో తగినంతగా లేక, పంటలఅభివృద్ధికొరకు కావలసినవి మూడుమాత్రమే—నత్రజని (Nitrogen), పాస్ఫరము (Phosphorus), పొటాసియము (Potassium). వీటినే కర్షకుడు నాటు ఎరువులవలననో, లేక రసాయనపు ఎరువులవలననో నేలలకు చేర్చుచుండవలెను.

11. పై మూడుభూతములను పైరునకు మూడువిధములుగా ఉపచరించును. నత్రజని పైరు పెరుగునట్లు చేయును; ఆరోగ్యముగా

-సుండునట్లును చేయును. ఈధూతము భూమిలో విశేషముగా నున్న యెడల, పైర్లు, వృక్షములు పచ్చనై, బాగుగ పెరిగి, కన్నులకు ఆనందముగా నుండును. ఎచ్చట పెరుగుట లేదో, అచ్చట నత్రజని నేలలో తగినంత లేదని తలంచవలెను. మలమూత్రములలోను, పచ్చిరొట్టలోను, ఆముదపుపిండిలోను, వేరుసెనగపిండిలోను ఈనత్రజనికలదు. పశ్చిమదేశీయులు సల్ఫేటు ఆఫ్ అమ్మోనియా, నైట్రేటు ఆఫ్ సోడా, కాల్సియము సైనమైడు అను నత్రజనిగల ఎరువులను కార్ఖానాలలో తయారుచేసి అమ్ముచున్నారు. గాలిలోనుండి నత్రితమును పుచ్చుకొని, సల్ఫేటు ఆఫ్ అమ్మోనియాగా సంవత్సరమునకు 1,000,000 టన్నుల వంతున తయారుచేయగల కార్ఖానాలను మూడింటిని జర్మనివారు ఈ సంవత్సరములోనే నిర్మించిరి. పై ఎరువులు సర్వసామాన్యముగ ప్రతిరయితును పశ్చిమదేశములలో వినియోగించుచునే యున్నారు. ఇంతకంటెను ప్రసిద్ధిజెందిన రసాయనపు ఎరువులు ప్రపంచములో లేవు.

స్ఫురికామ్లము (Phosphoric Acid)

12. నత్రజని యెరువుల తరువాతను ముఖ్యమైనది స్ఫురికామ్లము గల యెరువులు. ఎచ్చట సస్యములును, పండ్లచెట్లును బాగుగ పెరిగి, ధాన్యము పొల్లుగాను, పండ్లు కాయకయు నుండునో, అట్టినేలలో స్ఫురికామ్లములోటుగానున్నదని తెలిసికొనవలెను. అట్టినేలలకు సూపర్ ఫాస్ఫేటు అను ఎరువును వేసినయెడల, ధాన్యము గట్టిగాను, కంకులు చిక్కగాను నుండుటే కాక, వృక్షములకు వ్యాధులు ఏర్పడవు. చెరుకులో రసము చిక్కగా నుండునట్లు చేయును.

పొటాష్ (Potash)

13. ఇది మూడవది- పై రెండువలె అంత ముఖ్యమైనది కాదు. మంచిరుచియు, సువాసనయు, మంచిరంగును మొదలయినవాటి నిచ్చును. పొగాకు, మిరప, ఉల్లి, పండ్లు, కూరగాయలు, పుష్పములకు చాల ముఖ్యమైనది.

14. ఒక్కొకపంటకు ఒకయెరువు ఎక్కువగాను, మరొకటి తక్కువగాను కావలసియుండును. అంతేకాక, ఒకనేలకు కావలసినయెరువు మరొకనేలకు అవసరముండదు. ఈ విషయములు వర్ణించవలెననిన చాల వ్రాయవలసియుండుటవలన నిచట క్లుప్తముగామాత్రమే వ్రాయవలసివచ్చెను. సాధారణముగా ఎకరము మాగాణిలో ఒకవరిపంటవలన 1,600 పౌనులధాన్యము, దానికి తగినంత గడ్డియు ఫలించును. వీనిలో 16 పౌనుల నత్రజనియు, 20 పౌనుల స్ఫురికామ్లమునుండును. అందుకంటె ఎక్కువఫలించిన భూమిలో ఎక్కువగాను, తక్కువ ఫలించిన భూమిలో తక్కువగాను నత్రజనియు, స్ఫురికామ్లమును నేలలోనుండి తీసికొనబడును. ఎక్కువ తక్కువ ఫలితమునుబట్టి అనుగుణముగా ఎరువులను వేసినయెడల భూమి పంటకు పూర్వమువలె సారవంతముగా నుండును. కాబట్టి సాధారణముగా 16 పౌనుల నత్రజనియు, 20 పౌనుల స్ఫురికామ్లమును ఒక ఎకరమునకు ఒకపంటకు అవసరము. పశ్చిమదేశములలోవలె ఎక్కువ పంటలు పండవలెనని కోరెడువారు ఎక్కువగా వేయవలెను. ఎనిమిదవ పేరాలో స్పెయినులో ఎకరమునకు 5,700 పౌనుల ధాన్యము పండెననియు, 600 మొదలు 800 పౌనుల రసాయనపుయెరువులను వాడుచుందురనియు వ్రాసియుంటిని. ఆయెరువులలో 48 మొదలు 64 పౌనుల నత్రజనియు, 60 మొదలు 80 పౌనుల స్ఫురికామ్లమును ఉండును.

15. రసాయనపు ఎరువులను కొనువారు రెండు ముఖ్యవిషయములను గమనించవలెను. వెంటనే పయిర్లకు వినియోగపడుటయు, వెలలును ఈవిషయములను లక్ష్యపెట్టనియెడల రయితునకు లాభము రాకపోవచ్చును. ఈక్రిందిపట్టికలోని వెలలనుబట్టి ప్రస్తుతము మన ఆంధ్రదేశములో నత్రజని యెరువుల వెలలను తెలిసికొనవచ్చును.

వరుస సంఖ్య	ఎరువు పేరు	ఒక పౌను నత్రజని వెల	
1	ఆముదపు పిండి	రు.	1- 0 8
2	వేరుసెనగ పిండి	,,	0-12-6
3	నైట్రేటు ఆఫ్ సోడా	,,	0-10-0
4	సల్ఫేటు ఆఫ్ అమ్మోనియా	,,	0 . 7-5
5	కాల్సియము సైనామైడ్	,,	0- 6-3

16. మద్రాసురాజధానిలో వరికి కొంత పశువులయెరువులు, లేదా, పచ్చిరొట్ట వేసి, ఎకరమునకు 80 పౌనుల సల్ఫేటు ఆఫ్ అమ్మోనియాయును, 112 పౌనుల సూపర్ ఫాస్ఫేటును వేసినయెడల, లాభకారిగా నున్నదని వ్యవసాయశాఖకు డైరక్టరుగానున్న ఆండర్సన్ దొరగారు వివిధప్రాంతముల అచ్చటచ్చట చెప్పుచున్నారు. పశ్చిమదేశములలో రయితులవలెనే మనరయితులు సయితము కొద్దిగా ఎరువులు వేసి, కొలదిఫలితమునకు తృప్తిపడక, తమ భూమికి కావలసినంత వేసి, తమభూమిలో పండగలిగినంత పండునట్లు చేయుదురని నమ్ముచున్నాను. ఈసందర్భములో వ్యవసాయశాఖవారు ముందుగా ప్రయత్నములు చేసి రయితులకు నచ్చచెప్పవచ్చును.

నైట్రేట్ ఆఫ్ సోడా (Nitrate of Soda)

17. ఇది నత్రజనిసంబంధమైన యెరువు అయినను, మాగాణికి అంతగా నుపయోగించదు. నీటిలో కరిగియుండునే కాని, భూమిలో ఐక్యము కాజాలదు. మన మాగాణిభూములలో ఒకమడిలోనుండి మరియొక మడిలోనికి నీటిని పోనిచ్చుచుండుటవలన మనము ఏమడిలో ఎరువును వేసితిమో ఆమడికి ఉపయోగము లేకపోవచ్చును. ఇది మాగాణికితప్ప మిగిలినపైర్లకు, అనగా చెరుకు, అరటి, పొగాకు, ఉల్లి మొదలయిన నీరుకట్టబడు పయిర్లకు చాల శ్రేష్ఠమయిన యెరువు. సరియైన పద్ధతులమీద ప్రచారము జరిపినయెడల మనదేశమందు తోటలకు చాల ఖర్చుకాగలదు.

కాల్సియము సైనమైడ్ (Calcium Cynamide).

18. ఇది ఆంధ్రదేశములో వినియోగ పెట్టబడలేదు. అన్నిటికన్న పైరుకు శ్రేష్ఠమైనది.

19. పరిశీలనార్హ చెరకు ముఖ్యమైన పంట; కాబట్టి దానికి యెరువులు ఎంతెంత కావలసినది ఆలోచింపుము. దీనికి, ఎకరమునకు షుమారు 100 మొదలు 200 పౌనుల నత్రజనియు, 40 మొదలు 80 పౌనుల స్ఫురికామ్లమును (Phosphoric Acid) కావలసి యున్నది. అనగా 500 మొదలు 1000 పౌనుల సల్ఫేటు ఆఫ్ అమ్మోనియాగాని, 625 మొదలు 1250 పౌనుల నైట్రేటు ఆఫ్ సోడా కాని వేసిన యెడల కావలసిన నత్రజని లభించును. 200 మొదలు 400 పౌనుల సూపర్ ఫాస్ఫేటు వేసినయెడల కావలసిన ఫాస్ఫారిక్ ఆసిడ్ లభించును.

20. ఇప్పటిప్పుడు అరటితోటలు సయితము ప్రాముఖ్యము నొందుచున్నవి. వీటికి అధికముగా యెరువులు వేయుట అవసరము. ఎకరమునకు 800 చెట్లు ఉన్న వనుకొందము. 160 పౌనుల నత్రజనియు, 160 పౌనుల స్ఫురకామ్లమును కావలసి యుండును. కాబట్టి 800 పౌనుల సల్ఫేటు ఆఫ్ అమ్మోనియా, లేదా 1000 పౌనుల నైట్రేటు ఆఫ్ సోడా, వేసిన యెడల కావలసిన నత్రజని లభించును. 800 పౌనుల సూపర్ ఫాస్ఫేటు వేసినయెడల 160 పౌనుల ఫాస్ఫారిక్ ఆసిడ్ లభించును. పెట్టుబడియు సయితము ముఖ్యముగా గమనింపవలసి యుండును. సరి ఎకరమునకు రు 12-8-0 చెరకునకు రు 55-0-0, అరటికి రు 110-0-0 అవసరము. నైట్రేటు ఆఫ్ సోడా వేసినయెడల ఇంకను కొంచెము ఎక్కువ పెట్టుబడి అవసరము. ఈలోపల పశ్చిమదేశములలో పోటీలు ఏర్పడి, కొన్ని యెరువులవెలలు తగ్గిపోవుచున్నవి. రయితులు వెలలను తెలిసికొనుచుండవలెను. మట్టి పైరులకు క్షారసాయనపు యెరువుల నుపయోగింపవచ్చును గాని, వానలు సకాలములో నుండనియెడల పయిరులకు నష్టము వచ్చును. కాని, యీ యెరువులలో అనుభవము గలవారిసలహా పుచ్చుకొని, కొద్దికొద్దిగా మాత్రమే వాడవలసియుండును. వీటిని వాడుకొనుపద్ధతి తెలిసినవారికి లాభకారిగానే యుండును. కాని తెలియనివారికి నష్టము కలుగవచ్చును. మామూలు పెంటలు వేసినంతమాత్రమున పంట లెక్కువగా రావు, నాటు యెరువులను, రసాయనపు యెరువులను కలిపి వాడినయెడల ఎక్కువగా ఫలించి పెట్టుబడి పోగా లాభము మిగులును. నాటు యెరువులు చాలినంతలేవని కొన్ని ఎకరములలో ఎరువులు వేసియు, కొన్నిటిలో వేయకయు, కొన్నిటిలో తృప్తికరముగా పండియు, కొన్నిటిలో పండకయు, నష్టపడుటకంటె నాటు యెరువులను, రసాయనపు యెరువులను కలిపి భూమి కంతటికి సమానముగా వేసికొని, భూమియంతటిలోను తృప్తికరముగా పండునట్లు చేయుట మంచిపద్ధతి.

21. ఇంత సులభముగాను, చౌకగాను ఉపయోగించు రసాయనపు యెరువులలో దుర్గుణములు ఉండకపోవునా ? కొన్ని యున్నవి; కాని, హానికరములైనవి కావు. కొందరు వ్యవసాయశాస్త్రవేత్తలు యెరువుల వల్లనైనను పాడువుండునని వ్రాసియుండిరి. షుమారు 60 సంవత్సరములనుండి పశ్చిమదేశములలో అన్నిరకముల పైరులకు ఈ రసాయనపుయెరువులను వాడుచున్నారు. అందువలన వారికి దుష్ఫలములు కాన్పించలేదు, పశ్చిమదేశపు రైతులనుండి తెలిసిన విషయము యిది. వారి అనుభవములను తెలిసికొనినయెడల, వారికష్టనష్టములు మనకు ఏర్పడక, లాభము పొందగలము. ఈ యెరువులు మంచివో చెడ్డవో, తెలిసికొనుటకు వారి 60 సంవత్సరముల అనుభవము చాలదా ? మనదేశములో ప్రస్తుతము విరివిగ వినియోగింపబడు ముఖ్య రసాయనపుయెరువులను గురించి క్లుప్తముగా వ్రాసెదను.

సల్ఫేటు ఆఫ్ అమ్మోనియా

22. ఇది ఆమ్లసంబంధమైన యెరువు. దీనిని ప్రతిసంవత్సరమును వాడుచుండిన యెడల నేలలో ఉండు ఉప్పుగుణము క్షీణించి పులుపుగుణము ఏర్పడును. ఉప్పుగుణము పోవుట మంచిదే కాని, పులుపుగుణము ఏర్పడుట మంచిది కాదు. అట్టిపరిస్థితులు ఏర్పడినప్పుడు సున్నమును పొలములో వేసి దున్నిన చాలును. పశ్చిమదేశములలో, ఎకరమునకు అయిదుసంవత్సరములకు ఒకపర్యాయము 1,000 పౌనుల సున్నము వేసి కలియదున్నుచుందురు. సల్ఫేటు ఆఫ్ అమ్మోనియావల్ల కలుగు దుర్గుణములు సున్నము వేయుటతో సరిపోవును. మన డెల్టాభూములలో సున్నపు పాళ్లు ఎల్లప్పుడు ఏర్పడుచుండునువలన, సున్నము వేయవలసిన అవసరముండదు.

నైట్రేటు ఆఫ్ సోడా

23. దీనిని కొన్నిసంవత్సరములు ఒకే నేలలో వేయుచు వచ్చిన యెడల, కొద్దిగా చవుడు ఏర్పడును. ఇది వేయబడినభూములలో సయితము 5 సంవత్సరములకు 250 పౌనులవంతున సున్నము భూమిలో కలియదున్నవలెను. చౌటభూములకు ఈయెరువును వేయరాదు.

కాల్సియము సైనామైడు

24. సున్నము లేనిభూములలో, అనగా సల్ఫేటు ఆఫ్ అమ్మోనియా ఉపయోగపడని భూములలో, ఇది బాగుగనుపయోగించును. దీనిలో కొంతవిషము కలదు. నేలలో వేసి దున్నవలసినదే కాని, పైరంతటికి వలె పైరుమీద చల్లినయెడల పైరు చచ్చిపోవును. పశువులు గాని, మనుష్యులు గాని పొరపాటున తినినయెడల ప్రాణహాని కలుగవచ్చును. అందువలన దీనిని ఇనుపడబ్బాలలో భద్రముచేసి యుంచుదురు.

సూపర్ ఫాస్ఫేటు

25. ఇది ఆమ్లములో కూడిన ఎరువు. ఇది చౌటినేలలకు ప్రయోజనమువంటిది. పర్రలను సైతము దీనివలన బాగుచేయవచ్చును.

నీకు దృఢకాయుఁడవు గాన మాకుఁ బోలె...
గొడుగు వల—దన్నమునకును గొడుగుడవు;

పాటుఁ బడవు, సుఖముగాఁ బండుకొందు:
నేమొ తిండి మితికి మించ నెపుడు మెక్కి,
తిన్న దఱుగక, వ్యాయామ మన్నమాట
లేక, నిద్దుర పట్టక, లేవలేక,
మంచమునఁ బడి పొర్లాడి, మాటి మాటి
కెదియొ రోగమునను వైద్యునెద ట బ్రదుకు
చుందు మిట. మీరు హాయిగా శుభ్రమైన
భోజనము చేసి, పొలములోఁ బూర్ణముగను
బను లొనర్చుచు స్వచ్ఛమౌ వాయువును, వి
నిర్మలం బగు నీరును, నిర్విచార
మానసమునఁ గల్గి నీరోగమైన దేహ
మునను దీర్ఘాయువున మండ్రు: ముప్ప దేండ్ల
కిచటివారికి సెలవు. నే మేమొ గొప్ప
వార మని, మీరు హీనులం చారయకను
పన్నెలవిసనకఱ్ఱల వలెను సంచ
రించు చుందుము: మీ రూర మించ మంచి
మంచి పంటలు పండించి మాకుఁ బంప,
నోపలు తెలియక వీథుల వెడలి, దుర్వ్య
యములు చేయుచు, నెలపుట్టునప్పటికిని
చేత దమ్మిడి లేకయుఁ, జిల్లరప్పు
లను, బదుళ్లను జేయుచు, లంఘనములు
పడవలె లోకయాత్రను గడపుచుండి,
నేటికో వ్రేలువిడుచును మించు నుంటి.

చక్కఁ బండించుకొని తిని, యొక్కరి కిడి,
పాఁడితో మెలఁగుదురు మీ రిపుడు: నేది,
పాడి పాడియ్యోఁ; దగవులఁ బడుట, తిట్టు
వడుట, చిక్కులు పడుటయు, బడుగువడుట
యేకద కృషీవలోత్తమ! యెందు నీకు
నేమములు మాకు లేవుగా; నీయదనులు
పదనులును, దేవతాభక్తి పట్టనముల
లోని మాకెక్క-డివి? పొట్టలోని కింత
దొరకిన నె యద నుదరంబు లొట్టుకొనుచు
పదను; దైవము లేదు దేవతయు లేదు.

ఉన్నవానిని గనినఁ జూపోస కతనిఁ
బొడు చేయనె భక్తి. మీపాటివారు
గారు పౌరు, లేయూరిపై నూగు వడిన,
మీపను లవేమొ, మీ రేమొ-మిట్టిపడరు;

ప్రాల్లొటలు లేవు; మావలె 'దొళ్లుదొపు'
వ్యయము చేయరు; వ్యర్థములైన సరకు
లెల్లఁ గొనుచును బిచ్చగాఁ డింటికడకు
వచ్చినను గూలి చేయలేవా య టనరు;

ఆటలకుఁ బాటలకుఁ బోవ; రదను దప్ప
నేఁడనియుఁ జేయఁబోరు, మీ-రేకులంబు
వారొ, యేన్నత్తివారొ, యేవాడవారొ
యుట్టనను, చట్టునను, మఱి కట్టునలనఁ
జెల్పురుగ; మావలెనె మీరు తెలియకుండ
మనల: రక్క-డ బాఁడను, మాల యొక్క-
వేమమున నుప్పు, మర్యాద వెడలిపోయె;

వానికిక్కడ నేమను బాఁడఁ బంక్తి
జనుని, నీగొప్ప నేమనుఁ జెనఁకి యూరేఁ
డతని; నిద్దఱు నొక్కచో నాడుచుండు,
రిద్ద అరుకబల్లపైఁ దింద్రు, రిద్ద రొక్క-
పనికొఱకు గ్రుద్దులాడుదు: రనిన నాల్క-
తెగిపడదె జాపకదుల సీతీరువార
లంచుఁ; గులముమర్యాద మాయందె కలదు!

ఒక్కరిం గాంచి యొక్క రా వెక్కువయును,
దక్కువయు నున్నయట్లు యథార్థముగను
దగుగుచుందురు-కులగుప్తిఁ దిరుగఁబోరు
కర్షకా! మావలెను మీరు కానికూళ్లు
దినరు, తినినను గొప్పయంచనరు, తినియుఁ
దిననివారివలెను మీరు దిరుగఁబోరు;

దొంగతిండ్లను దినరు; మెత్తు రని వారు
వీరుఁ జేయుమనిన పను ల్చేసి మోస
పోరు; మీ రన్నిజాతులవారిఁ దాఁక
రగద, మావలె మీరు వారు స్పృశియించి
నట్టివస్తువు ముట్టుదు రయ్య చెపుమ!
ఎందు నాచార మాయువు నెనఁగఁజేయుఁ;
బందుగను బబ్బమునఁ దప్ప వలసినప్పు



కృష్ణాసాగర సంగమ మహోత్సవము హంసలదీవి



యాత్రికులు మార్గమధ్యమున [illegible]



యాత్రికుల [illegible]ప్రయాణము



దేవాలయముఖమంటపము



[illegible] చెంత యాత్రికులబసలు



కృష్ణానదియందు పడవలు



[illegible] చెంత యాత్రికుల [illegible]



[illegible] దేవాలయము

డెల్లఁ గొందురె మీరు మీయిండ్లలోన
గారెలును, గజ్జములుఁ, బొనకములుఁ, బాయ
సములు? వెచ్చని యన్నమొ, చలిదియన్న
మో భుజింతురు; వేళకుఁ బొలము పోయి
వేళ కేతెంచి తిందురు పాళముగను-
మీరు మావలెఁ దిందురె మితికి మించి?

కాలు వానిదె యని ముల్లు కాలుకుట్టి
ముల్లు దీయించు కొందురు పొలములోన
మీరు మాలనిచే-నిట నేము మాది
గకును జెప్పుల కొలుతికుఁ గాలు సాఁప
కొల్చు కొమ్మందు, మింతె మాకుఁ గలగొప్ప.

తక్కినవి సర్వమును మీకు లొక్క-; పల్లె
టూళ్లలో నున్న సుఖము, నాయూళ్లలోని
కట్టు, స్నేహంబు సన్మోక్షస్వ గౌరవంబు,
సర్వవస్తు సమృద్ధియు, సర్వసహన
మున్న చే పట్టణములలో! నుండనచ్చు
నరుడుగా-నిప్పు డీపుడు మీయందుఁగూడఁ
బట్టనమునకుఁ బలుమాఱు వచ్చి పోవు
మంచుకతమునఁ బిన్నవా రొక్క-కొంత
యనుకరించుచు నున్నవా, రంతెలోన
నాగరిక చిహ్నములు రావు; నాగరకత
కర్థ మిప్పుడు వే అయ్యె-సర్థశూన్య
మయ్యె ననవచ్చుఁ! బల్లెటూ రన్న గొప్ప,
పట్టణం బన్న రాదు; మీవాఁ డొకండు
పట్టణములోనఁ జదివి చేపట్టినట్టి
తెల్వితేటలు వినుము-బుద్ధి యొకయింత
యున్నఁ బట్టణ మేమి, పేటొక్క టేమి;
లేనివారి కదేమియు లేదు-పట్ట
భద్రుఁ డై వచ్చినాఁడు స్వభవనమునకు;
ఆఁడువారిని, మగవారి నన్ని వర్ణ
ములజనులఁ జూచి యాక్షేపమున హసించు:

నేమిజు ట్టది, కట్టది యేమి, మొద్దు
చెప్పు లేమిటి? యీయిండ్లచేరువలనె
పసుల దొడ్లేమి? యీపేడవాసనకును
దాళఁ గూడదు. గృహముల దాపునందు,
నాయనా, గొడ్లఁ గట్టింప కోయి, యనియె.

బిడ్డ! నీవలెఁ జదివిన దొడ్డవారె
పేడలోపల నున్నది "లేడి" యమ్మ
టంద్రు, మంచిది గాదె, యి ల్లలుకుకొనుట
యందుకే యుందు రపుడు, దప్పందు లేదు
నాపుడును-వార లెఱుఁగరు; నాకు నచ్చ
దింకమీఁదటఁ బశువుల నిచట నుంప
నీకు మని నాఁగఁ బొలములోనికిని బంపు;

పల్లె రొక్కటఁ గూర్చుండి బట్టపైట
సిగ్గుమాలెద రిచట నిస్సి, పెంచియింప
దద్ది నా కని పసులఁ బాపనల కనిచి
పట్టిచోట మఱుఁగు దొడ్డిఁ గట్టఁ జేసె;
నింక నెన్నియొ కలవు! బా రిట్లు లుంద్రు
వెన్క-ముందులు తెలియని విద్దెకాండ్రు.

వారి నిందించెదరు పల్లెటూరివారి,
వా రసహ్యించుకొందురు పల్లెటూరి
వారి, వారలు నిందింత్రు పల్లెటూరి
వారి; వారలు పల్లెలోపలనె పుట్టి
నారు-వారికి మాత్ర భూసార మింత
తెలియ దింక నేమి తెలియు సన్నలివిషయము
లోయి కర్షక! పురముల నున్నవార
లందఱును మోసగాండ్రె, వా రందఱును శ
ఠాత్ములే; యొక్క-పనిలోన సత్ప్రవృత్తి
లేదు, నమ్మిక మాటాడరాదు వారి
తోడ- నమ్మంగ మోసంబు గూడియుండుఁ,
గొనఁగ వంచనయందు లోకొనియె యుండు;

మంచి పని చెడ్డ దిచ్చును మనకు సొమ్ము
పెచ్చుగాఁ బుచ్చుకొని; మంచివి గలవేని
చెడ్డవని మనయొద్దవి చేదుకొనును
దక్కు-వకు; మంచివారలే తప్పకొంద్రు
మన కదేటి కటంచు, నేమాటకైన-
తెలిసినట్టిది యడిగినఁ దెలియ దంద్రు.

ఎఱిఁగియును దప్పకొంద్రు మా కేల యంచుఁ;
బలుకరించినఁ దమమీఁదఁ బడు నటంచుఁ
జూచియును జూడనట్లు ముసుఁగులు వైచి
కొని చరింతురు. మీరో, యెక్కొత్తవాఁడు

నూఁరిలోనికి వచ్చిన నూర కుండ
కెవ్వ? రేయూరు? మీ రెవ్వరింటి కేఁగె
దరని యడిగెద; రంతలోఁ దాళ, రతని
యి ల్లెచట నన్న- మీ కాయ నేమి యగును?
ఏమిపని మీకు? నెలజీత మెంత? వారి

యిల్లు నే నెఱుఁగుదును రం, డిదిగో, సందు
చివర నున్నది-యనుచు వచ్చి యిలు సూపి
పోవుదురు. చూచినావె కాఁపు తలమాని
కంబ, యిక్కడి యక్కడి గౌరవములు!

ఆఁడువారల కాఁడువా రన్ని తెగలు
పిన్ని యని, యక్క- యనుచు వావి వరుసలను
గలపికొని పల్లెటూళ్లలో మెలపుతోడ
సంచరింతురు: పురిలోని మించుఁబోండ్లొ
రొకరి నొక్కరు పిలువరు, నొకరిఁ గనరు;
నొకరి నొక్కరు పేళిన రొసరిచెదరు;

బంధువులనైన, నేమి బూబట్టకట్టు;
కొప్పు వెట్టుకొనును, జిన్నకుట్ర పైన
దపుడు వెంకమ్మ; పుల్లమ్మ కేమి వచ్చె,
ముదిమొగము వడియెఁ బసుపుఁ బూసికొనుట;
బెద్దముత్తైదువ వలెనె నేయుఁ బెద్ద
పైట యని తాము నిన్నటివఱకుఁ దాల్చి
నట్టివానిని నిందింతు రయ్య కృషిక!

పురిని నిందింపఁగా నేను బూనలేదు,
పల్లెటూరిని బొగడఁగా వలయు నంచు
నెంచ లే, దిచ్చట నచట నెసఁగుచుండు
తారతమ్యము లొక కొన్ని తారకాణ
కై వచించితి; నిచ్చట నంద ఱట్టి
వార లుండరు, నచ్చటివారు శుద్ధ
మానసులు గారు నెల్లరు; మాటమీఁద
మాట వచ్చుట నంటిని-మఱియొకవిధ
మునను దలఁపకు మయ్య; యేమొ పనిమీఁద
నెచ్చటికొ పోవువాని నే నిచట నాఁపి
కాలమును వ్యర్థపఱచితిఁ, గాన నెంత
సేపు ని న్నిచ్చట నిలిపి చేసినాఁడ
నో పనికి విఘ్న -మింక నేను నొకకొంత
యంగడికిఁ బోయి వచ్చెద; నన్నిపనులు
చూచుకొని మరలునపుడు సుంత మాగృ
హమున కేతెంచి యింతదాహమును గొనుము.

లేదు స్వామి! క్షమింపుఁడీ, లేదు తెలుప-
మీకు మాకును భేద మేమియును నెప్పు
డైన నున్నద! వచ్చెద నవల నాలు
గైదునాళ్లకు లోపల, నపుడు నత్తు
జున్నుఁ బాల్వట్టుకొని: యీన నున్న దొక్క
గేదె; పిల్లలఁ జూచి గోఁగెదను నాఁడు.

సెలవు దయచేయుఁడీ దండములు! శుభంబు-
చూడు మందువె, యమ్మాయి సుఖపడియెడు
మంచి సంబంధ మున్నది-మాటలాడు
కొంద మవతల మంచిది యుందు నయ్య!

సంగీతము—స్వరావళి

వింజమూరి వరాహ నరసింహాచార్యులు గారు

సుమారు శతాబ్దమునాటినుండియు మనవారేమి, పాశ్చాత్యు లేమి, హిందూస్వరావళియొక్క ప్రాశస్త్యమును గూర్చియు, శాస్త్ర సమ్మతిని గూర్చియు వివాదపడుచునే యుండిరి. బహుప్రాచీనకాలమునుండియు మనదేశపు ప్రజలు స్వరావళి నెఱిగియుండిరనుటను గ్రీకు దేశస్థుల చరిత్రలేమి, మనదేశపు చరిత్రలేమి, శాసనములేమి, చెప్పుచున్నవి. ప్రాచీనకాలమునుండియు సంగీతము మహోపదవియందుండుట యేకాక, ఇటలీదేశపు శాస్త్రవేత్తయగు 'ఫియట్లో జ్లైసరినా', 'హెల్మ హోల్ట్జ' శాస్త్రజ్ఞుడు మున్నగువారు తెలిసిన సంగతులు మనవారప్పటికే యెఱిగియుండిరను సంగతి మరవకూడదు. తమ దివ్యజ్ఞానమున నెఱిగిన మన ఋషులు చెప్పు సంగతులు భౌతికవిమయాతీతమైన మన కగ్రాహ్యములై పాఠభేదములకు గారణము లగుచున్నవనాశ్చర్యము లేదు. శ్రుతుల గూర్చియు, వివాదిమేళనలను స్వరముల గూర్చియు, గ్రామమూర్ఛనల గూర్చియు నిట్టి వివాదము లనేకములు బయలువెడలుచున్నవి. మహాబుద్ధిమంతులగు 'ఫింగేలు', 'సహస్రబుద్ధి', 'రాజా సౌరేంద్రమోహన టాకూరు,' 'చిన్నస్వామి ముదలియారు' మున్నగు సంగీతప్రియులు, విద్వాంసులు పైసంగతులను విమర్శించి మార్గదర్శకులైరి. కాని యిటీవల 'కృష్ణాజి బలాల్ దేవల్ గా' రనునాయన వీరి విమర్శనలను చక్కగ జదివి వీరి తలంపులను ఖండించియుండెను. ఈయన చెప్పు ఖండనమంతయు నిట వ్రాయుట ప్రస్తుత వ్యాసముయొక్క యుద్దేశము కాకపోవుటచే స్వరావళిగూర్చి యీయన చెప్పుసంగతులను ముఖ్యముగా వ్రాయువాడను.

స్వరావళిగూర్చి నేర్వకముందు ధ్వని (Sound) గూర్చియు, నిది స్వర మెట్లగుచున్నదియు మొదలగు సంగతులు తెలియవలయును. ఈసంగతులకు మనవారేమి చెప్పినదియు, నందులకు జ్లైసరినా, హెల్మ హోల్ట్జ శాస్త్రవేత్త లేమి చెప్పినదియు నెంచునప్పుడు వీరి యభిప్రాయములకు భేదము లేమియు లేవని గ్రహింతుము. ఎట్లో యీక్రింది విధమున చూతుము—

ధ్వని

మన శాస్త్రజ్ఞుల అభిప్రాయము

శ్రుతి. శ్రు=వినుట

"శ్రవణయోగ్యా ఏవ శ్రుతయః" (రాగవిబోధ.) "శ్రవణేంద్రియ గ్రాహ్యత్వాత్ ధ్వనిరేవ శ్రుతి ర్భవేత్."

మరియు,

"ప్రథమశ్రవణా చ్ఛబ్దః శ్రూయతే హ్రస్వమాత్రకః;
సా శ్రుతిః సంపరిజ్ఞేయా స్వరావయవ లక్షణా."

అని. ధ్వని అనగా—చెవికి వినబడు నట్టిది.

పాశ్చాత్యుల అభిప్రాయము

ధ్వనియన నేది వినబడుచున్నదో అదియే. అది యెఱుంగుటకు మన చెవియే ప్రధానము. శ్రవణేంద్రియములోని నాడిమాత్రము వినుచున్నది. (Holmes)

ధ్వని మన చెవికి వినబడుచున్నది. ఇది కలుగజేయుటకు వలయు స్పందనములు (Vibrations) మనకు వినబడకపోయినను ధ్వనియందు కలవు. చెవిటివాడు ధ్వనిని వినకపోయినను ఇవి కలవు. కావున ధ్వని స్పందనములవలన కలుగుచున్నది. (Blesrena)

స్వరము

మన శాస్త్రజ్ఞుల అభిప్రాయము

(౧) "తంత్రీ-మేరు-సారీ-సంశ్లేషోద్భవా యే ధ్వనయః తే శ్రుతయః శ్రుతిశబ్దవాచ్యాః" (రా. వి.)

(౨) "శ్రవణయోగ్యతా అనురణనాత్మకస్య స్వరాఖ్యస్య దీర్ఘధ్వని ర్వర్తతే." (రా. వి.)

(3) "శ్రుత్యనంతర భావీ యః స్నిగ్ధో ఽనురణనాత్మకః;
స్వతో రంజయతి శ్రోతృచిత్తం స స్వర ఉచ్యతే."
(సంగీతరత్నాకరము)

పాశ్చాత్యుల అభిప్రాయము

సంగీతవాద్యములందు కలుగు ధ్వనివలె స్వరము మనకు శ్రావ్యముగను, మృదువుగను వినబడును. (Holmes)

ధ్వని స్వర మగుటకు అది చెవికి ఇంపుగ నుండవలెను. (Blesrena)

"అనురణనాత్మకధ్వని" (Hormonics)

మన శాస్త్రజ్ఞుల అభిప్రాయము

"అనురణనాత్మకో ధ్వనివిశేషః యస్మాత్ సంభవతి తాదృక్ లక్షణ ఉదీయాత్-తదా ప్రథమతంత్రీ బంధనీయా." (రాగవిబోధ)


ఒకప్పుడు నారదుడు తన వీణను పరీక్షించుచు గూర్చొనియుండగా నది గాలిచే మీటబడి ప్రథమమున ముఖ్యస్వరము (షడ్జము), క్రమముగా తక్కినవియు, నిట్లు స్వరమండలిని పలుకగా వినగలిగెను అని మనవారు చెప్పుదురు. మాఘకావ్యమందు నిట్లు చెప్పబడినది. పాశ్చాత్యులు భౌతికశాస్త్రములందు ప్రజ్ఞావంతులుగ నుండి చెప్పిన సంగతులే మాఘగ్రంథకర్త కాలమునాటికి శ్రద్ధాభక్తులతో గమనింపబడిన సంగతి విశదమే. సోమనాథుడు 'రాగవిబోధ'యందు 30, 31 ఆర్యలందు వీని గూఢత్వమునుగూర్చి చెప్పుచు వీని "స్వయంభూ" స్వరములని పేర్కొనినాడు. (స్వస్మాదేవ భవంతీతి స్వయంభువః.) రెండుమెట్లలకు బిగింపబడిన తీగె (వీణమధ్య) కదలునప్పుడు కలుగు శ్రుతినుండలి స్వయంభూశ్రుతులు. "మేరుగతస్వయంభూస్వరపంక్తి ప్రామాణ్యేన" అని 84 వ ఆర్యయందు చెప్పినాడు. వీని ననుసరించి విద్వాంసులు తమ స్వరములను సరిచూచుకొనెదరని యని కూడ చెప్పినాడు.

పాశ్చాత్యుల అభిప్రాయము

*తంత్రిని మీటినప్పుడు అది ముందుకు వెనుకకు కదలుటయేకాక, మధ్యమధ్య, అనగా రెండుభాగములందును, మూడుభాగములందును, ఇట్లే నాలుగు మొదలగు భాగములందును, కదలుచుండును. ఇందల్ల ప్రత్యేకప్రత్యేకములైన ధ్వనులు కలుగుచున్నను, ఇవి అన్నియు నేకకాలములోనే జరుగుచుండుటచే నీవిశిష్టధ్వను లన్నియు ప్రథమధ్వనియందు మిళితమై యొక్కస్వరమునే కలిగించుచున్నవి. మనకు ప్రధానముగ వినబడునదే ప్రథమస్వరము (షడ్జము); తక్కినవన్నియు ననురణనాత్మకధ్వనులు (Harmonics) అని పిలువబడుచున్నవి. (Holmes)

ఇక హెల్మహోల్ట్సు యిట్లు చెప్పినాడు: రెండుమెట్లలకు గట్టబడిన తీగెను మీటి పరీక్షించునప్పుడు మెట్ల (మేరు) వద్ద నిశ్చలముగ నుండుటయు, మధ్యభాగములందు కొన్నిచోట్ల తీవ్రముగ గదలుటయు, మరికొన్నిచోట్ల మందముగ గదలుటయు మొదలగువాని జూచుము. మధ్యభాగము, మూడుభాగములు, నాల్గు మొదలగు భాగములస్థలములందు కలుగు ఈకదలికలు తీగెపొడవున కడ్డముగ (Transverse) నుండును. ఇప్పు డెల్లధ్వనులు కలుగుచున్నను తీగెయంతయు కదలునప్పటి ప్రథమస్వరము (షడ్జము - Fundamental note) మధ్యస్వరములకన్న ముఖ్యమగుచున్నది. ఈతీగెయొక్క మధ్యను జాగ్రత్తగా నొక్కితిమా, దీనికి పైస్వరము అనగా రెట్టింపు స్వనముకలది వినబడును. ఇప్పుడే తీగె రెండుభాగములందు చలించుచు, నీమధ్యప్రదేశమందు నొక్కినచోట నిశ్చలతను కలిగియుండును. ఈప్రదేశమును ముడి (Node) అందురు. ఇట్లు మూడుభాగములందు, నాలుగు మొదలగు భాగములందు తీగెను నొక్కి హెచ్చు స్వరములను ఒక్కొక్కస్థాయి(Octave) హెచ్చుగా పలుకువాని కలిగించవచ్చును.

ఇట చూడుడు:



1. తీగె అంతయును కదలుట. 2. మధ్య నొక్కినప్పుడు రెండుచోట్ల కదలుట. 3. మూడుభాగములుగ కదలుట. 4. నాల్గుభాగములుగ కదలుట.

ఇట తీగె అంతయు కదలునప్పుడు ముడి లేదు. రెండుభాగములుగ కదలునప్పు డొక్కముడి (Node), మూడుభాగము లప్పుడు రెండును, నాల్గుభాగము లప్పుడు మూడును ఇట్లు కలుగుచుండును. ఈభాగముల (Ventral Segments) నుత్పన్నమగు స్వరములనే మనవారు "శ్రుతిమండలా స్వరాః" అని చెప్పుచుండెరి.

సంవాదిస్వరములు

మన శాస్త్రజ్ఞుల అభిప్రాయము

సరళప్రమాణమున నుండు చలనములుగల స్వరములను మనశాస్త్రజ్ఞులు సంవాదిస్వరము లని చెప్పుకొనుచుండిరి.

"సంవాదినాం సమాశ్లో, రంజనకారీ భవే దితిన్యాయాత్;

నిత్యం నిశ్శంకాదిభి, రిహాపి సంవాది సాన్నిధ్యమ్." (రా. వి.)

శార్ఙ్గదేవులు రత్నాకరమందు-

"చతుర్విధాః స్వరా వాదీ సంవాదీచ వివాద్యపి;

అనువాదీచ వాదీతు ప్రయోగే బహులః స్వరః"

అని చెప్పినారు.

పాశ్చాత్యుల అభిప్రాయము

స్వరములు ఏకకాలమందు పలికింపబడిన కాని, ఒకటివెంబడి నొకటి పలికింపబడినకాని, యవి సరళమైనవ్యత్యాసము కలిగియుండిన, శ్రావ్యముగ నుండును; అనగా నవి నిమిషమునకు చేయు స్పందనలయొక్క ప్రమాణము (ratio) సరళముగ నుండవలయునని హెల్మహోల్ట్సు యెంచినాడు. ఇట్టి స్వరముల నాలుగువిధములుగ నితడు పేర్కొనెను.-

(1) Unison or octave = శుద్ధసంవాది.

(2) Perfectly consonant = సంవాది.

* ప్రత్యేకమగు రెండుతీగెలుగల వాద్యమున (Diachord instrument.)

(3) **Consonant** = అనువాది.

(4) **Dissonant** = వివాది.

ఇక మనశాస్త్రజ్ఞులు తమ స్వరముల నెట్లు గ్రహించినదియు జూచుచు, నాస్వరముల యన్యోన్యతగూర్చియు, వీణె మొదలగు తంత్రీ వాద్యములందువీనిస్థానములు, అవికలుగజేయుస్పందనముల(Vibrations) తారతమ్యము మొదలగుశాస్త్రవిషయములగూర్చియు నేర్చుకొందము. పైవిధమున మనవారు పాశ్చాత్య విజ్ఞానులకు తీసిపోనట్లే యీసంగతులందును వారి కెర్యోపె నెనుదీయరు. తమ స్వరముల యేర్పాటునకు ముఖ్య సంవాదిత్వమే (perfect concord) కారణమని పలుమారు శాసించుచుండిరి. వీనిని బాగుగ గ్రహించి దేవల్‌గారు ఈవిషయముగ పరిశోధించి స్వరావళిని చక్కగ వ్రాసిరి. ఈసంగతులు చెప్పుటకు ముందు ముఖ్యముగ నీయంశములు గమనించవలయును.-

(1) రెండు తంత్రులు బిగింపబడిన తంబూరవంటి వాద్యమును (Diachord) తీసికొనుట ముఖ్యము. రెండుబిరడాలమధ్యగల తంత్రియొక్క పొడవు 36 అంగుళము లుండవలెనని దేవల్ యొక్క అభిప్రాయము. ఈరెండుతీగెలు ఒక్కరీతిగ శ్రుతిచేయవలెను. తీగెలక్రింద సారిక (movable feet) ముందునకు వెనుకకు జరుగుచుండును. కావలసిన స్వరము లిందువలన కలుగును.

(2) సారికయొక్క యెత్తు తీగెను తాకీతాకనట్లుల మాత్రముండవలెను.

(3) ఒకతీగె శ్రుతి చెప్పుటకును, రెండవది వివిధస్వరములు చెప్పుటకును ఉపయోగించుచుండవలెను.

(4) కావలసిన స్వరము పలికించునప్పుడు తీగెను సారికపై జాగ్రత్తగా నుంచవలెను. వ్రేలిగోరుతో మెల్లగ మీటవలెను కాని క్రిందకు తీగను బిగించునట్లు ఒత్తిడి యుంచరాదు.

సూత్రము 1. షడ్జస్వరము:— పైన రెండు మేరుల మధ్యనున్న తీగె కదలునప్పుడు ముఖ్యముగ బ్రహ్మస్వరము షడ్జము పలుకునని చూచితిమికద.

"మేరుశిలవ్యతిర్యత్తంత్రీరవే సః షడ్జ అభివ్యజ్యతే." (రా. వి.)

ఈతీగె పొడుగు అం. 36 లుగ నెంచితిమికద. ఇది నిమిషమునకు కలుగజేయు స్పందనములు **240** గ భావింతము.

సూ. **2.** ఈతీగె మధ్యప్రదేశమందు ఈషడ్జమునకు ఒకస్థాయి హెచ్చుగల షడ్జమే కలుగునని యిదివరలో నెంచితిమి. "మధ్యస్థానస్థః షడ్జః ద్విగుణసమః" (రా. వి.) **18** వ అంగుళమున కలుగు స్వరము హెచ్చు షడ్జము. దీని స్పందనములు మొదటి వానికి రెట్టింపు: అనగ, **2 × 240=480** గ నుండును.

సూ. **3.** ఇట్లు తీగెపొడవు తగ్గుచుండినకొలది హెచ్చుస్వరములు కలుగుచుండును.

సూ. **4.** అనగా తీగెపొడవు తగ్గుకొలది స్వరము కలుగుటకు నలయు స్పందనలు హెచ్చుచుండును. ఇట్లే స్వరములు, లేక వీనికాధారములగు స్పందనలు, తగ్గుకొలది తీగెపొడవు హెచ్చుచుండును. ఈ 3, 4 సూత్రములు పైసూత్రములవలన నూహింపబడినవే. 4 వ సూత్రము నిట్లు మనవారు చెప్పిరి:—

"తంత్రీ తంతుస్వరో జ్ఞేయః దీర్ఘహ్రస్వత్వ ప్రమాణతః"

ఈసూత్రములను గణితశాస్త్రసమ్మతిని సాధయుక్తరములలో నిట్లు చెప్పవచ్చును.-సౌలభ్యముకొరకు-Vn=ln అంగుళములు పొడుగుగల తీగెయొక్క స్వనము, లేక స్వనమున కాధారమగు చలనముల సంఖ్యగ నెంచుదము. **U=1** అంగుళములుగల తీగె చేయు స్పందనములు (చలనములు)గ నెంచుదము. అనగా నిట **U=240** స్పందనలు. **l**=తీగెయొక్క పొడవు. అనగా షడ్జమును కలిగించునప్పటి రెండు మేరులకు మధ్య గలతీగ యిట 36 అం. ఇక గణితశాస్త్రము ప్రకారము—

$$Vn \times ln = U \times l \quad \ldots \ldots \ldots \ldots A$$

$$Vn = \frac{U \times l}{ln} \quad \ldots \ldots \ldots \ldots B$$

$$ln = \frac{U \times l}{Vn} \quad \ldots \ldots \ldots \ldots C$$

ఇట్లు చెప్పవచ్చును. ఈముఖ్యసూత్రములననుసరించి మధ్యమము మొదలగు స్వరముల నెంచుదము.—

మధ్యమము:—"మధ్యస్థానస్థః మధ్యమః" (రా. వి.)

"ఉభయోః షడ్జయో ర్మధ్యే మధ్యమం స్వర మాచరేత్." (సంగీతపారిజాతము)

సూ. 5. లగ్గు హెచ్చు షడ్జ స్వరముల మధ్యస్థానమందు మధ్యమము పలుకును. అనగా'స'కును,'స'కును మధ్య $\frac{36+18}{2}$ = **27** అం. పొడవు నందు పలికింపబడును. కావున B సూత్రము ననుసరించి— $Vn=240 \times \frac{36}{27}=320$ స్పందనములు కలుగు చున్నవి. C సూత్రమునవలన— $ln=240 \times \frac{1}{320} = \frac{3}{4} l = \frac{3}{4} \times 36$. అనగా, $\frac{3}{4}$ పొడవునందు మధ్యమము కలుగుచున్నది.

సూ. **6.** ఇందువలన మధ్యమముయొక్క పొడవు షడ్జతంత్రియొక్క పొడవునందు $\frac{3}{4}$ ఉండును. ఈస్వరమునకు నలయు స్పందనలు షడ్జమునకు నలయువానికన్న $\frac{4}{3}$ రెట్లుండును.

పంచమము:-"త్రిభాగాత్మకవీణాయాం పంచమః స్యా త్త్రిపగ్రిమః" (సం. పా.)

సూ. **7.** పంచమము $\frac{1}{3}$ లేక $\frac{2}{3}$ తీగె పొడవునందు కలుగుచున్నది. చివరది హెచ్చు పంచమ మగును. ఇదివరకువలెను **B, C** సూత్రముల ప్రకార మిట్లు తేలును:

$$Vn = U \times \frac{l}{ln} \dots \quad \dots \quad \dots B$$

తీగెలో నిట $ln=36 \times \frac{1}{3}$ లేక $\frac{2}{3}=12$ లేక 24 అంగుళ ములవద్ద కలుగుచున్నది. ప్రకృతము 24 అం. వద్ద కలుగునదే మనకు కావలయును. అందుచే, $Vn=240 \times \frac{36}{24}=360$ స్పందనములగును. అనగ $\frac{3}{2}$ U లేక షడ్జస్పందనములకన్న $\frac{3}{2}$ రెట్లు హెచ్చుగ నుండును.

సూ. 8. ఇందువలన పంచమము షడ్జపుతీగె పొడవునందు $\frac{2}{3}$ భాగమునందు కలుగును. దీనికి వలయు స్పందనములు షడ్జముస్పందనల కన్న $\frac{3}{2}$ రెట్లు హెచ్చు.

ఋషభధైవతములు:—ఈస్వరముల నారయుటకు ముందు ముఖ్య సంవాదిస్వరముల నెంచవలసి యున్నది. షడ్జమునకు ముఖ్యసంవాది స్వరము పంచమము. ఇట్లు మిగిలినస్వరములు కందుము.

స్వరము	సంవాదిస్వరము.
స	ప
రి	ధ
గ	ని
మ	స̇
ప	రి̇
స̇	ప̇

N. B. ఇట్టి గ—*లు ముఖ్యసంవాదులు కావు. ధైవతమునకు హెచ్చు గాంధారము అనువాది యగుచున్నది.

ఈముఖ్యసంవాదిత్వమువలన మిగిలిన స్వరముల నిట్లు కందుము.

సూ. 9. "స-ప-స-మముఖ్యాః సంవాదినః స్వరాః ఏకసంశ్రయాఃగ్నాయః." (రా. వి.)

స, ప లున్ను, మ, స̇ లున్ను ముఖ్యసంవాదిస్వరము లగుచున్నవి. ఇందుచే పంచమము ప్రథమస్వరముగ నెంచినప్పుడు, అనగా పంచమము పలుకు తీగెయందు, పంచమస్వరము హెచ్చు ఋషభస్వరమగుచున్నది. మన స్వరములం దిది రి̇ యగును. పైవిధమున B సూత్రముప్రకారము $Vn=U \frac{l}{ln}$ కావున 7 వ సూత్రముప్రకార మిచట U=360; l=24; $ln=\frac{2}{3} \times 24=16$ అగుటచే, $Vn=360 \times \frac{24}{16}=540$. అనగా C=540 స్పందనలు; లేక మనకు వలయు ఋషభమునకు $\frac{540}{2}=270$ స్పందనములు కలవు. మరియు—

$$ln=36 \times \frac{240}{270}=32 \text{ అంగుళములు; అనగా—}$$

సూ. 10. ఋషభము తీగెయందు 32 అంగుళముల పొడవున బలుకును; లేక షడ్జపుతీగె పొడవున $\frac{8}{9}$ భాగమునందు పలుకును, దీనికి వలయు స్పందనములు 270, లేక $\frac{9}{8}$ రెట్లుండును.

సూ. 11. ధైవతము:—ఈపై ఋషభమునకు ముఖ్యసంవాదియగు నీధైవతము $\frac{2}{3} \times 32=21\frac{2}{3}$ అంగుళము పొడుగున కలుగును. దీనికి వలయు స్పందనములు $\frac{3}{2} \times 270=405$ అగుచున్నవి.

సూ. 12. గాంధారము:—ధైవతమునకు హెచ్చు గాంధారము ముఖ్యసంవాదిగ నుండవలయునుకదా. ఎందుచేతనో మన వారు కొంచెము భిన్నమగుదానినే వాడుచున్నారు. అనగా, పైధైవతమువలన ముఖ్యసంవాది సూత్రముల ననుసరించి హెచ్చుగ $\frac{2}{3} \times 21\frac{2}{3}$ అం. పొడుగున లేక మనకు వలయు $గ=2 \times \frac{2}{3} \times 21\frac{1}{3}=28\frac{4}{9}$ అం. పొడవున కలిగినదై, $\frac{1}{2} \times \frac{3}{2} \times 405=303\frac{3}{4}$* స్పందనములు చేయుచున్నది. కాని కొంచెము గ్రాహ్యముగ నుండుటకొరకు 300 స్పందనములు చేయునట్టి గాంధారమునే యెంచిరి; కావున నిది $\frac{240 \times 36}{300}=28\frac{4}{5}$ అం. పొడవునందు వినుదుము.

సూ. 13. నిషాదము:—ఈగాంధారము ప్రథమస్వరముగ నెంచి పైవిధమున నీస్థాయియందే కల నిషాదమును 8 వ సూత్రముప్రకారము $300 \times \frac{3}{2}=450$ స్పందనలు కలదిగ భావింపవచ్చును. ఇప్పు డిది $\frac{2}{3} \times 28\frac{4}{5}=19\frac{1}{5}$ అం. పొడవున వినబడును. వీనినెల్ల సులభముగా గ్రాహ్యమగునట్లు పటికరూపముగ పొందుపరతును. (చూ. పటికము 1.)

ఈపటికమువలన మనస్వరావళియందు మూడురకముల స్వరన్యాసమునుకందుము. అవి 8: 9; 9: 10; 15: 16; అనునవి. 8: 9 అనునవి మూడుపర్యాయములును, 9: 10 రెండుచోట్లను, 15: 16 రెండుచోట్లను వచ్చుట చూతుము. మధ్యమము స్వరసోపానపరంపరను (సం. ర.) రెండు (tetra chords) భాగములు చేయుచున్నది. మొదటి భాగమందు స-రి, రి-గ, గ-మ అను అంతరములును, రెండవభాగమందు ప-ధ, ధ-ని, ని-స̇ యనునవియు కలవు. ప్రథమభాగమందలి ప్రతి అంతరముతోను రెండవభాగమందలి యంతరము విచిత్రముగ సమమగుట చూడవలెను. మ-ప, ల 8: 9 అంతరము (interval) రెండు భాగములకు మధ్యగ తటస్థమై యున్నది. అన్నిటికన్న చిన్నయంతరవు 15: 16 అనునది గ-మ, లకును, ని-స̇, లకును మధ్య వచ్చును. దీని ననుసరించి వికృతిస్వరములను కనుగొన వచ్చును. ఈ 15: 16 అంతరమునే తీసికొనుటకు కారణ మిది: 7 అంతరములందును కడు చిన్న దగుటయే కాక, (ప.౧.) శంకరాభరణ స్వరముల స్వనముకన్న తక్కువస్వనముగల మరికొన్ని స్వరములే యమర్చవలెను కావున పెద్ద యంతరమందు చిన్నయంతరము లిముడుచున్నవి. ఇట్లు 8: 9, 9: 10 అంతరములుగల నాలుగు ప్రదేశములందును ఈచిన్న 15: 16 అంతరమును గొనిపిన, మరినాలుగు వికృతి స్వరములుకలిగి మొత్తము 12

* ఇయ్యది క్లెమెంట్సుదొరవారి యభిప్రాయప్రకారము మన పూర్వుల 12 వ శ్రుతి ప్రీతి యనుదానికి సమము.

పథకము శంకరాభరణ మేళమునకు తుల్యమగు స్వరమండలి (Diotonic Major Scale)

1	2		3	4	5	* 6	7	8	9	10	11	12
సంఖ్య	స్వరము పేరు		స్పందనములు	స్వరాంతర సంబంధము	ఇంగ్లీషు పేరు	ఇల్లిసు దొరవారి సెంట్లు	స్వరములకు ప్రథమ స్వరముతో సంబంధము	స్వరము కలుగుటకు గల తీగె పొడవు	శ్రుతులు	సెంట్లు	స్వరాక్షరము	రిమార్కులు
1	షడ్జము	C	240					36 అం.	0		స.	
2	ఋషభము	D	270	8: 9	Major 2nd	204	8: 9	32 ,,	3	204	చ. రి.	9 వ కాలమున లోని శ్రుతులు 'రాగవిబోధ' గ్రంథమునందు చూడుడు.
3	గాంధారము	E	300	9: 10	Minor 2nd	182	4: 5	28 4/5 ,,	5	386	అం. గ.	
4	మధ్యమము	F	320	15: 16	Diatonic Semitone	112	3: 4	27 ,,	9	498	శు. మ.	
5	పంచమము	G	360	8: 9	Major 2nd	204	2: 3	24 ,,	13	702	ప.	
6	ధైవతము	A	405	8: 9	Major 2nd	204	16: 27	21 2/3 ,,	16	906	చ. ధ.	
7	నిషాదము	B	450	9: 10	Minor 2nd	182	8: 15	19 1/5 ,,	18	1088	కా. ని.	
8	షడ్జము	C	480	15: 16	Diatonic Semitone	112	1: 2	18 ,,	22	1200	స.	
						1200						

స్వరము లున్నవి. స, రి (చ) ల మధ్యగల పెద్దఅంతరమునందు 15: 16 చొనిపిన 256 స్పందనలుగల శుద్ధ ఋషభము కలుగుచున్నది. షడ్జమునకు శు. రి. 15:16 వ్యత్యాసమును, శు.రి.నకు చ. ఋషభము 128: 135 వ్యత్యాసమును కలదు. ఇల్లిసు దొరవారి సెంట్ల ప్రకారము 15: 16 అంతరమునకు 112 సెంట్లును, 128: 135 నకు మిగత 92 సెంట్లును, మొత్తము 8: 9 అంతరమునకు గల 204 సెంట్లతో సరిపోవుచున్నది. ఈయంతరమునే 15: 16 పంచమ ధైవతములమధ్య నుంచిన నిట్లే శు. ఋషభమునకు ముఖ్యసంవాది యగు శు. ధైవతము వచ్చును.

ఇక మరియొక పెద్దయంతరము 9: 10 నందు కూడ నీచిన్న యంతరము 15: 16 ను చొనిపిన, సాధారణగాంధారము వచ్చును. ఇది 288 స్పందనము కలది. ఇప్పుడు చ. ఋషభమునకు సా. గాంధారమునకు గల సంబంధము 15: 16 అగుచున్నది. దీనికి ఇల్లిసు సెంట్లు 112 అగుచున్నవి. సా. గ. కును, అం. గ. కును సంబంధము 24: 25 అగుచున్నది. దీనికి 70 సెంట్లు ప్రమాణము. మొత్తము 9: 10 కుగల 312 సెంట్లకు నీరెంటి సెంట్లు సరిపోవుచున్నవి. ఇట్లే ధైవతనిషాదముల మధ్య, అనగా 9: 10 అంతరువునందు చిన్న 15: 16 అంతరము నుంచిన 112 సెంట్లుగల కైశికనిషాదము వచ్చును. దీని స్పందనములు 432 అగుచున్నవి. చ. ధ. నకును కై. ని. నకును సంబంధము 15: 16 ను, కై. ని. నకును కా. ని. నకును సంబంధము 24: 25 ను అగుచున్నది. దీని సెంట్లు 70 యగుటచే నీయంతరమునందు గల సెంట్లు కూడ సరిపోవుచున్నవి. ఈవిధముగ ప్రకృతివికృతి భేదములు గల స్వరములు 12 యేర్పడుచున్నవి. మధ్యమపంచమములయందు కూడ నీ 15: 16 అంతరముపయోగించుటచే శు. మధ్యమమునకును ప్రతిమధ్యమమునకును 128: 135 వ్యత్యాసము కలుగుచున్నది. ప్ర. మధ్యమ పంచమములకు 15: 16 వ్యత్యాసము కలదు. ఇట షడ్జపంచమము లీవిధమున మార్పు చెందినవని గ్రహించునది. "షడ్జపంచమయోః రవికృతత్వాత్" (రా. వి.) ఈచెప్పిన స్వరములే వీణయందును, మరి యితర వాద్యములందును మనవారు వాడుచున్నారు. ఉత్తరహిందూ దేశమునందీస్వరములను కోమలస్వరములు, తీవ్రస్వరము లనుపేర్లతో వ్యవహరింతురు. వీనిపట్టిక మిట చూడుడు: (చూ. పట్టికము ౨)-

* షడ్జము, దీనికి పై షడ్జమును వీని మధ్యగల స్థాయిని ఇల్లిసు (Ellis) దొరవారు 1200 భాగములుగ విభజించి సెంట్లు అని పేరిడి వీనిమూలమున ప్రతిస్వరస్థానమును కొలచిరి. ఈపద్ధతితో నిప్పటి ప్రతిదేశమువారి స్వరావళిని కొలచిరి. మనస్వరావళి వీరికొలత కద్భుతముగ సరిపోవుచున్నట్లు చూచుము.

పట్టికము ౨. హిందూదేశపు ప్రకృతి వికృతి స్వరముల పట్టికము (Indian Chromatic Scale)

1	2	3	4	5	6	7	8	9	10	11	12
సంఖ్య	స్వరముల పేర్లు	స్పందనములు	స్వరముల యంతరము	ఇంగ్లీషు పేరు	ఇల్లిసు దొర వారి సెంట్లు	స్వరములకు షడ్జముతో గల సంబంధము	సెంట్లలో సంఖ్య	స్వరముకలు గుటకు గలతీగ పొడవు	స్వర సంజ్ఞ	శ్రుతుల పేర్లు	రిమార్కులు
C 1	షడ్జము	240	15: 16						స.	ఛందోవతి	5 వ కాలములో పేర్లు హెల్మ్ హోల్ట్జ్ దొరవారి పుస్తకము నుండి గ్రహింపబడినవి.
D 2	శుద్ధ ఋషభము	256	128: 135	Diatonic Semitone	112	15: 16	112	33¾ అం.	శు.రి.	రంజని	
3	చతుశ్శ్రుతి ఋషభము	270	15: 16	Small Limma	92 } 204	8: 9	204	32 ,,	చ.రి. శు.గ.	రౌద్రి	
E 4	సాధారణ గాంధారము	288	24: 25	Diatonic Semitone	112	5: 6	316	30 ,,	ష.రి. సా.గ.	వజ్రిక	
5	అంతర గాంధారము	300	15: 16	Small Semitone	70 } 182	4: 5	386	28 4/5 ,,	అం.గ.	ప్రసారిణి	
F 6	శుద్ధ మధ్యమము	320	128: 135	Diatonic Semitone	112	3: 4	498	27 ,,	శు.మ.	మార్జని	
7	ప్రతి మధ్యమము	337½	15: 16	Small Limma	92 } 204	32: 45	590	25 3/5 ,,	ప్ర.మ.	రక్త	
G 8	పంచమము	360	16: 16	Diatonic Semitone	112	2: 3	702	24 ,,	పం.	ఆలాపిని	
A 9	శుద్ధ ధైవతము	384	128: 135	Diatonic Semitone	112	5: 8	814	22½ ,,	శు.ధ.	రోహిణి	
10	చతుశ్శ్రుతి ధైవతము	405	15: 16	Small Limna	92 } 204	16: 27	906	21 2/3 ,,	చ.ధ. శు. ని.	ఉగ్ర	
B 11	కైశిక నిషాదము	432	24: 2	Diatonic Semitone	112	5: 9	1018	20 ,,	ష.ధ. కై.ని.	తీవ్ర	
12	కాకలి నిషాదము	450	15: 15	Small Semitone	70 } 182	8: 5	1088	19 1/5 ,,	కా.ని.	కుముద్వతి	
13	షడ్జమము	480		Diatonic Semitone	112	1: 2	1200	18 ,,	ṡ స.		
					1200						

౧

హైందవ మహమ్మదీయ హ్యాన్మందిరముల
నైకమత్యానుభావ సౌహార్ద సద్గు
ణాదికములను నెలకొల్పి యతుల విభవుఁ
డైన యక్బరు పాలనం బంతరించె!

సంతతోత్సాహ కలిత వసంతుఁ డగుచు
జనుల కెల్లర కానందమును ఘటించి
కీర్తిఁ జెందిన యల జహాంగీరు నాఁటి
శాంత పరిపాలనావిధుల్ సమసి పోయె!

ప్రాక్ప్రతీచ్య శిల్పాచార్య బంధుర ప్ర
భావ సమ్మేళనమ్మున బాట బాట
లెల్ల శిల్పవిస్ఫూర్తి వేనోళ్లఁ జాట
షాజహానుని కాలమ్ము చల్లఁబడియె!

నాఁటి సౌహార్ద సద్గుణౌన్నత్య శక్తి,
నాఁటి సదమలశాంతి సౌందర్యగరిమ,
నాఁటి లలితకళా నిరాఘాట పటిమ
కలయ వెదకిన నెందును గానరావు.

అది మదోన్మత్త వేదండ సదృశ విహార
ణాప్తి నౌరంగజేబు నిరంకుశముగ
భారతక్షితి నవ్య కహ్లార సరసిఁ
గలఁత నొందించిన విషాదకర సమయము!

పూర్వరాజన్య పాలనా స్ఫూర్తిఁ దవిలి
యతి సుఖంబుల నందిన హైందవులకు
దినకరమనోజ్ఞ కిరణ సందీప్తి యడఁగి
కల్గినట్లయ్యె నప్పుడు కాళరాత్రి.

క్రూరపరిపాలనమున సంక్షోభ మొంది
భూప్రజలు మలమల మాడి పోవు చుండ
నెచటఁ గనినను రోదనాప్రచలిత మగు
హైందవకుటుంబ దుఃఖాశ్రు లలమికొనియె.

వెనుక దినముల భారతోర్వీ స్థలమునఁ
బుట్టు వొందుట యొక గొప్పపుణ్య మయ్యె!
కటకటా! నాఁడు భారత ఖండమందు
హిందువునిజన్మ మత్యంత హీన మయ్యె!

భరతపుత్రుల గాసిల పఱచి మరలఁ
బ్రాఁత తలపన్ను వారలపై విధించి
నిరత మెన్నెన్నొ విధుల దండించినైనఁ
దృప్తి యనుమాటఁ బాదుషా తెలియఁడయ్యె!

అపుడు మత మనుపేరిట ననఁగరాని
యష్టకష్టములను బెట్టి హైందవులను
స్వీయమతధారణ మొనర్పఁ జేయు కొఱకు
దారుణక్రియ లొనరింపఁ దలఁచె నతఁడు.

నిజమతప్రోక్త మిది యని నిశ్చయించి,
అన్యమతముల నన్నిటి నడఁగఁ ద్రొక్కి,
స్థిరత నిస్లాము మతము వర్ధింపుఁ డనుచు
నపు డలంఘిరు సేనల కాజ్ఞ యొసఁగె!

అదియె తడవుగ వడిగ మహమ్మదీయ
సైన్యవారము నిర్భీతశక్తి నెససి,
నిజమతమ్మును నెలకొల్పు నెపమువీఁగ
భరత భూమినిఁ జీకాకు పఱచినారు.

నాఁడు హైందవ రుధిరమ్ము నల్గడలను
గాంగతటినీప్రవాహ సంకాశ మయ్యె!
నాఁడు హైందవజనరోదనా నినదము
భూనభోంతరముల మాఱుమ్రోఁగఁ దొడఁగె!

మతమునందలి గట్టినమ్మకము చేత
హిందువులు ప్రాణములనైన నిచ్చినారు!
మతమునందలి గట్టి నమ్మకము చేతఁ
దురకలును హిందువులఁ జంపఁ దొడఁగినారు!

నిజమతాభినివేశ నిర్నిద్రు లగుచు
నపుడు తురక లొనర్చిన యట్టహాస
ఘోషముల కెందు నెదకినఁ గొదవలేదు!
ఘోరముల కెందు వెదకినఁ గొఱంతలేదు!

ఆనిరాఘాట సంఘట్ట నాగ్నియందు
నతి దురంత వ్యథాక్లిన్న హైందవజన
శతసహస్రాధికప్రాణ సమిధ లెల్ల
నొక్కఁపరి భగ్గురని మండి యూరకొనియె!

2

నిర్మలమనోజ్ఞ మందాకినీ ప్రశాంత
ధవళ వీచిక లెవ్వోటఁ దఱిసి పాఱు
నది యనన్య మనుష్య విహారభూమి!
నవసవాఘ్రాత మధుర కాంతారవీథి!

ఆశుభోత్పన్న దివ్యప్రదేశమందుఁ
బ్రకృతి లక్ష్మికి స్వాగతాభ్యర్చనమునఁ
బ్రత్యహోజ్వల తరుణగభస్తిచయము
నిరతనిరవధికానంద నియతిఁ గూర్చు!

వితత లీలావిలాస ప్రవృత్తి దనరి
యచట విహరించు వివిధవిహంగమములు
కలకలారవ సంక్షోభ కారణమున
నచటి నిశ్శబ్దభావము నణనయించు!

ఆమనోహర కాంతార భూములందుఁ
బ్రతిదినాంతప్రదోష ప్రభాపటలము
ప్రవిమల నదీజలంబులఁ బ్రతిఫలించి
స్వర్ణనీరప్రకార విభ్రాంతిఁ గూర్చు!

స్వైరవిహరణ దీక్షాప్రసక్తిఁ దనరి
యతిపిపాసను జనుదెంచు హరిణసమితి
ప్రతికురంగమ రూప బింబమును గాంచి
త్రాసభరమున నీటిని ద్రావ మాను!

ఆసముజ్జ్వలశాంత దివ్యస్థలమున
నామనోజ్ఞ నదీతీర భూములందుఁ
బర్ణకల్పితకుట్టి మాభ్యంతరమున
వాసముండెడు యదునాథ వసు వొకండు.

బ్రహ్మతేజో మహత్తర ప్రాభవమున
జ్ఞానసంభృతహృద్వికాసము వహించి
జాహ్నవీతీర సంస్థిత శాంతమూర్తి
భక్తిబంధుర గీతముల్ పాడుచుండు.

ఆర్యతేజఃప్రభావ గానామృతమునఁ
గృష్ణలీలాచరిత్ర సంకీర్తనమునఁ
గంఠ నిర్గతరవళి గద్గదిక మెసయఁ
బరవశత్వము నొంది మైమఱచు నతఁడు.

అతఁడు హైందవ వీరమహోద్భటోగ్ర
వర్తనామూల్య రాగాలపన మొనర్చు
సమయమున దగ్రుబిందూత్కరములు వెడలి
గాంగ నిశ్చల సలిల సంఘములఁ గలియు.

భరతరమణీమహోత్కృష్ట చరితములను,
భారతప్రాక్తన గరిష్ఠ వైభవమును
దనివి తీరక సతముఁ గీర్తన మొనర్చి
కడపు జీవిత నాటకాంకముల నతఁడు!

3

అది మనోజ్ఞప్రశాంత దినాగమనము!
ప్రకృతి నెల్లెడ హర్ష వీచికలు వీచె!
కమలమంజులమందిరాంగణములందు
సమద బంభరగాన ఘోషలు నదించె!

అపు డనంతప్రమోదభరావలబ్ధ
నవనవోత్సాహమున యదునాథవసువు
ప్రత్యూషః పవనాంకుర ప్రతతులందుఁ
గీర్తన నినాదమును దరంగిత మొనర్చె!

ఆసమయమందు గంగానదీసమీర
చలిత వీచులు నాట్యవిద్యల నటింప
మాధురీభాగ్యమున యదునాథవసువు
పాడె నిట్టుల గంభీర భావగీతి!

“భయద విరహానల
ప్రబల తీక్ష్ణతయందు
జీవనంబే యింక
పోవునని భయమయ్యె
నో ప్రేమవారాన్నిధీ!
దీనునకు
నీ ప్రాపుఁ జేకూర్పుమాం!

*   *   *   *

అంధతమస్సంక్రాంత ని
రర్థక జీవితపథముల
శారదరజనీజ్యోత్స్నవె
కారా! కన్పడవేరా!
హాలాహల కీలా ని
ర్భీల ప్రాపంచాంబుధి
నౌకాయమానామృతమూ
ర్తీ! కానంబడవేరా?

*   *   *   *

దేదీప్యమాన
ధాతువు కంధుంపైనై
నామద నిరంతరము
నడయాడు హృదయేశుఁ
గనుఁగొనఁగ లేకుంటచే
నిది వియో
గవ్యథగ నూహించితిన్.

ఇది వియోగానర్హ
విభసమాగమకాల
మిది విచారానర్హ
(?)మధురసంతసవేళ
భావదర్పణమందునన్
శ్రీమూర్తి
ప్రతిబింబితుం డయ్యెఁగా!”

ఆప్రసన్న ప్రశాంత దినాగమమున
నామనోహరభావగీతామృతములఁ
దీయఁదనమును గంగాప్రమనోజ్ఞ
వీచికాసంతతులు తేల లూఁచి మెచ్చె!
తన్మయానంద రసమునుత్సాహి యగుచు
మాధురీపూర్ణ్యవయః యదునాథవసువు
ప్రార్థనాత్మకగీతముల్ పాడువేళఁ
బుష్పసంతతు లానందమున హసించె!
ఆవినిర్మలశాంతగీతావినావ
మాలకించి యసంతృప్తహ్రాప్తి నొందు
పరిసరస్థితభూరుహప్రతివితతి
సాంద్ర నీహారిహార్ద్ర బాష్పములు రాల్చె!
అపుడు తలఁపని తలఁపుగ నన్ని దిశలు
ఘోరభీషణఘోష సంకులము లయ్యె!
అపుడు యవనచమూసమూహాంబురాశి
యమభటఘటాహతాదాగమముగఁ బర్వె!
వారిఁ గాంచక యదునాథవసు సనంత
భక్తిభావప్రభావ సంపద వహించి
నిశ్చలధ్యాన దీక్షాప్రణీతుఁ డగుచుఁ (
బాడఁ దొడఁగెను గంభీర భావగీతి!
క్రాఁగుచుండు నయః పాత్రికల నపూర్వ
శీతల తుషారబిందువుల్ చిలికినట్లు
క్రమసత్ప్రార్థనామేయ గానరవళి
యవనసైన్య జనాగ్నికి నాజ్య మయ్యె!
జలధర మహోగ్ర ఘోషాప్రచండనినద
మష్టకకుబంతముఖరితంబై ధ్వనింప
నిజమతాభినివేశ నిర్నిద్రయవన
భటమహార్తిరుఁ దక్కుఁడు పలికె నిట్లు.
“ఇది యనన్య జనోల్లంఘనీయ భరత
చక్రవర్తి ప్రకల్పిత శాసనమ్ము!
ప్రాణ మొసఁగెదో? లేక మహమ్మదీయ
మతముఁ గొనియెదో? మఱి మఱుమాట పలుకు.”

ఆగభీరవినిర్ఘోష మాలకించి
మది నోకించుకయును జలింపకయ నిల్చి
మృదుమధుర మందహాస సంస్మిత వదన
వనజుఁ డయ్యెను యదునాథ వసుఘనుండు.

అటుల నిశ్చలుఁడై గరీయఃప్రభావ
శాంత చేతస్కుఁడై నిల్చి సౌమ్యగుణుఁడు
సాధుహృదయాంచితుఁడు యదునాథవసువు
శృంఖలాబంధనమునకుఁ జేతు లొసఁగె!

లిస కరమ్ముల నట్లు బంధన మొసర్చు
సమయమందున వీణాప్రసన్న గాన
నవ్య నిర్ఘోషమున యదునాథ వసువు
పలికె నిట్లు యథార్థ సంభాషణముల!

"మీ మతమ్మున నొక్కఁడనై మెలఁగుట
నాకు సమ్మత మగు; నవాంతరము లేదు!
మతము లన్నియు నాకు సమానము లగు
నెందు నైనను దేవు నూహింపఁగలను!

మతము లన్నియు దైవసమ్మతము లగును!
మతము లన దైవభజనకు మార్గము లగు!
ఏమతమ్మున నున్న నా కేమి? నాకు
దైవపూజాప్రణీత చిత్తంబు కలదు!

అన్ని మతముల యందున ననుసరింపఁ
దగిన నీతులు గలవు వందల కొలంది!
దోషమును మాని వరలు సద్గుణము మెచ్చి
యనుసరించెడువాఁడె మహామహుండు!

ఆ నిరామయ సేవామహావరము,
చిరసమార్జిత పుణ్యవిశేషఫలము!
ఆనిరంజన తేజోవిలీన పదవి
బహుళ జన్మసమార్జిత భాగ్యఫలము!

ఆపరాత్పర దివ్యపాదారవింద
సేవకంటెను నా కన్యచింత లేదు!
ఆసనాతను గానమ్ముఁ జేసికొనుచుఁ
బాపుకొనెద మఱియ జీవన భరమ్ము!"

మా గాంధి

బసవరాజు అప్పారావు గారు

కొల్లాయి గట్టితే నేమీ?
మాగాంధి,
కోమటై పుట్టితే నేమీ?
వెన్నపూసా మనసు
కన్నతల్లీ ప్రేమ
పండంటి మోముపై బ్రహ్మతేజస్సూ! కొ.

నాల్గుపరకల పిలక,
నాట్యమాడే పిలక,
నాలుగూ వేదాల నాణ్యా మెరిగిన పిలక! కొ.

బోసినోర్విప్పితే
ముత్యాల తొలకరే,
చిరునవ్వు నవ్వితే వరహాల వర్షమే! కొ.

చకచక నడిస్తేను
జగతి కంపించేను,
పలుకు బలికితేను బ్రహ్మ వాక్కేను! కొ.

కౌశికుడు క్షత్రియుడు
కాలేద బ్రహ్మఋషి?
నేడు కోమటిబిడ్డకూడ బ్రహ్మఋషాయె!
కొల్లాయిగట్టితే నేమీ?
మాగాంధి,
కోమటై పుట్టితే నేమీ?

---

౧౨. ప్రకీర్ణకము

దీపావళి పండుగను సార్థకపఱచు టెట్లు?

ముడుంబ నరసింహాచార్యులు గారు

పండుగల ప్రయోజనము

భగవదవతారమూర్తులయు, మహాపురుషులయు సచ్చరిత్రములు సంస్మరింపఁజేసి వారిసద్వర్తనములను ప్రజలచే ననుకరింపఁజేయుటకే పండువు లుద్దేశింపఁబడినవి. స్వజాత్యభ్యుదయమునకు సహాకారకములుగ నుండురీతి నామాపండువు లన్నియు నాచంద్రార్కము భారతీయులచే నాచరింపఁగాఁ దగునని వాని నేర్పఱచిన మన యార్యుల యభిమతము. అందుకొఱకే వారు జనసామాన్యమును విశేషముగ నాకర్షింపఁగల కొన్ని వేడుకలను ప్రతి పండువునకును జతపర్చి యున్నారు. శ్రీకృష్ణజయంతికి గొల్లలు ఉట్లు కొట్టుట, దసరాకు పిల్లలు గిలకలు పట్టుట, దీపావళికి జనులు బాణసంచులు కాల్చుట మున్నగునవి కేవలము పామరజనాకర్షణార్థము కల్పింపఁబడిన వేడుకలే. ప్రజోత్సాహమును బోషించుట కేర్పడిన యిట్టి వేడుకల వెల్లిలోఁ బడి పండుగయొక్క ముఖ్యప్రయోజనము దెస నుపేక్ష వహించుట, ఫలరసరక్షణార్థ మేర్పడిన త్యాజ్యములగు పండ్లతొక్కలు భక్షించి భోజ్యములగు ఫలరసంబుల వర్జించుట వంటిదికదా!

పండువు లట్టి పెడమార్గములం బడి నిరర్థకము లగుచున్నప్పుడు వాని తత్త్వ మెఱింగిన విజ్ఞులు ఫలప్రదము లగు కొన్నిమార్పులతో వాని నాచరించుట ప్రారంభించి, పెద్దల ననుకరించుటే స్వభావముగాఁ గల జనసామాన్యమును సన్మార్గమున వర్తింపఁజేయుచు, ఆ పండుగలకు నూత్నవికాసము గల్గించు టెంతయు సముచితము. విలువిద్యానైపుణ్యము, ఆయుధకళాకౌశల్యము, మల్లయుద్ధప్రావీణ్యము మున్నగునవి పరీక్షింపఁబడి పరాక్రమవంతులగు యువకులును, దస్తుగుస్తీములును సమ్మానింపఁబడుట కుద్దేశింపఁబడిన దసరాపండుగ కాలవశమున గిలకలు, దసరావాద్యములు, కోలాటములుగల వినోదబాలక్రీడా మాత్రముగ మారిపోవుచుండఁగా మరల నిప్పుడిప్పుడు వ్యాయామప్రదర్శనములు, బహుమతులు మున్నగున వేర్పఱచి యువకులభుజవీర్యసంపాదనానురక్తిని బెంపొందఁజేయు సన్నాహములతో దేశాభిమానులు పండుగ సన్వార్థముగఁ జేయుచుండుట మనము గనుచున్నాము కదా! అట్లే దేశాభ్యుదయదాయకములగు పండువులలో నగ్రగణ్య మనఁదగిన దీపావళిపండుగను సముచిత సంస్కారములచే సార్థకముగఁ జేయఁగడంగుట ప్రస్తుత కాలమున దేశసేవానురక్తుల విధ్యుక్తధర్మమని నేను మనవిచేయుచున్నాను.

దీపావళీ కార్యక్రమము

దీపావళిపండుగ మనదేశమున వివిధప్రాంతములందు వేర్వేరు రీతుల నాచరింపఁబడుచున్నది. మన యాంధ్రరాష్ట్రవాసులు నరకచతుర్దశి (ఆశ్వయుజ బ. ౧౪)నాఁడు ప్రాతఃకాలమున నభ్యంగస్నానము లొనర్చి, మఱునాఁడు పండుగ చేసికొని, నాఁటిరాత్రి దీపపఙ్క్తులచే గృహముల నలంకరింపఁ జేతురు. కొన్నిప్రాంతములందలి జనులు దీపావళి మఱునాఁడు ధనలక్ష్మీపూజ యొనర్తురు. మఱికొన్నిచోట్ల వసించువా రద్దానినే నత్కార్యదీక్షావలంబన దినమగు నుగాదిపండుగగ బరిగణించి యుత్సవము లొనర్తురు. ప్రధానవిధానములం దిట్టిభేదము లున్నను

బాణసంచులు కాల్చుటయందు మాత్రము కొద్దిగనో గొప్పగనో యన్నిప్రాంతములవారును బాల్గొనుచున్నారు. జనసామాన్యమున కాకర్షణమాత్రముగ దొలుత నుద్దేశింపఁబడిన యీ బాణసంచుల కాల్పులు మనప్రాంతములందు ప్రాముఖ్యస్థాన మాక్రమించి పండుగయొక్క ముఖ్యప్రయోజనమును మ్రింగివేయునంతటి దుర్వ్యసనముగ బరిణమించుట చాల శోచనీయము.

పౌర్వాపర్యవిచారము

దీపావళిపండుగకు సంభవకారణమగు తొల్లింటి కథాకాలమునాఁటి పరిస్థితులకును నేఁటి మన స్వరాజ్య సంరంభకాల పరిస్థితులకును వీడరాని సంబంధ మున్నది.

ద్వాపరయుగమున మన దేశమందు పరహింసాకర్మంబు లొనర్చుట కుత్సహించు స్వార్థపరులను జక్కఁబరుచుటకై శ్రీమహావిష్ణువు భూమియందు నిజాంశమున భయంకరశాసనుండగు నరకమహారాజును ప్రజాపరిపాలనార్థము జన్మింపఁజేసెను. ఇక్కలికాలమున మన దేశమందు కులధర్మానుసారము వర్తించుటకుఁ బ్రాలుమాలి ధనాశ, భోగవాంఛ, యధికారానురక్తియను వ్యామోహత్రయమ్మునఁజిక్కి, పరాయత్తవర్తనులమై భారతీయవ్యక్తిత్వమును గోల్పోవుచున్న మన దృక్పథమునందు నవ్యమగుమార్పు గలిగించుటకై దయామయుఁడగు నీశ్వరుఁ డాచారవేష భాషాదుల భిన్నస్వభావులగు బ్రిటిష్ వారిని మనకుఁ బరిపాలకులుగ నిర్ణయించియున్నాఁడు. నరకరాజు దుష్టులగు ప్రజలచే సాధుసంతాపకరములగు నకార్యములు చేయించి వారి ముచ్చటలను దీర్చుచుఁ బాపభూయిష్ఠములగు తత్ఫలితములను వారిచేతనే గ్రహింపఁ జేసెను. బ్రిటిషువారు మనకు రాజకీయదాస్యమునకుమాత్రమే యుపకరించుపరవిద్యలు నేర్పి, భారతవిజ్ఞానమును వెల్లడించు శాస్త్రవిద్యలును, దేశాభ్యుదయసాధకములగు వృత్తివిద్యలును నామమాత్రావశిష్టము లగుటకు దారి చూపి తత్ఫలితమును మనచే ననుభవింపఁజేయుచున్నారు. మన కిప్పుడు బ్రిటిషు పరిపాలనయందు విరక్తి జనించినట్లే యప్పటి ప్రజలకును నరకభూపాలుని పాలనమునెడ విసుగు పుట్టినది.

దీని నెఱింగి గాంధిమహాత్ముఁ డిప్పు డసహాయయోగమును, అహింసావ్రతమును, నిర్మాణ కార్యక్రమమును విధించి మనకు స్వతంత్రజీవనాపేక్షయు, స్వరాజ్యకాంక్షయు నెట్లు వర్ధిల్లఁజేయుచున్నాఁడో యట్లే భగవానుఁడగు శ్రీకృష్ణుఁ డప్పటి ప్రజలకును జాలవరకిట్టికార్యక్రమమే విధించి వారిని ధర్మమార్గానువర్తనులుగఁ జేసెను. ప్రజలు ధర్మవర్తనులైన పిమ్మటఁ దదర్థమై సృష్టింపఁబడిన నరకనరపతిపని తీరిపోయెను. అతఁడు శ్రీకృష్ణ చక్రాయుధ నిహతుఁడై తన కారణశరీరమును వీడి పరమాత్మయందు లీనమైపోయెను. మన భారతీయుల మానసములందు స్వతంత్రజీవనాపేక్షయు, స్వరాజ్యకాంక్షయు లెస్సగా నెలకొన్న వెంటనే భగవన్నిర్మితంబును, శిక్షా సదృశమ్మును నగు పరరాజ్యము నిస్సందేహముగ నదృశ్యమై స్వరాజ్యము సాక్షాత్కరింపఁగలదని మన దీపావళిపండుగ ఘంటాపథముగ చాటుచుండలేదా?

నరకుని విచిత్రశీలము

ప్రజలు తమ యధర్మవర్తనముఁ బెంపొందించుకొనుట కవకాశ మొసఁగెనే కాని నరకభూపతి తాను స్వయముగ నెట్టియధర్మకార్యము నొనర్చినట్లు కనఁబడదు. అతఁడు తన రాజ్యావసానదినములందు నిరంకుశవర్తనకుఁ గడంగెనే కాని మిగిలినకాలమంతయు శాసనసమ్మతముగనే ప్రజలఁ బాలించెను. పురాణకర్తలాతని తొలివర్తనమున నాల్గు నేరములు మాత్రమే పెట్టఁగలిగిరి. ఒకటి—అదితికుండలము లపహరించుట. రెండు—వరుణచ్ఛత్రమును లాగుకొనుట. మూఁడు—మేరువునందలి మణిశైలము నాక్రమించుట. నాలుగు—తన్ను వివాహమాడ నొల్లని పదియాఱువేల కన్యకామణులను చెఱయందుంచి బాధించుట. మహాప్రభావసంపన్నములును సకలశుభదాయకములును నగు ఆ కుండలచ్ఛత్రమ్ములు జగదేకవీరుఁడగు తనయొద్దనే యుండదగిన వగుటచే నదితి, వరుణుల యొద్దనుండి బలాత్కారముగ వాని నాతఁడు గ్రహించెను. మణిపర్వతము సర్వైశ్వర్యప్రదమగుటచే వీరభోగ్యములగు తద్ధనరత్నరాసు లెల్ల నతఁడు స్వాధీ

నము చేసికొనెను. ఈకార్యములందు శాస్త్రధర్మమే వెలయుచున్నది కాని కేవల మధర్మవర్తనము గోచరించుట లేదుకదా! ఇక కన్యలను చెఱయందుంచుటను గూర్చి విచారింతము.

నరకుఁడు మహాపరాక్రమసంపన్నుఁడగు సార్వభౌముఁడు కాని సామాన్యనరుఁడు కాఁడుగదా. అట్టి ధన్యుని కన్యలు తమంత తామే యుత్కంఠలై వరింపఁదగి యుండఁగా, రాజేంద్రుఁడు స్వయముగ వేఁడినను, చాతుర్విధోపాయముల బలాత్కరించినను వారాతనిని వివాహమాడ నొల్లకుండుటకు కారణ మేమి? శ్రీకృష్ణప్రబోధితులగు నక్కాలపు ప్రజలదృక్పథములందు సంభవమైన నవ్యమగు మార్పే యందులకు కారణము.

శ్రీకృష్ణప్రబోధము

"నరకమహారాజు దుష్టుఁడని తలంపకుఁడు. అతఁడవనియందు నాయంశమున జన్మించినవాఁడే. అధర్మవర్తనులగు ప్రజలకు కఠినశాసనులగు ప్రభువులును, ధర్మమూర్తులగు ప్రజలకు ప్రజాభీష్టప్రదులగు ప్రభువులను నేనే సృజించుచుందును. 'అధర్మ మొల్లము. మాకు ధర్మమే కావలె'' నని మీ రెప్పుడు గట్టి దీక్ష వహింతురో అప్పుడే కఠినమగు నరకపరిపాలన మంతరించి మీకు సౌమ్యపరిపాలనము సంఘటిల్లును. 'అధర్మకార్యములు చేసిననే కాని యాహారము దొరకదే! మే మెట్లు బ్రదుకఁగలము?' మని మీ రధైర్యపడవద్దు. 'ఆఁకలిచేత దేహములనైనఁ ద్యజింతుము కాని యధర్మకార్యముల కొడఁబడ' మనునంతటి ధర్మదీక్ష మీకు కలదో లేదో పరీక్షించుటకే నేను మీకిట్టి కఠినపరిస్థితులు కల్పించితిని. రాజు మిమ్ము ధర్మకార్యములకుఁ బ్రోత్సహించినను మీరు మోసపోవద్దు. రాజసహాయము మీ రపేక్షింపకుఁడు. పరాయత్తవర్తనములు మాని స్వతంత్రులై, నిర్భయులై, యాత్మజ్ఞానులై, ధర్మమూర్తులై భాసిల్లుఁడు." అని యనేక విధముల శ్రీకృష్ణుఁడు తఱియెఱింగి తెలిపిన సద్బోధలు ప్రజల కాకష్టకాలమున హృదయముల బాగుగ నాటుకొన్నవి. ఆ హితోపదేశములను త్రికరణశుద్ధిగ నాచరణయందుంచుటకు దీక్ష వహించియున్నవారగుటచే నరకుఁ డెన్నివిధముల యత్నించినను స్త్రీపురుషాదు లనేకులు అధర్మమునకు లొంగక రాజునెడఁ బూర్తిగ నసహాయయోగమును నవలంబించిరి. కావుననే తమ కుమార్తెల నాతఁడు పెండ్లాడి సంబంధములు కల్పుకొన నుత్సహించినను ప్రజ లందుల కియ్యకొనరైరి. తమ్ము చెఱయందుంచి రాజు నయభయముల నెంత యత్నించినను కన్య లాతని వివాహమాడ నొల్లరైరి. వారెల్లరు శ్రీకృష్ణ నామమంత్రమే జపించుచు ధర్మదీక్ష నవలంబించి యుండిరి. ఎన్ని చేసినను ప్రజలు తనకు లోఁబడనందున నరకరాజు నిరంకుశవర్తనకుఁ గడంగి మురాది దైత్యుల సహాయముచేఁ బ్రజల సర్వస్వమును దనకైవసము చేసికొని వారి ననేకవిధముల బాధింపఁదొడఁగెను. ప్రజలు తిండి, కట్టబట్ట లేక నానాబాధ లందిరే కాని యధర్మమునకు లొంగలేదు; శ్రీకృష్ణసంస్మరణమును మానలేదు. అట్టి ధర్మదీక్ష దేశమునఁ బ్రబలినప్పుడే నరకపాలన మంతమొందుట తటస్థించినది.

పండుగదినము

ప్రజలయనుమతిని శ్రీకృష్ణుఁడు నరకరాజతనయుఁడును, నిజభక్తుఁడును, పరమదయాళుఁడును నగు భగదత్తుని రాజుగ నేర్పఱిచి కొల్లలుగ రాజు బొక్కసమునఁ బడియున్న ధనరాసులను ప్రజలకు సమృద్ధిగఁ బంచిపెట్టించెను. వారందఱు మహాసంతుష్టులై తిండికి, బట్టకు, దీపమునకుఁగూడ కఱవంది యనుభవించిన తమ పూర్వకష్టములెల్ల నష్టితోఁ దీరులాగిన మఱునాఁడు గొప్పపండుగ చేసికొనిరి. ప్రతివారును పిండివంటలతో మృష్టాన్నములు భుజించిరి. నూతనవస్త్రములు ధరించిరి. విజయసూచకముగ నక్కడక్కడ ఫిరంగులు పేల్చిరి. ధనరాసులను లెక్కించుకొని ముదమందిరి. కొన్నాళ్లవఱకు రాత్రులందు గృహములెల్ల దీపావళులచే నలంకృతము లొనర్చి పట్టపగల్లవలె వెలుఁగొందఁ జేసిరి. నాఁటినుండి నూతనయుగము ప్రారంభమైన దెంచి ప్రజలెల్లరు మహానందమును బ్రకటించిరి. రాజకీయసౌఖ్యోన్నతికి మార్గదర్శకమును, పవిత్ర

మును జరుగు ఈపండుగను భారతీయు లెప్పుడును మఱువకుండుటకై యీనాఁడొనర్పఁబడిన యుత్సాహకార్యములే కొద్దిమార్పులతో మన భారతదేశమున వివిధ ప్రాంతముల భిన్నరీతులఁ బ్రతియేఁటను నాశ్వయుజబహుళ అమావాస్యదినమున నాచరింపఁబడుచున్నవి.

మన యసహాయస్థితి

శ్రీ గాంధిమహాత్ముఁడు బోధించిన అసహాయ సూత్రము సరిగా నవలంబింపఁబడిన యెడల నది తప్పక ఫలప్రదమై భారతదేశోద్ధరణ మొనర్చితీరునని నొక్కి చెప్పుటయే కదా యీపండుగయొక్క ముఖ్యప్రయోజనము. మహాత్ముఁడు బోధించిన త్రివిధబహిష్కారములు— అనఁగా విదేశవస్త్రములు, బ్రిటిష్ న్యాయస్థానములు, ప్రభుత్వవిద్యాలయములు బహిష్కరించుట—మన దేశప్రజలాచరింపఁగల్గిరా ? అట్లాచరించినచోఁ గుటుంబభరిత్వమునకును, భోగపరాయణతకును లోపము వాటిల్లునని కదా మనవారి భయము. కులవృత్తుల నశింపఁజేసికొని, పరాయత్తవర్తనులమై పడియుండుటవలనఁగాదే మన కట్టిభయము గల్గుచున్నది! ప్రస్తుతస్థితిలోనైనఁ గొంతకాలము భోగవాంఛలను గట్టిపెట్టి నీతితో నిరాడంబరజీవనము చేయుచుఁ ద్రివిధబహిష్కారములకుఁ గడంగినచో సస్యశ్యామలయై, సర్వఫలసంధాయినియై తనరారు పవిత్రభారతమాత మన కన్నవస్త్రముల నిచ్చి పోషింపక మానునా? అయితే మనలోఁ బెక్కుమంది కాహారము, ఆరోగ్యముకన్న వేడుకలు, వ్యసనములే ముఖ్యమైపోయినవి. ఒక్కవిషయమును గమనింపుఁడు.

నిరర్థక ధనవ్యయము

స్వరాజ్యసంపాదనకు మార్గదర్శకమై యొప్పు దీపావళి పండుగనాఁడు మనవారేమి చేయుచున్నారు? కులాసాగా టపాసులు కాల్చుచున్నారుకదా! అసహాయ యోగ మవలంబించి నిరాడంబరజీవనము చేయుటే మన కర్తవ్యమని ప్రబోధ మొనర్చుకొనవలసిన యీపవిత్రదినమున నందుకు వ్యతిరేకముగ బాణసంచులకై నిష్ప్రయోజనకరమగు ధనవ్యయము చేయుటా? తదర్థమై లక్షల కొలఁది రూపాయలు విదేశములకుఁ బంపివేయుటా? ఈ పండుగనిమిత్తము మన బీదదేశమున బాణసంచులకై వెచ్చింపఁబడు ధనమును గూర్చిన సరియగు లెక్క మనకుఁ దెలియదు. కాని ఒకకోటి యేఁబదిలక్షల రూప్యములకు మించియుండునని కొందఱును, అట్లుగాక అయిదాఱుకోట్లవఱకు నున్నట్లు లంచనా వేయఁబడినదని మఱికొందఱును జెప్పుచున్నారు. ఈపండుగనాఁడు టపాసులకై వెచ్చింపఁబడు సొమ్మంతయుఁ బూడిదలోఁ బోసిన పన్నీరువలె నిరర్థకమే యగుచున్నదికదా! గాలిని శుభ్రపఱుచుట కంతయు సహకారి గావున ననవసరవ్యయము కాదని కొందఱు వాదింపఁజూతురు. కాని యట్లు పలుకుట హాస్యాస్పదము. గాలిని శుభ్రపఱుచుట తమవిధి యని తలఁచునంతటి భాగ్యశాలులు తమకు సంతోషసమయము లగు వివాహాది శుభకార్యములందు వినోదములకై వెచ్చించు ధనమున బాణసంచులకుఁగూడ నుచితస్థాన మిచ్చి కృతార్థులు కావచ్చును. అంతేకాని స్వరాజ్యము వచ్చువఱకును త్రివిధబహిష్కారములను గొనసాగించుచు నిరాడంబరజీవనముఁ జేయుదమని శపథము పట్టవలసినరోజున దుర్వ్యయముచేయు టేటిన్యాయము? నిజముగా దేశమత్యంత దరిద్రావస్థలోనుండఁగా నొకపైసయైన వృథావ్యయము సేయుట మన కనుచితముగాదా?

ధనాభావమున దేశమున నెన్ని జాతీయ విద్యాలయములు మూసివేయఁబడినవి? నెలకు పావలాచందా నిచ్చుకొనఁజాలు సభ్యులు దొరకమిచే నెన్ని పుస్తకభాండాగారములు నామమాత్రావశిష్టములైపోయినవి? ఏఁడాదికి రెండుమూఁడు రూపాయలొసంగ సాహసించు చందాదారులు లేకుండుటచే నెన్ని దేశభాషాపత్రికలు విరమింపఁబడినవి? దేశాభిమానము కల్గియు నేఁడాదికొక్కపావలా కాంగ్రెస్ చందానైన నీయలేని దరిద్రస్థితిలో మనసోదరు లెంద ఱల్లాడుచున్నారు? దాస్యవృత్తులు త్యజించిన మానధనులగు దేశభక్తు లెందఱు తిండికిఁ జాలక బాధపడుచున్నారు? ఆహా! ఇట్టి దరిద్రావస్థలో నర్థము లేని వేడుకలకై నూటయేఁబది లక్షలరూప్యముల కధిక

ముగ మనము టపాసులకై తగులఁబెట్టుచుండుట విషాదకరముగదా? ప్రతివత్సరము మీాధనమంతయు సద్వ్యయ మొనర్చఁబడుచున్నచో, దేశోపయోగకరములగు జాతీయ విద్యాసంస్థలు, వార్తాపత్రికలు. పఠనమందిరములు మున్నగునవి కొల్లలు కొల్లలుగ నెలకొల్పఁబడి సత్వర స్వరాజ్యప్రాప్తి కనుకూలపడియుండునుగదా! బాణసంచులు కాల్చుట మాని యథాశక్తిని మంచినూనెతోఁ గొన్ని ప్రమిదదీపములు పెట్టుకొనుట యను ప్రధానలాంఛనమును మిగుల్చుట వలన పామర జనాకర్షణమునకు భంగము కలుగక పండుగ కొనసాగ కుండునా?

సార్థకమగు కార్యక్రమము

ఆనాఁడందఱు త్రివిధబహిష్కారములలో ముఖ్యమగు విదేశవస్త్రపరిత్యాగదీక్షను బూని ఖద్దరువస్త్రములు ధరించుట—జాతీయ విద్యాలయనిధి, స్వరాజ్యనిధి మున్నగువానికి యథాశక్తిని దానరూపములగు భిక్షలొసంగుట—దానము నేయుట కిచ్చగింపనివారు తాము టపాసులకై పూర్వము వెచ్చించుచు వచ్చిన ధనముతో ఆనాఁడు వార్తాపత్రికలకు, పఠనమందిరములకు చందాదారులుగను, జండా లిచ్చి కాంగ్రెస్‌సభ్యులుగను జేరుట మున్నగు పవిత్రకర్మములతోఁ గూడిన నిర్మాణకార్యక్రమము పూనిన నేకదా పండుగ ప్రయోజనసహితమగును. వ్యాసములు, ఉపన్యాసములు, హితబోధలు, ప్రకటనలు మున్నగువానివలన దీపావళి యిట్లు సంస్కరింపఁ బడునని మనము భ్రమింపఁదగదు.

బందరు జాతీయకళాశాల వారివలెనే యితర జాతీయవిద్యాసంస్థాపకులు — ప్రతిష్ఠాపితులు — పఠనమందిర నిర్వాహకులు — కాంగ్రెసు కార్యాలయోద్యోగులు — ప్రచారకులు మున్నగువారనేకులు యీ సంఘముగ సమీాపదినములందు సమీప పరిసరప్రాంతములగు నిర్ణీతగ్రామాదులందు సంచారమొనర్చి చందాలు వసూలుచేయుట ప్రారంభించవలెను. ప్రస్తుతస్థితిలో దీపావళికి టపాసులు కాల్చుట దేశమున కవమానకరమనియు, నసహాయయోగముఁ బూనుటకు శక్తినొసంగు సత్పరిస్థితుల నొసఁగూర్చుకొన దీక్ష వహించుచు స్త్రీపురుషాదులెల్లరు ఈపండుగనాఁడు చేయవలసిన విధ్యుక్తకర్మమనియు నవసరమగునెడల చిన్న కరపత్రములమీాఁద నచ్చొత్తించి పంచిపెట్టవచ్చును.

దీపావళినాఁడు నిష్ప్రయోజనముగ వ్యయపఱుపఁబడుచున్న యద్భుతమగు ప్రజాశక్తిని సవ్యమార్గమునకు మరలించి దేశోద్ధరణ కార్యమునకుఁ దోడ్పడునట్టి సత్కార్యదీక్ష మన భారత ప్రజానాయకులకుఁ గలుగునట్లు లనుగ్రహించుఁ గాత మని దీనజనబాంధవుఁడగు శ్రీకృష్ణభగవానుని భక్తితత్పరహృదయులమై ప్రార్థించుచు మన మీావిషయమును నింతతో విరమింతము.

ఇరుల్గా దీపిక, యెండలో గొడుగు, వాహిన్యాదులన్ ద్రోణి, సం
గరమందున్ వరవాలి, యంధతను విఖ్యాతాంజనం, బాఁకటన్
బరమాన్నంబు, దగన్ సుధారసము, సర్వవ్యాధులం దౌషధం
బరయన్ నీకు వివేక మయ్యెడును దివ్యజ్ఞాన సంపాదకా!

అరిషడ్వర్గము దేభయూథముల కీరా! యంకుశం బూర్ధ్వలో
కరహాస్యాసక్తిఁ దెల్పు చారిణి, యఘౌఘాంభోద ఝంఝానిలం,
బారు పంచేంద్రియ ఘోటకవ్రజ ఖలీనోత్కృష్ట, మహాముష్మికా
స్వరహాత్రిగ్రీ యగున్ వివేక మిల దివ్యజ్ఞాన సంపాదకా!

భవసింధ్వైహికజీవధూమశకటప్రాప్తోన్ముఖజ్యోతి, మా
నవజన్మానుస సద్గుణాగ్రియము, విజ్ఞానప్రభాత ప్రా
గ్వసమున్ జాటుచు వేగుఁజుక్క, భవదాదర్శాచలారోహణ
వ్యవసాయంబున కూఁతకోల యగు దివ్యజ్ఞానసంపాదకా!

అతితాపత్రయ తాపకాలమున శైత్యాదీర్ఘ వాతంబు, స
ద్గతికిన్ మూలము, సర్వసమ్మతము, సత్యాన్వేషణాస్థాన ని
ర్మిత ఘంటాపథ, మైహికప్రథన భూమిస్ఫ్యావహా [illegible] ప్రీ
తితీర్థాగ్ని యగున్ వివేక మిల దివ్యజ్ఞాన సంపాదకా!

తనునౌకాస్థిత దిక్ప్రదర్శిని, వియద్గంగా విచిత్రంబు, చే
తనముక్త్యాశ్రమ పాలనధ్వజ, మఘప్రారణ్య దావానలం,
బనుమానాహివితానగారుడ, మవిద్యారాత్రి సూర్యోదయం
బనుజా! నీకు వివేక మయ్యెడును దివ్యజ్ఞాన సంపాదకా!

సుజ్ఞానాంబరమందు నిద్రఁదను వౌ, నీమానసారణ్య వి
భ్రాజత్పూర్ణ వసంతమా, భవనిశాప్రాప్తాబ్జ బింబంబు నెం
నోజన్ దర్పణ మాత్మదర్శన మహోద్యోగంబునన్, దానికి
న్నాజన్మాంతము దేశికుం డగును దివ్యజ్ఞాన సంపాదకా!

ఆదర్శమాన్వకు నిష్ట దేవత, మహోద్యచ్ఛక్తి సద్రత్న, జీ
వోదధ్యాంతర సంస్థితప్లవము, మోక్షోదంత విఖ్యాతమ
ద్యాదర్శ జాటుపవిత్రపుస్తకము, కర్మక్షీణ మంత్రంబు, జీ
వాదర్శంబు వివేక మయ్యెడును దివ్యజ్ఞాన సంపాదకా!

నిను నేకాగ్ర మనస్కుఁగా నునుచు, సందేహాత్మునిన్ జేయ దే
డును, సన్మార్గములందుఁ ద్రిప్పు, సుజనస్తోమాధిపుఁ జేయు స
ర్జన దేశంబుల సంగడీఁ డగును, మోక్షావాప్తిఁ జేకూర్చు భ
వ్యనికాయం బిడుచున్, వివేక మిల దివ్యజ్ఞాన సంపాదకా!



గర్భప్రథమకందము

క. శ్రీవసిష్ఠం బాసిన
శీవు స్సగర్భృసుతనయుని సిరి గలుగుచుక్కై
భావించుచున్ సంభావిత
భావుం బ్రతియుగసముదిత బహుతనుమహితున్.

గర్భద్వితీయకందము

క. దేవేంద్రాది ప్రస్తుత
దేవున్ గతినయతుహినకరకిరణున్
విద్యాద్యోగున్ వసు
దేవున్ గృతిమునగుచు నిను కృష్ణుని సురగున్.

ఇట్టి గర్భచిత్రములు చిత్రలేఖనమునందును కలవు. ఈక్రింది చిత్రపటము నారినిసమూహముచేయునదిగానున్నది. ఏనుగు మొత్తముపై నొక గజరూపముగా నున్నది. ఈ విధము. ఇట్టి చిత్రపటములు అనేకములు గలవు. ఒకప్రక్కనుండి చూచిన యొకరూపమును, వేరొకప్రక్కనుండి చూచిన వేరొకరూపమును సూచించు ప్రతిబింబములు గలవు.

గర్భచిత్రరచనము

ఒక పద్యపద్యములో మరికొన్ని చిన్న పద్యములు ఇమిడియుండునట్లు రచించుట గర్భకవిత్వ మనిపించుకొనును. ఇంక నెన్నో విశేషములు కలవు. చదువరుల యుపయోగార్థము యీ పుస్తకమునుండి యొక చిన్న యుదాహరణము నిచ్చుచున్నాను. ఈక్రిందిది కందపద్య గర్భ సరసిజవృత్తమై యున్నది—

"శ్రీవసిష్ఠం బాసిన శీవు స్సగర్భృసుతనయుని సిరిగలుగుచుక్కై, భావించుచున్ సంభావితభావుం బ్రతియుగ సముదితబహుతనుమహితున్, దేవేంద్రాది ప్రస్తుతదేవున్ స్మృతినయ తుహిన దినకర కిరణున్, శ్రీవిద్యాద్యోగున్ వసుదేవున్ స్మృతిమునుల యునున్నృశిరిసురగున్."

ఇది యొకసరసిజవృత్తము. ఈవృత్తగర్భమున రెండుకంద పద్యము లిమిడియున్నవి. చదువరుల యుపయోగార్థమై వాని నీక్రింద వివరించుచున్నాను.




ఈ గర్భస్త్రీకృత చిత్రపటము ఆంధ్రదేశ ప్రసిద్ధినందిన భారతిసంచికలోఁ బ్రచురింపఁబడియున్నది.

రూపము గర్భమందున్న స్త్రీప్రతిమల మూలముగాఁ గలిగినది. గర్భమందున్న స్త్రీలయాకృతులే మొత్తముమీఁద గజరూపమునుగలిగించినవి. గర్భకవిత్వము వలెనే గర్భచిత్రలేఖనమును ప్రాజ్ఞు లెల్లరును గని యానందించుచున్నారు.

బంధచిత్రరచనము

చిత్రకవిత్వములో బంధకవిత్వ మనునది యొకటి కలదు. ఈయది చిత్రలేఖనమునకును, కవిత్వమునకును గల సంబంధమును దన సంబంధముచేతనే వ్యక్తపఱచునదిగా నున్నది. ఈకవిత్వము చెప్పు కవి చిత్రలేఖనమునందుఁ గూడఁ గొంత ప్రజ్ఞకలవాఁడైయుండవలెను. చిత్రపటమునందే కవితానమత్కృతి యొప్పుచుండిన, ననఁగా, చిత్రమునందు చమత్కారముగాఁ బద్యము లిఖింపఁబడి యుండిన, నయ్యది బంధకవిత్వమనఁబడును. దీని యుదాహరణ మిచ్చుటకై కవిత్వమును వేఱుగను, చిత్రలేఖనమును వేఱుగను జూపుటకు వలను పడదు. రెండును గలసియేయుండును.

అప్పకవీయమునుండి యొసఁగఁబడిన యీ క్రింది కుండలినాగబంధము విషయము నంతయు సువ్యక్తము చేయఁగలదు. చదువరులకొఱకై పద్యమునుగూడ నిచ్చితి.



చ. ద్యుతిధర దేవకేతనయ తోయభవస్తుత భూరమేళ సంమిత గణసారభూతి దయ మేయ బృహజ్జవ పూరుపావనా జిత వరకా పురాతనయజేయసువిష్కర భారవాహ శాశ్వత పురుహూతసీతదవపావకశస్త్రపురాణకోవిదా.

శ్లేషరచనము

శ్లేష కవిత్వమునందును, చిత్రలేఖనమునందును గూడఁ గలదు. రసికులగు కవులవలెనే రసికులగు చిత్రలేఖకులును శ్లేషరచనమునకై కడఁగుచుందురు.

కవిత్వశ్లేష

ఒకపద్యమునందే యర్థభేదమువలన విషయభేదవర్ణనము గావించుచో నయ్యది శ్లేషకవిత్వ మగును. ఒక యుదాహరణము నిచ్చెదను. రాఘవపాండవీయమునందలి యీ క్రింది పద్యముచే నయోధ్యాపురవర్ణనమును, హస్తిపురవర్ణనమును గూడ గావింపఁబడి యున్నవి.—

ఉ. వెలయు నఖిలభువనములలో నవారణ-నగరిపురమతల్లి నాఁ దనర్చి రాజ్యలక్ష్మి మిసులఁ బ్రబలనయోధ్యనా-రాజవినుతిగనినరాజధాని.

ఈపద్య మొకవిధముగఁ బదచ్ఛేదమును జేసికొనిన నయోధ్యాపురవర్ణన మగుచున్నది; ఇఁక నొకవిధముగఁ బదవిభాగము కావించుకొనిన హస్తిపురవర్ణన మగుచున్నది. వారణనగరివర్ణనములో నయోధ్య యనునది యుద్ధము చేయుటకు శక్యము కానిది యను నర్థము నిచ్చునది యగుచున్నది. అయోధ్యావర్ణనములో "అఖిలభువనములలోన, వారణనగరి, పురమతల్లి" అనునది "అఖిలభువనములలోన్, అవారణనగరిపు, రమతల్లి" యగుచున్నది. కవిత్వములో నిట్టి శ్లేష చమత్కారములనేకములు గలవు. ఒక పద్యమునందే సంబంధ మించుకయును లేని భిన్నవిషయ వర్ణనములు పొందియుండును.

చిత్రలేఖనమునందుఁగూడ శ్లేషరచనము గలదు. ఒకచిత్రముచేతనే యనేక పదార్థములు వ్యక్తము చేయఁబడుచో నయ్యది చిత్రలేఖనమందు శ్లేషయగును. ఈ క్రిందిపటము నట్టి శ్లేషను తెలుపునదిగనున్నది.



ఈ చిత్రపటమొక్కటే యాంగ్ల దీవుల యాకృతిని, ద్విచక్రిపైఁ జుట్ట గాల్చుచుఁ గూర్చుండియున్న యొకపాశ్చాత్యుని యాకృతిని గూడ సూచించుచున్నది. కావున నీయది శ్లేషచిత్రలేఖన మగుచున్నది. ప్రౌఢులగు చిత్రలేఖకు లిట్టి శ్లేషచిత్రముల వ్రాయుటయు, వానిం గని రసికు లానందించుటయును గూడఁ గలవు. పై చిత్రపట మొక యాంగ్లేయప్రకటన పత్రికనుండి గ్రహింపఁబడినది. ఇట్టి శ్లేష చిత్ర రచన మాంగ్లేయులందే కాక మనయందును గలదు. మనవారు భారత దేశము నొక స్త్రీగను, సింహళద్వీప మొక తామరమొగ్గగను గాన్పించు నట్లు చిత్రించుచున్నారు. ఇట్టి శ్లేషలం గని మన రసికులెల్లరు నానందించుచున్నారు.

వస్తువర్ణనము సేయుటలోఁ గవి చూపినంత నేర్పు నంతటి చిత్రలేఖకుఁడైనను జూపలేకున్నాఁడు. రామరాజభూషణుఁ డీక్రింది పద్యములో నదిని స్త్రీగ వర్ణించుటలోఁ బరిపూర్ణముగ జయము నొందినాఁడు.—

ఉ. "వేణి చలింపఁ గంపితనవీనమృణాళ భుజాగ్రకంకణ
శ్రేణి నటింప లోలశఫరీ నిబిరీ సకటాక్షకాంతి వి
న్నాణము చూప హంసక నినాక్వణనంబులు మీఱ సైకత
శ్రోణి వివర్తితాబ్జముఖశోభిత యై కదు సంభ్రమించినన్."

నదీపరముగ నర్థము చెప్పవలసివచ్చినప్పు డీ పద్యమునందలి పదములన్నియుఁ దత్పరములగు భావమునిచ్చుచున్నవి. "వేణిచలింపన్" అనఁగ "ప్రవాహము చలింపగ" నని యర్థము ఇట్లే యన్నియుఁ జూచుకొనవలెను. స్త్రీపరముగ నర్థముఁ జెప్పునపుడును ఇందలి పదములన్నియు స్త్రీపరమగు భావమునే చెప్పుచున్నవి. "వేణి చలింపన్" అనఁగ "జడ కదలఁగ" నని భావము. ఇట్లే తక్కినవి చూచుకొనవలెను. నదీపరముగ వర్థమును జెప్పునప్పుడు సరిగ నదిని యంతయును వర్ణించుచున్నట్లే తోఁచును. స్త్రీపరముగ నర్థమును చెప్పునప్పుడు సరిగ స్త్రీవర్ణనము సేయుచున్నట్లే మొదటినుండి తుదవఱకును దోఁచును.



ఇఁకఁ జిత్రలేఖకుల నేర్పుంగూర్చి ముచ్చటించుచుందము. ఈకళయందుఁ బ్రఖ్యాతి వహించిన రవివర్మ గంగావతరణమును జిత్రించినాఁడు. ఇందు గంగానదిని స్త్రీగఁ జిత్రింప నెంచి లేఖనమును గావించె. కాని వర్ణముల నాధారముచేసికొని యూహించి చేసిన రచనములో నదిలో వెలుగ నొక స్త్రీ యున్నట్లు కాన్పించుచున్నది. కాని నదిగా భావించునపుడు నుత్తమంబయు నదిగను, స్త్రీగా భావించునపుడు నుత్తమంబయు స్త్రీగను గాన్పించుటలేదు. కాన చిత్రలేఖకుఁడు నదిని స్త్రీగ వర్ణించుటలో నెగ్గలేకపోయినాఁడు. ఈ క్రింది గంగావతరణ చిత్రముం బట్టి చదువరులకు విషయము బోధపడఁగలదు.

కొందఱు చిత్రకవిత్వమును దృణీకరింతురు. అది సరసమగు పనికాదు. సరసమగు భావకవిత్వమంత మనోహరముగా నుండకుండినను జిత్రకవిత్వమును రసికజన హృదయాహ్లాదము నొసరించుచునే యుండును. కావుననే చిత్రలేఖనకళయందుఁగూడ నిది వెలయుచున్నది. ఇదియుఁ గళయే. కళలలోఁ జేర్పఁదగిన చిత్రరచనముం గూర్చి కొంత ముచ్చటించుకొనినాము గావున నిఁక భావరచనముం గూర్చి యించుక ముచ్చటించు కొందము.

భావరచనము

కవిత్వములో భావప్రధానమగు కవిత్వము చాల ఘనమైనది. చిత్రలేఖనమునందుఁ గూడ భావవ్యక్తీకరణ మొనర్చు చిత్రరచనములు చాల మెచ్చుకొనఁదగినవై యుండును. ఉభయమునందును భావవ్యక్తీకరణ మొనరించు నుత్తమరచనములు బహువిధముల నుండును. వాని కన్నింటికిని నుదాహరణముల

నీ చిన్నివ్యాసమున నిచ్చుట దుర్ఘటము. వీనింగూర్చి ప్రత్యేకవ్యాస ముండఁదగినది. కాన దిక్ప్రదర్శకముగా నొక యుదాహరణమును జ్రి మిచటు నిచ్చెదను. ఈ క్రింది చిత్రపటమును, పద్యమును భస్మీభూతుఁ డైన పతిం గని రతీదేవి దుఃఖించుచున్నను సన్నివేశము చేయు చున్నవి. ఈ రెండు రచనములును గూడ చేయుచిత్తవృత్తి శేషముల వ్యక్తపఱచు నవియై, హృదయభావ బోధకములై యున్నవి. కావున నిట్టి భావ రచనముల మించు రచనములు లోకములో వేఱొండు లేవు.

ము పాడఁగవాఁడు చేయు భావవ్యక్తీకరణమునలె నుండును. కవిత్వము చేయు భావవ్యక్తీకరణ మన్ననో, వాగ్మియగువాఁడు చేయు భావవ్యక్తీ కరణమువలె మనోహరమై శోభించును. కానఁ గవిత్వమును మించిన కళ లోకములో లేదు. కాని కవిత్వము నేత్రపర్వం బొనర్చుటకై చిత్రలేఖనమును, శ్రోత్రపర్వం బొనర్చుటకై సంగీతమును సాయ మునదీసికొనిన లోకాతీతము సేయుచేఁ జేన్నారును. ఈ మూఁడుకళలు నేకీభవించిన బ్రహ్మానందరస ముట్టిపడును. ఇట్టి కళావిశేషములు



రతివిలాపము

పరవశత్వ్రాయై పడి రతి తెలిచ్చెరఁ దప్పిలేచి మాఁచి శివు నేడవు విజే
త్సగు సాంపుఁ గాన కంటఁ బరుషాకృతి నున్న భస్మపుంజముఁ గాంచెన్.

—నన్నెచోడుని కుమారసంభవము.

భావవ్యక్తీకరణము చేయుటలోఁ గవిత్వమున కున్నంత యవకాశము మన భారతవర్షంబునఁ బరిపూర్ణాభివృద్ధి నందుటకై పరమేశ్వరు శము చిత్రలేఖనమునకు లేదు. చిత్రలేఖనము చేయు భావవ్యక్తీకరణ మనుగ్రహించుగాక!

కీ. శే. ది. బ. డాక్టరు శ్రీ కిళాంబి రామానుజాచార్య స్మృతి

విద్వాన్ దూసి రామమూర్తి శాస్త్రి గా॥



కీ. శే.

సంస్కృతాంధ్రాంగ్ల భాషానేకఁ జేయుచు
    గడిపె నెవ్వఁడు తన కాలమెల్ల
ఆనందదంతీంద్ర సానంద గౌరవ
    పాత్రుఁ డయ్యె నెవండు ప్రాయమునను
ఉభయభాషలఁ గని ముద్రించె నెవండు
    పూని పాఠకులతోఁ బోరి తుదకు
విజయాపురీశుల చేఁత పండితులయికం
    తనకెన్న మనంబు గ్రమించినాఁడు
సంస్కృతకళాలయం బనుసరణాకకు
సంతికాశ్రయ భూరుహ మయ్యె నెవఁడు
అతఁడు రామానుజాచార్యుఁ డస్తమించెఁ
గీరనికొంత కగ్గ నీ దేశమునకు.

త ప్పాసర్చిన భృత్యాళి కైనఁ గోపించి పొట్టపై నన్నఁడుఁ గొట్టఁ జేవఁడు
హరిజనుల్ దమవానిపాట్లు దప్పిన సహాయము సంపుఁ బెన్నులఁ బెన్కఁ డేవఁడు
అధికారి యని యొంత యవినీతు నైనను నాగ్రహమ్మునఁ దూలనాడఁ డేవఁడు
తాఁ జేయు క్రియయె యుత్తరముగాఁ దగుఁ గాని యన్యాభిభాషణములు నాడఁ డేవఁడు
ఆగ్రహావేశమును జూపు నదను దొరఁగ-లేనికోపమ్ము నెట్టులో యూనునెవఁడు
నతఁడు రామానుజాచార్యుఁ డరిగె దివికి-పండితజనాళి శోకమ్ము పాలుసేసి.

వంశదీపకులైన వరతనూజులఁ గాంచి తీర్చి దేవర్షిపిత్రృణములను
అగ్రగణ్యత నొంది యన్నింట నొప్పఁగ దేశమాతృ-ణమ్ముఁ దీర్చి భక్తి
ప్రాలు మాలినయట్టి ప్రాచ్యవిద్యలఁ దేర్చి తీర్చియు భారతీదేవి ఋణము
ప్రవిమలస్వీయ ప్రవర్తనాదులఁ దీర్చి ప్రభువులఋణమును భక్తి మీఱ
ఘనతరసువర్ణవర్ణసంకలిత మైన-భవ్యమౌ తననామము భారతీయ
విబుధహృత్పీఠములను స్థాపించివిష్ణు-ధామముం జేరె రామావతారమకట!
ప్రభవఫాల్గునసితచతుర్దశి యదేమి-పాపపుదినమ్మొ త్వత్స్మృతివార్తయకట!
కరముఁగఠినమ్ము సంతాపకరము నయ్యె-విన వలసి వచ్చె మాకు మానినులవియ.

ఉర్వినున్నతధామమ్ము నొసఁగినట్టి-సచ్చిదానందమూర్తి యగు సర్వసముఁడు
పరమపదనాథుఁ డొసఁగుతఁ బరమపదవి-నాత్మశాంతిని నీకనఘా, పరమున.



కీ. శే. పావులూరి శ్రీరాములుగారు

జన్మస్థానము: స్వర్ణ, గుంటూరుజిల్లా.

విద్యాభ్యాసము: బాపట్ల, గుంటూరు, విజయనగరము.

జననము 15-9-1906.

నిర్యాణము: మాఘ శుద్ధ అష్టమి (14-2-28)

శ్రీరామనిర్యాణము:— మా శ్రీరాములును, నేనును ఇంచుమించు సమవయస్కులము. వయస్సున అతనికంటె నేనొకింత పెద్దనైనను బుద్ధివిభవమున మా సమకాలికు లనేకుల కంటె నాతడే పెద్ద. చిన్ననాటిచెలిమి చిరస్మరణీయమును, బాల్యచరిత్రమును సంగ్రహించి మా శ్రీరామునిగూర్చి వ్రాయదగిన విషయ మధికముగ నున్నను స్థలాభావముచే సంక్షేపించెదను. అసహాయోద్యమారంభదినములందు దేశమాత పిలుపు నాకర్ణించి ప్రభుత్వపాఠశాలలను బహిష్కరించినవారిలో మా శ్రీరాముని నిరవధిక దేశభక్తికి ప్రబల నిదర్శనము. నాటినుండి తన మేన ప్రాణము లుండునంతవరకు స్వదేశవస్త్రధారణ దీక్షాకంకణబద్ధుడై యుండుటయే యాతని అచంచలకార్యదీక్షకును, దృఢసంకల్పమునకును పరమ ప్రమాణము. గురువుల, బంధుజనుల, మిత్రకోటియొక్క ప్రేమను మారకాని యుండుటయే యాతని సుగుణసంపదకు సాక్షి. "అనివార్యమగు దుర్మతి అడ్డువచ్చి పట్టభద్రుడని యనిపించుకొనజాల నీయకపోయెగదా!" యని సహపాఠులును, "కతిపయ దినంబులలో విద్యాభ్యాసపూర్తము నిశ్చయించినవాడు నింతలో నిట్లు వాని నియమాలించిన ధనము మానానిని మూడు పోసులలో నుండగనే వికలమొనరించె నగదా!" యని చేతి కక్కగను వచ్చిన పుత్రుని గోల్పోయిన మా శ్రీరాముని తండ్రియు చింతింపనున్నారు. కాని తనకై నిశ్చయించిన కన్యకను స్వీకరింపకమున్నే అల్పప్రాయమునందే యీ తాత్రికన్యకను చేపట్టెను. పట్టపరీక్షకు దుర్మతి అంతరాయముగ నిల్చినను తన నిర్మలచారిత్రముచే నిష్కల్మష కర్మానుష్ఠానముచే నాతడెన్నడో తనబంధుమిత్రుల మానసముల పట్టభద్రుడాయెను. తా జదివిన చదువునకు తన వినయమే భూషణముగ, తా జలిపిన దృష్టికి తన సుహృత్సంపదయే సాక్షిగ, తా జరించిన కార్యములకు తన యంతరాత్మయే ప్రమాణముగ, నప్రమత్తుడు సుగుణములకు తనవాక్పుధాత్సృష్టియే తార్కాణముగ ఇరువదిరెండేడులు వీరబ్రహ్మచారియై, అత్యంత దేశభక్తి యుక్తుడై ఇహలోకయాత్ర ముగించె మా శ్రీరాముడారాముని జేరెను.— నీలంరాజు వెంకటశేషయ్య.

స్వప్నమూర్తి

ప్రతివాది భయంకరం రంగాచార్యులు గారు

తనదు వెలుగులగుమిలీయదనపుటలల
భువనముల ముంచి కరగించు మూర్తి యెట్లు
చండమధ్యాహ్నమార్తండు సరస జేరి
గుసగుసల నాడగల మైత్రి గూడి యుండు!

ఏమరని నవ్వు తళుకుల నింపు గురియు
శ్యామలత యెన్నడో యేగ నఖుని వీడి
తీవచెలిమోము వెల్లనై దిగులు జెందె
నీహరీమాళ మెందుండి యేగుదెంచు!

తాగకల నాట్య మింతయు దరుగ లేదు
ముగ్ధ యీశాంతి బాల సమ్మోహనంపు
గానమున నప్తశ్రుతి యింతయైన లేదు
వానచిన్కు లేకడనుండి వచ్చు నిపుడు!

మున్ను నే నిట్టివింతల నెన్న డెరుగ;
గాని మిము గన్నదాదిగా గలిగె నిట్టి;
వెందొ చూచితి మిము, జ్ఞప్తియందు లేరు;
కరుణ జెప్పు డెవ్వరు మీరు? కవిని నేను.

ప్రభవసంవత్సర విశేషములు

౧౯౨౭

ఏప్రిల్ ౨. వ్యవసాయ విచారణ సంఘమువారు ఇంగ్లాండుకు ప్రయాణమయిరి.

౮. సక్లత్‌వాలాగారు బొంబాయి నుండి ఇంగ్లాండుకు ప్రయాణమయిరి.

౧౮. హిందూమహాసభ-పాట్నా.

,, అయిదవ అఖిలభారత పద్మశాలీయ మహాజనసభ-నెల్లూరు.

౧౫. అఖిలభారత వైద్యసమ్మేళనము-పాట్నా.

౨౧. రైట్ ఆనరబిల్ వి. యస్. శ్రీనివాసశాస్త్రిగారు దక్షిణాఫ్రికాలో ఏజంటు జనరలుగా నియమింపబడిరి.

౨౧. వి. జె. పటేలుగారు లండను చేరిరి.

౨౬. జె. యమ్. సేనుగుప్తగారు మరల మూడవ మారు కలకత్తా కార్పొరేషను కధ్యక్షులుగ నెన్నుకోబడిరి.

౨౯. బొబ్బిలి మహారాజాగారు కీర్తిశేషు లయిరి.

మే ౧. సిమ్లాలో భారతరాజ్యాంగ సభ జరిగినది.

౧౧. ఉరలగుప్ప చంద్రగోపాలుగారు చిక్ మాగలూరులో వైద్యశాల నిర్మించుటకు 1 లక్ష రూ. విరాళ మిచ్చిరి.

౧౫. సుభాసు చంద్రబోసుగారి విడుదల.

౧౬. జార్జి క్రపట్టితో పటేలుగారి సంభాషణ.

జూన్ ౮. గౌ॥ శ్రీనివాసశాస్త్రిగారు దక్షిణాఫ్రికాకు ప్రయాణమయిరి.

౯. మామిడిపూడి వెంకటరంగయ్యగారు విజయనగర సంస్థానపు దివానుగా నియమింపబడిరి.

జూలై ౨. కోయంబత్తూరులో బ్రాహ్మణేతర మహాసభ.

౩. గాంధీమహాత్ముడు బెంగుళూరులో ఖద్దరు ప్రదర్శనము ప్రారంభము చేసెను.

౮. బొంబాయి కార్పొరేషను ఇంజనీరు గంటి లక్ష్మీనరసింహముగారు కీర్తిశేషులయిరి.

౧౪. వ్యవసాయసంఘ సభ్యులు సర్. లాలాగంగారాము గారు దేశోపకారమునకు 14 లక్షల దానము చేయుచు వీలునామా వ్రాసి కీర్తిశేషు లయిరి.

౧౯౨౭

జూలై ౧౫. దివాన్ బహదూర్ టి. రంగాచారిగారు ఆస్ట్రేలియా నుండి తిరిగి వచ్చుచు కొలంబో చేరిరి.

౧౬. వి. జె. పటేలుగారు గ్లాస్గోనగరమున ప్రథమ భారత నౌకా ప్రయాణ ప్రారంభోత్సవమును జరిపిరి.

౨౮. పంజాబులో ఘోరహత్యలను గావించిన డయ్యరు సేనాని మృతి నొందెను.

ఆగస్టు ౩. సర్ సి. పి. రామస్వామి అయ్యరుగారు జినీవాసభకు ప్రయాణమైరి.

౫. "ఆంధ్రప్రకాశిక" సంపాదకులగు ఏ. సి. పార్థసారథి నాయుడుగారు కీర్తిశేషు లయిరి.

,, పటేలుగారు బొంబాయి వచ్చి చేరిరి.

౧౯. సి. యఫ్. ఆండ్రూసుగారు ఆఫ్రికానుండి బొంబాయికి తిరిగివచ్చిరి.

౨౧. మోతీలాల్ నెహ్రూగారు యూరపునకు ప్రయాణమైరి.

౩౧. గాంధీమహాత్ముడు బెంగుళూరు విడిచెను.

సెప్టెంబరు ౩. గాంధీమహాత్ముడు మదరాసు చేరెను.

౬. అరెండేల్‌గారు నూలుసంరక్షణ చట్టము నామోదించిరి.

అక్టోబరు ౪. విజయనగర సంస్థాన పండితులు కడ్డా పాపయ్యశాస్త్రిగారు కీర్తిశేషులైరి.

౧౬. సర్ పి. కుమారస్వామిశాస్త్రిగారు యూరపునుండి మద్రాసు వచ్చిరి.

౧౮. సినీమాకమిటీవిచారణప్రారంభము

౨౨. నెహ్రూగారు లండను చేరిరి.

౨౯. ప్రథమబ్రాహ్మణేతర యువజనసభ-చెన్నపురి.

౩౦. బెసంటమ్మగారు మద్రాసు చేరిరి.

నవంబరు ౧. నెల్లూరు మండలమున తుపాను.

౬. అఖిల భారత ఇంజనీరింగు సభ-కరాచి.

౧౨. గాంధీమహాత్ముడు కొలంబో చేరెను.

,, తొమ్మిదవ ఆంధ్ర రాష్ట్రీయ మహాసభ-అనంతపురము.

౧౩. ఆంధ్రదేశ గ్రంథాలయ సభ-అనంతపురము.

౧౯౨౭

నవంబరు ౧౩. ఆంధ్రగాయక మహాసభ–అనంతపురము.

౧౭. జమీందారుల మహాసభ–చెన్నపురి.

౨౪. మదరాసు హైకోర్టు న్యాయమూర్తులుగా నుండిన సర్ టి. సదాశివయ్యరుగారు కీర్తిశేషు లయిరి.

౨౮. ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుసభ–కాన్పూరు.

డిసెంబరు ౧. సర్ కె. రాజగోపాలాచారిగారు కీర్తిశేషు లయిరి.

౧౫. రావు సూర్యారావు నాయుడుగారు హిందూ ధర్మాదాయముల బోర్డు అధ్యక్షులుగా నియమింప బడిరి.

౧౮. ఆఫ్గనిస్థానపు అమీరుగారు యూరపు యాత్రకై బొంబాయి వీడిరి.

౧౯. భారత వేదాంత మహాసభ బొంబాయిలో జరిగెను.

౨౧. అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనము–చెన్నపురి.

,, అఖిల భారత ప్రకృతి చికిత్స మహాసభ–చెన్నపురి.

,, అఖిల భారత ఖద్దరు ప్రదర్శనము–చెన్నపురి.

౨౩. భారత యువజన మహాసభ–చెన్నపురి.

,, రాష్ట్రభాషా హిందీ మహాసభ–చెన్నపురి.

౨౪. అఖిల భారత కాంగ్రెసు సంఘసభ–చెన్నపురి.

,, అఖిలభారత ఖిలాఫతు మహాసభ–చెన్నపురి.

,, అఖిలభారత గాయక మహాసభ–చెన్నపురి.

౨౫. అఖిలభారత ఆర్యసమాజసభ–చెన్నపురి.

,, వహ్నికుల క్షత్రియ మహాసభ–చెన్నపురి

౨౬. అఖిలభారత జాతీయ మహాసభ–చెన్నపురి.

,, జాతీయపతాకా స్థాపనము, కాంగ్రెసునగరము;చెన్నపురి.

,, అఖిల భారత మహమ్మదీయ విద్యాసభ–చెన్నపురి.

,, దేశీయ సంస్థాన ప్రజా మహాసభ–చెన్నపురి.

,, అఖిల భారత గ్రంథాలయ మహాసభ–చెన్నపురి.

౨౭. అఖిల భారత ఆస్తిక మహాసభ–చెన్నపురి.

౧౯౨౭

డిసెంబరు ౨౭. అఖిల భారత సంఘ సంస్కార మహాసభ–చెన్నపురి.

౨౮. అఖిల భారత పారిశ్రామిక వాణిజ్య మహాసభ–చెన్నపురి.

,, భారతవిద్యార్థి మహాసభ–చెన్నపురి.

౨౯. హకీం అజ్మల్ ఖాన్ గారు కీర్తిశేషు లయిరి.

,, అఖిల భారత రిపబ్లికను మహాసభ–చెన్నపురి.

౩౦. వర్ణాశ్రమధర్మ మహాసభ–చెన్నపురి.

,, అఖిలభారత జీవకారుణ్య మహాసభ–చెన్నపురి.

౧౯౨౮

జనవరి ౩. కలకత్తాలో సైన్సు కాంగ్రెసు డాక్టరు సైమన్సుగారి యధ్యక్షతను జరిగెను.

౧౧. సుప్రసిద్ధాంగ్ల నవలాకారుడును, కవియు నగు థామస్ హార్డిగారు కీర్తిశేషు లయిరి.

౨౮. జి. రంగనాయకులు (ఆక్సుఫర్డు) గారు. చెన్నపురి పచ్చయప్ప కళాశాలలో "ఎకనమిక్సు" పండితులుగ నియమింపబడిరి.

ఫిబ్రవరి ౧. క్రొత్త రిజర్వుబ్యాంకు బిల్లు త్రోసివేయ బడినది.

,, ౩. సైమన్ కమిషను వారు బొంబాయి చేరిరి.

,, ౧౭ హరిశ్చంద్ర విష్ణుదాసుగారు కీర్తిశేషులైరి.

మార్చి ౫ దీ. బ. డా. కిళాంబి రామానుజాచార్యులు గారు కీర్తిశేషులైరి.

,, ౪ రంగనాథ మొదలియారు, ఆరోగ్యస్వామి మొదలియారుగార్లు తమ మంత్రిపదవులకు రాజీనామా నిచ్చిరి.

,, ౧౧ చిలకమర్తి లక్ష్మీనరసింహకవి షష్టిపూర్తి యుత్సవము.

,, ౧౪ సత్యేంద్రప్రసన్న సింహప్రభువుగారు కీర్తిశేషులైరి.

Printed and Published by K. NageswaraRow, at the Andhra Patrika Press, 7,ThumbuChetty Street, Madras.